[redacted]

శ్రీరస్తు

శ్రీమద్రామాయణాంతర్గత

కిష్కింధాకాండము

ఆంధ్రతాత్పర్యసహితము

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

1954

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the 'VAVILLA' PRESS
MADRAS.—1954.

AOUA 104B132

శ్రీరామాయణ కిష్కింధాకాండ్డఫల శ్రుతిః.

సుగ్రీవసఖ్య మారభ్య యావదాఖ్యానినిషూదనమ్,
శ్రుత్వా విజయ మాప్నోతి ముచ్యతే జారదోషతః.
దండాదన్యం నషణ్ణామా త్యత్రైకాదశ మఙ్గిరమ్,
శ్రుత్వా మర్త్య స్సుప్రకాశో లక్ష్మీలోక మవాప్నుయాత్.
అభిషేకఞ్చ రామేణ రుమాయాః ప్రాప్తి ముత్తమామ్,
సుగ్రీవస్య జయం శ్రుత్వా రాజ్యలాభ మవాప్నుయాత్.
వాక్య మాత్మహితం చైవే త్యత్ర ద్వాదశవర్ణకమ్,
శ్రుత్వా రామ ప్రసాదేన సోమృతత్వ మవాప్నుయాత్.
కిష్కింధాకాణ్డపఠనా త్తదర్థశ్రవణాదపి,
సర్వదా సర్వలోకేషు కామచారో భవే న్నరః.

స్మార్తాదీనాం సర్వేషాం శ్రీరామాయణపారాయణాదౌ కర్తవ్యపూజావిధానమ్.

ఆచమ్య, ప్రాణానాయమ్య, మమోపాత్త...శుభేన భనే ముహూర్తే అస్యాం శుభతిథౌ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్ర దేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తిథ్యానావాహనాదిషోడశోపచారపూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే. తదంగత్వేన కలశపూజాం కరిష్యే. కలశపూజాం గణపతిపూజాంచ కృత్వా, వై దేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్, అగ్రే

వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరం వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామం భజే శ్యామలమ్. తత శ్రీమతోఽశోపరిశ్రీరామధ్యానావాహనాదినై వేద్యాంతపూజావిధేయా. శ్రీరామచంద్రదేవతాయై నమఃధ్యానావాహనాదిషోడశోపచారపూజాం చ కృత్వా.

శ్రీమద్రామాయణపారాయణారంభక్రమఃసద్గురుసకాశాల్లబ్ధోపదేశోవక్ష్యమాణరీత్యాశ్రీరామాయణపారాయణం కుర్యాత్ - దేశకాలౌ సంకీర్త్యఃఅస్య శ్రీరామాయణమహామంత్రస్య వాల్మీకిర్భగవాన్ ఋషిఃఅనుష్టుప్ఛందఃశ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రో దేవతా - రాం బీజం - శ్రీం శక్తిఃమం కీలకం - మమ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్రప్రసాదసిద్ధ్యర్థే పారాయణజపే వినియోగఃరాం అంగుష్ఠాభ్యాన్నమఃరీం తర్జనీభ్యాం స్వాహా - రూం మధ్యమాభ్యాం వషట్ - రైం అనామికాభ్యాం హుం - రౌం కనిష్ఠికాభ్యాం వౌషట్ - రఃకరతలకరపృష్ఠాభ్యాంఫట్ - రాం హృదయాయ నమఃరీం శిరసే స్వాహా - రూం శిఖాయై వషట్ - రైం కవచాయ హుం - రౌం నేత్రత్రయాయవౌషట్ - రఃఅస్త్రాయ ఫట్. లోకత్రయేణ దిగ్బంధఃధ్యానం.—

కాలాంభోధరకాంతికాంత మనిశం వీరాసనాధ్యాసినం
ముద్రాం జ్ఞానమయీం చ థాన మపరం హస్తాంబుజంజానుని,
సీతాఽపార్శ్వగతాం సరోరుహకరాం విద్యున్నిభాం రాఘవం
పశ్యంతం మకుటాంగదాదివివిధాకల్పోజ్జ్వలాంగం భజే.

అథ మానసికపూజా.

లం పృథివ్యాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే గంధం సమర్పయామి-హం ఆకాశాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే పుష్పం సమర్పయామి - యం వాయ్వాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే ధూపమాఘ్రాపయామి - రం అగ్న్యాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే దీపం దర్శయామి - వం అమృతాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే అమృతోపహారం సమర్పయామి - సం సర్వాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణేసర్వోపచారపూజాస్సమర్పయామి - ఇతి మానసికపూజా.

మూలమంత్రః.—ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథి ర్యది, పౌరుషేచాప్రతిద్వంద్వశ్శరై నంజహిరావణిమ్.

ఇతి యథాశక్తి జపిత్వా శ్రీరామాయణపారాయణం కుర్యాత్. అనంతరం పునః ధ్యానం మానసికపూజాం హృదయాదిన్యాసం చ కుర్యాత్ - లోకత్రయేణ దిగ్విమోకః.

గుహ్యాతిగుహ్యగోప్తా త్వం గృహాణాస్మత్కృతం జపం,
సిద్ధి ర్భవతు మే దేవ! త్వత్ప్రసాదా ద్రఘూత్తమ!.

శ్రీవైష్ణవానాం

శ్రీమద్రామాయణపఠనోపక్రమానుసంధేయక్రమః.

ప్రథమతః 'శ్రీశైలేశ, శ్రీమాన్వేంకటే'త్యాది స్వస్వసంప్రదాయనిర్వాహకాచార్యానుసంధానం, తతః 'లక్ష్మీనాథే'త్యారభ్య 'ప్రణతోఽస్మినిత్య'మిత్యంతం,. అనంతరం శ్రీశైలపూర్ణవిషయం, 'పితామహా'స్యేతి శ్లోకమారభ్య శ్రీభాష్యకార' ప్రభృతిస్వాచార్యపర్యంతవిషయా స్సాంప్రదాయికశ్లోకా అను

సంధేయాః. యద్వా శ్రీధరాదిస్వాచార్యపర్యంతాః ప్రతివ్యక్తి శ్లోకా అనుసంధేయాః. తతః.—

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్.
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణీ,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాం గతిమ్.
యది పిబన్ సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్తస్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్, వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.
ఉల్లంఘ్యసింధోస్సలిలం సలీలం యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః, ఆదాయ తేనైవ దదాహ లంకాం నమామి తం ప్రాంజలిరాంజనేయమ్.

ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరమూలవాసినం భావయామి పవమాననందనమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్రకృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమతరాక్షసాంతకమ్.
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.

తచ్చపగతసమాససంధియోగం సమగ్రధురోపనతార్థవాక్య
బద్ధమ్, రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామ
యధ్వమ్. శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం సీతాపతిం
రఘుకులాన్వయరత్నదీపమ్, ఆజానుబాహు మరవిందదళాయ
తాక్షం రామం నిశాచరవినాశకరం నమామి.
వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరం
వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామంభజేశ్యామలమ్.
తతో యథాశక్తి శ్రీకోశోపరి భగవదారాధనం కర్తవ్యమ్.

పారాయణసమాపనక్రమఃం.

ఏవ మేత త్పురావృత్త మాఖ్యానం భద్ర మస్తు వః,
ప్రవ్యాహరత విస్రబ్ధం బలం విష్ణోఃప్రవర్ధతామ్.
లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిందీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః.
కాలే వర్షతు పర్జన్యఃపృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాఃం.
కావేరీ వర్ధతాం కాలేఽకాలే వర్షతు వాసవః,
శ్రీరంగనాథో జయతు శ్రీరంగశ్రీశ్చ వర్ధతామ్.
స్వస్తిప్రజాభ్యఃపరిపాలయంతాంన్యాయేనమార్గేణమహీం
మహీశాఃగో బ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం లోకాస్సమ
స్తా స్సుఖినో భవంతు.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.

వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే,
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్.
విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్.
పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్.
త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే,
సేవ్యాయ సప్రయమినాం ధీరోదారాయ మంగళమ్.
సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే,
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మంగళమ్.
దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే,
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్.
సాదరం శబరీదత్తఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్రోద్రిక్తాయ మంగళమ్.
హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాస్తు మహాధీరాయ మంగళమ్.
శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్.
ఆసాద్య నగరీం దివ్యా మభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్.
మంగళాశాసనపరై ర్మదాచార్యపురోగమైః,
సర్వైశ్చ పూర్వై రాచార్యైస్సత్కృతాయాస్తు మంగళమ్
తతః పితామహాస్యేతాశ్చారభ్య స్వాచార్యాంతాశ్లోకా అను
సంధేయాః.

శ్రీస్మార్తమధ్వాదీనాం శ్రీరామాయణ
పఠనోపక్రమానుసంధేయక్రమః.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే,
యం నత్వా కృతకృత్యా స్స్యు స్తం నమామి గజాననమ్.
తతః శ్రీమచ్ఛంకరాచార్యాది గురుపరంపరాఽనుసంధేయా.
దోర్భిర్యుక్తా చతుర్భిస్స్ఫటికమణిమయీ మక్షమాలాంవధానా
హస్తైర్నైకేన పద్మం సిత మపి చ శుకం పుస్తకం చాపరేణ,
భాసాకుందేందుశంఖస్ఫటికమణినిభా భాసమానాఽసమానా
సామే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా.
కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్,
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో నయాతి పరాం గతిమ్.
యః పిబన్ సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్తస్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం య శ్శోకవహ్నిం జనకాత్మ
జాయాః, ఆదాయ తేనైవ దదాహ లంకాం నమామి తం
ప్రాంజలి రాంజనేయమ్.

ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమాననందనమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతింనమతరాక్షసాంతకమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్, వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.

యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్య క్పిబ త్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై రత్యన్తసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోః పదం శాశ్వతమ్.
తదుపగతసమాససంధియోగం సమమధురోపనతార్థవాక్య
బద్ధమ్, రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామయధ్వమ్.
వాల్మీకిగిరిసంభూతా రామసాగరగామినీ,
పునాతి భువనం పుణ్యా రామాయణమహానదీ.
శ్లోకసారసమాకీర్ణం సర్గకల్లోలసంకులమ్,
కాండగ్రాహమహామానం వందే రామాయణార్ణవమ్.
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా.
వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామంభజే శ్యామలమ్.

వామే భూమిసుతా పురశ్చ హనుమాన్పశ్చా తున్మిత్రాసుత
శ్శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేషుచ,
సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవా
న్తద్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్.
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ దేవై శ్చ తస్యై జనకా
త్మజాయై, నమోఽస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోఽస్తు
చంద్రార్కమరుద్గణేభ్యః.
తతః శ్రీకోశోపరి శ్రీరామావాహనాది నైవేద్యాంతపూజా
విధేయా. పారాయణావసానే చ పునః పూజా కర్తవ్యా.

పారాయణసమాపనసమయానుసంధేయక్రమః

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ
మహీం మహీశాః, గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకా
స్సమస్తా స్సుఖినో భవంతు.
కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః.
అపుత్రాః పుత్రిణ స్సంతు పుత్రిణ స్సంతు పౌత్రిణః,
అధనా స్సధనా స్సంతు జీవంతు శరదాం శతమ్.
చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్,
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.
శ్రుత్వా రామాయణం భక్త్యా యఃపఠం పదమేవ వా,
స యాతి బ్రహ్మణ స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా.
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః.
యన్నంగళం సహస్రాఖ్యే సర్వదేవనమస్కృతే,

వృత్ర నాశే సమభవ త్త త్తే భవతు మంగళమ్.
య న్మంగళం సుపర్ణస్య వినతా ఽకల్పయ త్పురా,
అమృతం ప్రార్థయానస్య త త్తే భవతు మంగళమ్.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
అమృతో త్పాదనే దైత్యా న్హ త్వా వజ్రధరస్య యత్,
అదితి ర్మంగళం ప్రాదా త్త త్తే భవతు మంగళమ్.
త్రీ న్విక్రమా న్ప్రక్రమతో విష్ణో రమితతేజసః,
య దాసీ న్మంగళం రామ! త త్తే భవతు మంగళమ్.
ఋతవ స్సాగరా ద్వీపా వేదా లోకా దిశ శ్చ తే,
మంగళాని మహాబాహో! దిశంతు తవ సర్వదా.
కాయేన వాచా మనసేంద్రియై ర్వా బుద్ధ్యా ఽఽత్మనావా ప్ర
కృతే స్స్వభావాత్, కరోమి యద్య త్సకలం పరస్మై నారాయ
ణాయేతి సమర్పయామి.

శ్రీగాయత్రీరామాయణమ్

తపస్వా ధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్. ౧
స హత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః,
ఋషిభిః పూజిత స్సమ్య గ్యథేంద్రో విజయా పురా. ౨
విశ్వామిత్ర స్య ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితమ్,
వత్స రామ ధనుః పశ్య ఇతి గాధువ మబ్రవీత్. 3
తుష్టావాస్య తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః,
శయనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత. ౪
వనవాసం హి సంఖ్యాయ వాసాంస్యాభరణాని చ,

భర్తార మనుగచ్ఛంతై ్య సీతాయై శ్వశురో దదా. ౫
రాజా సత్యం చ ధర్మం చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్. ౬
నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామ మాసీనం జటావల్కలధారిణమ్. ౭
యది బుద్ధిగి కృతా ద్రష్టు మగ స్త్యం తం మహాముని మ్,
అద్యై వ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశాః. ౮
భరతస్యా ర్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి. ౯
గచ్ఛ శీఘ్ర మితో రామ సుగ్రీవం తం మహాబలమ్,
వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాఽద్య రాఘవ. ౧౦
దేశ కాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియా ప్రియే,
సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ. ౧౧
వంద్యా స్తేతు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా శ్చాపి సీతాయాః ప్రవృత్తిం వినయాస్త్వయా ౧౨
స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణిమ్,
విక్రమేణ మహాతేజా హనుమా న్మారుతాత్మజః. ౧౩
ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా శ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్. ౧౪
మంగళాభిముఖీ తస్య సా తదాసీన్మహాకపేః,
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్. ౧౫
హితం మహార్థం మృదుపూర్వసంహితం వ్యతీతకాలాయతి
సంప్రతిక్షమమ్, నిశమ్య తదాక్య ముపస్థితజ్వరః ప్రసంగవా
నుత్తర మేత దబ్రవీత్.

ధర్మాత్మా రక్షసాం శ్రేష్ఠ స్సంప్రాప్తోఽయం విభీషణః,
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా నయం ప్రాప్నోత్యకంటకమ్,
యో వజ్రపాతాశనిసన్నిపాతాన్న చుక్షుభే నాపి చచాలరా
జా, స రామబాణాభిహతో భృశార్త శ్చచాల చాపం చ
ముమోచ వీరః. ౧౮

యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః,
తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్. ౧౯
న తే దదృశిరే రామం దహంత మరివాహినీమ్,
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా, ౨౦
ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ,
బద్ధాంజలిపుటా చేద మువా చాగ్నిసమీపతః. ౨౧
చలనా త్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః,
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్. ౨౨
దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదనభాజనమ్,
సర్వమేవావిభక్తం నో భవిష్యతి హరీశ్వర. ౨౩
యా మేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్,
తా మేవ రాత్రిం సీతాఽపి ప్రసూతా దారకద్వయమ్. ౨౪
ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీబీజసంయుతమ్,
త్రిసంధ్యం యః పఠే న్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే. ౨౫

గాయత్రీ రామాయణం సంపూర్ణమ్.

దేవతాప్రార్థనా

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః.

వాల్మీకిప్రార్థనా

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలం.
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణిః,
శృణ్వన్రామకథానాదం కోన యాతి పరాం గతిమ్.

ఆంజనేయప్రార్థనా

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశమక్షహంతారం వందే లంకాభయంకరం.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసం,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి.

శ్రీరామాయణప్రశంసా

శ్రీమద్బ్రహ్మ తదేవ బీజ మమలం యస్యాఙ్కుర శ్చిన్మయః
కాణ్డై స్సప్తభి రన్వితోఽతివితతో ఋష్యాలవాలోదితః,
పత్రై స్తత్త్వసహస్రకై స్సువిలసచ్ఛాఖాశతైః పఞ్చభి
శ్చాత్మప్రాప్తిఫల ప్రదో విజయతే రామాయణ స్సత్తరుః.
యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్యక్పిబ త్యాదరా

ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై రత్యన్తసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోః పదంశాశ్వతమ్.
వాల్మీకిగిరిసంభూతా రామాంభోనిధిసంగతా,
శ్రీమద్రామాయణీగంగా పునాతు భువనత్రయం. 3

ఉమాసంహితాయాం భర్తృరాజం ప్రతిబ్రహ్మోక్తిః.

శ్రీరామప్రాతిపదిక మవశేనాపి సంగృణన్,
ముక్తిం ప్రాప్నోతి మనుజః కింపున ర్భక్తిపూర్వకమ్. ర
రాశబ్దో చ్చారణాదేవ పాతకా దేహపఞ్జరాత్,
నిర్యా న్త్యాయాన్తి పాపాని మవ్ణాదర్శనాత్పునః. ౫
రాశబ్దో చ్చారణే జాతే వక్త్రా త్పాపం విగచ్ఛతి,
మకారశ్రవణే జాతే భస్మీభావం గమిష్యతి. ౬

తత్రైవ తృతీయాధ్యాయే ఉమాం ప్రతిశివోక్తిః.

రామేతి రామచంద్రేతి రామభద్రేతి వా మనుం,
యావజ్జీవం జపన్మర్త్యో జీవన్ముక్తో న సంశయః. ౭
రామాయణస్య మాహాత్మ్యం వక్తుం వర్షశతైరపి,
అశక్యం విస్తరా ద్వక్తుం సంక్షేపా ద్వచ్మి సాంప్రతమ్. ౮
రామాయణస్య వాక్యంవా పాదంవా పదమేవవా,
భుక్త్యన్తేతు ప్రయుంజానో బ్రహ్మభూయాయ కల్పతే. ౯
రామాయణకథామేవ యే శృణ్వంతి నరోత్తమాః,
విధూతపాపా స్తే యాన్తి బ్రహ్మలోక మనామయమ్. ౧౦

తత్వసంగ్రహరామాయణే ఉత్తరకాణ్డే
ఏకవింశత్సర్గే ద్వావింశశ్లోకః.

సంసారతాపయుక్తానాం జన్తూనాం హతచేతసాం,
శ్రీమద్రామాయణాఖ్యానపీయూషం భేషజం స్మృతమ్.

కిష్కింధాకాండము

శ్రీః

శ్రీమద్రామాయణే కిష్కింధాకాణ్డే

ప్రథమస్సర్గః

స తాం పుష్కరిణీం గత్వా పద్మోత్పలయుషాకులామ్,
రామ స్సౌమిత్రిసహితో విలలా పాకులేన్ద్రియః. ౧
తస్య దృష్ట్వైవ తాం హర్షా దిన్ద్రియాణి చకమ్పిరే,
స కామవశ మాపన్న స్సౌమిత్రి మిద మబ్రవీత్. ౨
సౌమిత్రే! శోభతే పమ్పా వైడూర్యవిమలోదకా,
ఫుల్లపద్మోత్పలవతీ శోభితా వివిధై ర్ద్రుమైః. 3

సౌమిత్రే! పశ్య పమ్పాయాః కాననం శుభదర్శనమ్,
యత్ర రాజన్తి శైలాభా ద్రుమా స్సుశిఖరా ఇవ. ౪

మాం తు శోకాభిసన్తప్తం మాధవః పీడయ న్నివ,
భరతస్యచ దుఃఖేన వైదేహ్యా హరణేన చ. ౫

శోకార్త స్యాపి మే పమ్పా శోభతే చిత్రకాననా,
వ్యవకీర్ణా బహువిధైః పుష్పై శ్శీతోదకా శివా. ౬

శ్రీ రస్తు

కిష్కింధాకాండ తాత్పర్యము

ఒకటవసర్గము

ఆ రాముఁడు లక్ష్మణసహితుఁబుఁగా తామరాకులను మత్స్యాంఖులను నిండియుండు నాపంపాసరస్సును బొంది దుఃఖితుఁడై విలపించెను. ౧

ఆపంపాసరస్సును జూడఁగానే రాముఁడు మొదల సంతుష్టుఁడయ్యి యంత సీతం దలఁచుకొని యింద్రియంబులు చలింపఁ గామవశుఁడై లక్ష్మణుఁ జూచి యిట్లని చెప్పెను. ౨

లక్ష్మణుఁడా! పంపాసరస్సు వైడూర్యమణివంటి స్వచ్ఛమయిన జలము గలదై వికసించియుండు కమలంబులును నల్లకలువలును గలదై తీరంబుల నుండు నానావిధఫలవృక్షంబులతో నెంతయుఁ బ్రకాశించుచున్నది చూడుము. ౩

లక్ష్మణుఁడా! పంపాతీరమునందు నరణ్యము సుందరముగా నున్నది. అందు వృక్షములు పర్వతాకారములయి కొమ్మలచే శిఖరములతోఁ గూడిన దైనంతయుఁ బ్రకాశించుచున్నవి చూడుము. ౪

భరతుఁ డట్లు మునిషేషముదాల్చి కష్టపడుచున్నాఁడే యను దుఃఖము చేతను సీతాపహరణముచేతను బరమదుఃఖితుఁడనైన నన్నుమాత్రము ఈ దుఃఖములు మిక్కిలియుఁ బీడించుచునే యున్నవి. ౫

దుఃఖితుఁడనగు నాకుఁగూడ సుందరములయి యడవులుగలదియుం నానావిధపుష్పములతో నొప్పుచున్నదియుఁ జల్లనిజలముగలదియుం నగు పంపా సరస్సు రమణీయముగా నున్నది. ౬

నళినై రపి సంఛన్నా హ్యత్యర్థం శుభదర్శనా,
సర్వవ్యాళానుచరితా మృగద్విజసమాకులా. ౩

అధికం ప్రతిభా త్యేత న్నీలపీతం తు ఖాదవ్వలమ్,
ద్రుమాణాం వివిధైః పుష్పైః పరిస్తోమై రి వార్పితమ్. ౪

పుష్పభారసమృద్ధాని శిఖరాణి సమ న్తతః,
లతాభిః పుష్పితాగ్రాభి రుపగూఢాని సర్వశః. ౫

సుఖానిలోఽయం సౌమిత్రే! కాలః ప్రచురమన్మథః,
గన్ధవాం స్తురభి ర్గాసో జాతపుష్పఫలద్రుమః. ౧౦

పశ్య రూపాణి సౌమిత్రే! వనానాం పుష్పశాలినామ్,
సృజతాం పుష్పవర్షాణి తోయం తోయముచా మివ. ౧౧
ప్రస్థరేషు చ రమ్యేషు వివిధాః కాననద్రుమాః,
వాయువేగప్రచలితాః పుష్పై రవకిర న్తి గామ్. ౧౨
పతిభైః పతమానై శ్చ పాదపస్థై శ్చ మారుతః,
కుసుమైః పశ్య సౌమిత్రే! క్రీడ న్నివ సమ న్తతః. ౧౩
విక్షిప న్వివిధా శ్శాఖా నగానాం కుసుమోత్కచాః,
మారుత శ్చలితస్థానై ష్షట్పదై రనుగీయతే. ౧౪

మత్తకోకిలసన్నాదై ర్నర్తయ న్నివ పాదపాన్,
శైలకన్దరనిష్క్రాన్తః ప్రగీతఇవ చానిలః. ౧౫

పంపాసరస్సు నానావిధదుష్టసర్పములుగలదైనను కమలోత్పలంబులచే
ఛాచ్ఛాదితమయి మృగపక్షులతో నొప్పుచుండుటం జేసి చూచుటకెంతయుం
రమణీయముగనే యున్నది. ౭

నీలపీతవర్ణమగు నీపచ్చికనేలమాత్రము వృక్షంబులనుండి రాలిన
నానావిధపుష్పములచేఁ గప్పఁబడి రత్నకంబళములచేఁ గప్పఁబడినదివలె
ఎంతయుఁ బ్రకాశించుచున్నది. ౮

అంతటను జక్కఁగాఁ బూచి పుష్పములచే నిండియుండు వృక్షా
గ్రంబులు పూచినకొనలుగల లతలచే నంతటను బరివేష్టింపఁబడి యెంతయుఁ
బ్రకాశించుచున్నవి. ౯

లక్ష్మణుఁడా! ఇప్పుడు సుఖకరమయిన మందమారుతముగలదియుం
మిక్కిలియుం మన్మథోద్దీపకమును గంధవంతంబును బుష్పఫలంబులఁ గలిగించు
నదియుం నగు వసంతర్తువు వచ్చియున్నది. ౧౦

లక్ష్మణుఁడా! చక్కఁగాఁబుష్పించి మేఘంబులు జలమునువర్షించుచు
న్నట్లు పుష్పములను వర్షించుచున్నయీవనంబుల సౌందర్యములం జూడుము. ౧౧

సుందరములయిన శిలలయందు నానావిధములయిన వృక్షములు
వాయువేగంబునకుఁ గదలి భూమియంతయుఁ బుష్పములు చల్లుచున్నవి. ౧౨

లక్ష్మణుఁడా! గాలికిఁ బుష్పంబులు కొన్ని నేలఁబడినవియుఁ గొన్ని
పడుచున్నవియుం మఱికొన్నివృక్షంబులనేయున్నవియుఁగా నుండుటవలన
వాయువు పుష్పములచేఁ గ్రీడించునట్లు చూపట్టుచున్నది చూడుము. ౧౩

పుష్పంబులచే నిండియుండు వృక్షములకొమ్మలు వాయువేగంబునకుఁ
జలింపఁగానే యందలి పుష్పంబుల నుండుభృంగములు కేఁగి ఝుమ్మని
కూయుచు ఆవాయువును గూర్చి గానములు చేయునట్లు చూపట్టుచున్నవి.

వాయువు నటులచే నర్తనముచేయించుచు వెనుకనుండి గానముచేయుం
వాఁడువలె వృక్షములచే నర్తనముచేయించుటకై మనించిన కోయిలధ్వనులతి
గానముగాఁగలవాఁడై వెనుకను బ్రత్యక్షనాయుండి వెశలివచ్చుచున్నాఁడు.

తేన విక్షిపతా త్యర్థం పవనేన సమన్తతః,
అమీ సంసక్తశాఖాగ్రా గ్రథితా ఇవ పాదపాః. ౧౬

స వీష సుఖసంస్పర్శో వాతి చన్దనశీతలః,
గన్ధ మభ్యవహ న్పుణ్యం శ్రమాపనయనోఒసిలః. ౧౭
అమీ పవనవిక్షిప్తా వినదన్తీవ పాదపాః,
షట్పదై రనుకూజన్తో వనేషు మధుగన్ధిషు. ౧౮
గిరిప్రస్థేషు రమ్యేషు పుష్పవద్భి ర్మనోరమైః,
సంసక్తశిఖరా శ్శైలా విరాజన్తే మహాద్రుమైః. ౧౯

పుష్పసంచన్నశిఖరా మారుతో ల్లోపచఞ్చలాః,
అమీ మధుకరో త్తంసాః ప్రగీతా ఇవ పాదపాః. ౨౦

పుష్పితాగ్రాంస్తు వ శ్యేమా న్కర్ణికారాం స్సమన్తతః,
పటకప్రతిసంచన్నా న్నరా న్పీతామ్బరా నివ. ౨౧
అయం వసన్త శ్సౌమిత్రే! నానావిహగనాదితః,
సీతయా విప్రహీనస్య శోకసన్దీపనో మమ. ౨౨

మాం హి శోకసమాక్రాన్తం సన్తాపయతి మన్మథః,
హృష్టః ప్రవదమాన శ్చ మా మాహ్వాయతి కోకిలః. ౨౩

వీష నత్యూహకో హృష్టో రమ్యే మాం వననిర్ఝరే,
ప్రణదన్మన్మథావిష్టం శోచయిష్యతి లక్ష్మణ!. ౨౪

అ ట్లతివేగంబున నంతటను వీచుచున్నగాలికి ఈ వృక్షములశాఖా
గ్రములు ఒకదానితో నొకటి కలసి మాలగాఁగట్టఁబడినవివలెఁ దోఁచు
చున్నవి. ౬౬

ఇటిగో ఈవాయువు స్పర్శమునకు సుఖముగా చందనశీతలమయి రమ
ణీయమగు గంధముగలదై శ్రమముఁ బోగొట్టుచు మందముగా వీచుచున్నది.
మధుగంధముతోఁగూడిన వనంబులందు ఈవృక్షములు వాయువుచేఁ
గదలింపఁబడినవై తేనెటీఁగలధ్వనులచే నఱచుచున్నట్లున్నవి. ౬౭
పర్వతములు రమణీయంబులగు శిలలయందు మొలిచి పుష్పంబులతో
నిండియుండు మనోహరంబులయిన మహావృక్షంబులచేత శిఖరములు పరస్పరము
చేరుకొని యెంతయుఁ బ్రకాశించుచున్నవి. ౬౮
ఈవృక్షములు శిఖరములయందు పువ్వుచ్ఛన్నంబులయి గాలినీచుటకుఁ
గదలుచు మధురముగా గానముచేయు భృంగములు శిఖరములంగలవై యుండుట
వలన నల్లనివెండ్రుకలుగల తలయందుఁ బుష్పములుదాల్చి తలయూఁడించుచుఁ
బాడుచుండు గాయకులపగిదిఁ జూపట్టుచున్నవి. ౬౯
చక్కఁగాఁ బుష్పించి కాంచనాభరణధరులును బసపువస్త్రము గట్టు
కొన్నవారలునగు మనుష్యులపగిది నున్నయీకర్ణికారవృక్షంబులం జూడుము.
లక్ష్మణుఁడా! ఈవసంతర్తువునందు నానావిధపక్షులు మధురముగాఁ
గూయుచుండుటవలన సీతావిరహితుఁడనగు నాకు మిక్కిలియుం దుఃఖము
వృద్ధిఁబొందుచున్నది. ౭౦
మన్మథుఁడు దుఃఖితుఁడనగు నన్ను మిక్కిలియుఁ దపింపఁజేయు
చున్నాఁడు, కోయిల నేను లొంగిపోవుటకు సంతోషంబునఁబొంగి విజయ
గర్వంబునఁ గూతలు వేయుచు నన్ను ఎగతాళిసేయుచున్నది. ౭౧
లక్ష్మణుఁడా! ఈసెలయేటియందు నీరుకోడి మన్మథబాధితుఁడనగు
నన్నుఁ జూచి సంతోషంబున నఱచుచు నాకు మఱియు దుఃఖము గలుగఁ
జేయుచున్నది. ౭౨

శ్రు త్వైతస్య పురా శబ్ద మాశ్రమస్థా మమ ప్రియా,
మా మాహూయ ప్రముదితా పరమం ప్రత్యనన్దత. ౨౫

ఏవం విచిత్రాః పతగా నానా రావవిరావిణః,
వృక్షగుల్మలతాః పశ్య సమ్పుత న్తి తత స్తతః. ౨౬
విమిశ్రా విహగాః పుమ్భి రాత్మవ్యూహాభినన్దితాః,
భృఙ్గరాజప్రముదితా స్సౌమిత్రే! మధురస్వనాః. ౨౭

నత్యూహరుతవిక్రన్తైః పుంస్కోకిలరుతైరపి,
స్వనన్తి పాదపా శ్చైమే మమానఙ్గప్రదీపనాః. ౨౮
అశోకస్తబకాఙ్గార ష్షట్పదస్వాసనిస్వనః,
మాం హి పల్లవతామ్రార్చి ర్వసన్తాగ్నిః ప్రధక్ష్యతి, ౨౯

న హితాం సూక్ష్మపక్ష్మాక్షీం సుకేశీం మృదుభాషిణీమ్,
అవశ్యతో మే సౌమిత్రే! జీవితేఽస్తి ప్రయోజనమ్. ౩౦

అయం హి దయిత స్తస్యాః కాలో రుచిరకాననః,
కోకిలాకులసీమాన్తో దయితాయా మమానఘ!. ౩౧

మన్మథాఽయాససమ్భూతో వసన్తగుణవర్ధితః,
అయం మాం ధక్ష్యతి క్షిప్రం శోకాగ్ని ర్నచిరా దివ. ౩౨

అపశ్యత స్తాం దయితాం పశ్యతో రుచిరద్రుమాన్,
మ మాయ మాత్మప్రభవో భూయ స్త్వ ముపయాస్యతి. ౩౩

మున్నాశ్రమంబున నుండునప్పుడు నాప్రియంరాలు ఈనీరుకోడి ధ్వనిని విని సంతోషంబున నన్నుఁబిలిచి నానావిధక్రీడారసంబులచేఁ బరమ సంతోషంబు నొందుచుండును. 27

ఇట్లు నానావిధమధురధ్వనులు కూయుచున్నట్టి నానావిధములయిన పక్షులు అచ్చటచ్చట వృక్షంబులను పొదలను లతలను జేరుచున్నవి చూడుము.

లక్ష్మణుఁడా! స్త్రీజాతిపక్షులు పురుషపక్షులతోఁగూడి తమ జాతి గుంపులచేఁ గొనియాఁడబడుచున్నవై గండుతుమ్మెదల ఝుంకారధ్వనులకు సంతుష్టంబులయి మధురంబుగాఁ గూయుంచున్నవి 28

నీరుకోళ్ళధ్వనులచేతను మగకోయిలధ్వనులచేతను ఈవృక్షంబులును ధ్వనించునట్లు చూపట్టుచు నాకెంతయుఁ మన్మథదీపకములుగా నున్నవి 29

ఈవసంతర్తువే యగ్నిహోత్రముగా నన్ను దహింపఁగలదు. దీనికి అశోకస్తబకమె కొఱివి; తుమ్మెదలధ్వనియే ధ్వని; చిగుళ్ళే యెఱ్ఱనినాల్కలుగాఁ దోఁచుచున్నవి. 27

లక్ష్మణుఁడా! సూక్ష్మములయిన ఱెప్పలతోఁ గూడినకన్నులుగలదియుఁ సుందరములయిన వెండ్రుకలుగలదియుఁ మృదుమధురంబుగా మాటలాడునది యయినగు నాసీతం జూడకున్న నాకు బ్రతుకుతో నేమియుఁబ్రయోజనంబు లేదు. 30

పాపరహితుఁడవగు లక్ష్మణుఁడా! సుందరములయిన యడవులును నలు ప్రక్కలను మధురములయిన కోకిలధ్వనులును గల యీవసంతర్తువు నా ప్రియంరాలికి మిక్కిలియుఁ బ్రియమైనది. 30

మన్మథపీడవలనఁ బుట్టినదియుఁ వసంతసౌందర్యముచే వృద్ధిఁబొందిన దియుఁ నగు నీదుఃఖమును నగ్నిహోత్రము నన్ను శీఘ్రముగనే దహింపఁ గలదు. 31

ఆప్రియంరాలిం జూడక మనోహరవృక్షంబులఁ జూచుచున్న నాకు ఈమన్మథతాపము మఱిమఱి వృద్ధినొందఁగలదు. 33

అదృశ్యమానా వైదేహీ శోకం వర్ధయతే మమ,
దృశ్యమానో వసన్తశ్చ స్వేదసంసర్గదూషకః. 33

మాం హ్యదయ మృగశాబాక్షీ చిన్తాశోకబలా త్కృతమ్,
సన్తాపయతి సౌమిత్రే! క్రూర శ్చైత్రో వనానిలః. 34

అమీ మయూరా శ్శోభ న్తే ప్రనృత్యన్త స్తత సతః,
నైగ్ధ పక్షైగ పవనోద్ధూతైర్ధవాక్షైః స్ఫాటికై రివ. 35
శిఖినీభిః పరివృతా స్తథైవేతే మదమూర్ఛితాః,
మన్మథాభిపరీతస్య మమ మన్మథవర్ధనాః. 36
పశ్య లక్ష్మణ! నృత్యన్తం మయూర ముపనృత్యతి,
శిఖినీ మన్మథా ర్తైషా భర్తారం గిరిసానుషు. 37

కా మేవ మన్మథావిష్టో మయూరోఽప్యుపధావతి.
విధూయ రుచిరా పక్షౌ రుతై రుపహాస న్నివ. 38

మయూరస్యవనే నూనం రక్షసా న హృతా ప్రియా,
తస్మా న్నృత్యతి రమ్యేషు వనేషు సహ కా న్తయా. 39

మమ త్వయం వనే వాసః పుష్పమాసే సుదుస్సహాః,
పశ్య లక్ష్మణ! సంరాగం తిర్యగ్యోనిగతే ష్వపి. 40
య దేషా శిఖినీ కామా దభర్తారం రమతేఽన్తికే,

ప్రియంగాలగు సీతాదేవి నాకన్నుల కగపడకున్నందువలనను మలయ మారుతముచేఁ జెమటం బోఁగొట్టి రతిశ్రమమును హరించునట్టి యీవసంత ర్తువు పువ్వులతో నగపడుచుండుటవలనను నాదుఃఖము మఱిమఱి వృద్ధిఁ బొందుచున్నది. 3౪

లక్ష్మణుఁడా! ఈవనంబునందలి వసంతవాయువు జింకపిల్లకన్నులవంటి కన్నులు గలసీతాదేవి దుఃఖంబునఁ గుందుచున్న నన్ను కొంచమేని దయ లేక మిక్కిలియుఁ దపింపఁజేయుచున్నది. 3౫

అచ్చటచ్చట ఈమయూరములు స్ఫటికపు కిటికీలవలెనుండు ఱెక్కలు గాలి కెగురఁగా నర్తనంబుసేయుచు నెంతయుఁ బ్రకాశించుచున్నవి. 3౬

ఈమయూరములు ఆడునెమిళ్లతోఁగూడి మత్తములయి మన్మథపీడి తుఁడనగు నాకు మన్మథతాపము నెంతయుంవృద్ధి బొందించుచున్నవి. 3౭

లక్ష్మణుఁడా! పర్వతసానువులయందు నర్తనముసేయుచున్న మగ మయూరము సమీపమున ఆడుమయూరము మన్మథపీడితయయి సురతముఁగోరి నర్తనము సేయుచున్నది చూడుము. 3౮

మగమయూరమును సుందరములగు ఱెక్కలువిచ్చి మధురంబుగాఁ గూయుచు ఆధ్వనులచే నన్నెగతాళి సేయునట్లున్నదై సురతార్థమైన ప్రియం రాలగు నయ్యాడుమయూరమునె వెంబడించుచున్నది. చూడుము. 3౯

మయూరముయొక్క భార్యను వనంబున రాక్షసుఁ డపహరింపలేదు. ఇదిసిశ్చయము. అందువలననే యీమయూరము ప్రియంరాలితో గూడరమణీ యంబులగు వనంబులయందు నర్తనము సేయుచున్నది. 4౦

వసంతకాలంబున ఈవనంబునందు వాసముసేయుట నాకెంతమాత్రము సహింప నలవికాదు.

లక్ష్మణుఁడా! లోకమునఁ బురుషుఁడు స్త్రీని వెంబడించునని ప్రసిద్ధి. అట్లుగాక యిటు సమీపంబునం జూడము. ఈయాఁడుమయూరము కామాతి శయమునఁ దానేప్రియంఁ రమించుచున్నది. తిర్యగ్జాతులయందుఁగూడ ఎంత రాగాతిశయ మున్నదో చూడుము. 4౧

మామప్యేవం విశాలాక్షీ జానకీ జాతసమ్భ్రమా. ౪౨
మదనే నాభివర్తేత యది నాఽపహృతా భవేత్,

పశ్య లక్ష్మణ! పుష్పాణి నిష్ఫలాని భవన్తి మే. ౪౩
పుష్పభారసమృద్ధానాం వనానాం శిశిరాత్యయే,

రుచిరా ణ్యపి పుష్పాణి పాదపానా మతిశ్రియా. ౪౪
నిష్ఫలాని మహీం యాన్తి సమం మధుకరోత్కరైః,

వదన్తి రావం ముదితా శ్శకునా స్సఙ్ఘశః కలమ్. ౪౫
ఆహ్వాయన్త ఇ వాన్యోన్యం కామోన్మాదకరా మమ,

వసన్తో యది తత్రాపి యత్ర మే వసతి ప్రియా. ౪౬
నూనం పరవశా సీతా సాపి శోచత్యహం యథా,
నూనం నతు వసన్తోఽయం దేశం స్పృశతి యత్ర సా. ౪౭
కథం హ్యసితపక్ష్మాక్షీ వర్తయే త్సా మయా వినా,

అథవా వర్తతే తత్ర వసన్తో యత్ర మే ప్రియా. ౪౮
కిం కరిష్యతి సుక్రోణీ సా తు నిర్భర్త్సితా పరైః,

శ్యామా పద్మపలాశాక్షీ మృదుపూర్వాభిభాషిణీ. ౪౯
నూనం వసన్త మాసాద్య పరిత్యక్ష్యతి జీవితమ్,

ధృఢం హి హృదయే బుద్ధి ర్మమ సమ్ప్రతి వర్తతే. ౫౦
నాలం వర్తయితుం సీతా సాధ్వీ మద్విరహం గతా,

నాప్రియురాలగు వెడఁదకన్నులు గలసీతయుం రాక్షసునిచే నపహరిం పఁబడకుండునేని మన్మథప్రేరితయయి ఇట్లు మిక్కిలియుం సంభ్రమముతో నాపైకి వచ్చును. ౪౨

లక్ష్మణుఁడా! వసంతర్తువునందు ఈవనంబులందుఁ బుష్పంబు లమితము గానున్నను ఈపుష్పములతో నాకెంతమాత్రము ప్రయోజనము లేకున్నది; చూడుము. ౪౩

అధికమయిన కాంతిగలిగి మిక్కిలియుం సుందరములయియుండున్నను ఈపుష్పములు మనకేమిప్రయోజనము లేకుండుటచే తుమ్మెదలతోఁగూడినవై వ్యర్థముగా నేలపై రాలుచున్నవి. ౪౪

పక్షులు ఒండొంటిం బిలుచుకొనునవివలె గుంపులుచేరి సంతోషంబున మధురంబుగాఁ గూయంచు నాకు మన్మథబాధ యతిశయించి యున్మాదము గలుగునట్లు చేయంచున్నవి. ౪౫

నాప్రియురాలుండు స్థలమునఁగూడ నీవసంతబుతువుండునేని ఆసీత యంను బరవశయయి నాపగిది దుఃఖితయగును ఇది నిశ్చయము. ౪౬

సీతను ఎచ్చటనో రహస్యప్రదేశమున నుంచియుండురు గావున నా బిడయుండు ప్రదేశమున నీవసంతబుతువుండదు. ఇది నిశ్చయము. అట్లయి నను నన్ను విడిచి నీలకమలంబులవంటికన్నులుగలసీత యెట్లు జీవించును? ౪౭

అటుగాక సీతయుండుచోట వసంతర్తువుండనేయఁన్నది. సుందరము లయిన పిఱుఁదులుగల సీత శత్రువులు క్రూరవాక్యంబుల బెదరింపుచుండఁగా నేమిచేయఁగలదో? ౪౮

యౌవనమధ్యమున నున్నదియు తామరపూఱేకులంబోలు కన్నులుగల దియుం మృదుమధురంబుగా మాటలాడునదియుం నగుసీత ఈవసంతర్తువు సహిం పఁజాలక ప్రాణంబులు విడువఁగలదు నిశ్చయము. ౪౯

పతివ్రతయగుసీత నన్నువిడిచి జీవించియుండఁజాలదని నామనస్సున దృఢముగాఁ దోఁచియున్నది. ౫౦

మయి భావ స్తు వై దేహ్యా స్తత్త్వతో వినివేశితః. ౫౧
మమాపి భావ స్సీతాయాం సర్వథా వినివేశితః,

ఏష పుష్పవహో వాయు స్సుఖస్పర్శో హిమావహః. ౫౨
తాం విచి న్తయతగ కాన్తాం పావక ప్రతిమో మమ,

సదా సుఖ మహం మన్యే యం పురా సహ సీతయా. ౫౩
మారుత స్స వినా సీతాం శోకం వర్ధయతే మమ,

తాం వినా స విహఙ్గో యగ పక్షీ ప్రణదిత స్తదా. ౫౪
వాయసగ పాదపగతగ ప్రహృష్ట మభినర్దతి,

ఏష వై తత్ర వై దేహ్యా విహగః ప్రతిహారకః. ౫౫
పక్షీ మాం తు విశాలాక్ష్యా స్సమీప ముపనేష్యతి,
శృణు లక్ష్మణ! సన్నాదం వనే మదవివర్ధనమ్. ౫౬
పుష్పితాగ్రేషు వృక్షేషు ద్విజానా ముపకూజతామ్,

విక్షిప్తాం పవనే నై తా మసౌ తిలకమఞ్జరీమ్. ౫౭
షట్పద స్సహసాఽభ్యేతి మదోద్ధూతా మివ ప్రియామ్,
కామినా మయ మత్యన్త మశోక శ్శోకవర్ధనః, ౫౮
స్తబకైః పవనోత్క్షిప్తై స్తర్జయ న్నివ మాం స్థితః,

అవిషా లక్ష్మణ! దృశ్యన్తే చూతాః కుసుమశాలినః. ౫౯
విభ్రమోత్క్షిప్తమనస స్సాఙ్గరాగా నరా ఇవ,

సీతయు నాయందు యథార్థముగా దృఢమయిన యనురాగము నుంచి యుండినది. నేను సీతయందు అన్నివిధంబులను దృఢమయిన యనురాగము నుంచియుంటిని. ౫౧

పుష్పగంధముతోడగూడి స్పర్శసుఖమై మందముగా చల్లగాగొట్టు చున్న యామందమారుతము సీతావిరహమునొంది యాబిక్కు జంపుచున్నది. ౫౨

మునుపు సీతాసహితుడనై యుండునప్పుడు దేని సదాసుఖకరముగా దలంతునో అట్టి మందమారుతము ఇప్పుడు సీతావిరహితుడనగు నాకు మఱి మఱి దుఃఖమును వృద్ధిబొందించుచున్నది ౫౩

మున్ను సీత యుండునప్పుడు ఏ కాకి ఆకాశమునొంది పరుషంబుగా నఱచుచు సీతావియోగమును సూచించెనో ఆ కాకి యిప్పుడు సీతలేనికాల మున వృక్షగతమై సంతోషంబునఁ గూయంచు సీతాసంయోగసౌఖ్యమును సూచించుచున్నది. ౫౪

ఈకాకియే మునుపు పంచవటియందు సీతావియోగమును గలిగించి నది; ఇప్పు డిది నన్ను వెడఁదకన్నులుగల సీతయొద్దకుఁ గొనిపోఁ గలదు.

లక్ష్మణుఁడా! వనమునందుఁ బుష్పించియుండు శిఖరములుగల వృక్ష ములపైఁ బక్షులు మధురముగాఁ గూయంచున్నవి. మన్మథమదమును వృద్ధిఁ బొందించునట్టి యీధ్వనిని వినుము. ౫౬

ఈతుమ్మెద గాలికి కదలిన యీబొట్టుగుఱుగుత్తిని మధ్యమధంబునఁ జలించు ప్రియంగాలినింబోలె శీఘ్రంబునఁ బొందుచున్నది. ౫౭

స్వభావంబుననే విరహిజనులకు మిక్కిలియం దుఃఖమును వృద్ధిఁబొం దించునట్టి యీ యశోకవృక్షము గాలికిఁ జలించుస్తబకములచే నన్ను బెద రించునట్లు చూపట్టుచున్నది. ౫౮

లక్ష్మణుఁడా! పుష్పంబులచే నిండియుండు నీ చూతవృక్షములు దేవా మంతయుఁ జందనము నలందుకొని విలాసవంతులయి గర్వితులయి యుండు కాముకులకైవడిఁ జూపట్టుచున్నవి. ౫౯

సౌమిత్రే! పశ్య పమ్పాయా శ్చిత్రాసు వనరాజిషు. ౬౦
కిన్న రా నరశార్దూల! విచర న్తి తత స్తతః,

ఇమాని శుభగన్ధీని పశ్య లక్ష్మణ! సర్వశః. ౬౧
నళినాని ప్రకాశన్తే జలే తరుణసూర్యవత్,
ఏషా ప్రసన్నసలిలా పద్మనీలోత్పలాయుతా. ౬౨
హంసకారణ్డవాకీర్ణా పమ్పా సౌగన్ధికాన్వితా,

జలే తరుణసూర్యాభై ష్షట్పదాహతకేసరైః. ౬౩
పఙ్కజై శ్శోభతే పమ్పా సమన్తాదభిసంవృతా,
చక్రవాకయుతా నిత్యం చిత్రప్రస్తవనా న్తరా. ౬౪
మాతఙ్గమృగయూథై శ్చ శోభతే సలిలార్థిభిః,

పవనాహతవేగాభి రూర్మిభి ర్విమలేఽమ్బసి. ౬౫
పఙ్కజాని విరాజన్తే తాడ్యమానాని లక్ష్మణ!,
పద్మపత్రవిశాలాక్షీం సతతం పఙ్కజప్రియామ్. ౬౬
అపశ్యతో మే వైదేహీం జీవితం నాభిరోచతే,

అహో కామస్య వామత్వం యో గతా మపి దుర్లభామ్.
స్మారయిష్యతి కల్యాణీం కల్యాణతరవాదినీమ్,

శక్యో ధారయితుంకామో భవే ద ద్యాగతో మయా. ౬౭

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా ! పంపాతీరంబులనుండు చిత్రంబు లయిన వనరాజులయందు అయ్యోష్ఠలంబులందుఁ గిన్నరులుగూడ విహరించు చున్నారు చూడుము. ౬౦

లక్ష్మణుఁడా ! నాలుగుప్రక్కలం జూడుము. మంచివాసనగల యీ కమలంబులు బాలసూర్యులపగిదిఁ బ్రకాశించుచున్నవి. ౬౧

ఈపంపాసరస్సు నిర్మలమగుజలమును కమలంబులును నల్లకలువలును సౌగంధికంబులును గలిగి హంసలతోను గన్నెలేళ్లతోను నొప్పుచు, ఎంతయుఁ బ్రకాశించుచున్నది. ౬౨

పంపా సరస్సు జలమునందుఁ బ్రతితరంగంబులం బ్రతిఫలించినట్టి బాలసూర్యులుంబోలె వెలుంగుచుండునవియుం తుమ్మెదలచే వ్యాపింపఁబడిన కేసరములుగలవియనగు కమలంబులతో నంతటనుఁగూడి యెంతయుఁ బ్రకాశించు చున్నది. ౬౩

పంపాసరస్సు చక్రవాకంబులతోఁగూడి కట్టుకోఁకవలెనుండు చిత్రము లయిన తీరవనంబులతో నొప్పుచు నీళ్లు ద్రావవచ్చినయేనుంగులతోను మృగంబులతోనుఁ గూడినదై యెల్లప్పుడును ప్రకాశించుచున్నది. ౬౪

లక్ష్మణుఁడా ! నిర్మలమయిన జలమునందుఁ గమలంబులు గాలికిఁ బుట్టు తరంగంబులచేఁ గొట్టఁబడుచున్నవై శోభిల్లుచున్నవి. ౬౫

కమలదళంబులుంబోలె విశాలసుందరంబులగు నేత్రంబులుగలదియుం నెల్లప్పుడును గమలంబులపై మిక్కిలియుఁ బ్రీతిగలదియంనగు సీతం జూడ కున్న నాకు బ్రతికియుండుట కెంతమాత్ర మిష్టము లేకున్నది. ౬౬

కల్యాణరూపిణియుం మిక్కిలియుం మంగళకరములగు మాటలం జెప్పు నదియంనగు సీత నష్టయయి యిప్పుడు పొందనలవిగాని స్థితిలోనున్నను ఆబిడను మాటిమాటికిఁ దలఁచుకొనునట్లు చేయుంచున్నాఁడే ! యీమద్మథుఁ డెంత వక్రుఁడు. ౬౭

పుష్పించిన వృక్షములుగల యీవసంతము ఇఁక నాజోలికి రాకుండు.

యది భూయో వసన్తో మాం న హన్యా త్పుష్పితద్రుమః,

యాని స్మరమణీయాని తయా సహ భవన్తి మే. ౬౯
తాన్యేవారమణీయాని జాయన్తే మే తయా వినా,

పద్మకోశపలాశాని దృష్ట్వా దృష్టిర్హి మన్యతే. ౭౦
సీతాయా నేత్రకోశాభ్యాం సదృశా నీతి లక్ష్మణ!,

పద్మకేసరసంసృష్టో వృక్షాన్తరవినిస్సృతః. ౭౧
నిశ్వాసఇవ సీతాయా వాతి వాయు ర్మనోహరః,

సౌమిత్రే! పశ్య పమ్పాయా దక్షిణే గిరిసానుని. ౭౨
పుష్పితాం కర్ణికారస్య యష్టిం పరమశోభనామ్,

అధికం శైలరాజోఽయం ధాతుభి స్సువిభూషితః. ౭౩
విచిత్రం సృజతే రేణుం వాయువేగవిఘుట్టితమ్,
గిరిప్రస్థాస్తు సౌమిత్రే! సర్వత స్సమ్పుష్పితైః. ౭౪
నిష్పత్రైర్హి స్సర్వతో రమ్యైర్గి ప్రదీప్తా ఇవ కింశుకైః,

పమ్పాతీరరుహా శ్చేమే సంసక్తా మధుగన్ధినః. ౭౫
మాలతీమల్లికాషణ్డాగ కరవీరా శ్చ పుష్పితాః,

కేతక్య స్సిన్ధువారా శ్చ వాసన్త్యశ్చ సుపుష్పితాః. ౭౬
మాధవ్యో గన్ధపూర్ణా శ్చ కున్దగుల్మా శ్చ సర్వశః,

నేని నే నెట్లైనను ఇప్పుడు గల్గియుండు మన్మథతాపమును ఓర్చియుండఁ
గలను. ౬౮

ఆసీతతోఁగూడ నుండునప్పుడు ఏయేపదార్థములు నాకు రమణీయ
ములుగనుండెనో ఆపదార్థములన్నియు నిప్పుడు సీతావిరహితుఁడనై యుండు
నప్పుడు మిక్కిలియుఁ దుఃఖకరములుగా నున్నవి. ౬౯

లక్ష్మణుఁడా! ఈకమలదళములఁ జూడగానే యివి సీతాదేవినేత్ర
ములతో సమానములని తోఁచుటవలన సీతాదేవి నేత్రంబులు స్మృతికివచ్చి
యెంతయుఁ దాపము చేయుచున్నవి. ౭౦

కమలకేసరంబులతో సంబంధించి వృక్షంబుల సందులనుండి వీచుచున్న
మందమారుతము సీతాదేవి నిట్టూర్పువలె సురభిలముగాను మనోహరముగాను
నున్నది. ఇందువలన సీతాదేవి నిట్టూర్పు స్మృతికి వచ్చి మిక్కిలియుఁ
దపింపఁజేయుచున్నది. ౭౧

లక్ష్మణుఁడా! పంపాసరస్సునకు దక్షిణపార్శ్వముననున్న పర్వతసానువు
నందు కర్ణికార మొకటి పుష్పించి పరమసుందరముగా సీతాదేవిదేహాలతఁ
దోఁపించుచున్నది చూడుము. ౭౨

నానావిధధాతుభూషితంబగు నీపర్వతము వాయువేగంబుచే నానా
వర్ణములుగల పరాగమును అధికముగా విడుచుచున్నది. ౭౩

లక్ష్మణుఁడా ! పర్వతసానువులు అంతటను జక్కఁగాఁ బుష్పించి
యున్నవియుఁ బత్రములు గొంచెమేని లేనివియును సుందరములునగు పలా
వృక్షములచే జ్వాలలుగలవివలెఁ జూపట్టుచున్నవి. ౭౪

పంపాతీరంబునంబుట్టి యొకటితో నొకటిచేరుకొని వాసన గుబాళించు
చుండు నీపుష్పితంబులగు జాజులును మల్లెలును గన్నేరులును మిక్కిలియుఁ
బ్రకాశించుచున్నవి. ౭౫

సుపుష్పితంబులగు మొగళ్లును సిందువారములును అడవిమొల్లలును
పువ్వుల మంచివాసనగల గురివెందలును ఎంతయుఁ గొప్పచున్నవి చూడుము.

చిరిబిల్వా మధూకా శ్చ వఞ్జులా వకుళా స్తథా. ౭౩
చమ్పకా స్తిలకా శ్చైవ నాగవృక్షా స్సుపుష్పితాః,

నీపా శ్చ వరణా శ్చైవ ఖర్జూరాశ్చ సుపుష్పితాః. ౭౪
పద్మకా శ్చైవ శోభన్తే నీలాశోకా శ్చ పుష్పితాః,

లోధ్రా శ్చ గిరిపృష్ఠేషు సింహకేసరపిఞ్జరాః. ౭౫
అజోకలా శ్చ కురణ్టా శ్చ పూర్ణకాగ పారిభద్రకాః,
చూతాః పాటలయ శ్చైవ కోవిదారా శ్చ పుష్పితాః. ౭౬

ముచులిన్దార్జునా శ్చైవ దృశ్యన్తే గిరిసానుషు,
కేతకోద్దాలకా శ్చైవ శిరీషా శ్శింశుపా ధవాః. ౭౭

శోల్మలీకిం శుకా శ్చైవ రక్తాః కురవకా స్తథా,
తినిశా నక్తమాలాశ్చ చన్దనా స్సన్దనా స్తథా. ౭౮

పుష్పితా స్సుపుష్పితాగ్రాభి ర్లతాభిః పరివేష్టితాఽ,
ద్రుమా నప్యేహ సౌమిత్రే! పమ్పాయా రుచిరా స్సహస్రాన్.

వాతవిక్షిప్తవిటపా నన్యథాసన్నా న్ద్రిమా నివాఽ,
లతా స్సమనువర్తన్తే మత్తా ఇవ వరస్త్రియః. ౮౪

పాదపా న్పాదపం గచ్ఛఽ శైలా శ్చైలం వనాద్వనమ్,
వాతి నైకరసాస్వాదసమ్మోదిత ఇ వానిలః. ౮౫

సుపుష్పితములగు కానుగుచెట్లును ఇప్పచెట్లును పొగడచెట్లును తినాసపు చెట్లును సంపెగచెట్లును బొట్టుగుచెట్లును నాగమల్లెలును ఎంతయుం రాజిల్లు చున్నవి. ౭౭

చక్కఁగా బుష్పించియుండు కదంబవృక్షములును ఉలిమిరిచెట్లును ఖర్జూరవృక్షములును బద్మకంబులును నీలాశోకంబులును బ్రకాశించు చున్నవి. ౭౮

పర్వతసానువులయందు సింహకేసరవర్ణములయిన లొద్దుగుచెట్లును బుష్పితములగు డోడుగుచెట్లును గొజ్జెంగచెట్లును బూర్ణకవృక్షములును వేప చెట్లును మామిడిచెట్లును కలిగొట్టుచెట్లును గోవిదారవృక్షములును ఎంతయుం భాసిలుచున్నవి. ౭౯-౮౦

నారంగవృక్షములును అర్జునవృక్షంబులును గేవఁగి మొగలిచెట్లును విరిగిచెట్లును శిరీషవృక్షములును శింశుపావృక్షములును చంద్రచెట్లును బర్వత సానువులం దున్నవి చూడుము. ౮౧

బూకుగుచెట్లును బలాశవృక్షంబులును ఎట్టిగోరింటచెట్లును నేమివృక్ష ములును నక్తమాలంబులును జందనవృక్షములును స్పందనవృక్షంబులును అగ పడుచున్నవి. ౮౨

లక్ష్మణుఁడా! పుష్పించియుండునవియుఁ బుష్పితాగ్రంబులగు లతలచేఁ బరివేష్టింపఁబడినవియు నగు సుందరములయిన వృక్షము లనేకములు ఈపంపా తీరంబున నున్నవి చూడుము. ౮౩

సమీపంబుననుండు వృక్షంబులు గాలికిఁ గొమ్మలఁ గదలించుచుం డఁగా మదించినట్టి యంత్తమస్త్రీలు ప్రియుం లెటుపోయినను వసలక యను వర్తించునట్లు లతలు ఆవృక్షములను అనుసరించి చలించుచున్నవి. ౮౪

వాయువు ఈవృక్షమునకుండి యావృక్షమునకు ఈపర్వతమునుండి యాపర్వతమునకు ఈవనమునకుండి యావనమునకు సంచరించుచు ఇట్లనేక రసములను ఆస్వాదించుటచేఁదృప్తిఁబొందినదివలె మందముగా వీచుచున్నది.

కేచి త్పరార్ధ్యపుష్పాఢ్యాః పాదపా మధుగన్ధినః,
కేచిన్ముకుళసంవీతాః శ్యామవర్ణా ఇవాఽబభుః. ౮౬

ఇదం మృష్టమిదం స్వాదు ప్రఫుల్లమిద మిత్యపి,
రాగమత్తో మధుకరః కుసుమే ష్వవలీయతే. ౮౭

నిలీయ పున రుత్పత్య సహసాఽన్యత్ర గచ్ఛతి,
మధులుబ్ధో మధుకరః పమ్పాతీర ద్రుమేష్వసౌ. ౮౮

ఇయం కుసుమసంఘాతై రుపస్తీర్ణా సుఖాకృతా,
స్వయం నిపతితై ర్భూమి శ్శయనప్రస్తరై రివ. ౮౯

వివిధా వివిధైః పుష్పై ర్నగసానుషు,
వికీర్ణైః పీతరక్తా హి సౌమిత్రే! ప్రస్తరాః కృతాః. ౯౦

హిమాత్యే పశ్య సౌమిత్రే! వృక్షాణాం పుష్పసమ్భవమ్,

పుష్పమాసే హి తరవ స్సంఘుర్ష్టా దివ పుష్పితాః. ౯౧

ఆహ్వాయన్త ఇ వాన్యోన్యం నాగా ష్షట్పదనాదితాః,
కుసుమోత్తంసవిటపా శ్శోభన్తే బహులక్షణ!. ౯౨

ఏష కార్ణవః పఙ్కీ విగాహ్య సలిలం శుభమ్,
రమతే కాన్తయా సార్ధం కామ ముద్దీపయ న్మమ. ౯౩
మన్దాకిన్యా స్తు య దిదం రూప మేవం మనోహరమ్,

కొన్నివృక్షములు పుష్పములతో నిండి లేచెవాసన గుబాళించుచున్నవి. మఱికొన్ని వికసించినపుష్పము లంతగలేనివై మొగ్గలతోఁగూడి శ్యామవర్ణములుగాఁ దోఁచుచున్నవి. ౮౬

"ఇది రమణీయము. ఇది రసవంతము. ఇది వికసితంబు" అని తుమ్మెద దేనిని వదలఁజాలక మత్తమయి పుష్పములయం దాసక్త మగుచున్నది. ౮౭

ఈతుమ్మెద లేనియపై నాశవలనఁ బంపాతీరవృక్షములయందు ఒక వృక్షముపైఁ గొంతనేపుండ అంత మఱల నెగసి మఱియొకవృక్షముపైకిఁ బోవుచున్నది. ౮౮

ఇచ్చట అతిసుకుమారంబులగు పుష్పములసమూహాములు తమంతనే రాలియుండుటవలన పఱపుచేసినట్లు పరుండుటకు సుఖముగా నున్నది. ౮౯

లక్ష్మణుఁడా! పర్వతసానువులందు ఒక్కొకచోట ఒక్కొకవిధముగా నానావర్ణములయినపుష్పములు రాలియుండుటవలన కొన్నిపచ్చనినియంఁ గొన్నియెఱ్ఱనినియంనుగా నానావర్ణములయిన శయనము లనేకము లేర్పడినవి. ౯౦

లక్ష్మణుఁడా! ఈవసంతర్తువునందు వృక్షములలో పుష్పములు సమృద్ధిగానున్నవి చూడుము.

ఈవసంతర్తువునందు వృక్షములు ఒకటికన్న నొకటి యెచ్చుగాఁ బుష్పింపవలె ననుస్పర్ధగలవివలె మిక్కిలియుఁ బుష్పించియున్నవి. ౯౧

లక్ష్మణుఁడా ! వృక్షములు గాలికిఁ బుష్పములతోనిండిన శిఖరముల నూఁడించుచుఁ బుష్పములతో నిండినవై తుమ్మెదలధ్వనిచే "నే నెచ్చుగాఁ బూచియున్నాను జూడు నే నెచ్చుగాఁ బూచియున్నాను జూడు" మని యొండొంటిఁ బిలుచుకొనునట్లు ఎంతయుఁ బ్రకాశించుచున్నవి. ౯౨

ఈకారండవంబు ప్రియురాలితోఁగూడ జలంబుఁ బ్రవేశించి నాకు మన్మథతాపము వృద్ధిఁబొందునట్లు పరమసంతోషంబునఁ గ్రీడించుచున్నది.

గంగానదికిని ఇట్టి మనోహరమయిన సౌందర్యముకలదేని యప్పటికి

స్థానే జగతి విఖ్యాతా గుణా స్తస్యా మనోరమాః. ౬౮

యది దృశ్యేత సా సాధ్వీ యది చేహ వసేమహి,
స్పృహయేయం న శక్రాయ నామోత్థ్యాయైరఘూత్తమ!. ౬౯

న హ్యేవం రమణీయేషు శాద్వలేషు తయా సహ,
రమతో మే భవే చ్చిన్తా న స్పృహాఽన్యేషు వా భవేత్. ౭౦

అమీ హి వివిధైః పుష్పై స్తరవో రుచిరచ్ఛదాః,
కాననేఽస్మి న్వినా కాన్తాం చిత్త మున్మాదయ న్తి మే. ౭౧

పశ్య శీతజలాం చేమాం సౌమిత్రే! పుష్కరాయుతామ్,
చక్రవాకానుచరితాం కారణ్డవనిషేవితామ్. ౭౨
ప్లవైః క్రౌఞ్చైశ్చ సంపూర్ణాం వరాహమృగసేవితామ్,

అధికం శోభతే పమ్పావికూజద్భి ర్విహఙ్గమైః. ౭౩

దీపయ న్తీవ మే కామం వివిధా ముదితా ద్విజాః,
శ్యామాం చన్ద్రముఖీం స్మృత్వా ప్రియాం పద్మనిభేక్షణామ్.

పశ్య సానుషు చిత్రేషు మృగీభి స్సహి తా న్మృగాన్,
మాం పున ర్మృగశాబాక్ష్యా వైదేహ్యా విరహీకృతమ్. ౧౦౧

వ్యథయ న్తీవ మే చిత్తం సంచర న్త స్తత స్తతః,

గంగానది మనోహరములయిన గుణంబుగలదని లోకంబులఁ బ్రసిద్ధిఁగాంచు టంతయుం యుక్తమగును. ౯౪

రఘూత్తముఁడవగు లక్ష్మణుఁడా! పతివ్రతయగు నాసీత దొరకి మన మందఱిమి నిచ్చటనె యుండుమేని నేను అయోధ్యనుమాత్రమెగాదు దేవేంద్రపదవినిగూడ నాశింపను. ౯౫

ఇట్టి రమణీయములగు శాద్వలప్రదేశములందు, సీతతోఁగూడఁ గ్రీడింపుచుందునేని నా కెంతమాత్రము చింతకలుగదు. మఱి యింకదేని యందు నాశయుఁ గలుగదు. ౯౬

ఈవనంబునందు సుందరపత్రములగునీవృక్షముల నానావిధములయిన పుష్పములంజూచి ప్రియావిరహితుఁడ నగు నామనస్సున కున్మాదము గలుగు చున్నది. ౯౭

లక్ష్మణుఁడా! చల్లని జలముగలదియుఁ గమలంబులతో నొప్పుచున్న దియుఁ జక్రవాకంబులు కారండవంబులు నీరుకోళ్లు క్రౌంచంబులు మొదలగు పక్షులతోఁ గూడినదియుఁ నీళ్లుద్రావుటకై వచ్చిన వరాహంబులతోను మృగంబులతోనుఁ గూడినదియునగు నీ పంపాసరస్సును జూడుము. ౯౮

పంపాసరస్సు మధురముగాఁ గూయుంపక్షులతో నెంతయు నొప్పు చున్నది. ౯౯

నానావిధములయినపక్షులు సంతుష్టంబులయి మధురముగాఁగూయుచు యీవనమధ్యస్థయుంను జంద్రునింబోలు మొగంబుగలదియుఁ గమలంబులవంటి కన్నులుగలదియునగు ప్రియురాలిందలఁచుకొనుచున్న నాకు మన్మథవికారము మఱిమఱి వృద్ధిఁబొందునట్లు చేయుచున్నవి. ౧౦౦

చిత్రములగు పర్వతసానులందు జింకలు ఆఁడుజింకలతోఁగూడి క్రీడించుచున్నవి. నేనొ యిట్టు జింకపిల్లకుంబోలె సుందరంబులగు కన్నులుగల సీతను విడిచి బాధపడుచున్నాను. జూడుము. ౧౦౧

మృగపక్షిసమూహములతో నొప్పుచున్న రమణీయంబగు నీపర్వత

అస్మిం స్తానుని రమ్యే హి మత్తద్విజగణాయుతే. ౧౦౩

పశ్యేయం యది తాం కాన్తాం తత స్స్వస్తి భవే న్మమ,
జీవేయం ఖలు సౌమిత్రే ! మయా సహ సుమధ్యమా. ౧౦౩
సేవతే యది వై దేహీ పమ్పాయాః పవనం సుఖమ్,

పద్మసౌగన్ధికవహం శివం శోకవినాశనమ్. ౧౦౪
ధన్యా లక్ష్మణ ! సేవన్తే పమ్పాపవనమారుతమ్,

శ్యామా పద్మపలాశాక్షీ ప్రియా విరహితా మయా. ౧౦౫
కథం ధారయతి ప్రాణా న్వివశా జనకాత్మజా,

కిన్ను వక్ష్యామి రాజానం ధర్మజ్ఞం సత్యవాదినమ్. ౧౦౬
సీతయా జనకం పృష్టః కుశలం జనసంసది,
యా మా మనుగతా మన్దం పిత్రా ప్రవ్రాజితం వనమ్. ౧౦౭
సీతా సత్పథ మాస్థాయ క్వను సా వర్తతే ప్రియా,

తయా విహీనః కృపణః కథం లక్ష్మణ ! ధారయే. ౧౦౮
యా మా మనుగతా రాజ్యా ద్భ్రష్టం విగతచేతసమ్,

త చ్చా ర్వంశ్చితపక్ష్మాక్షం సుగన్ధి శుభ మవ్రణమ్. ౧౦౯
అపశ్యతో ముఖం తస్యా స్సీదతీవ మనో మమ,

స్మితహాస్యా న్తరయుతం గుణవ న్మధురం హితమ్. ౧౧౦

సానువునందు, ఆచ్చటచ్చట సంచరించుచున్న మృగాదులు నామనస్సున
కెచ్చుగా దుఃఖము గలిగించుచున్నవి. ౧౦౨

నేను బ్రియంరాలిం జూతునేని యప్పటికి నాకు మంగళంబు గలుగును.
లక్ష్మణుఁడా ! సుందరమయిన నడుముగల సీతయును నాతోఁగూడ
పంపాసరస్సునియొక్క యీమనోహరంబగు మందమారుతము ననుభవించునేని
నేను సుఖముగా జీవించియుందును. ౧౦౩

లక్ష్మణుఁడా! కమలసౌగంధికంబుల గంధమును వహించునదియుం మంగళ
కరంబును దుఃఖనాశనంబు నగు పంపాసమీపవర్తివనంబుల మందమారుతమును
బ్రియురాండ్రతోఁగూడ ననుభవించుట పుణ్యవంతులగువారికే ఘటిల్లును.

యీవనమధ్యస్థయంను గమలదలంబులవంటి కన్నులుగలదియంనగు జనక
మహారాజపుత్రియయిన సీత నన్ను విడిచి పరవశయయి ప్రాణంబు లెట్లు
దాల్చియుండును? ౧౦౪

నలువురిలోపుట ధర్మజ్ఞుఁడును సత్యవాదియు నగు జనకమహారాజు
నన్ను సీతాదేవిక్షేమం బడుగఁగానే నాయన కేమి చెప్పఁగలను ? ౧౦౫

ఏసీత తండ్రిచే నడవికిఁ దఱుమఁబడిన నిర్భాగ్యుఁడ నగునన్ను
సన్మార్గము నవలంబించి వెంబడించివచ్చెనో అట్టిప్రియురాలు ఇప్పు డెచ్చట
నున్నది? ౧౦౬

లక్ష్మణుఁడా ! ఎవ్వతె రాజ్యభ్రష్టుఁడను దుఃఖితుండ నగు నన్ను
వెంబడించివచ్చెనో అట్టి సీతనువిడిచి యీదుఃఖంబుసహించుచు నెట్లు జీవింపఁ
గలను ? ౧౦౭

సుందరమును సుందరములయిన జొప్పవెండ్రుకలతోఁగూడిన కన్నులు
గలదియుం సుగంధియుం మంగళకరంబును ఎంతమాత్రము మచ్చమరుగు
లేనిదియుం నగు నా సీతాదేవి మొగంబుఁ జూడకుండుటవలన నామనస్సు
ఎంతయుం దుఃఖము నొందుచున్నది. ౧౦౮

లక్ష్మణుఁడా ! స్వాభావికమయిన చిఱునగవుతో నడుము నాగంతుక

వైదేహ్యా వాక్య మతులం కదా శ్రోష్యామి లక్ష్మణ!,

ప్రాప్య దుఃఖం వనే శ్యామా సా మాం మన్మథకర్శితమ్. ౧౧౧
నష్టదుఃఖేవ హృష్టేవ సాధ్వీ సా ధ్వభ్యభాషత,

కింను వక్ష్యామి కౌసల్యా మయోధ్యాయాం నృపాత్మజ!.
క్వ సా స్నుషేతి పృచ్ఛన్తీం కథం చాతిమనస్వినీమ్,

గచ్ఛ లక్ష్మణ! పశ్య త్వం భరతం భ్రాతృవత్సలమ్. ౧౧౩
న హ్యహం జీవితుం శక్ష్యే మృతే జనకాత్మజామ్,

ఇతి రామం మహాత్మానం విలపన్త మనాథవత్ . ౧౧౪
ఉవాచ లక్ష్మణో భ్రాతా వచనం యుక్త మవ్యయమ్,

సంస్తమ్భ రామ! భద్రం తే మా శుచః పురుషోత్తమ!. ౧౧౫
నేదృశానాం మతి ర్మన్దా భవ త్యకలుషాత్మనామ్.

స్మృత్వా వియోగజం దుఃఖం త్యజ స్నేహం ప్రియే జనే.
అతిస్నేహపరిష్వఙ్గా ద్వర్తి ర్దార్ద్రేపి దహ్యతే,

యది గచ్ఛతి పాతాళం తతో హ్యధిక మేవ వా. ౧౧౭
సర్వథా రావణ స్తావ న్న భవిష్యతి రాఘవ!,

ముగా వచ్చు నవ్వుతోను ఒప్పుచున్నదియం గుణవంతంబును మధురమును హితమును అసదృశంబునగు సీతాదేవి నోటవచ్చుమాటను మఱిల నెవ్వడు వినఁగలను ?

౧౧౦

యావనమధ్యస్థయగు పతివ్రతయఁయిన యాసీత తాను వనంబున దుఃఖమే పొందుచుండినను నేను మన్మథబాధితుఁడ నగునప్పుడు తాను దుఃఖమె యెఱుఁగనట్లును సంతోషమె పొందియున్నట్లును నాకు సంతోష కరంబు లగుమాటలు చెప్పుచు నన్ను సంతోషపెట్టును. ౧౧౨

రాచకొమరుఁడవగు లక్ష్మణుఁడా ! అయోధ్యకుఁ బోఁగానే "సీతోఁ గూడ రాజ్యసుఖంబుల నన్నిఁటిని విడిచి పరమపాతివ్రత్యంబున నడవికివచ్చి కులంబునకుఁ గీర్తిదెచ్చినట్టి నామొద్దుకోడ లెచ్చట?" అని పరమసాధ్వికయగు కౌసల్య యడగితే ఆబిడకు బదు లేమి యెట్లు చెప్పఁగలను! ౧౧౩

లక్ష్మణుఁడా! నీవుపోయి భ్రాతృవత్సలుండగు భరతుంజూడుము; జనక మహారాజ పుత్రియగు నాసీతను విడిచి నేనెంతమాత్రము జీవింపఁజాలను. అని రాముఁడు విలపించెను. ౧౧౪

ఇట్లనాథపగిది విలపించుచున్న మహాత్ముఁడగు రాముంజూచి తమ్ముఁ డగు లక్ష్మణుఁడు యుక్తంబును ఎంతమాత్రము మాఱువలుకఁ గూడనిదియంనగు నీమాటఁ జెప్పెను. ౧౧౫

పురుషోత్తముఁడవగు రాముఁడా ! దుఃఖము నణఁచుకొనుము; నీకు మంగళముగలుగుఁగాక; దుఃఖింపవలదు; మహాత్ములగు నీయట్టివారలకు బుద్ధి యెంతమాత్రము కలుషముగాదు. ౧౧౬

మిక్కిలియం స్నేహముంచుటచేతనె వెనుక వియోగముగలుగునప్పుడు అధికము దుఃఖముఁగలుగు ననున్యాయమును దలంచి ప్రియజనమునం దధిక స్నేహమును విడువుము. అతిస్నేహముండునేని తడిసినపత్తిగూడ దహింపఁ బడును. (స్నేహమనఁగా నూనె ప్రీతియని రెండర్థములు). ౧౧౭

రాముఁడా ! పాతాళమునకుఁ బోయినను మఱియం నంతకన్న నధిక స్థలమున కెందుఁబోయినను రావణుఁడేమో యింక జీవించియుండఁజాలఁడు.

ప్రవృత్తి ర్లభ్యతాం తావ త్తస్య పాపస్య రక్షసః. ౧౧౮
తతో ఽస్యతి వా సీతాం నిధనం వా గమిష్యతి,
యది యా త్యదితే ర్గర్భం రావణ స్సహ సీతయా. ౧౧౯
తత్రా ప్యేనం హనిష్యామి న చే ద్ధాస్యతి మైథిలీమ్,

స్వాస్థ్యం భద్రం భజ స్వార్య! త్యజ్యతాం కృపణా మతిః.
అర్థోఽ నష్టకార్యార్థై ర్నాయత్నే నాధిగమ్యతే,

ఉత్సాహో బలవా నార్య! నా స్త్యుత్సాహా త్పరం బలమ్.
సోత్సాహ స్యాస్తి లోకేఽస్మిన్ న కిఞ్చిదపి దుర్లభమ్,

ఉత్సాహవ న్తగ పురుషా నావసీద న్తి కర్మసు. ౧౨౩
ఉత్సాహమాత్ర మాశ్రిత్య సీతాం ప్రతిలభేమహి,
త్యజ్యతాం కామవృత్తత్వం శోకం సన్న్యస్య పృష్ఠతః. ౧౨౩
మహోత్సాహం కృతోత్సాహ మాత్మానం నావబుధ్యసే,

ఏవం సమ్బోధిత స్తత్ర శోకోపహతచేతనః. ౧౨౪
న్యస్య శోక ఞ్చ మోహ ఞ్చ తతో ధైర్య ముపాగమత్,

సోఽభ్యతిక్రామ దవ్యగ్ర స్తా మచిన్త్యపరాక్రమః. ౧౨౫
రామగ పమ్పాం సుచిరాం రమ్యపారిప్లవద్రుమామ్,

నిరీక్షమాణ స్సహసా మహోత్సాసవ్యం వనం నిర్ఝరకన్దరాంశ్చ,
ఉద్విగ్నచేతా స్సహలక్ష్మణేనవిచార్య దుగిఖోపహతగ ప్రతస్థే.

పాపిష్ఠుఁడగు నారావణుఁనిజాడమాత్రము మనకుఁ దెలియువలెను. అంత నతఁడు సీతనేని యివ్వవలయును. లేక మరణమునేని పొందవలెను. ౧౦౯

రావణుఁడు సీతం దీసికొని పాఱిపోయి యింద్రునితల్లియగు నదితి దేవిగర్భములోకిఁ జొచ్చిసను అచ్చటఁగూడ సీత నివ్వఁడేని యతని వధించి పుచ్చెదను. ౧౧౮

పూజ్యుఁడవగు రాముఁడా ! మంగళకరమయిన ధైర్యము నవలంబించుము. దీనబుద్ధిని విడువుము. ధైర్యమువిడిచి ప్రయత్నముచేయకుండు వారలకు ఎంతమాత్రము కార్యసిద్ధి కాదు. ౧౨౦

పూజ్యుఁడవగు రాముఁడా! ఉత్సాహము బాలబలముగలది. ఉత్సాహమునకన్న నధికబలము వేఱులేదు ఉత్సాహముగలవానికి లోకంబున దుర్లభమయినది కొంచెమేని లేదు. ౧౨౧

ఉత్సాహముగల పురుషులు ఎట్టికార్యములందేని క్లేశంబునొందరు; మన ముత్సాహ మొకటిమాత్రము ఆశ్రయింతుమేని సీతం బొందఁగలము.

దుఃఖము వెనుకకుఁ ద్రోసి యీమన్మథవ్యాపారమును జయింపుము. మహాప్రభావుండవు మహాబుద్ధివగు నిన్ను నీవే మఱిచియుంన్నావు. అని లక్ష్మణుండు రామునకుఁ జెప్పెను. ౧౨౩

అట్లు దుఃఖాక్రాంతహృదయుఁడగు రాముఁడు ఈప్రకారంబున లక్ష్మణునిచే బోధింపఁబడినవాఁడై దుఃఖమోహాములను విడిచి యంత ధైర్యమునొందెను. ౧౨౫

అచింత్యపరాక్రముఁడగు నారాముఁడు అంత నెంత మాత్రము మోహవశతఁజెందక సుందరములును గాలికిఁ జలించునవియునగు వృక్షములుగలదియు సుందరంబునగు నాపంపాసరస్సును అతిక్రమించిపోయెను. ౧౨౭

మహోత్సుఁడగు రాముఁడు లక్ష్మణునితోఁగూడ నానసంబుతయం నెల యేళ్లను బర్వతగుహాలను జూచి సీతను వెదకి దిగులొంది దుఃఖితహృదయుఁడై శీఘ్రంబునఁ బోయెను. ౧౩౬

తం మత్తమాతఙ్గవిలాసగామీ
గచ్ఛన్త మవ్యగ్రమనా మహాత్మా,
స లక్ష్మణో రాఘవ మప్రమత్తో
రరక్ష ధర్మేణ బలేన చైవ. ౧౩

తా వృక్ష్యమూకస్య సమీపచారీ
చర న్దదర్శాద్భుతదర్శనీయా,
శాఖామృగాణా మధిప స్తరస్వీ
వితత్రసే నైవ చిచేష్ట కిఞ్చిత్. ౧౪

సతౌ మహాత్మా గజమన్దగామీ
శాఖామృగ స్తత్ర చిరం చరన్తౌ,
దృష్ట్వా విషాదం పరమం జగామ
చిన్తాపరీతో భయ భారమగ్నః. ౧౫

త మాశ్రమం పుణ్యసుఖం శరణ్యం
సదైవ శాఖామృగసేవితా న్తమ్,
త్రస్తా శ్చ దృష్ట్వా హరయోఽభిజగ్ము
ర్మహోజసౌ రాఘవలక్ష్మణౌ తౌ. ౧౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ప్రథమ స్సర్గః.

ద్వి తీ య స్స ర్గః

తౌ తు దృష్ట్వా మహాత్మానౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
వరాయుధధరౌ వీరౌ సుగ్రీవ శ్చింతయోఽభవత్. ౧

ఉద్విగ్నహృదయ స్సర్వా దిశ స్సమవలోకయన్,
న వ్యతిష్ఠత కస్మింశ్చిద్దేశే వానరపుఙ్గవః. ౨

మదపుటేనుఁగువలె సవిలాసముగా నడచువాఁడును మహోత్సాహుడునగు లక్ష్మణుఁడు మనసునఁ జలనము నేమఱుపాటును లేనివాఁడై అట్లు రాజ నీతులు మొదలగుధర్మములు చెప్పుటచేతను తనబలము నుగ్గడించుటచేతను పోవు చున్నరాము నెంతమాత్రము వ్యసనముఁ బొందనీయక రక్షించుచుండెను.

ఋశ్యమూకపర్వతంబున నుండునట్టిబలవంతుఁడగు వానరరాజు సుగ్రీవుఁడు ఒకానొకప్పుడు పంపాసమీపంబున విహరించుచుఁ జూపరుల కాశ్చర్యము గలిగించునట్టి యారామలక్ష్మణులం జూచి భయమఁజెంది నిశ్చేష్టుఁడయ్యెను. ౧౨

మహాబలుండును ఏనుఁగువలె మందగంభీరముగా నడచువాఁడు నగు నాసుగ్రీవుఁడు ఆపంపాతీరవనంబున బహుకాలము తిరుగుచున్న ఆరామ లక్ష్మణులంజూచి వారిరూపాతిశయమునకు చింతనొంది మిక్కిలియుం భీతుఁడై పరమదుఃఖము నొందెను. ౧౩

ఆసుగ్రీవునిసచివులగు వానరులుగూడ మహోపరాక్రములగు నారామ లక్ష్మణులంజూచి "వీరలువాలిచేఁ బంపబడినవా" రనియెంచి వాలిపక్షంబు వారికిఁ బొందసలవిగానిదియుఁ బవిత్రంబును సుఖకరంబును వాసయోగ్య మును వానరసేవితంబునగు నామతంగాశ్రమంబుఁ జొచ్చిరి. ౧౪

ఇది యొకటవసర్గము.

రెండవ సర్గము

ఉత్తమలక్షణములుగల దేహములు గలవారలును ఉత్తమాయుధం బులు ధరించినవారలును బరాక్రమవంతులునగునన్నదమ్ముల నారామలక్ష్మణులఁ జూచినంతనె సుగ్రీవుఁడు భయంబునొందెను. ౧

వానరశ్రేష్ఠుఁడగు సుగ్రీవుఁడు మనస్సున భయముఁజెంది దిక్కుల నన్నింటిని జూచుచు ఒక్కచోటను నిలువఁడయ్యెఁ. ౨

నైవ చక్రే మనః స్థానే వీక్షమాణో మహాబలో,
కపేగ పరమభీతస్య చిత్తం వ్యవససాద హ. 3

చింతయిత్వా స ధర్మాత్మా విమృశ్య గుణలాఘవమ్,
సుగ్రీవగ పరమోద్విగ్న స్సహైవరనుచరై స్సహ. ౪

తత స్స సచివేభ్యస్తు సుగ్రీవః ప్లవగాధిపః,
శశంస పరమోద్విగ్నగి పశ్యం స్తౌ రామలక్ష్మణౌ. ౫
ఏతౌ వన మిదం దుర్గం వాలిప్రణిహితౌ ధ్రువమ్,
ఛద్మనా చీరవసనౌ ప్రచరన్తా వి హాగతౌ. ౬

తత స్సుగ్రీవసచివా దృష్ట్వా పరమధన్వినౌ,
జగ్ముర్గిరితటా త్తస్మా దన్య చ్ఛిఖర ముత్తమమ్. ౭

తే క్షిప్ర మధిగ మ్యాథ యూథపా యూథపర్ష భమ్,
హరయో వానరశ్రేష్ఠం పరివా రోప్యపతస్థిరే. ౮
ఏక మేకాయనగతాగి ప్లవమానా గిరే ర్గిరిమ్,
ప్రక్రమ్యాయన్తో వేగేన గిరీణాం శిఖరా ణ్యపి. ౯

తతశ్శాఖామృగా స్సర్వే ప్లవమానా మహాబలాః,
బభఞ్జు శ్చ నగాం స్తత్ర పుష్పితాన్ద్రుమసంశ్రితాన్. ౧౦
ఆప్లవన్తో హరివరా స్సర్వత స్తం మహాగిరిమ్,
మృగమార్జారశార్దూలాం స్త్రాసయన్తో యయు స్తదా. ౧౧
తత స్సుగ్రీవసచివాగి పర్వతేన్ద్రం సమాశ్రితాః,
సుగ్రీవస్య కపిముఖ్యేన సర్వేప్రాజ్ఞలయ స్థితాః. ౧౨

ఆసుగ్రీవుఁడు మహాబలశాలులగు నారావులక్ష్మణులం జూచుచు వెచ్చోటనునిలువ నొల్లడయ్యె. అట్లు పరమభీకుఁ డగుసుగ్రీవునిమనస్సు మిక్కిలియం దుఃఖమునొందెను. ౩

ధర్మాత్ముఁడగు నాసుగ్రీవుఁడు అట్లు దుఃఖితుఁడై నిలిచియుండుట యందును బరుగెత్తుటయందును ఏదికష్టమో ఏదిసుఖమోవిమర్శించి సచివుల యందఱితోఁగూడ మిక్కిలియం భయపడెను. ౪

అంత వానరేశ్వరుండగు నాసుగ్రీవుఁడు ఆరామలక్ష్మణులఁజూచుచుఁ బరమభీతుఁడై అసంగతి యంతయుఁ దనమంత్రులకుఁ జెప్పెను. ౫

వీరలు వాలిచేఁ బంపఁబడినవారలయి కపటంబున నారచీరలుగట్టుకొని మునివేషంబువేసికొని తిరుగుచు నిచ్చటికి దుర్గమంబగు నిష్వనంబునకు వచ్చినారు. ఇదినిశ్చయము. అని సుగ్రీవుడు మంత్రులకుఁ జెప్పెను. ౬

అంత సుగ్రీవునిసచివులగు వానరులు మహాధనుర్ధరులగు నారామలక్ష్మణులంజూచి ఆపర్వతసానుపుననుండి మఱియొక యున్నతమగు పర్వత శిఖరమునకుఁ బోయిరి. ౭

అంత నావానరవీరులు అచ్చటచ్చటనుండి వానరశ్రేష్ఠుండగు సుగ్రీవునియొద్దకువచ్చి యతనిం బరివేష్టించి కొలిచియుండిరి. ౮

ఆవానరులు వేగంబునఁ బర్వతశిఖరంబుఁజూడ జలనంబునొంద ఈపర్వతంబుననుండి యాపర్వతంబున కెగురుచుఁ బదకందఱు నొకస్థానంబుఁజేరి సుగ్రీవుఁబరివేష్టించి కొలిచియుండిరి. ౯

అంత మహాబలశాలఁలగు నావానరులందఱు ఎగురుచుఁ బర్వతంబుల
ండు పుష్పితవృక్షంబుల విఱిచిరి. ౧౦

అప్పుడు వానరవీరులు ఆబుశ్యమూకపర్వతంబంతయుం నెగురుచు పిల్లులు పెద్దపులులు మొదలగు మృగంబుల వెఱపించుచుఁ బోయిరి.
అంత సుగ్రీవునిసచివులందఱు పర్వత శ్రేష్ఠంబగు బుశ్యమూకపర్వ
రి వానరేంద్రుఁడగు సుగ్రీవునియొద్ద చేతులు మొగిడ్చి కొలిచి ౧౨

తత స్తం భయసంవిగ్నం వాలికిల్బిషజిత్కృతమ్,
ఉవాచ హనుమా న్వాక్యం సుగ్రీవం వాక్యకోవిదః, ౧౩

సంభ్రమ స్త్యజ్యతా మేష సరై స్త్వా క్వాలికృతే మహాన్,
మలయోఽయం గిరివరో భయం నేహా స్తి వాలినః. ౧౪
యస్తా దుద్విగ్న చేతా స్త్వం ప్రద్రుతో హరిపుఙ్గవ!
తం క్రూరదర్శనం క్రూరం నేహ పశ్యామి వాలినమ్. ౧౫
యస్మాత్తవ భయం సౌమ్య! పూర్వజా త్వాపకర్షణాః,
స నేహ వాలీ దుష్టాత్మా నతే పశ్యా మ్యహం భయమ్. ౧౬

అహో శాఖామృగత్వం తే వ్యక్త మేవ ప్లవఙ్గమ!
లఘుచి త్తతయాఽత్మానం న స్థాపయసి యో మతౌ. ౧౭

బుద్ధివిజ్ఞానసంపన్న ఇఙ్గితై స్సర్వ మాచర,
న హ్యశబుద్ధిం గతో రాజా సర్వభూతాని శా స్తి హి. ౧౮

సుగ్రీవస్తు శుభం వాక్యం శ్రుత్వా సర్వం హనూమతః,
తత శ్శుభతరం వాక్యం హనూమ న్త మువాచ హ. ౧౯
దీర్ఘ బాహూ విశాలాక్షౌ శరచాపాసిధారిణౌ,
కస్య న స్యా దభయం దృష్ట్వా హ్యేతౌ సురసుతోపమౌ.

వాలిప్రణిహితావేతౌ శఙ్కేఽహం పురుషో త్తమౌ,
రాజానో బహుమిత్రా శ్చ విశ్వాసో నాత్ర హి క్షమః.

అంత మాటలుచెప్పుటయందుఁ బండిత హనుమంతుఁడు వాలియొ
పీరి బంపియుండునని శంకించి భయపీడితుఁడైయున్న సుగ్రీవుఁజూచి
యిట్లనిచె ప్పెను. ౧౩

మీఅలందఱు ఇట్లు వాలినిమిత్తమయి మహాభయంబు నొందవలదు.
ఇదిబుష్యమూకపర్వతము. ఇచ్చట వాలివలన కొంతమాత్రము భయములేదు.
వానరశ్రేష్ఠుడవగు సుగ్రీవుఁడా! నీవెవ్వనివలన భయపడి పరుగెత్తు
చున్నావో అట్టిక్రూరుఁడును క్రూరకర్ముడునగు వాలి యిక్కడ నగపడలేదు.
సౌమ్యుడవగు సుగ్రీవుఁడా నీవు పాపకర్ముడగు నే వాలివలన భయంబు
నొందుచున్నావో అట్టిదుష్టాత్ముడగు వాలి యిచ్చటలేఁడు. కాబట్టి నీకెంత
మాత్రముభయముగలుగునని నాకు తోఁచలేదు. ౧౪

వానరుఁడవగు సుగ్రీవుఁడా! నీ విట్లు లఘుబుద్ధివై బుద్ధితోఁ
జక్కఁగా విచారింపక చాపలంబు నొందుచున్నావుకావున నీవానరత్వము
స్పష్టమగుచున్నది. ౧౬

బుద్ధియం విజ్ఞానంబును గలవాఁడవైబుద్ధిబలంబున నితరులయింగిత
ములచే వారియభిప్రాయంబుఁ దెలిసి సమస్తకార్యంబులఁ జేయుదుము. బుద్ధిలేని
రాజు ఎంతమాత్ర జనులఁ బాలింపఁజాలఁడు అని హనుమంతుఁడు సుగ్రీ
వునితోఁ జెప్పెను. ౧౭

సుగ్రీవుఁడు హనుమంతుఁడు చెప్పినమంగళకరంబగు మాటనంతయుం
విని హనుమంతుంజూచి మఱియుం మంగళకరంబగు నీమాటఁ జెప్పెను. ౧౯

ఆజానుబాహువులును విశాలంబులగు నయనంబులుగల వారలును
ధనుర్బాణంబులను ఖడ్గంబులను దాల్చినవారలును దేవతుల్యులు నగుపీరలం
జూచితే ఎవ్వనికి భయంబు గలుగదు. ౨౦

వాలి యిచ్చటికి వచ్చియుండెనాఁడని నామనసులో లేదు; ఈపురుష
శ్రేష్ఠులను వాలి నాపైకిఁ బంపినాఁడని నాకుఁ దోఁచుచున్నది; రాజులు
పెక్కండ్రు స్నేహితులుగలవారలు; కావున రాజవిషయమందు ఎంతమాత్రము
సమ్మతముంచరాదు. ౨౧

అరయ శ్చ మనుష్యేణ విజ్ఞేయా శ్చన్న చారిణః,
విశ్వస్తా నా మవిశ్వస్తా రన్యేషు ప్రహర న్తి హి. ౩౨

కృత్యేషు వాలీ మేధావీ రాజానో బహుదర్శనాః,
భవ న్తి పరహన్తార స్తే జ్ఞేయాగ్ని ప్రాకృతై ర్నరైః. ౩౩

తా త్వయా ప్రాకృతే నైవ గతా స్త్వా జ్ఞేయా ప్లవఙ్గమ!
ఇఙ్గితా నాం ప్రకారై శ్చ రూపవ్యాభాషణేన చ. ౩౪

లక్ష్మయస్వ తయో ర్భావం ప్రహృష్టమనసౌ యది,
విశ్వాసయ న్స్పృశంసాభి రిఙ్గితై శ్చపునఃపునః. ౩౫
మమై వాభిముఖం స్థిత్వా పృచ్ఛ త్వం హరిపుఙ్గవ!,
ప్రయోజనం ప్రవేశస్య వన స్యాస్య ధనుర్ధరౌ. ౩౬

శుద్ధాత్మానౌ యది త్వేతౌ జానీహి త్వం ప్లవఙ్గమ!,
వ్యాభాషితై ర్వా విజ్ఞేయా స్యా ద్దుష్టాదుష్టతా తయోః. ౩౭

ఇత్యేవం కపిరాజేన సందిష్టో మారుతాత్మజః,
చకార గమనే బుద్ధిం యత్ర తౌ రామలక్ష్మణౌ. ౩౮
తథేతి సమ్పూజ్య వచస్తు తస్య త
త్కపే స్సుభీమస్య దురాసదస్య చ,

మనుష్యుడు రహస్యముగా సంచరించుశత్రువులను గనిపెట్టియుండవలయును; లేనియెడ వారలు తమ్ము నమ్మునట్లుచేసికొని తాము మఱిల మనలనమ్మక మన మేమఱియుండునప్పుడు మనలఁ బ్రహరింతురు. ౩౨

వాలి కార్యములచేయుటయందు మిక్కిలియుం బుద్ధిమంతుఁడు: రాజులు పెక్కుపాయములశత్రువులం బొరిగొనఁజూతురు. కాఁబట్టి బుద్ధిమంతులు దీనమగువేషమును దాల్చినవారలై వారల యభిప్రాయముఁ దెలియవలయును. ౩౩

హనుమంతుఁడా! నీవు ప్రాకృతవేషంబుఁదాల్చి వారలయొద్దకుఁ బోయి వారియింగితభేదములచేతను సౌమ్యులుగానుండుటయో అసౌమ్యులుగానుండుటయో మొదలయిన లక్షణములచేతను వారలతోఁ బరస్పరము సంభాషించుటచేతను వారలయథార్థస్థితిని దెలిసికొనవలయును. ౩౪

వానరోత్తముఁడవగు హనుమంతుఁడా! వారియభిప్రాయము తెలిసికొనుము; వారిమనసునఁ గీడుతలంపుండునేని వారియింగితంబులచే వారిమనోగతంబు నెఱుంగుచు వారిని స్తోత్రంబులచేనబ్బించి మాటిమాటికి అనుకూలవాక్యములచే నీపై వారల కనుకూలాభిప్రాయము గలుగునట్లుచేసి ధనుర్ధరులయి వారలీవనంబునకు వచ్చుటకుఁగారణంబు నడుగుము. ౩౫

హనుమంతుఁడా! వీరలు శుద్ధమయిన మనస్సుగలవారలె యయినచో మన వారలతో మాటలాడవలసినప్రకారము నీకుఁదెలిసియే యున్నది; వారి మాటలచేతనే వారుదుష్టులో అదుష్టులో యెఱుంగవచ్చును. అని సుగ్రీవుండు హనుమంతునితోఁజెప్పెను. ౩౬

వాయుపుత్రుండగు హనుమంతుఁడు వానరరాజుసుగ్రీవుఁడాజ్ఞాపించినది విని ఆరామలక్ష్మణు లుండుస్థలమునకుఁ బోఁదలఁచెను. ౩౭

మహానుభావుఁడగు హనుమంతుఁడు భయంకరాకారుఁడును శత్రువులకు దురాసదుండు నగుసుగ్రీవునిమాటను అట్లె కావించెదనని శ్లాఘించి

మహానుభావో హనుమా న్యయా తదా
స యత్ర రామోఽతిబల శ్చ లక్ష్మణః. ౨౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ద్వితీయ స్సర్గః. ౨

తృతీయస్సర్గః

వచో విజ్ఞాయ హనుమాం స్తుగ్రీవస్య మహాత్మనః,
పర్వతా దృశ్యమూలాత్తు పుప్లువే యత్ర రాఘవౌ. ౧

కపిరూపం పరిత్యజ్య హనూమా న్మారుతాత్మజః,
భిక్షురూపం తతో భేజే శతబుద్ధితయా కపిః. ౨
తత స్స హనుమా న్వాచా శ్లక్ష్ణయా సుమనోజ్ఞయా,
వినీతవ దుపాగమ్య రాఘవౌ ప్రణిపత్య చ. ౩
ఆబభాషే తదా వీరౌ యథావ త్పూర్వశంస చ,
సంపూజ్య విధివ ద్వీరో హనూమా న్మారుతాత్మజః. ౪
ఉవాచ కామతో వాక్యం మృదు సత్యపరాక్రమౌ,

రాజర్షి దేవ ప్రతిమౌ తాపసౌ సంశితవ్రతౌ. ౫
దేశం కథ మిమం ప్రాప్తౌ భవన్తౌ వరవర్ణినౌ,
త్రాసయన్తౌ మృగగణా నన్యాం శ్చ వనచారిణః,. ౬
పమ్పాతీరరుహా న్వృక్షా న్వీక్షమాణౌ సమన్తతః,

ఇమాం నదీం శుభజలాం శోభయన్తౌ తపస్వినౌ. ౭
ధైర్యవన్తౌ సువర్ణాభౌ కౌ యువాం చీరవాససౌ,
నిశ్వసన్తౌ వరభుజౌ పీడయన్తౌ విమాః ప్రజాః. ౮
సింహవిప్రేక్షితౌ వీరౌ సింహాతిబలవిక్రమౌ,

రాముఁడును మహాబలుఁడునగు లక్ష్మణుఁడు నుండుచోటికిఁ బోయెను. ౯౯

ఇది రెండవ సర్గము.

మూఁడవ సర్గము

హనుమంతుఁడు మహాబుద్ధిశాలియగు సుగ్రీవునియభిప్రాయంబు దెలిసి కొని ఆబుళ్యమూకపర్వతంబుననుండి రామలక్ష్మణు లుండుస్థలంబునకు ఎగిరి పోయెను. ౧

అంత వాయుకుమారుఁడగు హనుమంతుఁడు మోసపుచ్చవలెనని బుద్ధి గలవాఁడగుటచే వానరరూపంబువిడిచి బ్రహ్మచారిరూపంబు దాల్చెను. ౨

అంతనప్పుడు ఆహనుమంతుఁడు పరాక్రమవంతులగు నారామలక్ష్మణుల యొద్దకు వినయమునం బోయి వారలకు నమస్కరించి మృదుమధురమయిన మాటలతో వారలఁజూచి యిట్లని ప్రశంసించెను. ౩

పరాక్రమశాలియగు వాయుకుమారుఁడైన హనుమంతుఁడు సత్యపరాక్రముల నారామలక్ష్మణులను యథావిధిఁబూజించి మృదుమధురవాక్యంబున నిట్లని చెప్పెను. ౪

మీరలు రాజర్షులరును దేవతుల్యులరును దాపసులరును వ్రతదీక్షితులరును స్నిగ్ధరూపులరుగా నున్నారు; మీర లిచ్చటి కెట్లువచ్చిరారు? ౫

మీరలు గాంభీర్యాదులచే వనంబునఁదిరుగు మృగాదులను వెఱపించుచుఁ బంపాతీరంబున మొలచియుండు వృక్షంబులసౌందర్యంబుఁ గండ్లారం జూచుచు వచ్చుచున్నారు. ౬

మంగళకరమయిన జలముగల యీపంపాసరస్సును ప్రకాశింపఁజేయుం చున్న వారలును దపస్వులరును ధైర్యవంతులరును మంచిరంగుగల వారలును నారచీరలుగట్టుకొన్న వారలును మార్గాయాసంబున నిట్టూర్పులు పుచ్చుచున్న వారలును సుందరములును ఏనుఁగుతొండము వంటివియుం

శక్రచాపనిభే చాపే గృహీత్వా శత్రుసూదనౌ. ౯
శ్రీమన్తౌ రూపసమ్పన్నౌ వృషభశ్రేష్ఠవిక్రమౌ,
హస్తిహస్తోపమభుజౌ ద్యుతిమన్తౌ నరర్షభౌ. ౧౦

ప్రభయా పర్వతేన్ద్రోఽయం యువయోర్వ రవభాసితః,

రాజ్యార్హౌ వసురప్రఖ్యౌ కథం దేశ మిహాగతౌ. ౧౧
పద్మపత్రేక్షణౌ వీరౌ జటామణ్డలధారిణౌ,

అన్యోన్యసదృశౌ వీరౌ దేవలోకా దివాగతౌ. ౧౨
యదృచ్ఛ యేవ సంప్రాప్తౌ చన్ద్రసూర్యౌ వసున్ధరామ్,

విశాలవక్షసౌ వీరౌ మానుషౌ దేవరూపిణౌ. ౧౩
సింహస్కన్ధౌ మహోత్సాహౌ సమదావి వ గోవృషౌ,

ఆయతౌ శ్చ సువృత్తౌ శ్చ బాహావగ పరిఘోపమౌ. ౧౪
సర్వాభూషణభూషార్హౌ కిమర్థం న విభూషితౌ,

ఉభౌ యోగ్యౌ వహం మన్యే రక్షితుం పృథివీ మిమామ్. ౧౫
ససాగరవనాం కృత్స్నాం విన్ధ్యమేరువిభూషితామ్,

ఇమే చ ధనుషీ చిత్రే శ్లక్ష్ణే చిత్రానులేపనే. ౧౬

నగు బాహువులుగలవారలును ఈమృగాదులను వెఱపించుచున్నవారలును సింహమునకుఁబోలె గంభీరవీక్షణంబుగలవారలును బరాక్రమవంతులరును సింహమునకన్నను అధికమయినపరాక్రమంబులు గలవారలును ఇంద్ర ధనుస్సువంటి మహాధనుస్సుల ధరించినవారలును శత్రుహంతలరును శ్రీమంతులరు రూపసంపన్నులరు ఆఁబోతులుంబోలె నడచువారలు మహాతేజులరు పురుష శ్రేష్ఠులరునగు మీర లెవ్వరు? ౧౦

మీదేహకాంతిచేత పర్వతశ్రేష్ఠమగు నీబుళ్యమూకపర్వతము ప్రకాశింపఁజేయఁబడుచున్నది.

రాజ్యార్హులరును దేవసమానులరును గమలదలంబులు బోలు నయనంబులు గలవారలును బరాక్రమవంతులరును నగుమీరలు జటామండలంబు దాల్చి యివ్వనంబున కెట్లువచ్చినారు. ౧౧

మీరు సౌందర్యంబున నొకరివలెనొకరున్నారు. స్వర్గంబుననుండి వచ్చినదేవతలవలె నున్నారు. యదృచ్ఛచేభూమికివచ్చిన చంద్రసూర్యులనందగియున్నారు. ౧౨

మీరలు విశాలమయిన వక్షస్థలములుగలవారలు పరాక్రమవంతులరు. మనుష్యులయిననను దేవతలవలెనున్నారు. సింహమునకుంబోలె నున్నతంబులయిన మూఁపులుగలవారలును అధికమయిన యుత్సాహముగలవారలు; మదించినయాఁబోతులవలెనున్నారు. ౧౩

ఆజానుదీర్ఘములును గుండ్రములును పరిఘలంబోలినవియుం సమస్త భూషణములచేతను నలంకరింపఁదగినవియు నగునీభుజములు భూషణములచే నలంకరింపఁబడకున్నవేల ? ౧౪

మీరిద్దఱును సముద్రంబులతోను వనంబులతోను వింధ్యమేరు పర్వతంబులతోను నొప్పుచున్న యీసమస్తభూమండలమునుఁ బాలింప నర్హులని తలంచుచున్నాను. ౧౫

చూపరుల కచ్చెరువు గలిగించునవియు సుందరంబులును అద్భుత

ప్రకాశేతే యథేన్ద్రస్య వజ్రే హేమవిభూషితే,

సమ్పూర్ణా నిశితై ర్బాణై స్తూణా శ్చ శుభదర్శనాః. ౧౬
జీవితాన్తకరై ర్ఘోరై శ్శ్వసద్భి రివ పన్నగైః,

మహాప్రమాణౌ విస్తీర్ణౌ తప్తహాటకభూషితౌ. ౧౭
ఖడ్గౌ వేతౌ విరాజేతేనిర్ముక్తౌ వివ పన్నగౌ,

ఏవం మాం పరిభాషన్తం కస్మా ద్వై నాభిభాషథః. ౧౮
సుగ్రీవో నామ ధర్మాత్మా కశ్చి ద్వానరయూథపః,
వీరో వినికృతో భ్రాత్రా జగద్భ్రమతి దుఃఖితః. ౧౯

ప్రాప్తోఽహం ప్రేషిత స్తేన సుగ్రీవేణ మహాత్మనా,
రాజ్ఞా వానరముఖ్యానాం హనూమా న్నామ వానరః. ౨౧
యువాభ్యాం సహ ధర్మాత్మా సుగ్రీవ స్సఖ్య మిచ్ఛతి,

తస్య మాం సచివం విత్తం వానరం పవనాత్మజమ్. ౨౨
భిక్షురూపప్రతిచ్ఛన్నం సుగ్రీవప్రియకామ్యయా,
ఋశ్యమూకా దిహ ప్రాప్తం కామగం కామరూపిణమ్. ౨౩

ఏవ ముక్త్వా తు హనుమాం స్తౌ వీరౌ రామలక్ష్మణౌ,
వాక్యజ్ఞౌ వాక్యకుశలగ పున ర్నోవాచ కించన. ౨౪

ఏత చ్ఛ్రుత్వా వచ స్తస్య రామో లక్ష్మణ మబ్రవీత్,

మయిన కాంచనానులేపనంబు గలవియునగు నీధనుస్సును కాంచనభూషితంబు లగు నింద్రుని వజ్రాయుధంబులపగిదిఁ బ్రకాశించుచున్నవి. ౧౬

సుందరములయిన యాయస్ముఖములును తీక్ష్ణములును ఘ్రాణనాశకరంబులును భయంకరములును గోపంబున నిట్టూర్పులు వుచ్చుచున్న సర్పములుం బోలె నున్నవియునగు బాణములచే నిండియున్నవి. ౧౭

మిక్కిలియుం దీర్ఘములును విశాలములును మంచిబంగారముచే నలంకృతంబులు నగునీఖడ్గంబులు కుబుసముఁవీడిన పన్నగంబులభంగిఁ బ్రకాశించుచున్నవి. ౧౮

ఇట్లు నేనెంతమాటలాడినను నాతో మీరేల బదులు వలుకకున్నారు?

ధర్మాత్ముఁడును మహాపరాక్రమశాలియుం నగుసుగ్రీవుఁ డనువానరరాజు అన్నచేఁ దఱుమఁగొట్టఁబడినవాఁడై దుఃఖితుఁడై భూమిందిరుగుచున్నాఁడు. ౨౦

హనుమంతుఁడను వానరుండగునేను మహాత్ముఁ డగువానరోత్తముల కెల్ల రాజయిన సుగ్రీవునిపనుపున నిచ్చటికి వచ్చినాను. ౨౧

ధర్మాత్ముఁడగు నాసుగ్రీవుఁడు మీతో సఖ్యముసేయఁ గోరుచున్నాఁడు.

నేను ఆసుగ్రీవునిసచివుఁడను వానరుఁడను వాయుపుత్రుఁడను సుగ్రీవుని ప్రియంబుపొంటె బ్రహ్మచారిరూపంబుదాల్చి ఋశ్యమూకపర్వతంబునుండి యిచ్చటికి వచ్చినాను. తలఁచినచోటి కెల్లం బోవఁగలవాఁడను. కామరూపుఁడను. అనితెలిసికొనుఁడు అని హనుమంతుఁడు రామలక్ష్మణులతోఁ జెప్పెను. ౨౨-౨౩

మాటలుచెప్పుటయందుఁ బండితుఁడగు హనుమంతుఁడు మాటలయందుఁ బండితులును వీరులునగు నా రామలక్ష్మణులతో నీప్రకారమునజెప్పి మఱి యేమియుఁ జెప్పక యూరకుండెను. ౨౪

శ్రీమంతుఁడగు రాముఁడు హనుమంతుని మాటనువిని మొగంబు సంతో-

ప్రహృష్టవదన శ్శ్రీమా న్వాగ్మితరం పార్శ్వతః స్థితమ్. 27
సచివోఽయం కపీంద్రస్య సుగ్రీవస్య మహాత్మనః,
త మేవ కాంక్షమాణస్య మ మాంతిక ముపాగతః. 28
త మభ్యభాష సౌమిత్రే! సుగ్రీవసచివం కపిమ్,
వాక్యజ్ఞం మధురై ర్వాక్యై స్స్నేహయుక్త మరిందమ! 29

నానృగ్వేదవినీతస్య నాయజుర్వేదధారిణః,
నాసామవేదవిదుష శ్శక్య మేవం ప్రభాషితుమ్. 30
నూనం వ్యాకరణం కృత్స్నమనేన బహుధా శ్రుతమ్,
బహు వ్యాహర తాఽనేన న కించి దపశబ్దితమ్. 31

న ముఖే నేత్రయో ర్వాపి లలాటే చ భ్రువో స్తథా,
అన్యే ష్వపి చ గాత్రేషు దోష స్సంవిదితః క్వచిత్. 32

అవిస్తర మసందిగ్ధ మవిలంబిత మద్రుతమ్,
ఉరస్థ్సం కంఠగం వాక్యం వర్తతే మధ్యమే స్వరే. 33

సంస్కారక్రమసమ్పన్నా మద్రుతా మవిలంబితామ్,
ఉచ్చారయతి కల్యాణీం వాచం హృదయహారిణీమ్. 34

అనయా చిత్రయా వాచా త్రిస్థానవ్యంజనస్థయా,
కస్య నారాధ్యతే చిత్త ముద్యతాసే రరే రపి. 35

ఏవంవిధో యస్య దూతో న భవే త్పార్థివస్య తు,
సిధ్యంతి హి కథం తస్య కార్యాణాం గతయోఽనఘ!. 36

షంబు చూపట్ట సమీపంబుననున్న తమ్మునిలక్ష్మణుఁజూచి యిట్లని చెప్పెను.

ఈతఁడు మహాత్ముఁడగు వానరరాజు సుగ్రీవుని సచివుఁడు. ఆసుగ్రీ
వునే చూడఁగోరుచుండు నాయొద్దకు నచ్చినాఁడు. ౩౬

శత్రువుల నడఁగఁద్రొక్కినట్టి లక్ష్మణుఁడా! మాటలు చెప్పుటయందుఁ
బండితుఁడును మనలయందు స్నేహముగలవాఁడునగు సుగ్రీవసచివుఁడైన యా
వానరునితో నీవు మధురవచనంబుల మాటలాడుము. ౩౭

ఋగ్యజుస్సామవేదంబుల మూఁడింటిని అధ్యయనింపనివానికి ఎంత
మాత్ర మిట్టు మాటలాడుట కలవిగాదు. ౩౮

ఈతఁడు వ్యాకరణమును బెక్కుమార్లు చక్కఁగాఁ జదివియుండెనని.
ఇది నిశ్చయము. ఏలయనఁగా ఈతఁడు ఇంతసేపు మాటలాడుచున్నను గొంచె
మేని యపశబ్దం బితనినోట కాలేదు. ౩౯

ఈతఁడు మాటలాడుచుండఁగా ఇతని ముఖంబునందుఁగాని కన్ను
లందుఁగాని లలాటంబునందుఁగాని కనుబొమలందుగాని యితరములయిన యవ
యవములందుగాని యెండేనియం సెంతమాత్రము దోషము అగపడలేదు.

మఱియం మాటలు శబ్దవిస్తారముగాని అక్షరాదిసందేహముగాని లేక
యంత యాలస్యముగాని మఱివేగముగాని గలవిగాక ఉరస్థానోద్గతంబులై
కంఠమునందుండి మధ్యమస్వరంబున వినఁబడుచున్నవి. ౪౦

ఈతఁడు వ్యాకరణాధ్యయనమువలనం గలిగినశబ్దశుద్ధితోను అక్షర
శుద్ధితోనుం గూడినదియం నింత వేగంబును అంత యాలస్యంబును లేనియం
మంగళకరంబులును మనోహరంబునగునట్లు వాక్యంబు నుచ్చరించుచున్నాఁడు.

ఆశ్చర్యకరమయిన యర్థముగలదియం ఉరఃకంఠశిరస్సులను మూఁడు
స్థానములందు స్పష్టముగాఁ బలుకుచున్నదియంనగు నీమాటలచేత ఛేదించుటకుఁ
గత్తిచేఁబట్టియుండు కత్రువైనను ఎవ్వఁడు సంతోషము నొందఁడు.

పాపరహితుఁడవగు లక్ష్మణుఁడా! ఇట్టి సమర్థుఁడగు దూతలేనియెడ
రాజునకుఁ గార్యసిద్ధి లెట్లు కాఁగలవు? ౪౨

ఏవం గుణగణై ర్యుక్తా యస్య స్యుః కార్యసాధకాః,
తస్య సిద్ధ్యన్తి సర్వార్థా దూతవాక్యప్రచోదితాః. 3౫

ఏవ ముక్తస్తు సౌమిత్రి స్సుగ్రీవసచివం కపిమ్,
అభ్యభాషత వాక్యజ్ఞో వాక్యజ్ఞం పవనాత్మజమ్. 3౬

విదితా నౌ గుణా విద్వం! స్తుగ్రీవస్య మహాత్మనః,
త మేవ చావాం మార్గావ సుగ్రీవం ప్లవగేశ్వరమ్. 3౭

యథా బ్రవీషి హనుమం! స్తుగ్రీవవచనా దిహ,
త త్తథా హి కరిష్యావో వచనా త్తవ సత్తమ! 3౮

త త్తస్య వాక్యం నిపుణం నిశమ్య
ప్రకృష్టరూపః పవనాత్మజః కపిః,
మన స్సమాధాయ జయోపపత్తౌ
సఖ్యం తదా కర్తు మియేష తాభ్యామ్. 3౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే, తృతీయస్సర్గః.

చతుర్థస్సర్గః

తతః ప్రహృష్టో హనుమా న్కృత్యవా నితి తద్వచః,
శ్రుత్వా మధురసంభాషం సుగ్రీవం మనసా గతః. ౧

భవ్యో రాజ్యాగమ స్తస్య సుగ్రీవస్య మహాత్మనః,
య దయం కృత్యవా న్ప్రాప్తః కృత్యం చైత దుపాగతమ్. ౨

ఏరాజునకు ఇట్టి గుణవంతులయిన కార్యసాధకులయిన భృత్యులుందురో ఆరాజు కార్యములన్నియు అతనికి శ్రమములేకయె భృత్యులసామర్థ్యము చేతనె జయము నొందును. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 31

మాటలు చెప్పుటయందుఁ బండితుఁడగులక్ష్మణుఁడు రామునిమాటను విని మాటలయందుఁ బండితుఁడును సుగ్రీవుని సచివుఁడునగు వాయుపుత్రుని హనుమంతుం జూచి యిట్లనియె. 32

పండితుఁడవగు హనుమంతుఁడా ! మహోత్సుఁడగు సుగ్రీవుని సుగుణంబులు మాకుఁదెలియఁను. వానరరాజగు నాసుగ్రీవునే మేమును ఇప్పుడు వెదకుచున్నాము. 33

ఉత్తముఁడవగు హనుమంతుఁడా! నీవు ఇప్పుడు సుగ్రీవునియోగంబున నేనిచెప్పితివో దాని నీవు చెప్పినప్రకారమునఁనే గావించెదము. అని లక్ష్మణుఁడు హనుమంతునితోఁ జెప్పెను. 34

అంత వాయుకుమారుఁడగు హనుమంతుఁడు చతురుఁడయినలక్ష్మణుఁడు చెప్పినమాటను విని సంతుష్టుఁడై సుగ్రీవునకు వాలిజయంబు గలుగునని మనంబునఁ దలఁచి ఆరామలక్ష్మణులతో సుగ్రీవునకు స్నేహంబు గలిగింపఁ గోరెను. 35

ఇది మూఁడవసర్గము.

నాలవసర్గము

అంత హనుమంతుఁడు మధురంబయిన యాలక్ష్మణుని మాటను విని రామునకును సుగ్రీవునితోఁ గార్యమున్నదని తెలియంటచే సంతుష్టుఁడై మనస్సున సుగ్రీవుఁ దలఁచుకొనెను. 1

ఈరాముఁడు సుగ్రీవునితోఁ గార్యముగలిగివచ్చినాఁడు. రామునికిఁ గార్యమును ముఖ్యముగా నున్నది. కావున మహోత్సుఁడగు సుగ్రీవునకు రాజ్యలాభము కాఁగలదు. అని హనుమంతుఁడు చింతించెను. 2

తతః పరమసంహృష్టో హనూమాన్ ప్లవగర్షభః,
ప్రత్యువాచ తతో వాక్యం రామం వాక్యవిశారదః. 3
"కిమర్థం త్వం వనం ఘోరం పమ్పాకాననమణ్డితమ్,
ఆగత స్సానుజో దుర్గం నానావ్యాళమృగాయుతమ్." 4

తస్య తద్వచనం శ్రుత్వా లక్ష్మణో రామచోదితఃి,
ఆచచక్షే మహాత్మానం రామం దశరథాత్మజమ్. 5
"రాజా దశరథో నామ ద్యుతిమా న్ధర్మవత్సలఃి,
చాతుర్వర్ణ్యం స్వధర్మేణ నిత్యమే వాభ్యపాలయత్. 6

న ద్వేష్టా విద్యతే తస్య న చ స ద్వేష్టి కఞ్చన,
సచ సర్వేషు భూతేషు పితామహ ఇవాపరఃి. 7

అగ్నిష్టోమాదిభి ర్యజ్ఞై రిష్టవా నాప్తదక్షిణైఃి,

త స్యాయం పూర్వజః పుత్రో రామో నామ జనై శ్శ్రుతఃి.
శరణ్య స్సర్వభూతానాం పితు ర్నిర్దేశపారగఃి,
వీరో దశరథ స్యాయం పుత్రాణాం గుణవత్తమఃి. 8
రాజలక్షణసమ్పన్న స్సంయుక్తో రాజసమ్పదా,

రాజ్య దభ్రిష్టో వనే వస్తుం మయా సార్ధ మి హాగతఃి. 10

భార్యయా చ మహాతేజా స్సీతయాఽనుగతో వశీ,
దినక్షయే మహాతేజాఃి ప్రభ యేవ దివాకరఃి. 11

అంత మాటలు చెప్పుటయందుఁ బండితుఁడును వానరో త్తముఁడు
నగుహానుమంతుఁడు పరమసంతుష్టుఁడై రాముం జూచి యిట్లనియె. ౩

నీవును దమ్ముఁడును, భయంకరంబును బంపాసమీపవనాలంకృతం
బును నానావిధములయిన సర్పములతోను మృగములతోనుఁ గూడినదియును
దుష్ప్రవేశంబునగు దండకారణ్యంబున కెందుకు వచ్చినారు? ౪

లక్ష్మణుఁడు హనుమంతునిమాటను విని రామప్రేరితుఁడై హనుమంతు
నకు రాముని ప్రభావంబును దశరథపుత్ర త్వాదులునుం జెప్పెను. ౫

కాంతిమంతుఁడును బరమధార్మికుఁడునగు దశరథుఁ డనుమహారాజు
తనధర్మమును వదలక బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులను నాలుగువర్ణములను
ఎల్లప్పుడును దప్పక పరిపాలించుచుండెను: ౬

ఆదశరథుఁడు ఒకనిపై ద్వేషము నుంచువాఁడుకాఁడు. అట్టినిపై
ద్వేషముగలవాఁడును ఎవ్వఁడును లేఁడు. అతఁడు సమస్తలోకంబులయందును
రెండవబ్రహ్మదేవుఁ డనఁ బరమదయాళుఁడై యుత్తముఁడై యుండెను. ౭

ఆదశరథుఁడు సంపూర్ణముగా దక్షిణ లిచ్చి యగ్నిష్టోమాదియాగ
ములు గావించెను.

ఈతఁడు ఆదశరథుని జ్యేష్ఠకుమారుఁడు రాముఁడను పేరఁ బ్రసిద్ధుఁడు.
సమస్తభూతంబులను రక్షించువాఁడు. తండ్రియాజ్ఞ మీఱనివాఁడు.

ఈతఁడు మహాపరాక్రమశాలి. దశరథుని కొడుకులలో గుణంబుల
నుత్తముఁడు. జ్యేష్ఠుఁడగుటచే రాజలక్షణంబులతోను రాజసంపదతోనుఁ
గూడినవాఁడు. ౯

అట్టి ఈరాముఁడు రాజ్యభ్రష్టుఁడై వనవాసంబు సేయుటకై నాతోఁ
గూడ నిచ్చటికి వచ్చినాఁడు. ౧౦

మహాతేజుఁడగు సూర్యుని సాయంకాలంబునందుఁ గాంతి వెంబడించు
నట్లు భార్య సీతాదేవియుం రాజ్యభ్రష్టుఁడైవచ్చ మహాతేజుఁడగు రాముని
వెంబడించి వచ్చెను. ౧౧

అహ మస్యావరో భ్రాతా గుణై ర్దాస్య ముపాగతః,
కృతజ్ఞస్య బహుజ్ఞస్య లక్ష్మణో నామ నామతః. ౧౪
సుఖార్హస్య మహార్హస్య సర్వభూతహితాత్మనః,
ఐశ్వర్యేణ చ హీనస్య వనవాసాశ్రితస్య చ. ౧౩

రక్షసాఽపహృతా భార్యా రహితే కామరూపిణా,
తచ్చ న జ్ఞాయతే రక్షః పత్నీ యే నాస్య సా హృతా. ౧౨

దను ర్నామ దితేః పుత్త్ర శ్శాపా ద్రాక్షసతాం గతః,
ఆఖ్యాత స్తేన సుగ్రీవ స్సమర్థో వానరర్షభః. ౧౫

స జ్ఞాస్యతి మహావీర్య స్తవ భార్యాపహారిణమ్,
ఏవ ముక్త్వా దను స్స్వర్గం భ్రాజమానో గత స్సుఖమ్. ౧౬

ఏత త్తే సర్వ మాఖ్యాతం యాథాతథ్యేన పృచ్ఛతః,
అహం చైవ హి రామశ్చ సుగ్రీవం శరణం గతౌ. ౧౭
ఏష దత్త్వా చ విత్తాని ప్రాప్య చానుత్తమం యశః,
లోకనాథః పురా భూత్వా సుగ్రీవం నాథ మిచ్ఛతి. ౧౮

పితా యస్య పురా హ్యాసీ చ్ఛరణ్యో ధర్మవత్సలః,
తస్య పుత్త్ర శ్శరణ్య శ్చ సుగ్రీవం శరణం గతః. ౧౯

సర్వలోకస్య ధర్మాత్మా శరణ్య శ్శరణం పురా,
గురుర్మే రాఘవ స్సోఽయం సుగ్రీవం శరణం గతః. ౨౦

నేను ఈతనితమ్ముఁడను. నాపేరు లక్ష్మణుఁ డందురు. తనకుఁ బరులు
కొంచె ముపకారముఁ జేసినను దానిని మిక్కిలియం నధికముగాఁ దలఁచువాఁ
డును బహుశ్రుతుఁడును సుఖంబు ననుభవింపఁదగినవాఁడును బూజనీయుఁ
డును సర్వభూతంబులయం మేలునే గోరుచుండువాఁడు నగు నీరాముఁడు
ఐశ్వర్యహీనుఁడయ్యు వనవాసంబు నొందినవాఁడైనను ఇతనిగుణంబులచే
నే నితనికి దాసుఁడనై వచ్చినాను. ౧౨-౧౩

మేము లేనికాలమునందుఁ గామరూపియగు రాక్షసుఁడొకఁడు ఈతని
భార్య నపహరించెను. ఆభార్య నపహరించిన రాక్షసుఁ డెవఁడో తెలియ
కున్నది. ౧౪

దనువంశజుఁడు శ్రీయనుదానవుని పుత్రుఁడునగు నొకప్రసిద్ధదానవుఁ
డుశాపంబున రాక్షసుఁడై యుండెను. అతఁడు వానరోత్తముఁడగు సుగ్రీ
వుఁడు సమర్థుఁడని చెప్పెను. ౧౫

"మహాపరాక్రమశాలియగు నాసుగ్రీవుఁడు నీభార్య నపహరించిన
రాక్షసుఁ దెలిసికొనఁగలఁడు" అని రామునికిఁ జెప్పి యాకబంధుఁడు దేది
ప్యమానుఁడై సుఖంబుగా స్వర్గంబునకుఁ బోయెను. ౧౬

నీ వడిగినావు కావున మాసమాచారమంతయుం యథార్థముగా నీకుఁ
జెప్పినాను. నేనును రాముఁడు మీసుగ్రీవుని శరణుఁబొందితిమి. ౧౭

ఈమహాత్ముఁడు యాచకులకు నానావిధధనంబు లొసఁగియుం నసదృశ
మయిన కీర్తిఁబొంది లోకనాథుఁడనఁ బ్రసిద్ధినొందియుం నిప్పుడు సుగ్రీ
వునిం దనకు నాథుఁడుగాఁ గోరుచున్నాఁడు. ౧౮

ఎవ్వనితండ్రి దశరథమహారాజు మున్ను ధర్మవత్సలుఁడై శరణా
గతులఁదప్పక రక్షించువాఁడను బిరుదువహించియుండెనో అట్టివాని కుమారుఁ
డును శరణాగతరక్షణధురంధరుఁడు నగు రాముఁడు ఇప్పుడు సుగ్రీవుని
శరణుఁబొందినాఁడు. ౧౯

మున్ను సమస్తలోకంబునకు శరణ్యుఁడై రక్షకుఁడై యుండిన నాయ
న్నయగు రాముఁ డిప్పుడు సుగ్రీవుని శరణుఁబొందినాఁడు. ౨౦

యస్య ప్రసాదే సతతం ప్రసీదేయు రిమాః ప్రజాః,
స రామో వానరేన్ద్రస్య ప్రసాద మభికాఙ్క్షతే. ౧౧

యేన సర్వగుణోపేతాః పృథివ్యాం సర్వపార్థివాః,
మానితా స్సతతం రాజ్ఞా సదా దశరథేన వై. ౧౨
త స్యాయం పూర్వజః పుత్ర స్త్రిషు లోకేషు విశ్రుతః,
సుగ్రీవం వానరేన్ద్రం తు రామ శ్శరణ మాగతః. ౧౩
శోకాభిభూతే రామే తు శోకార్తే శరణం గతే,
కర్తు మర్హతి సుగ్రీవః ప్రసాదం హరియూథపః." ౧౪

ఏవం బ్రువాణం సౌమిత్రిం కరుణం సాశ్రులోచనమ్.
హనూమా న్ప్రత్యువా చేదం వాక్యం వాక్యవిశారదః. ౧౫

ఈదృశా బుద్ధిసమ్పన్నా జితక్రోధా జితేన్ద్రియాః.
ద్రష్టవ్యా వానరేన్ద్రేణ దిష్ట్యా దర్శన మాగతాః. ౧౬

స హి రాజ్యా త్పరిభ్రష్టః కృతవైర శ్చ వాలినా,
హృతదారో వనే త్యక్తో భ్రాత్రా వినికృతో భృశమ్. ౧౭

కరిష్యతి స సాహాయ్యం యువయో రార్యకా త్మజః,
సుగ్రీవ స్సహ చాస్మాభి స్సీతాయాః పరిమార్గణే. ౧౮

ఇత్యేవ ముక్త్వా హనుమా న్లక్ష్మణం మధురయా గిరా.
బభాషే సోఽభిగచ్ఛేమ సుగ్రీవ మితి రాఘవమ్. ౧౯
ఏవం బ్రువాణం ధర్మాత్మా హనుమ న్తం స లక్ష్మణః,

ఎవ్వఁడు అనుగ్రహించినచో ఈప్రజలందఱు నెల్లప్పుడు సమస్తా
భీష్టంబులం బొంది సంతుష్టులయి యుండుదురో అట్టిరామఁ డిప్పుడు వానర
రాజగు సుగ్రీవుని యనుగ్రహమును గోరుచున్నాఁడు. ౨౧

ఎవ్వఁడు శరణాగతులయిన భూమియందలి సమస్తరాజులను ఎల్లప్పుడు
సమస్తోపచారంబులతోఁ గూడినవారిం జేసి రక్షించెనో అట్టి మహారాజు
దశరథుని జ్యేష్ఠపుత్రుఁడును ముల్లోకంబులం బ్రసిద్ధికెక్కినవాఁడునగు
రామఁడు వానరరాజమాత్రుఁ డైన సుగ్రీవుని శరణొందుచున్నాడు.

ఇట్లు దుఃఖపరవశుఁడై దుఃఖపీడితుఁడై శరణుచొచ్చిన రాముని విష
యమయి వానరరాజగు సుగ్రీవుఁడు అనుగ్రహముసేయవలయుఁను అని
లక్ష్మణుఁడు చెప్పెను. ౨౨

మాటలయందుఁ బండితుఁడగు హనుమంతుఁడు ఇట్లు వినువారికిని
దుఃఖముగలుగునట్లుగాఁ గన్నుల నీళ్లుగాఁ జెప్పుచున్న లక్ష్మణుఁ జూచి
యీమాటం జెప్పెను. ౨౩

ఇట్టిబుద్ధిమంతులరును జితక్రోధులరును జితేంద్రియులరు నగు మిమ్మే
వానరరాజు సుగ్రీవుఁడు వెదకికొనివచ్చి చూడవలయుఁను. అతని భాగ్యవశం
బున అతనికి దర్శనంబగుటకై మీరలైయే వచ్చినారు. ౨౪

ఆ సుగ్రీవుఁడును అన్నయగు వాలితో వైరంబుగొని యతఁడు తన
భార్యను హరించి తన్ను వంచించి తఱుమగొట్టఁగా రాజ్యభ్రష్టుఁడై వనం
బున నున్నాఁడు. ౨౫

సూర్యపుత్రుఁడగు నా సుగ్రీవుఁడు మాతోనుఁగూడ సీతాదేవిని
వెదకుటయందు మీకు సహాయుఁడై యుండఁగలఁడు. అని హనుమంతుఁడు
చెప్పెను. ౨౬

ఆహనుమంతుఁ డీప్రకారంబున మృదుమధురవాక్యంబునం జెప్పి మఱల
రాముంజూచి "ఇంక సుగ్రీవునియొద్దకుఁ బోవుదము" అని చెప్పెను. ౨౭

ధర్మాత్ముఁడగు నాలక్ష్మణుఁడు ఈప్రకారంబునం జెప్పుచున్న హను

ప్రతిపూజ్య యథాన్యాయ మిదం ప్రోవాచ రాఘవమ్. 30

కపిః కథయతే హృష్టో యథాఽయం మారుతాత్మజః,
కృత్యవాం స్తోఽపి సంప్రాప్తః కృతకృత్యోఽసి రాఘవ!, 31

ప్రసన్నముఖవర్ణశ్చ వ్యక్తం హృష్టశ్చ భాషతే,
నానృతం వక్ష్యతే వీరో హనుమా న్మారుతాత్మజః. 32

తత స్సతు మహాప్రాజ్ఞో హనుమా న్మారుతాత్మజః,
జగామాఽదాయ తౌ వీరౌ హరిరాజాయ రాఘవౌ. 33

భిక్షురూపం పరిత్యజ్య వానరం రూప మాస్థితః,
పృష్ఠ మారోప్య తౌ వీరో జగామ కపికుఞ్జరః. 34

స తు విపులయశాః కపిప్రవీరః
పవనసుతః కృతకృత్యవ త్ప్రీహృష్టః,
గిరివర ముదారవిక్రమః ప్రయాత
స్స శుభమతి స్సహ రామలక్ష్మణాభ్యామ్. 35

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే చతుర్థస్సర్గః.

పఞ్చమ స్సర్గః

ఋశ్యమూకా త్తు హనుమా న్గత్వా తు మలయం గిరిమ్,
ఆచచక్షే తదా వీరౌ కపిరాజాయ రాఘవౌ. 1

ఆయం రామో మహాప్రాజ్ఞ స్సంప్రాప్తో దృఢవిక్రమః,

మంతుని యథాన్యాయముగా దూతను బూజింపవలసినరీతిం బూజించి రాముం జూచి యిట్లనియె. 30

రాముఁడా! నామాటలకు వాయుపుత్రుఁడగు నీహానుమంతుఁడు సంతుష్టుఁడై యథార్థముగాఁ జెప్పుచున్నాఁడు. ఆసుగ్రీవునికిని మనపలనఁ బని యున్నది. కాఁబట్టి నీవు కృతార్థుఁడ వైతివి. 31

వీరుఁడగువాయుపుత్రుఁడు హానుమంతుఁడు ప్రసన్నమయిన ముఖ వర్ణముతో సంతుష్టుఁడై స్పష్టముగామాటలాడుచున్నాఁడు. గావున నితఁడు చెప్పినది యబద్ధముకాదు అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. 32

అంత మహాపండితుఁడగు వాయుకుమారుఁడు హానుమంతుఁడు పరాక్రమవంతులగు నారామలక్ష్మణులను దీసికొని వానరరాజు సుగ్రీవునొద్దకుఁ బోయెను 33

వానరోత్తముఁడగు హానుమంతుఁడు బ్రహ్మచారిరూపంబును విడిచి మఱల నిజమయిన వానరరూపంబునొంది వీరులగునారామలక్ష్మణులను వీపుపై నెక్కించుకొని పోయెను. 34

మహాకీర్తిసంపన్నుఁడును మహాపరాక్రమశాలియు మహాబుద్ధిమంతుఁడునగు వాయుకుమారుఁడు హానుమంతుఁడు "ఇంక దక్కక సుగ్రీవు నభీష్టంబు నెఱవేఱఁగలదు" అని సంతుష్టుఁడై రామలక్ష్మణులతోఁ గూడ ఋశ్యమూకపర్వతంబునకుఁ బోయెను. 35

ఇది నాలవసర్గము.

ఐదవసర్గము

హానుమంతుఁడు ఋశ్యమూకపర్వతంబుననుండి ఋశ్యమూకప్రాంతం బుననుండు మఱియపర్వతంబునకుఁబోయి వానరరాజు సుగ్రీవుంజూచి యతనికి రామలక్ష్మణులు వచ్చియుండుటం జెప్పెను. 1

మహాపండితుఁడును దృఢపరాక్రముఁడు నగురామునిడును అతని

లక్ష్మణేన సహ భ్రాత్రా రామోఽయం సత్యవిక్రమః. ౫

ఇక్ష్వాకూణాం కులే జాతో రామో దశరథాత్మజః,
ధర్మే నిగదితశ్చైవ పితు ర్నిర్దేశపారగః. ౩

త స్యాస్య వసతోఽరణ్యే నియతస్య మహాత్మనః,
రావణేన హృతా భార్యా స త్వాం శరణ మాగతః. ౪

రాజసూయాశ్వమేధై శ్చ వహ్నయే నాభితర్పితః,
దక్షిణా శ్చ త థోత్సృష్టా గావ శ్శతసహస్రశః. ౫
తపసా సత్యవా క్యేన వసుధా యేన పాలితా,
స్రీహేతో స్తస్య పుత్రోఽయం రామ స్త్వాం శరణం గతః. ౬

భవతా సఖ్యకామౌ తౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
ప్రతిగృ హ్యార్చయ సైవ్యౌ పూజనీయతమౌ వుభౌ. ౭

శ్రుత్వా హనుమతో వాక్యం సుగ్రీవో హృష్టమానసః,
భయం చ రాఘవా ద్ఘోరం ప్రజహౌ విగతజ్వరః. ౮
స కృత్వా మానుషం రూపం సుగ్రీవః ప్లవగాధిపః,
దర్శనీయతమో భూత్వా ప్రీత్యా ప్రోవాచ రాఘవమ్. ౯

భవా న్నరవినీత శ్చ విక్రాన్త స్సర్వావత్సలః,
ఆఖ్యాతా వాయుపుత్రేణ తత్త్వతో మే భవద్గుణాః. ౧౦

త న్మమై వైష సత్కారో లాభ శ్చై వోత్తమః ప్రభో,
య త్త్వ మిచ్ఛసి సౌహార్దం వానరేణ మయా సహ. ౧౧

తమ్ముఁడు లక్ష్మణుఁడును వచ్చియుంన్నారు. ఈరాముఁడు సత్యమయిన పరాక్రమముగలవాఁడు. ౩

రాముఁడు ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవాఁడు. దశరథమహారాజ పుత్రుఁడు పరమధార్మికుఁడని ప్రసిద్ధుఁడు. తండ్రియాజ్ఞను మీఱనివాఁడు. ౩ మహాత్ముఁడగు నారాముఁడు నియమంబున నరణ్యంబుననుండఁగా నతని భార్యను రావణుఁడు హరించెను. ఆరామఁ డిప్పుడు నిన్ను శరణంపొంది నాఁడు. ౪

ఎవ్వఁడు రాజసూయములచేతను అశ్వమేధములచేతను అగ్నిహోత్రుఁ దృప్తినొందించెనో మఱియుం లక్షలు లక్షలుగా గోవులదక్షిణలనొసంగెనో మఱియుం నెవ్వఁడు జితేంద్రియుఁడై సత్యంబు దప్పక భూమిఁ బరిపాలించు చుండెనో అట్టిమహాత్ముఁడు దశరథమహారాజుకొడుకు రాముఁడు స్త్రీనిమిత్తమయి నిన్ను శరణుపొందినాఁడు. ౫

అన్నదమ్ములగు నారామలక్ష్మణులు నిర్వురను నీతో స్నేహమును గోరుచున్నారు. వీరలు మిక్కిలియుఁ బూజనీయులు వీరలను బ్రతిగ్రహించి పూజింపుము. అని హనుమంతుఁడును సుగ్రీవునితోఁ జెప్పెను. ౬

సుగ్రీవుఁడు హనుమంతునిమాటను విని సంతుష్టుఁడై దిగులువిడిచి రామునివలనం గలిగియుండిన మహాభయంబును వదలెను. ౭

వానరోత్తముఁడగు నాసుగ్రీవుఁడు మనుష్యరూపంబునొంది మిక్కిలియుం సుందరవిగ్రహుఁడయి రాముని జూచి సంతోషంబున నిట్లని పలికెను. ౮

తాము సమస్తధర్మముఁ దెలిసినవారలు పరాక్రమవంతులు సమస్త ప్రాణులయందు నధికమయిన దయగలవారలు తమగుణంబుల నన్నింటిని యథార్థముగా హనుమంతుఁడు నాకుఁ జెప్పినాఁడు. ౯౦

రాజవగు రాముఁడా! అందువలన నీవు వానరమాత్రుఁడవగు నాతో స్నేహంబుఁ గోరుచున్నా వనునది నాకే చాలగౌరవమును ఉత్తమమయిన లాభంబును అగుచున్నది. ౯౧

రోచతే యది వా సఖ్యం బాహు రేష ప్రసారితః,
గృహ్యతాం పాణినా పాణి ర్మ్మర్ద్యతాం ధ్రువా. ౧౨
ఏతత్తు వచనం శ్రుత్వా సుగ్రీవేణ సుభాషితమ్,
స ప్రహృష్టమనా హస్తం పీడయామాస పాణినా. ౧౩
హృద్యం సౌహృద మాలమ్బ్య పర్య్యష్వజత పీడితమ్,

తతో హనూమాం స్త్యక్త్వా భిక్షురూప మరిన్దమః. ౧౪
కాష్ఠయో స్సేన రూపేణ జనయామాస పావకమ్,

దీప్యమానం తతో వహ్నిం పుష్పై రభ్యర్చ్య సత్కృతమ్. ౧౫
తయో ర్మ్మధ్యేఽథ సుప్రీతో నిదధే సుసమాహితః,
తతోఽగ్నిం దీప్యమానం తౌ చక్రతు శ్చ ప్రదక్షిణమ్. ౧౬
సుగ్రీవో రాఘవ శ్చైవ వయస్యత్వ ముపాగతౌ,

తత స్సుప్రీతమనసౌ తా వుభౌ హరిరాఘవౌ. ౧౭
అన్యోన్య మభివీక్షన్తౌ న తృప్తి ముపజగ్మతుః,
త్వం వయస్యోఽసి మే హృద్యో హ్యేకం దుఃఖంసుఖం చనౌ.
సుగ్రీవో రాఘవం వాక్య మి త్యువాచ ప్రహృష్టవత్,

తత స్సపర్ణబహుళాం ఛిత్త్వా శాఖాం సుపుష్పితామ్. ౧౯
సాల స్యాస్తీర్య సుగ్రీవో నిషసాద స రాఘవః,

లక్ష్మణా యాథ సంహృష్టో హనూమాఞ్ ప్లవగర్షభః. ౨౦
శాఖాం చన్దనవృక్షస్య దదౌ పరమపుష్పితామ్,

నీకు స్నేహము ఇష్టమే యగునేని ఇదిగో చేయిచాఁచినాను. చేతం
జేయిగ్రహింపుము. స్నేహమర్యాదయం దృఢముగాఁ గావింపుము అని
సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౧౨

అరామఁడు సుగ్రీవుఁడు సుఖంబుగాఁ జెప్పినమాటలు విన్నంతనే
పరమసంతుష్టుఁ డై సుగ్రీవునిచేతిని దనచేతం బట్టుకొనెను. ౧౩

రాముఁడు మనోహరంబగు స్నేహము నవలంబించి సుగ్రీవుని దృఢం
బుగాఁ గవుఁగిలించుకొనెను.

అంత శత్రువుల నడంగఁద్రొక్కఁజాలిన హనుమంతుఁడు తాను రామ
లక్ష్మణులఁ దీసికొనిపోయినపిమ్మట మఱల నెప్పటియట్ల ధరించిన బిక్షురూప
మును విడిచి నిజరూపమునొంది అరణుల మథించి నిప్పు పుట్టించెను. ౧౪

అంత సాహనుమంతుఁడు మండుచున్న యయ్యగ్నిం బూజించి దాని
సంతుష్టుఁడై యెచ్చరికగలవాఁడై యారామసుగ్రీవులనడుమ నుంచెను. ౧౫

అంత ఆరామసుగ్రీవులు మండుచున్న యయ్యగ్నిహోత్రమునకుఁ
బ్రదక్షిణముచేసి ఇట్లు అగ్నిసాక్షికంబుగా సుగ్రీవుఁడును రాముఁడును
సఖ్యము గావించిరి. ౧౬

అంత నారామసుగ్రీవు లిద్దఱును పరమసంతుష్టులై యొండొరులం
జూచుచు దృష్టిం బొందరైరి. ౧౭

సుగ్రీవుఁడు రాముం జూచి సంతుష్టుఁడై నీవునాకు స్నేహితుఁడ
వైతివి. ఇంక నీదుఃఖము నాదుఃఖమును ఒకటే. నీసుఖమును నాసుఖమును
ఒకటే అని చెప్పెను. ౧౮

ఆసుగ్రీవుఁడు అధికముగాఁ బత్రములుగలిగి చక్కఁగాఁ బూచి
యున్నమద్దిచెట్టుకొమ్మను విఱిచి దానిం బఱిచుకొని రామునితోఁగూడఁ
గూర్చుండెను. ౧౯

అంతఁ బరమసంతుష్టుఁడగు వానరోత్తముఁడు హనుమంతుఁడు లక్ష్మ
ణునికిఁగాఁ బరమపుష్పితంబగు చందనవృక్షశాఖను విఱిచి పఱిచెను. ౨౦

తతస్స ప్రహృష్ట స్సుగ్రీవ శ్శ్లక్ష్ణం మధురయా గిరా. ౨౧
ప్రత్యువాచ తదా రామం హర్ష వ్యాకులలోచనః,
అహం వినికృతో రామ! చరా మిహా భయార్దితః. ౨౨
హృతభార్యో వనే త్రస్తో దుర్గ మేత దుపాశ్రితః,

సోఽహం త్రస్తో వనే భీతో వసా మృష్యద్భి స్తచేతనః. ౨౩
వాలినా నికృతో భ్రాత్రా కృతవైర శ్చ రాఘవ!,

వాలినో మే మహాభాగ! భయా ర్త స్యాభయం కురు. ౨౪
కర్తు మర్హ సి కాకుత్స్థ! భయం మే న భవే దిహ,

ఏవ ముక్త స్తు తేజస్వీ ధర్మజ్ఞో ధర్మవత్సలః. ౨౫
ప్రత్యభాషత కాకుత్స్థ స్సుగ్రీవం ప్రహస న్నివ,

ఉపకారఫలం మిత్రం విదితం మే మహాకపే! ౨౬
వాలినం తం వధిష్యామి తవ భార్యాపహారిణమ్,
అమోఘా స్సూర్యసఙ్కాశా మమైతే నిశితా శ్శరాః. ౨౭
తస్మి న్వాలిని దుర్వృత్తే నిపతిష్యన్తి వేగితాః,
కఙ్కపత్త్రప్రతిచ్ఛన్నా మహేన్ద్రాశనిసన్నిభాః. ౨౮
తీక్ష్ణాగ్రా ఋజుపర్వాణ స్సరోషా భుజగా ఇవ,
త మదర్శ వాలినం పశ్య క్రూరై రాశీవిషోపమై. ౨౯
శరై ర్వినిహతం భూమా వికీర్ణ మివ పర్వతమ్,

స తు తద్వచనం శ్రుత్వా రాఘవస్యాఽత్మనో హితమ్. ౩౦
సుగ్రీవ పరమప్రీత స్సుమహా ద్వాక్య మబ్రవీత్.

అంత నప్పుడు పరమసంతుష్టుడైన సుగ్రీవుడు ఆనందభాష్పంబులచే నిండినకన్నులతో రామునుంజూచి మృదుమధురంబగు వాక్యంబున నిట్లనియె.

రాముడా! నేను నాయన్నచే వంచితుడనై యపహరింపబడిన భార్యగలవాడనై యతనిభయంబుననే యీదుర్గమంబగు నరణ్యంబును నాశ్రయించినాను. ౨౨

అట్లు నాయన్న వాలి నన్ను వంచించి నాపై విరోధమునుం గొని యుండుటచేత నేను అతనివలన భయపడి దిగులుపడి దిక్కులుంబునొంది యేమియుందోచక యివ్వనంబున నున్నాను. ౨౩

మహోత్సుడవగు రాముడా! వాలిభయంబునఁ బీడితుడనగు నాకు అభయం బొసంగుము. నాకు భయంబులేనట్లు గావింపుము అని సుగ్రీవుడు రామునితోఁ జెప్పెను. ౨౪

మహాప్రభావుడును ధర్మజ్ఞుడును ధర్మమునం దధికశ్రద్ధగలవాడు నగు రాముడు సుగ్రీవుని మాటను విని మొగంబునఁ జిఱునగవు దోఁప నిట్లని చెప్పెను. ౨౫

సుగ్రీవుడా! స్నేహితుడగుటకు ఉపకారముచేయుటయె ఫలమని నాకుఁ దెలియును. కాఁబట్టి నీభార్య నపహరించినట్టి వాలిని నేను వధించెదను.

అమోఘుంబులును సూర్యసమానంబులును దీక్ష్ణంబులును గంకపత్ర సహితంబులఁను ఇంద్రునివజ్రాయుధముతో సరియయినవియుం దీక్ష్ణములయిన కొనలఁగలవియుం బుజువర్ణంబులు నగు ఈనాబాణంబులు కుపితంబులగు సర్పంబులపగిది మహావేగంబునదుష్టుడగు నవ్వాలిపయిం బడఁగలవు. ౨౬-౨౮

ఇంక శీఘ్రంబుననే యావాలి క్రూరంబులును కృష్ణసర్పములవంటివియు నగు బాణంబులచే నిహతుఁడై పర్వతంబుపగిది నేలంగూలఁగలఁడు చూడుము. అని రాముడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౨౯

సుగ్రీవుడు తనకుఁ హితమయిన రాముడు చెప్పిన యామాటను విని పరమసంతుష్టుఁడై పరమార్థంబగు నీమాటం జెప్పెను. ౩౦

తవ ప్రసాదేన నృసింహ! రాఘవ!
ప్రియాం చ రాజ్యం చ సమాప్నుయా మహామ్,
తథా కురు త్వం నరదేవ! వైరిణం
యథా నిహం స్యాద్య రిపుం మమాగ్రజమ్. 30

సీతాకపీన్ద్రర్క్షణదాచరాణాం
రాజీవహేమజ్వలనోపమాని,
సుగ్రీవరామప్రణయప్రసక్తే
వామాని నేత్రాణి సమం స్ఫురన్తి. 31

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చమస్సర్గః.

షష్ఠస్సర్గః

పున రే వాబ్రవీ త్ప్రీతో రాఘవం రఘునన్దనమ్,

అయ మాఖ్యాతి మే రామ! సచివో మన్త్రిసత్తమః. ౧
హనూమా న్యన్నిమిత్తం త్వం నిర్జనం వన మాగతః,

లక్ష్మణేన సహ భ్రాత్రా వసత శ్చ వనే తవ. ౨
రక్షసాఽపహృతా భార్యా మైథిలీ జనకాత్మజా,
త్వయా వియుక్తా రుదతీ లక్ష్మణేన చ ధీమతా. ౩
అన్తరప్రేప్సునా తేన హత్వా గృధ్రం జటాయుషమ్,
భార్యావియోగజం దుఃఖ మచిరా త్త్వం విమోక్ష్యసే. ౪
అహం తా మానయిష్యామి నష్టాం వేదశ్రుతీ మివ,

రసాతలే వావర్తన్తీం వర్తన్తీం వా నభస్తలే. ౫

పురుషశ్రేష్ఠుఁడవు మనుష్యలోకపాలకుఁడవగు రామాఁడా! నీయనుగ్రహంబున నేను నాప్రియంరాలను రాజ్యంబునుఁ బొందవలెను. ఆన్నన నీవిప్పుడు నాయందు వైరంబు గొనియున్నవాఁడును నాశత్రువునగు నాయన్నను వాలిని వధించుటకుఁ బ్రయత్నింపుమఁ. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. 30

సుగ్రీవుఁడును రామఁడును స్నేహముసేయఁగాలమఁనందు కమలంబువంటి సీతాదేవి యెడమకన్నును కనకవర్ణంబగు సుగ్రీవుని యెడమకన్నును నిప్పువంటి రావణుని వామనేత్రంబులును ఏకకాలమునందే యదరినవి. (ఎడమక న్నదరుట స్త్రీకి శుభము. పురుషులకు అశుభము.)

ఇది యైదవసర్గము.

ఆఱవ సర్గము

ఆసుగ్రీవుఁడు సంతుష్టుఁడై రఘువంశమఁనం బుట్టిన రాముం జూచి మఱల నిట్టని చెప్పెను.

రామాఁడా ! నామంత్రియం ఎల్లమంత్రులలోను నుత్తమాఁడునగు నీహనుమంతుఁడు నీవు నిర్జనంబగు నీవనంబునకు వచ్చినకార్యమును నాకుఁ జెప్పియున్నాఁడు. 1

నీవును నీతమ్ముఁడు లక్ష్మణుఁడును వనంబుననుండఁగా రావణుఁడు అవకాశముగోరి కాచియుండి నీవును బుద్ధిమంతుఁడగు లక్ష్మణుఁడును లేనప్పుడు ఒంటిమెయి దిక్కులేక రోదనంబుసేయుచున్న నీభార్యను జనకమహారాజపుత్రియగు సీతాదేవిని హరించి జటాయువును వధించి కొనిపోయినాఁడు.

నీవింక భార్యావియోగమువలనఁగలిగినదుఃఖమును శీఘ్రమునఁ బోఁ విడువఁగలవు. మధుకైటభులచే హరింపఁబడిన వేదమును మత్స్యావతారరూపుఁడగు విష్ణుఁడు దెచ్చినట్లు నే నాసీతాదేవిని నీకుఁ దెచ్చియిచ్చెదను. 8

శత్రువుల నడంగఁద్రొక్కఁజాలిన రామాఁడా! నీభార్య పాతాలము

అహ మానీయ దాస్యామి తవ భార్యా మరిన్దమ!,
ఇదం తథ్యం మమ వచ స్త్వ మవేహి చ రాఘవ!. ౬

న శక్యా సా జరయితు మపి సేన్ద్రై స్సురాసురైః,
తవ భార్యా మహాబాహో! భక్ష్యం విషకృతం యథా. ౭

త్యజ శోకం మహాబాహో! తాం కాన్తా మానయామి తే,
అనుమానా త్తు జానామి మైథిలీ సా న సంశయః. ౮

హ్రియమాణా మయా దృష్టా రక్షసా క్రూరకర్మణా,
క్రోశ న్తీ రామ రామేతి లక్ష్మణేతి చ విస్వరమ్. ౯
స్ఫుర న్తీ రావణస్యాఙ్కే పన్న గేన్ద్ర వధూ ర్యథా,
ఆత్మనా పఞ్చమం మాం హి దృష్ట్వా శైలతటే స్థితమ్. ౧౦
ఉత్తరీయం తయా త్యక్తం శుభాన్యాభరణాని చ,
తాన్యస్మాభి ర్గృహీతాని నిహితాని చ రాఘవ! ౧౧
ఆనయిష్యామ్యహం తాని ప్రత్యభిజ్ఞాతు మర్హసి,

త మబ్రవీ త్తతో రామ స్సుగ్రీవం ప్రియవాదినమ్. ౧౨
ఆనయస్వ సఖే! శీఘ్రం కిమర్థం ప్రవిలమ్బసే,
ఏవ ముక్తస్తు సుగ్రీవ శ్శైలస్య గహనాం గుహామ్. ౧౩
ప్రవివేశ తత శ్శీఘ్రం రాఘవప్రియకామ్యయా,

ఉత్తరీయం గృహీత్వా తు శుభాన్యాభరణాని చ. ౧౪

నందున్నను ఆకాశంబునందున్నను ఆమెను నేను దెచ్చి నీ కిచ్చెదను. ౫

రాముఁడా! నే నిప్పుడు చెప్పినమాట యథార్థము ఇదెంతమాత్రము తప్పదని యెఱుంగుము. ౬

మహాబాహుఁడవగు రాముఁడా! విషము కలిసిన తినుబండయునువలె సీభార్యయగు సీతను హరించి ఇంద్రసహితులగు దేవాసురులైనను జీర్ణించుకొనఁజాలరు. ౭

అజాతబాహుఁడవగు రాముఁడా! దుఃఖమును విడిచి సుఖంబుగా నుండుము నీప్రియంబాలను నేను నీకుఁ దెచ్చియిచ్చెదను. ౮

ఊహాచేఁ దెలిసికొంటిని. మున్ను నేనుజూచిన యాబిడయె సీత సంశే హములేదు: ౯

భయంకరకర్ముఁడగురావణునిచే నపహరింపఁబడుచు రామరామా! యనియం లక్ష్మణా యనియం వికృతస్వరంబుగా రోదనంబుసేయంచు నాగేంద్ర కాంతవలె రావణునంకంబున నల్లాడుచున్న సీతాదేవిని నేను జూచినాను. ౧౦

ఆసీత నలుగురు వానరవీరులతోఁగూడఁ బర్వతతటంబుననున్న నన్నుఁ జూచి యంత్తరీయంబుదీసి యాభరణంబుల మూటఁగట్టి మాతట్టు పడవేసినది.

రాముఁడా! మే మాభూషణంబుల నెత్తియంచియున్నాము. నేను వానిం దెచ్చెదను. నీవు వానింజూచి గుఱుతుపట్టఁగలవు. అని సుగ్రీవుఁడు రాముతోఁ జెప్పెను. ౧౧

అంత ప్రియవార్తం జెప్పుచున్న సుగ్రీవుం జూచి రాముఁ డిట్లనియె.

స్నేహితుఁడా! అయ్యాభరణంబుల వేగిరముగాఁ దెచ్చి నాకుఁ జూపుము; ఆలస్యముచేసెదవేల? అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను.

అంత సుగ్రీవుఁడు రాముని మాటను విని రామునకు సంతోషంబుసేయు వలెను కోరికచే శీఘ్రంబున అప్పర్వతంబునందలి దుర్గమమయిన గుహాలోనికిం బోయెను. ౧౩

సుగ్రీవుఁడు సీతాదేవియంత్తరీయంబును సుందరంబులగు నాభరణంబు

ఇదం పశ్యేతి రామాయ దర్శయామాస వానరః,
తతో గృహీత్వా తదాస్య శ్శుభాన్యాభరణాని చ. ౧౫
'అభవ ద్బాష్పసంరుద్ధో నీహారేణేవ చన్ద్రిమాః,
సీతాస్నేహ ప్రవృత్తేన స తు బాష్పేణ దూషితః. ౧౬
హా ప్రియేతి రుదన్నార్య ముత్సృజ్య న్యపత త్తితౌ,

హృది కృత్వా తు బహుశ స్తమలంకార ముత్తమమ్. ౧౭
నిశశ్వాస భృశం సర్పో బిలస్థ ఇవ రోషితః,

అవిచ్ఛిన్నాశ్రువేగ స్తు సౌమిత్రిం వీక్ష్య పార్శ్వతః. ౧౮
పరిదేవయితుం దీనం రామ స్సముపచక్రమే,

పశ్య లక్ష్మణ! వై దేహ్యా సంత్యక్తం హ్రియమాణయా. ౧౯
ఉత్తరీయ మిదం భూమౌ శరీరాద్భూషణాని చ,
శాద్వలిన్యాం ధ్రువం భూమౌ సీతయా హ్రియమాణయా.
ఉత్కృష్టం భూషణ మిదం తథారూపం హి దృశ్యతే,

ఏవ ముక్తస్తు రామేణ లక్ష్మణో వాక్య మబ్రవీత్. ౨౦

నాహం జానామి కేయూరే నాహం జానామి కుణ్డలే,
నూపురే త్వభిజానామి నిత్యం పాదాభివన్దనాత్. ౨౧

తత స్స రాఘవో దీన స్సుగ్రీవ మిద మబ్రవీత్,
బ్రూహి సుగ్రీవ! కం దేశం హ్రియన్తీ లక్షితా త్వయా. ౨౨

లను దీసికొనివచ్చి యిదిగో చూడుమని రామునకుం జూపెను. ౧౪

అంత నారాముఁడు అయ్యుత్తరీయంబును సుందరంబులయిన యాభర
ణంబులను దీసికొని మంచుచేతఁ జంద్రుఁడు కప్పఁబడునట్లు కన్నీళ్ళచేఁ
గప్పఁబడెను. ౧౫

ఆరామముఁడు అయ్యుత్తరీయాభరణంబులఁ జూచినంతనే పైకుబ్బిన
సీతాస్నేహంబునంబుట్టిన కన్నీళ్ళచేఁదడుపఁబడినవాఁడై "హా ప్రియంరాలా !"
యనిరోదనంబు సేయుచు ధైర్యంబు విడిచి నేలంబడెను. ౧౬

రాముఁడు ఉత్తమంబులగు నయ్యాభరణంబులను బహువిధంబుల
బొమ్మపై నుంచుకొని బిలంబుననుండు కపితంబరు సర్పంబువలె మిక్కిలియుం
నిట్టూర్పులు పుచ్చెను. ౧౭

రాముఁడు కన్నులనుండి యెడతెగక కన్నీళ్లు సంతతధారగాఁ గాఁగ
భార్యాభాగంబున నున్న లక్ష్మణుఁ జూచి దీనంబుగా రోదనంబుసేయ
నారంభించెను. ౧౮

లక్ష్మణా! సీత యపహరింపఁబడుచుండునప్పుడు తనదేహముననుండిదీసి
నేలంబాఁవైచిన యాయుత్తరీయంబును భూషణంబులనుం జూడుము. ౧౯

రాక్షసునిచే నపహరింపఁబడుచున్న సీతాదేవి యాయాభరణమును
పచ్చిక నేలయందు వేసియుండును. ఇది నిశ్చయము. అట్లు ఇది యెంతమా
త్రము దెల్పుదగులకున్నది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౦

లక్ష్మణుఁడు అట్లు రాముఁడు చెప్పినమాటను విని యిట్లని బదులు
చెప్పెను. ౨౧

నేను బాహుపురులనుగాని కుండలంబులనుగాని యెంతమాత్రము
నెఱుఁగను. నిత్యము పాదములకు నమస్కరించుచుండుటవలన అందెలను
మాత్ర మెఱుఁగుదును. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౨౨

అంత నారాముఁడు దీనుఁడై సుగ్రీవుంజూచి యీమాటం జెప్పెను.
సుగ్రీవుఁడా! నాకు ప్రాణంబులకన్నఁ బ్రియంరాలగు నాసీతను రావ

రహసా కౌద్రరూపేణ మమ ప్రాణైర్మ ప్రియా ప్రియా,

క్వ వా వసతి తద్రక్షో మహాద్వ్యసనదం మమ. ౨౪
యన్నిమిత్త మహం సర్వా న్నాశయిష్యామి రాక్షసాన్,
హరతా మైథిలీం యేన మాంచ రోషయతా భృశమ్. ౨౫
ఆత్మనో జీవితాన్తాయ మృత్యుద్వార మపావృతమ్.
మమ దయితతరా హృతా వనాన్తా
ద్రజనిచరేణ విమథ్య యేన సా,
కథయ మమ రిపుం త్వ మద్య వై
ప్లవగపతే! యమసాదనం నయామి. ౨౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే షష్ఠస్సర్గః.

సప్తమస్సర్గః

ఏవ ముక్తస్తు సుగ్రీవో రామేణాక్లేన వానరః,
అబ్రవీ త్ప్రాఞ్జలి ర్వాక్యం సబాష్పం బాష్పగద్గదః. ౧
న జానే నిలయం తస్య సర్వథా పాపరక్షసః.
సామర్థ్యం విక్రమం వాపి దౌష్కులే యస్య వా కులమ్. ౨
సత్యం తే ప్రతిజానామి త్యజ శోక మరిన్దమ!,
కరిష్యామి తథా యత్నం యథా ప్రాప్స్యసి మైథిలీమ్. ౩

రావణం సగణం హత్వా పరితోష్యాత్మ పౌరుషమ్,
తథాఽస్మి కర్తా నచిరా ద్యథా ప్రీతో భవిష్యసి. ౪
అలం వైక్లబ్య మాలమ్బ్య ధైర్య మాత్మగతం స్మర,
త్వద్విధానా మసదృశ మీదృశం విద్ధి లాఘవమ్. ౫

ఱుఁడు నీవు చూచునప్పుడు ఏప్రదేశమునకు అపహరించుకొని పోయెను?
చెప్పుము. 3

ఎవ్వనినిమిత్తము నేను సమస్తరాక్షసులను నాశము నొందించెదనో మఱియు నెవ్వఁడు సీతను హరించి నాకుఁగోపంబుగలుగఁజేసి తనమరణంబు నకై మృత్యువువ కిలి తెఱచున్నాఁడో అట్టి భయంకరుఁడు నాకు వ్యసనం బొసంగినవాఁడునగు రావణుని నివాస మెచ్చట? 4-4½

వానరనాథుఁడవగు సుగ్రీవుఁడా! ఏరాక్షసుఁడు వనమధ్యమునకుండి నాకుఁ మిక్కిలియుఁ బ్రియయయిన సీతను బలాత్కారంబున హరించి వాఁడో ఆ నాశత్రువు రావణుఁ డెవ్వఁడో యెచ్చటనున్నాఁడో యిప్పుడే చెప్పుము; అతని నిప్పుడ వధించిపుచ్చెదను. అని రామఁడు సుగ్రీవునితోఁ 5
జెప్పెను.

ఇది యాఱవసర్గము.

ఏడవసర్గము

సుగ్రీవుఁడు దీనుఁడగు రామఁడు చెప్పినమాటను విని చేమోడ్పు గీలించి కంతమున డగ్గుత్తికగదురఁ గన్నీళ్లుగార్చుచు నీమాటం జెప్పెను. 1

దుష్టకులంబునం బుట్టిన పాపిష్ఠుఁడగు నారాక్షసు నివాసస్థలముగాని సామర్థ్యముగాని పరాక్రమముగాని కులముగాని నాకెంతమాత్రముదెలియదు.

శత్రువుల నడంగఁద్రొక్కఁజట్టి రామఁడా! నీవు దుఃఖమును విడువుము. ఇది సత్యము ప్రతిజ్ఞచేయఁచున్నాను. నీవు సీతను బొందునట్లు తగిన 3
ప్రయత్నములు చేయఁచున్నాను.

నేను బరివారసహితంబుగా రావణుని వధించి నాపౌరుషంబు సఫలంబు గావించి నీకు సంతోషంబుగలుగునట్లు శీఘ్రంబునఁ గావించెదను. 4

ఈదైన్యమును విడిచి నీకు సహజంబగు ధైర్యమును వహింపుము. నీ యట్టిమహావీరులకు ఇట్టి లాఘవ మెంతమాత్రము సరికాదు. 5½

మయాఽపి వ్యసనం ప్రాప్తం భార్యాహరణజం మహత్,
న చాహ మేవం శోచామి నచ ధైర్యం పరిత్యజే, ౬
నాహం తా మనుశోచామి ప్రాకృతో వానరోఽపి సన్,
మహాత్మా చ వినీతశ్చ కింపున ర్ధృతిమా న్భవాన్. ౭

బాష్ప మాపతితం ధైర్యా న్నిగ్రహీతుం త్వ మర్హ్సి,
మర్యాదాం సత్త్వయుక్తానాం ధృతిం నోత్సృష్టు మర్హ్సి. ౮
వ్యసనే వాఽర్థకృచ్ఛ్రే వా భయే వా జీవితా న్తకే,
విమృశన్స్వ యా బుద్ధ్యా ధృతిమా న్నావసీదతి. ౯

బాలిశ స్తు నరో నిత్యం వైక్లబ్యం యోఽనువర్తతే,
స మజ్జత్యవశ శ్శోకే భారాక్రాన్తేవ నౌ ర్జలే. ౧౦

ఏషోఽఞ్జలి ర్మయా బద్ధ ప్రణయా త్త్వాం ప్రసాదయే,
పౌరుషం క్రియ శోకస్య నా న్తరం దాతు మర్హ్సి. ౧౧

యే శోక మనువర్తన్తే తేషాం విద్యతే సుఖమ్,
తేజ శ్చ క్షీయతే తేషాం న త్వం శోచితు మర్హ్సి. ౧౨

శోకేనాభిప్రపన్నస్య జీవితే చాపి సంశయః,
స శోకం త్యజ రాజేన్ద్ర! ధైర్య మాశ్రయ కేవలమ్. ౧౩

హితం వయస్యభావేన బ్రూమి నోపదిశామి తే,
వయస్యతాం పూజయన్తేన త్వం శోచితు మర్హ్సి. ౧౪

నేను నీయట్లు భార్యావియోగంబగు మహావ్యసనంబును బొందియుం
న్నాను; అయితే ఇట్లు దుఃఖంబునుఁ బొందలేదు. ధైర్యంబును విడువలేదు.
నేను అల్పమగు వానరజాతియందుఁ బుట్టినవాఁడనే. ప్రియంరాలి
గుఱించి దుఃఖింపకున్నాను; ఇంక మహాప్రభావుఁడవు సమస్తశాస్త్రవేత్తవు
స్వభావధీరుఁడవు నగు నీవు దుఃఖింపక యుండవలెనని చెప్పనేల? ౭

నీవు కన్నులం గానుచుండు కన్నీళ్లను ధైర్యంబున నిలుపుము. బలవంతు
లకు గుఱుతయిన ధైర్యంబు నెంతమాత్రము వదలవలదు. ౮

దుఃఖముగాని ధననాశముగాని ప్రాణాంతకరంబగు భయముగాని కలిగి
నను ధైర్యవంతుఁడు తనబుద్ధిచేతనే దేశకాలకార్యాకార్యములను విమర్శిం
చునుగాని యెంతమాత్రము దుఃఖింపఁడు. ౯

ఎవ్వఁడు తెలివిలేనివాఁడై యెల్లప్పుడును దీనుఁడై యే యుండునో
అతఁడు జలమునందు భారాక్రాంతమగు నోడ మునుఁగునట్లు పరాధీనుఁడై
దుఃఖంబునఁ బడుఁగును. ౧౦

ఇదిగో చేమోడ్పుగీలించి ప్రార్థించెదను. నేను స్నేహంబున నిన్ను
ఓలఁడించుచున్నానుగాని వేఱుగాదు. పౌరుషంబు నవలంబింపుము. దుఃఖ
మున కవకాశం బివ్వవలదు, ౧౧

ఎవ్వరు ఎల్లప్పుడు దుఃఖమునే యవలంబించియుందురో వారలకు
సుఖమే గలుగదు. మఱికాలం వారలపరాక్రమంబును నశియించును. కావున
నీవు దుఃఖింపవలదు, ౧౨

రాజశ్రేష్ఠుఁడవగురామాఁడా! ఎల్లప్పుడు దుఃఖితుఁడై యుండువానికిఁ
బ్రాణసంశయముగూడఁ గలుగును. కావున నీవు దుఃఖమునువదలి ధైర్యము
నాశ్రయింపుము. ౧౩

నేను స్నేహితుఁడ నగుటచేత నీకు హితంబుఁ జెప్పుచున్నాను గాని
యంపదేశము సేయలేదు. నాస్నేహము గౌరవించుచున్నావు కావున ఆకార
ణముచేనేని దుఃఖము విడువుము. అని సుగ్రీవుఁడు రామునకుఁ జెప్పెను.

మధురం సాన్త్వితస్తేన సుగ్రీవేణ స రాఘవః,
ముఖ మశ్రుపరిక్లిన్నం వస్త్రాన్తేన ప్రమార్జయత్. ౧౫

ప్రకృతిస్థ స్తు కాకుత్స్థ స్సుగ్రీవవచనా త్ప్రభుః,
సమ్పరిష్వజ్య సుగ్రీవ మిదం వచన మబ్రవీత్. ౧౬

కర్తవ్యం యద్వయస్యేన స్నిగ్ధేన చ హితేన చ,
అనురూపం చ యుక్తం చ కృతం సుగ్రీవ! తత్త్వయా. ౧౭

ఏష చ ప్రకృతిస్సోఽహ మనునీత స్త్వయా సఖే!,
దుర్లభో హీదృశో బన్ధు రస్మిన్కాలే విశేషతః. ౧౮

కింతు యత్న స్త్వయా కార్యో మైథిల్యాగ పరిమార్గణే,
రాక్షసస్య చ రౌద్రస్య రావణస్య దురాత్మనః. ౧౯

మయా చ యదనుష్ఠేయం విస్రబ్ధేన తదుచ్యతామ్,
వర్షాస్వేవ చ సుగ్రీవ సర్వం సమ్పద్యతే మయి. ౨౦

మయా చ య దిదం వాక్య మభిమానా త్సమీరితమ్,
తత్త్వయా హరిశార్దూల! తత్త్వమి త్యుపధార్యతామ్. ౨౧
అనృతం నోక్తపూర్వం మే నచ వక్ష్యే కదాచన,
ఏతత్తే ప్రతిజానామి సత్యే నైవ చ తే శపే. ౨౨

తతః ప్రహృష్ట స్సుగ్రీవో వానరై స్సచివై స్సహ,
రాఘవస్య వచ శ్శ్రుత్వా ప్రతిజ్ఞాతం విశేషతః. ౨౩

ఆరామునఁ డట్లు సుగ్రీవుఁడుచెప్పిన మధురంబులగు నాశ్వాసనవచనం బులను విని కన్నీళ్ళచేఁ దడిసినముఖంబుఁ దుడుచుకొనెను. ౧౫

ప్రభుఁడగు రాముఁడు సుగ్రీవునిమాటవలన స్వభావంబగు ధైర్యంబు నొంది సుగ్రీవునిఁ గవుఁగిలించుకొని యీమాటం జెప్పెను. ౧౬

సుగ్రీవుఁడా ! మిత్రుఁడును స్నేహంబుగలవాఁడును మేలుగోరు వాఁడు నగువాఁడు ఏమిచేయవలెనో ఆకార్యమును యుక్తముగాను దగినట్లు గాను గావించినావు. ౧౭

స్నేహితుఁడవగు సుగ్రీవుఁడా! ఇదిగో నేను నీ నాశ్వాసించుటంజేసి స్వభావఁబు నొందినాను. ఇట్టి బంధువు విశేషించి యిట్టి యాపత్కాలంబున దొరకుట దుర్లభము. ౧౮

మఱియేమన్న నీవు సీత యెచ్చట నుండునదియుం భయంకరుఁడును దురాత్ముఁడునగు రాక్షసుఁడు రావణుఁడెచ్చట నుంటయుమాత్రము వెదకుట యందు యత్నముచేయవలయుఁను. ౧౯

ఇంక నేను ఏమిచేయవలయునో దానినిం జెప్పుము. ఆకార్యమును నేను జేయఁజాలనో యేమో యనియెంతమాత్రము సంశయింపకుము. వర్షా కాలమునందు సుక్షేత్రమునంజేసి నీ బీజావాపము సఫలమగునట్లు సమస్త కార్యమును నాయందు సఫలమగును. ౨౦

వానరోత్తముఁడవగు సుగ్రీవుఁడా! నేనును ఇప్పు డభిమానంబున నాలిని వధించెదనని యీమాటం జెప్పినానుగదా! ఇది యథార్థమని తలంపుము. ౨౧

నేను ఇదివఱ కబద్ధము చెప్పినదియుంలేదు. ఇంకనుఁ జెప్పబోవునదియుం లేదు. నీకొఱకు వాలిని వధించెదనని ప్రతిజ్ఞచేయుంచున్నాను. నీకుఁగా సత్యముచేత నే శపథము సేయుంచున్నాను. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౨౨

అంత సుగ్రీవుఁడును అతనిమంత్రులగు వానరులును రాముఁడుచెప్పిన మాటను విశేషించి యతనిప్రతిజ్ఞను విని పరమసంతోషంబు నొందిరి. ౨౩

ఏవ మేకా న్తసమ్పృక్తా తత స్తౌ నరవానరా,
ఉభావనోన్యసదృశం సుఖం దుఃఖం ప్రభాషతామ్. ౨౮
మహానుభావస్య వచో నిశమ్య
హరి ర్నరాణా మృషభస్య తస్య,
కృతం స మేనే హరివీరముఖ్య
స్తదా స్వకార్యం హృదయేన విద్వాన్. ౨౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే సప్తమ స్సర్గః. ౭.

అష్టమ స్సర్గః.

పరితుష్ట స్తు సుగ్రీవ స్తేన వాక్యేన వానరః,
లక్ష్మణ స్యాగ్రతో రామ మిదం వచన మబ్రవీత్. ౧
సర్వథాఽహ మనుగ్రాహ్యో దేవతానా మసంశయః,
ఉపపన్న గుణో వేత స్సఖా యస్య భవాన్మమ. ౨

శక్యం ఖలు భవే ద్రామ! సహాయేన త్వయాఽనఘ!,
సుర రాజ్య మపి ప్రాప్తుం స్వరాజ్యం కింపునః ప్రభో!. 3

సోఽహం సభాజ్యో బన్ధూనాం సుహృదాం చైవ రాఘవ!,
యస్యాగ్ని సాక్షికం మిత్రం లబ్ధం రాఘవవంశజమ్. ౪

అహమప్యనురూప స్తే వయస్యో జ్ఞాస్యసే శనై ఃి,
నతు వక్తుం సమర్థోఽహం స్వయ మాత్మగతా న్గుణాన్. ౫

మహాత్మనాం తు భూయిష్ఠం త్వద్విధానాం కృతాత్మనామ్,
నిశ్చలా భవతి ప్రీతి ర్ధైర్య మాత్మవతా మివ. ౬

Acc NO DL-5

అంత నారామసుగ్రీవు లిద్దఱును ఇట్లు రహస్యంబునంజేరి తమతమ సుఖదుఃఖములను ఒకరితో నొకరు చెప్పుకొనిరి. ౭౪

వానరశ్రేష్ఠుఁడును బండితుఁడునగు నాసుగ్రీవుఁడు మహాప్రభావుఁడు పురుషశ్రేష్ఠుఁడునగు నారాముని మాటనువిని తనకార్యము సిద్ధమయినట్లు మనంబునఁ దలంచెను. ౭౫

ఇది యేడవసర్గము.

ఎనిమిదవ సర్గము

సుగ్రీవుఁడు రాముఁడు చెప్పినయామాటకుఁ బరమసంతుష్టుఁడై లక్ష్మణుని ముందట రాముం జూచి యిట్లని చెప్పెను. ౧

నాకు శౌర్యవీర్యధైర్యాదార్యాదిసమస్తసద్గుణసంపన్నుఁడవగు నీవు మిత్రుఁడవైతివి. కావున నాపై దేవతల కన్నివిధంబుల ననుగ్రహంబు గలిగియున్నది. సందియములేదు. ౨

పాపరహితుఁడవు ప్రభుఁడవగురాముఁడా! నీవు సహాయుఁడవై యుండఁగా దేవరాజ్యమునేని పొందవచ్చును. ఇంక నావానరరాజ్యమును బొందుట చెప్పవలయునా? ౩

నాకు రఘువంశంబునం బుట్టిన నీవు అగ్నిసాక్షికముగా మిత్రుఁడవైతివి కావున నేను బంధువులకును స్నేహితులకును బూజనీయుండనైతిని. ౪

నేనును నీకుఁ దగినమిత్రుఁడనని నీవు క్రమక్రమముగాఁ దెలిసికొనిఁగలవు. నాగుణంబుల నేనే చెప్పుకొనుటకు మాత్రము నేను సమర్థుండఁగాను. ౫

మహాత్ములును ఆత్మజ్ఞానసంపన్నులునగు నీయట్టివారలకుఁ గలిగినప్రేమధీరులకు ధైర్యమువలెఁ మిక్కిలియు స్థిరముగా నుండును. ౬

రజతం వా సువర్ణం వా వస్త్రాణ్యాభరణాని చ,
అవిభక్తాని సాధూనా మవగచ్ఛన్తి సాధవః. ౬
ఆఢ్యో వాపి దరిద్రో వా దుఃఖిత స్సుఖితోఽపివా,
నిర్దోషో వా సదోషో వా వయస్యఃస పరమా గతిః. ౭
ధనత్యాగ స్సుఖత్యాగో దేహత్యాగోఽపివా పునః,
వయస్యాస్థే ప్రవర్తన్తే స్నేహం దృష్ట్వా తథావిధమ్. ౮

తత్తథే త్యబ్రవీద్రామ స్సుగ్రీవం ప్రియవాదినమ్,
లక్ష్మణస్యాగ్రతో లక్ష్మ్యా వాసవస్యేవ ధీమతః. ౯

తతో రామం స్థితం దృష్ట్వా లక్ష్మణం చ మహాబలమ్,
సుగ్రీవ స్సర్వత శ్చక్షు ర్వనే లోల మపాతయత్. ౧౦

స దదర్శ తత స్సాల మవిదూరే హరీశ్వరః,
సుపుష్ప మాషత్పత్రాఢ్యం భ్రమరై రుపశోభితమ్. ౧౧

తస్యైకాం పర్ణ బహుళాం భఙ్క్త్వా శాఖాం సుపుష్పితామ్,
సాలస్యాస్తీర్య సుగ్రీవో నిషసాద సరాఘవః. ౧౨

తావాసీనౌ తతో దృష్ట్వా హనూమానపి లక్ష్మణమ్,
సాలశాఖాం సముత్పాట్య వినీత ముపవేశయత్. ౧౩
సుఖోపవిష్టం రామం తు ప్రసన్న ముదధిం యథా,
ఫలపుష్పసమాకీర్ణే తస్మి న్నిరివరో త్తమే. ౧౪
తతఃప్రహృష్ట స్సుగ్రీవ శ్లక్ష్ణం మధురయా గిరా,
ఉవాచ ప్రణయాద్రామం హర్షవ్యాకులితాక్షరమ్. ౧౫

మిత్రులు ఒండొరుల రజతము సువర్ణము వస్త్రంబులు భూషణంబులు మొదలగువానిని వేఱుపాటులేనివిగా భావింతురు. ౪

ధనవంతుఁడుగాని దరిద్రుఁడుగాని దుఃఖిగాని సుఖిగాని దోషిగాని నిర్దోషిగాని మిత్రుఁడే పరమగతి. ౫

ఉత్తమమయిన స్నేహమునుజూచి యట్టిస్నేహితుని నిమిత్తమే ధనమునుగాని సుఖమునుగాని మఱియుం దేహమునుగాని విడుతురు. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౬

రాముఁడు బుద్ధిమంతుఁడును గాంతిచే నింద్రునకు సరివచ్చువాఁడునగు లక్ష్మణునియెదుట ప్రియభాషియగు సుగ్రీవుంజూచి నీవు చెప్పినది వాస్తవమని చెప్పెను. ౯౦

అంత సుగ్రీవుఁడు రామునుఁడను మహాబలుఁడగు లక్ష్మణుఁడును నిలిచియుండుటను జూచి మంచికొమ్మకై యడవి నాలుగుప్రక్కలను జక్కఁగాఁ జూచెను. ౯౧

అంత వానరరాజుఁడగు నాసుగ్రీవుఁడు సమీపంబునఁ జక్కఁగాఁ బుష్పించియున్నదియుఁ జిగుళ్లిచ్చుచాఁగలదియుం భ్రమరశోభితంబునగు వృక్షంబును జూచెను. ౯౨

సుగ్రీవుఁడు ఆవృక్షంబునందు అధికముగాఁ బత్రములుగలిగి చక్కఁగాఁ బూచియున్న యొకకొమ్మను విఱిచి దానిఁబఱిచి రామసహితంబుగాఁ గూర్చుండెను. ౯౩

అంత నారామసుగ్రీవులు కూర్చుండుటంజూచి హనుమంతుఁడు మఱి యొకచెట్టుకొమ్మను విఱిచి వినయవంతుఁడగులక్ష్మణుఁ గూర్చుండఁ బెట్టెను.

అంత ఫలపుష్పంబులచే నిండియుండునప్పర్వతోత్తమంబుపై సుఖోపవిష్టుఁడై సముద్రమువంగిఁ బ్రసన్నగంభీరుఁడై సర్వాంగసౌందర్యంబు చెలంగుచున్న రాముం జూచి సుగ్రీవుఁడు స్నేహాంబుచే మృదుమధురవాక్యంబున సంతోషాతిశయంబువలన మాటలు తొట్రువడ నిట్లని చెప్పెను. ౯౪ ఇంక

అహం వినికృతో భ్రాత్రా చకామ్యేష భయార్దితః,
ఋశ్యమూకం గిరివరం హృతభార్య స్సుదుఃఖితః. ౧౭
సోఽహం త్రస్తో భయే మగ్నో వసామ్యుద్భ్రాన్తచేతనః,
వాలినా నికృతో భ్రాత్రా కృతవైరశ్చ రాఘవ!. ౧౮

వాలినో మే భయార్తస్య సర్వలోకాభయంకర!,
మమాపి త్వమనాథస్య ప్రసాదం కర్తుమర్హసి. ౧౯

ఏవ ముక్తస్తు తేజస్వీ ధర్మజ్ఞో ధర్మవత్సలః,
ప్రత్యువాచ స కాకుత్స్థస్సుగ్రీవం ప్రహసన్నివ. ౨౦
ఉపకారఫలం మిత్ర మపకారోఽరిలక్షణమ్,
అద్యైవ తం హనిష్యామి తవ భార్యాపహారిణమ్. ౨౧

ఇమే హి మే మహావేగాః పత్త్రిణ స్తిగ్మతేజసః,
కార్తికేయవనోద్భూతా శ్శరా హేమవిభూషితాః. ౨౨
కఙ్కపత్త్రప్రతిచ్ఛన్నా మహేన్ద్రాశనిసన్నిభాః.
సుపర్వాణ స్సుతీక్ష్ణాగ్రాస్సరోషా భుజగా ఇవ. ౨౩

భ్రాతృసంజ్ఞమమిత్రం తే వాలినం కృతకిల్బిషమ్,
శరై ర్వినిహతం పశ్య వికీర్ణ మివపర్వతమ్. ౨౪

రాఘవస్య వచ శ్శ్రుత్వా సుగ్రీవో వాహినీపతిః,
ప్రహర్ష మతులం లేభే సాధు సాధ్వితి చాబ్రవీత్. ౨౫

రామ! శోకాభిభూతోఽహం శోకార్తానాం భవా న్గతిః,
వయస్య ఇతి కృత్వా హి త్వయ్యహం పరిదేవయే. ౨౬

నేను అన్నచే వంచితుఁడనై అపహృతభార్యుఁడనై పరమదుఃఖితుఁడనై భయంబున ఈబుశ్యమూకపర్వతంబున నున్నాను. ౧౭

రామఁడా! నేను వాలి నన్ను వంచించి నాపై వైరంబుగొని యుండుటవలన భయపడి భయంబున మునిఁగి మనంబున దిగ్భ్రమంబునొంది యేమియుఁ దెలియక వాసము సేయఁచున్నాను. ౧౮

సమస్తలోకంబులను భయంబు బోఁగొట్టి రక్షించునట్టి రామఁడా! నీవు వాలికి భయపడి యనాథుఁడనైయున్న నాయందును అనుగ్రహముంచుము. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౧౯

మహాప్రభావుఁడును ధర్మజ్ఞుఁడును బరమధార్మికుఁడునగు రామఁడు సుగ్రీవునిమాటను విని సుగ్రీవుం జూచి చిఱునగవు నవ్వుచు నిట్లనియె. ౨౦

స్నేహితునికి ఉపకారము అవశ్యము సేయవలెను. శత్రువునకు అపకారము చేయవలెను. కావున నీభార్యను హరించినవాలిని ఇప్పుడే వధించి పుచ్చెదను. ౨౧

నాబాణములు మహావేగములును భయంకరమయిన కాంతిగలవియుం శరవణమునం బుట్టినవియుఁ గాంచనాలంకృతంబులును గంకపక్షిపొక్కలు గట్టినవియుం దేవేంద్రుని వజ్రాయుధమువంబోలినవియుం నునుపులయిన గణుపులు గలవియుం మిక్కిలియుఁ గఱకులయిన కొనలు గలవియుఁ గుపితంబులగు సర్పములువలె నుండునవియుఁగదా! ౨౨, ౨౩

నీకు అన్నయను పేరుతో శత్రువయినవాఁడును బాప మాచరించిన వాఁడునగు వాలియింక నాబాణంబులచే నిహతుఁడై విఱిగినపర్వతంబుపగిది నేలంగూలఁ గలఁడు చూడుము. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను.

వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు రాముని మాటను విని అసదృశమయిన సంతోషమునుబొంది సాధువాదంబులం బ్రశంసించెను. ౨౪

రామఁడా! నేను బరమదుఃఖితుఁడనైయుంన్నాను. దుఃఖితులకు నీవేగతివి. నేను నీవు స్నేహితుఁడవని నీతో నాదుఃఖంబులు చెప్పుకొను చున్నాను. ౨౫

త్వం హి పాణిప్రదానేన వయస్యో మేఽగ్నిసాక్షికమ్,
కృతః ప్రాణై ర్బహుమత స్సత్యేనాపి శపామి తే. 29

వయస్య ఇతి కృత్వా చ విస్రబ్ధం ప్రవదామ్యహమ్,
దుఃఖ మన్తర్గతం యన్మే మనో హరతి నిత్యశః. 30

ఏతావ దుక్త్వా వచనం బాష్పదూషితలోచనః,
బాష్పోపహతయా వాచా నోచ్చై శ్శక్నోతి భాషితుమ్. 31

బాష్పవేగం తు సహసా నదీవేగమివాగతమ్.
ధారయామాస ధైర్యేణ సుగ్రీవో రామసన్నిధౌ. 30

సన్నిగృహ్య తు తం బాష్పం ప్రమృజ్య నయనే శుభే,
వినిశ్వస్యచ తేజస్వీ రాఘవం వాక్యమబ్రవీత్. 30

పురాఽహం వాలినా రామ! రాజ్యా త్సాన్వ దవరోపితః,
పరుషాణి చ సంశ్రావ్య నిర్ధూతోఽస్మి బలీయసా. 3౩

హృతా భార్యా చ మే తేన ప్రాణేభ్యోఽపి గరీయసీ,
సుహృద శ్చ మదీయా యే సంయతా బన్ధనేషు తే. 33

యత్నవాం శ్చ సుదుష్టాత్మా మద్వినాశాయ రాఘవ!,
బహవశ్చ స్తత్పీయుక్తా శ్చ వానరా నిహతా మయా. 3౪

శఙ్కయా త్వేతయా చేహ దృష్ట్వా త్వా మపి రాఘవ!,
నోపసర్పామ్యహం భీతో భయే సర్వే హి బిభ్యతి. 3౫

అగ్నిసాక్షికముగా మనము స్నేహముసేయుటచేత నీవు నాకుఁ బ్రాణములకన్న నధికుఁడవైతివి; దీనికిఁ గావలసినచో సత్యముచేత శపథము గూడఁ జేయుచున్నాను. ౨౭

మఱియు నీవు స్నేహితుఁడవనియుం నాహృదయంబునంజేరి యెల్లప్పుడును బాధించుచున్నదుఃఖమును నీతో మనసారఁ జెప్పుకొనుచున్నాను. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౨౮

ఆసుగ్రీవుఁడు ఇంతదూరము చెప్పి కన్నీళ్లతోఁ గప్పఁబడిన దృష్టి గలవాఁడై దుఃఖాతిశయంబున నోరుతడఁబడ నాపైని వినవచ్చునట్లు గట్టిగా మాటలాడఁజాలఁడయ్యె. ౨౯

సుగ్రీవుఁడు నదీప్రవాహమువలె వచ్చినకన్నీళ్లను రామసన్నిధానం బున ధైర్యముచే శీఘ్రమున అణఁచుకొనెను. ౩౦

మహాపరాక్రమశాలియగు సుగ్రీవుఁడు కన్నీళ్లు నణఁచికొని మంగళ కరంబులగు కన్నులను దుడుచుకొని నిట్టూర్పులుపుచ్చుచు రాముంజూచి యిట్లని చెప్పెను. ౩౧

మున్ను బలిష్ఠుఁడగు వాలి నన్ను నాయుపరాజ్యంబుననుండి తోలఁగించి పరుషవాక్యంబులాడి రాజ్యంబుననుండి తఱుమఁగొట్టినాఁడు. ౩౨

మఱియు నావాలి ప్రాణంబులకన్ననధికురాలయిన నాభార్యను హరించెను. నాస్నేహితులనుగూడ గారాగృహంబులవేసెను. ౩౩

రాముఁడా! అతఁడు దుష్టాభిప్రాయంబుతో నన్ను వధించుటకును ప్రయత్నములు చేయుచున్నాఁడు. అతనిచేఁబంపఁబడిన వానరులను బెక్కుం డ్రను నేను వధించినాను. ౩౪

రాముఁడా! నే నీసందేహముచేతనే నిన్నుఁ జూచినప్పుడును భయం బున నీ సమీపంబునకు రాలేదు. భయకారణంబుండునప్పుడు ఎవ్వరు భయపడరు? ౩౫

కేవలం హి సహాయా మే హనుమత్ప్రముఖా స్త్వయే,
అతోఽహం ధారయామ్యద్య ప్రాణాన్కృచ్ఛ్రగతోఽపి సన్.

వేతే హి కపయ స్సిన్ధ్వా మాం రక్షన్తి సమన్తతః,
సహ గచ్ఛన్తి గన్తవ్యే నిత్యం తిష్ఠన్తి చ స్థితే. 32

సంక్షేప స్త్వేష మే రామ! కి ముక్త్వా విస్తరం హి తే,

స మే జ్యేష్ఠో రిపు ర్భ్రాతా వాలీ విశ్రుతపౌరుషః. 33
తద్వినాశా ద్ధి మే దుఃఖం ప్రణష్టం స్యా దనన్తరమ్,
సుఖం మే జీవితం చైవ తద్వినాశనిబన్ధనమ్. 34
ఏష మే రామ! శోకాన్త శ్శోకార్తేన నివేదితః,
దుఃఖిత స్సుఖితో వాపి సఖ్యు ర్నిత్యం సఖా గతిః. 35

శ్రుత్వైతద్వచనం రామ స్సుగ్రీవ మిద మబ్రవీత్,
కినిమిత్త మభూ ద్వైరం బ్రూతు మిచ్ఛామి తత్త్వతః. 36
సుఖం హి కారణంశ్రుత్వా వైరస్య తవ వానర!,
అనన్తరం విధాస్యామి సంప్రధార్య బలాబలమ్. 37
బలవాన్ హిమ మామర్ష శ్శుక్తిత్వా త్వా మవమానితమ్,
వర్తతే హృదయోత్కమ్పీ ప్రావృడ్వేగ ఇవామ్బుసః. 38
హృష్టః కథయ విస్రబ్ధో యావ దారోప్యతే ధనుః,
సృష్టశ్చ హి మయా బాణో నిరస్త శ్చ రిపు స్తవ. 39

ఏవ ముక్తస్తు సుగ్రీవః కాకుత్స్థేన మహాత్మనా,

నా కిప్పుడు ఈహనుమంతుఁడు మొదలగువారలు మాత్రము మిక్కిలి సహాయులు. వీరల సాహాయ్యమువలననే నే నింతకష్టమునొందియు ఒడలఁ బ్రాణంబులు ధరించియుంన్నాను. 31

ఈవానరులు నాపై నధికస్నేహ ముంచి న న్నేమఱక రక్షించు చున్నారు. నే నెచ్చటికిఁ బోయినను గూడవత్తురు. నే నున్నచోట న న్నెప్పు డును గాచియుందురు. 32

రాముఁడా! నీతో నధికముగా మాటలుచెప్పి యేమి ప్రయోజనము? సంక్షేపముగాఁ జెప్పెదను. వినుము.

నాజ్యేష్ఠభ్రాతయుఁ బ్రసిద్ధమయిన మహాపరాక్రమముగలవాఁడునగు నా వాలి నాశత్రువు. అతఁడు వధింపఁబడినపిమ్మటనే నాదుఃఖము నశించును.

నాసుఖమును జీవితమునుగూడ వాలి మరణమువలననే కలుగవలసినది.

రాముఁడా! ఇది నాదుఃఖ సమాచారము. దుఃఖము సహింపఁజాలక నీకుఁ జెప్పుకొన్నాను. ఏలయనఁగా దుఃఖితుఁడైనను సుఖితుఁడైనను మిత్రుఁడే మిత్రునకుగతి సేని సుగ్రీవుఁడు రామునకుఁ జెప్పెను. 40

నీకును వాలికిని ఏకారణమువలన వైరంబులుగలిగినది? యథార్థ సంగతిని వినఁగోరుచున్నాను. 41

సుగ్రీవుఁడా! వైరమునకుఁ గారణమునంతయుం విని బలాబలంబులను విచారించి యటుపిమ్మట నీకు సుఖంబు గావించెదను. 42

వాలి నిన్నవమానించుటను విన్నంతనే నాకు హృదయమును జలింపఁ జేయుంచు వర్షాకాలజలప్రవాహమువంటి మహాకోపము గలిగియున్నది. 43

నేను ధనుస్సు నారోపింపకమున్నే సంతోషంబున విస్ఫూర్తుఁడవై చెప్పుము. నేను బాణము విడుచుటయే యడ్డి. తత్క్షణంబున నీశత్రువు వాతుఁడయ్యెనని యెఱ తలంపుము. 44

సుగ్రీవుఁడు మహోత్సుఁడగు రామునిమాటను విని మంత్రులగు నలుగురు

ప్రహర్ష మతులం లేభే చతుర్భి స్సహ వానరైః. ౫౫
తతః ప్రహృష్టవదన స్సుగ్రీవో లక్ష్మణాగ్రజే,
వైరస్య కారణం తత్త్వ మాఖ్యాతు ముపచక్రమే. ౫౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాండేఽష్టమ స్సర్గః.

న వ మ స్స ర్గః

వాలీ నామ మమ భ్రాతా జ్యేష్ఠ శ్శత్రునిషూదనః,
పితు ర్బహుమతో నిత్యం మమాపి చ తథా పురా. ౧
పితర్యుపరతేఽస్మాకం జ్యేష్ఠోఽయ మితి మన్త్రిభిః,
కపీనా మీశ్వరో రాజ్యే కృతః పరమసమ్మతః. ౨
రాజ్యం ప్రశాసత స్తస్య పితృపైతామహం మహత్,
అహం సర్వేషు కాలేషు ప్రణతః ప్రేష్యవత్ స్థితః. ౩

మాయావీ నామ తేజస్వీ పూర్వజో దున్దుభే స్సుతః,
తేన తస్య మహ ద్వైరం స్త్రీకృతం విశ్రుతం పురా. ౪

సతు సుప్తజనే రాత్రౌ కిష్కిన్ధాద్వార మాగతః,
నర్దతిస్మ సుసంరబ్ధో వాలినం చాహ్వాయ ద్రణే. ౫

ప్రసుప్త స్తు మమ భ్రాతా నర్దితం భైరవస్వనమ్,
శ్రుత్వా న మమృషే వాలీ నిష్పపాత జవా త్తదా. ౬
స తు వై నిస్సృతః క్రోధా త్తం హన్తు మసురోత్తమమ్,
వార్యమాణ స్తత స్త్రీభి ర్మయా చ ప్రణతాత్మనా. ౭

వానరులుం దానును బరమసంతోషంబు నొందిరి. ౪౫

అంత సుగ్రీవుఁడు పరమసంతుష్టుఁడై లక్ష్మణాగ్రజుఁడగు రామునకుఁ గావైరకారణమంతయుం యథార్థముగాఁ జెప్ప నారంభించెను. ౪౬

ఇది యెనిమిదవసర్గము.

తొమ్మిదవ సర్గము

మున్ను శత్రుహంతయగు నాయన్నయయిన వాలిని మాతండ్రిగా రును నేనును జాల గౌరవించుచుంటిమి. ౧

నాతండ్రిమృతుఁడైన పిమ్మట మంత్రులు జ్యేష్ఠపుత్రుఁడని వాలిని వానరరాజ్యంబునఁ బట్టాభిషిక్తుంగావించి గౌరవించిరి. ౨

తండ్రి తాతలనాటనుండి వచ్చినగొప్పవానరరాజ్యంబుఁ బరిపాలించు చున్న వాలికి నేను సమస్తకాలంబులయందు సేవకునియట్లు నమ్రుఁడనై యుంటిని. ౩

దుందుభిజ్యేష్ఠకుమారుఁడు మాయావియను మహాపరాక్రమశాలియగు రాక్షసుఁ డొకఁడుండెను. అతనికిని వాలికిని స్త్రీనిమిత్తమయి మహావైరంబు గల్గినది. ఇది జగద్విదితమయినసంగతి. ౪

ఆమాయావి ఒకనాఁడు అందఱు నిదురవోయియుండునప్పుడు ఆర్ధ రాత్రంబునఁ గిష్కింధాద్వారంబునకువచ్చి మిక్కిలియుం విజృంభించి గర్జిం చుచు యుద్ధమునకు వాలినిం బిలిచెను. ౫

అప్పుడు నిదురపోవుచున్న నాయన్న వాలియుం భయంకరమయిన యాగర్జితధ్వనివిని పరగర్వంబు సహింపక వేగంబునఁ బోయెను. ౬

అంత స్త్రీలును నేనును వినయపూర్వకంబుగా నెంతవారించినను నిలు వక వాలి కోపంబున నసురోత్తముఁడగునమ్మాయావిని వధించుటకుఁ బోయెను. ౭

ని సత్తుర్థాయ సర్వానో నిర్జగామ మహాబలః,
తతోఒహ మపి సౌహార్ద్రా న్నిస్సృతో వాలినా సహ. ౭

స తు మే భ్రాతరం దృష్ట్వా మాం చ దూరాదవస్థితమ్,
అసురో జాతసంత్రాసః ప్రదుద్రావ తతో భృశమ్. ౮

తస్మిన్ద్రవతి సంత్రస్తే హ్యవాం ద్రుతతరం గతౌ,
ప్రకాశశ్చ కృతో మార్గశ్చద్ధ్యో ర్ణోద్దచ్ఛతా తదా. ౯౦

స తృణైరావృతం దుర్గం ధరణ్యా వివరం మహత్,
ప్రవివేశాసురో వేగా దావా మాసాద్య విష్ఠితౌ. ౯౧
తం ప్రవిష్టం రిపుం దృష్ట్వా బిలం రోషవశం గతః,
మా మువాచ తదా వాలీ వచనం క్షుభితేన్ద్రియః. ౯౨
ఇహ త్వం తిష్ఠ సుగ్రీవ! బిలద్వారి సమాహితః,
యావత్తత్ర ప్రవిశ్యాహం నిహన్మి సహసా రిపుమ్. ౯౩

మయా త్వేత ద్వచ శ్శ్రుత్వా యాచిత స్స పరన్తపః,
శాపయిత్వాతు మాం పద్భ్యాం ప్రవివేశ బిలం మహత్. ౯౪

తస్య ప్రవిష్టస్య బిలం సాగ్ర స్సంవత్సరో గతః,
స్థితస్య చ మమ ద్వారి స కాలో వ్యత్యవర్తత. ౯౫

అహం తు నష్టం జ్ఞాత్వా తం స్నేహా దాగతసమ్భ్రమః,
భ్రాతరం న చ పశ్యామి పాపాశఙ్కీ చ మే మనః. ౯౬

అథ దీర్ఘస్య కాలస్య బిలా త్తస్మా ద్వినిస్సృతమ్,

మహాబలశాలియగు వాలి మమ్మంపఱుపు నిరాకరించి యుద్ధంబున కుఁబోయెను. అంత నేనును స్నేహంబున వాలి నొంటిమెయిఁ బంపఁజాలక వాలివెంటంబోతిని. ౮

అంత అయ్యసుర, వాయన్నలయం దూరంబున నేనును వచ్చుటంజూచి భయపడి పరమవేగంబునం బరుగెత్తెను. ౯

ఆమాయావి భయపడి పరుగెత్తుటంజూచి మేము అతనికన్న వేగముగా వెంబడించితిమి. అప్పుడు చంద్రుఁడుదయించుటయుం మార్గంబు వెలుతురుగా నుండినది. ౧౦

అమ్మాయావి మేము సమీపించుటనుజూచి వేగంబున తృణంబులచేఁ గప్పఁబడినదియుం దుర్గమంబునగు నొక్కమహాబిలంబుఁ బ్రవేశించెను. ౧౧

వాలి శత్రుఁడమ్మహాబిలంబుఁ జొచ్చుటనుజూచి పరమకుపితుఁడై క్షుభితేంద్రియుఁడై నన్నుఁజూచి యిట్లని చెప్పెను. ౧౨

సుగ్రీవుఁడా! నే నీబిలంబుఁజొచ్చి శీఘ్రంబున శత్రువును వధించి వచ్చువఱకు నీవు ఎచ్చరికతో నీబిలముం వాకిటనే యుండుము. అని వాలి నాతోఁ జెప్పెను. ౧౩

నే నీమాటనువిని శత్రుతాపసుఁడగు వాలిని నేఁటికూడ వచ్చెదనని ఎంతప్రార్థించినను వినక నాచేత తనపాదంబులమీఁద శపథము నేయించి యమ్మహాబిలంబుఁ జొచ్చెను. ౧౪

అట్లు వాలి యమ్మహాబిలంబు ప్రవేశించినపిమ్మట సమగ్రముగా నొక సంవత్సరమయినది. ఆసంవత్సరమంతయుం నేను బిలద్వారంబునం గనిపెట్టి యుంటిని. ౧౫

నేను ఆసంవత్సరమంతయుం వాలి రాకుండుటవలన స్నేహాంబుచే మిక్కిలియం భయపడినాను. అన్న కనుపడలేదు. కావున నామనస్సున మరణంబునొందెనో యేమో యని సంశయంబును గలిగినది. ౧౬

అంత దీర్ఘకాలమునకు ఆబిలమునకుండి నురుగుతోఁగూడ ఎఱ్ఱని

సఫేనం రుధిరం రక్త మహాం దృష్ట్వా సుదుగ్ఖితః. ౧౬
నర్దతా మసురాణాం చ ధ్వని ర్హే శ్రోత్ర మాగతః,
నిర్హ్రస్య చ సజ్ఞా మే క్రోశతో సిస్వానో గురోః. ౧౭
అహం త్వవగతో బుద్ధ్యా చిహ్నై ర్భ్రాతరం హతమ్,
పిథాయ చ బిలద్వారం శిలయా గిరిమాత్రయా. ౧౮
శోకార్త శ్చోదకం కృత్వా కిష్కింధా మాగత స్సఖే!,
గూహమానస్య మే తత్త్వం యత్నతో మన్త్రిభి శ్శ్రుతమ్ ౧౯
తతోఒహం హై స్సమాగమ్య సమ్మతై రభిషేచితః,

రాజ్యం ప్రశాసత స్తస్య న్యాయతో మమ రాఘవ!. ౨౦
ఆజగామ రిపుం హత్వా వాలీ త మసురో త్తమమ్,
అభిషిక్తం తు మాం దృష్ట్వా వాలీ సంరక్తలోచనః, ౨౧
మదీయా న్మన్త్రిణో బద్ధ్వా పరుషం వాక్య మబ్రవీత్,

నిగ్రహేఒపి సమర్థస్య తం పాపం ప్రతి రాఘవ!. ౨౨
న ప్రావర్తతమే బుద్ధి ర్భ్రాతు ర్గౌరవయన్త్రితా,

హత్వా శత్రుం స మే భ్రాతా ప్రవివేశ పురం తదా. ౨౩
మానయం స్తం మహాత్మానం యథావ చ్చాభ్యవాదయమ్,
ఉక్తా శ్చ నాశిష స్తేన సన్తుష్టేనా న్తరాత్మనా. ౨౪

న త్వా పాదా వహం తస్య మకుటే నాస్పృశం ప్రభో!,

వెత్తురు వెలువడినది. నేను దానింజూచి పరమదుఃఖితుఁడ నయితిని. ౧౬

అంత గర్జించుచున్న యసురులధ్వనియును యుద్ధంబునఁ బరాజయంబు
నొంది యఱచుచున్న నాయన్నయొక్క ధ్వనియుం నాకు వినవచ్చినది. ౧౭

స్నేహితుఁడా! నేను గుఱుతులచే నాయన్న వాలి హతుఁడయ్యెనని
యూహించి దుఃఖితుఁడనై భయంబునఁ బర్వతంబంతటికిలచే నమ్మహాబిలంబు
మూసి జలతర్పణంబు గావించి కిష్కింధకు వచ్చినాను. ౧౮

నేను యథార్థమును దాఁచవలెననియుండినను బహుప్రయత్నంబున
మంత్రులు నాపలన వాలిమరణమును దెలిసికొనిరి. అంత మంత్రులందఱుచేరి
యాలోచించి నన్నుఁ బట్టాభిషిక్తుం గావించిరి. ౧౯

రాముఁడా! నే నట్లు న్యాయంబున రాజ్యంబుఁ బాలించుచుండఁగా
వాలియుఁ శత్రువయిన యసురోత్తముని నమ్మాయావిని వధించి వచ్చెను. ౨౦

వాలి పట్టాభిషిక్తుఁడనై రాజ్యంబుఁ బాలించుచున్న నన్నుఁ జూచి
నంతనే పరమకుపితుఁడై కన్నుల నెఱ్ఱఁదనముగదుర నామంత్రులను బంధించి
పరుషవచనంబు లాడెను. ౨౧

రాముఁడా! అప్పుడు పాపిష్ఠుఁ డగు నావాలిని నిగ్రహించుటకు నేను
సమర్థుఁడనై యుండినను అన్న యనుగౌరవమునంజేసి నాబుద్ధికి నిగ్రహిం
చుట తోఁచలేదు. ౨౨

అప్పుడు మహోత్సుఁ డగు నాయన్నవాలి శత్రువును వధించి పట్టణంబుఁ
బ్రవేశింపఁగానే నేను యథాశాస్త్రంబుగా నతని గౌరవించి నమస్కారము
గావించితిని. ౨౩

ఆవాలి సంతుష్టంబయిన మనస్సుతో నాకాశీర్వాదముగూడఁ జేయ
లేదు. ౨౪

ప్రభుఁడవగు రాముఁడా! అంత నేను వరల నాకిరీటం బతనిపాదం

అపి వాలీ మమ క్రోధా న్నప్రసాదం చకార సః. ౩౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే నవమ స్సర్గః.

దశమ స్సర్గః

తతగ క్రోధసమావిష్టం సంరబ్ధం త ముపాగతమ్,
అహం ప్రసాదయాంచక్రే భ్రాతరం ప్రియకామ్యయా. ౧
దిష్ట్యాఽసి కుశలీ ప్రాప్తో నిహత శ్చ త్వయా రిపుః,
అనాథస్య హి మే నాథ స్త్వ మేకోఽనాథనన్దనః. ౨

ఇదం బహుశలాకం తే పూర్ణచన్ద్ర మివోదితమ్,
ఛత్త్రం సవాలవ్యజనం ప్రతీచ్ఛస్వ మయోద్యతమ్. 3

ఆర్త శ్చాథ బిలద్వారి స్థిత స్సంవత్సరం నృప!,
దృష్ట్వాఽహం శోణితం ద్వారి బిలాచ్చాపి సముత్థితమ్. ౪

శోకసంవిగ్నహృదయో భృశం వ్యాకులితేన్ద్రియః,
అపిధాయ బిలద్వారం శైలశృఙ్గేణ తత్తథా. ౫
తస్తా ద్దేశా దపాక్రమ్య కిష్కింధాం ప్రానిశం పునః,
విషాదా త్త్వాహ మాం దృష్ట్వా పౌరై ర్మన్త్రిభి రేవ చ. ౬
అభిషిక్తో న కామేన తస్మే త్వం దుస్తు మర్హసి,

త్వమేవ రాజా మానార్హ స్సదాచాహం యథాపురమ్. ౭
రాజభావే నియోగోఽయం మయా త్వద్వీరహా తకృతః,

ఖలుఁడోక సాష్టాంగంబుగ నమస్కారముఁజేసితిని. అప్పటికిని నాయందు కోపముఁవలన అత్తని కనుగ్రహముకలుగలేదు.

ఇది తొమ్మిదవసర్గము.

పదవసర్గము

అంత నేను వాలి పరుషుకుపితుఁడై తొందరపడుచుండుటంజూచి యతని సంతోషపెట్టవలెనను కోరికచే అతని నీప్రకారంబున వేడుకొంటిని.

నాభాగ్యవశంబున నీవు క్షేమంబున వచ్చినావు. శత్రువునుంగూడ వధించినావు. అనాథుఁడనగు నాకు అనాథుల నందఱను సంతోషపెట్టునట్టి నీ వొక్కఁడవేగదా నాథుఁడవు. ౨

పెక్కుకమ్ములుగలదియు నిండుచంద్రునియట్లు వెలుంగుచున్నదియగు నీశ్వేతచ్ఛత్రమును నీకుఁ బట్టెనను; ఈవింజామరలను వీచెదను. అంగీకరింపుము. ౩

రాజా! నేను బిలద్వారంబున సంవత్సరము కాచియుండి నీవు రాకుండుటయెఱుక యాబిలద్వారముననుండి నెత్తురుగూడ వెడలుటంజూచి దుఃఖితుఁడనైతిని. ౪

నేను దుఃఖితుఁడై ఇంద్రియముల స్వాధీనతదప్పి యాప్రకారమున నాబిలద్వారమును బర్వతశిఖరంబుచేఁ గప్పి యచ్చటనుండివచ్చి కిష్కింధాపురంబుఁ జొచ్చితిని. ౫

పౌరులును మంత్రులును నన్నుఁజూచి రాజ్యనాశభయంబున నాకుఁ బట్టాభిషేకంబు గావించిరిగాని నేను గోరిగాదు. ఒకవేళ నాది తప్పున్నను నీవు క్షమింపవలెను. ౬

నీవే రాజవు; పూజనీయుఁడవును. నేను ఎప్పటియట్లు నిన్ను సేవింపుచు యువరాజుఁడనై యుండెదను. అయితే ఇదివఱకు నీవు లేకపోవుటవలన నేను రాజుగానుండి రాజ్యంబుఁ బాలింపుచుంటినిగాని వేఱుగాదు. ౭

సామాత్యపౌరనగరం స్థితం నిహతకణ్టకమ్. ౬
న్యాసభూత మిదం రాజ్యం తవ నిర్యాతయా మ్యహమ్,
మాచ రోషం కృథా స్సౌమ్య! మయి శత్రునిబర్హణ!. ౯
యాచే త్వాం శిరసా రాజ! న్మయా బద్ధోఽయ మఞ్జలిః,

బలా దస్మి సమాగమ్య మన్త్రిభిర పురవాసిభిః. ౧౦
రాజభావే నియుక్తోఽహం శూన్యదేశ జిగీషయా,
స్నిగ్ధమేవం బ్రువాణం మాం సతు నిర్భర్త్సన్ని వానరః. ౧౧
ధిక్త్వా మితి చ మా ముక్త్వా బహు తత్త దువాచ హ,
ప్రకృతి శ్చ సమానీయ మన్త్రిణ శ్చైవ సమ్మతాన్. ౧౨
మా మాహ సుహృదాం మధ్యే వాక్యం పరమగర్హితమ్.
విదితంవో యథా రాత్రౌ మాయావీ స మహాసురః. ౧౩
మాం సమాహ్వాయత క్రూరో యుద్ధకాఙ్క్షీ సుదుర్మతిః,
తస్య తద్వచనం శ్రుత్వా నిస్సృతోఽహం నృపాలయాత్. ౧౪
అనుయాత శ్చ మాం తూర్ణ మయం భ్రాతా సుదారుణః,

స తుదృష్ట్వైవ మాం రాత్రౌ సద్వితీయం మహాబలః. ౧౫
ప్రాద్రవ దభయస్త్రస్తో వీక్ష్యాఽహాం త మనుద్రుతౌ,
అనుద్రుత శ్చ వేగేన ప్రవివేశ మహాబిలమ్. ౧౬

తంప్రవిష్టం విదిత్వా తు సుఘోరం సుమహా ద్బిలమ్,
అయ ముక్తోఽథ మే భ్రాతామయా తు క్రూరదర్శనః. ౧౭

ఈరాజ్యంబు నాయొద్ద ఇల్లడగానుంచఁబడినట్లు భావించి నేను మంత్రులతోను బౌరులతోను నగరంబులతోనుంగూడిన యీరాజ్యంబు నింత వఱకు శత్రుబాధ యేమిలేకుండఁ గాపాడినాను. మరల నీసొమ్ము నీ కప్పగించెదను. ౯

సౌమ్యుఁడవును శత్రువుల వధించువాఁడవును సమస్తవానరరాజుఁడవు నగు వాలీ! నాపైఁ గోపంబుసేయవలదు. నిన్ను శిరసా నమస్కరించి యాచించెదను. ఇదిగో అంజలిబంధము గావించితిని. ౮

మంత్రులును బౌరులునువచ్చి దేశము రాజశూన్యముగా నుండఁగూడదను నభిప్రాయంబున బలాత్కారముచే నన్ను రాజుగాఁ జేసిరిగాని నేనై ష్ఠోరిగాని నాయంగీకారముమీఁదఁగాని కాదు. ౧౦

ఆవాలి అంతదూరము స్నేహాముతోఁ జెప్పుచున్న నన్నుదలంచి నన్ను ధిక్కరించి అధికముగా అయ్యోపురుషవాక్యంబుల నిందించెను. ౧౧

ఆవాలి పౌరులును దనకిష్టులగు మంత్రులను రప్పించి స్నేహితులనడుమ నన్నగుఱించి నిందితమయినమాటల జెప్పెను. ౧౨

ఒకనాఁడురాత్రి క్రూరుఁడును దుర్బుద్ధియునగు మాయావి యను నసుర యంధ్రమునకై నన్నుఁ బిలిచినసంగతి మీకుఁ దెలియంనుగదా! ౧౩

నేను అమ్మాయావిమాటను విన్నంతనె నేను ఇంటనుండి వెడలితిని. అంత భయంకరుఁడగు ఈనాతమ్ముఁడును నావెంట వచ్చినాఁడు. ౧౪

మహాబలుఁడగు నమ్మాయావి యారాత్రి తనపైకి మేమిద్దఱము యంధ్రంబునకు వచ్చుటనుజూచి భయపడి పరుగెత్తుటయుం మేము నతని వెంటం బరుగెత్తితిమి. ౧౫

అట్లు మేము వెంబడించి పరుగెత్తుటయు మాయావివేగంబున నొక్క మహాబిలంబుఁజొచ్చెను. ౧౬

అమ్మాయావి భయంకరమయిన మహాబిలంబుఁ జొచ్చుటంజూచి నేను క్రూరంబయిన తలంపుగల నాతమ్ముఁడగు నీసుగ్రీవుంజూచి యిట్లని చెప్పితిని.

అహత్వా నాస్తి మే శక్తిర్ప్రతిగన్తు మితర్గ పురీమ్,
బిలద్వారి ప్రతీక్షే త్వాం యావ దేనం నిహన్మ్యహమ్. ౧౮

సితోఽయమితి మత్వాతు ప్రవిష్టోఽహం దురాసదమ్,
తంచ మే మార్గమాణస్య గత స్సంవత్సర స్తదా. ౧౯

సతు దృష్టో మయా శత్రు రనిర్వేదా దభయావహాః,
నిహత శ్చ మయా తత్ర సోఽసురో బన్ధుభి స్సహ. ౨౦

తస్యాస్యాత్తు ప్రవృత్తేన రుధిరౌఘేన తద్బిలమ్,
పూర్ణ మాసీ ద్దురాక్రామం స్థనత స్తస్య భూతలే. ౨౧

సూదయిత్వా తు తం శత్రుం విక్రాన్తం దున్దుభే స్సుతమ్,
నిష్క్రామ న్నేవ పశ్యామి బిలస్య పిహితం ముఖమ్. ౨౨

విక్రోశమానస్య తు మే సుగ్రీవేతి పునఃపునాః,
యదా ప్రతివచో నాస్తి తతోఽహం భృశదుఃఖితః. ౨౩

పాదప్రహారై స్తు మయా బహుభి స్తద్విదారితమ్,
తతోఽహం తేన నిష్క్రమ్య యథాపుర ముపాగతః. ౨౪

తత్రానే నాస్మి సంరుద్ధో రాజ్యం ప్రార్థయతాఽత్మనాః,
సుగ్రీవేణ నృశంసేన విస్మృత్య భ్రాతృసౌహృదమ్. ౨౫

ఏవ ముక్త్వాతు తు మాం తత్ర వజ్రే ణైకేన వానరాః,
నిర్వాసయామాస తదా వాలీ విగతసాధ్వసాః, ౨౬

తే నాహ మపవిద్ధ శ్చ హృతదారశ్చ రాఘవ!,
తద్భయాచ్చ మహీ కృత్స్నాక్రాన్తేయం సవనార్ణవా. ౨౭

నేను ఈయసురను వధింపక కిష్కింధాపురికిఁ బోఁజాలను కావునఁ నీతని వధించివచ్చువఱకు నీ వీబిలద్వారంబునఁ గాచియుండుము అని నేను ఈసుగ్రీవునికిఁ జెప్పితిని. ౧౮

నేను ఈసుగ్రీవుఁడు వాకిటఁ గావలియున్నాఁడని తలంచియే దురాసదంబగు నమ్మహాబిలంబుఁ జొచ్చినాను. అంత నే నమ్మాయావిని వెదకుచుండఁగా నొకసంవత్సరంబు గడచినది. ౧౯

అంత భయంకరుఁ డగు నమ్మాయావిని నేను నిర్భయంబుగాఁ జూచి నాను అచ్చటనె యతని నతనిబాంధవులతోఁగూడ వధించినాను. ౨౦

నేను గొట్టినదెబ్బను సహింపఁజాలక యమ్మాయావి యఱచునప్పుడు ఆతనినోటనుండి వెడలిన నెత్తురుచే నమ్మహాబిలంబు నిండినదై అచ్చటనుండ నశక్యమయినది. ౨౧

నేను బరాక్రమవంతుఁడును దుందుభిపుత్రుఁడునగు నమ్మాయావిని వధించిపుచ్చి నబ్బిలంబువెడల యత్నించిరాఁగా నాబిలద్వారంబు మూయఁబడి యుండుటఁజేసి యెంతమాత్రము గనుపడలేదు. ౨౨

నేను "సుగ్రీవా" యని యెన్నిమాఱు లఱచినను బదులు పలుకు లేకుండుటవలన నేను మిక్కిలియుం దుఃఖితుఁడనైతిని. ౨౩

నేను అంత పెక్కుమార్లు కాలితోఁదన్ని యాబిలము వాకిట మూసిన శిలను బగులగొట్టితిని. అంత నామార్గంబున నెప్పటియట్ల వచ్చి చేరినాను.

క్రూరుఁడగు నీసుగ్రీవుఁడు తనకు రాజ్యంబు కావలెననికోరి భ్రాతృ స్నేహంబును గూడ మఱచి ఆబిలంబుననుండి నన్ను వెలికి రాకుండునట్లు నిరోధించెను. అని వాలి చెప్పెను. ౨౪

వాలి యీప్రకారము సుహృన్మధ్యంబునం జెప్పి నిర్భయంబుగా నన్ను ఒకవస్త్రంబుతోఁ గిష్కింధనుండి తఱుమఁగొట్టినాఁడు. ౨౫

రాముఁడా ! ఆవాలి నన్నుఁ గొట్టియుం నాభార్యనుగూడ నపహరించి నాఁడు. నే నతనిభయమువలనఁ వనములతోను; సమద్రములతోనుంగూడిన భూమియంతయుండిరిగినాను. ౨౬

ఋశ్యమూకం గిరివరం భార్యాహరణదుఃఖితః,
ప్రవిష్టోఽస్మి దురాధర్షం వాలినః కారణాన్తరే. ౨౮

ఏతత్తే సర్వ మాఖ్యాతం వైరానుకథనం మహత్,
అనాగసా మయా ప్రాప్తం వ్యసనం పశ్య రాఘవ!. ౨౯

వాలిన స్తు భయార్తస్య సర్వలో కాభయంకర!,
కర్తు మర్హసి మే వీర! ప్రసాదం తస్య నిగ్రహాత్. ౩౦

ఏవ ముక్త స్తతేజస్వీ ధర్మజ్ఞో ధర్మసంహితమ్,
వచనం వక్తు మారేభే సుగ్రీవం ప్రహస న్నివ. ౩౧

అమోఘా స్సూర్యసఙ్కాశా మమైతే నిశితా శ్శరాః,
తస్మిన్వాలిని దుర్వృత్తే నిపతిష్యన్తి వేగితాః. ౩౨
యావ త్తం నాభిపశ్యామి తవ భార్యాపహారిణమ్,
తావ త్స జీవే త్పాపాత్మా వాలీ చారిత్రదూషకః. ౩౩

ఆత్తానుమానా త్పశ్యామి మగ్నం త్వాం శోకసాగరే,
త్వా మహం తారయిష్యామి కామం ప్రాప్స్యసి పుష్కలమ్.

తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్యాత్మనో హితమ్,
సుగ్రీవః పరమప్రీత స్సుహృ ద్వాక్య మబ్రవీత్. ౩౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే దశమస్సర్గః.

నేను అట్లు భార్యయం నపహరింపఁబడుటచేఁ బరమదుఃఖితుఁడనై మఱియొక కారణమునంజేసి వాలికిఁ బ్రవేశింపనలవిగానట్టి యీ ముఖ్య మూకపర్వతంబున నున్నాను.

రామఁడా! గొప్పదగు నీవైరవృత్తాంతమంతయం నీకుఁ జెప్పినాను. నే నేయపరాధము నెఱుఁగకపోయినను నాకు దుఃఖము సంభవించినది. చూడుము.

సమస్తలోకంబులకును అభయంబొసంగునట్టి వీరుఁడవగు రామఁడా! వాలివలని భయముచేఁ బీడితుఁడనగునాకు ఆవాలిని నిగ్రహించి యభయం బొసంగుము. అని సుగ్రీవుఁడు రాముసితోఁ జెప్పెను.

మహాప్రభావుఁడును ధర్మంబు తెలిసినవాఁడునగు రాముఁడు సుగ్రీవుఁడు చెప్పినమాటను విని చిఱునగవు మొగంబునఁ దోఁప సుగ్రీవునిఁజూచి ధర్మయుక్తంబగు నీమాటం జెప్పెను.

అమోఘంబులును సూర్యసమానంబులును తీక్ష్ణములునగు నాయీ బాణంబులు మహావేగంబున దురాచారుండగు నావాలిపైఁ బడఁగలవు.

ఎంతవఱకు నీభార్య నపహరించిన యావాలి నాయెదుటఁ బడకుండునో అంతవఱకు పాపాత్ముఁడును బెద్దలపేరు చెఱుచువాఁడునగు నావాలి బ్రతికి యుండఁడును.

నాకుఁ గలిగియుండు దుఃఖమును జూచుకొనఁగా నీవు దుఃఖసముద్రంబున మునిఁగియుంన్నావని తెలిసినది. ఆదుఃఖసముద్రంబుననుండి నిన్ను నేను దాఁటించెదను. పుష్కలంబుగా నీయభీష్టము సిద్ధింపఁగలదు.

సుగ్రీవుఁడు తనకు హితమయిన యారాముని మాటను విని పరమసంతుష్టుఁడై రాముని మిక్కిలియుఁ బూజించెను.

ఇది పదవ సర్గము.

ఏకాదశస్సర్గః

రామస్య వచనం శ్రుత్వా హర్షపౌరుషవర్ధనమ్,
సుగ్రీవః పూజయాంచక్రే రాఘవం ప్రశశంసచ. ౧

అసంశయం ప్రజ్వలితై స్తీక్ష్ణై ర్శ్మిభిర్గతిగై శ్శరైః,
త్వం దహేః కుపితో లోకా న్యుగాన్త ఇవ భాస్కరః. ౨

వాలినః పౌరుషం యత్త ద్యచ్చ వీర్యం ధృతి శ్చ యా!,
తన్మ మైకమనా శ్శ్రుత్వా విధత్స్వ యదనన్తరమ్. ౩
సముద్రా త్పశ్చిమా త్పూర్వం దక్షిణా దపి చోత్తరమ్,
క్రామత్యనుదితే సూర్యే వాలీ వ్యపగతక్లమః. ౪

అగ్రాణ్యారుహ్య శైలానాం శిఖరాణి మహాన్త్యపి,
ఊర్ధ్వ ముత్పత్య తరసా ప్రతిగృహ్ణాతి వీర్యవాన్. ౫

బహవ స్సారవన్త శ్చ వనేషు వివిధా ద్రుమాః,
వాలినా తరసా భగ్నా బలం ప్రథయతాఽత్మనః. ౬
మహిషో దున్దుభి ర్నామ కైలాసశిఖరప్రభః,
బలం నాగసహస్రస్య ధారయామాస వీర్యవాన్. ౭
వీర్యోత్సేకేన దుష్టాత్మా వరదానాచ్చ మోహితః,
జగామ సుమహాకాయ స్సముద్రం సరితాం పతిమ్. ౮

ఊర్మిమన్త మభిక్రమ్య సాగరం రత్నసఞ్చయమ్,
మహ్యం యుద్ధం ప్రయచ్ఛేతి త మువాచ మహార్ణవమ్. ౯

పదునొకండవ సర్గము

సుగ్రీవుఁడు సంతోషంబున బౌరుషంబును వృద్ధిఁ బొందించునట్టి రామునిమాటను విని రాముని అంజలిబంధాదులచేఁ బూజించి యిట్లని ప్రశంసించెను. ౧

నీవు కోపంబు నొందుదువేని ప్రలయకాలసూర్యుఁడువోలె ప్రజ్వరిల్లుచున్నవియంఁ దీక్ష్ణంబులును మర్మస్థానంబులును దూరిపోవునవియునగు బాణంబులచే లోకంబులనన్నియుం దహింతువు సందేహము లేదు. ౨

వాలియొక్క బలంబును బరాక్రమంబును ధైర్యంబును మొనలగునవి నావలన సావధానంబుగా విని యాపిమ్మటఁ జేయవలసినదానిం జేయుము. ౩

వాలి బ్రాహ్మముహూర్తంబున లేచి సూర్యుఁడుదయించునంతలోపల పశ్చిమసముద్రమునందుండి తూర్పుసముద్రంబును దక్షిణసముద్రమునందుండి యుత్తరసముద్రమునుంబొంది యిట్లు చతుస్సముద్రంబులయందును సంధ్యావందనంబు గావించును. ౪

మహాపరాక్రమశాలియగువాలి పర్వతాగ్రంబులనెక్కి యచ్చట గొప్పగొప్ప పర్వతశిఖరంబులను చెండ్లువలె వేగంబునఁ బైకెగురవేసి పట్టుకొనును. ౫

తనబలముఁ జూపుటకై, వాలి వనంబులందు సారవంతంబులయిన నానావిధ వృక్షంబుల ననేకంబులను బాహుబలముచే విఱిచియున్నాఁడు. ౬

మహాపరాక్రమశాలియుఁ గైలాసశిఖరం బంతటివాఁడునగు దుందుభియను మహిషాకారరాక్షసుఁడు వేయి యేనుఁగులబలము గలిగియుండెను. ౭

మహాకాయుఁడును దుష్టాత్ముఁడునగు నాదుందుభి పరాక్రమగర్వంబునను వరదానబలమువలనను దేహముఁ జెలియనివాఁడై నదీనాథుఁడగు సముద్రుని యొద్దకుఁ బోయెను. ౮

ఆదుందుభి అధికముగాఁ దరంగంబులుగలదియుం రత్నరాసులతోఁ గూర్పుచున్నదియునగు సముద్రంబుఁ బ్రవేశించి యమ్మహాసముద్రుంజూచి "నాకు యుద్ధం బొసంగు" మని యడిగెను. ౯

తత స్సముద్రో ధర్మాత్మా సముత్థాయ మహాబలఃి,
అబ్రవీ ద్వచనం రాజన్నసురం కాలచోదితమ్. ౧౦

సమర్థో నాస్తి తే దాతుం యుద్ధం యుద్ధవిశారద!,
శ్రూయతాం చాభిధాస్యామి యస్తే యుద్ధం ప్రదాస్యతి. ౧౧
శైలరాజో మహారణ్యే తపస్వీశరణం పరమ్,
శజ్ఝరశ్వీశురో నామ్నా హిమవానితి విశ్రుతఃి. ౧౨

గుహాప్రస్రవణోపేతో బహుకన్దరనిర్దరఃి,
స సమర్థ స్తవ ప్రీతి మతులాం కర్తు మాహవే. ౧౩
తం భీత ఇతి విజ్ఞాయ సముద్ర మసురో త్తమఃి,
హిమవదన్వ మాగచ్ఛ చ్ఛరశ్చాపాదివ చ్యుతఃి. ౧౪

తత స్తస్య గిరే శ్శ్వేతా గజేన్ద్రవిపులా శ్శిలాఃి,
చిక్షేప బహుధా భూమౌ దున్దుభి ర్నినాదచ. ౧౫
తత శ్శ్వేతామ్బుదాకారఃి సౌమ్యఃి ప్రీతికరాకృతిఃి,
హిమవా నబ్రవీ ద్వాక్యం స్వవీవ శిఖరే స్థితఃి. ౧౬

క్షేప్తు మర్హసి మాం న త్వం దున్దుభే! ధర్మవత్సల!,
రణకర్మస్వకుశల స్తపస్వీశరణం హ్యహమ్. ౧౭

తస్య తద్వచనం శ్రుత్వా గిరిరాజస్య ధీమతఃి,
ఉవాచ దున్దుభి ర్వాక్యం రోషా త్సంరక్తలోచనఃి. ౧౮
యది యుద్ధే సమర్థ స్త్వం మద్భయా ద్వా నిరుద్యమఃి,

రాజవగు రామఁడా! అంత ధర్మాత్ముఁడును మహాబలుఁడునగు సము
ద్రుఁడు మానుషరూపంబునలేచి మృత్యుచోదితుఁడగు నాదుందుభిం జూచి ౧౦
యీమాటం జెప్పెను.

యుద్ధపండితుఁడా! నీతో యుద్ధంబుసేయుటను నేను సమర్థుఁడఁగాను.
నీతో యుద్ధము సేయఁగలవానిం జెప్పెదను. వినుము. ౧౧

మునులకు ముఖ్యనివాసస్థానంబును శంకరునిమామయంను పెద్దగుహల
తోను సెలయేళ్లతోను బగిలినపాషాణముల రంధ్రములతోను గూడినవాఁడునగు
హిమవంతుఁ డనుపర్వతరాజు మహారణ్యంబున నున్నాఁడు. ౧౨

ఆహిమవంతుఁడు యుద్ధంబున నీకు అసదృశముగాఁ దృప్తిగావింపఁ
గలఁడు. అని సముద్రుఁడు దుందుభికిఁ జెప్పెను. ౧౩

అసురోత్తమఁడగు నాదుందుభి సముద్రుఁడు తనకు భయపడినాఁడని
తెలిసికొని వింటనుండి విడువఁబడిన బాణమువలె నతివేగంబున హిమవత్పర్వత
ప్రాంతవనంబునకుఁ బోయెను. ౧౪

అంత దుందుభి ఆహిమవత్పర్వతమునందలి తెల్లనివైన యేనుఁగులంతటి
టొల్లను కొమ్ములతోఁ గ్రుచ్చి విసరివైచుచు గర్జించెను. ౧౫

అంత మానుషరూపంబున తెల్లనిమేఘుంబువలె నుండువాఁడును
సౌమ్యుఁడును జూపరులకు సంతోషంబు గల్గించు నాకారముగలవాఁడునగు
హిమవంతుఁడు తనశిఖరంబునసెయుండి దుందుభింజూచి యిట్లనిచెప్పెను. ౧౬

ధర్మమునం దధికప్రీతిగలదుందుభీ! నన్ను నీవు శ్రమపఱుపవలదు;
నేను యుద్ధకార్యంబుల సమర్థుఁడఁగాను; మఱియుం నాయందు మునులు
నివాసముసేయుంచున్నారు కావున నేను యుద్ధముసేయుటకు వీలులేదు.
అని హిమవంతుఁడు దుందుభితోఁ జెప్పెను. ౧౭

బుద్ధిమంతుఁడును బర్వతరాజునునగు నాహిమవంతుని మాటనువిని
దుందుభి కోపంబునఁ గనుంగొనల నెఱ్ఱడనంబుగదుర నిట్లనియెను. ౧౮

నీవు యుద్ధమునం దసమర్థుఁడవుగాని లేక నావలనిభయంబువలననే

సమాచక్ష్వ ప్రదాస్యే యోఽద్యయుద్ధం యుయుత్సతః. ౯౯

హిమవా నబ్రవీ ద్వాక్యం శ్రుత్వా వాక్యవిశారదః,
అనుక్తపూర్వం ధర్షాత్తా క్రోధాత్తమసురోత్తమమ్. ౧౦

వాలీనామ మహాప్రాజ్ఞ శ్శక్రతుల్యపరాక్రమః,
అధాస్తే వానర శ్శ్రీమా న్కిష్కింధా మతులప్రభామ్. ౧౧
స సమర్థో మహాప్రాజ్ఞ స్తవ యుద్ధవిశారదః,
ద్వన్ద్వయుద్ధం మహద్దాతుం నముచే రివ వాసవః. ౧౨
తం శీఘ్ర మభిగచ్ఛ త్వం యది యుద్ధ మిహేచ్ఛసి,
స హి దుర్ధరణో నిత్యం శూర స్సమరకర్మణి. ౧౩

శ్రుత్వా హిమవతో వాక్యం క్రోధావిష్ట స్స దున్దుభిః,
జగామ తాం పురీం తస్య కిష్కింధాం వాలిన స్తదా. ౧౪
ధారయ న్మాహిషం రూపం తీక్ష్ణశృఙ్గో భయావహః,
ప్రావృషీవ మహామేఘ స్తోయపూర్ణో నభస్థలే. ౧౫

తత స్తు ద్వార మాగమ్య కిష్కింధాయా మహాబలః,
ననర్ద కమ్పయ న్భూమిం దున్దుభి ర్దున్దుభి ర్యథా. ౧౬
సమీపస్థా స్త్రీమా నభ్యఞ్జ న్వాసుధాం దారయ న్ఖురైః,
విషాణేనోల్లిఖ న్దర్వా త్తద్ద్వారం ద్విరదో యథా. ౧౭

అన్తఃపురగతో వాలీ శ్రుత్వా శబ్ద మమర్షణాః,
నిష్పపాత సహ స్త్రీభి స్తారాభి రివ చన్ద్రిమాః. ౧౮

యుద్ధంబుసేయ నొల్లనివాఁడవుగాని యగుదువుగాక; యుద్ధంబుఁ గోరుచుండు నాకు ఇప్పుడు యుద్ధం బొసంగఁగలయట్టివీరుఁ డెవఁడో చెప్పుమా అని దుందుభి హిమవంతునితోఁ జెప్పెను. ౧౯

ధర్మాత్ముఁడును మాటలయందుఁ బుడితుఁడునగు హిమవంతుఁడు ఇది వఱి కెన్నఁడును ఎవ్వరును జెప్పియుండని యట్టి దుందుభిగర్వపుమాటనువిని కోపంబునొంది యయ్యసురోత్తముంజూచి యిట్లని చెప్పెను. ౨౦

మహాపండితుఁడును బరాక్రమంబున దేవేంద్రునకు సరివచ్చువాఁడును శ్రీమంతుఁడునగు వాలి యనువానరుఁడు కిష్కింధాపురంబున నున్నాఁడు.

మహాపండితుఁడును యుద్ధంబులందుఁ బండితుఁడునగు నావాలినముచికి దేవేంద్రుఁ డొసఁగినట్లు నీకుగొప్పద్వంద్వయుద్ధము నొసంగ సమర్థుఁడు. ౨౨

నీకిప్పుడు యుద్ధంబుగావలసియుండునేని శీఘ్రంబున నావాలియొద్దకుఁ బొమ్ము: అతఁడు ఎట్టికాలమునందేనియుం నెదిరింప నలవిగానివాఁడు; యుద్ధంబున శూరుఁడు అని హిమవంతుఁడు దుందుభితోఁ జెప్పెను. ౨౩

అదుందుభి హిమవంతుఁడు చెప్పినమాటనువిని పరమకుపితుఁడై యప్పుడే వాలిచేఁ బాలింపఁబడుచుండునట్టి యాకిష్కింధాపురికిఁ బోయెను. ౨౪

మహిషరూపంబు ధరించి తీక్ష్ణంబులగు కొమ్ములుగలిగి భయంకరాకారుఁడైయున్న యాదుందుభి యాకాశంబున వర్షాకాలంబునందు జలపూర్ణంబగు మహామేఘంబుకైవడిఁ బ్రకాశించుచుండెను. ౨౫

అంత మహాబలుఁడగు దుందుభి కిష్కింధా నగరద్వారంబుఁ జేరి భూమి యదరునట్లు భేరివలె మహానాదంబున గర్జించెను. ౨౬

ఆదుందుభి మత్తగజంబువలె సమీపంబుననుండు వృక్షంబుల విఱిచుచు గిట్టలచే భూమిని బగుల్చుచు కొమ్ములచే నాకిష్కింధాద్వారంబును గీఱుచు మదించియుండెను. ౨౭

అంతఃపురంబుననుండిన వాలి యాధ్వనిని విని దాని సహింపక స్త్రీలతోఁ గూడ ఆకాశంబున నక్షత్రంబులతోఁ గూడఁ జంద్రుఁడువలె బయలు వెడలెను. ౨౮

మితం వ్యక్తాక్షరపదం త మువాచాథ దున్దుభిమ్,
హరీణా మీశ్వరో వాలీ సర్వేషాం వనచారిణామ్. 29

కిమర్థం నగరద్వార మిదం రుద్ధ్వా వినర్దసి,
దున్దుభే! విదితో మేఽసి రక్ష ప్రాణా న్మహాబల!. 30

తస్య తద్వచనం శ్రుత్వా వానరేన్ద్రస్య ధీమతః,
ఉవాచ దున్దుభి ర్వాక్యం రోషా త్సంర క్తలోచనః.
నత్వం స్త్రీసన్నిధౌ వీర! వచనం వక్తు మర్హసి,
మమ యుద్ధం ప్రయచ్ఛాద్య తతో జ్ఞాస్యామి తే బలమ్. 31

అథవా ధారయిష్యామి క్రోధ మద్య నిశా మిమామ్,
గృహ్యతా ముదయ సై న్యం కామభోగేషు వానర, 33

దీయతాం సమ్ప్రదానంచ పరిష్వజ్య చ వానరాన్,
సర్వశాఖామృగేన్ద్ర త్వం సంపాదయ సుహృజ్జనాన్. 34

సుదృష్టాం కురు కిష్కిన్ధాం కురు ప్వాత్మసమం పురే,
క్రీడస్వ చ సహస్త్రీభి రహం తే దర్పనాశనః. 35

మోహి మత్తం ప్రమత్తంవా సుప్తంవా రహితం భృశం,
హన్యా త్సభ్రూణహా లోకే త్వద్విధం మదమోహితమ్. 36

అంత సమస్తవానరులకును ఈశ్వరుఁడగువాలి యాదుందుభింజూచి మితమును అక్షరములును బదములును స్పష్టములుగాఁ గలదియగు నీమాటం బెప్పెను. 29

మహాబలుఁడవగు దుందుభీ! నీవు నాకుఁ దెలిసినవాఁడవే; ఈనగర ద్వారము నిట్లు నిరోధించి గర్జించుచున్నాఁడేల? నీప్రాణంబులు కాపాడు కొనుము. అని వాలి దుందుభితోఁ బెప్పెను. 30

దుందుభి బుద్ధిమంతుఁడగు వానరరాజు వాలి చెప్పినమాటను విని కుపి తుఁడై కనుఁగొనల నెఱ్ఱఁదనంబుగదుర నవ్వాలింజూచి యిట్లనియెను. 31

పరాక్రమశాలివగువాలీ! నీ విట్లు స్త్రీలయెదుట వీరవాదంబు లాడుట యుక్తముగాదు. నాతో నిప్పుడు యుద్ధంబుసేయుము, అటుపిమ్మట నీబలంబుఁ దెలిసికొనియెదను. 32

వానరుఁడవగు వాలీ! అటుగాడేని ఈరాత్రియంతయుఁ నాక్రోధము నణఁచుకొనియుండెదను; మన్మథభోగంబులసిమిత్తమయి రేపుప్రాతఃకాలము వఱకు గడువొసంగెదను; అంతవఱకు యథేచ్ఛముగా ననుభవింపుము. 33

సమస్తవానరనాథుఁడవగు నీవు బంధువులగు వానరులను గవుఁగిలించుకొని వారివారి కివ్వవలసినదాని నొసంగుము; మఱియుఁ గూరిమిస్నేహితులతోఁ గలసియుండుము. 34

కిష్కింధనంతయుం నొకమాఱు చక్కఁగా జూచుకొనుము; నీయట్టి వాని మఱియొకనిఁ బురంబున రాజుగా ననుచుము; స్త్రీలతో యథేష్టం బుగాఁ గ్రీడింపుము; అట్లు నీకోర్కులన్నియుఁ దీర్చుకొన్నపిదపనే నీమదం బణఁచెదను. 35

ఎవ్వఁడు శైపునొందినవానిఁగాని యేమఱియున్నవానిఁగాని నిదురించి యుండువానిఁగాని యాయుధములేనివానిఁగాని నీయట్టి స్త్రీవిషయకకామ నశునిఁగాని వధించునో అతఁడు భ్రూణహత్యదోషంబునొందును. అని దుందుభి వాలితోఁ బెప్పెను. 36

స ప్రహస్యాబ్రవీ న్నన్దం క్రోధా త్త మసురో త్తమమ్,
విసృజ్య తాం స్త్రియ స్సర్వాస్తారాప్రభృతికా స్తదా. 32
మత్తోఽయ మితి మా మంస్థా యదన్యభీతోఽసి సంయుగే,
మదోఽయం సమ్ప్రహారేఽస్మి న్వీరపాణం సమర్థ్యతామ్. 3౩
త మేవ ముక్త్వా సంక్రుద్ధో మాలా ముత్క్షిప్య కాఞ్చనీమ్,
పిత్రా దత్తాం మహేన్ద్రేణ యుద్ధాయ వ్యవతిష్ఠత. 3౪

విషాణయో ర్గృహీత్వా తం దున్దుభిం గిరిసన్నిభమ్,
ఆవిధ్యత తదా వాలీ వినద న్కపికుఞ్జరః. ౪౦
వాలీ వ్యాపాతయాంచక్రే ననర్దచ మహాస్వనమ్,
శ్రోత్రాభ్యా మథ రక్తం తు తస్య సుస్రావ పాత్యతః. ౪౧

తయో స్తు క్రోధసంరమ్భా త్పరస్పరజయైషిణోః,
యుద్ధం సమభవ ద్ఘోరం దున్దుభే ర్వానరస్యచ. ౪౨
అయుధ్యత తదా వాలీ శక్రతుల్యపరాక్రమః,
ముష్టిభి ర్జానుభి శ్చైవ శిలాభిగ పాదపై స్తథా. ౪౩
పరస్పరం ఘ్నతో స్తత్ర వానరాసురయో స్తదా,
అసీదదసురో యుద్ధే శక్రసూను ర్వ్యవర్ధత. ౪౪

వ్యాపారవీర్యధైర్యై శ్చ పరిక్షీణం పరాక్రమైః,
తంతు దున్దుభి ముత్పాట్య ధరణ్యా మభ్యపాతయత్. ౪౫

యుద్ధే ప్రాణహరే తస్మి న్నిష్పిష్టో దున్దుభి స్తదా,
పపాత చ మహాకాయః క్షితౌ పఞ్చత్వ మాగతః. ౪౬

ఆవాలి అప్పుడు తార మున్నగుస్త్రీల నంతఃపురంబునకుఁబంపి కోపం
బున నయ్యసురోత్తముని దుందుభింజూచి నవ్వి తిన్నఁగా నిట్లనియెను.

నీవు యుద్ధమునందు భయముగలవాఁడవు కావేని ఈతఁడు మత్తుఁడని
తలంపవలదు; ఈమదమే ఇప్పుడు చేయఁబోవుయుద్ధమునకు వీరబాణమని
తలంపుము. అని వాలి దుందుభితోఁ జెప్పెను. ౩౮

ఆవాలి దుందుభితో నాప్రకారంబునంజెప్పి పరమకుపితుఁడై మున్ను
తనకుఁ దండ్రి దేవేంద్రుఁ డొసంగిన కాంచనమాలికను గంఠమునం దాల్చి
యుద్ధమునకు వెడలెను. ౩౯

అప్పుడు వానరోత్తముఁడగు వాలి పర్వతాకారుఁడగు దుందుభిని
కొమ్ములంబట్టి గర్జించుచు గిఱగిఱంద్రిప్పెను. ౪౦

వాలి యట్లు గిఱగిఱంద్రిప్పి నేలంబడవేసి మహోధ్వనిగలుగునట్లు
సింహనాదంబుచేసెను. అంత నిట్లు పడఁద్రోయఁబడిన యాదుందుభిచెవుల
నుండి నెత్తురుగాఱినది. ౪౧

అట్లు పరమకుపితులును బరస్పరము జయింపవలెనని కోరువారలునగు
నావాలిదుందుభులకు భయంకరమయిన యుద్ధము కలిగినది. ౪౨

అప్పుడు దేవేంద్రసమానపరాక్రముఁడగు వాలి పిడికిళ్ళతోనుఁ
మోఁకాళ్ళతోను ఱాళ్ళతోను వృక్షంబులతోను యుద్ధంబు గావించెను. ౪౩

అప్పు డచ్చట నావాలిదుందుభులు ఒండొరులం బ్రహరింపుచు
యుద్ధంబుసేయంచుండఁగా యుద్ధమునందు అంతకంతకు దుందుభిబలము
క్షీణించెను. దేవేంద్రపుత్రుఁడు వాలిబలము వృద్ధిఁబొందెను. ౪౪

వాలి యుద్ధంబున దుందుభి క్షీణబలుఁడై పరాక్రమం బుడిగి ప్రయ
త్నంబుసేయ నశక్తుఁడై యుండుటంజూచి యతనిని బైకెత్తి నేలవైవేసి
కొట్టెను. ౪౫

అప్పుడు ప్రాణహరంబగు నయ్యుద్ధంబునందు మహాకాయుఁడగు
దుందుభిదేహమంతయు నలఁగి మరణంబునొంది నేలంబడెను. ౪౬

తం తోలయిత్వా బాహుభ్యాం గతసత్త్వ మచేతనమ్,
చిక్షేప బలవా న్వాలీ వేగే నై కేనయోజనమ్. ౪౭

తస్య వేగప్రవిద్ధస్య వక్త్రా త్తతజబిన్దవః,
ప్రపేతు స్తారుతోత్క్షిప్తా మతఙ్గస్యాశ్రమం ప్రతి. ౪౮
తా న్దృష్ట్వా పతితాం స్తస్య ముని శ్శోణితవిప్రుషః,
క్రుద్ధ స్తత్ర మహాభాగ శ్చిన్తయామాస కో న్వయమ్. ౪౯

యేనాహం సహసా స్పృష్ట శ్శోణితేన దురాత్మనా,
కోఽయం దురాత్మా దుర్బుద్ధి రకృతాత్మా చ బాలిశః. ౫౦

ఇత్యు క్త్వాథ వినిష్క్రమ్య దదర్శ మునిస త్తమః,
మహిషం పర్వతాకారం గతాసుం పతితం భువి. ౫౧

స తు విజ్ఞాయ తపసా వానరేణ కృతం హి తత్,
ఉత్ససర్జ మహాశాపం క్షేప్తారం వాలినం ప్రతి. ౫౨

ఇహ తేనా ప్రవేష్టవ్యం ప్రవిష్టస్య వధో భవేత్,
వనం మత్సంశ్రయం యేన దూషితం రుధిరస్రవైః. ౫౩
సమ్భగ్నా గి పాదపా శ్చేమే క్షిప్త తే హ్యసురిం తనుమ్,
సమన్తా ద్యోజనం పూర్ణ మాశ్రమం మామకం యది. ౫౪
ఆగమిష్యతి దుర్బుద్ధి ర్వ్యక్తం స న భవిష్యతి,
యే చాపి సచివా స్తస్య సంశ్రితా మామకం వనమ్. ౫౫
నచ తైరిహ వ స్తవ్యం శ్రుత్వా యాంతు యథా సుఖమ్,

బలవంతుఁడగువాలి గతప్రాణుఁడై నేలంబడిన యాదుందుభికళేబరం
ఱును జేతులనెత్తి యిట్టటు ఆడించి ఒకామడమాత్రమునఁబోయి పడునట్లు
ఒకటే విసరున వైచెను. ౪౭

అట్లు వేగంబున విసరివేయఁబడిన యాదుందుభి నోటనుండి రక్త
బిందువులు వాయువేగంబుచే మతంగమహాముని యాశ్రమంబునఁ బడినవి. ౪౮

మహాత్ముఁడగు నమ్మతంగమహాముని తనయాశ్రమంబునం బడియున్న
యారక్తబిందువులం జూచి కుపితుఁడై "యీపనిగావించినవాఁ డెవ్వఁ"డని
చింతించెను. ౪౯

ఎంతమాత్ర మాలోచింపక నాపైనెత్తురుబిందువులు పడునట్లుగావిం
చిన దురాత్ముఁడును దుర్బుద్ధియు మూఢుఁడును మూర్ఖుఁడు నగువాఁ డెవ్వఁడు?
అని మతంగమహాముని చెప్పెను. ౫౦

మునిశ్రేష్ఠుఁడగునమ్మతంగమహాముని ఈప్రకారంబునఁబలుకుచు ఆశ్ర
మంబువెలువడి ఒక్కచో గతప్రాణుఁడై నేలంబడియున్న పర్వతాకారు
డగు మహిషరూపుని దుందుభిం జూచెను. ౫౧

అమ్మతంగమహాముని తపోదృష్టిచే ఆకార్యమును వాలి గావించినా
డని తెలిసికొని యాదుష్కార్యంబుగావించిన వాలిని భయంకరంబుగా
శపించెను. ౫౨

ఎవ్వఁడునాతపోవనంబు నెత్తురుబిందువులుపడిచెడునట్లును ఈవృక్షం
బులన్నియు విఱుగునట్లును ఈరాక్షసకళేబరంబు నిచ్చట వేసినాఁడో
అతఁడు ఇంక నీవనంబునకు రాఁగూడదు; వచ్చినచో మరణంబునొందును.

ఆవాలి నాయాశ్రమముచుట్టును ఆమడదూరములోనికి వచ్చినట్టయితే
అతఁడు ఎంతమాత్రము బ్రతుకఁడు. ఇది స్పష్టము. ౫౩

ఆవాలికి సంబంధించినవానరు లెవరెవరు నావనంబుననున్నారో వార
లును ఇంకమీఁద నిచ్చట నుండఁగూడదు. ఈమాటనువిని తత్క్షణము సుఖ
ముగాఁ బోవుదురుగాక. ౫౪

యది తేఽపీహ తిష్ఠన్తి శపిష్యే తా నపి ధ్రువమ్. ౫౬
వనేఽస్మి న్మామకే నిత్యం పుత్రవ త్పరిరక్షితే,
పత్రాఙ్కురవినాశాయ ఫలమూలాభవాయ చ. ౫౭
దివస శ్చాస్య మర్యాదా యం ద్రష్టా శ్వోఽస్తి వానరమ్,
బహువర్షసహస్రాణి స వై శైలో భవిష్యతి. ౫౮

తత స్తే వానరా శ్శ్రుత్వా గిరం మునిసమీరితామ్,
నిశ్చక్రము ర్వనా త్తస్మా త్తా న్దిలట్స్వా వాలి రబ్రవీత్. ౫౯
కిం భవ న్త స్సమస్తా శ్చ మత్పురనివాసినః,
మత్సమీప మనుప్రాప్తా అపి స్వ స్తి వనౌకసామ్. ౬౦

తత స్తే కారణం సర్వం తదా శాపం చ వాలినః,
శశంసు ర్వానరా స్సర్వే వాలినే హేమమాలినే. ౬౧

ఏత చ్ఛ్రుత్వా తదా వాలీ వచనం వానరేరితమ్,
స మహర్షిం తదాఽఽసాద్య యాచతేస్మ కృతాఞ్జలిః. ౬౨

మహర్షి స్తు మనాదృత్య ప్రవివేశాశ్రమం తదా,
శాపధారణభీత స్తు వాలీ విహ్వలతాం గతః. ౬౩

తతశ్శాపభయాద్భీత ఋశ్యమూకం మహాగిరిమ్,
ప్రవేష్టుం నేచ్ఛతి హరి ర్ధర్షితుం వాపి నరేశ్వర!. ౬౪

తస్యాప్రవేశం జ్ఞాత్వాఽహ మిదం రామ! మహావనమ్,
విచరామి సహామాత్యో విషాదేన వివర్జితః. ౬౫

ఆవానరులు ఇంక నెల్లప్పుడును బిడ్డవలెఁ గాపాడుచుండిన యీనా వనమునం దుండినగాని పత్రములను అంకురములను ఫలమూలంబులను నళింపఁ జేసినంగాని వారలనుంగూడ శపించెదను. నిశ్చయము. ౫౬,౫౭

ఈశాపమునకు ఒకదినము గడువొసఁగెదను రేపు ఎవ్వఁడేని వానరుఁడు ఈవనంబున నుండునేని యతఁడు పెక్కువేలసంవత్సరములు పర్వతంబై యుండఁగలఁడు. అని మతంగమహాముని శపించెను. ౫౮

ఆవానరులు మతంగమహాముని చెప్పినమాటనువిని అవ్వనంబుననుండి వెడలి వాలియొద్దకుఁబోయిరి. వాలి వారలం జూచి యిట్లని చెప్పెను. ౫౯

మతంగమహాముని వనంబుననుండు మీరలందఱు నాసమీపంబునకు వచ్చినారేమి? వానరుల కందఱికు క్షేమమేగదా! అని వాలి యావానరుల నడిగెను. ౬౦

అంత నప్పుడు ఆవానరులందఱుఁ జేరి కాంచనమాలికతో నొప్పుచున్న వాలికి దుందుభికళేబరంబు పడుటయాదిగా మతంగమహాముని వాలినిశపించుట వఱకు నాకారణం బంతయుఁ జెప్పిరి. ౬౧

ఆవాలి వానరులు చెప్పిన యామాటనువిని యప్పుడె యమ్మతంగ మహా ముని సన్నిధానంబునకుఁబోయి చేమోడ్పుగీలించి శాపవిమోచనం బనుగ్ర హింపుఁడని ప్రార్థించెను. ౬౨

అప్పుడు అమ్మతంగమహాముని వాలిని ఆదరింపకయే తన యాశ్ర మంబుఁజొచ్చెను. అంత వాలి శాపంబు ననుభవింపవలసివచ్చినందుకు భయపడి దుఃఖితుఁడై కిష్కింధకుఁబోయెను. ౬౩

మనుష్యనాథుఁడవగు రాముఁడా! అందువలన వాలి మతంగమహాముని శాపభయంబువలన ఋష్యమూక పర్వతంబును బ్రవేశింప నొల్లఁడు చూడను గూడ నిచ్ఛింపఁడు. ౬౪

రాముఁడా! ఆవాలి యిచ్చటికి రాఁడనితెలిసియే నేను మంత్రులతోఁ గూడ నిర్భయముగా నిమ్నహావనంబున సంచరించుచున్నాను. ౬౫

ఏషోఽసినిచయ స్తస్య దున్దుభే స్సంప్ర కాశతే,
వీక్ష్యతే నైకా న్నిర స్తస్య గిరికూటోపమో మహాన్. ౬౬
ఇమే చ విపులా స్సాలా స్సప్త శాఖావలమ్బినః,
యత్రైకం ఘుటతే వాలీ నిష్పత్త్రయితు మోజసా. ౬౭

ఏతదస్యాసమం వీక్ష్యం మయా రామ! ప్రకీర్తితమ్,
కథం తం వాలినం హన్తుం సమరే శక్ష్యసే నృప!. ౬౮

తథా బ్రువాణం సుగ్రీవం ప్రహస న్లక్ష్మణోఽబ్రవీత్,

కస్మి న్కర్మణినిర్వ్యక్తే శ్రద్దథ్యా వాలినో వధమ్. ౬౯

తమువాచాథ సుగ్రీవ స్సప్త సాలా నిమా న్పురా,
ఏవ మేకైకశో వాలీ విధ్యాథాథ స చాసకృత్. ౭౦

రామోఽపి దారయే దేషాం బాణే నైకేన చే ద్ధ్రువమ్,
వాలినం నిహతం మన్యే దృష్ట్వా రామస్య విక్రమమ్. ౭౧
హతస్య మహిషస్యాస్థి పాదే నైకేన లక్ష్మణ!,
ఉదస్యాథ ప్రకీపే చ్చే త్తరసా ద్యో ధనుశ్శతే. ౭౨

ఏవ ముక్త్వా తు సుగ్రీవో రామం రక్తా న్తలోచనమ్,
ధ్యాత్వా ముహూ ర్తం కాకుత్స్థం పున రేవ వచోఽబ్రవీత్.
శూరశ్చ శూరఘాతీ చ ప్రఖ్యాతబలపౌరుషః,
బలవా న్వానరో వాలీ సంయుగే ష్వపరాజితః. ౭౩

వాలిచే బలగర్వంబున విసరివైవఁబడిన యాదుందుభియొక్క పర్వత శిఖరంబంతటికళేబరము ఇదిగో ఉన్నది. చూడుము. ౬౬

ఇదిగో వ్రేలుకాడు కొమ్మలతో స్థూలంబులగు ఏడుసాలవృక్షంబులున్నవి చూడుము. వీనిలో వాలి బాహుబలముచేత బాణము ఒకచెట్టును దూరి యావలంబడునట్లు బాణంబు వేయఁగలఁడు. ౬౭

రాజవగురామా! ఇది వాలియొక్క పరాక్రమము అసదృశమయినది. నీకుఁ జెప్పి వేసినాము. అట్టివాలిని నీవు యుద్ధంబున నెట్లు వధింపఁగలవు? అని సుగ్రీవుఁడు చెప్పెను. ౬౮

లక్ష్మణుఁడట్లు సుగ్రీవుఁడు చెప్పుటనువిని నవ్వుచు నతనితో నిట్లనియెను.

ఏమిపనిగావించితే ఇతఁడు వాలిని వధింపఁగలఁడని నీకు నమ్మకమొగలుగును? అని లక్ష్మణుఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౬౯

అంత సుగ్రీవుఁడు లక్ష్మణుంజూచి యిట్లనియెను. మున్నువాలి యీసాలవృక్షముల నేడింటిని మున్ను నేను జెప్పినప్రకారంబున బాణము చెట్టును దూరి యావలంబడునట్లు ఒక్కొకటిగాఁ బలుమాఱు గొట్టియుంన్నాఁడు. ౭౦

లక్ష్మణుఁడా! రాముఁడును సాసాలవృక్షములలో నొకటిని ఒకబాణము చేత బాణము చెట్టుదూరి యావలంబడునట్లు కొట్టునేని మఱి నిహతుఁడగు నుందుభికళేబరముకు బాణముతోనెత్తి యెనిమిదివందలచేతుల దూరముపోయి పడునట్లు విసరివేయుంనేనియు అప్పటికి రాముని పరాక్రమంబుఁజూచి వాలి నిహతుఁడయ్యెనని తలఁచెదను. అని సుగ్రీవుఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౭౧ ౭౨

సుగ్రీవుఁ డీప్రకారంబునం జెప్పికొంతసేపు చింతించి మరల రక్తాంత నయనుఁడగు కాకుత్థ్సవంశోద్భవు రాముంజూచి యిట్లని చెప్పెను. ౭౩

వాలి శూరుఁడు శూరుల వధించినవాఁడు, ప్రసిద్ధములయిన బలపరాక్రమంబులుగలవాఁడు, బలవంతుఁడు, యుద్ధంబుల నెన్నఁడు నిదివఱకుఁ బరాజయంబు నొందనివాఁడు. ౭౪

దృశ్యే చాస్య కర్తాణి దుష్కరాణి సుతై రపి,
యాని సంచిన్త్య భీతోఽహ మృశ్యమూకం సమాశ్రితః. 21

త మజయ్య మధృష్యం చ వానరేన్ద్ర మమర్షణమ్,
విచిన్తయ న్నముఞ్చామి ఋశ్యమూక మహం త్వామమ్. 22

ఉద్విగ్న శ్శఙ్కిత శ్చాపి విచరామి మహావనే,
అనుర క్తై స్సహామాత్యై ర్హనుమత్ప్రముఖై ర్వనైః. 23

ఉపలబ్ధం చ మే శ్లాఘ్యం సన్మిత్రం మిత్రవత్సల!,
త్వా మహం పురుషవ్యాఘ్ర! హిమవ న్త మివాశ్రితః. 24

కింతు తస్య బలజ్ఞోఽహం దుర్భ్రాతుర్బలశాలినః,
అప్రత్యక్షం తు మే వీర్యం సమరే తవ రాఘవ!. 25

న ఖ ల్వహం త్వాం తులయే నావమన్యే న భీషయే,
కర్మభి స్తస్య భీమై స్తు కాతర్యం జనితం మమ. 26

కామం రాఘవ! తే వాణీ ప్రమాణంధైర్య మాకృతిః,
సూచయ న్తి పరం తేజో భస్మచ్ఛన్నమివానలమ్. 27

తస్య తద్వచనం శ్రుత్వా సుగ్రీవస్య మహాత్మనః,
స్మితపూర్వ మథోరామః ప్రత్యువాచ హరిం ప్రభుః. 28
యది నప్రత్యయోఽస్తాసు విక్రమే తవ వానర!,
ప్రత్యయం సమరే శ్లాఘ్య మహ ముత్పాదయామి తే. 29

ఈవాలిదేవతలకుగూడఁ జేయనలవిగాని కర్మము లనేకములు గావించి యున్నాఁడు. నేను వానినంతయుం నాలోచించియే భయపడి యీబుశ్య మూకంబు నాశ్రయించియున్నాను. ౭౫

జయింప నలవిగానివాఁడును ధర్షింపరానివాఁడును బరమకోపనుఁడునగు వానరరాజు నావాలిని దలంచిరేనే నేను ఈబుశ్యమూకపర్వతంబు నెంత మాత్రము విడువకున్నాను. ౭౬

మఱియుం నేను నాయం దనురాగముగలవారలును ఉత్తములఁనగు హనుమంతుఁడు మున్నగు మంత్రిసత్తములతోఁగూడియుం నిమ్నోపనంబున దిగులుపడుచు భయపడుచునే సంచరించుచున్నాను. ౭౭

మిత్రులయం దధికప్రీతిగలరామఁడా! మఱియుం నాకు శ్లాఘనీయుండవగు సన్మిత్రుమవు దొరకినావు. పురుషశ్రేష్ఠుఁడా! హిమవంతు నవలంబించినట్లు నేను ని న్నాశ్రయించినాను. ౭౮

రామఁడా! మఱియేమందువేని మహాబలశాలియగు నాదుర్భేద్య వాలియొక్కబలము నాకుఁ దెలియుంను. యుద్ధంబున నీపరాక్రమమును మాత్రము నే నిదివఱకుఁ జూచినదిలేదు. ౭౯

భయంకరములయిన యీవాలి కార్యంబులచే నాకు భయముపుట్టి యీమాటలం జెప్పుచున్నాను గాని నీకుఁ జలనంబు గలిగింపవలెననిగాని నిన్నవ మానింపవలెననిగాని నిన్ను భయపఱుపవలెననిగాని కాదు. ౮౦

రామఁడా! నీమాటయుం బుద్ధియుం ధైర్యంబును ఆకారంబును భస్మం బగ నగ్నివలె నున్నమహాతేజస్సును సూచించుచున్నవి. సందేహము లేదు. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౮౧

నాథుఁడగురామఁడు మహోత్సుఁడగు నాసుగ్రీవునిమాటనువిని చిఱు నగవు నవ్వుచు సుగ్రీవుంజూచి యిట్లని చెప్పెను. ౮౨

సుగ్రీవుఁడా! మాపరాక్రమమునందు నీకు నమ్మకము లేదేని ఇప్పుడు నేను నీకు యుద్ధము విషయమయి కావలసినంతనమ్మకమును గలుగఁజేసెదను. అని రాముడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౮౩

ఏవ ముక్త్వా తు సుగ్రీవం సౌన్త్వం లక్ష్మణపూర్వజః,
రాఘవో దున్దుభేః కాయం పాదాఙ్గుష్ఠేన లీలయా. ౮౮
తోలయిత్వా మహాబాహు శ్చిక్షేప దశ యోజనమ్,

అసురస్య తనుం శుష్కం పాదాఙ్గుష్ఠేన వీర్యవాన్. ౮౯
క్షిప్తం దృష్ట్వా తతః కాయం సుగ్రీవః పునరబ్రవీత్,

లక్ష్మణ స్యాగ్రతో రామ మిదం వచన మర్థవత్. ౯౦

ఆర్ద్ర స్సమాంసః ప్రత్యగ్రః క్షిప్తో కాయః పురా సఖే!,
లఘుస్సమ్ప్రతి నిర్మాంస స్స్నాయుభూతశ్చ రాఘవ!. ౯౧

పరిశ్రాన్తేన మత్తేన భ్రాత్రా మే వాలినా తదా,
క్షిప్త మేవం ప్రహర్షేణ భవతా రఘునన్దన!. ౯౨
నాత్ర శక్యం బలం జ్ఞాతుం తవ వా తస్య వాధికమ్,

ఆర్ద్రం శుష్క మితి హ్యేత త్సమహా ద్రాఘువా న్తరమ్. ౯౩
స ఏవ సంశయ స్తాత! తవ తస్య చ యద్బలే,

సాలమేకం తు నిర్భిన్ద్యా భవే ద్వ్యక్తి ర్బలాబలే. ౯౪

కృత్వేదం కార్ముకం సజ్యం హస్తిహస్త మివాతతమ్,
ఆకర్ణపూర్ణమాయమ్య విసృజస్వ మహాశరమ్. ౯౫
ఇమం హి సాలం సహిత స్త్వయా శరో
స సంశయోఽత్రాస్తి విదారయిష్యతి,

మహాబాహుఁడును లక్ష్మణునియన్నయుం నగురామఁడు సుగ్రీవునితో
నీప్రకారంబునం జెప్పి యతని నాశ్వాసింపుచు దుందుభి కళేబరమును
బాదాంగుష్ఠంబున నెత్తి యూడించి పదియామడలదూరమునఁ బడునట్లు ౮౪
వేసెను.

శరాక్రమవంతుఁడగు సుగ్రీవుఁడు ఎండినది కావున మునుపటికన్న
స్వల్పముగానున్న దుందుభికళేబరమును రామఁడు పాదాంగుష్ఠమున విసరి ౮౫
వేయఁటనుజూచి మరల రామునితో నిట్లని చెప్పెను.

ఆసుగ్రీవుఁడు లక్ష్మణునిముందట రాముంజూచి యీమాటం ౮౬
జెప్పెను.

స్నిహితుఁడవగురామఁడా ! మున్నుకడిదియఁ గొత్తదియం మాంస
భూయిష్ఠంబునగు కళేబరము వేయఁబడినది. ఇప్పుడు ఎండి నిర్మాంసమై ౮౭
చులుకనయియుండు కళేబరము వేయఁబడినది.

రామఁడా! అప్పుడు నాయన్నవాలి యలసి మత్తుఁడైయుండినప్పుడు
విసరివేసినాఁడు. నీవు సంతోషంబుతో నుండునప్పుడు వేసినావు. ౮౮
కావున దీనిచేత నీబల మధికమో అతనిబల మధికమో తెలిసికొనుటకు
వీలులేదు.

రామఁడా! "తడిది ఎండుది" అనునదే మిగుల తారతమ్యమున్నది
కావున నీబలమునందును ఆవాలిబలమునందును మునుపటి సందేహమే ౮౯
యున్నది.

నీవు ఒకసాలవృక్షమును బాణముచే భేదింతువేని బలాబలములు ౯౦
స్పష్టమగును.

నీవు ఏనుఁగుతొండమువలె నతిదీర్ఘమయిన యీభుజస్తంభమును సజ్యంబు
గావించి ఆకర్ణాంతము నాకర్షించి మహాబాణంబు నొకటి విడువుము. ౯౧
రాచకొమరుఁడవగు రామఁడా ! నిచే బ్రయుక్తంబగుబాణము
ఈసాలవృక్షమును భేదింపఁగలదు. ఇందు సందియములేదు. ఆలోచింపఁదగదు.

అలం విమర్శేన మమ ప్రియం ధ్రువం
కురుష్వ రాజాత్మజ! శాపితో మయా. ౬౫
యథాహి తేజస్సు వర స్సదా రవి
ర్యథాహి శైలో హిమవా న్మహా ద్రిషు,
యథా చతుష్పాత్సు చ కేసరీ వర
స్తథా నరాణా మసి విక్రమే వరః. ౬౩
ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఏకాదశస్సర్గః.

ద్వాదశ స్సర్గః

వీతచ్చ వచనం శ్రుత్వా సుగ్రీవేణ సుభాషితమ్,
ప్రత్యయార్థం మహాతేజా రామో జగ్రాహ కార్ముకమ్. ౧
స గృహీత్వా ధనుర్ఘోరం శరమేకం చ మానదః,
పాల ముద్దిశ్య చిక్షేప జ్యాస్వనైః పూరయ న్దిశః. ౨

స విసృష్టో బలవతా బాణ స్సువర్ణపరిష్కృతః,
భిత్త్వా సాలా న్గిరిప్రస్థే సప్త భూమిం వివేశ హ. ౩

ప్రవిష్టశ్చ ముహూర్తేన ధరాం భిత్త్వా మహాజవః,
నిష్పత్య చ పున స్తూణం స్వతూణిం ప్రవివేశహ. ౪

తా న్దృష్ట్వా సప్త నిర్భిన్నాం స్తాలాన్వానరపుఙ్గవః,
రామస్య శరవేగేన విస్మయం పరమం గతః. ౫
స మూర్ధ్నా న్యపత ద్భూమౌ ప్రలమ్బాకృత భూషణః,
సుగ్రీవః పరమప్రీతో రాఘవాయ కృతాఞ్జలిః. ౬

నాకు సంతోషమునీయంబు. నిన్ను బరీక్షించుటకుఁగాదు. నీ కొట్టు పెట్టెదను. ౯౩

తేజోవంతులయందుసూర్యుఁడుత్తముఁడగునట్లును మహాపర్వతంబుల యందు హిమవత్పర్వతము శ్రేష్ఠముగునట్లును చతుష్పాజ్జంతువులయందు సింహము శ్రేష్ఠమగునట్లును నీవు పరాక్రమంబున సమస్తమనుష్యులలోను శ్రేష్ఠుఁడవు. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౯౪

ఇది పదునొకండవసర్గము.

పండ్రెండవసర్గము

మహాతేజుఁడగు రాముఁడు సుగ్రీవుఁడు చెప్పినమాటను విని సుగ్రీవునకు నమ్మకము గలుగుటకై ధనుస్సు చేతంబట్టెను. ౧

శత్రువులగర్వంబు నణఁచునట్టి రాముఁడు భయంకరాకారంబగు ధనుస్సును ఒక్కబాణంబును గ్రహించి జ్యాధ్వనులచే దిక్కులు వెక్కటిల్ల సాలవృక్షంబు నేసెను. ౨

బలవంతుఁడగు నారామునిచే వేయఁబడిన కాంచనాలంకృతంబగు నాబాణము ఏడుసాలవృక్షంబుల భేదించి యాపర్వతంబును భేదించి భూమిం బ్రవేశించెను. ౩

మహావేగంబగు నాబాణంబు అట్లు భూమిని బ్రవేశించి శీఘ్రంబున మరల భూమిని భేదించుకొనివచ్చి వేగంబున తనస్థానమయిన యమ్ములపొదిం బ్రవేశించెను. ౪

వానరోత్తముఁడగు సుగ్రీవుఁడు రాముని బాణవేగంబుచే ఏడుసాల వృక్షంబులు భేదింపఁబడుటను జూచి పరమాశ్చర్యంబు నొందెను. ౫

ఆసుగ్రీవుఁడు పరమసంతుష్టుఁడై రామునికిఁ జేమోడ్పుగీలించి ప్రేలుకాడు నాభరణంబులతో సాష్టాంగముగ నమస్కారము గావించెను. ౬

ఇదం చోవాచ ధర్మజ్ఞం కర్మణా తేన హర్షితః,
రామం సర్వాస్త్రవిదుషాం శ్రేష్ఠం శూర మవస్థితమ్. ౬

నేన్ద్రో నపి సురాం త్సర్వాం స్త్వం బాణైర పురుషర్షభ!,
సమర్థస్సమరే హన్తుం కింపునర్వాలినం ప్రభో!. ౭

యేన సప్త మహాసాలా గిరి ర్భూమి శ్చ దారితాః,
బాణే నైకేన కాకుత్స్థ! స్థితా తే కో రణాగ్రతః. ౮

అద్య మే విగత శ్శోకః ప్రీతి రద్య పరా మమ,
సుహృదం త్వాం సమాసాద్య మహేన్ద్రావరుణోపమమ్. ౯

త మద్యైవ ప్రియార్థం మే వైరిణం భ్రాతృరూపిణమ్,
వాలినం జహి కాకుత్స్థ! మయా బద్ధోఽయ మఞ్జలిః. ౧౦

తతో రామః పరిష్వజ్య సుగ్రీవం ప్రియదర్శనమ్,
ప్రత్యువాచ మహాప్రాజ్ఞో లక్ష్మణానుమతం వచః. ౧౧
ఉత్తిష్ఠేమ కిష్కిన్ధాం శీఘ్రం గచ్ఛ త్వ మగ్రతః,
గత్వా చాహ్వాయ సుగ్రీవ! వాలినం భ్రాతృగన్ధినమ్. ౧౨

సర్వే తే త్వరితం గత్వా కిష్కిన్ధాం వాలినః పురీమ్.
పృష్ఠైరాత్తాన మాపృత్య వ్యతిష్ఠ న్గహనే వనే. ౧౩

సుగ్రీవో వ్యనద ద్ఘోరం వాలినో హ్వానకారణాత్,
గాఢం పరిహితో వేగా న్నాదై ర్భిన్ద న్నివామ్బరమ్. ౧౪

ఆసుగ్రీవుఁడు ఆకార్యమునఁ బరమసంతుష్టుఁడై ధర్మముఁ దెలిసిన వాఁడును సమస్తాస్త్రవేత్తలలో నుత్తముఁడును శూరుఁడు నగు రాముని జూచి యీమాటనుం జెప్పెను. ౭

నాథుఁడవు పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీవు యుద్ధంబునందు బాణంబులచే దేవేంద్రునితోఁ గూడివచ్చిన దేవతలనందఱుంగూడ వధింప సమర్థుండవు. ఇంక వాలిని వధింపఁగలవని చెప్పనేల? ౮

రాముఁడా! ఒక్కబాణముచేత ఏడుమహాసాలవృక్షంబులను బర్వతంబును భూమిని భేదించినట్టి మహావీరుఁడవగు నీముందట యుద్ధంబున నెవ్వఁడు నిలువఁగలఁడు? ౯

దేవేంద్రవరుణులతో సమానుఁడవగునిన్ను స్నేహితునిగాఁ బొందుట వలన ఇప్పుడు నాదుఃఖము పోయినది. ఇప్పుడు నాకుఁ బరమసంతోషము గలిగినది. ౧౦

రాముఁడా! నాకుఁ దోఁబుట్టువను పేరుతోఁ బరమశత్రువయియున్న యీవాలిని నాసంతోషార్థమయి యిప్పుడే వధింపుము. ఇదిగో అంజలిబంధము గావించితిని అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౧౧

అంత మహాపండితుఁడగు రాముఁడు లక్ష్మణుని యనుమతినొంది ప్రియదర్శనుఁడగు సుగ్రీవునిం గవుఁగిలించుకొని యీమాటం జెప్పెను, ౧౨

సుగ్రీవుఁడా! ఇచ్చటనుండియె కిష్కింధకుఁబోవుదము. నీవు శీఘ్రంబునఁగొంతముందుగాఁ బోవుము. పోయి నీవు తమ్ముని హింసించునట్టి వాలిని యుద్ధంబునకుఁ బిలువుము. అని రాముఁడు సుగ్రీవునకుఁ జెప్పెను. ౧౩

ఆరామలక్ష్మణసుగ్రీవప్రభృతులందఱు శీఘ్రంబున వాలిరాజధాని యగు కిష్కింధకుఁబోయి యచ్చట దుర్గమవనంబున వృక్షంబుల మఱుఁగున డాఁగియుండిరి. ౧౪

సుగ్రీవుఁడు గట్టిగా దట్టిగట్టుకొని వాలినిం బిలుచుటకై వేగంబున గర్జనలచే నాకాశంబును భేదించువాఁడువలె భయంకరంబుగా గర్జించెను. ౧౫

తం శ్రుత్వా నినదం భ్రాతుః క్రుద్ధో వాలీ మహాబలః,
నిశ్చక్రామ సుసంరబ్ధో భాస్కరోఽస్తతటా దివ. ౧౬
తత స్సుతుములం యుద్ధం వాలిసుగ్రీవయో రభూత్,
గగనే గ్రహయో ర్ఘోరం బుధాఙ్గారకయో రివ. ౧౭
తలై ర్నిశనికల్పై శ్చ వజ్రకల్పై శ్చ ముష్టిభిః,
జఘ్నతు స్సమరేఽన్యోన్యం భ్రాతరౌ క్రోధమూర్ఛితౌ. ౧౮

తతో రామో ధనుష్పాణి స్తౌ వుభౌ సనుదీక్ష్యతు,
అన్యోన్యసదృశౌ వీరావుభౌ దేవావివాశ్వినౌ. ౧౯
య న్నావగచ్ఛ త్సుగ్రీవం వాలినం వాపి రాఘవః,
తతో న కృతవా న్బుద్ధిం మోక్తు మన్తకరం శరమ్. ౨౦
వితస్మి న్నన్తరే భగ్న స్సుగ్రీవ స్తేన వాలినా,
అపశ్య న్రాఘవం నాథ మృశ్యమూకం ప్రదు ద్రువే. ౨౧
క్లాన్తో రుధిరసిక్తాఙ్గ: ప్రహారై ర్భర్జ రీకృతః,
వాలినాఽభిద్రుతః క్రోధా త్ప్రవివేశ మహావనమ్. ౨౨

తం ప్రవిష్టం వనం దృష్ట్వా వాలీ ళాపభ యార్దితః,
ముక్తో హ్యసి త్వమి త్యుక్త్వా సన్నివృత్తో మహాద్యుతిః. ౨౩

రాఘవోఽపి సహ భ్రాత్రా సహ చైవ హనూమతా,
తదేవ వన మాగచ్ఛ త్సుగ్రీవో యత్ర వానరః. ౨౪
తం సమీక్ష్యాగతం రామం సుగ్రీవ స్సహ లక్ష్మణమ్,
ప్రీమా నీన మువాచేదం వసుధా మవలోకయన్. ౨౫
ఆహ్వాయస్వేతి మా ముక్త్వా దర్శయిత్వా చ విక్రమమ్,
వైరిణా ఘాతయిత్వా చ కి మిదానీం త్వయా కృతమ్. ౨౬

మహాబలశాలి యగువాలి తమ్మునిగర్జనధ్వనిని విని కుపితుఁడై మహా వేగంబున ఉదయగిరినుండి సూర్యుఁడువలె వెడలివచ్చెను. ౧౬

అంత నాకాశంబున బుధాంగారకగ్రహంబులకుంబోలె నవ్వాలి సుగ్రీవులకు భయంకరంబగు తుములయుద్ధం బయ్యెను ౧౭

అన్నదమ్ములగు నావాలిసుగ్రీవులు కోపంబున నొడలు దెలియని వారలై యుద్ధంబున పిడుగులవంటి యశనిచేతులతోను వజ్రాయుధమూలవంటి పిడికిళ్లతోను ఒకరినొకరు కొట్టుకొనిరి. ౧౮

అంత ధనుర్ధరుఁడగు రాముఁడు అశ్వినీదేవతలువలె నొకరివలె నొక రున్నవారలును బరాక్రమవంతులునగు నావాలిసుగ్రీవుల నిద్దఱంజూచి "ఇతఁడు సుగ్రీవుఁడు ఇతఁడు వాలి" యని గుఱుతుపట్టఁజాలనందున ప్రాణ హరంబగుబాణమును విడుచుటకుఁ దలంపుగొనలేదు. ౧౯,౨౦

ఈనడుమ సుగ్రీవుఁడు వాలిచేఁ బరాజయంబునొంది నాథుఁడగు రామునిగాన ఋశ్యమూకపర్వతంబునకుఁ బరుగెత్తెను. ౨౧

ఆసుగ్రీవుఁడు అలసి దేహమంతయుఁ నెత్తురు వెల్లువలుగా దెబ్బలచే నొచ్చి వాలి కోపంబున వెంబడించి తఱుచు నమ్మతంగమహాముని వనంబుఁ జొచ్చెను. ౨౨

మహాతేజుఁడగు వాలి సుగ్రీవుఁడు మతంగాశ్రమవనంబుఁ జొచ్చుటం జూచి శాపభీతుఁడై "తప్పించుకొని పోతివి" అనిచెప్పి మరలి కిష్కింధకుఁ బోయినాఁడు. ౨౩

రాముఁడును హనుమంతునితోను లక్ష్మణునితోనుఁగూడ సుగ్రీవుఁడు పోయినవనంబునకే పోయెను. ౨౪

సుగ్రీవుఁడు లక్ష్మణసహితంబుగా వచ్చిన రాముంజూచి సిగ్గుపడి తల వంచి నేలంజూచుచు దీనవచనంబున నిట్లని చెప్పెను. ౨౫

పరాక్రమంబుఁజూపి వాలిని యుద్ధంబునకుఁ బిలువుమని నాకుఁ జెప్పి నన్ను వాలిచేతఁ గొట్టించినావే; నీ విప్పుడేమిచేసినావు? ౨౬

తామేవ వేళాం వక్తవ్యం త్వయా రాఘువ! తత్త్వతః,
వాలినం న నిహన్తీతి తతో నాహ మితో వ్రజే. ౨౭

తస్య చైవం బ్రువాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
కరుణం దీనయా వాచా రాఘువః పున రబ్రవీత్.

సుగ్రీవ! శ్రూయతాం తాత! క్రోధ శ్చ వ్యపనీయతామ్,
కారణం యేన బాణోఒయం న మయా స విసర్జితః. ౨౯
అలంకారేణ వేషేణ ప్రమాణేన గతేన చ,
త్వం చ సుగ్రీవ! వాలీ చ సదృశౌ స్థః పరస్పరమ్. ౩౦
స్వరేణ వర్చసా చైవ ప్రేక్షితేన చ వానర!,
విక్రమేణ చ వాక్యైశ్చ వ్యక్తం వాం నోపలక్షయే. ౩౧
తతోఒహం రూపసాదృశ్యా న్మోహితో వానరోత్తమ!,

నోత్సృజామి మహావేగం శరం శత్రునిబర్హణమ్. ౩౨
జీవితా న్తకరం ఘోరం సాదృశ్యా త్తు విశఙ్కితః,
మూలఘాతో న నౌ స్యా ద్ధి ద్వయోరపి కృతో మయా. ౩౩

త్వయి వీరే విపన్నే హి అజ్ఞానా ల్లాఘువా న్మయా,
మాధ్యం చ మమ బాల్యం చ ఖ్యాపితం స్యా త్కపీశ్వర!. ౩౪

దత్తాభయవధోనామ పాతకం మహదుచ్యతే,

అహంచ లక్ష్మణ శ్చైవ సీతాచ వరవర్ణినీ. ౩౫

రాముఁడా! నీ వాసమయమునందే "నేను వాలిని వధింపఁజాలను" అని ఖండితముగా యథార్థముగాఁ జెప్పియుండవలెను. అట్లు చేసియుండువేని నే నిచ్చటనుండి పోనే పోనుగదా! అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. 29

మహాత్ముఁడగు సుగ్రీవుఁ డీప్రకారమున వినువారికిఁగూడ దుఃఖము గలుగునట్లు దీనవాక్యంబునఁ జెప్పుటను విని రాముఁడు అతని కిట్లని బదులు చెప్పెను. 22

సుగ్రీవుఁడా! నేను ఏకారణముచేత ఈబాణమును విడువలేదో ఆకారణమును జెప్పెదను వినుము. కోపంబు విడువుము. 23

సుగ్రీవుఁడా! అలంకారముచేతను వేషముచేతను ఆకారముచేతను నడకచేతను నీవును వాలియుం మీరిరువురు ఒకరివలె నొకరున్నారు. 30

సుగ్రీవా! కంఠధ్వనిచేతఁగాని కాంతిచేతఁగాని కన్నులచేతఁగాని నడక చేతఁగాని మాటలచేతఁగాని మీయిద్దఱిలోభేద మెఱుంగ నాకగపడలేదు.

వానరశ్రేష్ఠుఁడవగు సుగ్రీవుఁడా! అట్లు మీయిద్దఱికి రూప మొకటిగానే యుండుటవలన నేను మోసపోతిని.

నేను మీయిద్దఱి రూపసామ్యమువలన సందేహించిచేఁ "మనయిద్దఱిని మొదటికే మోసము రాకుండుఁగాక" యని మహావేగంబును శత్రువధంబు సేయునదియుం బ్రాణసంశయకరంబునగు బాణంబును ప్రయోగింపలేదు. వేఱు గాదు. 32,33

వానరరాజుఁడవగు సుగ్రీవుఁడా! నాయజ్ఞానంబును లాఘవంబును నీకు ఏదేని యపాయము సంభవించునేని నామూఢ్యంబును బాల్యంబును వెల్లడి యగునుగదా! 34

ఎవ్వనికి అభయం బొసంగినామో అతని వధించితే మహాపాతకము చెప్పఁబడియున్నది.

నేను లక్ష్మణుఁడును ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకాలమున

త్వదధీనా వయం సర్వే వనేఽస్మిన్ శరణం భవాన్,

తస్తే ద్యుధ్యస్వ భూయ స్త్వం మా మా శజ్ఞీశ్చ వానర!.

వీతస్తుహూ స్తే సుగ్రీవ! పశ్య వాలిన మాహవే,
నిర స్త మిషు ణై కేన వేష్టమానం మహీతలే. 32
అభిజ్ఞానం కురుష్వ త్వ మాత్మనో వానరేశ్వర!,
యేన త్వా మభిజానీయాం ద్వన్ద్వయుధ్ధ ముపాగతమ్. 3౮

గజపుష్పీ మిమాం ఫుల్లా ముత్పాట్య శుభలక్షణామ్,
కురు లక్ష్మణ! కణ్ఠేఽస్య సుగ్రీవస్య మహాత్మనః. 3౯
తతో గిరితటే జాతా ముత్పాట్య కుసుమాకులామ్,
లక్ష్మణో గజపుష్పీం తాం తస్య కణ్ఠే వ్యసర్జయత్. ౪౦
స తయా శుశుభే శ్రీమాన్ లతయా కణ్ఠసక్తయా,
విపరీత ఇ వాకాశే సూర్యో నక్షత్రమాలయా. ౪౧
మాలయేవ బలాకానాం సస్న్ధ్యా ఇవ తోయదః.
విభ్రాజమానో వపుషా రామవాక్యసమాహితః. ౪౨
జగామ సహ రామేణ కిష్కిన్ధాం వాలిపాలితామ్.

ఇతి శ్రీమత్కిష్కిన్ధాకాణ్డే ద్వాదశస్సర్గః.

త్రయోదశస్సర్గః

ఋశ్యమూకా త్స ధర్మాత్మా కిష్కిన్ధాం లక్ష్మణాగ్రజః,
జగామ సహసుగ్రీవో వాలివిక్రమపాలితామ్. ౧

సుఖోష్ణమునగు నంగముగలిగి భర్తయం దధికానురాగముగల యంత్తమస్త్రీ యగు సీతయం మేమందఅము నీయధీనులము. నీవే మా కివ్వనంబున రక్షకుడవు. 3౫

సుగ్రీవా! అందువలన నీవు మరలఁబోయి యుద్ధంబుసేయుము. నా మీఁద సందేహింపవలదు. 3౬

సుగ్రీవా! ఇప్పుడు యుద్ధంబున వాలిని ఒక్కబాణంబుననె వధించి భూమిపయిఁబడి పొరలునట్లు గావించెదను చూడుము. 3౭

వానర రాజుఁడవగు సుగ్రీవుఁడా! మఱియం నీవు వాలితో ద్వంద్వ యుద్ధము సేయుఁనప్పుడు నిన్ను నేను గుర్తించులాగున నీవు ఏదేని గుర్తు ధరింపుము. 3౮

లక్ష్మణుఁడా! వికసితంబును మంగళకరంబునగు నీగజపుష్పిం బెఱికి మహోత్సుఁడగు నీసుగ్రీవుని కంఠమునందు వేయుము. 3౯

అంత లక్ష్మణుఁడు పర్వతసానువునం బుట్టిన చక్కఁగాఁ బుష్పితంబగు నా గజపుష్పిని బెఱికి యాసుగ్రీవునికంఠంబున వేసెను. ౪౦

శ్రీమంతుఁడగు నాసుగ్రీవుండు కంఠమున నాగజపుష్పిలతను ధరించి యాకాశంబున నక్షత్రమాలికచేఁజుట్టఁబడిన సూర్యునిపగిది బ్రకాశించెను. ౪౧

ఆసుగ్రీవుఁడు ఆగజపుష్పిలతచే బలాకాపఙ్క్తితో నొప్పుచున్న సంధ్యారాగసహితంబగు మేఘుంబువలెఁ బ్రకాశించుచు రామునిమాటచే నమ్మకము నొందినవాఁడై రామునితోఁ గూడి వాలిచేఁ బాలింపఁబడుచున్న కిష్కింధాపురికిఁ బోయెను. ౪౨

ఇది పండ్రెండవసర్గము.

పదుమూఁడవ సర్గము

ధర్మాత్ముఁడగు లక్ష్మణునియన్న రాముఁడు సుగ్రీవుని వెంటఁబెట్టుకొని వాలిపరాక్రమముచేఁ బరిపాలితమగు కిష్కింధానగరమునకుఁ బోయెను. ౧

సముద్యమ్య మహా చ్చాపం రామస్తు కాఞ్చనభూషితమ్,
శరాం శ్చాదిత్యసఙ్కాశా న్గృహీత్వా రణసాధకాన్. ౨

అగ్రతస్తు యయౌ తస్య రాఘవస్య మహాత్మనః,
సుగ్రీవ స్సంహతగ్రీవో లక్ష్మణ శ్చ మహాబలః. 3

పృష్ఠతో హనుమా న్వీరో నళో నీల శ్చ వానరః,
తారశ్చైవ మహాతేజా హరియూథపయూథపః. ౪

తే వీక్షమాణా వృక్షాం శ్చ పుష్పభారావలమ్బినః,
ప్రసన్నామ్బువహా శ్చైవ సరిత స్సాగరంగమాః, ౫
కన్దరాణిచ శైలాం శ్చ నిర్ఝరాణి గుహా స్తథా,
శిఖరాణి చ ముఖ్యాని దరిశ్చ ప్రియదర్శనాః. ౬
వైడూర్యవిమలైఃపర్ణైఃపద్మైశ్చోత్పలకుట్మలైఃశోభితాం స్తజలా న్హంసైర్ముదే తటాకాం శ్చ వ్యలోకయన్. ౭
కారణ్డై స్సారసై ర్హంసై ర్వ్రజ్జుభి ర్జలకుక్కుటైఃచక్రవాకై స్తథాచాన్యై శ్శకునై రుపనాదితాన్. ౮
మృదుశష్పాఙ్కురాహారా న్నిర్భయా న్వనగోచరాన్,
చరత స్సర్వతగ పశ్య స్థలీషు హరిణాఁ స్థితాన్. ౯
తటాకవైరిణశ్చాపి శుక్లదన్తవిభూషితాఁ,
ఘోరా నేకచరా న్వన్యా న్దివ్యరదా న్కూలఘాతినః. ౧౦
మత్తా న్గిరితటోత్కృష్టా న్పర్వతా నివ జఙ్గమాఁ,
వారణా న్వారిదప్రఖ్యా న్మహీరేణుసముక్షితాన్. ౧౧
వనే వనచరాం శ్చాన్యా న్ఖేచరాం శ్చ విహఙ్గమాఁ,

రాముఁడు కాంచనాలంకృతంబయిన మహాధనుస్సును మఱియుం
యుద్ధంబునఁ దప్పక శత్రుసంహారంబు సేయుంనట్టి సూర్యసమాన కాంతిం
బ్రజ్వరిల్లుచున్న దివ్యబాణంబులనుం గ్రహించి పెడలెను. ౨

మహోత్సాహుఁడగు రాముని యగ్రభాగంబున గజపుష్పిం దాల్చియుండు
టచే దట్టమయిన కంఠముతో నొప్పుచున్న సుగ్రీవుఁడును మహాబలుఁడగు
లక్ష్మణుఁడునుం బోయిరి. ౩

వీరుఁడగు హనుమంతుఁడును నభుఁడును నీలుఁడును మహాపరాక్రమ
శాలియు వానరయూథములలో నుత్తముఁడునగు తారుఁడును రాముని
వెనుకం బోయిరి. ౪

ఆరామాదులుఁ పుష్పభారంబుచే వ్రేలుకొఁమచుండు వృక్షంబులను
నిర్మలంబులయిన జలంబులతో నొప్పుసముద్రగామినదులను సాధారణ బిలం
బులను బర్వతంబులను బర్వతశిఖరంబులను బగిలిన కొల్లను గుహలను బ్రియ
దర్శనంబులగు మహాగుహలనుం జూచుచుఁ బోయిరి ౫,౬

ఆరామాదులు మార్గంబున వైడూర్యంబులవంటి దామరాకులతోను
కొన్నివికసితంబులై కొన్ని మొగ్గలై యలరుచున్న కమలంబులతోను నభిరా
మంబులయి మంచిజలంబులుగల్గి మధురంబుగాఁ గూయుంచుండు గారండవ
సారసహంసవంచుల జలకుక్కుట చక్రవాకాదిపక్షులతో నొప్పుచుండు
కొలంకులఁ జూచుచుఁ బోయిరి. ౭,౮

ఆరామాదులు మెత్తని లేఁతకసవు మెసవ్చు నిర్భయంబులై వన
భూములందంతటనుఁ జరించుచును నిలుచుండియు నున్న జింకలంజూచిరి. ౯

వారలు సుగ్రీవవశవర్తులయి వనంబునఁ దటాకంబులఁ జేఱి చునవియుఁ
దెల్లనిరెండుదంతములచేఁ బ్రకాశించుచున్నవియుం భయంకరాకారంబులును
ఒక్కటొక్కటిగా సంచరించునవియుం అడవియందుఁ బుట్టినవియుం నేటిగట్టుల
విఱుగవేయునవియుం మదించినవియుఁ బర్వతతటంబులఁ బొడుచుచున్నవియుం
సంచరించునట్టి పర్వతంబులో యనంపగినట్టి పెద్దయాకృతిగలవియుం మేఘు

పశ్చాత్త స్త్వరితా జగ్ము స్సుగ్రీవవశవర్తినః. ౧౪

తేషాం తు గచ్ఛతాం తత్ర త్వరితం రఘునన్దనః,
ద్రుమషణ్డం వనం దృష్ట్వా రామ స్సుగ్రీవ మబ్రవీత్. ౧౩

ఏష మేఘ ఇవాకాశే వృక్షషణ్డో ప్రకాశతే,
మేఘసఙ్ఘాతవిపులః పర్వ న్తకదళీవృతః. ౧౪

కి మేతత్ జ్ఞాతు మిచ్ఛామి సఖే! కౌతూహలం హి మే,
కౌతూహలాపనయనం కర్తు మిచ్ఛామ్యహం త్వయా. ౧౫

తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః,
గచ్ఛన్నే వాచచక్షేఽథ సుగ్రీవ స్తస్మ హాద్వనమ్. ౧౬

ఏత ద్రాఘవ! విస్తీర్ణ మాశ్రమం శ్రమనాశనమ్,
ఉద్యానవనసంపన్నం స్వాదుమూలఫలోదకమ్. ౧౭

అత్ర సప్తజనా నామ మునయ స్సంశితవ్రతాః,
సప్తై వాస న్నధశ్శీర్షా నియతం జలశాయినః. ౧౮

సప్తరాత్రకృతాహారా వాయునా వనవాసినః,
దివం వర్షశతై ర్యాతా స్సప్తభి స్సకళేబరాః. ౧౯

తేషా మేవంప్రభావానాం ద్రుమప్రాకారసంవృతః,
ఆశ్రమ స్సుదురాధర్ష అపి సేన్ద్రై స్సురాసురైః. ౨౦

ములుంబోలె నల్లనివియం నేలదుమ్ముతోఁ గప్పఁబడియున్నవియంనగు నేఁగు లను, మఱియం నితరములయిన వనంబునం దిరుగుమృగంబులును ఆకాశంబునం దిరుగు పక్షులనుం జూచుచు వేగంబునం బోయిరి. ౧౦-౧౨

అచ్చట వారలందఱు వేగంబునంబోవుచుండునప్పుడు రాముఁడు వృక్షసమూహంబుచే నిబిడమయిన యొకవనముఁజూచి సుగ్రీవునితో నిట్లనియె. ౧౩

మేఘసమూహమువలె విశాలంబును జుట్టును గొనలయం దరఁటి చెట్లతో నొప్పుచున్నదియం నగు నీవృక్షసమూహము ఆకాశంబుననుండు మేఘంబువలెఁ బ్రకాశింపుచున్నది. ౧౪

మిత్రుఁడా! ఇదేమి? దీనిఁదెలిసికొనవలెనని నాకుఁ గోరికగలిగినది; నీవలన నాకోరిక దీర్చుకొనఁ గోరుచున్నాను. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౧౫

సుగ్రీవుఁడు మహాత్ముఁడగు రాముని మాటవిని నడిచిపోవుచునే యమ్మహావనంబు గుఱించిన వృత్తాంతముఁ జెప్ప నారంభించెను. ౧౬

రాముఁడా! ఇది మున్ను విశాలమును జల్లగానుండుటచేత శ్రమనివారణము సేయం నుపవసముతోఁ గూడినదియం మంచిదుచ్యములయిన కంద మూలఫలంబులును జలంబునుఁ గలదియం నగు నొకబుష్యాశ్రమము. ౧౭

ఇయ్యాశ్రమమునందు మిక్కిలియంఁ గఠినమయినవ్రతం బవలంబించి తలక్రిందుగా జలంబుల నిలుచుండి యత్యుగ్రముగాఁ దపము సేయుచున్న సప్తజనులను మునీంద్రులు వీడ్వురు నివసించియుండిరి. ౧౮

ఆ సప్తజనమహర్షులు ఇవ్వనంబున వీడు రాత్రు లొకమాఱువాయంచు నాహారంబుగాఁ గొనుచు వీకునూఁకులవర్షంబులు తపంబుగావించి సశరీరంబుగా స్వర్గంబునొందిరి. ౧౯

ఇట్లు మహాప్రభావులగు నాసప్తజనమహామునులయొక్క వృక్షమయమయిన ప్రాకారముచే సంవృతమయిన యియ్యాశ్రమము ఇంద్రాదిదేవతలకుఁ గూడ, ఎంతమాత్రముఁ బ్రవేశింప నలవిగాకున్నది. ౨౦

పక్షిణో వర్జయ న్త్యేత త్తథా ఽన్యే వనచారిణః,
విశ న్తి మోహా ద్యే ఽప్యత్ర నివ ర్తన్తే న తే పునః. ౨౧

విభూషణరవా స్తత్ర శ్రూయ న్తే సకలాక్షరాః,
తూర్యగీతస్వరా శ్చాత్ర గన్ధో దివ్యశ్చ రాఘవ!. ౨౨

త్రేతాగ్న యో ఽపి దీప్య న్తే ధూమో హ్యత్ర ప్రకాశతే,
వేష్టయ న్నివ వృక్షా గ్రా న్కపోతా ఙ్గారుణో ఘనః. ౨౩

ఏతే వృక్షాః ప్రకాశ న్తే ధూమసంస క్తమ స్తకాః,
మేఘజాలప్రతిచ్ఛన్నా వైడూర్యగిర యో యథా. ౨౪

కురు ప్రణామం ధర్మాత్మం స్తాం త్వముద్దిశ్య రాఘవ!,
లక్ష్మణేన సహ భ్రాత్రా ప్రయత స్సంయతాఞ్జలిః. ౨౫

ప్రణమ న్తి హి యే తేషాం మునీనాం భావితాత్మనామ్,
న తేషా మశుభం కించి చ్ఛరీరే రామ! దృశ్యతే. ౨౬

తతో రామ స్సహభ్రాత్రా లక్ష్మణేన కృతాఞ్జలిః,
సముద్దిశ్య మహాత్మాన స్తా నృషీ నభ్యవాదయత్. ౨౭
అభివాద్య తు ధర్మాత్మా రామో భ్రాతా చ లక్ష్మణః,
సుగ్రీవో వానరా శ్చైవ జగ్ము స్సంహృష్టమానసాః. ౨౮

మనుష్యులు సరి యియ్యాశ్రమమునకుఁ బ్రవేశించుట లేనేలేదుగదా! పక్షులును మఱియు నితరములయిన యడవిజంతువులును సయితము ఇయ్యాశ్రమములోని కెంతమాత్రము పోవు; అట్లు తెలియక ఏదేనిపోవునేని అది యెంతమాత్ర మటనుండి మరలివచ్చుటలేదు. ౨౧

రామఁడా! అయ్యాశ్రమమునందు నాట్యములుసేయు నప్సరసలయొ భరణధ్వనులును అవ్యక్తమధురములయిన యక్షరములతోడంగూడ గీతధ్వనులును వాద్యధ్వనులును ఎల్లప్పుడును వినవచ్చుచుండును. మఱియుం దివ్యగంధమును గుబాళింపుచుండును. ౨౨

ఈయాశ్రమమునందు ఎల్లప్పుడును ద్రేతాగ్నులు వెలుఁగుచుండును. అందుకు నిదర్శనము దట్టముగా వృక్షములశిఖరములను బరివేష్టించుచుఁ బొగ్రమూల దేహమువలె నెఱ్ఱనైన నీ ధూమము కాన్పించుచున్నదిగదా! ౨౩

ఈవృక్షములు శిఖరములందు ధూమముచేఁ గప్పఁబడియుండుటవలన మేఘసమూహములచే నాచ్ఛాదితములయిన వైడూర్యపర్వతములుంబోలె రాజిల్లుచున్నవి. ౨౪

ధర్మాత్ముఁడవయిన రామఁడా! నీవును లక్ష్మణుఁడును ప్రయతచిత్తులై చేతులు మోడ్చి లోకజనమహార్షుల నుద్దేశించి నమస్కారము గావింపుఁడు. ౨౫

రామఁడా! ఆత్మవేత్తలగు నమ్మహామునులకు ఎవ్వరు నమస్కారము సేయుదురో అట్టివారిదేహమునందు వ్యాధి మొదలయినచెడుపు ఎంతమాత్రమును గలుగదు. కావున నమస్కరింపుఁడు. అని సుగ్రీవుఁడు రామునకుఁ జెప్పెను. ౨౬

అంత రాముఁడు తమ్ముఁడు లక్ష్మణునితోఁగూడ చేమోడ్పుగీలించి మహానుభావులగు నమ్మహర్షుల నుద్దేశించి నమస్కారముచేసెను. ౨౭

అట్లునమస్కరించి ధర్మాత్ముఁడగు రాముఁడును దమ్ముఁడు లక్ష్మణుఁడును సుగ్రీవుఁడును దక్కుంగల వానరులును బరమసంతోషంబునం బోయిరి. ౨౮

తే గత్వా దూర మధ్వానం తస్థా స్తత్ప్రజనాశ్రమాత్,
దదృశు స్తాం దురాధర్షాం కిష్కింధాం వాలిపాలితామ్. ౨౯

తత స్తు రామానుజరామవానరాః
ప్రగృహ్య శస్త్రా ణ్యుదితాగ్ర తేజసః,
పురీం సురేశాత్మజవీర్యపాలితాం
వధాయ శత్రోః పున రాగతా స్సహ. 30

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే త్రయోదశస్సర్గః.

చతుర్దశస్సర్గః

సర్వే తే త్వరితం గత్వా కిష్కింధాం వాలిపాలితామ్,
వృక్షై రాత్తాన మావృత్య వ్యతిష్ఠ న్గహనే వనే. ౧

విచార్య సర్వతో దృష్టిం కాననే కాననప్రియః,
సుగ్రీవో విపులగ్రీవః క్రోధ మాహారయ దద్భుతమ్. ౨

తత స్స నినదం ఘోరం కృత్వా యుద్ధాయ చాహ్వాయత్,
పరివారైః పరివృతో నాదై ర్భిన్న న్ని వామ్బరమ్. 3
గర్జన్నివ మహామేఘో వాయువేగపురస్సరః,
అథ బాలార్కసదృశో దృప్తసింహగతి స్తదా. ౪
దృష్ట్వా రామం క్రియాదక్షం సుగ్రీవో వాక్యమబ్రవీత్,

హరివాగురయా వ్యాప్తాం తప్తకాఞ్చనతోరణామ్. ౫
ప్రాప్తా స్మ ధ్వజయన్త్రాఢ్యాం కిష్కింధాం వాలినః పురీమ్,

వారలు ఆసప్తజనమహర్షుల యాశ్రమమునకుండి బహుదూరమునడచి వాలిచేఁ బాలింపఁబడుచున్నదియం శత్రువులకుఁ దేఱిచూడ నలవిగానిదియం నగు కిష్కింధానగరముం జూచిరి.

అంత రాముఁడును లక్ష్మణుఁడును సుగ్రీవుఁడు మున్నగువానరులును అసమానంబగు తేజంబునం గ్రాలుచు ఆయంధంబులు ధరించి శత్రువధార్థమయి యందఱు నేకకాలమున దేవేంద్రపుత్రుఁడగు వాలిపరాక్రమంబుచేతం బరిపాలితంబగు కిష్కింధాపురిం జేరిరి. ౩౦

ఇది పదుమూఁడవసర్గము.

పదునాల్గవ సర్గము

అట్లు రాముఁడు మున్నగువారలందఱు శీఘ్రంబుగా వాలిపాలితంబగు కిష్కింధంజేరి దుర్గమంబగు వనంబునందు వృక్షంబుల మఱుఁగున డాఁగియుండిరి. ౧

ఆరణ్యప్రియుండును విశాలమయిన కంఠముగలవాఁడు నగుసుగ్రీవుఁడు అడవియందంతటను నాలుగుప్రక్కలం గలియఁజూచి మిక్కిలియుఁ గ్రోధము నవలంబించెను. ౨

అంత నాసుగ్రీవుఁడు హనుమంతుఁడు మున్నగుపరిజనులచేఁ బరివేష్టితుఁడై వాయువేగపురస్కృతంబై గర్జించు మహామేఘంబుకైవడి నాకాశంబు భేదిల్లునట్లు సింహనాదంబులుసేయించు వాలిని యుద్ధమునకుం బిలిచెను.

అంత నప్పుడు బాలసూర్యుఁడుంబోలె నెలుంగుచున్నవాఁడును గర్వితంబగు సింహంబు గమనముంవంటి గమనంబుగలవాఁడునగు సుగ్రీవుఁడు ఎట్టి కార్యంబునందేని సమర్థుఁడగు రాముంజూచి యిట్లని పలికెను. ౪

వల మృగంబులం దగిలించునట్లు శత్రువులంబట్టి వధించునట్టి వానరులచే నిండియుండునదియు నుత్తమమయిన బంగారుతోఁ గట్టఁబడిన పుర

ప్రతిజ్ఞా యా త్వయా వీర! కృతా వాలివధే పురా. ౬
సఫలాం తాం కురు క్షిప్రం లతాం కాల ఇవాగతః,

ఏవముక్తస్తు ధర్మాత్మా సుగ్రీవేణ స రాఘవః. ౭
త మ థోవాచ సుగ్రీవం వచనం శత్రుసూదనః,
కృతాభిజ్ఞానచిహ్నా స్త్వ మనయా గజసాహ్వయా. ౮
లక్ష్మణేన సముత్పాట్య యైషా కణ్ఠే కృతా తవ,

శోభసే హ్యధికం వీర! లతయా కణ్ఠసక్తయా. ౯
విపరీత ఇవాకాశే సూర్యో సక్షత్రమాలయా,

అద్య వాలిసముత్థం తే భయం వైరం చ వానర!. ౧౦
ఏకేనాహం ప్రమోక్ష్యామి బాణమోక్షేణ సంయుగే,

మమ దగ్ధ్వయ సుగ్రీవ! వైరిణం భ్రాతృరూపిణమ్. ౧౧
వాలీ వినిహతో యావ ద్వనే పాంసుషు వేష్టతే,

యది దృష్టిపథం ప్రాప్తో జీవం స్న న నివర్తతే. ౧౨
తతో దోషేణ మాగచ్ఛే స్తదోర్ధ్వ గర్హ్యా చ్చ మా భవాన్,

ప్రత్యక్షం సప్త తే సాలా మయా బాణేన దారితాః. ౧౩
తేనావేహి బలేనాద్య వాలినం నిహతం మయా,

ద్వారంబులుగలదియం ధ్వజయంత్రాలంకృతంబునగు వాలిపట్టణమయిన కిష్కింధానగరంబునకు వచ్చినాముగదా! ౫

పరాక్రమవంతుఁడవగు రామఁడా! నీవు మున్ను వాలిని వధించెదనని యే ప్రతిజ్ఞంజేసియుంన్నాహో ఫలకాలము ప్రాప్తించినప్పుడు అది తప్పక లతను ఫలింపఁజేయుంనట్లు, ఆప్రతిజ్ఞను శీఘ్రముగా నెఱవేర్పుము. అని సుగ్రీవుఁడు రాముసికిం జెప్పెను. ౬

ధర్మాత్ముఁడును శత్రువధంబు సేయఁవాఁడునగు రారాముఁడు సుగ్రీవుఁడు చెప్పినది విని, యాసుగ్రీవునింజూచి యిట్లని చెప్పెను. ౭

లక్ష్మణుఁడు గుఱుతుకొఱకు ఈగజపుష్పీలతను బెఱికి నీ మెఁడను వేసియుంన్నాఁడు కావున నీవు ఈగజపుష్పీలతయను చిహ్నముచేత సులభముగా గుర్తింపఁదగియుంన్నావు. ౮

పరాక్రమవంతుఁడవగు సుగ్రీవుఁడా! నీవుకఁఠంబున గజపుష్పీలతం దాల్చియుండుటచేత ఆకాశంబున నక్షత్రమాలికచేఁ బరివేష్టితుఁడగు చంద్రుని భంగి నొంతయఁఁ బ్రకాశించుచున్నావు. ౯

సుగ్రీవుఁడా! నీవు వాలివలనం గలిగిన భయంబున అతనికి నీయందుం గలవైరంబును, నే నిప్పుడు యుద్ధంబునందు ఒక్కటేబాణంబుచేఁ దీర్చి పుచ్చెదను. భయపడకుము. ౧౦

సుగ్రీవుఁడా! తోడంబుట్టువు రూపంబుతోనున్న నీశత్రువును నాకుం జూపుము; నే నతనిం జూచుటయే యడ్డి; చూచినంతలోనే యతఁడు హతుఁడై ఇవ్వనంబుననే దుమ్మునం బొరలుఁగలఁడు. ౧౧

ఆవాలి నాయెదుటం బడినమ్మట, అతఁడు మరలఁ బ్రాణముతోఁ బోవకుండునట్లు, వాని వధించిపుత్తునేని యిప్పుడు నీవు నన్ను నిర్దోషిగాఁ దెలిసికొని నిందింపకుండుము. ౧౨

నేను నీప్రత్యక్షమునందు ఏబలముచేత సప్తసాలంబుల నొక్కబాణంబుచే భేదించినానో ఇప్పుడు ఆబలంబుచేతనే వాలిని వధించితినని యెఱుంగుము. ౧౩

అనృతం నోక్తపూర్వం మే వీర! కృచ్ఛ్రేఽపి తిష్ఠతా. ౧౪
ధర్మలోభపరీతేన నచ వక్ష్యే కథంచన,

సఫలాం చ కరిష్యామి ప్రతిజ్ఞాం జహి సంభ్రమమ్. ౧౫
ప్రసూతం కలమిం క్షేత్రే వర్షేణేవ శతక్రతుః,

తదాహ్వాననిమిత్తం త్వం వాలినో హేమమాలినః. ౧౬
సుగ్రీవ! కురు తం శబ్దం నిష్పతేద్యేన వానరః,

జితకాశీ బలశ్లాఘీ త్వయా చాధర్షితగ పురా. ౧౭
నిష్పతిష్యత్యసజ్జేన వాలీ స ప్రియసాంయుగః,

రిపూణాం ధర్షణం శూరా మర్షయన్తి న సంయుగే. ౧౮
జానన్త స్తు స్వకం వీర్యం స్త్రీసమక్షం విశేషతః,

సతు రామవచ శ్శ్రుత్వా సుగ్రీవో హేమపిఙ్గళః. ౧౯
ననర్ద క్రూరనాదేన వినిర్భిన్ద న్నివామ్బరమ్,

తస్య శబ్దేన విత్రస్తా గావోయాన్తి హతప్రభాః. ౨౦
రాజదోషపరామృష్టాగ కులస్త్రియ ఇవాకులాః,

ద్రవన్తి చ మృగా శ్శీఘ్రం భగ్నా ఇవ రణే హయాః. ౨౧
పతన్తి చ ఖగా భూమౌ క్షీణపుణ్యా ఇవ గ్రహాః.

వీరుఁడవగు సుగ్రీవుఁడా! నేను ఎంత కష్టంబు నొందియుండునప్పుడును ధర్మంబు చెడునను భయముచేత ఇదివఱ కెప్పుడును అనృతమాడి యుండ లేదు; ఇంకను ఎంతకష్టంబువచ్చినను ఆడఁబోవునది లేదు. ౧౪

భూమిపైఁ బోగిన పైరును దేవేంద్రుఁడు వర్షముచే ఫలింపఁజేయం గట్లు నేను వాలిని వధించెదనని చేసిన ప్రతిజ్ఞను బరాక్రమంబుచే సఫలము గావించెదను; ఎంతమాత్రము ప్రతిజ్ఞ తప్పను. సంశయంబు విడు వుము. ౧౫

సుగ్రీవుఁడా! అందువలన నీ విప్పుడు కాంచనమాలాధరుఁడగు వాలిం బిలుచుటనిమిత్తమై ఏధ్వని కతఁడు పఱతెంచునో అట్టినాదంబు గావింపుము. ౧౬

ఎల్లప్పుడును జయముచేతనే యొప్పుచుండువాఁడును బలగర్వితుఁడును యుద్ధప్రియుఁడునగు వాలి యిదివఱ కెప్పుడును భయంబునం బొఱుచుండినట్టి నీ విప్పుడెదిరింపఁగానే యెంతమాత్రము జాగు సేయక యుద్ధంబునకు రాఁగలఁడు. ౧౭

శూరులగు వారలు యుద్ధంబున శత్రువులు సేయంతిరస్కారంబు సహింపరు; అందును శత్రువుల దానికంటెఁ దమపరాక్రమ మధికమని యెఱిఁగినవారు, మఱియం స్త్రీలయెదుటను ఎంతమాత్రము సహింపరు. అని రాముఁడు సుగ్రీవునికి చెప్పెను. ౧౮

బంగారముబోలెఁ బింగళవర్ణుఁడగు నాసుగ్రీవుఁడు రాముఁడు చెప్పినది విని ఆకాశంబు పగులునట్లు భయంకరనాదంబున నఱచెను. ౧౯

సుగ్రీవునిధ్వనికి, గోవులు భయంబునొంది రాజు ధర్మాధర్మంబులు చక్కఁగా విచారింపకపోవుటచేత బలవంతులగు పరపురుషులు (లేక, రాజే) దుష్టబుద్ధిని యథేచ్ఛగా మవశంబున బలాత్కరింపఁ జేయునదిలేక దిగు లొందు కులస్త్రీలుఁబోలె తేజంబువీడి వెలంవెలఁబోయినవి. ౨౦

జింకలు యుద్ధంబున నంగవైకల్యంబునొందిన గుఱ్ఱంబులపగిది ఎంత మాత్రము శీఘ్రముగాఁ బరుగెత్తఁజాలవైనవి. ఆకాశంబునందు నక్షత్ర

తత స్స జీమూతగణప్రణాదో
నాదం హ్యముఞ్చ త్త్వరయా ప్రతీతః,
సూర్యాత్మజ శ్శౌర్యవివృద్ధతేజా
స్సరిత్పతి ర్వానిలచఞ్చలోర్మిః. ౭౭

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే చతుర్దశస్సర్గః.

పఞ్చదశస్సర్గః

అథ తస్య నినాదం తు సుగ్రీవస్య మహాత్మనః,
శుశ్రావాన్తఃపురగతో వాలీ భ్రాతు రమర్షణః. ౧

శ్రుత్వా తు తస్య నినదం సర్వభూతప్రకమ్పనమ్,
మదశ్చైకపదే నష్టగ క్రోధ శ్చాపతితో మహాన్. ౨

స తు రోషపరీతాఙ్గో వాలీ సన్ధ్యాతపప్రభః,
ఉపరక్త ఇవాదిత్య స్సద్యో నిష్ప్రభతాం గతః. ౩

వాలీ దంష్ట్రాకరాళ స్తు క్రోధా ద్దీప్తాగ్నిసన్నిభః,
భాత్యుత్పతితపద్మస్తు సమృణాళ ఇవ హ్రదః. ౪

శబ్దం దుర్మర్షణం శ్రుత్వా నిష్పపాత తతో హరిః,
వేగేన చరణాభ్యాసై ర్దారయ న్నివ మేదినీమ్. ౫

రూపంబున వెలుఁగుచుండు పుణ్యపురుషులు తాము చేసికొన్నసుకృతం
బంతయుఁ దఱిగినపిదప భూమింబడునట్లు పళ్ళులు నేలం గూలినవి. ౨౧

అంత మేఘంబులు సమూహాముగాఁజేరి గర్జించినచో నాతధ్వని గలు
గునో అంతటి నాదంబుగల సుప్రసిద్ధుఁడయిన సూర్యపుత్రుఁడు సుగ్రీవుఁడు
శౌర్యాతిశయంబున నంతకంతకు వృద్ధినొందుచున్న తేజంబుచే వెలుఁగుచు
వాయువేగంబునంజేసి యధికముగాఁ జంచలతరంగంబులుగల సముద్రంబుఁగి
వేగంబున సింహనాదంబు గావించెను. ౨౨

ఇది పదునాల్గవసర్గము.

పదునైదవ సర్గము

అంత సహనము లేనివాఁడైన యంతఃపురంబున నున్నవాలి తనతమ్ముఁడు
సుగ్రీవుఁడు మున్ను తనకు భయపడుచున్నవాఁడయ్యు నిప్పుడు రామావలం
బంబున ధైర్యంబునొంది గావించిన సింహనాదంబును వినెను. ౧

సమస్తభూతంబులకును భయోత్పాదకంబయిన సుగ్రీవుని యమ్మహా
ధ్వనిని విన్నంతనే వాలి కాక్షణమందే కామవిషయకమయిన మత్తతయుం
తయు నశించుటయేగాక మహాకోపంబునుఁ గలిగినది. ౨

మహాకోపంబుచే దేహాబంతయు నెఱ్ఱనగుటంజేసి సంధ్యాభ్రపంబుకరణి
నొప్పుచు నవ్వాలి యాక్షణంబుననే రాహుగ్రస్తుఁడగు సూర్యునిభంగిఁ
గాంతిహీనుఁడయ్యెను. ౩

కోపంబున మండుచున్న నిప్పువలె జ్వలించుచుఁ గోఱలచే నొడ్డుమిట్ట
యయిన దేహముతో నున్నయవ్వాలి గజంబుఁబోచ్చి కలంచి కమలంబు
లన్నియుం బెఱికివేయుటవలన ఱొదచే నెఱ్ఱనై వెలికిఁ దేలినమృణాళంబుల
తోడఁ గూడినతామరకొలంకువోలెఁ బ్రకాశించెను. ౪

ఘోరున కెంతమాత్రము సహింపరాని సుగ్రీవసింహనాదంబు విన్నం
తనే వాలి వేగంబున భూమిపగులునట్లు పాదఘట్టనంబులతో యంద్ధరణికిఁ
వెడలెను. ౫

తం తు తారా పరిష్వజ్య స్నేహా ద్ధర్మితసౌహృదా,
ఉవాచ త్రస్తసంభ్రాన్తా హితోదర్క మిదం వచః. ౬

సాధు క్రోధ మిమం వీర! నదీవేగమివాగతమ్,
శయనా దుత్థితః కాల్యం త్యజ భుక్తా మివ స్రజమ్. ౭

కాల్య మేతేన సంగ్రామం కరిష్యసి చ వానర!,
వీర! తే శత్రుబాహుళ్యం ఫల్గుతా వా న విద్యతే. ౮

సహసా తవ నిష్క్రాన్తో మమ తావ న్నరోచతే,
శ్రూయతాం చాభిధాస్యామి యన్నిమిత్తం నివార్యసే. ౯

పూర్వ మాపతితః క్రోధా త్న తా్వా మాహ్వాయతే యుధి,
నిష్పత్య చ నిరస్తస్తే హన్యమానో దిశో గతః. ౧౦

త్వయా తస్య నిరస్తస్య పీడితస్య విశేషతః,
ఇహైత్య పున రాహ్వానం శఙ్కాం జనయతీవ మే. ౧౧

దర్పశ్చ వ్యవసాయశ్చ యాదృశస్తస్య నర్దతః,
నినాదశ్చాపి సంరమ్భో నైత దల్పం హి కారణమ్. ౧౨

నాసహాయ మహం మన్యే సుగ్రీవం త మిహాగతమ్,

తార ఆప్పుడు భయంబున దిగ్గునలేచి స్నేహంబున వాలిం గవుఁగిలించికొని తనమనసునందలి స్నేహంబు గనుపడునట్లు హితము గలిగించునట్టి యీమాటఁ జెప్పెను. ౬

పరాక్రమవంతుఁడవగు వాలీ! నదీప్రవాహమువలె నెనురులేక పెరిఁగిన యీకోపమును ప్రాతఃకాలమున శయనంబునుండి లేఁచినవాఁడు భుక్తమయిన శిరసునందలి పుష్పమాలికను బాఱవైచునట్లు నిశ్శేషముగావదలుము. నీ కీసుగ్రీవునితో యుద్ధమే చేయవలెనని యిష్టముండుసేనియం దేపు ప్రాతఃకాలమునం దీతనితోడఁ బోరుము. వీరుఁడవగు నీవు శత్రువునికన్నం దక్కువయినవాఁడవు కావు. శత్రుఁడును నీకన్ననధికుఁడుగాఁడు. కావున నిప్పుడే యవసరమేమి? ౭

నీ విట్లు కొంచెమేని యాలోచింపక తటాలున యుద్ధంబునకు వెడలుట నాకెంతమాత్రము యుక్తముగాఁ దోఁచలేదు. ని న్నెందువలన నేను వలదని చెప్పుచున్నానో అకారణంబునుఁగూడఁ గావలసినఁ జెప్పెదను వినుము. ౮

పూర్వ మెవ్వఁడు నీతో యుద్ధముసేయవచ్చి నీచేఁ దఱుమఁబడి దెబ్బలుదిని దిక్కులకుం బాఱెనో అట్టి సుగ్రీవుఁడు ఇప్పుడు మరలఁ గ్రోధం బవలంబించి నిన్న యుద్ధంబునకుఁ బిలుచుచున్నాఁడు. ౯౦

నీచేత నోటువడినదిమాత్రమేగాక దెబ్బలు దినియుం బాఱిపోయిన యాసుగ్రీవుఁడు ఇచ్చటికి మరలవచ్చి నిన్ను యుద్ధంబునకుఁ బిలుచుటఁ జూడఁగా ఇతని కేమైన నధికమయిన సహాయసంపత్తి కలిగియుండునని నాకెంతయు సందేహము గలుగుచున్నది. ౯౯

ఇంతియగాక యీసుగ్రీవుఁడు గర్జించునపుడు ఈతనిదర్పంబును ప్రయత్నంబును నాదంబును ఆటోపంబునుం జూడఁగా దీనికంత్రయుం నేదో గొప్పకారణ ముండునని తోఁచుచున్నది. ౯౭

అటుపంటి సుగ్రీవుఁ డిప్పు డిచ్చటికి సహాయబలము లేక యెంత

అవష్టబ్ధసహాయశ్చ య మాశ్రి త్యైష గర్జతి. ౧౩

ప్రకృత్యా నిపుణ శ్చైవ బుద్ధిమాం శ్చైవ వానరః,
అపరీక్షితపీర్యేణ సుగ్రీవ స్సహ నైష్యతి. ౧౪

పూర్వమేవ మయా వీర! శ్రుతం కథయతో వచః,
అఙ్గదస్య కుమారస్య వక్ష్యామి త్వా హితం వచః. ౧౫

అఙ్గద స్తు కుమారోఽయం వనా న్త ముపనిర్గతః,
ప్రవృత్తి స్తేన కథితా చారై రా ప్తై ర్ని వేదితా. ౧౬

అయోధ్యాధిపతేర్గ పుత్త్రౌ శూరౌ సమరదుర్జయౌ,
ఇక్ష్వాకూణాం కులే జాతౌ ప్రథితౌ రామలక్ష్మణౌ. ౧౭
సుగ్రీవప్రియకామార్థం ప్రాప్తౌ తత్ర దురాసదౌ,

తవ భ్రాతు ర్హి విఖ్యాత స్సహాయో రణకర్కశః. ౧౮
రామః పరబలామర్ది యుగాన్తాగ్ని రి వోత్థితః,

మాత్రము రాలేదని నాయభిప్రాయము. ఇక్కడు ఎవరినో గొప్పవారి నాశ్ర
యించియే యిచ్చటికివచ్చి గర్జించుచున్నాడుగాని యూరకకాదు. ౧౩

"సుగ్రీవునకు సహాయుండేయుండుడుగాక అతడేని ఎట్టివారికిని
దుర్జయుడనగు నన్నేమి సేయంగలడు? వానిని న్యధించిపుత్తును" అని యను
కొందువేమో; అట్లు తలంపవలదు. సుగ్రీవుడు స్వభావంబుననే మిగుల
సమర్థుండును బుద్ధిమంతుడును గావునఁ దనకు సాహాయ్యముగావించువాని
పరాక్రమమును జక్కఁగాఁ బరీక్షింపకయే యతనివెంటరాఁడు. నిదర్శన
పూర్వకముగా నీపరాక్రమముకన్న నతనిది యెచ్చుగాఁ దెలిసికొనియే
యతని వెంటఁ వచ్చియుంన్నాఁడు. ౧౪

వీరుఁడా! నే నూహించుటమాత్ర మేకాదు. నేను మున్నె కుమారుఁ
డగు నంగదువలన వినియుంనున్నాను. హితకరంబైన యామాటను నీకుఁ జెప్పె
దను వినుము. ౧౫

కుమారుఁడగు నంగదుఁడు విహారార్థము వనమధ్యమునకుఁ బోయి
వచ్చినాఁడు; అచ్చట ఆప్తులగు చారులవలన విన్నసంగతి నాతఁడు నాతోఁ
జెప్పినాఁడు. ౧౬

శూరులును యుద్ధంబున నెదురులేనివారలును ఇక్ష్వాకువంశమునం
బుట్టినవారలును యశస్సంపన్నులును లేజస్సుచే నెట్టివారికిని సమీపించుట
కేని యలవిగాని వారలునగు అయోధ్యాధీశ్వరుఁడైన దశరథమహారాజు
కొడుకులు రాముఁడును లక్ష్మణుఁడు ననువార లిర్వురు మహాపురుషులు
సుగ్రీవునికి సాహాయ్యము సేయుఁటకై ఋశ్యమూకపర్వతమునందు పచ్చి
యుంన్నారు, అని యంగదుఁడు చెప్పినాఁడు. ౧౭

నీ తమ్మునికి సాహాయ్యము సేయవచ్చినరామువఁడు ఇదివఱకే విరాధఖర
దూషణకబంధాదులను వధించిప్రఖ్యాతినొందినవాఁడు. యుద్ధంబున మిక్కి
లియం సమర్థుఁడు. శత్రుసైన్యంబుల మర్దించువాఁడు. ఎదురులేక ప్రజ్వలించు
ప్రళయకాలాగ్నిహోత్రునివంటివాఁడు. ౧౮

నివాసవృక్ష స్సాధూనా మాపన్నానాం పరాగతిః. ౧౯
ఆర్తానాం సంశ్రయ శ్చైవ యశస శ్చైకభాజనమ్,

జ్ఞానవిజ్ఞానసంపన్నో నిదేశే నిరతః పితుః. ౨౦
ధాతూనా మివ శైలేన్ద్రో గుణానా మాకరో మహాన్,

తత్తమం నవిరోధ శ్చ సహతేన మహాత్మనా. ౨౧
దుర్జయేనాప్రమేయేన రామేణ రణకర్మసు,

శూర! వక్ష్యామి తే కించి న్న చేచ్ఛామ్యభ్యసూయితుమ్. ౨౨
శ్రూయతాం క్రియతాం చైవ తవ వక్ష్యామి యద్ధితమ్,

యౌవరాజ్యేన సుగ్రీవం తూర్ణం సాధ్వభిషేచయ. ౨౩
విగ్రహం మా కృథా వీర! భ్రాత్రా రాజ! న్బలీయసా,

అహం హి తే క్షమం మన్యే తేన రామేణ సౌహృదమ్. ౨౪
సుగ్రీవేణ చ సంప్రీతిం వైర ముత్సృజ్య దూరతః,

లాలనీయో హి తే భ్రాతా యవీయా నేష వానరః. ౨౫
తత్ర వా స న్నివాస్థోవా సర్వథా బన్ధు రేవ తే,

నహి తేన సమం బన్ధుం భువి పశ్యామి కంచన. ౨౬

రాముఁడు పక్షులకు నివాసవృక్షమువలె సత్పురుషులకుఁ దాపమువా
రించి సమస్తఫలముల నొసంగువాఁడు; ఆశ్రితులకుఁ బరమగతి; ఆర్తులగు
వారికి సమస్తాపదలనుం బోఁగొట్టి యానందము గల్గించువాఁడు; రామునంతటి
కీర్తిమంతుఁ డెవ్వఁడును లేఁడు. ౯౯

ఆరామునిఁడు లోకశాస్త్రంబులు చక్కఁగాఁ దెలిసినవాఁడు. (శాస్త్ర
జన్యజ్ఞానంబును దాని యనుభవంబుఁ గలవాఁడు.) తండ్రియాజ్ఞను
గొంచెమేని జవదాఁటఁడు; హిమవత్పర్వతము గైరికధాతువులకుం బోలె
సమస్తసద్గుణంబులకును ఉత్పత్తిస్థానము. ౧౦

ఆకారణమువలన యంధ్రమునందు దుర్జయుఁడును ఇంతవాఁడని కొలఁత
పెట్ట నలవిగానివాఁడును మహానుభావుఁడునగు నారామునితోటివిరోధము
నీ కెంతమాత్రము యుక్తముకాదు. ౧౧

శూరుఁడా! నీ కొకమాటఁ జెప్పెదను; నీయందు దోషము నారోపింప
వలెననిగాదు; (నీవు వానియందు దోషము నారోపింపవలదు) విని యా ప్ర
కారమాచరింపుము; నీకు మేలుగలిగించువిధము) జెప్పెదను. ౧౨

వీరుఁడవగువాలీ! శీఘ్రముగా సుగ్రీవునికి యీవరాజ్యంబున లెస్సగాఁ
బట్టాభిషేకము గావింపుము; నీకన్న బలిష్ఠుఁడై యున్న నీతమ్మునితో
యుద్ధంబుఁ బెట్టుకొనకుము. ౧౩

ఎందువలన ననఁగా ప్రకృతస్థితినిబట్టి యాలోచింపఁగా రామునితో
సఖ్యముసేయుటయుం, సుగ్రీవునితోను వైరంబు దూరమున వదలి స్నేహము
గావించుటయుం నీకు యుక్తముగా నాకుఁ దోఁచుచున్నది. ౧౪

నీతమ్ముఁడయిన యాసుగ్రీవుఁడు నీ కెంతయుం లాలనసేయుఁదగిన
వాఁడేకదా! ఈతఁడు ఋష్యమూకపర్వతంబున నున్ననేమి కిష్కింధలో
మనయింట నున్ననేమి? యెట్టయినను నీబంధువేకాని యన్యుఁడుకాఁడు
గదా! ౧౫

నీకు సుగ్రీవునివంటిబంధువు భూమియుం దెచ్చుటను మఱియొకఁ డగ

దానమానాదిసత్కారైః కురుష్వ ప్రత్యనన్తరమ్,

వైర మేత త్సముత్సృజ్య తవ పార్శ్వే స తిష్ఠతు. 29
సుగ్రీవో విపులగ్రీవ స్తవ బన్ధు స్సదా మతః,
భ్రాతు స్సౌహృద మాలమ్బ నాన్యా గతి ర్హి స్తితే. 30

యది తే మత్ప్రియం కార్యం యది చావైషిమాం హితామ్,
యాచ్యమానః ప్రయత్నేన సాధు వాక్యం కురుష్వ మే. 31

ప్రసీద పథ్యం శృణు జల్పితం హి మే
న రోష మే వానువిధాతు మర్హసి,
ఋమోహి తే కోసలరాజసూనునా
న విగ్రహ శ్శక్రసమానతేజసా. 32
తదాహి తా రా హితమేవ వాక్యం
తం వాలినం పథ్య మిదం బభాషే,
న రోచతే తద్వచనం హి తస్య
కాలాభిపన్నస్య వినాశకాలే. 33

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చదశస్సర్గః.

షోడశస్సర్గః

తా మేవం బ్రువతీం తారాం తారాధిపనిభాననామ్,
వాలీ నిర్భర్త్సయామాస వచనం చేద మబ్రవీత్. 1

పడఁడు కావున నతనికి ధనకనకాదు లొసంగి గౌరవంబునను ఐశ్వర్యంబునను నీకు వెనుక రెండవవానిగాఁ జేసి యుంచుకొనుము. ౨౬

ఎల్లప్పుడును నీబంధువుగానుండునట్టి యీసుగ్రీవుఁడు ఈవిరోధమును వదలి విశాలమగుకంఠముతో నొప్పుచు నీపార్శ్వంబున నుండునట్లు గావింపుము. ౨౭

నీ విప్పుడు తమ్మునితో స్నేహముగావింపుము. ఇప్పుడు నీకు దీనికంటె వేఱేగతి యేదియుంలేదు. ౨౮

నాయిష్టము నెఱవేర్పవలెనని నీవు తలంతువేని నీహితమునే గోరుదానని నీకుఁ దెలిసియుండుటేని నే నింతదూరము బహుప్రయత్నంబున యాచించితిని. గావున హితఁబగు నామాట నంగీకరించి యాప్రకారము గావింపుము. ౨౯

కోపమువదలి నేనుజెప్పిన హితమయినమాటను వినుము. కోపమునే యనుసరించి ప్రవర్తింపకుము. ఇంద్రునకుంబోలె మహాపరాక్రమముగల కోసలరాజపుత్రుఁడగు రామునితోఁ బోరు నీకెంతమాత్రము యుక్తముకాదు.

అప్పుడు తార అందఱికును హితముబోధించువాఁడైన యవ్వాలికి ఇంతదూరము హితకరంబులగు మాట లెంతచెప్పినను అవస్నియు వినాశకాలం బాసన్నమగుటవలన మృత్యువశంగతుఁడగు నవ్వాలికి ఎంతమాత్రము రుచింపదయ్యె. ౩౦

ఇది పదునైదవసర్గము.

పదునాఱవ సర్గము

వాలి ఈప్రకారంబున జెప్పుచున్న చంద్రబింబముంబోలిన ముఖంబుగల తారను దిరస్కరించి యీమాటనుఁ జెప్పెను. ౧

గర్జతోఽస్యచ సంరమ్భం భ్రాతు శ్శత్రో ర్విశేషతః,
మృష్యయిష్యామ్యహం కేన కారణేన వరాననే!. ౨

అధర్షితానాం శూరాణాం సమరే ష్వనివర్తినామ్,
ధర్షణామర్షణం భీరు! మరణా దతిరిచ్యతే. 3

సోఢుం నచ సమర్థోఽహం యుద్ధకామస్య సంయుగే,
సుగ్రీవస్యచ సంరమ్భం హీనగ్రీవస్య గర్జతః. ౪

న చ కార్యో విషాద స్తే రాఘవం ప్రతిమత్కృతే,
ధర్మజ్ఞ శ్చ కృతజ్ఞ శ్చ కథం పాపం కరిష్యతి. ౫

నివర్తస్వ సహ స్త్రీభిః కథం భూయోఽనుగచ్ఛసి,
సౌహృదం దర్శితం తారే! మయి భక్తిః కృతా త్వయా. ౬

ప్రతియోత్స్యామ్యహం గత్వా సుగ్రీవం జహి సంభ్రమమ్,
దర్పమాత్రం వినేష్యామి నచ ప్రాణై ర్వియోక్ష్యతే. ౭

అహం హ్యజౌ స్థిత స్యాస్య కరిష్యామి యథేప్సితమ్,
వృక్షై ర్వృష్టిప్రహారై శ్చ పీడితః ప్రతియాస్యతి. ౮

సుందరమయిన ముఖముగలతారా! ఈసుగ్రీవుఁడు యుద్ధంబునకై గర్జించుచుండఁగా అందును శత్రువు దమ్ముఁడునగు నీతఁడు గర్జించుచుండఁగా వీనియాటోపమును నే నెట్లు సహింతును? ౭

నీవు పిఱికిదానవు కావున నీకుఁ దెలియదు; ఎప్పుడును ఎవ్వనివలనను దిరస్కారమే యెఱుఁగనివారలును యుద్ధంబులందు వెనుదీయనివారలును శూరులునగు మహాపురుషులకు ఎవ్వరేనియెదిరించిన దానిసహించుటయే మరణముకన్న నధికకష్టము అట్టివారికిఁ దిరస్కారమును సహించియుండుటకన్న మరణమునొందుట సుఖము. ౩

యుద్ధంబున ఈనోరులేని సుగ్రీవుఁడు నన్ను యుద్ధంబునకు రమ్మని గర్జించుచుఁ గావించు నాటోపమును ఇదివఱ కెన్నఁడును ఎవనిచేతను ఎదిరింపఁబడనివాఁడను యుద్ధంబున వెనుదీయనివాఁడను శూరుఁడనగు నేనెంత మాత్రము సహింపఁజాలను. ౪

రామునివలన నాకేమేని బాధగలుగునని నీ వెంతమాత్రము దుఃఖింపవలదు; ధర్మజ్ఞుఁడును ఎవ్వఁడే యపరాధము గావించియుండుటయుఁ దెలిసినవాఁడునగు రాముఁడు నిరపరాధుఁడనగు నన్ను వధించుటయను పాపకార్యము నెట్లు చేయఁగలఁడు? ౫

తారా! నీవు నీతోడిస్త్రీలతో మరలిపొమ్ము. మరల నన్నేల వెంబడించెదవు; స్నేహంబున నాకు హితోపదేశంబుచేసి నాయందు నీకుంగల భక్తిం జూపితివి. ౬

నేను బోయి సుగ్రీవునితో యుద్ధంబు గావించెదను నీవు భయపడవలదు. అతని గర్వంబునుమాత్రమె యణఁచెదనుగాని యతని న్వధించుట లేదు. ౭

నేను యుద్ధంబునఁగూడ నాయిష్టప్రకారము సుగ్రీవుని ప్రాణములు పోవకుండునట్లు అతని బాధింపఁగలను; కావున సుగ్రీవుఁడు నాచే వృక్షంబులను బిడికిటిపోటులనుం బీడింపఁబడి నిలువనేరక పరుగెత్తఁగలఁడు. ౮

న మే గర్వితమాయస్తం సహిష్యతి దురాత్మవాన్,
కృతం తారే! సహాయత్వం సౌహృదం దర్శితం మయి. ౯

భ్రాపితాసి మమ ప్రాణై ర్నివర్తస్వ జయేనచ,
అహం జిత్వా నివర్తిష్యే త మహం భ్రాతరం రణే. ౧౦

తం తు తారా పరిష్వజ్య వాలినం ప్రియవాదినీ,
చకార రుదతీ మన్దం దక్షిణా సా ప్రదక్షిణమ్. ౧౧

తత స్స్నాస్త్యయనం కృత్వా మన్త్రవ ద్విజయైషిణీ,
అన్తఃపురం సహ స్త్రీభిః ప్రవిష్టా శోకమోహితా. ౧౨

ప్రవిష్టాయాం తు తారాయాం సహ స్త్రీభి స్స్వ మాలయమ్,
నగరా న్నిర్యయౌ క్రుద్ధో మహోసర్ప ఇవ శ్వసన్. ౧౩

స నిశ్శ్వాస్య మహాతేజా వాలీ పరమరోషణః,
సర్వత శ్చారయ న్దృష్టిం శత్రు దర్శనకాఙ్క్షయా. ౧౪

స దదర్శ తత శ్శ్రీమాం స్తుగ్రీవం హేమపిఙ్గళమ్,
సుసంవీత మవష్టబ్ధం దీప్యమాన మివానలమ్. ౧౫

దురాత్ముఁడగు సుగ్రీవుఁడు యుద్ధమునందు నాగర్వంబునేమి నాప్రయత్నమునేమి యెంతమాత్రము సహింపఁజాలఁడు; తారా! నీవు విన్నవార్తను జెప్పి నీబుద్ధిచేఁ జాల సాహాయ్యము గావించినావు; నాయందలి స్నేహంబుఁ జూపినావు; ఇంకఁబొమ్ము. ౯

నాప్రాణములచే నీ కొట్టుపెట్టుచున్నాను; నీవు పొమ్ము; నేను యుద్ధంబునాతమ్ముఁడగు సుగ్రీవునిఁ జయించి జయంబుతో వచ్చెదను అని వాలి తారకుఁ జెప్పెను. ౧౦

ప్రియంబులగు మాటలె చెప్పునట్టిదగు నాతారయం నొరులవిషయమయి మిక్కిలియుం దాక్షిణ్యముగలది కావునఁ బెనిమిటిమాటలకు బదులేమియుఁ జెప్పఁజాలక యవ్వాలిఁ గవుఁగిలించుకొని యమంగళభయంబున మందంబుగా రోదనమునేయుంచు నతనికిఁ బ్రదక్షిణంబు గావించెను. ౧౧

అంతఁ దార వాలికి యుద్ధంబున జయముగలుగవలెనని పౌరాణికధర్మంత్రములచే స్వస్త్యయనంబుఁ గావించి దుఃఖముచే నేమియుం దోఁచక పరితపించు స్త్రీలతోఁగూడ నంతిపురంబునకుఁ బోయెను. ౧౨

తార స్త్రీలతోఁగూడఁ జనయంతఃపురంబునకుఁ బోయినపిమ్మట అంతవఱకు స్త్రీలు భయపడుదురని కోపము నణఁచికొనియుండినయవ్వాలి క్రుద్ధుఁడై మహాసర్పమువలె నిట్టూర్పులు పుచ్చుచుఁ గిష్కింధానగరముననుండి వెడలెను. ౧౩

మహాపరాక్రమశాలియుఁ బరమకోపనుఁడునగు నావాలి అట్టు నిట్టూర్పులఁ బుచ్చుచు శత్రువైన సుగ్రీవుని గనుంగొనుటకై నాలుగుప్రక్కలయందును జూచుచుండెను. ౧౪

అంత శ్రీమంతుఁడగువాలి వస్త్రము వీడకుండునట్లు నడుమునకు దిట్టముగాఁగట్టుకొని యుద్ధంబునకుసన్నద్ధుఁడై నిలిచియున్నవాని జ్వలించుచున్న యగ్నిహోత్రునిభంగి వెలుఁగుచున్నవాని బంగారమువలెఁ బింగళవర్ణుఁడగు సుగ్రీవునిఁ జూచెను. ౧౫

స తం దృష్ట్వా మహావీర్యం సుగ్రీవం పర్యవస్థితమ్,
గాఢం పరిదధే వాసో వాలీ పరమరోషణః. ౧౬

స వాలీ గాఢసంవీతో ముష్టి ముద్యమ్య వీర్యవాన్,
సుగ్రీవ మేవాభిముఖో యయౌ యోద్ధుం కృతక్షణః. ౧౭

శ్లిష్టముష్టిం సముద్యమ్య సంరబ్ధతర మాగతః,
సుగ్రీవోఒపి త ముద్దిశ్య వాలినం హేమమాలినమ్. ౧౮
తం వాలీ క్రోధతామ్రాక్ష స్సుగ్రీవం రణపణ్డితమ్,
ఆపతన్తం మహావేగ మిదం వచన మబ్రవీత్. ౧౯

ఏష ముష్టి ర్మయా బద్ధో గాఢ స్సన్నిహితాఙ్గులిః,
మయా వేగవిముక్తస్తే ప్రాణా నాదాయ యాస్యతి. ౨౦

ఏవముక్తస్తు సుగ్రీవ క్రుద్ధో వాలిన మబ్రవీత్,
తవైవ చాహర న్బాణా న్ముష్టిః పతతు మూర్ధని. ౨౧
తాడిత స్తేన సంక్రుద్ధ స్సమభిక్రమ్య వేగితః,
అభవచ్ఛోణితోద్గారీ సోత్పీడ ఇవ పర్వతః. ౨౨

సుగ్రీవేణ తు నిస్సఙ్గం సాల ముత్పాట్య తేజసా,
గాత్రే ష్వభిహతో వాలీ వజ్రే ణేవ మహాగిరిః. ౨౩

సతు వాలీ ప్రచలిత స్సాలతాడనవిహ్వలః,
గురుభారసమాక్రాన్తో నౌసార్థఇవ సాగరే. ౨౪

పరమరోషణుఁడగు నవ్వాలి అట్లు యుద్ధంబునకు సిద్ధంబుగా నిలిచి యున్న మహాపరాక్రమశాలియగు సుగ్రీవునింజూచి తానును వస్త్రమును నడుమునకు బిగువుగాఁ గట్టెను. ౧౬

వీరుఁడగు నావాలి యట్లు వస్త్రమును నడుమునకు గట్టిగాఁ గట్టి యుద్ధంబునం దుత్సాహంబు గదురఁ బిడికిలి నలవరించి సుగ్రీవునిమీఁదికే పోయెను. ౧౭

సుగ్రీవుఁడును దృఢంబుగాఁ బిడికిలి నలవరించి కాంచనమాలచే నెంతయుం నొప్పుచున్న యవ్వాలిమీఁదికి అంతకన్న నధికవేగంబునఁ బోయెను.

వాలి క్రోధంబునఁ గన్నుల నెఱ్ఱఁదనంబు గదురఁ దనమీఁదికి వచ్చుచున్న యుద్ధంబునందుఁ బండితుఁడును మహావేగుఁడు నగు సుగ్రీవుంజూచి యిట్లని పలికెను. ౧౯

దృఢమును బిగువుగాఁ గదిసిన వ్రేళ్లుగలదియుం నయిన యీ పిడికిలిం బట్టియున్నానుగదా! దీనివ్రేటునకు నీప్రాణములు తప్పక దేహమునుండి వెడలఁ గలవు. అని వాలి సుగ్రీవునితోఁ జెప్పెను. ౨౦

సుగ్రీవుఁడును వాలిమాటను విని క్రుద్ధుఁడై యావాలింజూచి "ఇదిగో యీముష్టి నీనెత్తిమీఁదం బడి నీప్రాణంబులనే హరించును" అని పలికెను.

వాలి యట్లు పలుకుచు సుగ్రీవు నాక్రమించి పిడికిటం బొడువ నా సుగ్రీవుఁడును పరమక్రుద్ధుఁడై వేగంబున నవ్వాలిపై కుఱుకుచు నొడలంతయుం నెత్తురు వెల్లువలుగాఁ గాఱుటవలన నెఱ్ఱయేర్పుతోఁగూడిన పర్వతంబుభంగి నెంతయుఁ జూడ నొప్పెను. ౨౧

అప్పుడు సుగ్రీవుఁడును వేర్పుతోఁగూడ నొకసాలవృక్షంబును బలిమిం బెకలించి దానిచే సమస్తావయవంబులయందును వజ్రాయుధంబుచే మహాపర్వతంబునుంబోలె వాలిం గొట్టెను. ౨౩

అంత వాలి యాసాలవృక్షంబు వ్రేటునకు ఎంతయుం డస్సి కొంత తడవు అవయవముల స్వాధీనత దప్పి సమూర్ఛంబున అధికమయిన భారము వేయుటచేత జలంబుల మునుంగు వర్తకులయోడవలెఁ జలనంబు నొందెను. ౨౪

తౌ భీమబలవిక్రాన్తౌ సువర్ణసమవేగినౌ,
ప్రవృద్ధౌ ఘోరవపుషౌ చన్ద్రసూర్యౌ వి వామ్బరే. ౨౫

పరస్పర మమిత్రఘ్నౌ చ్ఛిద్రాన్వేషణతత్పరౌ,
తతోఽవర్ధత వాలీ తు బలవీర్యసమన్వితః. ౨౬

సూర్యపుత్త్రో మహావీర్యస్సుగ్రీవః పరిహీయతే,
వాలినా భగ్నదర్పస్తు సుగ్రీవో మన్దవిక్రమః. ౨౭

వాలినం ప్రతి సామర్షో దర్శయామాస లాఘవమ్,
వృక్షైస్సశాఖైస్సశిఖైర్వ్యజ్రకోటినిభైర్దృఢైః. ౨౮

ముష్టిభిర్జానుభిః పద్భిర్బాహుభిశ్చ పునఃపునః,
తయోరాసీద్భృశం ఘోరం వృత్రవాసవయోరివ. ౨౯

తౌ శోణితార్ద్రౌ యుధ్యేతాం వానరౌ వనచారిణౌ,
మేఘావివ మహాశబ్దైస్తర్జయానౌ పరస్పరమ్. ౩౦

హీయమాన మథోఽపశ్యత్సుగ్రీవం వానరేశ్వరమ్,
వీక్షమాణం దిశశ్చైవ రాఘవస్య ముహుర్ముహుః. ౩౧

తతో రామో మహాతేజా ఆర్తం దృష్ట్వా హరీశ్వరమ్,
శరం చ వీక్షతే వీరో వాలినో వధకారణాత్. ౩౨

భయంకరమయిన బలమును బరాక్రమంబును గలవారలును గరుత్మంతునకుంబోలె వేగంబుగలవారలును భయంకరాకారులును నగు వాలి సుగ్రీవులు ఆకాశంబున కెగసి చంద్రసూర్యులభంగి వెలుఁగుచు యుద్ధంబున వృద్ధిఁబొందిరి. 14

శత్రువధంబు సేయునట్టి యావాలిసుగ్రీవులు యుద్ధంబున నొకరి రంధ్రము నొకరు వెదకుచు నొకరి నొకరు జయింపవలె నని జాగ్రత్తతోఁబోరిరి.

అంత బలపరాక్రమములయం దధికుఁడయిన వాలిమాత్రము కొంతదడవునకు యుద్ధంబునందు బలమునం బెరిఁగెను. మహాపరాక్రముఁడు సూర్యపుత్రుఁడయిన సుగ్రీవుఁడు తగ్గ నారంభించెను. 15

సుగ్రీవుఁడును అట్లు వాలిచే నవమానింపఁబడుటవలన హీనపరాక్రముండయ్యె వాలిమీఁదికోపంబున మిక్కిలి రయం బాఘవంబుతో యుద్ధంబు చేసెను. 16

అంత నవ్వాలిసుగ్రీవులు శాఖలతోను అగ్రములతోడను గూడిన వృక్షంబులచేతను వజ్రకఠినంబులయిన నఖంబులచేతను బిడికిటిపోటులచేతను మ్రోఁకాళ్లచేతను జేతులనుం గాళ్లను నొకరినొకరు ప్రహరింపుచు వృత్రుఁడును దేవేంద్రుఁడునుంబోలె భయంకరంబుగాఁ బోరిరి. 17,18

ఆవాలిసుగ్రీవులు నెత్తుటం దోఁగుచు మహాగర్జనంబులచే మేఘంబులుంబోలె నొకరి నొక రదలించుచు భయంకరముగాఁ బోరిరి. 19

అంత రామాముఁడు వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు బలంబున క్షీణించి వాలిబలమినోర్వఁజాలక మాటిమాటికి భయంబున నలుదిక్కులం జూచుటను జూచెను. 20

అంత మహాప్రభావుఁడును మహావీరుఁడు నగు రాముఁడు వానరరాజు సుగ్రీవుఁ డార్తుఁ డగుటఁ జూచి వాలిని వధించుట నిమిత్తమయి యందుకుఁ దగిన దివ్యబాణంబును జూచుకొనెను. 21

తతో ధనుషి సన్ధాయ శరమాశీవిషోపమమ్,
పూరయామాస తచ్చాపం కాలచక్ర మి వాన్తకః. 33

తస్య జ్యాతలఘోషేణ త్రస్తాః పత్రరథేశ్వరాః,
ప్రదుద్రువుర్మృగా శ్చైవ యుగాన్త ఇవ మోహితాః. 3౪

ముక్తస్తు వజ్రనిర్ఘోషః ప్రదీప్తాశనిసన్నిభః,
రాఘవేణ మహాబాణో వాలివక్షసి పాతితః. 3౫

తత స్తేన మహాతేజా వీర్యోత్సిక్తః కపీశ్వరః,
వేగే నాభిహతో వాలీ నిపపాత మహీతలే. 3౬

ఇన్ద్రధ్వజఇ వోద్ధూతః పౌర్ణమాస్యాం మహీతలే,
ఆశ్వయుక్సమయే మాసి గతశ్రీకో విచేతనః. 3౭

నరోత్తమః కాలయుగాన్తకోపమం
శరోత్తమం కాఞ్చనరూప్యభూషితమ్,
ససర్జ దీప్తం త మమిత్రమర్దనం
సధూమ మగ్నిం ముఖతో యథా హరః. 3౮

ఆథో ష్ణిత శ్శోణితతోయవిస్రవై
స్సుపుష్పితాశోక ఇ వానిలోద్ధతః,
విచేతనో వాసవసూను రాహవే
విభ్రంశితేన్ద్రధ్వజవ త్ప్రతిం గతః. 3౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే షోడశస్సర్గః.

గూడినదియుఁ దనకు హితంబుగాఁ దోఁచినదియుఁ బరుషంబు నగు మాటం జెప్పెను. ౧

రాముఁడు అవ్విధంబున నధిక్షేపింపఁబడినవాఁడై పిమ్మట అట్లు తన ముందట మాటలాడి కాంతిహీనుఁడగు సూర్యునిపగిది, జలమంతయుం వర్షించి జలహీనంబయియున్న మేఘంబుభంగి, జ్వలించి జ్వలించి చల్లాఱిన యగ్ని హోత్రనివిధంబున నిహతుఁడై నిశ్చేష్టుఁడై తేజోహీనుఁడై యున్న వానర రాజుఁడగు వాలింజూచి ధర్మముతోను అర్థముతోను సమస్తగుణంబులతోఁ గూడినదియుం సరోక్తమంబునగు నీమాటం జెప్పెను. ౨,౩

నీవు ధర్మమును అర్థమును గామమును ఈమూఁడుపురుషార్థములను లోకు లవలంబించి యాచరించునట్టి యాచారమును జక్కగాఁ దెలియక శాస్త్రోక్తమయిన ధర్మమునకును అర్థమునకును గామమునకును విరుద్ధముగా ననుష్ఠించినవాఁడవయ్యు నజ్ఞానంబువలనఁ బ్విషయంబున దప్పులేని నన్నెట్లు నిందించెదవు? ౪

తిన్ననివాఁడా! కోపింపవలదు; జ్ఞానసంపన్నులును బెద్దలును పూజింపఁ దగినవారలును ఆచార్యులునగు వారలయొద్ద ఈ ధర్మార్థకామముల స్వరూపము నడిగి తెలిసికొనక యిచట నన్నేల వ్యర్థముగా మాటలాడుచున్నావు? ౫

సమస్తపర్వతములతోను అరణ్యములతోను మహారణ్యములతోనుఁ గూడిన యీ భూమియంతయుం నిక్ష్వాకువంశసంభవులయిన రాజులదిగా నున్నది. అట్లు మృగంబులను బక్షులను మనుష్యులను శిక్షించునట్టియు ననుగ్రహించునట్టియుం నధికారంబును ఆయిక్ష్వాకువంశపురాజులదిగానే యున్నది.

ఆభూమిని ధర్మాత్ముఁడును సత్యవాదియుఁ గపటవృత్తి యెంతమాత్రము లేనివాఁడును ధర్మకామార్థంబుల తత్త్వంబు దెలిసినవాఁడు నగు భరతుఁడు దుష్టులశిక్షించుచు సాధువుల ననుగ్రహించుచు ధర్మంబు జప్పక పరిపాలించు చున్నాఁడు. ౭

ఎవ్వనియందు నీతియుఁ శిక్షయుం సత్యంబును శాస్త్రవిహితమయిన పరా

విక్రమశ్చ యథా దృష్ట స్స రాజా దేశకాలవిత్. ౯

తస్య ధర్మకృతా దేశా వయ మన్యే చ పార్థివాః,
చరామో వసుధాం కృత్స్నాం ధర్మసన్తాన మిచ్ఛవః. ౧౦

తస్మిన్నృపతిశార్దూలే భరతే ధర్మవత్సలే,
పాలయ త్యఖిలాం భూమిం కశ్చరేద్ధర్మనిగ్రహమ్. ౧౧

తే వయం ధర్మవిభ్రష్టం స్వధర్మే పరమే స్థితాః,
భరతాజ్ఞాం పురస్కృత్య నిగృహ్ణీమో యథావిధి ౧౨

త్వం తు సంక్లిష్టధర్మా చ కర్మణా చ విగర్హితః,
కామతన్త్రప్రధాన శ్చ నస్థితో రాజవర్త్మని. ౧౩

జ్యేష్ఠో భ్రాతా పితా నైవ య శ్చ విద్యాం ప్రయచ్ఛతి,
త్రయస్తే పితరో జ్ఞేయా ధర్మే పథి హి వర్తినః. ౧౪

యవీయా నాత్మనః పుత్ర శ్శిష్య శ్చాపి గుణోదితః,
పుత్రవత్తే త్రయ శ్చిన్త్యా ధర్మశ్చ దత్ర కారణమ్. ౧౫

సూక్ష్మః పరమదుర్జ్ఞేయ స్సతాం ధర్మః ప్లవఙ్గమ!,
హృదిస్థ స్సర్వభూతానా మాత్మా వేద శుభాశుభమ్. ౧౬

క్రమంబును ఇవన్నియుం నెల్లప్పుడును జక్కఁగా నిలిచియుండునో అట్టిదేశ కాలముల నెఱిఁగినభరతుఁ డిప్పుడు రాజుగా నున్నాఁడు. ౮

ఆభరతుఁడు రాజధర్మము ననుసరించిచేసిన యాజ్ఞను శిరసావహించి మేమును ఇతరరాజులును ధర్మవృద్ధికొఱకు భూమియంతయుం సంచరించు చున్నాము. ౯

సమస్తరాజులలోను ఉత్తముఁడగు పరమధార్మికుఁడయిన మాభరతుఁడు సమస్తభూకుండలమును ఎంతమాత్రము ధర్మము దప్పకుండునట్లు పరిపాలింపుచుండఁగా ధర్మముదప్పి యెవ్వఁడు నడువఁగలఁడు? అట్లు నడుచునేరి తప్పక శిక్షనొందును. ౧౦

అట్లు భరతునిచే నాజ్ఞాపింపఁబడిన మేమందఱము ఉత్కృష్టమయిన మాస్వధర్మము నవలంబించి భరతాజ్ఞను శిరసావహించి ధర్మంబునప్పి ప్రవర్తించునట్టి దుష్టులను యథావిధి శిక్షించుచున్నాము. ౧౧

నీవు అట్టి ధర్మము నతిక్రమించి నిందితములయిన కార్యములనుఁ జేసినవాఁడవు. రాజులుండవలసినమార్గంబున నెంతమాత్రము నున్నవాఁడవు కావు. ౧౨

కన్నతండ్రియుఁ దనజ్యేష్ఠభ్రాతయుం దనకు విద్యనేర్పిన గురుఁడును వీరలు మువ్వురును దండ్రులని ధార్మికుఁడగువాఁడు ఎప్పుడు తలంపవలెను. ౧౩

ధర్మముచొప్పుననే నడువవలసినది సిద్ధమయిన పక్షమునఁ దనపుత్త్రుఁడు తమ్ముఁడు గుణవంతుఁడగు శిష్యుఁడు వీరల మువ్వురను గొడుకులుగా ధార్మికుఁడగువాఁడు తలంపవలెను. ౧౪

వానరుఁడా! ధర్మము మిక్కిలియుం సూక్ష్మమయినది. సత్పురుషునకుఁ గూడ నెంతమాత్రము దెలియ నశక్యము. ఇఁక నీయట్టి వానరులకు ఎట్లు తెలియును? సమస్తభూతంబుల హృదాకాశమున నుండునట్టి సర్వాంతర్యామి యయిన పరమాత్మమాత్రమే శుభాశుభకారణములయిన ధర్మాధర్మముల నెఱుఁగును. ౧౫

చపలశ్చపలైస్సార్ధం వానరైరకృతాత్మభిః,
జాత్యన్ధ ఇవ జాత్యన్ధైర్నయజ్ఞ ప్రస్థ్యసే ను కిమ్. ౧౬

అహం తు వ్యక్తతా మస్య వచనస్య బ్రవీమి తే,
నహి మాం కేవలం రోషా త్త్వం విగర్హితు మర్హసి. ౧౭

తదేత త్కారణం పశ్య యదర్థం త్వం మయా హతః,
భ్రాతు ర్వర్తసి భార్యాయాం తవ్యక్త్వా ధర్మం సనాతనమ్. ౧౮

అస్య త్వం ధరమాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
రుమాయాం వర్తసే కామా త్స్నుషాయాం పాపకర్మకృత్.

తదవ్యతీతస్య తే ధర్మా త్కామవృత్తస్య వానర!,
భ్రాతృభార్యావమర్శేఽస్మి న్దణ్డోఽయం ప్రతిపాదితః. ౨౦

నహి ధర్మవిరుద్ధస్య లోకవృత్తా దపేయుషః,
దణ్డా దన్యత్ర పశ్యామి నిగ్రహం హరియూథప. ౨౧

నహి తే మర్షయే పాపం క్షత్రియోఽహం కులోద్భవః,

పౌరసీం భగినీం వాపి భార్యాం వా పృథ్వనుజస్య యః ౨౨
ప్రచరేత నరః కామా త్తస్య దణ్డో వధః స్మృతః,

నీకొక చపల వానరుఁడవు; జాత్యంధుఁడు జాత్యంధులతో మచ్చ
టించినట్లు నీవు నీ యట్టి బుద్ధిహీనులయిన చపలులగు వానరులతో నెంత
యాలోచించినను నీకేమి చెలియఁగలదు? ౧౬

ఇంతకుమున్ను కొడుకును దమ్ముఁడును శిష్యుఁడును వీరలు మువ్వ
రును ఒక్కత్తులు అని చెప్పినానే. ఈమాటయొక్క అభిప్రాయమును నేను
నీకు స్పష్టముగాఁ జెప్పెదను. నీవు ఇట్లు కేవల కోపముసంజేసి నన్ను నిందిం
చుట యెంతమాత్రము యుక్తము గాదు. ౧౭

ఎందుకుఁగా నిన్ను నేను వధించినానో ఆకారణమును జెప్పెద
వినుము. నీవు సనాతనమయిన ధర్మము నతిక్రమించి నీతమ్ముఁడు సుగ్రీవుని
భార్యయందు రమించుచున్నావు. ఈమహాపాపము నీవు చేసినందువలననే
నిన్ను వధించినాను. ౧౮

పాపిష్ఠుఁడవగు నీవు ధార్మికుఁడగు నీతమ్ముఁడు సుగ్రీవుఁడు బ్రతికి
యుండఁగా నతనిభార్యయయిన (తమ్ముఁడు నీకుఁ గొడుకువంటివాఁడు
కావున) నీకోడలయిన రుమయందుఁ గామంబునఁ రమించుచున్నావు ౧౯

వాలీ ! నీవు ధర్మము నతిక్రమించి యిచ్చకువచ్చిన ట్లాచరించుచుఁ
దమ్మునిభార్యతో వ్యభిచరించినావు కావున ఆదోషమునకై నీ కీశిక్ష చేయఁ
బడినది. ౨౦

వానరనాథుఁడవగు వాలీ! ధర్మమునకు విరుద్ధముగా నాచరించుచు
లోకాచారమునుఁగూడ నతిక్రమించియున్నవానిని శిక్షింపవలసినదేకాని
యంతకన్న వేఱువిధముగా నతని నిగ్రహించు నుపాయము లేదు. ౨౧

సత్కులంబునం బుట్టిన క్షత్రియుండనగు నేను నీవుచేసిన పాపము
నకుఁ దగినశిక్షసేయక యూరక యెట్లు సహించియుందును?

ఎవ్వఁడు తనకొమార్తెకుగాని తోడఁబుట్టినదానిఁగాని తమ్మునిభార్యను
గాని కామంబునం గలయుంనో అతనికి వధమే శిక్ష యని ధర్మశాస్త్రము
లం జెప్పఁబడినది. ౨౨

భరత స్తు మహీపాలో వయం త్వాదేశవర్తినః. ౩౩
త్వం తు ధర్మా దతిక్రాన్తగ కథం శక్య ఉపేక్షితుమ్,

గురు ర్ధర్మవ్యతి క్రాన్తం ప్రాజ్ఞో ధర్మేణ పాలయన్. ౩౪
భరతః కాషవృత్తానాం నిగ్రహే పర్యవస్థితః,

వయం తు భరతాదేశవిధిం కృత్వా హరీశ్వర!. ౩౫
త్వద్వ్యథా స్విన్నమర్యాదా న్నియన్తుం పర్యవస్థితాః,

సుగ్రీవేణ చ మే సఖ్యం లక్ష్మణేన యథాతథా. ౩౬
దారరాజ్యనిమిత్తం చ నిశ్రేయసి రత స్స మే,

ప్రతిజ్ఞా చ మయా దత్తా తదా వానరసన్నిధౌ. ౩౭
ప్రతిజ్ఞా చ కథం శక్యా మద్వ్యధేనానవేక్షితుమ్,

తదేభిః కారణై స్సర్వై ర్హరిభి ర్ధర్మసంహితైః. ౩౮
శాసనం తవ యద్యుక్తం తద్భవా ననుమన్యతామ్,

సర్వథా ధర్మ ఇత్యేవ ద్రష్టవ్య స్తవ నిగ్రహః. ౩౯
వయస్యస్యాపి కర్తవ్యం ధర్మమే వానుపశ్యతః,

ఇప్పుడు పరమధార్మికుఁడగు భరతుఁడు రాజు. ఎంతమాత్రము ధర్మము జవదాఁట నివ్వఁడు. మేమో అతనియాజ్ఞయం దున్నవారలమేగాని స్వతంత్రులముగాము. చట్టముచొప్పునఁ దప్పక జరిగింపవలసినవారము. నీవో ధర్మము నతిక్రమించినావు. మాకు నిన్ను ఎట్లు విడిచిపెట్టవచ్చును? ౩౩

రాజగుటచేత నందఱికన్ననధికుఁడును ధర్మముఁ దెలిసినవాఁడునగు భరతుఁడు ధర్మ మెంతమాత్రము చెడకుండునట్లు కనిపెట్టియుండును. అతఁడు యిచ్చకు వచ్చినట్లంతయుం ధర్మము నతిక్రమించి నడుచువారలను దప్పక శిక్షింపవలెనని దీక్షవహించియుండున్నాఁడు. ౩౪

వానరనాథుఁడా! మేమో ఆభరతునియాజ్ఞచే నడువవలసినవారము కావున అతని యాజ్ఞాప్రకారము ధర్మమర్యాద నతిక్రమించి సంచరించునట్టి దుష్టులను యథాశాస్త్రముగా శిక్షించుటయే పనిగా నున్నాము. ౩౫

ఇంతియగాక నాకును సుగ్రీవునకునుం గలసఖ్యము నాకును లక్ష్మణునకును గలసఖ్యమువంటిది. కాఁబట్టి యెంతమాత్రము పరిహరింపఁదగినదికాదు. మఱియుం నాచెలిమి భార్యకొఱకును రాజ్యంబుకొఱకును గలిగినది. ఆసుగ్రీవుఁడును నాజ్ఞేమంబుఁ గోరియున్నవాఁడు, నీపతనిభార్యను హరించితివి. ఆకారణంబువలనను నిన్ను వధింపవలసివచ్చెను. ౩౬

ఆసఖ్యము నేయుంకాలమునందు వానరులయెదుట నేను వాలినివధించెద ననిచేను బ్రతిజ్ఞయుఁ జేసినాను. నావంటివాఁడు చేసినప్రతిజ్ఞను ఎట్లు తప్పవచ్చును? ౩౭

అందువలన నేను ఇప్పుడు చెప్పినధర్మ్యంబులగు గొప్పకారణంబులన్నిఁటిని విమర్శించుకొంటివేని నే నిప్పుడు నిన్ను వధించుట లోకశాస్త్రములకు యుక్తమనియే నీవు నంగీకరింపవలెను. ౩౮

కాఁబట్టి నిన్ను శిక్షించుట అన్నివిధంబులను ధర్మమేకాని యెంతమాత్రమును అధర్మము కాదని తెలియవలెను. ౩౯

ధర్మమును మాత్రమే యపేక్షించునట్టి మిత్రుఁడుగూడ తన

శక్యం త్వయాఽపి తత్కార్యం ధర్మ మేవానుపశ్యతా. 30

శ్రూయతే మనునా గీతౌ శ్లోకౌ చారిత్రవత్సలౌ,
గృహీతౌ ధర్మకుశలై స్తత్తథా చరితం హరే!. 31

రాజభి ర్ధృతదణ్డా స్తు కృత్వా పాపాని మానవాః,
నిర్మలా స్స్వర్గ మాయాన్తి సన్త స్సుకృతినో యథా. 32

శాసనా ద్వా విమోక్షా ద్వా స్తేనః స్తేయా ద్విముచ్యతే,
రాజా త్వశాస న్నాపస్య త దవాప్నోతి కిల్బిషమ్. 33

ఆర్యేణ మమ మాన్ధాత్రా వ్యసనం ఘోర మీప్సితమ్,
శ్రమణేన కృతే పాపే యథా పాపం కృతం త్వయా. 34

అన్యై రపి కృతం పాపం ప్రమత్తై ర్వ్యసుధాధిపైః,
ప్రాయశ్చిత్తం చ కుర్వన్తి తేన తచ్ఛామ్యతే రజః. 35

త దలం పరితాపేన ధర్మతః పరికల్పితః,
వధో వానరశార్దూల! న వయం స్వవశే స్థితాః. 36

మిత్రుఁడు ఇట్టిపాపము చేసినప్పుడు అవశ్యము వాని నివ్విధంబున శిక్షింప వలసినదే. కాఁబట్టి నీవును ధర్మమునే యాలోచించి నీకు ఇప్పుడు గావించిన శిక్ష నీవు చేసినపాపమునకుఁ బ్రాయశ్చిత్త మగుచున్నది కావున యుక్తమని యంగీకరింపవలెను. 30

వానరమా! పూర్వము మనువు సదాచారమును జక్కఁగా బోధించు నట్టి రెండుశ్లోకములు వచించెను. ధర్మమునందుఁ బండితులయిన వారలందఱు నారెండు శ్లోకంబులను గ్రహించియున్నారు. ఆశ్లోకంబులం జెప్పఁబడి యున్నట్లు నే నిప్పు డాచరించినాను. వేఱుగాదు. 31

పాపములను జేసినవారలు రాజులచే శిక్షింపఁబడుదురేని అంత వారి పాపం బంతయుం నశించుటయగాక వారలు పుణ్యవంతులగు సత్పురుషులుం బోలె స్వర్గంబు నొందుదురు. 32

రాజు శిక్షచేసినను లేక శిక్షచేయక వదలిపెట్టినను దొంగకు దొంగ తనమువలనఁ గలిగిన పాపమే మో నశించుచున్నది. అయితే శిక్షింపకయే వద లినపక్షంబున ఆదొంగయొక్క పాపమును రాజు పొందుచున్నాఁడు. అని యీ రెండుశ్లోకములను మనువుచెప్పెను. 33

నీవు ఇప్పుడు పాపముచేసినట్లు మున్ను ఒకశ్రమణుఁడు పాపము గావించినాఁడు. అప్పుడు మావంశములోఁ బూర్వికుఁడును బూజనీయుఁడు నగుమాంధాత యతనికి భయంకరమయిన శిక్ష విధించెను. 34

ఆశ్రమణుఁడును నీవును మాత్రమెగాదు. రాజులు ఏమఱియున్నప్పుడు ఇతరులుకూడ పెక్కండ్రు పాపము చేసియున్నారు. అంత నారాజులు తెలిసికొని చక్కఁగా విమర్శించి యాపాపము చేసినవారికి శిక్షారూప మయిన ప్రాయశ్చిత్తము చేయుటయుం అందువలన నాదోషము నశించుటయుం నాచారముగా నున్నది. 35

వానరోత్తముఁడా! ఈకారణంబువలనఁ బరితపింపవలదు. ధర్మము ననుసరించియే నీవధము చేయఁబడినది. మేము శాస్త్రమునకు బద్ధులమై యథా

శృణు చా ప్యవరం భూయగి కారణం హరిపుఙ్గవ!,
య చ్ఛ్రుత్వా హేతుమ ద్వీర! న మన్యుం కర్తు మర్హసి. 32

నమే తత్ర మనస్తాపో న మన్యు ర్హరియూథప!,

వాగురాభి శ్చ పాశై శ్చ కూటై శ్చ వివిధై ర్నరాః. 33

ప్రతిచ్ఛన్నాశ్చ దృశ్యాశ్చ గృహ్ణన్తి సుబహూ న్మృగాన్,

ప్రధావితా న్వా విత్రస్తా న్విస్రబ్ధాంశ్చాపి నిష్ఠితాన్. 34
ప్రమత్తా నప్రమత్తాన్వా నరా మాంసార్థినో భృశమ్,
విధ్యన్తి విముఖాం శ్చాపి నచ దోషోఽత్ర విద్యతే. 35

యాన్తి రాజర్షయ శ్చాత్ర మృగయాం ధర్మకోవిదాః,

తస్మాత్త్వం నిహతో యుద్ధే మయా బాణేన వానర!. 36
అయుధ్య న్ప్రతియుధ్య న్వా యస్మా చ్ఛాఖామృగో హ్యసి,

దుర్లభస్య చ ధర్మస్య జీవితస్య శుభస్యచ. 37

విధిగా నవశ్యము జరగింపవలసినవారము. ఎంతమాత్రము స్వతంత్రులము కాము. కావున మాయిష్టప్రకారము కోపమువచ్చినపుడు శిక్షించుటకుఁగాని దయగలిగిన వదలుటకుఁగాని యవకాశములేదు. 3౬

వీరుఁడవగు వానరోత్తముఁడా! ఇంతవఱకు నీవు వానరుఁడవైనను మనుష్యుల ననుసరించి సంధ్యావందనము రాజ్యపాలనము మొదలగుకర్మఁ ఱుల ననుష్ఠించుచున్నాఁడవు. కావున నీకు మనుష్యులకుఁ బోలె శాస్త్రీయ మయినపద్ధతి నవలంబించి సమాధానముఁ జెప్పినాను. ఇఁక నీవానరత్వము నవలంబించి చెప్పెదను వినుము. యుక్తియుక్తమయిన యీమాటను విందు వేని యాపిమ్మట నాపైన గోపము వహింపవు. 3౭

వానరవీరుఁడా! నీవు నేను మఱుఁగుననుండి నిన్ను వధించినందుకు నన్ను నిందించినానని నాకెంతమాత్రము మనస్తాపముగాని కోపముగానిలేదు.

మనుష్యులు డాఁగియుండిగాని కనఁబడుచుండిగాని వలచేతను బాశ ములచేతను నానావిధకపటోపాయంబుల నడవులనుండి యనేకమృగంబులం బట్టుచున్నారు. 3౮

మాంసార్థులగువారలు అరణ్యంబునందు మృగంబులను భయంబునఁ బరుగెత్తుచున్నవానిఁగాని తమ్ముబాధించువార లెవ్వరును లేరని నిర్భయంబుగా నిలిచియున్నవానిఁగాని యేమఱియున్నవానిఁగాని జాగ్రత్తతో నున్నవానిఁ గాని వదలక వధించుచున్నారు. ఈవిషయంబున నేదోషంబునులేదు.

పరమధార్మికులగు రాజర్షులుగూడ అరణ్యంబున మృగంబులను భక్ష్యం బులనుగాని యభక్ష్యంబులనుగాని వధించుటకై వేఁటాడుచున్నారు కావున నీ వభక్ష్యమృగంబ వని నిన్నువధించుట నింద్యముకాదు. ౪౦

వాలీ! నీవు కోఁతివికావున మృగములలోఁ జేరినవాఁడవు. కాఁబట్టి నీవు నాతో యుద్ధముచేయఁచున్నను సరే లేక యేమఱియున్నను సరే నీవిష యమయి యాలోచింపవలసినదిలేదు. కావున నిన్ను బాణంబున వధించినాను.

వానరోత్తముఁడవగు వాలీ! దుర్లభంబగుధర్మమును జీవనంబును శుభం

రాజానో వానరశ్రేష్ఠ! ప్రదాతారో న సంశయః,
తా న్నహింస్యా న్న చాక్రోశే న్నాప్రియే నాప్రియం వదేత్.
దేవా మానుషరూపేణ చరన్త్యేతే మహీతలే,

త్వం తు ధర్మ మవిజ్ఞాయ కేవలం రోష మాస్థితః. ౨౨
ప్రదూషయసి మాం ధర్మే పితృపై తామహే స్థితమ్,

ఏవ ముక్తస్తు రామేణ వాలీ ప్రవ్యథితో భృశమ్. ౨౩
న దోషం రాఘవే దధ్యౌ ధర్మేఽధిగతనిశ్చయః,

ప్రత్యువాచ తతో రామం ప్రాఞ్జలి ర్వానరేశ్వరః. ౨౪

యత్త్వ మాత్థ నరశ్రేష్ఠ! తదేవం నాత్ర సంశయః,
ప్రతివక్తుం ప్రకృష్టే హి నాపకృష్టస్తు శక్నుయాత్. ౨౫

తత్ర యుక్తం మయా పూర్వం ప్రమాదా దుక్త మప్రియమ్,
తత్రాపి ఖలు మే దోషం కర్తుం నార్హసి రాఘవ. ౨౬

త్వం హి దృష్టార్థత త్త్వజ్ఞ ప్రజానాం చ హితే రతః,
కార్యకారణసిద్ధౌ తే ప్రసన్నా బుద్ధి రవ్యయా. ౨౭

ఱను బ్రజలకు రాజులే కలుగఁ జేయువారలు. ఇందుకు సందేహములేదు. ౪౩

దేవతలే మనుష్యరూపంబు ధరించి భూలోకంబునఁ బుట్టి ధర్మరక్షణార్థమయి యీరాజులయి తిరుగుచున్నారు. కావున రాజులను ఎంతమాత్రము హింసించుటగాని నిందించుటగాని యాక్షేపించుటగాని యప్రియంబులాడుటగాని కారాదు. ౪౩

నీవో ధర్మమెంతమాత్రముఁ దెలియనివాఁడవు, కేవలము కోపమునుమాత్రము నవలంబించి యుండువాఁడవు. కావునఁ దండ్రితాతలనాటనుండి తప్పక వచ్చినధర్మంబునం దిసుమంతేని జవదాఁటక నిలిచియున్న నన్ను అధికముగా దూషించెదవు. అని రాముఁడు వాలితోఁ జెప్పెను. ౪౪

అంత రామునిమాటలు విని వాలి ధర్మస్వరూపమును జక్కఁగా దెలిసినవాఁడై రామునందుఁ దన్ను వధించుట విషయమయి యేవిధమయిన దోషంబును లేదని యెఱుంగుటయెగాక యంతకుమున్ను రామున్ దోషిగాఁదలఁచి నిందించినందుకై యెంతయుం వ్యథఁ జెందెను. ౪౫

అంత వానరరాజు రాముంజూచి చేతులుమోడ్చుకొని యిట్టని విన్నవించెను. ౪౬

సమస్తపురుషులలోను ఉత్తముఁడవయినరామాఁడా! నీ విప్పుడు చెప్పిన విషయంబునందు నీవు చెప్పినదే వాస్తవము. అందుకు సంశయములేదు. నీవు సమస్తపురుషోత్తముఁడవు. సర్వజ్ఞుండవు. నేనో వానరజాతినగుటను అధమాధముఁడను. జ్ఞాన హీనుఁడను. నీవు చెప్పినందుకు బదులు నేనేమి చెప్పఁగలను? ౪౭

నేను మున్ను అయుక్తములును అప్రియములునగు వచనంబులాడి నిన్ను నిందించినాను. అట్లు తెలియకచేసినాను కావున ఆవిషయమయి నాయందు ఏవిధమయిన దోషంబు నుంచక నీవు క్షమింపవలయును. ౪౮

నీవు సమస్తార్థములు తెలిసినవాఁడవు. మహాపండితుఁడవు. ప్రజలకుమేలు గావించుటయందే ఆసక్తిగలవాఁడవు. దండించువిధమును అందుకుఁ

మామప్యగతధర్మాణం వ్యతిక్రాన్తపురస్కృతమ్,
ధర్మసంహితయా వాచా ధర్మజ్ఞ! పరిపాలయ. ౫౦

న త్వాత్తాన మహం శోచే న తారాం నచ బాన్ధవాన్,
యథా పుత్త్రం గుణజ్యేష్ఠ మఙ్గదం కనకాఙ్గదమ్. ౫౧

స మమాదర్శదా ద్దీనో బాల్యా త్ప్రభృతి లాలితః,
తటాక ఇవ పీతామ్బు రుపశోషం గమిష్యతి. ౫౨

బాలశ్చాకృతబుద్ధిశ్చ ఏకపుత్త్రశ్చ మే ప్రియః,
తారేయో రామ! భవతా రక్షణీయో మహాబలః. ౫౩

సుగ్రీవే చాఙ్గదే చైవ విధత్స్వ మతి ముత్తమామ్,
త్వం హి శాస్తా చ గోప్తా చ కార్యాకార్యవిధౌ స్థితః. ౫౪

యా తే నరపతే! వృత్తి ర్భరతే లక్ష్మణే చ యా,
సుగ్రీవే చాఙ్గదే రాజం! స్తాం త్వ మాథాతు మర్హసి. ౫౫

కారణమయిన పాపముయొక్క స్వరూపమును దెలిసికొనుటయందు నీబుద్ధి మిక్కిలియు సామర్థ్యమును ఓపికయుఁ గలది. ౪౯

ధర్మజ్ఞుఁడవగు రాముఁడా! నేను ధర్మంబు వదలినవాఁడను. అట్టిమహా పాపుఁడనగు నన్నును ధర్మిష్ఠంబయిన నీమాటచేత క్షమించినానని చెప్పి కాపాడవలయుఁను. ౫౦

నాకు నేను హంతుఁడ నైతినని నన్నుగుఱించిగాని తారను గుఱించి గాని బంధువులను గుఱించిగాని యంతగా దుఃఖములేదు. అయితే గుణాఢ్యులచే నుత్తముఁడును బంగారు బాహుపురులుధరించి చూపులకు వింతగా నుండువాఁడునగు నాకొడుకు నంగదునిఁ దలంచుకొన్నమాత్రము నాకు మిక్కిలియు దుఃఖమగుచున్నది. ౫౧

పుట్టిననాఁటఁగోలె మిక్కిలియు గారాబముగా నాచేత లాలింపఁబడు చున్నవాఁడు నన్నుఁ జూడక నిమిషమేనియుండఁజాలఁడు. కావున నయ్యం గదుఁడు నేను మృతిఁబొందిన వెనుక నన్నుఁ జూడకుండుటవలన దీనుఁడై నీళ్లింతయుఁ ద్రావఁబడిన పిమ్మట తటాకం బొడిపోవువిధంబునఁ గృశింపఁ గలఁడు. ౫౨

రాముఁడా! తారాపుత్రుఁడయిన యంగదుఁడు పసివాఁడు. ఏమియుఁ దెలియనివాఁడు. నాకుఁ బ్రియుఁడైనఒక్కఁడె కొడుకు. మహాబల శాలి. నీవతనిఁ దయతోఁ గాపాడవలయుఁను. ౫౩

సుగ్రీవునియందును అంగదునియందును సమానమయిన దృష్టికుం చుము. వీరిలోద్దఱిలో నెవ్వరేని మంచిచెడ్డలు చేసినప్పుడు రక్షించువాఁడవును శిక్షించువాఁడవును నీవే కావున ఇద్దఱిని సమానముగాఁ జూచి విచారించు కొనుము. ౫౪

మనుష్యనాథుఁడవగు రాముఁడా! నీకు భరతునియందుఁగాని లక్ష్మణుని యందుఁగాని యేప్రీతియున్నదో అట్టిప్రీతిని నీవు సుగ్రీవునియందును అంగ దునియందును ఉంచవలెను. ౫౫

మద్దోషకృతదోషాం తాం యథా తారాం తపస్వినీమ్,
సుగ్రీవో నావమన్యేత తథాఽవస్థాతు మర్హసి. ౫౬

త్వయా హ్యనుగృహీతేన రాజ్యం శక్యముపాసితుమ్,
త్వద్వశే వర్తమానేన తవ చిత్తానువర్తినా. ౫౭
శక్యం దివం చార్జయితుం వసుధాం చాపి శాసితుమ్,

త్వత్తోఽహం వధ మాకాజ్ఞ్యార్యమాణోఽపి తారయా.
సుగ్రీవేణ సహ భ్రాత్రా ద్వంద్వయుద్ధ ముపాగతః,

ఇత్యుక్త్వా సన్నతో రామం విరరామ హరీశ్వరః. ౫౮

స త మాశ్వాసయ ద్రామో భాలినం వ్యక్తదర్శనమ్,
సామసంపన్నయా వాచా ధర్మతత్త్వార్థయుక్తయా. ౫౯

న సంతాపస్త్వయా కార్య ఏతదర్థం ప్లవఙ్గమ!,

న వయం భవతా చింత్యా నాప్యాత్తా హరిసత్తమ. ౬౦
వయం భవద్విశేషేణ ధర్మతస్తు కృతనిశ్చయాః!,

దండ్యే యగ పాతయే ద్దండం దండ్యో యశ్చాపి దండ్యతే. ౬౧
కార్యకారణసిద్ధార్థా వుభౌ తౌ నావసీదతః,

తార నిర్దోషురాలైనను నేను సుగ్రీవున కపకారము చేయంటవలన నాభార్య కాఁబట్టి తారయం సుగ్రీవున కపకారము చేసినట్లై యగును. కావున సుగ్రీవుఁడు తార నెంతమాత్రమేని యవమానింపకుండునట్లు నీవు చేయవలయును. ౫౬

నీయనుగ్రహమునొంది నీచిత్తము ననువర్తింపుచు నీయాజ్ఞను జవదాఁటకుండువాఁడు. ఈవానరరాజ్యంబుఁ బాలించుటకు సమర్థుఁడగుట మాత్రమే కాదు. భూమండలమంతయుఁ బాలింపఁగలుగును. మఱియం నంతంబునఁ బరమపదంబునుం జెందఁగలఁడు. కాఁబట్టి సుగ్రీవునిపుణ్యమే పుణ్యము.

నాకుమాత్రము ఎట్లయినను నీచేతఁ జావు నొందవలెనని కోరికయుండినది. కావున నన్నుఁ దార యెంతవారించినను నేను నాతమ్ముఁడయిన సుగ్రీవునితో ద్వంద్వయుద్ధము సేయవచ్చినాను. అని వాలి రామునితోఁ జెప్పెను.

వానరేశ్వరుఁడగు వాలి యిట్లు వినయంబున రాముని తో విన్నవించి యంత నూరకుండెను. ౫౯

అంత నారాముఁడు అట్లు మోహంబువదలి స్పష్టమయిన జ్ఞానముతోఁ గూడియంన్న వాలింజూచి ధర్మస్వరూపంబు లేఁటపడునట్లు తిన్ననిమాటల నిట్లని చెప్పెను. ౬౦

వాలీ! ఈయంగదునిఁ గాపాడుటవిషయమయి నీ వెంతమాత్రము పరితాప మించుకోవలదు.

వానరశ్రేష్ఠుఁడవగు వాలీ! మఱుఁగునఁనుండి వధించినామని మమ్ముఁ గుఱించిగాని తమ్ముని భార్యను హరించి మహాపాపము గావించినానే యని నిన్నుఁ గుఱించిగాని నీవు ఎంతమాత్రము చింతనొందవలదు. ఎందువలన ననఁగా నీవుచేసిన పాపమునకు మేము ప్రాయశ్చిత్తరూపమయిన శిక్ష చేసినామని నిస్సంశయముగా నిశ్చయించి యున్నాము. ౬౧

ఏరాజు దండ్యునియందు దండమును ప్రయోగించునో మఱియు నే దండ్యుఁ దండింపఁబడునో వారలిద్దఱును తమతమప్రయోజనము సిద్ధించుట వలన ఎంతమాత్రము పాపము నొందరు. రాజును అపరాధముచేసిన దండ్యునే

తత ద్భవా న్దణ్డసంయోగా దస్తా ద్విగతకల్మషః. ౬౩
గత స్స్వాం ప్రకృతిం ధర్మ్యాం ధర్మదృష్టేన వర్త్మనా,
త్యజ శోకం చ మోహం చ భయం చ హృదయే స్థితమ్. ౬౪
త్వయా విధానం హరిశ్రేష్ఠ! న శక్య మతివర్తితుమ్,

యథా త్వయ్యుజ్జదో నిత్యం వర్తతే వానరేశ్వర!. ౬౫
తథా వర్తేత సుగ్రీవే మయి చాపి న సంశయః,

స తస్య వాక్యం మధురం మహాత్మన
స్సమాహితం ధర్మపథానువర్తినః,
నిశమ్య రామస్య రణావమర్దినో
వచ స్సుయుక్తం నిజగాద వానరః. ౬౬

శరాభితప్తేన విచేతసా మయా
ప్రదూషిత స్త్వం య దజానతా ప్రభో!,
ఇదం మహోత్సాహమభీమవిక్రమ!
ప్రసాదిత స్త్వం క్షమ మే నరేశ్వర!. ౬౭

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఒష్టాదశస్సర్గః.

దండించుటవలన దనధర్మమును నెఱవేర్చినవాఁడై కృతార్థుఁడగును.శిక్షీతుఁడైన దండ్యుఁడును తానుగావించిన యపరాధము రాజువలనం బొందిన దండముచేఁ బరిహృతం బగుటవలనఁ గృతార్థుఁ డగుచున్నాఁడు. ౬౨

నీవు ఇట్లు ధర్మశాస్త్రోక్తప్రకారంబున దండనము ననుభవించినావు కావున నీపాపము నశించి నీవు ఎప్పటియట్లు ధర్మిష్ఠుఁడ వయినావు. ౬౩

వానరోత్తముఁడ వగువాలీ! నీ మనసుననున్న శోకమోహాంబులను భయాంబును వదలుము. వ్యర్థముగా నేల బాధపడెదవు? ప్రారబ్ధకర్మరూపమయిన విధిని నీవతిక్రమింపఁగలవా? ౬౪

వానరనాథుఁడ వగువాలీ! అంగదుఁడు నీయం దిదివఱ కెట్లు తండ్రి యను భక్తిగలిగి యతనియందు నీకుంగల వాత్సల్యాతిశయము ననుభవింపుచు వర్తించుచున్నాఁడో అట్లే యిఁక సుగ్రీవునియందును నాయందును బిత్రృ భక్తిగలిగి మా కతనియందుఁ గల పుత్రవాత్సల్యంబు ననుభవింపుచు సుఖముగా వర్తింపఁగలఁడు. సందేహము లేదు. అని రాముఁడు వాలితోడం జెప్పెను. ౬౫

ఆట్లు మహానుభావుఁడును ధర్మమార్గము నెంతమాత్రమును జవదాఁటని వాఁడును యుద్ధంబునండు శత్రువుల మర్దించువాఁడునగు నారాముఁడుపలికిన మనోహరమయిన సమాధానవాక్యంబు విని యావాలి మిక్కిలి యుక్తముగా నిట్లు బదులుచెప్పెను. ౬౬

మనుష్యనాథుఁడవగు రాముఁడా! నీవు దేవేంద్రసమానుఁడవు. మహాపరాక్రమశాలివి. శిక్షించుటకును మన్నించుటకును సమర్థుండవు. కావున నేను నీబాణముచేతఁ బీడింపఁబడుచుఁ బ్రజ్ఞదప్పి తెలియక నిన్ను మిక్కిలియుం నిందించినా ననునట్టి యానాయపరాధమును నేను ప్రార్థించుచున్నాను కావున ననుగ్రహించి మన్నింపుము. అని వాలి రాముని తోఁ జెప్పెను.

ఇది పదునెనిమిదవసర్గము.

ఏకోనవింశస్సర్గః

స వానరమహారాజ శ్శయాన శ్శరవిక్షతః,
ప్రత్యక్తో హేతుమద్వాక్యై ర్నోత్తరం ప్రత్యపద్యత. ౧

అశ్మభిః ప్రవిభిన్నాఙ్గో పాదపై రాహతో భృశమ్,
రామబాణేన చ క్రాన్తో జీవితా న్తే ముమోహ సః. ౨

తం భార్యా బాణమోక్షేణ రామదత్తేన సంయుగే,
హతం ప్లవగశార్దూలం తారా శుశ్రావ వాలినమ్. 3

సా సపుత్రాఽప్రియం శ్రుత్వా వధం భర్తు స్సుదారుణమ్,
నిష్పపాత భృశం త్రస్తా వివిధా ద్గిరిగహ్వరాత్. ౪

యే త్వఙ్గదపరీవారా వానరా భీమవిక్రమాః,
తే సకార్ముక మాలోక్య రామం త్రస్తాః ప్రదుద్రువుః. ౫

సా దదర్శ తత స్త్రస్తా స్సారీ నాపతతో భృశమ్,
యూథా దివ పరిభ్రష్టా న్మృగా న్నిహతయూథపాన్. ౬

తా నువాచ సమాసాద్య దుఃఖితా స్సుఖితా సతీ,
రామవిత్రాసితాం త్సర్వా ననుబద్ధా నివేషుభిః. ౭

వానరా! రాజసింహస్య యస్య యూయం పురస్సరాః,
తం విహాయ సుసంత్రస్తాః కస్మా ద్ధావథ దుర్గతాః. ౮

పందొమ్మిదవ సర్గము

రామబాణపీడితుఁడై నేలంబడియున్న యవ్వానరరాజు వాలి రాముఁడు చెప్పిన యుక్తియుక్తంబగు ప్రత్యుత్తరమును విని "నన్ను క్షమింపు" మని మాత్రమే చెప్పి యంత నేమియుఁ జెప్పక యూరకుండెను. ౧

మున్ను సుగ్రీవునిచే బాలను వృక్షంబులను మిక్కిలియుఁ నొప్పింపఁ బడియున్నవాఁడు ఇప్పుడు రామబాణంబుచేతను బాధింపఁబడుచున్నవాఁడు కావున నావాలి ప్రాణాంతసమయంబున మూర్ఛనొందెను. ౨

అంత నట్లు యుద్ధంబున రామప్రయుక్తమయిన బాణముచేత వానరోత్తముఁడగు వాలి వధింపఁబడెనని యతనిభార్య యయిన తార వినెను. ౩

తార అప్రియంబును మహాభయంకరంబునగు రాముఁడు తనపెనిమిటిని వధించినాఁడన్నమాటను విని పరమదుఃఖితయయి నానావిధంబులగు సన్నివేశంబులతో నొప్పుచున్న పర్వతగుహారూపమయిన కిష్కింధకుండి పుత్రసహితంబుగా వెడలివచ్చెను. ౪

అంగదుని యనుచరులయిన మహాపరాక్రమశాలులగు వానరులందఱు అట్టివాలినే యొక్కబాణంబున వధించిపుచ్చిన ధనుర్ధరుఁడగు రాముంజూచి నంతనే వెనుకకుఁ బాఱిపోయిరి. ౫

యూథపతి వధింపఁబడుటవలన భయంబున యూథంబునుండి చెల్లాచెదరైపఱచు మృగంబులుంబోలె వాలి నిహతుఁడగుటను భయంబునం బరుగెత్తి వచ్చుచున్న యవ్వానరవీరులను తార మార్గంబునం జూచెను. ౬

అట్లు దుఃఖితులయి రామునకు భయపడి రామప్రయుక్తంబులగు బాణంబులు వెనువెంటం దగులుచున్నచో యనక మహాభయంబుతో మహావేగంబునఁ బరుగెత్తి వచ్చుచున్న యవ్వానరులంజూచి తార పరమదుఃఖితురాలై యిట్టని చెప్పెను. ౭

వానరులారా! తమ్ముఁడగు సుగ్రీవుఁడు అన్నను వాలిని రాజ్యమునిమిత్తమయి రామునిచే బహుదూరము బాఱునట్టి భయంకరంబులయిన బాణంబుల

రాజ్యహేతోస్స చేదభ్రితా భ్రాత్రా రాద్రేణ పాతితః,
రామేణ ప్రహితై రాద్రి శృఙ్గై ర్దూరపాతిభిః. ౯

కపిపత్న్యశ్చ వచ శ్రుత్వా కపయః కామరూపిణః,
ప్రాప్తకాల మవిక్లిష్ట మూచు ర్వచన మఙ్గనామ్. ౧౦

జీవపుత్రే! నివర్తస్వ పుత్రం రక్షస్వ చాఙ్గదమ్,
అన్తకో రూషరూపేణ హత్వా నయతి వాలినమ్. ౧౧

ఉత్పాట్య వృక్షాం స్తనూవిధ్య విపులా శ్చ శిలా స్తథా,
వాలీ వజ్రసమై ర్బాణై రామేణ వినిపాతితః. ౧౨

అభిద్రుతమిదం సర్వం విద్రుతం ప్రసృతం బలమ్,
అస్మిన్ ప్లవగశార్దూలే హతే శక్రసమప్రభే. ౧౩

గచ్ఛన్తాం నగరద్వార మఙ్గద శ్చాభిషిచ్యతామ్.
పదస్థం వాలినః పుత్రం భజిష్యన్తి ప్లవఙ్గమాః. ౧౪

అథవాఽనుచితం స్థాన మిహ తే రుచిరాననే!,
ఆవిశన్తి హి దుర్గాణి క్షిప్ర మన్యాని వానరాః. ౧౫

అభార్యా శ్చ సభార్యా శ్చ సన్తస్త్రిత్ర వనచారిణః,
లుబ్ధేభ్యో విప్రయుక్తేభ్య స్తేభ్యో న స్తుములం భయమ్. ౧౬

చేతఁ జంపించినట్లయితే మీకేమిభయము? ఇట్లు మీరలు ఎవనియనుచరులో ఆరాజశ్రేష్ఠుండగు వాలినిం వదలి యగతికులయ పరమభీతులయి యేల పరుగెత్తివచ్చుచున్నారు? అని తార వానరులతోఁ జెప్పెను. ౯

ఇచ్చకు వచ్చినరూపము దాల్పఁజాలినట్టి యవ్వానరులు వాలిభార్య యగు తార చెప్పిన మాటను విని యాతారంజూచి యాకాలమునందుఁ జెప్పవలసిన యుక్తియుక్తమయిన మాటం జెప్పిరి. ౧౦

తారా! నీకొడుకు బ్రతికియున్నాఁడు. కావున నీవు మరలిపొమ్ము నీ కొడుకును అంగదునిఁ గాపాడుకొనుము. ఇప్పుడు మృత్యువె రామరూపం బున వచ్చి వాలినివధించి పరలోకమునకుఁ గొనిపోవు చున్నాఁడు. ౧౧

రాముండు వాలిప్రయోగించిన వృక్షంబులను బెద్దరాళ్లను గొట్టివేసి వజ్రసమానఁబులగు బాణంబులచే వాలిని వధించెను. ౧౨

అట్టిదేవేంద్రతుల్యుండగు వానరోత్తముండు వాలి హతుండగుటవలన మున్ను కిష్కింధనుండి వెడలిన యాసైన్యంబంతయుం భయంబునం జెల్లాచెదరై మఱలఁ గిష్కింధమొగముగాఁ బరుగెత్తుచున్నది. ౧౩

పట్టణంబు వాకిలితలుపులువేసి జాగ్రత్తగాఁ గాచియుండవలెను; అంగదునకుఁ బట్టాభిషేకము చేయుము. వాలిపుత్రుఁ డంగదుఁడు రాజ్యాధికారంబు వహింప నతనినే వానరులందఱు గొలిచియుండఁగలరు. ౧౪

సుందర మయిన ముఖముగలతారా! మేముచెప్పినట్లు చేయవేని యీకిష్కింధలో నుండుటయే నీకు యుక్తముకాదు. ఎందువలన ననఁగా మనశత్రువులయిన వానరులు శీఘ్రముగా మనివాసస్థానములు దక్కి నిజరములయిన కిష్కింధయండలి దుష్ప్రవేశస్థానముల నన్నింటిని ఆక్రమించి వేయుందురు. ౧౫

ఆట్లాక్రమించుటవలన నేమి భయమనఁగా ఈ కిష్కింధయందు భార్యలేనివారలను భార్యగలవారలును వానరులు పెక్కండ్రు వాలిచేఁ దఱుమఁగొట్టఁబడినవారలున్నారు. అట్టిపెద్దకాలము భార్యా విరహమం

అల్పాన్తరగతానాం తు శ్రుత్వా వచన మజ్ఞనా,
ఆత్మనః ప్రతిరూపం సా బభాషే చారుహాసినీ. ౧౬

పుత్రేణ మమ కిం కార్యం కిం రాజ్యేన కి మాత్మనా,
కపిసింహే మహాభాగే తస్మి న్భర్తరి నశ్యతి. ౧౭

పాదమూలం గమిష్యామి తస్యైవాహం మహాత్మనః,
యోఽసౌ రామప్రయుక్తేన శరేణ వినిపాతితః. ౧౮

ఏవ ముక్త్వా ప్రదుద్రావ రుదన్తీ శోకకర్శితా,
శిర శ్చోరశ్చ బాహుభ్యాం దుఃఖేన సమభిఘ్నతీ. ౧౯

ఆవ్రజన్తీ దదర్శాథ పతిం నిపతితం భువి,
హన్తారం దానవేన్ద్రాణాం సమరే ష్వనివర్తినామ్. ౨౧

క్షేప్తారం పర్వతేన్ద్రాణాం వజ్రాణా మివ వాసవమ్,
మహావాతసమావిష్టం మహామేఘాఘనిస్వనమ్. ౨౧

శక్రతుల్యపరాక్రాన్తం వృష్ట్వే వోపరతం ఘనమ్,
నర్దన్తం నర్దతాం భీమం శూరం శూరేణ పాతితమ్. ౨౨

శార్దూలేనామిషస్యార్థే మృగరాజం యథా హతమ్,
అర్చితం సర్వలోకస్య సపతాకం సవేదికమ్. ౨౪

నాగహేతోర్ యథా సుపర్ణేన చైత్య మున్మథితం యథా,

నొందినవారలును లుబ్ధులునగు సుగ్రీవాదిజ్ఞాతులవలన మనకు ఎల్లప్పుడును భయము కలుగుచునేయుండును. అని వానరులు తారతోఁ జెప్పినారు. ౧౬

తక్కువతరగతిఁజేరిన స్వల్పబుద్ధులగు నన్వానరులు పలికినమాటనువిని సుందరమయిన చిఱునవ్వు గలయాతార మహాబుద్ధిమంతురాలయిన తనకను రూపమగునట్లు వచించెను. ౧౭

వానరోత్తముఁడును మహానుభావుఁడునగునట్టి పెనిమిటియే పోవుచుండఁగా నిఁక నీకొడుకుచేతను ఈరాజ్యముచేతను ఈశరీరముచేతను నాకేమి ప్రయోజనమున్నది? ౧౮

నేను శ్రీరామప్రయుక్తంబగు బాణంబుచేఁ బడిన మహానుభావుఁడగు నవ్వాలి పాదములయొద్దకె పోయెదను. అని తార వానరులతోఁ జెప్పెను. ౧౯

అంత నాతార యవ్విధంబునంజెప్పి పరమదుఃఖితయయి రోదనంబు సేయుచు శిరస్సున మొత్తుకొనుచు వేగంబునం బోయెను.

అంత నాతార అట్లు సమీపంబునకుఁబోయి ఎట్టియందంబునందేని వెనుదీయని మహాశూరులగు మాయావి మొదలగు రాక్షసశ్రేష్ఠులను వధించినవాఁడును, యందంబున నింద్రుఁడు వజ్రాయుధమును బ్రయోగించులాగున గొప్పగొప్ప పర్వతంబులను విసరివైచువాఁడును మహావాయువు లనేకములొకటిగాఁ జేరినచో వానికన్నిటికిని ఎంతవేగముండునో అంతటి మహావేగంబు గలవాఁడును మహామేఘంబులసమూహంబులకుంగల మహాధ్వనిగలవాఁడును దేవేంద్రునకుంబోలెఁ బరాక్రమంబు గలవాఁడును గర్జించువారి మధ్యను అందఱికన్నను భయంకరంబుగా గర్జించువాఁడును నేలంగూలియుండుటచే వర్షించివర్షించి యంపరమించిన మేఘంబువలె శాంతుఁడై యున్నవాఁడును శూరుండును ధర్మము నిమిత్తమై శూరుండగు రామునిచే వధింపఁబడినవాఁడును గావున మాంసమునిమిత్తమయి మహాపరాక్రమవంతమగు సింహముచే నిహతమయిన సింహముంబోలె నున్నవాఁడును కీర్తియు బలంబును బరాక్రమంబును శౌర్యమును గలవాఁడయి దమ్ముని భార్యం జేపట్టిన

అవష్టభ్యచ తిష్ఠన్తం దదర్శ ధనురుత్తమమ్. ౨౫
రామం రామానుజం చైవ భర్తుశ్చ వానుజం శుభా,

తా వతీత్య సమాసాద్య భర్తారం నిహతం రణే. ౨౬
సమీక్ష్య వ్యథితా భూమౌ సంభ్రాన్తా నిపపాత హ,

సుత్రేవ పున రుత్థాయ ఆర్యపుత్రేతి శోచతి. ౨౭

రురోద సా పతిం దృష్ట్వా సందితం మృత్యుదామభిః,

తా మవేక్ష్య తు సుగ్రీవగ క్రోశన్తీం కురరీ మివ. ౨౮
విషాద మగమత్కష్టం దృష్ట్వా చాజ్గద మాగతమ్.

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఏకోనవింశస్సర్గః.

వింశస్సర్గః.

రామచాపవిసృష్టేన శరేణాన్తకరేణ తమ్,
దృష్ట్వా వినిహతం భూమౌ తారా తారాధిపాననా. ౧

దోషంబునకై రామునిచే నివాతుండగుటంజేసి సమస్తలోకపూజితంబయి ధ్వజాలంకృతంబయి వేదికతో నొప్పుచున్నను అందు సర్పంబు దాగియుండుటవలన సర్పము నిమిత్తమయి గరుత్మంతునిచేఁ బెల్లగింపఁబడిన చైత్య వృక్షంబుపగిది నున్నవాఁడునగు నేలంబడియున్న తనపెనిమిటిని వాలించూచెను. ౮౫

ఆతార మఱియు ధనుస్సును దృఢంబుగానూని నిలుచున్నట్టిరాముని రామానుజుండగు లక్ష్మణునిఁదన పెనిమిటియందు దోషంబుండుటచేతనె వధించినాఁడు కాఁబట్టి రామునియందును అతని తమ్మునియంచును దనపెనిమిటిచే తప్పి ఆగుటవలనను సుగ్రీవునియం దేతప్పును లేకపోవుటవలనను సుగ్రీవునందును ఎంతమాత్రము ద్వేషబుద్ధిగలది కాదయ్యె. ౮౬

అంత నాతార రామలక్ష్మణులను సుగ్రీవుని దాఁటిపోయి యుద్ధంబున నివాతుఁడైపడియున్న తనభర్తను డగ్గఱి యతనిఁ జక్కఁగాఁజూచి యతనికిఁ దనరాక తెలియనందున హతుఁడయ్యెనని పరమదుఃఖితయయి మూర్ఛిల నేలంబడెను. ౮౭

ఆంత నాతార నిదురించి మేలుకొనినట్లు లేచి పెనిమిటిం బేర్కొని రోదనంబుసేసెను. ౮౮

అట్లు ఆసన్నమరణుండై పడియున్న పెనిమిటింజూచి తార దుఃఖంబున విలపించెను.

అట్లు గోరువంకపిట్టవలె విలపించుచున్న తారను అచటికివచ్చి దీనుండైయున్న యంగదునిం జూడఁగానే సుగ్రీవునకును మిక్కిలిదుఃఖము గలిగెను. ౯౯

ఇది పందొమ్మిదవసర్గము.

ఇరువదవసర్గము

చండురుంబోలు మొగంబుగల యాతార ప్రాణనాశంబుగలిగించునట్టి రామబాణమునఁ గొట్టఁబడి నేలంబడియున్న తనభర్తను వాలిఁజూచి దగ్గఱకుఁబోయి యతని గవుఁగిలించుకొనెను. ౧

సా సమాసాద్య భర్తారం పర్యష్వజత భామినీ,
ఇషుణాఽభిహతం దృష్ట్వా వాలినం కుఞ్జరోపమమ్. ౨
వానరేన్ద్రం మహేన్ద్రాభంశోకసంతప్తమానసా,
తారా తరుమివోన్మూలం పర్యదేవయ దాతురా. ౩
రణే దారుణ విక్రాన్త! ప్రవీర! ప్లవతాం వర!,
కిం దీనా మపురోభాగా మద్య త్వం నాభిభాషసే. ౪

ఉత్తిష్ఠ హరిశార్దూల! భజస్వ శయనోత్తమమ్,
నైవంవిధాశ్శేరతే హి భూమౌ నృపతిసత్తమాః. ౫

అతీవ ఖలు తే కాన్తా వసుధా వసుధాధిప!,
గతాసురపి యాం గాఢం రాశ్లిష్య నిషేవసే, ౬

వ్యక్త మన్యా త్వయా వీర! ధర్మత స్సంప్రవర్తితా,
కిష్కిన్ధైవ పురీ రమ్యా స్వర్గమార్గే వినిర్మితా. ౭

యా న్యస్తాభి స్త్వయా సార్ధం వనేషు మధుగన్ధిషు,
విహృతాని త్వయా కాలే తేషా ముపరమగ్గకృతః. ౮

నిరానన్దా నిరాశాఽహం నిమగ్నా శోకసాగరే,
త్వయి పఞ్చత్వ మాపన్నే మహాయూథపయూథపే. ౯

హృదయం సుస్థిరం మహ్యం దృష్ట్వా వినిహతం పతిమ్,

మదపుటేనుఁగువంటివాఁడును దేవేంద్రసమానుండునగు వాలియొక్క బాణంబుచే నిహతుఁడై ఛిన్నమూలం బగు వృక్షంబుపగిది నేలం గూలి యుండుటనుజూచి తార పరమదుఃఖితురాలై యిట్లు విలపించెను. ౩,3

యుద్ధమునందు భయంకరమయిన పరాక్రమము గలవాఁడా! వీరో త్తముఁడా! వానరశ్రేష్ఠుఁడా! ఏయపరాధము నెఱుంగనిదానను. దుఃఖితు రాలనగు నాతో నిప్పుడేల మాటలాడకున్నావు? ౪

వానరోత్తముఁడా! నీయట్టియుత్తములగు రాజులు నేలపైఁబడరు కాఁబట్టి నీవిట్లు నేలపైఁబరుండుట యుక్తముగాదు. లేచి యుత్తమమయిన శయనమునపైఁ బరుండుము. ౫

భూనాథుఁడా! నీవు మృతుండవయ్యును నన్నుఁగూడ వదలి యీ భూమినే సమస్తావయవంబులనుం గవుఁగిలించుకొనియున్నావు. కాఁబట్టి నీకు నాకన్నను భూమియే మిక్కిలియుఁ బ్రియంరాలు. ౬

వీరుఁడా! పరమధార్మికుఁడవు కావున నీధర్మమహిమవలన స్వర్గము నకుఁ బోవుమార్గమునందు ఈ కిష్కింధవంటి మఱియొకరమణీయమయిన పట్టణమును నిర్మించుకొని యున్నట్లు స్పష్టముగాఁ దెలియ వచ్చుచున్నది. లేనియెడ నీవిట్టికిష్కింధను విడువవు. ౭

నీవు అయ్యోకాలములయందు మమ్ముఁగూడి మధుపూర్ణంబులగు వనం బులందుఁ గావించుచుండిన విహారములన్నియుం నిప్పుడు తుదముట్టునట్లు చేసి నావు. ౮

గొప్పగొప్ప వానరయూథములకందఱికిను నాథుఁడవు నీవు మర ణంబునొందినావు కావున నే నిప్పు డెంతమాత్రము సంతోషము లేనిదాన నగుటయేగాక యిఁకముందును సంతోషము గలుగవచ్చునను నాశయం లేని దానినై దుఃఖసముద్రంబున మునింగినాను. ౯

నీవు హతుఁడవై నేలం గూలియుండుటను జూచియుం దుఃఖాతి

యన్నశోకాభిసంతప్తం స్ఫుటతేఽద్య సహస్రధా. ౧౦

సుగ్రీవస్య త్వయా భార్యా హృతా సచ వివాసితః,
యత్తు తస్య త్వయా వ్యష్టిః ప్రాప్తేయం ప్లవగాధిప! ౧౧
నిశ్శ్రేయసపరా మోహా త్త్వయా చాహం విగర్హితా,
యైషాఽబ్రువం హితం వాక్యం వానరేన్ద్ర! హితైషిణీ. ౧౨
రూపయౌవనదృప్తానాం దక్షిణానాంచ మానద!,
నూన మప్సరసా మార్య! చిత్తాని ప్రమథిష్యసి. ౧౩

కాలో నిస్సంశయో నూనం జీవితాన్తకర స్తవ,
బలాద్యేనావపన్నోఽసి సుగ్రీవస్యావశో వశమ్. ౧౪

వైధవ్యం శోకసంతాపం కృపణం కృపణా సతీ,
అదుఃఖోపచితా పూర్వం వర్తయిష్యామ్యనాథవత్. ౧౫

లాలిత శ్చాసి దోవీర సుకుమార సుఖోచితః,
వర్తన్యతే కా మవస్థాం మే పితృవ్యే క్రోధమూర్ఛితే!. ౧౬

కురుష్వ పితరం పుత్ర! సుదృష్టం ధర్మవత్సలమ్,
దుర్లభం దర్శనం వత్స! తవ తస్య భవిష్యతి. ౧౭

యంబున వేయిపటీయలుగాఁబగులకున్నది గావున నాగుండెకాయ మిక్కిలియం
దృఢమయినదని చెప్పవలెను. ౧౦

వానరరాజా! నీవు సుగ్రీవునిభార్యను హరించి క్రియకని దటుమఁ
గొట్టినావే; దానిఫలమే నీకిప్పుడు సంభవించినది కాని వేఱుగాదు. ౧౧

వానరరాజవగు వాలీ! నేను నీమేలుగోరి నీకు హితముఁ జెప్పినప్పుడు
నీచేతములనే ఘోరచున్నత్నుఁగూడ నీ వజ్ఞానంబున నిందించినావు. ౧౨

మాకందఱికు మానముగలిగించునట్టి (శత్రువులగర్వమ్ము నణఁచునట్ట)
పూజనీయుండవైనవాలీ! ఇంక నీవు స్వర్గంబున రూపయౌవన సంపన్నలు
మన్మథతంత్రంబులం జతురలునగు నచ్చరమిన్నల మనంబుల న్వశీకరింపఁ
గలవు. ఇది నిశ్చయము. ౧౩

నిన్ను స్వాధీనతఁ దప్పువట్లుచేసి బూతాకారంబునం జిక్కునట్లు
గావించినది నీ ప్రాణంబులు గొనుటకై వచ్చిన నీమృత్యువేగాని వేఱుగాదు.
ఈవిషయమందు సందేహములేదు. ౧౪

నేను ఇదివఱకు ఎంతమాత్రము దుఃఖముగాని దారిద్ర్యముగాని
యెఱుఁగకుండి యిఁక ననాథనై వైధవ్యమును 4 దారిద్ర్యమునుబొంది
దుఃఖింపు చుండఁగలను. ౧౫

మిక్కిలియం ప్రేమముచే లాలింపబడుచుండినవాఁడును వీరుండును
సుకుమారుండును గష్టపడఁ జాలనివాఁడును సుఖముగా నుండఁదగినవాఁడు
నగు నంగదుఁడు నీవు మృతిఁబొందినవెనుక నిఁక బితతండ్రి కోపము
నొందినప్పుడు ఎట్లు జీవించియుండఁగలఁడు? ౧౬

కొడుకా! పరమ ధార్మికుఁడయిన మీతాతయను ఇప్పుడె చక్కఁగాఁ
జూచుకొనుము. ఇఁకమీఁద నీ కతనిఁజూడ నలవిగాదు. (సర్గద్వితీ
యశ్లోక పూర్వార్ధమయిన "సా సమాసాద్య భర్తారం పర్యష్వజత భామినీ"
అనునది "దుర్లభం దర్శనం వత్స తస్య భవిష్యతి" అనుదాని యనంతర
మున్నట్లు కొందఱు వ్యాఖ్యానము చేసియున్నారు.) ౧౭

సమాశ్వాసయ పుత్రం త్వం సందేశం సందిశస్వ చ,
మార్గిష్ణు ర్నైనం సమాఘ్రాయ ప్రవాసం ప్రస్థితో హ్యసి. ౧౮

రామేణ హి మహత్కర్మ కృతం జ్ఞాత్వా మభినిఘ్నతా,
ఆనృణ్యం చ గతం తస్య సుగ్రీవస్య ప్రతిశ్రవే. ౧౯

స కామో భవ సుగ్రీవ! రుమాం త్వం ప్రతిపద్యస్వే,
భుఙ్క్ష్వ రాజ్య మనుద్విగ్న శ్శస్తో భ్రాతా రిపు స్తవ. ౨౦

కిం మా మేవం విలపతీం ప్రేక్ష్యా త్వం నాభిభాషసే,
ఇమాగ పశ్య వరాబహ్వీ ర్భార్యాస్తే వానరేశ్వర!. ౨౧

తస్యా విలపితం శ్రుత్వా వానర్య స్సర్వత శ్చ తాః,
పరిగృహ్యోజ్జగదం దీనం దుఃఖార్తాః పరిచుక్రుశుః. ౨౨

కి మజ్జదం సాజ్జదవీరబాహో!
విహాయ యాస్యద్య చిరప్రవాసమ్,
న యుక్తమేవంగుణసన్నికృష్టం
విహాయపుత్రం ప్రియపుత్ర! గన్తుమ్. ౨౩
కి మప్రియం తే ప్రియ! చారువేష!
మయా కృతం నాథ! సుతేన వా తే,
సహాజ్జదాం మాం ప్రవిహాయ వీర!
య త్ప్రస్థితో దీర్ఘ మితగ ప్రవాసమ్. ౨౪
య దద్యప్రియం కించి దసంప్రధార్య
కృతం మయా స్యా త్తవ దీర్ఘ బాహో!,

నీవు చాల దూరదేశమునకుఁ బ్రయాణమయినావు. కావున నీకొడుకు నంగదు నాశ్వాసించి యతని శిరంబుమూర్కొని యతనికి సమాచారముఁ జెప్పిపొమ్ము.

రాముఁడు నిన్ను వధించుటచేత గొప్పకార్యము గావించినవాఁడై నాఁడు. సుగ్రీవున కతఁడు చేసిన ప్రతిజ్ఞావిషయమయిన ఋణమును దీర్చు కొన్నవాఁడు నయ్యెను.

సుగ్రీవుఁడా! నీకత్రువయిన నీయన్న వాలి వధింపఁబడెను గావున నిఁక నీకోర్కుల నీడేఱ్చుకొమ్ము. నీభార్యను రుమను బొంది సుఖముగా దిగులులేక రాజ్యము ననుభవింపుము

వానరనాథుఁడా! నేనింతదూరము విలపించుచున్నను నామోఁద గొంచెమైనను ప్రేమతో మాటలాడవేమి? సౌందర్యవతులయిన నీపెక్కండ్ర భార్యలనైనను జూడుము.

ఆతార యట్లు విలపించుటనువిని వాలిభార్యలయిన వానరస్త్రీలందఱుం జేరి పరమదుఃఖితులయి దీనుండగునంగదుం గవుఁగిలించుకొని రోదనంబు చేసిరి.

బాహుపురులచే నలంకరింపఁబడిన వీర్యవంతములయిన బాహువులు గలవాఁడా! నీకొడుకు నంగదుని వదలి యొందువలన నిస్పృడు చిరకాలము దూరదేశమున నుండఁబోవుచున్నావు? నీవు కొడుకునందు మిక్కిలియుఁ ప్రేమగలవాఁడవు. నీవిట్లు కొడుకును వదలిపోవుట యుక్తముగాదు.

ప్రియుఁడా! సుందరమయిన వేషముగలవాఁడా! నాథుఁడా! నాయందును అంగదుని యందును అంతటియధికమయిన ప్రేమగలనీవు ఇప్పుడు నన్నును అంగదుని విడిచి బహుదూరదేశముపోవుటకుఁ బయనమయి యున్నావే; నేను గాని నీకుమారుఁ డంగదుఁడుగాని యంతటితప్పు నీకేమి గావించినాము?

దీర్ఘములయిన బాహువులు గల్గి మహాపరాక్రమశాలి వైన వానర రాజా! నేను నాకుదెలియక యేమేని నీకప్రియము చేసియున్నయెడ నే

తమస్వ మే త ద్ధరివంశనాథ!
'ప్రజామి మూర్ధ్నా తవ వీర! పాదౌ. అశ
తథా తు కారా కరుణం రుదన్తీ
భర్తు స్సమీపే సహ వానరీభిః,
వ్యవస్థిత ప్రాయ ముపోపవేష్టు
మనిన్దితవర్ణా భువి యత్ర వాలీ. అఒ

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే వింశస్సర్గః.

ఏకవింశస్సర్గః

తతో నిపతితాం తారాం చ్యుతాం తారామివామ్బరాత్,
శనై రాశ్వాసయామాస హనూమాన్హరియూథపః. ౧

గుణదోషకృతం జన్తు స్స్వకర్మఫలహేతుకమ్,
అవ్యగ్ర స్తదవాప్నోతి సర్వం ప్రేత్య శుభాశుభమ్. ౨

శోచ్యా శోచసి కం శోచ్యం దీనం దీనానుకమ్పసే,
కస్య ణో వానుశోచ్యోఽస్తి దేహేఽస్మిన్బుద్బుదోపమే. 3

నిప్పుడు శిరస్సుచే నీపాదములకు మ్రొక్కుచున్నాను గావున నీవు దయచేసి నాతప్పును క్షమింపవలెను. అని తార విలపించెను. ౫౫

సౌందర్యవతియగు నాతార చూపరులకు దుఃఖము గలుగునట్లు వానర స్త్రీలతోఁ గూడఁ బెనిమిటి సమీపమున రోదనంబు సేయించుచే యండి భర్తయగు వాలిప్రక్కన తానును మరణపర్యంతంబు శుద్ధోపవాసవ్రతంబుండి మృతిఁబొందవలెనని నిశ్చయించుకొనెను. ౫౬

ఇది యిరువదవసర్గము.

ఇరువదియొకటవ సర్గము

అంత వానరశ్రేష్ఠుండగు హనుమంతుఁడు వాలిసమీపంబున నేలంబడి యుండుటచేత నాకాశంబునుండి భూమిఁబడిన నక్షత్రమువలె నొప్పుచున్న తారనుతిన్నగా యుక్తియుక్తంబులగు మాటలచే నాశ్వాసించెను. ౧

సమస్తప్రాణులును వారువారుచేసిన మంచి చెడ్డలఫలముఁజేఁగలిగిన సుఖ దుఃఖములను బరలోకంబునఁ దప్పక యనుభవింపవలెనుగాని యొకరుచేసినది యొకరికిరాదు కావున ఒకరినిగుఱించి యొకరు దుఃఖింపవలసినదిలేదు. ౨

నీవుచేసిన కర్మముయొక్క శుభాశుభఫలము నీవే యనుభవింప వలసిన దానవు కావున నిన్నుఁ జూచియే యెవ్వరేనిదుఃఖము నొందవలసియుండ్నది. అందువలన నీవేదీనురాలవు నితరులకుఁ గరుణింపఁదగినదానవు నగుచున్నావు. అట్లుండఁగా నీవు మఱియొక శోచనీయునిఁజూచి దుఃఖించుటయుం దీనునిఁ గరుణించుటయుం యుక్తముగాదు. తాము స్వస్థులై సంపన్నులయి శోచనీయులఁ దీనులు గాకున్నవారలుగదా ఇతరులనుజూచి దుఃఖించి కరుణింపవలయుంను. మఱియుం ఈదేహము నీటిబుగ్గవంటిది. అందఱిదేహమును అట్టిదే కావున ఈదేహము నిమిత్తమయి ఒకరినిగుఱించి యొకరుదుఃఖించుట వెఱ్ఱితనము. దుఃఖించువారిదేహమును క్షణభంగురమేకదా! ౩

అఙ్గదస్తు కుమారోఽయం ద్రష్టవ్యో జీవపుత్త్రయా,
ఆయత్యాం చ విధేయాని సమర్థాన్యస్య చిన్తయ. ౪

జానా స్యనియతామేవం భూతానా మాగతిం గతిమ్,
తస్మా చ్ఛుభం హి కర్తవ్యం పణ్డితే నైహ లౌకికమ్. ౫

యస్మి న్హరిసహస్రాణి ప్రయుతాన్యర్బుదాని చ,
వర్తయన్తి కృతాంశాని సోఽయం దిష్టాన్త మాగతః. ౬

య దయం న్యాయదృష్టార్థ స్సామదానక్షమాపరః,
గతో ధర్మజితాం భూమిం నైనం శోచితు మర్హసి. ౭

సర్వే హి హరిశార్దూలాగ పుత్త్ర శ్చాయం తవాఙ్గదః,
ఇదం హర్యృక్షరాజ్యం చ త్వత్సనాథ మనిన్దితే!. ౮

తా విమా శోకసంతాపా శనైః ప్రేరయ భామిని!,
త్వయా పరిగృహీతోఽయ మఙ్గద శ్శాస్తు మేదినీమ్. ౯

సన్తతి శ్చ యథా దృష్టా కృత్యం య చ్చాపి సాంప్రతమ్,
రాజ్ఞ స్తత్క్రియతాం సర్వ మేష కాలస్య నిశ్చయః. ౧౦

నీకుఁ బుత్త్రుఁడున్నాఁడు. కొడుకులు లేనివారలు భర్తతో సహగమనము చేయవలెనుగాని కొడుకులుగల స్త్రీలు సహగమనము సేయరాదు. నీవు నీకొడుకు అంగదునియొక్క యోగక్షేమమును జూచుకొనుచు నతనికి మఁదు హితములయినవి ఏవేవిచేయవలయునో వానిని జక్కఁగా నాలోచింపవలెను.

పండితురాలవగు తారా! పృథివ్యాదిపంచమహాభూతములయొక్క రాకపోకలు స్థిరములుకావు. కావున నశుభకరమగు రోదనము మాని పరలోకమునందు శుభమగు ప్రేతకృత్యములు జేయవలయును. ౫

ఎవ్వఁడు సంఖ్య కతిక్రమించిన వానరకోటులకు వారివారికిఁ దగునట్లు విభజించి జీవనము గలిగించుచుండెనో అట్టి మహాత్ముండు వాలి యివ్వఁడు కాలధర్మమునొందెను. పెక్కుండ్రను బోషింపుచుండి యాపద మనుభవింపఁ బరలోకగతుండయిన వానివిషయమయి దుఃఖించుట యుక్తముగాదు. ౬

ఈవాలి సమస్తశాస్త్రంబులఁ జదివి తత్త్వం బెఱిఁగి దుఃఖితుల నూఱడించుచు యాచనులకుఁ గోరినవాని నొసంగుచు నపరాధులను దయచే క్షమించుచు ధర్మిష్ఠుఁడై యుండి ధర్మమును స్వాధీనమఁ జేసికొన్నపుణ్యాత్ములుండు నుత్తమలోకంబు నొందెను గావున నీకనిఁ గుఱించి దుఃఖించుట యుచితము గాదు. ౭

నిందింపఁదగని యుత్తమగుణంబులుగలతారా! ఈ సమస్త వానరవీరులకును నీపుత్త్రుఁ డంగదునకును ఈవానరభల్లూక రాజ్యంబునకును నీవే నాథురాలవు. ౮

తారా! వాలినివధించిన యీరామలక్ష్మణులను అంగదుని ప్రోత్సాహపఱుపుము. (ఈదుఃఖమును సంతాపమును దిన్నగా వదలుము.) నీసాహాయ్యమున నంగదుఁడు రాజ్యభారము వహించుఁగాక. ౯

సంతానము గలిగినందుకు ఏదిప్రయోజనమో ప్రకృతమందు ఏది చేయవలయునో అట్టియూర్ధ్వదైహికక్రియను అంగదునిచే వాలికిఁ జేయింపుము. ఈకాలమున నిదియే చేయవలయును. ౧౦

సంస్కారోత్తర హరిరాజ శ్చ అఙ్గదశ్చాభిషిచ్యతామ్,
సింహాసనగతం పుత్త్రం పశ్యన్తీ శాన్తి మేష్యసి. ౧౧

సా తస్య వచనం శ్రుత్వా భర్తుర్వ్యసనపీడితా,
అబ్రవీ దుత్తరం తారా హనూమన్త మవస్థితమ్. ౧౨

అఙ్గదప్రతిరూపాణాం పుత్త్రాణా మేకత శ్శతమ్,
హతస్యాప్యస్య వీరస్య గాత్రసంశ్లేషణం వరమ్. ౧౩

న చాహం హరిరాజస్య ప్రభవామ్యఙ్గదస్య వా,
పితృవ్యస్తస్య మగ్రీవ స్సర్వకార్యే ష్వనన్తరః. ౧౪

న హ్యేషా బుద్ధి రాస్థేయా హనూమ! న్నఙ్గదం ప్రతి,
పితా హి బన్ధుః పుత్త్రస్య న మాతా హరిసత్తమ!. ౧౫

న హి మమ హరిరాజసంశ్రయా
త్పరమతర మస్తి పరత్ర చేహవా,
అభిముఖహత వీరసేవితం
శయన మిదం మమ సేవితుం క్షమమ్. ౧౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డ ఏకవింశస్సర్గః.

వానరరాజయిన వాలికి సంస్కారము గావింపవలెను. అంగదునకుఁ బట్టాభిషేకము గావింపుము. సింహాసనగతుండై రాజ్యసుఖంబు లనుభవించుచున్నపుత్త్రుంజూచుచు దుఃఖంబువాసి సుఖమునొందఁగలవు. అని హనుమంతుఁడు తార నాశ్వాసించెను. ౧౧

అట్లు భర్తృదుఃఖంబునఁ బరితపించుచున్నతార హనుమంతుని మాటను విని తార బదులేమిచెప్పునో యని నిరీక్షించుచున్న యాహనుమంతుఁడు కిట్లని యుత్తరంబుఁ జెప్పెను. ౧౨

అంగదునివంటి గుణవంతులగు కొడుకులు నూర్గురు ఒకవైపున నున్నను నాకేమో వారియందఱికన్న హతుఁడైనను వీరుఁడగు నీవాలిని గవుఁగిలించుకొనుటయె యధికము. ౧౩

వానరరాజుఁడగు వాలికి సంస్కారముగాని అంగదునికిఁ బట్టాభిషేకముగాని సేయించుటయందు విధాయకురాలను నేనుగాను. వాలికివెనుక నన్ని కార్యములను నిర్వహింపవలసినవాఁడు అంగదునిపినతండ్రి సుగ్రీవుఁడేగాని యితరుఁడుగాఁడు. ౧౪

వానరశ్రేష్ఠుఁడవగు హనుమంతుఁడా ! అంగదునిక్షేమమునుఁ గోరుచు నతనికి హితములయిన కార్యములను నేనుజేయించుండవలెనని నీవు తలంచితివే యతలంపు యుక్తముగాదు. ఏలయనఁగా కొడుకు హితముగోరి యతనికిఁగావలసిన కార్యములు చేయవలసిన బాధ్యుఁడు తండ్రియేగాని తల్లిగాదు. అట్టి తండ్రిపోయినప్పుడు తండ్రికి వెనుకటివాఁడు పినతండ్రియేగాని నేనుగాను. ౧౫

వానరరాజయిన వాలిని ఆశ్రయించి యుండుటకన్నను అధికము ఈలోకంబునఁగాని పరలోకంబునఁగాని నాకు వేఱేమియుం లేదు. కావున యుద్ధమునందు శత్రువునకు అభిముఖంబుగా నుండి హతుఁడైనవీరుండగు వాలి పరుండియున్న శయనమే నాకును యుక్తమయిన శయనము అంతకన్న మఱేదియుంలేదు. ౧౬

ఇది ఇరువదియొకటవసర్గము.

ద్వావింశస్సర్గః

వీక్షమాణ స్తు మన్దాసు స్సర్వతో మన్ద ముచ్ఛ్వసన్,
ఆదా వేవ తు సుగ్రీవం దదర్శ త్వాత్మజాగ్రతః. ౧

తం ప్రాప్తవిజయం వాలీ సుగ్రీవం ప్లవగేశ్వరః,
ఆభాష్య వ్యక్తయా వాచా సస్నేహ మిద మబ్రవీత్. ౨
సుగ్రీవ! దోషేణ న మాం గన్తు మర్హసి కిల్బిషాత్,
కృష్యమాణం భవిష్యేణ బుద్ధిమోహేన మాం బలాత్. 3

యుగపద్విహితం తాత! న మన్యే సుఖ మావయోః,
సౌహార్దం భ్రాతృయుక్తం హి తదిదం తాత! నాన్యథా. ౪

ప్రతిపద్య త్వ మద్యైవ రాజ్య మేషాం వనౌకసామ్,
మా మ ప్యద్యైవ గచ్ఛన్తం విద్ధి వైవస్వతక్షయమ్. ౫
జీవితం చ హి రాజ్యం చ శ్రియం చ విపులా మిమామ్,
ప్రజహామ్యేష వై తూర్ణం మహాచ్ఛాగర్షితం యథా. ౬
అస్యాం త్వేహ మవస్థాయాం వీర! వక్ష్యామి య ద్వచః,
యదప్యసుకరం రాజ! న్కర్తు మేవ త దర్హసి. ౭

సుఖార్హం సుఖసంవృద్ధం బాలమేన మబాలిశమ్,
బాష్పపూర్ణముఖం పశ్య భూమౌ పతిత మఙ్గదమ్. ౮
మమ ప్రాణైః ప్రియతరం పుత్రం పుత్ర మివౌరసమ్,

మయా హీన మహీనార్థం సర్వతః పరిపాలయ. ౯

ఇరువదిరెండవ సర్గము

అల్పావశిష్టమయిన జీవితము గలవాలి తిన్నగా నూర్పులువిడుచుచు
నాలుగుప్రక్కలంజూచి మొదటఁ దనకొడుకుమీందటనున్న సుగ్రీవుం
జూచెను. ౧

వానరేశ్వరుండగు వాలి జయంబునొందియున్న సుగ్రీవుంజూచి స్పష్ట
ముగాఁ బిలిచి స్నేహముతో నిట్టని చెప్పెను. ౨

సుగ్రీవుఁడా! నిన్ను రాజ్యంబునుండి వెడలఁగొట్టి నీభార్యను హరించి
పాపముచేసినానని నీ వావిషయమయి నామీఁద దోషమెంచవలదు. ఇట్టి
ఫలము గలుగవలసిన కారణంబున దైవవశంబున నాబుద్ధికిఁ గలిగిన మోహంబు
బలాత్కారముగా నట్లు నాచేఁ జేయించినదని తెలియుము. ౩

నాయనా! మనయిరువురకును రాజ్యసౌఖ్యమును తోడఁబుట్టువులకు
నుండవలసిన చెలిమియుం నేకకాలంబునఁ గలుగఁగూడదని దైవసంకల్పమని
తోఁచుచున్నది అది తప్పక యట్టె సమకూఁజెను. ౪

నే నిప్పుడె యమలోకంబు నొందుదును గావున నీవిఁక నీవానర
రాజ్యంబునంతయు నిప్పుడె వహింపుము. ౫

జీవితంబును దొరనంబును ఈయనంతమగు సంపదయుం వాలి యెట్టి
వారికి నజేయుఁడను గొప్పయశంబును నన్నిదిగో వదలిపోవుచున్నవి. ౬

వీరుఁడవు వానరరాజవగు సుగ్రీవుఁడా! ఇప్పుడు నాయంత్యకాలంబున
నేను నీకేమిచెప్పుదునో అది నీకుఁజేయుఁటకష్టమయినను నీవు తప్పక దానిఁ
జేయవలయును. ౭

ముఖముఁనిండఁ గన్నీళ్లతో నేలఁబడి విషణ్ణుఁడై యున్న సుఖంబునకు
మాత్రమె దగినవాఁడును బాలుండును బండితుఁడును నాకుఁ బ్రాణంబుల
కన్న నధికుండు నగు నాకొడుకు నంగదుని నీ గర్భవాసంబునఁ బుట్టిన కొడు
కునుగాఁ జూచుకొనుము. ౮

తండ్రినైన నే నతనివదలిపోయెనను గావున నంగదునికి అన్నిటను

త్వమే వాస్య హి దాతా చ పరిత్రాతా చ సర్వతః,
భయే ష్వభయద శ్చైవ యథాఽహం ప్లవగేశ్వర!. ౧౦

ఏష తారాత్మజ శ్శ్రీమాం స్త్వయా తుల్యపరాక్రమః,
రక్షసాం తు వధే తేషా మగ్రత స్తే భవిష్యతి. ౧౧

అనురూపాణి కర్మాణి విక్రమ్య బలవాన్రణే,
కరిష్యత్యేష తారేయ స్తరస్వీ తరుణోఽజ్గదః. ౧౨

సుషేణదుహితా చేయ మర్థసూక్ష్మవినిశ్చయే,
ఔత్పాతికే చ వివిధే సర్వతః పరినిష్ఠితా. ౧౩

య దేషా సాధ్వితి బ్రూయా త్తాక్ష్యం తస్యా స్తథాకసంశయమ్,
నహి తారామతం కించి దన్యథా పరివర్తతే. ౧౪
రాఘవస్య చ తే కార్యం కర్తవ్య మవిశఙ్కయా,
స్యా దధర్మో హ్యకరణే త్వాం చ హింస్యా ద్విమానితః. ౧౫

ఇమాం చ మాలా మాధత్స్వ దివ్యాం సుగ్రీవ కాఞ్చనీమ్,
ఉదారా శ్రీశ్చిరతాహ్యస్యాం సంప్రజహ్యా స్మృతే మయి. ౧౬

ఇత్యేవ ముక్త స్సుగ్రీవో వాలినా భ్రాతృసౌహృదాత్,
హర్షం త్యక్త్వా పునర్దీనో గ్రహగ్రస్త ఇవోడురాట్. ౧౭

ఏమియుఁ దక్కువ పడనట్లు అతని నీవు చక్కఁగాఁ గాపాడవలయును. ౯

వానరరాజవయిన సుగ్రీవుఁడా! ఈయంగదునకు ఇఁక నావలె కావలసినవస్తువుల నొసంగువాఁడవును ఆపదలఁబోఁగొట్టి రక్షింపవలసినవాఁడవును భయంబు గలిగినపుడు అభయంబొసంగువాఁడవును నీవేగాని మఱి యెవరున్నారు? ౧౦

శ్రీమంతుఁడగు నీతారాసూనుఁ డంగదుఁడు నీకు సరియయిన పరాక్రమముగలవాఁడు. సమస్తకార్యములయందును నీకు దోడుగా నుండుటయెగాక రాక్షసుల వధించునపుడును నీకు ముందు నిలువఁగలడు. ౧౧

బలవంతుండును వేగవంతుండును యౌవన సంపన్నుండు నగు తారాపుత్రుం డంగదుఁడు యుద్ధంబునఁ బరాక్రమముఁజూపి గొప్పకార్యములు చేయఁగలఁడు. ౧౨

సుషేణుని కూఁతురయిన యీతారయు సూక్ష్ములయిన కార్యముల నాలోచించి నిశ్చయించుటయందును మఱియు నానావిధములయిన రాఁబోవు నాపదల నారయుంటయందును మిక్కిలియు సమర్థురాలు. ౧౩

తారయొక్క అభిప్రాయ మెప్పటికిని వేఱువిధముగాఁ దిరుగదు కావున నీమె యేదియుక్తమనుని వచించునో అది నిస్సంశయముగాఁజేయవలెను.

రామకార్యంబును గూడ నీవెంతమాత్రము సంశయింపక యవశ్యము చేయవలెను. చేయనియెడ నధర్మము గలుగుటయెగాక రాముండు మాటదప్పి తన్ని ట్లవమానించుటకుఁ గోపించి నిన్ను వధించును. ౧౪

సుగ్రీవుఁడా! నాకు దేవేంద్రుఁ డొసంగిన యీకాంచనమాలనుకూడ నిప్పుడె గ్రహింపుము. ఏలయనఁగా నేను మృతిఁబొందినవెనుక దీనియందున్న యుత్తమకాంతి నశించును. ౧౫

సుగ్రీవుఁడు వాలి చెప్పినదంతయుం విని భ్రాతృసౌహృదంబునంజేసి సంతోషంబువదలి దుఃఖితుఁడై రాహుగ్రస్తుండగు చంద్రునిభంగిఁ గాంతిహీనుఁడయ్యెను. ౧౬

తదాఽలివచనా చ్ఛ్రుత్వా కుర్వ న్యుక్త మతన్ద్రితః,
జగ్రాహ సోఽభ్యనుజ్ఞాతో మాలాం తాం చైవ కాఞ్చనీమ్.

తాం మాలాంకాఞ్చనీం దత్త్వా వాలీ దృష్ట్వాఽఽత్మజం స్థితమ్,
సంసిద్ధః ప్రేత్యభావాయ స్నేహా దజ్గద మబ్రవీత్. ౧౯

దేశకాలౌ భజస్వాద్య క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ. ౨౦

యథా హి త్వం మహాబాహో! లాలిత స్సతతం మయా,
న తథా వర్తమానం త్వాం సుగ్రీవో బహు మంస్యతే. ౨౧

మాఽస్యామిత్రైర్గతం గచ్ఛేర్హాశత్రుభి రరిన్దమ!,
భర్తు రర్థపరో దాన్త స్సుగ్రీవవశగో భవ. ౨౨

న చాతిప్రణయః కార్యః కర్తవ్యోఽప్రణయ శ్చ తే,
ఉభయం హి మహాన్దోష స్తస్మా దన్తరదృ గ్భవ. ౨౩

ఇత్యుక్త్వాఽథ విపృత్తాక్ష శ్శరసంపీడితో భృశమ్,
విపృతై ర్దశనై ర్భీమై ర్బభూవోత్కా స్తజీవితః. ౨౪

తతో విచుక్రుశు స్తత్ర వానరా హరియూథపాః,
పరిదేవయమానా స్తే సర్వే ప్లవగపుఙ్గవాః. ౨౫

అంత నాసుగ్రీవుఁడు వాలిమాటప్రకారము వైరమువదలి యాలస్యము సేయక యాతఁడుచెప్పిన చొప్పున యుక్తముగా నడుచుట కంగీకరించి యన్నయనుమతినొంది యాకాంచనమాలికను బుచ్చుకొనెను. ౧౮

వాలి ఆకాంచనమాలను సుగ్రీవునకొసంగి మృతుండగుటకు సన్న ద్ధుండై యెదుటనిలుచున్న కుమారు నంగదుఁ జూచి స్నేహంబున నిట్టని పలికెను. ౧౯

ఇఁక నీవు సుగ్రీవుని యధీనుఁడవై దేశకాలంబులుదెలిసి వర్తింపుచుఁ బ్రియమునుగాని అప్రియమూగాని యోర్చుచు ఆయాకాలంబున సంభవించు సుఖమునుగాని దుఃఖంబునుగాని సహించుచుఁ బ్రవర్తింపుము. ౨౦

మహాబాహుండవగు నంగదుఁడా! నిన్ను నేనెల్లప్పుడును ఎట్టులాలింపు చుంటినో ఆవిధంబునఁ సుగ్రీవుఁడును లాలింపుచుండఁగలఁడు గావున నీవు నాయెడవర్తించినట్లె యతనియెడను వర్తించునది. ౨౧

శత్రువుల నణఁగఁదొక్కఁజాలినట్టి యంగదుఁడా! ఈసుగ్రీవుని శత్రువులతోఁజేరిన పురుషునితోఁగాని యతనిశత్రువులతోఁగాని చేరకుము. నీప్రభువయిన సుగ్రీవునికార్యములందు జాగరూకుఁడవై జితేంద్రియుఁడవై యతనియాజ్ఞాప్రకారము వర్తింపుచుండుము. ౨౨

అతిస్నేహము సేయఁటయుఁ స్నేహమేలేకయుండుటయుఁ రెండును గొప్పతప్పు. గావున నీవా రెంటినివదలి మధ్యస్థంబుగాఁ బ్రవర్తింపుము అని వాలి యంగదునికిఁ జెప్పెను. ౨౩

వాలి యివ్విధంబున నంగదునకుఁ జెప్పి యంత బాణబాధ మతీయుఁ నధికమవుటయుఁ గన్నులు గిరగిరం దిరుగ దంతములు వెలువడి భయంకరంబులై యొప్పఁ బ్రాణంబులు విడిచెను. ౨౪

అంత నచట వానరులలో నుత్తములయిన వారలు గొప్పగొప్ప వానర సమూహములను బాలించువారలునగు వానరులందఱు గొప్పధ్వని గలుగునట్లు రోదనము గావించిరి. ౨౫

కిష్కిన్ధా హ్యద్య శూన్యాఽసీ త్సుగ్రీవే వానరాధిపే,
ఉదాత్తాని చ శూన్యాని పర్వతాః కాననాని చ. 28

హతే ప్లవగశార్దూలే నిష్ప్రభా వానరాః కృతాః,
యస్య వేగేన మహతా కాననాని వనాని చ. 29
పుష్పాఘే నానుబధ్యన్తే కరిష్యతి త దద్య కః,

యేన దత్తం మహా ద్యుద్ధం గన్ధర్వస్య మహాత్మనః. 30
గోలభస్య మహాబాహో ర్దశ వర్షాణి పఞ్చచ,
నైవ రాత్రౌన దివసే తదుద్ధ ముపశామ్యతి. 31
తత్తస్తు ఘోడశే వర్షే గోలభో వినిపాతితః,

హత్వా తం దుర్వినీతం తు వాలీ దంష్ట్రాకరాళవాన్. 32
సర్వాభయకరోఽస్మాకం కథమేష నిపాతితః,

హతే తు వీరే ప్లవగాధిపే తదా
ప్లవఙ్గమాస్తత్ర న శర్మ లేభిరే,
వనేచరా స్సింహయుతే మహావనే
యథా హి గావో నిహతే గవాం పతౌ. 33
తతస్తు తారా వ్యసనార్ణవాప్లుతా
మృతస్య భర్తు ర్వదనం సమీక్ష్య సా,
జగామ భూమిం పరిరభ్య వాలినం
మహాద్రుమం ఛిన్నమి వాశ్రితా లతా. 34

ఇతి శ్రీమత్కిష్కిన్ధాకాణ్డే ద్వావింశస్సర్గః.

వానరరాజు వాలి మృతిఁబొందినవాఁడుకావున నిఁక కిష్కింధానగరము పాడుపడినట్లు కాంతిహీనమయినది. ఉపవనములును అరణ్యంబులును శూన్యము లయినవి. 16

వానరశ్రేష్ఠుండు వాలి వధింపఁబడియెఁ గావున వానరు లందఱు తేజోహీనులయిరి. 17

గొప్పదైన యీవాలి యీరువేగంబునకు గొప్పకాననంబులును వనంబులును బుష్పసమూహాములోఁగూడ నతనివెంబడించునే; ఇప్పు డిఁక నట్టి కార్యమును ఎవ్వఁడు చేయఁజాలును? 18

ఈవాలి మహాబలుండును మహాబాహుండునగు గోలభుండను గంధర్వు నితోఁ బదునైదు సంవత్సరంబులు గొప్ప యుద్ధంబు గావించెను. 19

ఆయుద్ధము రాత్రిఁగాని పగలుఁగాని నిలువక పదునైదుసంవత్సరము లును జరిగినది. అంతఁ బదునాఱవసంవత్సరమునందు గోలభుండు హతుఁ డయ్యెను. 20

దుష్టుండగు నాగోలభునిఁగూడ వధించి మా కెట్టి భయంబులు గల్గి నను అభయంబు గలిగించుచుండిన భయంకరములయిన కోఱలుగల యీవాలి యిప్పుడెట్లు వధింపఁబడెనో ఆశ్చర్యంబుగానున్నది. అని విలపించిరి. 30

అప్పుడు సింహాక్రాంతమైన గొప్పయడవిడనయందు ఆఁబోతు వధింపఁ బడినప్పుడు వనంబునందలి యావులుఁంబోలె రామునిచే వాలి వధింపఁబడిన తరువాత రామయుక్తమయిన యవ్వనంబున వానరులు మిక్కిలియుం భయంబు నొందిరి. 31

అంత నాతార మృతుండగు పెనిమిటిమొగంబుఁజూచి పరమ దుఃఖిత యయి నఱుకఁబడినవృక్షమును దానిపైఁ బ్రాకినతీఁగ చుట్టుకొని నేలంబడునట్లు వాలిని గవుఁగిలించుకొని భూమిపయింబడెను. 32

ఇది యిరువదిరెండసర్గము.

త్రయోవింశస్సర్గః

తత స్సముపజిఘ్రన్తీ కపిరాజస్య తన్ముఖమ్,
పతిం లోకా చ్చ్యుతం తారా మృతం వచన మబ్రవీత్. ౧
శేషే త్వం విషమే దుఃఖ మకృత్వా వచనం మమ,
ఉపలోపచితే వీర! సుదుఃఖే ఽసుఖాతలే. ౨

మత్తః ప్రియతరా నూనం వానరేన్ద్ర! మహీ తవ,
శేషే హి తాం పరిష్వజ్య మాంచ న ప్రతిభాషసే. ౩

సుగ్రీవస్య వశం ప్రాప్తో విధి రేష భవత్యహో,
సుగ్రీవ ఏవ విక్రాన్తో వీర! సాహసిక ప్రియ!. ౪

ఋక్ష వానరముఖ్యా స్త్వాం బలినః పర్యుపాసతే,

ఏషాం విలపితం కృచ్ఛ్రం మద్దదస్య చ శోచతః. ౫
మమ చేమాం గిరం శ్రుత్వా కిం త్వం నప్రతిబుధ్యసే,
ఇదం తచ్ఛ్రశయనం యత్ర శేషే హతో యుధి. ౬
శాయితానిహతా యత్ర త్వయైవ రిపవః పురా,
విశుద్ధసత్త్వాభిజన! ప్రియయుద్ధ! మను ప్రియ!. ౭
మా మనాథాం విహాయైకాం గత స్త్వమసి మానద!,

ఇక్ష్వాకూణాం కులే జాతో రామో నామ జనైశ్శ్రుతః. ౮

శూరాయ న ప్రదాతవ్యా కన్యా ఖలు విపశ్చితా.
శూరభార్యాం హతాం పశ్య సద్యోమాం విధవాం కృతామ్,

ఇరువదిమూఁడవ సర్గము

అంతఁ దార వానరరాజు వాలిమొగంబు మూర్ఖాని మృతుండై లోకాంతరగతుండగు పెనిమిటిం జూచి యిట్లని పలికెను. ౧

వీరుఁడా! నీవు నామాట వినలేదు కావున ఇప్పుడు మిక్కిలి బాధకర మయిన తూలతోఁగూడిన మిట్టపల్లపు భూమిపయిఁ గష్టముగాఁ బరుండి యుంన్నావు. ౨

వానరరాజా! నీవు భూమిని గొంగిటఁజేర్చి పరుండి నాతో మాఱు పలుకకున్నావు కావున నాకన్నను నీకు ఈభూమియె మిక్కిలి ప్రియంరా లనుట నిశ్చయము. ౩

వీరుఁడవు సాహసికుఁడవునగు నాప్రియుఁడా! నీవు యుద్ధంబున సుగ్రీవునకు లోఁబడితివి. అందువలన నీచే నెన్నిమాఱులో దెబ్బలు దిని పాఱిపోయిన సుగ్రీవుఁడె పరాక్రమవంతుఁడని దైవము నియమించుట యాశ్చర్యకరముగా నున్నది. ౪

బలవంతుఁడగునిన్ను భల్లూకవీరులును వానరవీరులును వినయంబునం గొలిచియుంన్నారు నీవు వారల నుపేక్షించెదవేమి?

ఈభల్లూక వానరవీరుల రోదనధ్వనిని దుఃఖితుఁడగు నంగదునివిలాపం బును నావిలాపంబును విని మేలుకొనవేమి? ౫

నీవు మున్న శత్రువులను వధించి దేనిపైఁ బరుండఁ బెట్టితివో అట్టి వీరశయనంబునందే నీవు నిప్పుడు యుద్ధంబున హతుఁడవై పరుండియుంన్నావు.

పరిశుద్ధమును బలవంతమునగు కులమునందుట్టినవాఁడా! యుద్ధమునందు మిక్కిలియు నిచ్చగలవాఁడా! నాప్రియుఁడా! బంధువులకు మానము గలిగించువాఁడా! (శత్రువుల గర్వము నణఁచువాఁడా!) ఇప్పుడు నన్ననా థనుగా నొంటిమెయి వదలిపోయినావు. ౭

పండితుఁడగువాఁడు కన్యను హరించిన కెంతమాత్రము ఇవ్వరాదు పిల యనఁగా హరించిభార్యను నేను మండమోపిపైఁ జెడినాను జూడుము. ౮

అవభగ్నశ్చ మే మానో భగ్నా మే శాశ్వతీ గతిః. ౯
అగాధే చ నిమగ్నాఽస్మి విపులే శోకసాగరే,

అశ్మసారమయం నూన మిదం మే హృదయం దృఢమ్. ౧౦
భర్తారం నిహతం దృష్ట్వా య న్నాద్య శతధా గతమ్,

సుహృచ్చైవ హి భర్తాచ ప్రకృత్యా మమచ ప్రియః. ౧౧
ఆహవే చ పరాక్రాన్త శ్శూరః పఞ్చత్వ మాగతః,

పతిహీనా తు యా నారీ కామం భవతు పుత్త్రిణీ. ౧౨
ధనధాన్యైశ్చ సుపూర్ణాఽపి విధవే త్యుచ్యతే జనైః,
స్వగాత్రప్రభవే వీర! శేషే రుధిరమణ్డలే. ౧౩
క్రిమిదాగపరిస్తోమే త్వ మాత్మశయనే యథా,

రేణుశోణితసంవీతం గాత్రం తవ సమన్తతః. ౧౪
పరిరబ్ధుం నశక్నోమి భుజాభ్యాం ప్లవగర్షభ!,
కృతకృత్యోఽద్య సుగ్రీవో వై రేఽస్మిన్నతిదారుణే. ౧౫
యస్య రామవిముక్తేన హృతమేకేషుణా భయమ్,

శరేణ హృది లగ్నేన గాత్రసంస్పర్శనే తవ. ౧౬
వార్యామి త్వాం నిరీక్షన్తీ త్వయి పఞ్చత్వ మాగతే,

ఉద్వావర్హా శరం నీల స్తస్య గాత్రగతం తదా. ౧౭
గిరిగహ్వారసంలీనం దీప్త మాశీవిషం యథా,

నాగర్వము నశించినది. నాశాశ్వతగతియైన పతి శుశ్రూష భగ్న మయ్యె. ఇంతియగాక అగాధంబును అనంతంబునగు దుఃఖసముద్రంబున మునింగినాను.

పెనిమిటివి నీవు హతుఁడ వగుటను జూచియం నిపుడు నూఱుపటియ లయి పగులకున్నది గావున ఇంత దృఢమైన నాహృదయము శిలాసారముతోఁ జేయఁబడియుండవలెఁ గాని వేఱుగాదు. ఇది నిశ్చయము. ౧౦

నాకుఁ బెనిమిటియం స్నేహితుఁడును స్వభావంబుననె ప్రియుండును యంద్ధమునందుఁ బరాక్రమవంతుఁడును శూరుఁడునగు వాలి మరణంబు నొందెను. ౧౧

పెనిమిటిమృతిఁబొందినవెనుక స్త్రీపుత్రవతియయినను సంపూర్ణముగా ధనధాన్యములు గలదైనను ఆమెయు బండితులు విధవయనియె గర్హింతురు. ఇను వీరుఁడా ! నీవు నీశరీరమునుండి కాఱిన నెత్తురువెల్లువపై: బరుండి యుండుటంజూడఁగా లత్తుకవలె నెఱ్ఱనైన యాస్తరణముగల నీశయనంబునం బరుండినట్లున్నది ౧౩

వానరశ్రేష్ఠుఁడా! నీదేహమంతయం దుమ్ము నెత్తురుగలసి గప్పి యుండుటంజేసి చేతులనిలువక జాఱుటవలనఁ గౌఁగిలింపఁ జాలకున్నాను.౧౪

సుగ్రీవునకును వాలికిని ఇట్లు భయంకరమయిన వైరము గలిగి యుండి నప్పుడు రాముఁడు సుగ్రీవునకుఁగల వాలివలని భయమును ఒకబాణముచే హరించి పుచ్చెను. గావున నిఁక సుగ్రీవుఁడు కృతార్థుఁడయ్యె. ౧౫

నీవు మృతుఁడవై యుండఁగా నిన్నుఁ గవుఁగిలించుటకేని నీకొమ్మున నాటియున్న బాణముచే నవకాశము లేకపోవుటవలన నిన్నుఁ గనులం జూచుచు మాత్రమే యుండవలసిన దాననుగా నున్నాను. అని తారవిల పించెను. ౧౬

అపుడు నీలుండు పర్వతగుహను డాఁగియున్న దీప్తంబగు సర్పమును లాగునట్లు వాలిదేహంబున నాటియున్న రామబాణంబును వీడఁబెఱికివేసెను.

తస్య నిష్కృష్యమాణస్య బాణస్యచ బభౌ ద్యుతిః. ౧౮
అస్తమస్తకసంరుద్ధో రశ్మిర్దినకరా దివ,

పేతుః ప్లుతజధారాస్తు వ్రణేభ్యస్తస్య సర్వశః. ౧౯
తామ్రగైరికసంపృక్తా ధారా ఇవ ధరాధరాత్,

ఆవకీర్ణం విమార్జన్తీ భర్తారం రణరేణునా. ౨౦
అగ్రై ర్నయనజై శ్శూరం సిషేచాస్త్రసమాహతమ్,
రుధిరోక్షితసర్వాఙ్గం దృష్ట్వా వినిహతం పతిమ్. ౨౧
ఉవాచ తారా పిఙ్గాక్షం పుత్ర మఙ్గద మఙ్గనా,

అవస్థాం పశ్చిమాం పశ్య పితుః పుత్ర! సుదారుణామ్. ౨౨
సంప్రసక్తస్య వైరస్య గతోఽన్తః పాపకర్మణా,
బాలసూర్యోదయతనుం ప్రయాన్తం యమసాదనమ్, ౨౩
అభివాదయ రాజానం పితరం పుత్ర! మానదమ్,

వీవ ముక్త స్సముత్థాయ జగ్రాహచరణౌ పితుః. ౨౪
భుజాభ్యాం పీనవృత్తాభ్యా 'మఙ్గదోఽహ' మితి బ్రువన్,

అభివాదయమానం త్వా మఙ్గదం త్వం యథా పురా. ౨౫
దీక్ష్ణాయు ర్భవ పుత్రేతి కిమర్థం నాభిభాషసే,
అహం పుత్రసహాయా త్వా ముపాసే గతచేతసమ్. ౨౬
సింహేన నిహతం సద్యో గౌ స్సవత్సేవ గోవృషమ్,

అట్లు వీడఁ జెఱుకునప్పుడు ఆ రామబాణముయొక్క తేజస్సు అస్త మయపర్వతమునం దగిలియుండిన సూర్యునుండి వెడలు కిరణమువలెం బ్రకాశించినది. ౧౮

పర్వతంబునుండి యెట్టని గైరికధాతువుతోఁ గలిసి యెట్టనైన నీటి ధారలు స్రవించునట్లు అవ్వాలిదేహమునందలి గాయములనుండి నెత్తురు ధారలు స్రవించినవి. ౧౯

తార ఆయంధనిహతుఁడై యుద్ధపరాగముచేఁ గప్పఁబడియుండిన శూరుఁడగు పెనిమిటిని కన్నీళ్ళచే దేహముపై దుమ్ముపోఁ గడుగుచుఁ దడిపెను.

అట్లు రామబాణహతుఁడై నెత్తుటం దడుపఁబడిన సమస్తావయవంబు లతోనున్న పెనిమిటింజూచి తార పింగళవర్ణములయిన కన్నులుగల తనకొడుకు నంగదుంబిలిచి యిట్లని పలికెను. ౨౧

కొడుకా! మహాభయంకరమయిన నీతండ్రి మరణావస్థను జూడుము. పాపకర్మమువలనం బుట్టినవైరము ఇపుడు తుదముట్టెను. ౨౩

కుమారుఁడా! యమమందిరంబునకుఁ బోవుచున్నవాని నుదయసూర్యుని భంగి నరుణగాత్రుఁడైన మానదుండగు వానరేశ్వరునికి నీతండ్రికి నమస్కరింపుము. అని తార యంగదునితోఁ జెప్పెను. ౨౪

అంత నంగదుఁడు తల్లిపనుపువిని తననామధేయంబుఁ జేరొక్కుచు గుండ్రములై బలిసిన భుజంబులతోఁ దండ్రిపాదంబులంబట్టి నమస్కారము చేసెను. ౨౫

అంగదుఁడు నీకు నమస్కారము గావింపఁగా ముందుపటికీతి "కుమారుఁడా! చిరాయుండవగుము" అని నీవతని నేల యాశీర్వదింపకున్నావు? ౨౬

సింహముచే నాహతమేహతమయిన యాఁబోతును ఆవు దూడయం వదలక సేవించునట్లు హతుఁడవై ప్రజ్ఞలేకయున్న నిన్ను నేను నాఁడు కును సేవించుచున్నాము. ౨౭

ఇష్ట్వా సంగ్రామయజ్ఞేన రామప్రహరణాహ్వసి. 28
అస్మిన్నవభృథే స్నాతః కథం పత్న్యా మయా వినా,
యా దత్తా దేవరాజేన తవ తుష్టేన సంయుగే. 29
శాతకుమ్భమయీం మాలాం తాం తే పశ్యామి నేహ కిమ్,
రాజశ్రీ ర్నజహాతి త్వాం గతాసు మపి మానద!. 30
సూర్యస్యావర్తమానస్య శైలరాజ మివ ప్రభా,

నమే వచః పథ్య మిదం త్వయా కృతం
నచాస్తి శక్తా వినివారణే తవ,
హతా సపుత్రాఽస్మి హతేన సంయుగే
సహ త్వయా శ్రీ ర్విజహాతి మా మిహ. 30

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే త్రయోవింశస్సర్గః.

చతుర్వింశస్సర్గః

తాం చాశ్రువేగేన దురాసదేన
త్వభిప్లుతాం శోకమహార్ణవేన,
పశ్యం స్తదా బాల్యసుజ స్తరస్వీ
భ్రాతు ర్వధేనాప్రతిమేన తేపే. 1
స బాష్పపూర్ణేన ముఖేన వీక్ష్య
తృణేన నిర్విణ్ణమనా మనస్వీ,
జగామ రామస్య శనై స్సమీపం
భృత్యై ర్వృత స్సంపరిదూయమానః. 2
స తం సమాసాద్య గృహీతచాప
ముదాత్త మాశీవిషతుల్య బాణమ్,

నీవు యంద్ధమను యజ్ఞముగావించి రామబాణంబను జలమునందు అవ
భృథస్నానము చేసినావుగదా! భార్యను నన్నువదలి యెట్లు చేసితివి? ఎ
మున్ను దేవేంద్రుఁడు యుద్ధంబున సంతుష్టుఁడై నీకొసంగిన కాంచన
హారము ఈవ్వాడు నీవక్షస్థ్సలంబున నెందువలన నగపడలేదు ? తిర
మాకు సమస్తసౌఖ్యంబుల నొసంగి గర్వము గలుగఁజేయువాఁడా!
ప్రదక్షిణము సేయుచున్న సూర్యునికాంతి మేరుపర్వతమును విడువకుండు
నట్లు నీవు మృతుండవైనను రాజలక్ష్మి నిన్ను వదల కున్నది. ఱ్ఱ
నీవు నేను జెప్పిన హితవచనమును వినవైతివి. నిన్నపుడు యుద్ధము
నకుఁ బోనీక ఆపుటకు నేను సమర్థురాలఁ గాకపోతిని. కావున నేనును నా
కొడుకును హతులమయితిమి. యుద్ధంబున నీవు హతుఁడ వయినప్పుడె నా
లక్ష్మియుం నన్ను వదలిపోయినది. అని తార విలపించెను. ౩౦

ఇది యిరువదిమూఁడవసర్గము.

ఇరువదినాల్గవ సర్గము

అంత బలవంతుఁడగు వాలితమ్ముఁడుసుగ్రీవుఁడు అట్లు కన్నీరువెల్లువగా
రోదనంబుసేయుంచు దుఃఖసముద్రంబున మునింగియున్న తారం జూచి
దుఃఖమునొందినవాఁడై తనయన్నను దానే వధింపించినందుకు మిక్కిలియుఁ
బరితాపమునొందెను. ౧
గొప్ప మనస్సుగల యా సుగ్రీవుఁడు ముఖమునిండఁ గన్నీళ్లుగాఁ
దారంజూచి క్షణంబునఁ బరమదుఃఖితుఁడై భ్రాతృవధంబునకు మిక్కిలియుఁ
బరితాపమునొందుచు భృత్యులు పరివేష్టించి వెంబడింప మెల్లమెల్లఁగా రాముని
యొద్దకుఁ బోయెను. ౨
ఆట్లు ధనుస్సును సర్పతుల్యంబులగు బాణములును ధరించి నిలిచియున్న
వాఁడును ఉత్తముఁడును యశస్సంపన్నుండును శుభలక్షణములచే నలం

యశస్వినం లక్షణలక్షితాఙ్గ
మవస్థితం రాఘవ మిత్యువాచ. 3
యథా ప్రతిజ్ఞాత మిదం నరేన్ద్ర!
కృతం త్వయా దృష్టఫలం చ కర్మ,
మమాద్య భోగేషు నరేన్ద్రపుత్ర!
మనోనివృత్తం సహ జీవితేన. ౪
అస్యాం మహిష్యాం తు భృశం రుదన్త్యాం
పురే చ విక్రోశతి దుఃఖితాస్మిన్,
హతేఽగ్రజే సంశయితేఽఙ్గదేచ
న రామ! రాజ్యే రమతే మనో మే. ౫
క్రోధా దమర్షా దతివిప్రధర్షా
ద్భ్రాతు ర్వధో మేఽనుమతః పురస్తాత్,
హతే త్వదానీం హరియూథపేఽస్మిం
స్తుతీవ్ర మిక్ష్వాకుకుమార! తప్యే. ౬
క్రోధో ఽద్య మన్యే మమ శైలముఖ్యే
తస్మి న్నివాస శ్చిర మృశ్యమూకే,
యథా తథా వర్తయత స్స్వవృత్తాన్
నేమం నిహత్య త్రిదివస్య లాభః. ౭
న త్వాం జిఘాంసామి చరేతి యన్మా
మయం మహాత్మా మతిమా నువాచ,
తన్మే వ తద్రామ! వచో ఽనురూప
మిదం పునః కర్మ చ మేఽనురూపమ్. ౮
భ్రాతా కథం నామ మహాగుణస్య
భ్రాతు ర్వధం రాఘవ! రోచయేత,

కృతములయిన యవయవములుగలవాఁడునగు నారాముని యొద్దకుఁ బోయి సుగ్రీవుం డిట్టని పలికెను. 3

మనుజనాథుఁడవగు రాముఁడా ! నీవుచేసిన ప్రతిజ్ఞదప్పక వాలిని వధించి నాకు రాజ్యంబు స్థిరపఁజేసినావు. అయితే రాచకొమరుఁడా! నాకు భోగములందు మాత్రమె గాదు జీవితమునందుఁగూడ నెంతమాత్రము ఇచ్ఛలేదు.

రాముఁడా! పట్టమహిషి యయిన యీతార యిట్లు రోదనముసేయుం చుండఁగాఁ గిష్కింధానగరమునందలి వానరులందఱు పరమదుఃఖితులయి యాక్రోశించుచుండఁగా నాయన్న వాలిహంతుఁడుగాఁగా అంగదుఁడును ప్రాణ సంశయము నొందఁగా నాకీరాజ్యంబేల? నాకెంతమాత్ర మక్కఱలేదు. 4

రాముఁడా ! మున్నుక్రోధంబునను వాలిగావించు మహాబాధను సహింపఁజాలకయు అన్నను వధించుట నాకు ఇష్టముగా నుండినది. ఇప్పుడు మీరు వాలిని వధించినతరువాతఁ బరితాపము పట్టఁజాలకున్నాను. 5

ఇఁక నాకుఁ దగినవృత్తిచే జీవనము చేయుంచు నాజీవితకాలమువఱకు ఆబుళ్యమూక పర్వతమునందు వాసముసేయుటయే నాకు ఉత్తమముగాఁ దోఁచుచున్నది. ఈవాలిని వధించినతరువాత స్వర్గమువచ్చినను నాకు వలను.

రాముఁడా ! మహానుభావుఁడును బుద్ధిమంతుఁడునగు వాలి "నిన్ను నేను చంపుటలేదు పొమ్ము" అని నాతోఁ జెప్పినాఁడు. ఆమాట మహాను భావుఁడగు నావాలికే యనుకూపముగా నున్నది. దురాత్ముఁడనగు నాకో ఇట్లనిని వధింపించుట యనుకూపము. 6

రాముఁడా! అన్నను వధించిన పిదపఁగలుగు రాజ్యసుఖా బధికమో దుఃఖమధికమో విచారింపక కేవలకామమునకు లోఁబడి తమ్ముఁ డొక్కఁడ

రాజ్యస్య దుఃఖస్యచ వీర ! సారం
నచింత్యతా మాత్మపురస్కృత స్సన్.
వధో హి మే మతో నాసీ త్స్వామాహాత్మ్యాతి క్రమాత్,
మమాఽసీ ద్బుద్ధిదౌరాత్మ్యా త్ప్రాణహారీ వ్యతిక్రమః. ౯

క్రమజ్ఞాఽవభగ్నోఽహం ముహూర్తం పరినిష్టనన్,
సాన్త్వయితా త్వానే నోక్తో నపునగ కర్తు మర్హసి. ౧౦

భ్రాతృత్వ మార్యభావ శ్చ ధర్మజ్ఞానేన రక్షితః,
మయా క్రోధశ్చ కామశ్చ కపిత్వంచ ప్రదర్శితమ్. ౧౧

అచింత్యనీయం పరివర్జనీయ
మనీప్సనీయం స్వనవేక్షణీయమ్,
ప్రాప్తోఽస్మి పాప్మాన మిమం నరేన్ద్ర !
భ్రాతు ర్వధా త్త్వాఽప్రవధా ది వేన్ద్రిః. ౧౩
పాప్మాన మిన్ద్రిస్య మహా జలం చ
వృక్షాశ్చ కామం జగృహుః స్త్రియశ్చ,
ఓం నామ పాప్మాన మిమం ఋమేత
శాఖామృగస్య ప్రతిపత్తు మిచ్ఛన్. ౧౪
నార్హామి సమ్మాన మిమం ప్రజానాం
న యావరాజ్యం కుతవేవ రాజ్యమ్,
అధర్మయుక్తం కులనాశయుక్త
మేవంవిధం రాఘువ! కర్మ కృత్వా. ౧౫
పాపస్య కర్తాఽస్మి విగర్హితస్య
క్షుద్రస్య లోకాపకృతస్య చైవ,

నేని ఎంత పాపియయినను మహానుభావుఁడయిన యన్నను వధింపఁగోరునా? సాయట్టి పాపి యెవ్వఁడును లేఁడు. ౯

వాలి గొప్పమనస్సుగలవాఁడు. ధర్మంబు దప్పనివాఁడు గావున నన్ను వధించుట యతని కిష్టము గాదయ్యె. నేను దురాత్ముఁడఁ గావున అన్నను వధించుటకు ఇట్లు అమర్యాదగాఁ బ్రయత్నించితిని. ౧౦

వాలి చెట్టుకొమ్మలచే దెబ్బలుదిన్నవాఁడనై నేను బాధచే నఱచుచుండఁగా నన్నుఁజూచి మంచిమాటలుచెప్పి "యిఁకనిట్లు యుద్ధమునకు రాకుము" అని చెప్పెను. ౧౧

వాలి తోడఁబుట్టుఁదనమును సత్పురుషస్వభావమును ధర్మమును అనువర్తించి నన్ను వధింపక వదలుచుండెను. నేను కామక్రోధంబు లవలంబించి నావానరస్వభావంబునకుఁ దగినకార్యమునే గావించినాను. ౧౨

మనుజేశ్వరుఁడ వగు రాముఁడా! మున్ను త్వష్టపుత్రు విశ్వరూపుని జంపి యింద్రుఁడు మహాపాపము నొందినట్లు నేనిప్పుడు అన్నను వధింపించి ఇంతయని యెన్నరానిదియుఁ సత్పురుషులకుఁ బరిహారణీయంబును గోరరాని దియుఁ జూచుటకేని యయోగ్యంబునగు మహాపాపమును బొందినాను. ౧౩

అతఁడు దేవేంద్రుఁడుకావున వరంబులొసఁగు ననుఁ నాశచే నతని పాపమును భూమియుఁ జలంబును వృక్షంబులును స్త్రీలును గ్రహించిరి. ఇఁక గోఁతినగు నాపాపమును ఎవ్వఁడు గ్రహించుట కంగీకరించును? ౧౪

రాముఁడా! అధర్మమును వంశనాశమునకుఁ గారణంబునగు నిట్టి భ్రాతృవధరూపమయిన మహాపాపమును గావించి నేనిఁకఁ బ్రజలచే సమ్మానింపఁబడుటకు అర్హుఁడఁగాను. యౌవరాజ్యంబునకు నర్హుఁడనుగాను. ఇఁక రాజ్యంబున కర్హుఁడను గానని చెప్పనేల? ౧౫

శిష్టులచే నిందింపఁబడినదియుఁ నీచంబును సమస్తలోకంబులచేతనువిడువఁబడినదియునగు మహాపాపము గావించినాను. వర్షాఋతువుఁబట్టిన జలవేగము

శోకో మహా న్మా మభివ ర్తతేఽయం
వృష్టే ర్యథా నిమ్న మివామ్బువేగః. ౧౬
సోదర్యఘాతా పరగాత్ర వాల
స్సన్తాపహస్తాఽశిరోవిషాణః,
ఏనోమయో మా మభిహ న్తి హ స్తీ
దృప్తో నదీకూలమివ ప్రవృద్ధః. ౧౭
అంహో బతేదం నృవరా విషహ్య
నివ ర్తతే మే హృది సాధు వృత్తమ్,
వివర్ణమగ్నౌ పరితప్యమానం
కిట్టం యథా రాఘవ! జాతరూపమ్. ౧౮

మహాబలానాం హరియూథపానా
మిదం కులం రాఘవ! మన్నిమి త్తమ్,
అస్యాద్యదస్యాపి చ శోకతాపా
దర్థితప్రాణ మి తీవ మన్యే. ౧౯
సుత స్సులభ్య స్సుజన స్సువశ్యో
కుత స్సుపుత్ర స్సదృశోఽద్యదేన,
నచాపి విద్యేత స వీర! దేశో
యస్మి న్భవే త్సోదరసన్నికర్షః. ౨౦
యదద్యదో వీర! వరార్హ! జీవే
ర్జీవేచ్చ మాతా పరిపాలనార్థమ్,
వినా తు పుత్రం పరితాపదీనా
తారా న జీవేదితి నిశ్చితం మే. ౨౧

సోఽహం ప్రవేక్ష్యామ్యతిదీప్త మగ్నిం
భార్యా చ పుత్రేణ చ సఖ్య మిచ్ఛన్,

పల్లపుభూమిం బొందునట్లు ఈమహాదుఃఖము నన్నుఁ బొందియున్నది. ౫౬

మత్తగజము ఏటిగట్టును గొమ్ములం బొడుచునట్లు అన్నను వధించుట యను శరీరపృష్ఠభాగమును వాలమును గలదియం ఆయనకు సంతాపము గలిగించుటయను తొండము కన్నులు శిరస్సు దంతములు గలదియునగు మహాపాపము అను మత్తగజము అనుక్షణము వృద్ధిఁబొందుచు నన్ను హింసించుచున్నది.

పురుషోత్తముఁడవగు రామాఁడా ! అగ్నియందు బంగారము కాఁచఁబడఁగా దానిసహింపఁజాలక బంగారముతోఁ జేరియున్న మలము నశించునట్లు నామనస్సుననున్న ధర్మగుణముగూడ ఘనీభవించి నా మనస్సు నాక్రమించిన యీ మహాపాపమును సహింపఁజాలక నశించిపోవును అయ్యో యేమి సేయందును? ౫౭

రఘువంశప్రసూతుండవగురామాఁడా ! మఱియు నానిమిత్తముగానే ఈయంగదుఁడు తండ్రిహతుఁడగుటకుఁ బరితపించుటనుజూచి మహాబలులగు నీవానరవీరులసమూహము ఇప్పటికె సగముపోయిన ప్రాణముతోనున్నట్లు తలంచుచున్నాను. ౫౮

వీరుఁడవగు రామాఁడా! సౌజన్యముగలవాఁడును జెప్పినట్లు వినువాఁడు నగు కొడుకును సులభముగాఁ బడయవచ్చునుగాని అంగదునివంటి సుపుత్రుని బొందుట మాత్రము దుర్లభము. మఱియు నే దేశమునకుఁబోయినను సోదరునిఁ బొందుటయు శక్యముగాదు. ౫౯

వీరుఁడవు సరోత్తముఁడవగు రామాఁడా! ఒకవేళ నంగదుఁడు జీవించియుండునేని యతనితల్లితారయం నతని సంరక్షణార్థము జీవించియుండునుగాని యతఁడు బ్రతికియుండనియెడమాత్రము పరమదుఃఖితురాలును దీనురాలునగు తార యెంతమాత్రము జీవింపదని నానిశ్చయము. ౬౦

అట్టి మహాపాపినగునేను ఇఁకనైనను నాయన్నతోను నాకొడుకు అంగదునితోను స్నేహము నెఱపుటకై ప్రజ్వలించుచున్న యగ్నిం బ్రవేశించె

ఇమే విచేష్యన్తి హరిప్రవీరా
స్సితాం నిదేశే తవ వర్తమానాః. ౨౨
కృత్స్నం తు తే సేత్స్యతి కార్య మేత
న్మ య్యప్రతీతే మనుజేన్ద్రపుత్త్ర!,
కులస్య హన్తార మజీవనార్హం
రామానుజానీహి కృతాగసం మామ్. ౨౩

ఇత్యేవ మార్తస్య రఘుప్రవీర
శ్శ్రుత్వా వచో వాల్యనుజస్య తస్య,
సంజాతబాష్పః పరవీరహన్తా
రామో ముహూర్తం విమనా బభూవ. ౨౪
తస్మిన్ క్షణేఽభీక్ష్ణ మవేక్ష్యమాణః
క్షితిక్షమావా న్క్షుభవనస్య గోప్తా,
రామో రుదన్తీం వ్యసనే నిమగ్నాం
సముత్సుక స్సోఽథ దదర్శ తారామ్. ౨౫
తాం చారునేత్రాం కపిసింహనాథం
పతిం సమాశ్లిష్య తదా శయానామ్,
ఉత్థాపయామాసు రదీనసత్త్వాం
మన్త్రిప్రధానాః కపివీరపత్నీమ్. ౨౬
సా విస్ఫురన్తీ పరిరభ్యమాణా
భర్తు స్సకాశా దపనీయమానా,
దదర్శ రామం శరచాపపాణిం
స్వతేజసా సూర్యమివ జ్వలన్తమ్. ౨౭
సుసంవృతం పార్థివలక్షణైశ్చ
తం చారునేత్రం మృగశాబనేత్రా,

దను. ఈవానరవీరులందఱు నీ యాజ్ఞాప్రకారమునం బ్రవర్తింపుచు సీతాదేవిని వెతకఁగలరు. ౨౨

మనుష్యనాథుండగు దశరథమహారాజుయొక్క కుమారుఁడవైనరాముఁడా! నేను మృతుఁడనైనను నీకార్యము ఎంతమాత్రము కొఱఁతలేక సిద్ధింపఁగలదు. కావున గులమునంతయు వధించినవాఁడను మహాపాపిని అపరాధిని గావున జీవించుట కనర్హుఁడనగునాకు అగ్నిప్రవేశమునేయ నానుమతియొసఁగుము. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. ౨౩

శత్రువీరుల వధించునట్టి రఘువీరోత్తముఁడగు రాముండు వాలితమ్ముని సుగ్రీవునిమాటనువిని తానును బరమదుఃఖితుఁడై కన్నుల నీళ్లుగాఁ గొంతసేపు ఏమియుఁ దోఁచక విచారముతో నుండెను. ౨౪

అంత భూమికింబోలె నోర్పుగలవాఁడును సమస్తశోకంబులుపరిహరించు వాఁడునగు రాముండు పలుమాఱు తారచేఁ జూడఁబడుచున్నవాఁడై తానును ఆమెకు శోకపరిహారంబు సేయఁగోరి దుఃఖసముద్రంబున మునింగి రోదనంబుసేయఁచున్న తారం జూచెను. ౨౫

అప్పుడు రాముఁడు వచ్చుటంజూచి మంత్రివరులగువానరులు వానరోత్తములకు నాథుఁడగువాలిని గౌఁగిలించికొని పరుండియున్న సుందరములగు కన్నులుగలదాని గొప్పబుద్ధిగలదాని వానరరాజపత్నిని లేవనెత్తిరి. ౨౬

ఆతార దుఃఖాతిశయంబునఁ బెనిమిటిని వదలలేక చలించుచుండుటవలన మంత్రు లామెను బలాత్కారంబున బాహువులంబట్టి పెనిమిటి యొద్దనుండి యావలికిఁ గొనివచ్చుటయు నామె ధనుర్బాణంబులుదాల్చి తేజస్సుచే సూర్యునివలె జ్వలించుచున్న రాముం జూచెను. ౨౭

జింకపిల్లకన్నులవంటి కన్నులుగలయాతార సమస్తరాజలక్షణంబులతోను గూడినవాఁడును సుందరములయిన కన్నులు గలవాఁడును ఇనివ ౨౮

అదృష్టపూర్వం పురుషప్రధాన
మయం స కాకుత్స్థ ఇతి ప్రజజ్ఞే. 28
తస్యేన్ద్రికల్పస్య దురాసదస్య
మహానుభావస్య సమీప మార్యా,
ఆర్తాఽతితూర్ణం వ్యసనాభిపన్నా
జగామ తారా పరివిహ్వలన్తీ. 29
సా తం సమాసాద్య విశుద్ధసత్త్వా
శోకేన సంభ్రాన్తశరీరభావా,
మనస్వినీ వాక్య మువాచ తారా
రామం రణోత్కర్షణలబ్ధలక్షమ్. 30
త్వ మప్రమేయ శ్చ దురాసద శ్చ
జితేన్ద్రియ శ్చోత్తమధార్మిక శ్చ,
అక్షయ్యకీర్తిశ్చ విచక్షణశ్చ
క్షితిక్షమావాన్ క్షతజోపమాక్షః. 31
త్వ మాత్తబాణాసనబాణపాణి
ర్మహాబల స్సంహాననోపపన్నః,
మనుష్యదేహాభ్యుదయం విహాయ
దివ్యేన దేహాభ్యుదయేన యుక్తః. 32

యే నైకబాణేన హతాః ప్రియా మే
తే నైవ మాం త్వం జహి సాయకేన,
హతా గమిష్యామి సమీప మస్యా
న మా మృతే రామ! రమేత వాలీ. 33
స్వర్గేఽపి పద్మామలపత్రనేత్ర
స్సమేత్య సంప్రేక్ష్యచ మా మపశ్యన్,

కెన్నఁడును ఎప్పుడును చూడఁబడనివాఁడును బురుషోత్తముఁడునగు రాముం
జూచి "యితఁడె యారాముఁ" డని తెలిసికొనెను. అర

పూజ్యురాలగు తార అట్లు ఆర్తయయి దుఃఖపీడితయయి మాటి
మాటికి మూర్ఛకొందుచు దేవేంద్రునితో సమానుండును శత్రువుల కెంత
మాత్రము సమీపింప నలవిగానివాఁడును మహోత్సుఁడునగు నారాముని
సమీపమునకు శీఘ్రంబునం బోయెను. 22

పరిశుద్ధమయిన చిత్తవృత్తిగలదియు దృఢమయిన మనస్సుగలదియు
నగు నాతార దుఃఖంబునం దొట్రువడుచున్నయవయవములతో రాముని
యొద్దకుంబోయి ఒకటేబాణంబున వాలినివధించిపుచ్చినట్టి యారాముంజూచి
యీ మాటను జెప్పెను. 30

నీవు అప్రమేయుండవు. నిగ్రహంబొందుట యేరికి నలవిగాదు. జితేం
ద్రియుండవు. ధార్మికులలోనెల్ల నుత్తముఁడవు. అనంతమయిన కీర్తిగల
వాఁడవు. మహాసమర్థుండవు. భూమివలె క్షమగలవాఁడవు. రక్తాంతనయనుండవు.

నీవు ధనుస్సును బాణంబులును హస్తములం దాల్చినవాఁడవు. మహా
బలుండవు. దృఢమయిన యవయవ సంస్థానము గలవాఁడవు. ఇప్పుడు దుష్ట
సంహారార్థమయి మనుష్యశరీరము నొందియున్నావు గాని పరమార్థంబున
నీవు జననమరణాత్మకంబయిన సంసారంబునకుఁ లోఁబడక యప్రాకృతం
బగు దివ్యశరీరంబుతోఁ గూడినవాఁడవు. 31

నీవు ఏబాణముచేత నాప్రియుని వాలిని వధించినావో ఆబాణము
చేతనే నన్నుఁగూడ వధింపుము. హతురాలనై ప్రియుండైన వాలియొద్దకుఁ
బోయెదను. రాముఁడా! నీవు అందఱను రమింపఁజేయువాఁడవు. ఈ
కార్యము చేసి వాలిని రమింపఁజేయుము. నేను లేనియెడ వాలి యెంత
మాత్రము సంతోషింపఁడు. 33

తామరపూరేకులవంటి కన్నులుగలవాలి స్వర్గంబునందుఁగూడ అన్న
రసలంగూడి వారలంజూచి, యందు నన్నుఁ గానఁడేని నానావిధములయిన

న హ్యేష ఉచ్చావచతా ప్రచూడా
విచిత్ర వేషాపసరసోఽభజిష్యత్. 3౨

స్వర్గేఽపి శోకం చ వివర్ణతాంచ
మయా వినా ప్రాప్స్యతి వీర! వాలీ,
రమ్యే నగేంద్రస్య తటావకాశే
విదేహకన్యారహితో యథా త్వమ్. 3౩

త్వం వేత్థ యావద్వినతావిహీనః
తప్తాప్నోతి దుఃఖం పురుషః కుమారః,
తత్త్వం ప్రజానన్ జహి మాం న వాలీ
దుఃఖం మమాదర్శనజం భజేత. 3౪

యచ్చాపి మన్యేత భవాన్మహాత్మా
స్త్రీఘాతదోషో నభవేత్తు మహ్యామ్,
ఆతతాయి మన్యేతి చ మాం జహి త్వం
నస్త్రీవధ స్యాన్నను జేంద్రపుత్ర!. 3౫

శాస్త్రప్రయోగా ద్విధా చ్చ వేదా
దాప్తా హ్యనన్యాః పురుషస్య దారాః,

దారప్రదానా న్నహి దాన మన్యత్
ప్రదృశ్యతే జ్ఞానవతాం హి లోకే. 3౬

త్వం చాపి మాం తస్య మమ స్త్రియస్య
ప్రదాస్యసే ధర్మ మవేక్ష్య వీర!,

యెట్టినిపూలను శిరస్సున ముడుచుకొన్నవారలును నానావిధములయిన యలంకారములు గలవారలునగు నాయప్సరసలం బొందకయె యుండును.

పరాక్రమశాలివగు రాముఁడా! పర్వతోత్తమంబగు ఋశ్యమూక పర్వతంబునందలి రమణీయంబులయిన తటములయందు సీతా విరహితుండవై నీవు పరితపించునట్లు వాలి స్వర్గంబునొందియుం నేను లేనియెడ నావిరహంబునం బరితపించుచు వెలవెలంబోవుచుండును. 31

యౌవనవంతుండగు పురుషునకు భార్యావిరహంబు గలిగినచో నెంత దుఃఖముగల్గునో అది నీకు దెలిసియున్నది. నీవు అమ్మహాదుఃఖమును దెలిసిన వాఁడవు కావున నన్ను శీఘ్రంబున వధింపుము. నన్ను వధించినయెడ నేను వాలియొద్దకుఁ బోదును గావున వాలికి నేనులేనిదుఃఖము గలుగకుండును.

రాజపుత్త్రుండవగు రాముఁడా! మహోత్సుఁడవగునీవు స్త్రీహత్యకారాదని తలంతువేమో, అదియుక్తముగాదు. 'వాలియొక్క ఆత్మయె యీతార' యనితలఁచి నన్ను వధింపుము. నీకు స్త్రీవధ దోషంబురాదు. 32

ధర్మశాస్త్రవచనముల వలనను అనేకములయిన వేదవాక్యములవలనను భార్య పురుషునియొక్క ఆత్మయేగాని భిన్నురాలు కాదని తెలియుంచున్నది గదా! కాఁబట్టి నన్ను వధించుటయుం వాలివధంబునంచె యుంతర్భావము నొందుటవలన నీకు స్త్రీవధదోషము లేదు.

లోకంబున భార్యాదానమునకన్న నధికమయినదాన మేదియుం లేదని పండితులు వచించెదరు. గావున నన్నుఁ జంపుటవలనఁ బాపము లేకపోవుటయే గాక నీకుఁ బుణ్యంబును గలుగును. 33

వీరుండవగురాముఁడా! మాకు సౌఖ్యము గలుగుటయేగాక నీవును ధర్మమును బరిపాలించి నన్ను నాప్రియుఁడైనవాలికి ఒసంగినవాఁడవగుదువు

అనేన దానేన నలప్స్యసే త్వ
మధర్మయోగం మమ వీరఘాతాత్. ౩౯

ఆర్తా మనాథా మపనీయమానా
మేవంవిధా మర్హసి మాం నిహన్తుమ్,
అహం హి మాతఙ్గవిలాసగామినా
ప్లవఙ్గమానా మృషభేణ ధీమతా. ౪౦
వినా వరార్హోత్తమహేమమాలినా
చిరం నశక్ష్యామి నరేన్ద్ర జీవితుమ్,

ఇత్యేవ ముక్తస్తు విభుర్మహాత్మా
తారాం సమాశ్వాస్య హితం బభాషే. ౪౧
మా వీరభార్యే! విమతిం కురుష్వ
లోకోహి సర్వో విహితో విధాత్రా,
తం చైవ సర్వం సుఖదుఃఖయోగం
లోకోఽబ్రవీ త్తేన కృతం విధాత్రా. ౪౨
త్రయోహి లోకా విహితం విధానం
నాతిక్రమన్తే వశగా హి తస్య,
ప్రీతిం పరాం ప్రాప్స్యసి తాం తథైవ
పుత్రస్తు తే ప్రాప్స్యతి యౌవరాజ్యమ్. ౪౩
ధాత్రా విధానం విహితం తథైవ
న శూరపత్న్యః పరిదేవయన్తి,

ఇట్లు నన్ను నాప్రియంనికి దానము సేయంటచేత నీకు వాలివధమువలన గలి
గిన వీరహత్యాదోషముగూడ నుండదు. కావున నావధము నీకు వాలివధ
ప్రాయశ్చిత్తరూపము నగుచున్నది. 3౯

దుఃఖితురాలను అనాథురాలను నాథునియొద్దనుండి తొలఁగింపఁబడు
చున్నదానను ఇట్టిమహాపదలోనున్ననన్ను వధించి పుణ్యంబు వహింపుము.

మనుష్యేశ్వరుండవగు రామఁడా! మదపుటేనుఁగునకుంబోలె విలాస
గమనముగలవాఁడును, ఉత్తమకాంచనమయంబగు దివ్యహారము ధరించిన
వాఁడును, సమస్త వానరోత్తముండునగు వాలిని విడిచి నేనేమో యధిక
కాలము జీవింపఁజాలను; ఎట్లయినను నేను మృతిఁబొందుదును. కాఁబట్టి నీవే
వధించి పుణ్యమునొందుట మంచిది. అని తార రాముని తోఁ జెప్పెను. ౪౦

లోకనాథుఁడును మహోత్సుఁడు నగురాముఁడు, తారావచనమును విని
ఆమెను ఆశ్వాసించి, ఆమెకు హితముఁ జెప్పెను. ౪౧

వీరుఁడగు వాలియొక్క భార్యవైన తారా! నీవు వీరభార్యవైయుండి
యిట్లు శూర విరుద్ధములయినమాటలు చెప్పుట యుక్తముగాదు; ఈలోక
మంతయుం బ్రహ్మదేవుఁడు సృజించినప్పుడ యా బ్రహ్మయే జనులకు సుఖ
మును దుఃఖమును గలిగించినాఁడని పండితులును బొమరులును జెప్పుదురు.౪౨

బ్రహ్మచే నియమింపఁబడిన విధిని మూఁడులోకంబులకు అతిక్రమింప
నలవిగాదు. సమస్తంబును ఆవిధికి లోఁబడియుండును. కావున నీవు దుఃఖింప
కుము. వాలి యున్నపుడువలె నీవు అధికసంతోషంబు నొందఁగలవు.
నీకొడుకు అంగదుఁడు యువరాజు గాఁగలఁడు. ౪౩

వాలి యిపు డిట్లు హతుఁడుగావలసినట్లు బ్రహ్మదేవుఁడు విధించి
నాఁడు; ఆవిధి నతిక్రమింపఁ దరముగాదు కావున దుఃఖింపవలదు; నీవంటి
శూరభార్యలు ఇట్లు ఎందును దుఃఖింపరు. అని రాముండు తారకుఁ
జెప్పెను.

ఆశ్వాసితా తేన తు రాఘవేణ
ప్రభావయుక్తేన పరన్తపేన.
సా వీరపత్నీ ధ్వనతా ముఖేన
సువేషరూపా విరరామ తారా. ౪౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే చతుర్వింశస్సర్గః.

పఞ్చవింశస్సర్గః

సుగ్రీవం చైవ తారాంచ సాఙ్గదం సహలక్ష్మణః.
సమానశోకగ కాకుత్స్థ స్సాన్త్వయ న్నిద మబ్రవీత్. ౧

న శోకపరితాపేన శ్రేయసా యుజ్యతే మృతః,
య ద త్రానన్తరం కార్యం త త్సమాధాతు మర్హథ. ౨

లోకవృత్తమనుష్మేయం కృతం వో బాష్పమోక్షణమ్,
న కాలా దుత్తరం కించి త్కర్తుశక్య ముపాసితుమ్. ౩

నియతిః కారణం లోకే నియతిః కర్మ సాధనమ్,
నియతి స్సర్వభూతానాం నియోగే ష్విహ కారణమ్. ౪

న కర్తా కస్యచి త్కశ్చిన్నియోగే చాపి నేశ్వరః,
స్వభావే వర్తతే లోక స్తస్య కాలః పరాయణమ్. ౫

నకాలః కాల మత్యేతి నకాలః పరిహీయతే,
స్వభావంచ సమాసాద్య నకశ్చిదతివర్తతే, ౬

మంచి యలంకారములచే నలంకృతమయిన రూపముతో నొప్పుచున్న భూరపత్నియగు సీతార, అట్లు రోదనంబు సేయుచు మహాప్రభావుండును శత్రుతాపనుండునగు రామునిచే సాశ్వాసింపఁబడినదై రాముండు అంగదునకు యౌవరాజ్యంబొసంగి యతనిశత్రువుల సంహరింపఁగలండని కొంత యూరటనొందెను. ౪౪

ఇది యిరువదిసాల్గవసర్గము.

ఇరువదిరెండవసర్గము

అంత రాముండును లక్ష్మణసహితుఁడై తానును సుగ్రీవాదులతో సమానమయిన దుఃఖముగలవాఁడై సుగ్రీవాంగదులను దారను ఆశ్వాసించుచు సీమాటం జెప్పెను. ౧

దుఃఖముచే నెంత పరితపించినను అందువలన మృతుల కెంతమాత్రము మంచిగలుగదు. కావున, ఇపుడు వాలికి నేమేమిశ్రేయస్కరమయినది చేయవలెనో అట్టియూర్ధ్వదైహికము నెఱవేర్పుఁడు. ౨

లోకమునందు సాధారణముగాఁ బొమరులు గావించునట్టి కన్నీరు విడుచుటనే మీరుచేసిరారు. విధినతిక్రమించి ఎవ్వరికిని ఏకార్యముగాని చేయనలవిగాదు. ౩

సమస్తలోకములకును కాలమె కారణము సమస్తకార్యములకును కాలమె సాధనము. సమస్తజంతువులను అయ్యోకార్యంబులందుఁ గాలమే ప్రేరించుచున్నది. కాలము నతిక్రమించినది ప్రపంచంబున నేదియుంలేదు. ౪

ఎవ్వఁడును ఏకార్యమునకును గర్తకాఁడు. ఎవ్వఁడును ఎవ్వనిని ప్రేరింపను సమర్థుఁడుకాఁడు. లోకమంతయుం కాలము ననువర్తించియుండున్నది. కావునఁ గాలమే లోకమునకు ముఖ్యకారణము. ౫

కాలము స్వతంత్రమేగాని దేనికిని లోఁబడినదిగాదు. కాలము జన్మనాశాదిషడ్భావవికారములులేనిది లోకంబున నెవ్వఁడును సమస్తకారణమయిన కాలమునకు లోఁబడియుండునేగాని దాని నతిక్రమింపఁజాలడు. ౬

నకాలస్యాస్తి బన్ధుత్వం నహేతు ర్నపరాక్రమః,
నమిత్రజ్ఞాతిసంబన్ధః కారణం నాత్మనో వశః. ౬

కింతు కాలపరీణామో ద్రష్టవ్య స్సాధు పశ్యతా,
ధర్మశ్చార్థశ్చ కామశ్చ కాలక్రమసమాహితాః. ౭

ఇత స్స్వాం ప్రకృతిం వాలీ గతః ప్రాప్తః క్రియాఫలమ్,
ధర్మార్థకామసంయోగైః పవిత్రం ప్లవగేశ్వరః. ౮

స్వధర్మస్య చ సంయోగా జ్జిత స్తేన మహాత్మనా,
స్వర్గః పరిగృహీత శ్చ ప్రాణా నపరిరక్షితా. ౯

ఏషా వై నియతి శ్శ్రేష్ఠా యాం గతో హరియూథపః,
త దలం పరితాపేన ప్రాప్తకాల ముపాస్యతామ్. ౧౦

వచనా త్తే తు రామస్య లక్ష్మణః పరవీరహా,
అవద త్ప్రశ్రితం వాక్యం సుగ్రీవం గతచేతసమ్. ౧౧

కురు త్వ మస్య సుగ్రీవ! ప్రేతకార్య మనన్తరమ్,

ఈశ్వరునకు ఎవ్వనితోను బంధుత్వము లేదు. ఉపకారాదులచే దాక్షిణ్యంబును లేదు. అతఁడు పరాక్రమవంతుఁడే యని దయఁజూడఁడు. ఎవ్వనితోను స్నేహము దాయాదత్వము మొదలయిన సంబంధములును అతనికి లేవు. అతఁడు పురుషాధీనుఁడుగాఁడు. అతఁడు సమసంబునకును గారణమేగాని, యతనికి వేఱొకకారణము లేదు. స్వతంత్రుఁడు. పురుషులకుఁ దత్తత్కర్మానుగుణమయినఫలము నొసఁగుచుండును. కావున నిట్టి విషయముల యందు దుఃఖింపరాదు. ౭

మఱియేమన్నను, బుద్ధిమంతుఁడగువాఁడు ఏమిసంభవించినను దాని స్వకర్మానురూపముగా నీశ్వరుఁడొసంగిన ఫలముగా నెఱింగి నెమ్మది నుండవలయును. ఈశ్వరునిచేతనె వారివారి కర్మక్రమము ననుసరించి వారివారికి అప్పుడప్పుడు ధర్మము అర్థము కామము ఇయ్యఁబడుచున్నవి. ౮

వానరేశ్వరుండగువాలి నాచేత వధింపఁబడి ప్రాయశ్చిత్తము నొందుటంజేసి పాపమువదలి తొల్లిటిపారిశుద్ధ్యమును బొంది తాను శాస్త్రమునందు విధింపఁబడినవిధంబు జవదాఁటక యాచరించిన ధర్మార్థకామములవలనఁ గలుగు సుఖం బనుభవించుటకై యీలోకంబునుండి స్వర్గంబునొందెను. ౯

మహాత్ముఁడగు వాలి, విహితధర్మము ననుష్ఠించుటవలనను, బాణంబుల సరకుగొనక యుద్ధము సేయుటవలనను శూర్వము తాను సంపాదించిన స్వర్గము నిప్పుడు స్వీకరించెను. ౧౦

వానరనాథుండగు వాలికి ఇప్పు డేగతిగలిగె నది సరోత్తమము కావున వాలివిషయమయి మీరలు పరితపింపవలదు. ఈకాలమునం దేది చేయవలయునో దాని నేమఱక గావింపుఁడు అని రాముఁడు చెప్పెను. ౧౧

రాముఁడు చెప్పినవెనుక శత్రువీరులవధించునట్టి లక్ష్మణుఁడు దుఃఖాతిశయంబునఁ బ్రజ్ఞఁ దప్పియున్న సుగ్రీవునిఁజూచి వినయంబున నిట్టని చెప్పెను. ౧౨

సుగ్రీవుఁడా! ఇఁక నీవు వాలికిఁ బ్రేతకార్యంబులు గావింపుము.

తారాద్దదాభ్యాం సహితో వాలినో దహనం ప్రతి. ౧౩

సమాజ్ఞాపయ కాష్ఠాని శుష్కాణిచ బహూనిచ,
చన్దనాదీని దివ్యాని
వాలిసంస్కారకారణాత్. ౧౪

సమాశ్వాసయ చైనం త్వ మద్దదం దీనచేతసమ్,
మాభూ ర్బాలిశబుద్ధి స్త్వం త్వదధీన మిదం పురమ్. ౧౫

అద్దద స్స్నానయే న్తాల్యం వస్త్రాణి వివిధాని చ,
ఘృతం తైల మథో గన్ధా న్యచ్ఛాత్ర సమన న్తరమ్. ౧౬

త్వం తార! శిబికాం శీఘ్రి మాదా యాగచ్ఛ సంభ్రమాత్,
త్వరా గుణవతీ యుక్తా హ్యస్మి న్కాలే విశేషతః. ౧౭

సజ్జీభవన్తు ప్లవగా శ్శిబికా వహనోచితాః,
సమర్థా బలిన శ్చైవ నిర్హారిష్యన్తి వాలినమ్. ౧౮

ఏవ ముక్త్వాతు సుగ్రీవం సుమిత్రానన్దవర్ధనః,
తసౌ భ్రాతృసమీపస్థో లక్ష్మణగి పరవీరహా. ౧౯

లక్ష్మణస్య వచ శ్శ్రుత్వా తార స్సంభ్రాన్తమానసః,
ప్రవివేశ గుహాం శీఘ్రిం శిబికాస క్తమానసః. ౨౦

ఆదాయ శిబికాం తార స్సతు పర్యపతత్పునః,
వానరై రూహ్యమానాం తాం శూరై రుద్వహనోచితైః. ౨౧

దివ్యాం భద్రాసనయుతాం శిబికాం స్యన్దనోపమామ్,
పక్షికర్మభి రాచిత్రాం ద్రుమకర్మవిభూషితామ్. ౨౨

నీవు తారునితోను అంగదునితోనుంగూడి వాలికి దహనసంస్కారంబు గావించుటకై చందనము మొదలయిన యంత్రమములగు శుష్కకాష్ఠములనేకములం దెమ్మని వానరుల కాజ్ఞాపింపుము. ౧౩

నీవు దుఃఖితుండగు నీయంగదు నాశ్వాసించి యీతని వాలికి సంస్కారమునేయ నుద్యుక్తునిఁగాఁ గావింపుము. ౧౪

ఈపట్టణమంతయుం నీకనీయధీనమొ కాఁబట్టి యీకనీవు ఈనగరము యొక్క యోగక్షేమములం జూడవలయుంను. ఇట్లు మూఢునివలె దుఃఖించుచుండుట తగదు. ౧౫

పుష్పమాలికలను నానావిధములగు వస్త్రములను ఆజ్యమును తైలమును గంధద్రవ్యములను మఱియుం నిపుడే సంస్కారమున కవశ్యముగా నేదేది కావలయునో వానినన్నింటిని అంగదుండు తెచ్చుఁగాక ౧౬

తారుఁడా! నీవు శీఘ్రమునంబోయి పల్లకిం దీసుకొని వేగముగా రమ్ము త్వరపడుట యెప్పటికిని యుక్తమును గుణవంతమునగుటయొగాక ప్రకృతమందు విశేషించి యుక్తము గుణవంతము నగుచున్నది. ౧౭

వాలిని మోయుటకు సమర్థులును బలవంతులునగు పల్లకిమోయందగిన వానరులను సన్నద్ధులఁ గావింపుము. అని లక్ష్మణుండు చెప్పెను. ౧౮

శత్రువులనధించునట్టి సుమిత్రకూరిమికనయుండు లక్ష్మణుండు సుగ్రీవున కిన్విధంబునం జెప్పి అన్నసమీపంబున నిలుచుండెను. ౧౯

తారుఁడు లక్ష్మణుండుచెప్పినమాటనువిని మనంబునం దొట్రుపాటు గదుర శిబికం దెచ్చుటకై శీఘ్రంబునఁ గిష్కింధానగరముం బ్రవేశించెను.

ఆతారుఁడు శీఘ్రంబున శిబికందీసికొని మరలవచ్చెను.

శూరులునుబలవంతులునగు వానరులచేవహింపఁబడుచున్నదియు, దివ్యంబును సింహాసనాధిష్ఠితంబును రథమువలె నుండునదియుఁ, జిత్తరువున వ్రాయఁబడినపక్షులచేతను పృక్షములచేతను బదాతులచేతను అలంకృతమయినదియుఁ,

ఆచితాం చిత్రపత్తీభి స్సునివిష్టాం సమన్తతః,
విమాన మివ సిద్ధానాం జాలవాతాయనాన్వితామ్. ౨౩
సునియుక్తాం విశాలాం చ సుకృతాం విశ్వకర్మణా,
దారుపర్వతకోపేతాం చారుకర్మపరిష్కృతామ్. ౨౪
వరాభరణహారైశ్చ చిత్రమాల్యోపశోభితామ్,
గుహాగహనసంచ్ఛన్నాం రక్తచన్దనరూషితామ్. ౨౫
పుష్పావమై స్సమభిచ్ఛన్నాం పద్మమాలాభిరేవచ,
తరుణాదిత్యవర్ణాభి ర్భ్రాజమానాభి రావృతామ్. ౨౬

ఈదృశీం శిబికాం దృష్ట్వా రామో లక్ష్మణ మబ్రవీత్,

క్షిప్రం వినీయతాం వాలీ ప్రేతకార్యం విధీయతామ్. ౨౭

తతో వాలిన ముద్యమ్య సుగ్రీవ శ్శిబికాం తదా,
ఆరోపయత విక్రోశ న్నఙ్గదేన సహైవ తు. ౨౮
ఆరోప్య శిబికాంచైవ వాలినం గతజీవితమ్,
అలంకారై శ్చ వివిధై ర్మాల్యై ర్వస్త్రై శ్చ భూషితమ్. ౨౯
ఆజ్ఞాపయ త్తదా రాజా సుగ్రీవ స్ప్లవగేశ్వరః,
ఔర్ధ్వదైహిక మార్యస్య క్రియతా మనురూపతః. ౩౦
విక్షిణయన్తో రత్నాని వివిధాని బహూన్యపి,
అగ్రతస్స ప్లవగా యాన్తు శిబికా సమనన్తరమ్. ౩౧

సుందరముగాఁ గూర్పఁబడినదియుఁ, ఆకాశంబున సంచరించు సిద్ధుల విమానముంబోలెనున్నదియుఁ జిన్నకిటికీలతోను బెద్దకిటికీలతోను ఒప్పుచున్నదియు, అయ్యోధ్యాకాండయందుఁ జక్కఁగా నమర్పఁబడినదియు, విశాలంబును మున్న విశ్వకర్మచేఁ దనకేర్పరితనంబేర్పడ సుందరముగా నిర్మింపఁబడినదియు, అలంకారార్థము బ్రానుతోఁ జేసిన చిన్నపర్వతములతోఁ గూడినదియు, సుందరముగా మెఱుఁగుపెట్టఁబడినదియుఁ, నుత్తమములగు నాభరణములచేతను, హారములచేతను, నానావిధపుష్పమాలికలచేతను బ్రకాశించుచున్నదియుఁ, గృత్రిమములగు గుహలును వనంబులును గలదియు, ఎట్టని సుగంధిచందనముతోఁ బూయఁబడినదియుఁ, అంతట సుగంధిలంబులగు పుష్పములచేఁ గప్పఁబడినదియు, మఱియుం నచటచట బాలసూర్యబింబములుంబోలెఁ బ్రకాశించుచున్న రక్తపద్మమాలికలచే నలంకృతంబునగు శిబికం దీసికొని తారుండు వచ్చెను. 20-22

రాముండు ఇట్టియుత్తమంబగు శిబికంజూచి లక్ష్మణునితో నిట్లని చెప్పెను.

ఇఁక శీఘ్రముగా వాలినెత్తి శిబికయందుంచి ప్రేతకృత్యము చేయఁబడుఁగాక. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 23

అంత నపుడు సుగ్రీవుండు రోదనంబునేయుంచు అంగదసహితుఁడై వాలి నెత్తి పల్లకిపై నుంచెను. 24

అప్పుడు వానరేశ్వరుండగు సుగ్రీవుఁడు మృతుఁడగువాలిని నానావిధాలంకారంబులను పుష్పమాలికలను వస్త్రంబులను అలంకరింపించి శిబికపై నుంచి యంత వానరుల కిట్లనియాజ్ఞాపించెను. 25

అన్నయగువాలికి ఉత్తరక్రియ చక్కఁగాఁ గావింపుఁడు. 30

వానరులు నానావిధములయినమణుల నసేకముగా వెదచల్లుచు ముందఱం బోవుదురుగాక; వారివెంటనె శిబికం గొనిపోవలయును. అని సుగ్రీవుం డాజ్ఞాపించెను. 31

రాజ్ఞా మృద్ధివిశేషా హి దృశ్యన్తే భువి యాదృశాః,
తాదృశం వాలినః క్షిప్రం ప్రాకుర్వ న్నౌర్ధ్వదైహికమ్. 30

అంగదం పరిగృహ్యాఽథ తారప్రభృతయ స్తదా,
క్రోశన్తః ప్రయయు స్సర్వే వానరా హతబాన్ధవాః. 33

తతః ప్రణిహితా స్సర్వా వానరోఽస్య వశానుగాః,
చుక్రుశు ర్వీరవీరేతి భూయః క్రోశన్తి తాః స్త్రియః. 3౨

తారాప్రభృతయ స్సర్వా వానరో హరియూథపాః,
అనుజగ్ము ర్హి భర్తారం క్రోశన్త్యః కరుణస్వనాః. 3౩

తాసాం రుదితశబ్దేన వానరీణాం వనా న్తరే,
వనాని గిరయ స్సర్వే విక్రోశన్తీవ సర్వతః. 3౪

పులినే గిరినద్యాస్తు పివిత్రే జలసంవృతే,
చితాం చక్రు స్సుబహవో వానరా శ్శోకకర్శితాః. 3౫

అవరోప్య తత స్స్కన్ధా చ్ఛిబికాం వహనోచితాః,
తస్థు రేకా న్త మాశ్రిత్య సర్వే శోకసమన్వితాః. 3౬

తత స్తారా పతిం దృష్ట్వా శిబికాతలశాయినమ్,
ఆరోప్యాఙ్కే శిర స్తస్య విలలాప సుదుఃఖితా. 3౭

హావానర! మహారాజ! హానాథ! మమ వత్సల!,
హామమహ్యా! మహాబాహో! హామమప్రియ! పశ్య మామ్. ౪౦

జనం న పశ్యసీమం త్వం కస్తా చ్ఛోకాభిపీడితమ్,
ప్రహృష్ట మివ తే వక్త్రం గతాసో రపి మానద!. ౪౧
అస్తార్కసమవర్ణం చ లక్ష్యతే జీవతో యథా,

రాజులకు వారివారియైశ్వర్యవిశేషమున కనురూపముగా నుత్తరక్రియ లేవిధంబునం గావింతురో సుగ్రీవాదులు వాలికిని ఆవిధముగా సమస్తవైభవములతో నుత్తరక్రియం గావించిరి. 34

అప్పుడు మృతుండగు వాలికి సమీపబంధువులగు తారుండు మున్నగు వారలందఱు అంగదుంబరివేష్టించి రోదనంబుసేయంచు శిథిలంబున నడచిరి.

అంత వాలియధీనలయియుండిన మిక్కిలియు బంధువులయిన వానర స్త్రీలందఱు "వీరుడా! వీరుడా" యని పేర్కొనుచు అందఱికన్న నధికముగా రోదనముచేయంచుం బోయిరి. 36

వానరేంద్రులగు తార మున్నగు వానరస్త్రీలందఱును వినువారలకును దుఃఖముగలుగునట్లు రోదనంబుసేయంచుం బెనిమిటివెంబడిం బోయిరి. 3౫

అవ్వనమధ్యమునందు అట్లు రోదనంబుసేయంచున్న యవ్వానరస్త్రీల రోదనధ్వనిచేత నచటివనంబులును బర్వతములును అంతటను రోదనము సేసినట్లుండినవి. 3౬

ఒకపర్వతనదియొక్క పరిశుద్ధమయిన సమీపమందు నీళ్లుగల యిసుక దిన్నెయందుఁ బెక్కండ్రువానరులు పరమదుఃఖితులై చితియేర్పఱిచిరి.

అంత వాహకులు అచట మూఁపుకుండి శిబికనుదించి యంవఱు దుఃఖితులయి ఏకాంతస్థలంబున నిలుచుండిరి. 3౮

అంత తార పల్లకిలోఁ బరుండియున్న తనపెనిమిటింజూచి యతని శిరమును దనతొడపైనుంచుకొని పరమదుఃఖితురాలయి యిట్లని విలపించెను.

అయ్యో! వానరరాజా! నాయొక్క నాథుఁడా! నాయందు దయ గలవాఁడా! అందఱిచేత గౌరవింపఁబడుచున్నవాఁడా! మహాబాహుఁడా! నాప్రియుఁడా! నన్నుఁ జూడుము. ४०

నీవు ఇట్లు పరమదుఃఖితనయిననన్నుఁ గన్నెత్తిచూడవేమి?

మాకందఱికిను గౌరవము గలిగించువాఁడా! నీవు మృతిఁబొందినను నీముఖము బ్రతికియున్నపుడువలె సాయంకాల సూర్యబింబముంబోలెఁ

ఏష త్వాం రామరూపేణ కాలః కర్షతి వానర!. ౨౨
యేన స్మ విధవా స్సర్వాః కృతా వీకేషుణా వనే,
ఇమా స్తా స్తవ రాజేన్ద్ర! వానర్యో వల్లభా స్సదా. ౨౩
పాదై ర్వికృష్ట మధ్వాన మాగతాః కిం నబుధ్యసే,
తవేష్టా నను నామైతా భార్యా శ్చన్ద్రనిభాననాః. ౨౪

ఇదానీం నేక్షసే కస్తా న్సుగ్రీవం ప్లవగేశ్వరమ్,
ఏతేహి సచివా రాజం స్తారప్రభృతయ స్తవ. ౨౫
పురవాసీ జనశ్చాయం పరివార్యాసతేఽనఘ!,
విసృజ్యైతా న్హరీ ప్లవగా న్కథోచిత మరిన్దమ!. ౨౬
తతః క్రీడామహే సర్వా వనేషు మదనోత్కటాః,

ఏవం విలపతీం తారాం పతిశోకపరిప్లుతామ్. ౨౭
ఉత్థాపయన్తి స్మ తదా వానర్యశ్శోకకర్శితాః,
సుగ్రీవేణ తత స్సార్ధ మఙ్గదః పితరం రుదన్. ౨౮
చితా మారోపయామాస శోకే నాభిహతేన్ద్రియః,
తతోఽగ్నిం విధివ ద్దత్వా సోఽపసవ్యం చకార హ. ౨౯
పితరం దీప్త మధ్వానం ప్రస్థితం వ్యాకులేన్ద్రియః,
సంస్కృత్య వాలినం తే తు విధిపూర్వం ప్లవఙ్గమాః. ౩౦
ఆజగ్ము రుదకం కర్తుం నదీం శీతజలాం శివామ్,

ప్రకాశించుచు సంతోషముతోఁ గూడినట్లు కానఁబడుచున్నది. ౪౧

వాలీ! ఇపుడు యమునఁడె రామరూపంబునవచ్చి యివ్వనంబున నొకటే బాణంబున మమ్మందఱను వధవలంజేసి నిన్నుఁ గొనిపోవుచున్నాఁడు. ౪౨

రాజశ్రేష్ఠుఁడవగువాలీ ! నీకెల్లప్పుడును బ్రియంరాండ్రును సుకుమారాంగులును మిక్కిలియం సుఖముగానున్నవారలునగు నీవానరస్త్రీలు ఇప్పుడు బహుదూరము కాళ్ళతో నడిచివచ్చిరే నీకేల తెలియలేదు ? ౪౩

ఆర్యా ! చంద్రబింబమం బోలు మొగంబుగల యీవానరస్త్రీలు నీప్రియభార్యలఁగదా ! వీరలు ఇట్లు కష్టంబున నడచివచ్చి దుఃఖించుచుండఁగా నూరకున్నావేమి ? ౪౪

వానరరాజయిన సుగ్రీవుని నిపుడెందువలనఁ జూడకున్నావు ?

పాపరహితుండవగు వానరరాజా ! తారుఁడు మొదలయిన నీమంత్రులును గిష్కింధానగరమున నివసించుజనులఁను నిన్నుఁ బరివేష్టించియున్నారు చూడుము. ౪౫

శత్రువుల నడంగఁద్రొక్కినట్టి వాలీ ! ఈవానరులనందఱను వారి వారికిఁ దగినట్లుగా నెలవిచ్చి పంపివేయుము. అంత అందఱము యథేచ్ఛముగా మన్మథక్రీడల విహరించెదము. అని తార విలపించెను. ౪౬

అప్పుడు అట్లు పతిమరణ దుఃఖితయయి విలపించుచున్న తారను వానరస్త్రీలు దుఃఖ పీడితలయి వాలియొద్దనుండి యావలకుఁ గొనిపోయిరి. ౪౭

అంత నంగదుఁడు దుఃఖంబునఁ బరవశుఁడై రోదనంబు సేయుంచు సుగ్రీవునితోఁ గూడినవాఁడై తండ్రిని చితిపై నుంచెను. ౪౮

అంత నయ్యంగదుఁడు దుఃఖంబునఁ బరవశములయిన యింద్రియములతో మృతుండగుతండ్రికి యథాశాస్త్రముగ నగ్నియొసంగి యప్రదక్షిణంబు గావించెను. ౪౯

ఆవానరులు అట్లు యథాశాస్త్రముగా వాలికి దహనసంస్కారము గావించి జలతర్పణముసేయుటకై చల్లనినిర్మలజలయుం మంగళకరియునగు నది యొద్దకు వచ్చిరి. ౫౦

తత స్తే సహితా స్తత్ర హ్యబ్రువం సాప్య చాగ్రతః. ౫౧
సుగ్రీవతారాసహితా స్సిషిచు ర్వాలినే జలమ్,
సుగ్రీవేణైవ దీనేన దీనో భూత్వా మహాబలః. ౫౨
సమానశోకస్స కాకుత్స్థ్ః ప్రేతకార్యాణ్యకారయత్,

తత స్తు తం వాలిన మగ్ర్యపౌరుషం
ప్రకాశ మిక్ష్వాకువరేషుణా హతమ్,
ప్రదీప్త దీప్తాగ్ని సమాజసం తదా
సలక్ష్మణం రామ ముపేయివాన్హ్వా రిః. ౫౩

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చవింశస్సర్గః.

షడ్వింశస్సర్గః

తత శ్శోకాభిసంతప్తం సుగ్రీవం క్లిన్నవాససమ్,
శాఖామృగమహామాత్రాగ పరివారోప్యతస్థిరే. ౧
అభిగమ్య మహాబాహుం రామ మక్లిష్టకారిణమ్,
స్థితాః ప్రాఞ్జలయ స్సర్వే పితామహా మివర్షయః. ౨

తతః కాఞ్చనశైలాభ స్తరుణార్కనిభాననః,
అబ్రవీ ద్వాక్యిజ్ఞో వ్యక్యం హనూమా న్మారుతాత్మజః. ౩

భవత్ప్రసాదా త్సుగ్రీవః పితృపైతామహం మహత్,
వానరాణాం సుదుష్ప్రాపం ప్రాప్తో రాజ్య మిదం ప్రభో!. ౪

భవతా సమనుజ్ఞాతః ప్రవిశ్య నగరం శుభమ్,
సంవిధాస్యతి కార్యాణి సర్వాణి ససుహృజ్జనః. ౫

అంత వానదీతీరంబున వానరులు సుగ్రీవునితోను దారతోను గూడినవారలయి అంగదు మున్నిడికొని వాలికి జలతర్పణము గావించిరి. ౫౯

మహాబలుండగు రామచంద్రుడు తానును సుగ్రీవాదులతో సమానముగా దుఃఖితుడై దుఃఖితుండగు సుగ్రీవుని మూలముగానే వాలికిఁ ప్రేతకార్యముల నన్నింటిని జేయించెను. ౬౦

అప్పుడు సుగ్రీవుఁడు మహాపరాక్రమశాలియుఁ జగత్ప్రసిద్ధుఁడును మండుచున్న యగ్నివంటి తేజస్సుగలవాఁడు నగు రామబాణహతుండగు వాలికి దహనసంస్కారముగావించి యంత లక్ష్మణసహితుండగు రామునొద్దకు వచ్చెను. ౬౧

ఇది యిరువదిరెండవసర్గము.

ఇరువదియారవ సర్గము

అంత వాలి యుత్తరక్రియలఁ గావించి స్నానముచేసి తడిబట్టలతో నున్నసుగ్రీవుని సుమంత్రులగు వానరులు పరివేష్టించి గొలిచిరి. ౧

సుగ్రీవుఁడును ఆవానరులును అందఱును మహాబాహుఁడును ఎవ్వరికిని దుఃఖముఁ జేయనివాఁడునగు రాఘవునియొద్దకుఁబోయి బ్రహ్మదేవునొద్ద ఋషులుంబోలె చేతులుమోడ్చుకొని నిలుచుండిరి. ౨

అంత బంగారుకొండవంటి మేనుగలవాఁడును బాలసూర్యునివంటి మొగంబుగలవాఁడునగు వాయుసుతుఁడు హనుమంతుఁడు చేమోడ్చి వినయంబున రామునితో విన్నవించెను. ౩

నాథుఁడవగు రామచంద్రా! నీయనుగ్రహంబునంజేసి సుగ్రీవుఁడు ఎట్టివారికిని బొందశలవిగాదియం గొప్పదియునగు పితృపైతామహమయిన యీవానరరాజ్యంబు నొందెను. ౪

సుగ్రీవుఁడు ఇఁక నీయనుమతినొంది మంగళాలంకృతంబగు నగరంబుఁ బ్రవేశించి మిత్రులతోఁగూడ నన్నికార్యములు జేయవలెను. ౫

స్నాతోఽయం వివిధై ర్గంధై రాషధై శ్చ యథావిధి,
అర్చయిష్యతి రత్నైశ్చ మాల్యైశ్చ త్వాం విశేషతః. ౬

ఇమాం గిరిగుహాం రమ్యా మభిగస్తు మితోఽర్హసి,
కురుష్వ స్వామిసంబన్ధం వానరాం స్త్వం ప్రహర్షయన్. ౭

ఏవముక్తో హనుమతా రాఘవః పరవీరహా,
ప్రత్యువాచ హనూమన్తం బుద్ధిమాన్వాక్యకోవిదః. ౮

చతుర్దశ సమా సౌమ్య! గ్రామం వా యదివా పురమ్,
న ప్రవేక్ష్యామి హనుమ! న్నితు ర్నిర్దేశపాలకః. ౯

సుసమృద్ధాం గుహాం రమ్యాం సుగ్రీవో వానరర్షభః,
ప్రవిష్టో విధివ ద్వీరః క్షిప్రం రాజ్యేఽభిషిచ్యతామ్. ౧౦

ఏవ ముక్త్వా హనూమన్తం రామ స్సుగ్రీవ మబ్రవీత్,
వృత్తజ్ఞో వృత్తసమ్పన్న ముదారబలవిక్రమమ్. ౧౧

ఇమమప్యఙ్గదం వీర! యౌవరాజ్యేఽభిషేచయ,

జ్యేష్ఠస్య స సుతో జ్యేష్ఠ స్సదృశో విక్రమేణ తే. ౧౨
అఙ్గదోఽయ మదీనాత్మా యౌవరాజ్యస్య భాజనమ్,

పూర్వోఽయం వార్షికో మాస శ్శ్రావణ స్సలిలాగమః. ౧౩

సుగ్రీవుఁడు నానావిధగంధద్రవ్యంబులచేతను ఓషధులచేతను యథా
శాస్త్రముగ నభిషిక్తుఁడై యటుపిమ్మట నిన్ను విశేషించి రత్నంబులను బువ్వం ౬
బులను బూజింపఁగలఁడు.

నీవు ఇచటనుండి రమణీయంబగు కిష్కింధానగరంబునకువచ్చి వానరుల
కందఱికిని సంతోషంబు గలిగించి సుగ్రీవుని వానరరాజుఁ జేయుము. అని ౭
హనుమంతుఁడు రామునితోఁ జెప్పెను.

శత్రువీరులవధించువాఁడును బుద్ధిమంతుఁడును మాటలుచెప్పుటయందుఁ
బండితుఁడునగు రాముఁడు హనుమంతుఁడు చెప్పినమాటలువిని హనుమంతునితో ౮
నిట్లని వచించెను.

సౌమ్యుఁడవగు హనుమంతుఁడా! నేను దండ్రియాజ్ఞను బరిపాలింప
వలసినవాఁడను గావున ఈపదునాలుగు సంవత్సరములును గ్రామములోనికిఁగాని
పట్టణములోనికిగాని వచ్చుటకు వీలులేదు. ౯

మీరలందఱు పరాక్రమవంతుఁడగువానరశ్రేష్ఠుఁడు సుగ్రీవుని సమస్త
సంపదలచేతను బూర్ణంబును రమణీయంబునగు కిష్కింధకుఁ దీసికొనిపోయి
కిష్కింబున యథాశాస్త్రంబుగా నతనికి వానరరాజ్యంబునందుఁ బట్టాభిషేకము
గావింపుఁడు. అని రాముఁడు హనుమంతునితోఁ జెప్పెను. ౧౦

సదాచారము చక్కఁగాఁ దెలిసినట్టిరాముఁడు ఇవ్విధంబున హను
మంతునితోఁ బలికి సదాచారసంపన్నుఁడును అధికమయినబలమును బరాక్రమం
బును గలవాఁడునగు సుగ్రీవుంజూచి యిట్లని వచించెను. ౧౧

వీరుఁడవగు సుగ్రీవుఁడా! ఈయంగదునకుఁగూడ నీవు యువరాజ్యంబు
నందుఁ బట్టాభిషేకము చేయపలయుఁను.

ఈయంగదుఁడు నీకు జ్యేష్ఠుఁడగు వాలియొక్క జ్యేష్ఠపుత్రుఁడు.
పరాక్రమంబున నీకు సమానుఁడు. మిక్కిలియుం బుద్ధిమంతుఁడు. కావున యువ ౧౨
రాజ్యంబునకుఁ దగినవాఁడు.

సౌమ్యుఁడవగు సుగ్రీవుఁడా! వర్షాకాలమువచ్చినది. అందు ఈశ్రావ

ప్రవృత్తా స్సౌమ్య! చత్వారో మాసా వార్షికసంజ్ఞికాః,

నాయ ముద్యోగసమయః ప్రవిశ త్వం పురీం శుభామ్. ౧౪
అస్మి న్వాక్యాన్య మ్యహం సౌమ్య! పర్వతే సహలక్ష్మణః,
ఇయం గిరిగుహారమ్యా విశాలా యు క్తమారుతా. ౧౫
ప్రభూతసలిలా సౌమ్య! ప్రభూతకమలోత్పలా,

కార్తికే సమనుప్రాప్తే త్వం రావణవధే యత. ౧౬
ఏష న స్సమయ స్సౌమ్య! ప్రవిశ త్వం స్వమాలయమ్,
అభిషిక్తస్స్వరాజ్యే చ సుహృద స్సంప్రహర్షయ. ౧౭

ఇతి రామాభ్యనుజ్ఞాత స్సుగ్రీవో వానరాధిపః,
ప్రవివేశ పురీం రమ్యాం కిష్కింధాం వాలిపాలితామ్. ౧౮

తం వానరసహస్రాణి ప్రవిష్టం వానరేశ్వరమ్,
అభివాద్య ప్రవిష్టాని సర్వతః పర్యవారయన్. ౧౯

తతః ప్రకృతయ స్సర్వా దృష్ట్వా హరిగణేశ్వరమ్,
ప్రణమ్య మూర్ధ్నా పతితా వసుధాయాం సమాహితాః. ౨౦

సుగ్రీవః ప్రకృతీ స్సర్వా స్సంభాష్యోత్థాప్య వీర్యవాన్,
భ్రాతు రంతఃపురం సౌమ్యం ప్రవివేశ మహాబలః. ౨౧

ణము మొదటిది. వార్షికము లనఁబడుమాసములు (ఋతువులు) నాల్గును ౧౩
ఆరంభించినవి.

శాంతుఁడవగు సుగ్రీవుఁడా! ఇదియంద్ధప్రయత్నమునకుఁ దగినకాలము గాదు కావున నీవు రమణీయంబగు కిష్కింధకుఁ బొమ్ము. నేను లక్ష్మణుం ౧౪
డును ఈపర్వతంబున నుండెదము.

సౌమ్యుఁడా! ఈపర్వతగుహా మిక్కిలి రమణీయముగాను విశాలము గాను గావలసినంత గాలిగలదిగాను ఉన్నది. దీనికి సమీపంబున నీళ్లును దామర పూలఁను గలువలును సమృద్ధముగా నున్నవి. కావున ఇది నాకు నివాస ౧౫
యోగ్యము.

సౌమ్యుఁడా! కార్తికమాసము సమీపించినపుడు నీవు రావణవధార్థ మయి ప్రయత్నముసేయవలయుఁ. ఇది మనసంకేతము. ఇఁక నీవు నీప్రదేశంబు ౧౬
నకుఁ బొమ్ము.

నీవు వానరరాజ్యంబునందుఁ బట్టాభిషేకంబునొంది నీబంధువులకు సంతోషంబు గలుగఁజేయుము. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౧౭

వానరరాజయిన సుగ్రీవుఁడు ఇట్లు రామునిఁయనుమతినొంది యిది వఱకు వాలిచేఁ బాలింపఁబడిన రమణీయంబగు కిష్కింధాపురంబుఁ బ్రవేశిం ౧౮
చెను.

వేలకొలఁది వానరవీరులు వానరరాజయిన సుగ్రీవునితోఁ గూడఁ గిష్కింధఁ బ్రవేశించి యతనికి నమస్కరించి యతనిం బరివేష్టించి కొలిచి ౧౯
యుండిరి.

అంతఁ బట్టణమండలి జనులు సమస్తవానరనాథుఁడగు సుగ్రీవుని సందర్శించి వాఁడధంబునంజేసి యెంతమాత్రము మనస్సున సంతృప్తి లేనివారలయి సుగ్రీవునకు సాష్టాంగముగా నమస్కరించి నేలపయి చాఁగిలఁబడిరి. ౨౦

పరాక్రమవంతుఁడును మహాబలశాలియగు సుగ్రీవుఁడు తనముందట నట్లు చాఁగిలంబడిన పురజనులను లేపనెత్తి వారలతో మంచిమాటలాడి యంతఁ దార నాశ్వాసించుటకై వాలి యంతఃపురంబునకుఁ బోయెను. ౨౧

ప్రవిశ్య త్వభినిష్క్రాంతం సుగ్రీవం ప్లవగేశ్వరమ్,
అభ్యషించంత సుహృద స్సహస్రాక్షమి వామరాః. ౨౨

తస్య పాండర మాజహ్రు శ్ఛత్రం హేమపరిష్కృతమ్,
శుక్లేచ వాలవ్యజనే హేమదండే యశస్కరే. ౨౩
తథా సర్వాణి రత్నాని సర్వబీజౌషధీ రపి,
సతీరాణాంచ వృక్షాణాం ప్రరోహా న్ముకుసూనిచ. ౨౪
శుక్లానిచైవ వస్త్రాణి శ్వేతం చైవానులేపనమ్,
సుగన్ధీనిచ మాల్యాని స్థలజా న్యమ్బుజానిచ. ౨౫
చన్దనాని చ దివ్యాని గన్ధాంశ్చ వివిధా న్బహూన్,
అక్షతం జాతరూపంచ ప్రియఙ్గుమధుసర్పిషీ. ౨౬
దధి చర్మ చ వై యాఘ్రం వారాహీ చా వ్యుపానహా,
సమాలమ్భన మాదాయ రోచనాం సమనశ్శిలామ్. ౨౭
ఆజగ్ముస్తత్ర ముదితా వరాః కన్యాస్తు షోడశ,
తత స్తే వానరశ్రేష్ఠం యథాకాలం యథావిధి. ౨౮
రత్నైర్వ్యవహారైశ్చ భక్ష్యైర్భ శ్చ తోషయిత్వా ద్విజర్షభాన్,
తతః కుశపరిస్తీర్ణం సమిద్ధం జాతవేదసమ్. ౨౯
మన్త్రపూతేన హవిషా హుత్వా మన్త్రవిదో జనాః,
తత్రో హేమప్రతిష్ఠానే వరాస్తరణసంవృతే. ౩౦
ప్రాసాదశిఖరే రమ్యే చిత్రమాల్యోపశోభితే,
ప్రాఙ్ముఖం వివిధై ర్మన్త్రైః స్థాపయిత్వా వరాసనే. ౩౧
నదీనదేభ్య స్సంహృత్య తీర్థేభ్య శ్చ సమన్తతః,
ఆహృత్యచ సముద్రేభ్య స్సర్వేభ్యో వానరర్షభాః. ౩౨
అపః కనకకుమ్భేషు నిధాయ విమలా శ్శుభాః,

వాలి యంతఃపురంబునకుఁ బోయి యప్పుడే వానరనాథుఁ డగు సుగ్రీవుఁడు వెడలివచ్చుటయు నంత నతనికి దేవతలు దేవేంద్రునకుఁబోలె బాంధవులు పట్టాభిషేకము గావించిరి. ౨౨

అప్పుడు వానరులు సుగ్రీవునిపట్టాభిషేకమునకై కాంచనాలంకృతం బగు శ్వేతచ్ఛత్రంబును బంగారు దండములుగల యళిస్కారములగు తెల్లని చెండువింజామరంబులును సమస్తములయిన మణులును, సమస్తములయిన వితానములును, ఓషధులును, క్షీరవృక్షంబుల చివుళ్ళును, బుష్పంబులును, తెల్లనివస్త్రంబులును, ధవళమయిన కర్పూరాద్యంగరాగంబును, మంచితావి గల పుష్పమాలికలును, మెట్టుబుట్టిన కమలంబులును, ఉత్తమంబగు చందనంబును, నానావిధగంధద్రవ్యంబులును. గాంచనాక్షతలును, గుంకుమ పువ్వును, తేనెయు, ఘృతంబును, బెరుఁగును, వ్యాఘ్రచర్మంబును, అడవి పందిచర్మముతోఁ గుట్టఁబడిన పాంవరక్షలును దెచ్చిరి. ౨౩-౨౬

అంత నచటికిఁ బదునాఱుకడుకన్యకలు, మైప్రొద్దుయం మనళ్ళిలతోఁ జేసిన తిలకంబును గోరోచనంబును దీసికొని సంతోషంబున వచ్చిరి. ౨౭

అంత బ్రాహ్మణోత్తములకు మణులును వస్త్రంబులును నానావిధభక్ష్య భోజ్యంబులు నొసంగి మంత్రవేత్తలగు పురోహితులు అగ్నిహోత్రంబు జ్వలింపఁజేసి చుట్టును దర్భలు పరిస్తరించి యథావిధిగా మంత్రములచే హావిస్సు వ్రేల్చినపిదపఁ గాంచనమయపాదంబులుగలదియం నుత్తమమయిన యాస్తరణముతో నొప్పుచున్నదియుఁ బ్రాసాదంబువంటి శిఖరముగలదియం రమణీయంబును నానావిధపుష్పమాలికాలంకృతంబునగు సింహాసనంబున సుగ్రీవునిదూర్పు మొగంబుగా నానావిధమంత్రంబులతోఁ గూర్చుండఁబెట్టి నదులనుండియం నదంబులనుండియు సమస్తతీర్థంబులనుండియం సమస్తసముద్రంబులనుండియుఁ దెచ్చి యొకటిగాఁగలిపిన విమలంబులగు పుణ్యజలంబులను గాంచనఘటంబులనుంచి సుముహూర్తంబునందు శాస్త్రంబునతిక్రమింపక వేదవిధానంబు ననుసరించి కల్పసూత్రోక్తమార్గంబున గజుఁడును గవా

ఋక్షైర్వృషభశృఙ్గైశ్చ కలశైశ్చాపి కాఞ్చనైః. 33
శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేన చ,
గజో గవాక్షో గవయ శ్శరభో గన్ధమాదనః. 34
మైన్దశ్చ ద్వివిదశ్చైవ హనూమా ఞ్జామ్బవా న్నళః,
అభ్యషిఞ్చన్త సుగ్రీవం ప్రసన్నేన సుగన్ధినా. 35
సలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా,
అభిషిక్తే తు సుగ్రీవే సర్వే వానరపుఙ్గవాః. 36
ప్రచుక్రుశు ర్హరిశ్రేష్ఠా హృష్టా స్తత్ర సహస్రశః,
రామస్య తు వచ కుర్వం స్తుగ్రీవో హరిపుఙ్గవః. 37
అఙ్గదం సంపరిష్వజ్య యౌవరాజ్యేఽభ్యషేచయత్,
అఙ్గదే చాభిషిక్తే తు సానుక్రోశా ప్లవఙ్గమాః. 38
సాధుసాధ్వితి సుగ్రీవం మహాత్మానోఽభ్యపూజయన్,
రామం చైవ మహాత్మానం లక్ష్మణం చ పునఃపునః. 39
ప్రీతా శ్చ తుష్టువు స్సర్వే తాదృశే తత్ర వర్తతి,

హృష్టపుష్టజనాకీర్ణా పతాకాధ్వజశోభితా. 40
బభూవ నగరీ రమ్యా కిష్కిన్ధా గిరిగహ్వరే,
నివేద్య రామాయ తదా మహాత్మనే
మహాభిషేకం కపివాహినీపతిః,
రుమాం చ భార్యాం ప్రతిలభ్య వీర్యవా
నవాప రాజ్యం త్రిదశాధిపో యథా. 41

ఇతి శ్రీమత్కిష్కిన్ధాకాణ్డే షడ్వింశస్సర్గః.

ఋుండును గవయుండును శరభుండును గంధమాదనుండును మైందుండును ద్వివిదుండును హనుమంతుండును జాంబవంతుండును నళుండును. స్వచ్ఛంబులును మంచివాసనలతోఁ గూడినవియగు నాపుణ్యజలంబుల మంగళకరంబులగు వృషభశృంగంబులతోను బంగారుకలశంబులతోను సుగ్రీవునకు వసువులు దేవేంద్రునకుంబోలె నభిషేకంబు గావించిరి. ౨౮-౩౫

సుగ్రీవునకుఁ బట్టాభిషేకముకాఁగానే మహాబలశాలులగు వానరవీరులందఱు వేనవేలుగా గుమిగూడి పరమసంతుష్టులయి కేకలు వేసిరి. ౩౬

వానరోత్తముండగు సుగ్రీవుఁడు రాముని యాజ్ఞను శిరసావహించి యంగదుఁ గౌఁగిటఁజేర్చి యతనికి యౌవరాజ్యంబునఁ బట్టంబుగట్టెను. ౩౭

సుగ్రీవుఁ డంగదునకు యౌవరాజ్యం బొసంగుటను జూచి తండ్రి హతుఁడయ్యెనే యని యంగదునియెడ దయగలిగియున్న మహాత్ములగువానరులు సుగ్రీవుని సాధువాక్యంబుల బ్రశంసించిరి. ౩౮

అట్టిఅంగదయౌవరాజ్యపట్టాభిషేకరూపమయిన మహోత్సవము జరుగునప్పుడు కిష్కింధయందలి సమస్తవానరులును పరమసంతుష్టులయి మహాత్ముఁడగురాముని లక్ష్మణుని మాటిమాటికిఁ బ్రస్తుతించిరి. ౩౯

అప్పుడు పట్టాభిషేకమహోత్సవమునందుఁ బర్వతగుహయందుఁ గిష్కింధానగరము సంతోషంబున నుప్పొంగిన మేనుగల జనులతోఁ గూడినదై రాజచిహ్నములుగ్రాసిన టెక్కెములతోను వట్టిటెక్కెములతోను అలంకరింపఁబడి రమణీయంబై యొప్పెను. ౪౦

అప్పుడు పరాక్రమశాలియగు వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు మహాత్ముఁడగు రాముని యొద్దకుఁబోయి పట్టాభిషేకము జరిగినవృత్తాంతమును విన్నవించి తనభార్యయగు రుమను బొంది దేవేంద్రుడు దేవరాజ్యంబు నొందినట్లు వానరరాజ్యంబు నొందెను. ౪౧

ఇది యిరువదియాఱవసర్గము.

సప్తవింశస్సర్గః

అభిషిక్తే తు సుగ్రీవే ప్రవిష్టే వానరే గుహామ్,
ఆజగామ సహ భ్రాత్రా రామః ప్రస్రవణం గిరిమ్. ౧

శార్దూలమృగసంఘుష్టం సింహై ర్భీమరవై ర్వృతమ్,
నానాగుల్మలతాగూఢం బహుపాదపసంకులమ్. ౨

ఋక్షవానరగోపుచ్ఛై ర్గోజాతైశ్చ నిషేవితమ్,
మేఘరాశినిభం శైలం నిత్యం శుచిజలాశ్రయమ్. 3

తస్య శైలస్య శిఖరే మహతీ మాయతాం గుహామ్,
ప్రత్యగృహ్ణాత వాసార్థం రామ స్సామిత్రిణాసహ. ౪

కృత్వాచ సమయం సౌమ్య స్సుగ్రీవేణ స హానఘుః,
కాలయుక్తం మహాదాక్య మువాచ రఘునన్దనః. ౫

వినీతం భ్రాతరం భ్రాతా లక్ష్మణం లక్ష్మివర్ధనమ్,

ఇయం గిరిగుహా రమ్యా విశాలా యుక్తమారుతా. ౬
అస్యాం వసావ సౌమిత్రే! వర్షరాత్ర మిరన్దమ!,
గిరిశృఙ్గ మిదం రమ్య మున్నతం పార్థివాత్మజ !. ౭

శ్వేతాభిఃకృష్ణతామ్రాభి శ్శిలాభి రుపశోభితమ్,
నానాధాతుసమాకీర్ణం దరినిర్ఝరశోభితమ్. ౮

వివిధైర్వృక్షషణ్డైశ్చ చారుచిత్రలతావృతమ్,
నానావిహగసంఘుష్టం మయూరరవనాదితమ్. ౯

మాలతీకున్దగుల్మైశ్చ సిన్ధువారకురణ్టకైఃి,
కదమ్బార్జునసర్జైశ్చ పుష్పితై రుపశోభితమ్. ౧౦

ఇరువదియేడవసర్గము

సుగ్రీవుఁడు పట్టాభిషిక్తుఁడై కిష్కింధానగరంబుఁ జేరినపిదప రాముఁడు లక్ష్మణసహితుఁఁయిగాఁ బెద్దపులుల యఱపులతోను జింకలధ్వనుల తోనుఁ గూడినదియుం భయంకరముగా గర్జించునట్టి సింహంబులతోఁ గూడి నదిగముం నానావిధంబులగు గల్మంబులచేతను లతాగృహంబులచేతను గప్పఁబడినదియు ననేకవృక్షంబులతో నిండియుఁన్నదియు నెలుఁగుబంటులును గోఁతులును బిల్లులును మెండుగాఁగలదియుం మేఘసమూహాంబుకైవడి నల్లగానున్నదియుం శిలామయంబును ఎల్లప్పుడు విడువక నిర్ఝలంబయిన జలంబు గలిగియుఁన్నదియుఁనగు ప్రస్రవణపర్వతంబు నొందెను. ౧-౩

ఆప్రస్రవణపర్వతశిఖరంబున వెడల్పును నిడుపునుగల యొకగుహాను రాముఁడు, తానును లక్ష్మణుఁడును నివాసముసేయఁటకై యేర్పఱచుకొనెను. ౪

సౌమ్యుఁడును బాపరహితుఁడునగు రాముఁడు అట్లు సుగ్రీవునితో సమయంబుఁ జేసికొని వినయసంపన్నుఁడును లక్ష్మీవర్ధనంబులగు శుభలక్షణంబులుగలవాఁడునగు లక్ష్మణుఁజూచి యాకాలంబునకుఁ దగిన మహార్థంబునగు నీమాటం బెప్పెను. ౫

శత్రువుల నడఁగఁద్రొక్కునట్టి లక్ష్మణుఁడా! ఈపర్వతగుహా రమణీయంబుగాను విశాలంబుగాను గావలసినంతమాత్రము గాలిగలదిగా నున్నది. కావున వర్షాకాలమున నీగుహయందు వసింతము. ౬

రాచకొమరుఁడా! ఈపర్వతశిఖరము రమణీయంబును ఉన్నతంబును తెల్లఁజాలతోను నల్లఁజాలతోను ఎఱ్ఱనిశిలలతోనుఁ గూడినదియుం నానావిధగైరిక ధాతువులచే నొప్పుచున్నదియు గుహలును సెలయేళ్లును గలదియుం నానా విధములయిన వృక్షసమూహాలతో నానావిధంబులగులతాగృహంబులతోనుఁ గూడినదియుఁ నానావిధపక్షిధ్వనులును నెమళ్లధ్వనులును గలిగినదియుఁ బుష్పితంబులగు జాజులును మొల్లలును వావిలిచెట్లును గోరంటచెట్లును గదంబ వృక్షంబులును ఏఱుమద్దిచెట్లును మద్దిచెట్లును గలదియుఁనై సుందరంబుగానున్నది.

ఇయం చ నళినీ రమ్యా ఫుల్లపఙ్కజమణ్డితా,
నాతిదూరే గుహాయాస్తే భవిష్యతి నృపాత్మజ !. ౧౧
ప్రాగుదక్ప్రవణే దేశే గుహా సాధు భవిష్యతి,
పశ్చాచ్చైవోన్నతా సౌమ్య! నివాతేయం భవిష్యతి. ౧౨

గుహాద్వారే చ సౌమిత్రే! శిలా సమతలా శుభా,
శ్లక్ష్ణా చైవాయతా చైవ భిన్నాఞ్జనచయోపమా. ౧౩
గిరిశృఙ్గ మిదం తాత! పశ్య చోత్తరత శ్శుభమ్,
భిన్నాఞ్జనచయాకార మమ్భోధర మివోత్థితమ్. ౧౪
దక్షిణస్యా మపి దిశి స్థితం శ్వేత మివాపరమ్,
కైలాసశిఖరప్రఖ్యం నానాధాతువిభూషితమ్. ౧౫

ప్రాచీనవాహినీం చైవ నదీం భృశమకర్దమామ్,
గుహాయాః పూర్వతః పశ్య త్రికూటే జాహ్నవీ మివ. ౧౬
చమ్పకై స్తిలకై స్తాలై స్తమాలై రతిముక్తకైః,
పద్మకై స్సరళై శ్చైవ అశోకై శ్చైవ శోభితామ్. ౧౭
వానీరై స్సిమిశై శ్చైవ వకుళైః కేతకై ర్ధవైః,
హింతాలై స్తిరిటై ర్నీపై శ్శ్వేత్రకైః కృతమాలకైః. ౧౮

తీరజై శ్శోభితా భాతి నానారూపై స్తతస్తతః,
వసనాభరణోపేతా ప్రమదేవాభ్యలంకృతా. ౧౯

రాచకొమరుఁడా! వికసించిన తామరపూలచే నలంకృతంబైరమణీయం బైయున్న యీ తామరకొలను మనగుహకు సమీపంబున నున్నది. ౧౧

సౌమ్యుఁడా! ఈశానదిశవైపున దిగుమార్గమును నిర్ఋతిదిశయుద్వార మును గలుగుటవలన ఋజుచుగా నీశానదిశనుండివచ్చు వానజల్లు లోపలఁబడదు కావున ఈగుహ మిక్కిలియుం బాగుగా నుండును. మఱియుం దీనికి బడమటిపార్శ్వమున కొన్నత్యము గలదగుటంజేసి ఇంకు తూర్పునుండివచ్చు చలిగాలి దగులక సుఖముగా నుండును. ౧౨

లక్ష్మణుఁడా! మఱియుం నీగుహాకిటను మిట్టపల్లములేనిదియుం సుందరమును విశాలమును విరిసిన కాటుకరాశివలె నల్లనైనదియంఁగను శిలయున్నది.

నాయకా! గుహాకు ఉత్తరపార్శ్వంబున సుందరంబును విరసినకాటుకరాశివలె నల్లనైనదియు నాకాశంబున లేచినమేఘమువలె నున్నదియుం దక్షిణదిక్కునందు రెండవకైలాసం బనఁదగినదియంఁ గైలాసశిఖరముతో సమానమును నానావిధగైరికధాతువులచేనలంకృతంబులగు నీపర్వతశిఖరంబుఁ జూడుము. ౧౩,౧౪

మఱియుం నీగుహాకుఁ దూర్పునఁ జుపకవృక్షంబులచేతను బొట్టుగుచెట్ల చేతను మద్దిచెట్లచేతను దమాలవృక్షంబులచేతను గురివెందచెట్లచేతను బబ్బక దృక్షంబులచేతను సరళవృక్షంబులచేతను అశోకవృక్షములచేతను బ్రబ్బలి పొదలచేతను దినాసపుచెట్లచేతను వకుళవృక్షంబులచేతను మొగిలిపొదలచేతను చంద్రచెట్లచేతను హింతాలములచేతను లొద్దుగులచేతను గదంబములచేతను వేత్రములచేతను జేలచేతను ఒప్పుచున్నదియు ఎంతమాత్రముబురదలేనిదియుం దూర్పుతట్టు ప్రవహించునదియుఁ గైన త్రికూటంబునందలి గంగానదివంటి నదియున్నది చూడుము. ౧౬-౧౭

ఈనది తీరంబులఁ బుట్టిన నానావిధంబులగు వృక్షములతోఁ గూడి యుండుటంజేసి వస్త్రములచేతను ఆభరణములచేతను అలంకరింపఁబడిన స్త్రీవలెఁ బ్రకాశించుచున్నది. ౧౮

శతశః పక్షిసంఘైశ్చ నానానాదై ర్వినాదితా,
ఏకైక మనురక్తైశ్చ చక్రవాకైరలంకృతా. ౨౦
పులినైరతిరమ్యైశ్చ హంససారససేవితైః,
ప్రహస్తీవ భాత్యేషా నారీ సర్వవిభూషితా. ౨౧

క్వచి న్నీలోత్పలై శ్చన్నా భాతి రక్తోత్పలైః క్వచిత్,
క్వచి దాభాతి శుక్లైశ్చ దివ్యైః కుముదకుట్మలైః. ౨౨

పారిప్లవశతై ర్జుష్టా బర్హిణక్రౌఞ్చనాదితా,
రమణీయా నదీ సౌమ్య! మునిసంఘై ర్నిషేవితా. ౨౩

పశ్య చన్దనవృక్షాణాం పఙ్క్తీ ఃస్సురచితా ఇవ,
కకుభానాం చ దృశ్యన్తే మనసేవోదితాస్సమమ్. ౨౪

అహో సురమణీయోఽయం దేశశ్శత్రునిషూదన!,
దృఢం రంస్యావ సౌమిత్రే! సాధ్వత్ర నివసావహై. ౨౫

ఇతశ్చ నాతిదూరే సా కిష్కిన్ధా చిత్రకాననా,
సుగ్రీవస్య పురీ రమ్యా భవిష్యతి నృపాత్మజ!. ౨౬

గీతవాదిత్రనిర్ఘోష శ్శ్రూయతే జయతాం వర!,
నర్దతాం వానరాణాం చ మృదఙ్గాడమ్బరై స్సహ. ౨౭

అనేకములయినపక్షులు మధురంబుగాఁ గూయంటవలనను ఒండొంటి యందనురాగముల చక్రవాకపక్షులచే నలంకరింపఁబడియుండుటవలనను మనోహరంబుగాఁ గూయునట్టి హంససారసపక్షులతో నొప్పుచున్న రమణీయంబులగు నిసుకదిన్నెలతోఁ గూడియుండుటవలనను ఈనది మధురధ్వనిగలుగునట్లు నవ్వుచున్నదియు ఒండొంటితో నొరయంచున్న స్తనంబులుగలదియు ఉన్నతంబులగు పిఱుఁదులతోను మధురంబుగా ధ్వనించునట్టి గజ్జెలమొదలుగాఁగల భూషణంబులతోను ఒప్పుచున్నదియునగు యువతియంబోలెఁ బ్రకాశించుచున్నది. ౨౦-౧౧

ఈనది ఒకచోట నల్లగలువలచే నొప్పుచున్నది. ఒకచో నెఱ్ఱగలువలచేఁ బ్రకాశించుచున్నది. మఱియొకచో నుత్తమంబులగు తెల్లగలువల మొగ్గలచే నెంతయుం భాసిల్లుచున్నది. ౨౨

సౌమ్యుఁడా! పెక్కుజలపక్షులతోఁ గూడినదియుం మధురముగాఁ గూయుం నెమిళ్ళతోను గ్రౌంచపక్షులతో నొప్పుచున్నదియుం ఋషిసేవితంబునగుటంజేసి యీనది రమణీయముగా నున్నది. ౨౩

మాలికారూపంబునఁ జక్కఁగాఁ గూర్పఁబడినట్లున్న యీచందన పద్మకాలం జూడుము. అట్లు పీఁచుమద్దిచెట్లవరుసలును సంకల్పపూర్వకంబుగా నేర్పరితనంబుతోఁ గూర్చినట్లు గానంబడుచున్నవి. ౨౪

శత్రువుల జయించునట్టి లక్ష్మణుఁడా! ఈప్రదేశము మిక్కిలి రమణీయముగా నుండుట యాశ్చర్యముగా నున్నది. ఇచట మనము చక్కఁగా సంతోషముతోఁ గ్రీడింపవచ్చును గావున నిచటనే నివసింతము. ౨౫

రాచకొమరుఁడగు లక్ష్మణుఁడా! సుందరములయిన వనంబులుగల రమణీయంబగు సుగ్రీవరాజధానియయిన కిష్కింధానగరముగూడ ఇచటికి సమీపంబుననే యుండును. ౨౬

శూరులలో నుత్తముఁడవగు లక్ష్మణుఁడా! కిష్కింధయందలి గీతవాద్యధ్వనులును వానరులయఱుపులును మృదంగధ్వనులును ఇచటికి వినఁబడుచున్నవి. కావునఁ గిష్కింధ యిచటికి సమీపంబున నున్నది. ౨౭

లబ్ధ్వా భార్యాం కపివరః ప్రాప్య రాజ్యం సుహృద్వృతః,
ధ్రువం నన్దతి సుగ్రీవ స్సంప్రాప్య మహతీం శ్రియమ్. 29

ఇత్యుక్త్వా న్యవస త్తత్ర రాఘవ స్సహలక్ష్మణః,
బహుదృశ్యదరీకుఞ్జే తస్మి న్ప్రస్రవణే గిరౌ. 2౯

సుసుఖేఒపి బహుద్రవ్యే తస్మిన్హి ధరణీధరే,
వసత స్తస్య రామస్య రతి రల్పాఒపి నాభవత్. 30
హృతాం హి భార్యాం స్మరతః ప్రాణేభ్యోఒపి గరీయసీమ్,

ఉదయాభ్యుదితం దృష్ట్వా శశాఙ్కంచ విశేషతః. 30
ఆవివేశ న తం నిద్రా నిశాసు శయనం గతమ్,

తత్సముత్థేన శోకేన బాష్పోపహతచేతసమ్. 3౨
తం శోచమానం కాకుత్స్థం నిత్యం శోకపరాయణమ్,
తుల్యదుఃఖోఒబ్రవీ ద్భ్రాతా లక్ష్మణోఒనునయ న్వచః. 33

అలం వీర! వ్యథాం గత్వా న త్వం శోచితు మర్హసి,
శోచతో వ్యవసీదన్తి సర్వార్థా విదితం హి తే. 3౪

భవా న్క్రియాపరో లోకే భవాఞ్ఛైవపరాయణః,
ఆస్తికో ధర్మశీలశ్చ వ్యవసాయీచ రాఘవ!. 3౫

వానరోత్తముఁడగు సుగ్రీవుఁడు తనభార్యను రుమను వానరరాజ్యం
మును అసదృశమయిన సుపదముఁబొంది బాంధవులచేఁ బరివేష్టితుఁడై నిశ్చయ
ముగా మిక్కిలి యానందించుచున్నాఁడు. అని లక్ష్మణునితోఁ జెప్పెను.

ఇట్లు లక్ష్మణునితోఁ జెప్పి రాముఁడు రమణీయాంబులను పెక్క
గుహలతోను లతాగృహాంబులతో నొప్పుచున్న యా ప్రస్రవణపర్వతంబున
నాగుహయంను లక్ష్మణసహితంబుగా నివాసముచేసెను. 29

ఆట్లు పుష్పఫలాదిబహుద్రవ్యసంపన్నమై యెట్టివారికిని సుఖము గలి
గించునట్టి యా ప్రస్రవణపర్వతమునందు నివాసముచేయుచున్న వాఁడైనను
రాముఁడు రావణునిచే నపహృతయయిన తనప్రాణంబులకన్నను నధికయగు
ప్రియురాలనే యెల్లప్పుడు దలఁచుకొనుచున్నందున ఎంతమాత్రము సుఖము
నొందఁడయ్యె. 30

పగలు విరహోద్దీపనకరంబులగు వస్తువులంజూచి పరితపించుటయెగాక
యాతఁడు విశేషించి రాత్రులందుఁ బరుండినపుడు ఉదయపర్వతంబునుండి
వెడలినచంద్రుంజూచి విరహతాపంబుఁ ఎంతమాత్రము కంటికిఁ గూరుకు
లేక పరితపించుచుండెను. 31

ఇట్లు సీతావిరహంబునంజేసి మనసునందు త్రాణంబులేక పరితపించుచు
నెల్లప్పుడును దుఃఖమెగలిగానున్న యారాముంజూచి తమ్ముఁడు లక్ష్మణుఁడు
తానును అతనితో సమానముగా దుఃఖితుండై యతని నూఱడించుచు
నీమాటం పలికెను. 32,33

వీరుఁడా! దుఃఖించుట చాలును. నీ విట్లు వ్యసనపడుట యుక్తము
గాదు. వ్యసనపడువానికి సమస్తకార్యములును నశించును. ఇదినీకుఁ దెలిసిన
విషయమేగదా! 34

రాముఁడా! లోకంబున నందఱికన్నను నీవు పురుషకారం బఁలం
బించి కార్యముచేయువాఁడవు. కార్యసిద్ధికిఁ గారణమయిన దైవమునందుఁ
విశ్వగలవాఁడవు. ఆస్తికుఁడవు. ధార్మికుండవును. ఎడతెగక ప్రయత్నించు
వాఁడవు. అట్టి నీ విట్లు శోకించుట తగదు. 35

న హ్యవ్యవసిత శ్శత్రుం రాక్షసం తం విశేషతః,
సమర్థస్త్వం రణే హన్తుం విక్రమై ర్జిహ్మకారిణమ్. 3౬

సముత్సాహయ శోకం త్వం వ్యవసాయం స్థిరం కురు,
తత స్సపరివారం తం నిర్హ్రాలం కురు రాక్షసమ్. 3౭

పృథివీ మపి కాకుత్స్థ! ససాగరవనాచలామ్,
పరివర్తయితుం శక్తః కి మఙ్గ! పున రావణమ్. 3౮

శరత్కాలం ప్రతీక్షస్వ పావృట్కాలోఽయ మాగతః,
తత స్సరాష్ట్రం సగణం రావణం త్వం వధిష్యసి. 3౯

అహంతు ఖలు తే వీర్యం ప్రసుప్తం ప్రతిబోధయే,
దీప్తై ర్రవితిభిః కాలే భస్మచ్ఛన్నమి వానలమ్. ౪౦

లక్ష్మణస్యతు తద్వాక్యం ప్రతిపూజ్య హితం శుభమ్,
రాఘవ స్సుహృదం స్నిగ్ధ మిదం వచన మబ్రవీత్. ౪౧

వాచ్యం య దనురక్తేన స్నిగ్ధేన చ హితేన చ,
సత్యవిక్రమయుక్తేన తదుక్తం లక్ష్మణ! త్వయా. ౪౨

ఏష శోకః పరిత్యక్త స్సర్వకార్యావసాదకః,
విక్రమేష్వప్రతిహతం తేజః ప్రోత్సాహయామ్యహమ్. ౪౩
శరత్కాలం ప్రతీక్షిష్యే స్థితోఽస్మి వచనే తవ,
సుగ్రీవస్య నదీనాం చ ప్రసాద మనుపాలయన్. ౪౪
ఉపకారేణ వీరస్తు ప్రతీకారేణ యుజ్యతే,

నీ విట్లు శోకంబున ధైర్యంబు విడిచి వ్యవసాయంబు మానియుండు వేని ఏశత్రువును జయింపఁజాలవు. అందు విశేషించి పరాక్రమంబుగలిగి మాయావియనగు నారాక్షసుని రావణుని యుద్ధంబున వధించుట కెంత మాత్రము సమర్థుఁడవు కానేరవు. 31

నీవు శోకమును విడిచి స్థిరమయినయుద్యోగ మవలంబించి దానంజేసి యారాక్షసు రావణుని బంధుమిత్రసహితంబుగా వధింపుము. 32

రామఁడా! నీవు సముద్రములతోను వనంబులతోను బర్వతంబుల తోను గూడిన భూమినంతయుఁ గ్రందుమోఁదు చేయఁజాలుదువు; ఇఁక నీరావణుని వధించుట నీ కెంతమాత్రము? 33

ఇప్పుడు వర్షాకాలమువచ్చినది; కావున శరత్కాలమువఱకుఁ గాచి యుండుము. అంత రావణుని అతనిసైన్యముతోనుంగూడ వధింతువు. 34

నేను నివ్వుఱుగప్పిన నిప్పును ఆజ్యాహుతులచేఁ బ్రజ్వలింపఁజేయం విధంబున నిదురవోవుచున్న నీపరాక్రమమును ఉద్దీపకవాక్యములచే మేలు కొలుపుచున్నానుగాని నీకు ఉపదేశించువాఁడనుగాను. అని లక్ష్మణుఁడు రాముని తోఁ జెప్పెను. 35

రాముఁడును లక్ష్మణుఁడు చెప్పినహితకరంబును మంగళకరంబు నగు మాటను గౌరవించి తనయందుఁ బ్రీతియుఁ స్నేహంబుగల తమ్మునింజూచి యిట్లని పలికెను. 36

లక్ష్మణుఁడా! అనురాగముగలవాఁడును స్నేహముగలవాఁడును హితంబు గోరువాఁడును వీరుఁడును ఏది చెప్పఁదగునో అట్టిమాటం జెప్పినావు. 37

సమస్తకార్యములం జెఱచునట్టి యీశోకమును వదలినాను; పరాక్రమ సమయంబులందు ఎదురులేని తేజంబు నవలంబించెదను. 38

నీమాటప్రకారము శరత్కాలమువచ్చి నదులు నిర్మలమయిన జలము గల్గి సుగ్రీవుఁడను గ్రహించువఱకు నిరీక్షించియుండెదను. 39

వీరుఁడగువాఁడు తన కుపకారముచేసినవారికిఁ బ్రత్యుపకారముచేయక

అకృతజ్ఞోఽప్రతికృతో హన్తి సత్త్వవతాం మనః. ౪౫

అద్యైవ ముక్తః ప్రణిధాయ లక్ష్మణః
కృతాఞ్జలి స్తత్ప్రతిపూజ్య భాషితమ్,
ఉవాచ రామం స్వభిరామదర్శనం
ప్రదర్శయ న్దర్శన మాత్మన శ్శుభమ్. ౪౬
య థోక్త మేత త్తవ సర్వ మాప్తితం
నరేన్ద్ర! కర్తా నచిరా ద్ధరీశ్వరః,
శరత్ప్రతీక్షుః క్షమతా మిమం భవా
ఞ్జలప్రపాతం రిపునిగ్రహే ధృతః. ౪౭
నియమ్య కోపం ప్రతిపాల్యతాం శర
త్తమస్వ మాసాం శ్చతురో మయా సహ,
వ సాచలేఽస్మి న్మృగరాజసేవితే
సంవర్తయ శ్శత్రువధే సముద్యమమ్. ౪౮

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే సప్తవింశస్సర్గః.

అష్టావింశస్సర్గః

స తదా వాలినం హత్వా సుగ్రీవ మభిషిచ్యచ.
వస న్మాల్యవతః పృష్ఠే రామో లక్ష్మణ మబ్రవీత్. ౧

అయం సకాల స్సంప్రాప్త స్సమయోఽద్య జలాగమః,
సంపశ్య త్వం నభో మేఘై స్సంవృతం గిరిసన్నిభైః. ౨

మానఁడు. అట్లు తనకుఁ గావించిన యుపకారమును మఱచి ప్రత్యుపకారము సేయనివాఁడ సాత్త్వికులగు సత్పురుషులమనస్సు నొచ్చును; గావున సుగ్రీవుఁడు సత్పురుషులకుఁ గోపంబువచ్చునను భయంబునైనను మనకుఁ దప్పక ప్రత్యుపకారము సేయఁగలఁడు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪౫

అంత లక్ష్మణుఁడు రాముని మాటనువిని చేతులు మోడ్చి రామవచనంబును గౌరవించి ముందు చేయవలసినకార్యమును గుఱించి యాలోచించి మంగళకరంబగు తనయభిప్రాయంబు దేటపడునట్లు ప్రియదర్శనుఁడగు రాముంజూచి యిట్లని పలికెను. ౪౬

మనుజనాథుఁడవగు రాముఁడా ! వానరరాజు సుగ్రీవుఁడు చెప్పిన మాటను దప్పక నీకోర్కి యంతయు శీఘ్రంబునఁ జేయించుచు; గావున నీవు శత్రువును జయించుటకై ధీరుఁడవై శరదృతువు వచ్చువఱకు ఈవర్షాకాలమందు విరహవేదనను గొంత సహించియుండుము. ౪౭

కోపం బడఁచుకొని యిఁక నాలుగుమాసంబులవఱకు నాతోఁగూడ నట్లేని చేయించియుండుము; శత్రువధంబునం దుత్సాహంబు వదలక సింహాది క్రూరమృగంబులచే నొప్పుచున్న యీపర్వతమునందు ఈనాలుగు మాసముల కాలము గడపుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౪౮

ఇది యిరువదియేడవసర్గము.

ఇరువదియెనిమిదవ సర్గము

అట్లే రాముఁడు వాలిని వధించి సుగ్రీవునకు వానరరాజ్యంబునఁ బట్టాభిషేకంబుగావించి ప్రస్రవణపర్వతంబున నివాసంబుసేయుచుండిలక్ష్మణుంజూచి యిట్లనియెను. ౧

ఇప్పుడు సుగ్రీవుఁడు కిష్కింధనుండునట్లును మనమిచట నుండునట్లును సంకేతమయిన కాలమగు వర్షర్తువువచ్చినది; ఆకాశంబునం దంతటను

నవమాసధృతం గర్భం భాస్కరస్య గభస్తిభిః,
పీత్వా రసం సముద్రాణాం ద్యౌః ప్రసూతే రసాయనమ్. 3

శక్ర మమ్బర మారుహ్య మేఘసోపానపఙ్క్తిభిః,
కుటజార్జునమాలాభి రలంకర్తుం దివాకరమ్. ౨

సన్ధ్యారాగోత్థితై స్తామ్రై రన్తే ష్వధికపాణ్డురైః,
స్నిగ్ధై రభ్రపటచ్ఛేదై ర్బద్ధప్రణ మి వామ్బరమ్. ౫

మన్దమారుతనిశ్వాసం సంధ్యాచన్దనరఞ్జితమ్,
ఆపాణ్డుజలదం భాతి కామాతుర మివామ్బరమ్. ౬

ఏషా ఘర్మపరిక్లిష్టా నవవారిపరిప్లుతా,
సీతేవ శోకసంతప్తా మహీ బాష్పం విముఞ్చతి. ౭

మేఘోదరవినిర్ముక్తాః కల్హారసుఖశీతలాః,
శక్య మఞ్జలిభిః పాతుం వాతాః కేతకిగన్ధినః. ౮

ఏషపుల్లార్జున శ్శైలః కేతకై రధివాసితః,
సుగ్రీవ ఇవ శాన్తార్చి ర్ధారాభి రభిషిచ్యతే. ౯

బర్వతాకారంబులగు మేఘుంబులు వ్యాపించియున్నవి చూడుము. ౩

ఆకాశము సూర్యకిరణముల మూలమున సముద్రజలంబులం ద్రావి కార్తికాద్యాషాఢమాసపర్యంతము తొమ్మిదిమాసములు గర్భమునఁ దాల్చి యిప్పుడు సమస్తరసములకు స్థానమయినజలమును బ్రసవించుచున్నవి. ౩

పర్వతమునకు సమీపముగాఁ బైపయి మేఘములు వ్యాపించియుండుట వలన ఈమేఘములను పడికట్టమీఁదుగా నెక్కి యాకాశమునకుఁబోయి కొండమల్లెలదండలచేతను ఏఱుమద్దిపూలమాలికలచేతను సూర్యు నలంకరింప వచ్చును. ౪

వర్షముగురిసి వెలిసినతరువాత స్వల్పజలము గలవి గావునఁ దెల్లగానున్న మేఘములు సాయంకాలంబున సంధ్యారాగంబు దగులుటచే నడుమ నెఱ్ఱఁగాను శివరలం దెల్లగాను భాసిల్లుచు నాకాశంబు వ్యాపించుటంజేసి నెత్తురు దగులుట వలన నడుమ నెఱ్ఱనైన తెల్లని గుడ్డలచే నాకాశమునందు గాయములకుఁ గట్లు కట్టినట్లున్నది. ౫

ఆకాశము తిన్ననిగాలి యను విడువని నిట్టూర్పులును సంధ్య యను చందనంపు మైపూఁతయుం మేఘుంబుల వెల్లదనంబునుఁ గలిగియుండుటవలనఁ బ్రియావిరహాముచేఁ బీడితమయినదివలె నగపడుచున్నది. ౬

ఎండకు మిక్కిలి కాఁగి వర్షజలంబులచేఁ దడుపఁబడిన యాభూమి, శోకాతిశయంబున మిక్కిలియుఁ దపింపఁజేయఁబడిన సీతవలె బాష్పమును (భూమిపక్షంబున ఆవిరిని సీతాపక్షంబున కన్నీటిని) విడుచుచున్నది. ౭

గాడ్పులు మేఘుమధ్యంబులనుండి వచ్చుటచే మందములయి యెట్టి గలువల మీఁదుగా వీచుటంజేసి మంచివాసనయుఁ జల్లదనంబునుఁగలిగి మొగిలి పూలవాసనతో నొప్పుచుండుటవలన దోసిళ్ళంబట్టి ద్రావఁదగియున్నవి. ౮

వికసించిన యర్జునకుసుమములుగలదియు మొగిలిపూలు పొదలయందు వికసించియుండుటవలన వానివాసనతో నొప్పుచున్నదియునగు నీపర్వతము పట్టాభిషేకసమయంబునఁ బుష్పమాలికాలంకృతుండును సుగంధిచందనాను లిప్తుఁడునగు సుగ్రీవుఁడుఁబోలె జలధారలచే నభిషేకింపఁబడుచున్నది. ౯

మేఘకృష్ణాజినధరాః ధారాయజ్ఞోపవీతినః,
మారుతాపూరితగుహాగ స్రాధీతా ఇవ పర్వతాః. ౧౦

కళాభి రివ సైహమీభి ర్విద్యుద్భి రివ తాడితమ్,
అన్తస్తనితనిర్ఘోషం సవేదన మివామ్బరమ్. ౧౧

నీలమేఘాశ్రితా విద్యు త్స్ఫురన్తీ ప్రతిభాతి మా,
స్ఫురన్తీ రావణస్యాజ్ఞా వైదేహీవ తపస్వినీ. ౧౨

ఇమా స్తా మన్మథవతాం హితాః ప్రతిహతా దిశః,
అనులిప్తా ఇవ ఘనై ర్నష్టగ్రహనిశాకరాః. ౧౩

క్వచిదాబద్ధాభిసంరుద్ధా న్వాగమసముత్సుకా,
కుటజా న్వహ్య సౌమిత్రే! పుష్పితా న్గిరిసానుషు. ౧౪
మమ శోకాభిభూతస్య కామసందీపనాక స్థితాక,

రజః ప్రశాన్తం సహిమోఽద్య వాయు
ర్నిదాఘదోషప్రసరాః ప్రశాన్తాః,
స్థితా హి యాత్రా వసుధాధిపానాం
ప్రవాసినో యాన్తి నరా స్స్వదేశాన్. ౧౫
సంప్రస్థితా మానసవాసలుబ్ధాః
ప్రియాన్వితా స్సంప్రతి చక్రవాకాః,
అభీక్ష్ణవర్షోదకవిక్షతేషు
యానాని మార్గేషు న సంవతన్తి. ౧౬

పర్వతములు మేఘములచేఁ గప్పఁబడి తెల్లని జలధారలుగలిగి వాయు పూరితంబులయిన గుహలచే ధ్వనించుచుండుటవలన కృష్ణాజినంబులు దాల్చి యజ్ఞోపవీతంబులు ధరించి వేదాధ్యయనము చేయునట్లున్నవి. ౧౦

ఆకాశము మెఱుపులు మెఱియంచు మేఘగర్జనలు గలిగియండుటవలన బంగారుగొరడాలచేఁ గొట్టఁబడి గట్టిగా నధ్యయనము చేయంచు లోపల వేదన గలిగినట్లు కనఁబడుచున్నది. ౧౧

నల్లని మేఘుంబునందుఁ జలించుచున్న మెఱుపు, రావణునితొడమీఁద విడిపించుకొనుటకై పెనుఁగులాడుచున్న శోచనీయయగు సీతవలె నాకుఁ దోఁచుచున్నది. ౧౨

ఇట్లు మేఘావృతంబై నక్షత్రములుగాని చంద్రుఁడుగాని తెలియక ఇది "తూర్పు పడమర" యని తెలియనలవిగానట్లు చీఁకటి క్రమ్మియండుట కామకులగువారలకు మిక్కిలియుఁ బ్రియము. ౧౩

లక్ష్మణుఁడా! ఒకచోటఁ గొండచెత్తములందుఁ గొండమల్లెలు బాష్ప సంవృతంబులై వర్షర్తువు వచ్చుటంజేసి వికసితంబులయి పుష్పితంబులై ప్రియాసమాగమంబునం జేసి ఆనందబాష్పంబులతోఁ గూడి హసితవదనులగు కామకులవిధంబున నొప్పుచు నాకు మఱియం మన్మథవేగంబు వృద్ధిఁబొందించు చున్నవి చూడుము. ౧౪

ఇపుడు భూమియందు దుమ్ము అణఁగినది; వాయువు చల్లఁగా వీచు చున్నది; ఎండకాలముయొక్క వేఁడిమి నశించినది; రాజులుచేయు దండ యాత్రలు నిలచినవి; దూరప్రయాణము పోయినవారలు తమస్వదేశంబు నొందెదరు. ౧౫

ఇపుడు హంసలు మానససరస్సునకుఁ బోయినవి; చక్రవాకపక్షులు కామోద్రేకంబునంజేసి ప్రియాసమేతంబులయి యున్నవి; వర్షోదకధారలచే మార్గంబులు చెడియండుటవలన బండ్లు మొదలగునవి సంచరింపవు. ౧౬

క్వచి త్ప్రకాశం క్వచి దప్రకాశం
నభః ప్రకీర్ణాంబుధరం విభాతి,
క్వచి త్క్వచి త్పర్వతసన్నిరుద్ధం
రూపం యథా శాన్తమహార్ణవస్య. ౧౬

వ్యామిశ్రితం సర్జకదంబపుష్పై
ర్నవం జలం పర్వతధాతుతామ్రమ్,
మయూరకేకాభి రనుప్రయాతం
శైలాపగా శీఘ్రితరం వహన్తి. ౧౭

రసాకులం షట్పదసన్నికాశం
ప్రభుజ్యతే జంబుఫలం ప్రకామమ్,
అనేకవర్ణం పవనావధూతం
భూమౌ పతత్కాశ్యమ్రఫలం విపక్వమ్. ౧౮

విద్యుత్పతాకా స్సబలాకమాలా
శ్చిత్రేన్ద్రకూటాకృతిసన్నికాశాః,
గర్జన్తి మేఘా స్సముదీర్ణనాదా
మత్తా గజేన్ద్రా ఇవ సంయుగస్థాః. ౧౯

వర్షోదకాన్యాయతశాద్వలాని
ప్రవృత్తనృత్తోత్సవబర్హిణాని,
వనాని నిర్వృష్టబలాహకాని
పశ్యాపరాణ్హోప్యధికం విభాన్తి. ౨౦

సముద్వహన్త స్సలిలాతిభారం
బలాకినో వారిధరా నదన్తః,
మహత్సు శృఙ్గేషు మహీధరాణాం
విశ్రమ్య విశ్రమ్య పునః ప్రయాన్తి. ౨౧

ఆకాశము విడివిడిగా మేఘుంబులు వ్యాపించియుండుటవలన గొన్ని చోట్ల వెల్లడియుఁ గొన్నిచోట్లఁ బ్రచ్ఛన్నమునైయున్నది. కావున ఒక్కొక చోఁ బర్వతంబులచే నడ్డగింపఁబడిన యలలులేని సముద్రమువలెఁ బ్రకాశించు చున్నది. ౧౬

ఏఱుమద్దిపూలతోను గదంబపుష్పంబులతోను గలసినవియుఁ బర్వత ధాతుసంబంధంబున నెఱ్ఱగా నున్నవియునగు క్రొత్తనీళ్ళుగలిగి మయూరం బులు మధురముగాఁ గేకారవంబులుసేయఁ బర్వతనదులు వేగంబునఁ బ్రవ హించుచున్నవి. ౧౭

మిక్కిలియం మాధుర్యముగలవిగుం భృంగమువలె నల్లనివియునగు నేరేడుపండ్లను అధికముగా జనులు తినుచుందురు; మామిడిపండ్లు ఎఱ్ఱనివియుఁ బచ్చనివియుఁ జక్కఁగాఁ బక్వములయి గాలికి నేలఁబడుచున్నవి. ౧౮

మెఱుపులతోఁగూడినవియుం క్రొక్కెరలపట్లుకలతో నొప్పుచున్న వియుఁ బర్వతశిఖరంబులతో సమానములునగు మేఘుంబులు టెక్కెములతోఁ గూడి నక్షత్రమాలికాలంకృతములయి యత్యున్నతములయిన యొండొంటిం దాఁకి పోరునట్టి మదపుటేనుఁగులపగిది, మహాధ్వనితో గర్జించుచున్నవి. ౧౯

వనంబులు వానగురియుటచేఁ జక్కగాఁ బెరిగిన పచ్చికగల్గి వేడు కగా నృత్తంబులుసేయం నెమిల్లతో నొప్పుచు మేఘుంబులు చక్కఁగా వర్షించి నిలిచినప్పుడు అపరాహ్ణసమయంబులందు మిక్కిలియం రమణీయం బులై యున్నవి చూడుము. ౨౦

మేఘుంబులు అధికమయిన జలభారముగలవి గావున క్రొక్కెరలచేఁ బరివేష్టింపఁబడినవై, శ్రమాతిశయంబున గర్జనవ్యాజంబున మూలుగుచుఁ బర్వతంబుల గొప్పశిఖరములందు నిలిచినిలిచి యలసటదీర్చుకొని పోవు చున్నవి. ౨౧

మేఘాభికామా పరిసంపతన్తీ
సంమోదితా భాతి బలాకపఙ్క్తిః,
వాతావధూతావరపౌణ్డరీకీ
లమ్బేవ మాలా రచితాఽమ్బరస్య. ౩౩

బాలేన్దుగోపాన్తరచిత్రితేన
విభాతి భూమిర్నవశాద్వలేన,
గాత్రానువృత్తేన శుకప్రభేణ
నారీవ లాజైరవకీర్యమాణా. ౩౪

నిద్రావశైః కేశవ మభ్యుపైతి
ద్రుతం నదీ సాగర మభ్యుపైతి,
హృష్టా బలాకా ఘన మభ్యుపైతి
కాన్తా సకామా ప్రియ మభ్యుపైతి. ౩౫

జాతా వనాన్తా శ్శిఖిసంప్రనృత్తా
జాతాః కదమ్బా స్సకదమ్బశాఖాః,
జాతా వృషా గోషు సమానకామా
జాతా మహీ సస్యవనాభిరామా. ౩౬

వహన్తి వర్షన్తి నదన్తి భాన్తి
ధ్యాయన్తి నృత్యన్తి సమాశ్వసన్తి,
నద్యో ఘనా మత్తగజా వనాన్తాః
ప్రియావిహీనా శ్శిఖినః ప్లవఙ్గాః. ౩౭

ప్రహర్షితాః కేతకపుష్పగన్ధ
మాఘ్రాయ హృష్టా వననిర్ఝరేషు,
ప్రపాతశబ్దాకులితా గజేన్ద్రాః

గర్భధారణార్థమయి మేఘుంబుల నపేక్షించుచు సంతోషంబునం దిరుగుచున్నకొక్కెరలప్పుడు ఆకాశమునకు ప్రేఖాడునట్లు వేయఁబడి గాలికిఁ గదలుచున్న తెల్లదామరపూలమాలికవలె నొప్పుచున్నది. ౨౩

భూమి నడుమునడుము చిన్నయెట్టిని యారుద్రపురుగులచేఁ జిత్రితమయిన లేఁతపచ్చిక గలిగి యుండుటవలన నడుమునడుము లత్తుకరసముచేఁ జిత్రములు వ్రాసిన యాకుపచ్చనికంబళిపుట్టుగట్టిన యంగనవలెఁ బ్రకాశించుచున్నది. ౨౪

ఇపుడు యోగనిద్ర విష్ణువునుబొందును; నది శీఘ్రముగా సముద్రమునొందును. కొక్కెరయం సంతోషంబున మేఘుమునొందును. యంవతులును గామాతురలై తమప్రియంలం బొందుదురు. ౨౫

వనంబులందు నెమిళ్లు నృత్తముసేయ నారంభించినవి. కదంబవృక్షములు చక్కఁగాఁ బుష్పించినవి. ఆఁబోతులు ఆవులయెడఁ గామాతురంబులగుచున్నవి. భూమి వైరులతో నిండి రమణీయముగానున్నది. ౨౬

ఇపుడు నదులుఁ ప్రవహించుచున్నవి. మేఘుంబులు వర్షించుచున్నవి. మదపుటేనుఁగులు గర్జించుచున్నవి. అడవులు ప్రకాశించుచున్నవి ప్రియంరాండ్ర నెడఁబాసినవారలు వ్యసనంబు నొందుచున్నారు. మయూరంబులు నృత్తముసేయఁచున్నవి. వానరులు ఒకచోటనె కావలసినయాహారము దొరకుటవలన నెమ్మదినొందియున్నారు; లేక సుగ్రీవపక్షమునందలివానరులు సుగ్రీవుఁడు రాజ్యంబునొందుటవలన సంతోషంబు నొందియున్నారు. ౨౭

వర్షముచే సంతుష్టములైన మదవుటేనుఁగులు మొగిలిపూలతావి నాఘ్రాణించి మఱియం సంతోషంబునొంది అడవి సెలయేళ్లయందు నీళ్ళు మైనుండి క్రిందఁబడుటవలనం గలుగు శబ్దముచే వ్యాకులీకృతంబులై

సార్ధం మయూరై స్సుముదా నదద్భిః
ధారానిపాతై రభిహన్యమానాః
కదమ్బశాఖాసు విలమ్బమానాః,
ఋణార్జితం పుష్పరసావగాఢం
శనై ర్మదం షట్చరణా స్త్యజన్తి. 28

అఙ్గారచూర్ణోత్కరసన్నికాశైః
ఫలై స్సుపర్యాప్తరసై స్సమృద్ధైః,
జమ్బూద్రుమాణాం ప్రవిభాన్తి శాఖా
నిలీయమానా ఇవ షట్పదౌఘైః. 29

తటిత్పతాకాభి రలంకృతానా
ముదీర్ణగమ్భీరమహారవాణామ్,
విభాన్తి రూపాణి బలాహకానాం
రణోద్యతానా మివ వారణానామ్. 30

మార్గానుగ శ్శైలవనానుసారీ
సంప్రస్థితో మేఘురవం నిశమ్య,
యుద్ధాభికామః ప్రతినాగశఙ్కీ
మత్తో గజేన్ద్రో ప్రతిసన్నివృత్తః. 31

క్వచి త్ప్రగీతా ఇవ షట్పదౌఘైః
క్వచి త్ప్రనృత్తా ఇవ నీలకణ్ఠైః,
క్వచి త్ప్రమత్తా ఇవ వారణేన్ద్రై
ర్విభాన్త్యనేకాశ్రయిణో వనాన్తాః. 32

కదమ్బసర్జార్జున కన్దళాఢ్యా
వనాన్తభూమి ర్నవవారిపూర్ణా,

మయూరములతోఁగూడ నఱచుచున్నవి. 27

తుమ్మెదలు కదంబపుష్పంబులందలి లేనియం గ్రోలి యలిశీఘ్రంబున మదమునొంది కదంఁశాఖలందు వ్రాలియఁన్నపుడు వర్షముగురియఁటచే నాతు మ్మెదలు వర్షధారలం దడియఁటంజేసి యామదము తిన్నగా నశించెను. 28

బొగ్గుతునకలవలె నల్లనైనవియం రసపూర్ణంబులఁనగు ఫలంబులు నిండి యఁండుటవలన జంబువృక్ష శాఖలు తుమ్మెదలచేఁ గప్పఁబడినట్లు ప్రకాశించు చున్నవి. 30

మేఘుఁబులు మెఱుపులు అను ధ్వజములచే నలంకృతంబులయి గంభీర ముగా మహాధ్వనితో గర్జించుచుండుటవలన యఁద్ధసన్నద్ధంబులగు మత్త గజంబులభంగి నొప్పుచున్నవి. 31

పర్వతవనంబునకుఁ బోవుటకై బయలుదేఱి మార్గమును బట్టి పోవు చున్న మత్తగజము మేఘగర్జననువిని యెదిరియేనుంగు ధ్వనిగాశంకించి యఁద్ధముసేయఁగోరి వెనుకకుఁ దిరిగినది. 32

వనప్రదేశము, ఒకచోఁ దుమ్మెదలగీతములు గలిగియం, నొకచో వయూరంబుల మనోహరనృత్తంబులు గలిగియం మఱియొకచో గజంబుల మదజలంబులు గలిగియం అనేకవిషయములకు స్థానంబయి ప్రకాశించు చున్నది. 33

వనభూమి కదంబకుసుమములతోను మంకెనపూలతోను ఆర్జునపుష్ప ములతోను అరఁటిపూలతోనుంగూడి యెట్టినినూతనజలముతోనిండి నెమిళ్ళ

మయూరమత్తాభిరుతప్రనృత్తై
రాపానభూమిప్రతిమా విభాతి. 33

ముక్తాసకాశం సలిలం పతద్భి
స్సునిశ్చలం పత్రపుటేషు లగ్నమ్,
హృష్టా వివర్ణచ్ఛదనా విహఙ్గా
స్సురేన్ద్రదత్తం తృషితాః పిబన్తి. 34

షట్పాదతన్త్రీమధురాభిధానం
ప్లవఙ్గమోదీరితకణ్ఠతాళమ్,
ఆవిష్కృతం మేఘమృదఙ్గనాదై
ర్వనేషు సంగీత మివ ప్రవృత్తమ్. 35

క్వచిత్ప్రవృత్తైః క్వచిదున్నదద్భిః
క్వచిచ్చ వృక్షాగ్రనిషణ్ణకాద్యైః,
వ్యాలమ్బబర్హాభరణైర్మయూరై
ర్వనేషు సంగీత మివ ప్రవృత్తమ్. 36

స్వనైర్ఘనానాం ప్లవగాః ప్రబుద్ధా
విహాయ నిద్రాం చిరసన్నిరుద్ధామ్,
అనేకరూపాకృతివర్ణనాదా
నవామ్బుధారాభిహతా నదన్తి. 37

నద్యస్సముద్వాహితచక్రవాకా
స్తటాని శీర్ణా న్యపవాహయిత్వా,

యొక్క మదయుక్తములయిన కేకలచేతను నృత్తములచేతను ఒప్పుచున్నదగు టంజేసి సంస్కారార్థములయిన పుష్పములతోఁ గూడినదియుఁ, బానపాత్రార్థములయిన యరఁటిపూలతోఁ గూడినదియుఁ, గైపుచే నఱచుచు నృత్తము సేయుంచున్న పురుషులతోఁ గూడినదియునగు మధ్యపూర్ణమయిన పానభూమి వలె నున్నది. 3౮

ఇంత వఱకు దప్పిగొనియున్న నానావర్ణములగు జెక్కలుగల చాతక పక్షులు ఇపుడు వర్షాధిదేవతయగు దేవేంద్రునిచే నొసంగఁబడినయియు ఆకాశంబునుండి పడుచునే పత్రపుటంబుల లగ్నంబయి యతిస్వచ్ఛంబై మత్తెము వలె నెలుంగుచున్నదియునగు జలంబును సంతోషంబునం దనివిదీరఁ ద్రాఁగుచున్నవి. 3౯

తుమ్మెదలఝుంకారమె మనోహరమయిన తంత్రీధ్వనిగా, కప్పలధ్వనియె కంఠతాళముగా మేఘగర్జనమె మృదంగవాద్యధ్వనిగా నడవులయందు సంగీతము జరగుచున్నట్లున్నది. 3౬

క్రేళాడుచున్నపింఛములచే నలంకృతంబులగు మయూరంబులు ఒక చోటఁ గొన్ని నృత్తంబులుసేయుంచును గొన్ని యొకచోఁ గేకారవంబులు సేయుంచును, గొన్ని యొకచో మధ్యస్థంబుగా వృక్షాగ్రంబులనిలు మండియుండు టంజేసి అట్లు కొందఱు నృత్తముసేయుంవారలును గొందఱు పాడువారలును గొందఱు వినువారలు నుండుటవలన అడవులందు సంగీతసభ జరగునట్లున్నది.

నానావిధములయిన యాకారములును వర్ణములును ధ్వనులును గల కప్పలు మేఘగర్జనంబులచే బహుకాలముగా సమస్తవ్యాపారంబులను నిరోధించుచుండిన నిదురనువదలి మేలుకొని వర్షధారలచేఁ గొట్టఁబడినవై యఱచుచున్నవి. 3౭

మన్మథవశంగతులగు కామినులు యౌవనమదంబున వృద్ధుల సరకు సేయక యున్నతస్తనంబులతో నొప్పుచు మంచిఫలాద్యుపహారములును బుష్పాది

దృప్తా నవప్రాభృతపూర్ణభోగా
ద్రుతం స్వభర్తార ముపోపయాన్తి. 3

నీలేషు నీలాః ప్రవిభాన్తి సక్తా
మేఘేషు మేఘా నవవారిపూర్ణాః,
దవాగ్నిదగ్ధేషు దవాగ్నిదగ్ధా
శ్శైలేషు శైలా ఇవ బద్ధమూలాః. ౪౦
ప్రహృష్టసన్నాదితబర్హిణాని
సశక్రగోపాకులశాద్వలాని,
చరన్తి నీపారుణవాసితాని
గజాన్తరాణ్యుజ్జ్వలయన్తి వన్యాని. ౪౧
నవామ్బుధారాహతకేసరాణి
ద్రుతం పరిత్యజ్య సరోరుహాణి,
కదమ్బపుష్పాణి సకేసరాణి
నవాని హృష్టా భ్రమరాః పతన్తి. ౪౨
మత్తా గజేన్ద్రా ముదితా గవేన్ద్రా
వనేషు విశ్రాన్తతరా మృగేన్ద్రాః,
రమ్యా నగేన్ద్రా నిభృతా నరేన్ద్రాః
ప్రక్రీడితో వారిధరై స్సురేన్ద్రైః. ౪౩
మేఘా స్సముద్భూతసముద్రనాదా
మహాజలౌఘై ర్గగనావలమ్బాః,
నదీ స్తటాకాని సరాంసి వాపీ
హ్రహీం చ కృత్వాన్న మపవాహయన్తి. ౪౪

భోగద్రవ్యములును గొని తమప్రియుంనిచెంతకుఁ బోవునట్లు నదులు నీళ్లనిండి
యుండుటచేఁ బైకిఁదేలిన చక్రవాకంబులుగలవై ప్రవాహముచే శిథిలము
లయినతటంబుల నతిక్రమించి ప్రవాహాంబునం గొట్టుకొని వచ్చిన నూతనము
లగు ఫలాద్యుపహారంబులును ఋష్యాదిభోగద్రవ్యములును గలవై సముద్రం
బునం గలయుంచున్నవి. ౩౯

జలపూర్ణంబులగు నల్లనిమేఘుంబులు ఒకటితోనొకటి సంబంధించి
యుండుటంజేసి ఒకటితోనొకటి సంబంధించియున్న దావాగ్నిదగ్ధంబు లగుట
వలన నల్లగానున్న పర్వతంబులకరణిఁ బ్రకాశించుచున్నవి. ౪౦

సంతోషంబునఁ గేకారవంబులు సేయుంచున్న మయూరంబులచే మనో
హరంబులయి యార్ద్రపురుగులతోఁ గూడినపచ్చికలతో నొప్పుచుఁ గదంబ
పుష్పంబులచేత నర్జునకుసుమంబులచేతను తావుల గుబాళించుచున్న వనప్రదే
శంబులందు ఏనుఁగులు సంచరించుచున్నవి. ౪౧

క్రొత్తవర్షధారలు పడుటవలనఁ గేసరంబులు ముడుచుకొనియున్న
కమలంబులను తుమ్మెదలు శీఘ్రంబుగా వదలి వర్షాకాలంబున వికసించునవగుటం
జేసి చక్కఁగా వికసించిన క్రొత్తకదంబపుష్పంబులపై వ్రాలుచున్నవి. ౪౨

ఏనుఁగులు మదమునొందినవి. ఆఁబోతులు మదమునొందినవి. అడవు
లందు సింహములు విశ్రాంతివహించియున్నవి. రాజులు యుద్ధయాత్రలువదలి
కదలకున్నారు. దేవేంద్రుఁడు మేఘుంబులచే విహరించుచున్నాఁడు. ౪౩

మేఘుంబులు ఆకాశంబునంజేరి సముద్ర మధికముగా గర్జింప గొప్ప
జలప్రవాహంబులు గలుగునట్లు వర్షంబుగురియుంటంజేసినదులును దటాకంబు
లును సరస్సులును నడబావులును భూమియంతయుం జలమయముగా నీళ్ళతో
నిండియున్నవి. ౪౪

వర్షప్రవేగా విపులాగ పతన్తి
ప్రవాన్తి వాతా స్సముదీర్ణఘోషాః,
ప్రణష్టకూలాః ప్రవహన్తి శీఘ్రం
నద్యో జలై ర్విప్రతిపన్నమార్గాః, ౨౫

నవై ర్నగేన్ద్రాఇవ పర్వతేన్ద్రా
స్సునేన్ద్రిద త్తైర్గ పవనోపనీతైః,
ఘనామ్బుకుమ్భైర్భరభిషిచ్యమానా
రూపం శ్రియం స్వామివ దర్శయన్తి. ౨౬

ఘనోపగూఢం గగనం సతారం
న భాస్కరోదర్శన మభ్యుపైతి,
నవై రజోభి ర్గరణీ విసృష్టా
తమోవిలిప్తా న దినగ ప్రకాశాః. ౨౭

మహాన్తి కూటాని మహీధరాణాం
ధారాభిఘాతా న్యధికం విభాన్తి,
మహాప్రమాణై ర్విపులైగ ప్రపాతై
ర్ముక్తాకలాపై రివ లమ్బమానైః. ౨౮

శైలోపలప్రస్ఖలమానవేగా
శ్శైలో త్తమానాం విపులాః ప్రపాతాః,
గుహాసు సన్నాదితబర్హిణాసు
హారా వికీర్యన్త ఇవావభాన్తి. ౨౯

శీఘ్రప్రవేగా విపులాః ప్రపాతా
నిర్ధౌతశృఙ్గోపతలా గిరీణామ్,
ముక్తాకలాపప్రతిమాః పతన్తో
మహాగుహోత్సఙ్గతలై ర్ధ్రియన్తే. ౩౦

మహావేగముతో నిరంతరముగా వానగురియించున్నది. గాడ్పులు మహా ధ్వనిగలవై వీచుచున్నవి. నదులు పూర్ణప్రవాహములగుటంజేసి గట్టులు తెగి మార్గంబదప్పి వెల్లువలుగాఁ బ్రవహించుచున్నవి. ౪౫

మనుష్యులచేఁ బెద్దజలకుంభంబుల నభిషేకింపఁబడిన రాజులు తమరాజ ఛత్రనిజాపునట్లు పర్వతరాజంబులును దేవేంద్రునిచే నొసంగఁబడి వాయు ప్రేరితంబగు మేఘుంబులను జలకుంభములచే నభిషేకింపఁబడినవై పుష్పపల్లవాది రమణీయమయిన తమరూపమును జూపుచున్నవి. ౪౬

ఆకాశము మేఘముచేఁ గప్పఁబడియున్నదగుటను రాత్రి నక్షత్రములు గాని పవలు సూర్యుఁడుగాని యగపడుట లేదు. భూమియంతయుఁ గ్రొత్త నీటిప్రవాహములు వ్యాపించియున్నవి. చీఁకటి క్రమ్మియుండుటంజేసి దిక్కులు తెలియకున్నవి. ౪౭

వర్షధారలచేఁ గడుగఁబడిన యంన్నతములగు పర్వతశిఖరంబులు గొప్ప విశాలంబులగు సెలయేర్లు గలిగియుండుటచే ముక్తాహారాలంకృతంబులగు స్వచ్ఛోన్నతము లయిన కామినీస్తనంబులపగిది నెంతయు భాసిల్లుచున్నవి. ౪౮

పర్వతంబులందు గొప్ప సెలయేర్లు పర్వతంబునందలి పెనుబాళ్లచే స్ఖలితవేగంబులయి మధురంబుగాఁ గూయంచున్న నెమిళ్లతో నొప్పునట్టి గుహలందుఁ జెల్లాచెదరై పడునపుడు ముక్తాహారంబులు తెగి వెదచల్లఁబడినట్లున్నది. ౪౯

పర్వతంబులందు మహావేగంబులగు గొప్పసెలయేర్లు శిఖరసమీప ప్రదేశములమీఁదుగా ముక్తాహారంబులంబోలి క్రిందంబడుచు గొప్పగుహా మధ్యప్రదేశంబుల నిలుచుచున్నవి. ౫౦

సుకృతామర్దవిచ్ఛిన్నా స్సన్తప్తస్త్రీహోమమాలికాః,
పతన్తి వాకులా దిక్షు తోయధారా స్సమన్తతః. ౫౧

నిలీయమానైర్విహగై ర్నిషిద్ధాశ్చ పఙ్కజైః,
వికసన్త్యా చ మాలత్యా గతోఽస్తం జ్ఞాయతే రవిః. ౫౨

వృత్తా యాత్రా నరేన్ద్రాణాం సేనా ప్రతినివర్తతే,
వైరాణి చైవ మార్గాశ్చ సలిలేన సమీకృతాః. ౫౩

మాసి ప్రౌష్ఠపదే బ్రహ్మ బ్రాహ్మణానాం వివక్షతామ్,
అయ మధ్యాయసమయ స్సామగానా ముపస్థితః. ౫౪

నివృత్తకర్మాయతనో నూనం సంచితసంచయః,
ఆషాఢీ మభ్యుపగతో భరతః కోసలాధిపః. ౫౫

నూన మాపూర్యమాణాయా స్సరయ్వా వర్ధతే రయః,
మాం సమీక్ష్య సమాయాన్త మయోధ్యాయా ఇవ స్వనః.

ఇమా స్స్నిగ్ధగుణా వర్షా స్సుగ్రీవ సుఖ మశ్నుతే,
విజితారి స్సదారశ్చ రాజ్యే మహతి చ స్థితః. ౫౭

అహస్తు హృతదారశ్చ రాజ్యాచ్చ మహత శ్చ్యుతః,
నదీకూలమివ క్లిన్న మవసీదామి లక్ష్మణ!. ౫౮

ఆకాశమునుండి పడు జలధారలు సురతసమయంబునందు దంపతుల యొరయికచేఁ దెగిపడు దేవతాస్త్రీలహారమౌక్తికములో యనందగియున్నవి.

పద్మములు గూళ్ళలోఁ జేరుటవలనను గమలంబులు ముడుచుకొనుటవలనను జాజిపువ్వు వికసించుటవలనను సూర్యుఁడస్తమించెనని తెలియంచున్నది. ౫౨

రాజుల యుద్ధయాత్రలు నిలిచినది. దండు మరలి స్వస్థానము చేరును. జలము అడ్డమగుటచే యుద్ధముసేయ వీలులేక వైరము శాంతమగును. మార్గములును పల్లములందు సమముగా నీళ్లునిలుచుటచేత సముముగాఁ దోఁచును. లేక జలమయమగుటవలన "ఇది మార్గము. ఇది యమార్గము" అని తెలియ నశక్యమయినది. ౫౩

భాద్రపదమాసమునందు వేదాధ్యయనారంభము సేయవలసిన సామవేదులగు బ్రాహ్మణులకు ఇది యధ్యయనసమయము హస్తనక్షత్రరూపము ప్రాప్తించినది. ౫౪

కోసలదేశాధీశ్వరుండగు భరతుండు వర్షాకాలమునాలుగుమాసములందును గృహోపకరణములనుగాని యితరవస్తువులనుగాని సంపాదించుట కవకాశ ముండదు కావున, ఆషాఢపూర్ణిమకుమున్నే యింటికార్యములన్నియుం నెఱవేర్చుకొని సమస్తవస్తువులను సేకరించుకొని యుండును. ౫౫

నే నెచటికేనిపోయి వచ్చినపుడు ననున్నఁజూచి యయోధ్యావాసిజను లానందంబునందేయం కోలాహలంబువలె నిపుడు వర్షంబుచే నిండిన సరయూనదియందు మహావేగంబు గలిగి యుండును; నిశ్చయము. ౫౬

శత్రువును జయించి భార్యను బొంది గొప్పరాజ్యంబున కధిపతి యయియున్నాఁడు. కావున, సుగ్రీవుఁడు ఉపభోగమునకు ఉత్తమకాలంబగు నీవర్షర్తువునందు సమస్తసుఖముల ననుభవించుచున్నాఁడు. ౫౭

లక్ష్మణుఁడా ! నేనో భార్యంగోలుపోయి రాజ్యభ్రష్టుండనై యింకను శత్రువును జయింపఁజాలకున్నాను గావున, జలంబులం దడిసిన యేటి గట్టువలె నశించుచున్నాను. ౫౮

శోకశ్చ మమ విస్తీర్ణో వర్షాశ్చ భృశదుర్గమాః,
రావణశ్చ మహాన్ శత్రు రపారం ప్రతిభాతి మే. ౩౯

అయాత్రాంచైవ దృష్ట్వేమాం మార్గాం శ్చభృశదుర్గమాన్,
ప్రణతేచైవ సుగ్రీవే న మయా కించి దీరితమ్. ౪౦

అపి చాతిపరిక్లిష్టం చిరా ద్దారై స్సమాగతమ్,
ఆత్త కార్యగరీయస్త్వా ద్వక్తుం నేచ్ఛామి వానరమ్. ౪౧

స్వయమేవ హి విశ్రమ్య జ్ఞాత్వా కాల ముపాగతమ్,
ఉపకారం చ సుగ్రీవో వేత్స్యతే నాత్ర సంశయః. ౪౨

తస్మా త్కాలప్రతీక్షోఽహం స్థితోఽస్మి శుభలక్షణ!,
సుగ్రీవస్య వదీనాం చ ప్రసాద మనుపాలయన్. ౪౩

ఉపకారేణ వీరో హి ప్రతికారేణ యుజ్యతే,
అకృతజ్ఞోఽప్రతికృతో హన్తి సత్త్వవతాం మనః. ౪౪

త మేవ ముక్తః ప్రణిధాయ లక్ష్మణః
కృతాఞ్జలి స్తత్ప్రతిపూజ్య భాషితమ్,

నాదుఃఖమో మిక్కిలియు సహింపరానిదిగా నున్నది. వర్షర్తువో ఎంతమాత్రము గడవ నశక్యము. రావణుఁడో అసాధ్యుఁడైన శత్రువు. ఈమూటిని దాఁటుట యశక్యమని నాకుఁ దోఁచుచున్నది. ౫౯

ఈ వర్షర్తువునందు యుద్ధయాత్ర సేయుట యసాధ్యమగుటను మార్గంబులు నడచుట కశక్యములుగా నుండుటను జూచి నేను సుగ్రీవుఁ డిప్పుడె రావణునివధించి సీతఁదెచ్చుటకై ప్రయత్నము సేయవలయునని యెంత ప్రార్థించినను గొంచెమయినను ఆవిషయమయి యంగీకరింపలేదు. ౬౦

ఇంతియగాక సుగ్రీవుఁడు ఇదివఱకుఁ జాలఁ గష్టము లనుభవించి ఇప్పటికి బహుకాలమునకు భార్యాసమాగమంబు నొందినాఁడు. మన కార్యము మిక్కిలియు గొప్పది. స్వల్పప్రయత్నముచేత స్వల్పకాలముచేత సాధ్యమగునది కాదు. కావున, సుగ్రీవుని ముందు మనపనిచేయమని తోర నైతిని. ౬౧

సుగ్రీవుఁడు వర్షాకాల మంతయు విశ్రమించి శరత్కాలమువచ్చుట వెఱింగి తానైయె తనకు నేనుగావించిన యుపకారమును మఱువక కృతజ్ఞుఁడై ప్రవర్తింపఁగలఁడు. ౬౨

మంగళకరంబులగు లక్షణంబులు గల లక్ష్మణుఁడా! ఆకారణమువలన నేను శరత్కాలము వచ్చుదనుక నదులు నిర్మలములయి సుగ్రీవుఁ డను గ్రహము సేయంవఱకుఁ గాంచియుండెదను. ౬౩

వీరుఁడగువాఁడు తనకుపకారముచేసినవారికిఁ బ్రత్యుపకారముచేయక మానఁడు. అట్లు తనకుఁగావించిన యుపకారమును మఱచి ప్రత్యుపకారము సేయనియెడ సాత్త్వికులగు సత్పురుషులమనస్సు నొచ్చును. కావున; సుగ్రీవుఁడు సత్పురుషులకుఁ గోపంబువచ్చునను భయంబునైనను మనకుఁ దప్పక ప్రత్యుపకారము సేయఁగలఁడు అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౬౪

అంత లక్ష్మణుఁడు రాముని మాటనువిని చేతులు మోడ్చి రామవచనంబును గౌరవించి ముందు చేయవలసినకార్యమును గుఱించి యాలోచించి

ఉవాచ రామం స్వభిరామదర్శనం
ప్రదర్శయ న్దర్శన మాత్మన శ్శుభమ్. ౬౫
యథోక్త మేత త్తవ సర్వ మీప్సితం
నరేన్ద్ర! కర్తా నచిరా ద్ధరీశ్వరః,
శరత్ప్రతీక్షః క్షమతా మిమం భవా
ఞ్జలప్రపాతం రిపునిగ్రహే ధృతః. ౬౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాండేఽష్టావింశస్సర్గః.

ఏకోనత్రింశస్సర్గః

సమీక్ష్య విమలం వ్యోమ గతవిద్యుద్వలాహకమ్,
సారసారవసంఘుష్టం శరీత్యాన్నను లేపనమ్. ౧
సమృద్ధార్థం చ సుగ్రీవం మన్దధర్మార్థసంగ్రహమ్,
అత్యర్థ మసతాం మార్గమేకా న్తగతమానసమ్. ౨
నిర్వృత్తకార్యం సిద్ధార్థం ప్రమదాభిరతం సదా,
ప్రాప్తవ న్త మభిప్రేతాం తస్యా నేవ మనోరథాన్. 3
స్వాం చ పత్నీమభిప్రేతాం తారాం చాపి సమీప్సితామ్,
విహర న్త మహోరాత్రం కృతార్థం విగతజ్వరమ్. ౪
క్రీడ న్త మివ దేవేశం నన్దనేఽప్సరసాం గణైః,
మన్త్రిషు న్యస్తకార్యం చ మన్త్రిణామనవేక్షకమ్. ౫
ఉత్సన్న రాజ్యసందేశం కామవృత్త మవస్థితమ్,
నిశ్చితార్థోఽర్థతత్త్వజ్ఞః కాలధర్మవిశేషవిత్, ౬
ప్రసాద్య వాక్యైర్మధురై ర్హేతుమద్భి ర్మనోరమైః,
వాక్యవిద్వాక్యతత్త్వజ్ఞం హరీశం మారుతాత్మజః. ౭

మంగళకరంబగు తన యభిప్రాయంబు జేటపడునట్లు ప్రియదర్శనుండగు రామునంజూచి యిట్లని పలికెను. ౬౫

మనుజనాథుఁడవగు రాముఁడా! వానరరాజుసుగ్రీవుఁడు చెప్పిన మాటను దప్పక నీకోర్కియంతయుఁ జేఁకుఱునె యాడేర్చును. గావున, నీవు శత్రువును జయించుటకై ధీరుండవై శరదృతువు వచ్చువఱకు వర్షాకాల మందు విరహవేదనను గొంత సహించి యుండుము. అని లక్ష్మణుఁడు రాము నితోఁ జెప్పెను. ౬౬

ఇది ఇరువదియొనిమిదవసర్గము.

ఇరువదితొమ్మిదవ సర్గము

వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు ఆకాశము మేఘములును మెఱుపులును నళించి స్వచ్ఛమయి సారసపక్షుల మనోహరధ్వనులతో నొప్పుచు చంద్రికాభిరామంబై యుండుటయుం సమృద్ధార్థుండగు సుగ్రీవుఁడు సమస్త మనోరథంబులంబొంది ప్రియంరాలగు తనభార్యను అభీష్టయగు తారనుం బడసిన వాఁడై కృతార్థుఁడై నానావిధధనపరిపూర్ణుఁడై ధర్మసంగ్రహమునందు శ్రద్ధయుంచక కామికులమార్గమునవలంబించియన్ని కార్యంబులువిడిచి యెల్ల ప్పుడును స్త్రీలయంసుఁ దగిలి రాజ్యభారంబంతయుం మంత్రులపై నునిచి మంత్రులేమిచేసిరో యెంతమాత్రము విచారింపక రాజ్యమువిషయమయి చింతలేక నిర్భయంబుగా నందనవనంబున దేవేంద్రుం డప్సరసలతోఁ గ్రీడించు నట్లు ఎల్లప్పుడును గామవృత్తుఁడై యహోరాత్రంబునుఏకరీతిని కామినీజనం బులతో విహరించుచుండుటయుం జూచి కర్తవ్యంబుదెలిసినవాఁడును కార్య స్వరూపంబు లెఱింగినవాఁడును ఏకాలమందు ఏధర్మము విడువరాదో అవిశే షములన్నియుఁ దెలిసినవాఁడును గావున అట్లు సుగ్రీవుండు రామకార్యంబు నుపేక్షించుటకు వగచి మాటలుచెప్పుటయందు సమర్థుఁడగుటంజేసి సుగ్రీవుని యొద్దకుఁబోయి మధురంబులును యుక్తియుక్తంబులను మనోవశీకరణం

హితం తత్త్వం చ పథ్యంచ సామధర్మార్థనీతిమత్,
ప్రణయ ప్రీతి సంయుక్తం విశ్వాసకృతనిశ్చయమ్. ౮
హరీశ్వర ముపాగమ్య హనూమా న్వాక్య మబ్రవీత్,

రాజ్యం ప్రాప్తం యశశ్చైవ కాలీ శ్రీ రభివర్ధితా. ౯
మిత్రాణాం సంగ్రహశ్లేష స్తం భవా నన్వ వేక్షతి,

యో హి మిత్రేషు కాలజ్ఞ స్సతతం సాధు వర్తతే. ౧౦
తస్య రాజ్యం చ కీర్తిశ్చ ప్రతాపశ్చాభివర్ధతే,

యస్య కోశశ్చ దణ్డశ్చ మిత్రాణ్యాత్మా చ భూమిప!. ౧౧
సమవేతాని సర్వాణి స రాజ్యం మహ దశ్నుతే,
తద్భవా న్వృత్తసంపన్నః స్థితః పథి నిరత్యయే. ౧౨
మిత్రార్థ మభినీతార్థం యథావ దవ్యవేక్షతి,

సంత్యజ్య సర్వకర్మాణి మిత్రార్థే యోఽనువర్తతే. ౧౩
సంభ్రమా ద్ధి కృతోత్సాహ స్తేనార్థై ర్నావరుధ్యతే,

యస్తు కాలవ్యతీతేషు మిత్ర కార్యేషు వర్తతే. ౧౪
స కృత్వా మహతోఽప్యర్థా న్నమిత్రార్థే న యుజ్యతే,

య దిదం వీరకార్యం నో మిత్రకార్య మరిన్దమ!. ౧౫
క్రియతాం రాఘవ సైన్య ద్వైదేహ్యాః పరిమార్గణమ్,

ములునగు మాటలచే నాతని: బ్రసన్నుం గావించికొని తన్ను ఆప్తునిగా గ్రహించి తనమాటను దప్పక యంగీకరించునను నమ్మకంబున అతనికి హిత కరంబును యథార్థంబును నీతియుక్తంబును సామయంతంబును ధర్మ్యంబు నగు నీమాటం జెప్పెను.

రాజ్యంబు నొందితివి. కీర్తిని సంపాదించినావు. కులక్రమాగతమయిన వానరరాజ్యలక్ష్మిని నిష్కంటకముగాఁ జేసికొంటివి. ఇఁక మిత్రుల నాదరించి వారికార్యముల నెఱవేర్చుట మిగిలియున్నది. దానిని నీవు తప్పక చేయవలెను.

ఎవ్వఁడు కాలవిశేషంబుల గుర్తెఱిఁగి మిత్రులవిషయమయి వారి కాయాసము గలుగకుండునట్లు చక్కఁగాఁ బ్రవర్తించునో అతనిరాజ్యం బును గీర్తియుఁ బ్రతాపంబును వృద్ధిఁ బొందును. ౧౦

రాజా ! ఎవ్వనికిఁ గోశంబును సైన్యంబును మిత్రులును ఈసాధనము లన్నియు తన్నువదలకుండునో అతఁడు మహారాజ్యంబున కధిపతియగును. ౧౧

ఆకారణమువలన నీవు సదాచారసంపన్నుఁడవు. సన్మార్గప్రవృత్తుండవు. కావున నీవు ప్రతిజ్ఞచేసియున్నచొప్పున నీమిత్రునియొక్కకార్యము చక్కగా నెఱవేర్పుము. ౧౨

ఎవ్వఁడు తనకార్యముల నన్నిఁటిని వదలి యుత్సాహసంపన్నుఁడై మిత్రులయందలి యాదరాతిశయంబునఁజేసి మిత్రకార్యములనే చేయుచుం డునో అట్లు అతఁడు స్వకార్యంబుల నుపేక్షించినను అతనికి అనర్థము వాటి ల్లదు. ౧౩

ఎవఁడు మిత్రకార్యములను ఏకాలమునందు ఏదిచేయవలెనో ఆకాల మునం దదిచేయక కాలము నతిక్రమించిచేయునో అతఁడు ఎన్ని గొప్ప కార్యములుచేసినను మిత్రుల ప్రయోజనములు ఈడేఱవు కావునఁ జేయని వాఁడే యగుచున్నాఁడు. ౧౪

శత్రువుల నడఁగఁద్రొక్కినట్టి వీరుండవగుసుగ్రీవుఁడా! మనకిప్పుడు చేయవలసినదగు మిత్రకార్యమయిన రామునికార్యము సీతామార్గణమునుఁ జేయుము. ౧౫

త దిదం వీర! కార్యం తే కాలాతీత మరిన్దమ!. ౧౬

న చ కాల మతీతం తే నివేదయతి కాలవిత్,
త్వరమాణోఒపి సన్ప్రాజ్ఞ స్తవ రాజ! న్స్వాశానుగః. ౧౭

కులస్య హేతుః స్థితస్య దీక్షు బన్ధు శ్చ రాఘవః,
అప్రమేయప్రభావ శ్చ స్వయం చాప్రతిమో గుణైః. ౧౮

తస్య త్వం కురు వై కార్యం పూర్వం తేన కృతం తవ,
హరిశ్వర! హరిశ్రేష్ఠా నాజ్ఞాపయితు మర్హా సి. ౧౯

న హి తావ దభవే త్కాలో వ్యతీత శ్చోదనా దృతే,
చోదితస్య హి కార్యస్య భవే త్కాలవ్యతిక్రమః. ౨౦

అకర్తు రపి కార్యస్య భవా న్కర్తా హరీశ్వర!,
కింపునః ప్రతికర్తు స్తే రాజ్యేన చ ధనేన చ. ౨౧

శక్తిమా నపి విక్రాన్తో వానరర్క్ష గణేశ్వర!,
కర్తుం దాశరథేః ప్రీతి మాజ్ఞాయాం కి న్న సజ్జసే. ౨౨

కామం ఖలు శరై శ్శక్త స్సురాసురమహోరగాన్,
వశే దాశరథిః కర్తుం త్వత్ప్రతిజ్ఞాం తు కాఙ్క్షతే. ౨౩

వీరుఁడవు శత్రువుల వధించువాఁడవగు సుగ్రీవుఁడా! అట్టి నీవుచేయ వలసిన సీతనువెదకుటయను మిత్రకార్యము ఇప్పుడు కాలాతీతమయినది.

రాజా! పండితుఁడగు రాముఁడు ప్రతిజ్ఞాకాలముఁ దెలిసినవాఁడైనను సీతావియోగంబునం జేసి తొందరపడుచున్నవాఁడైనను నీమనసునే యనుసరించిపోవునుగాని అతఁడై కాల మతిక్రమించినదని నీతోఁ జెప్పఁడు. ౧౬

రాముఁడు ఉత్తమమయిన వంశమును వృద్ధిఁబొందించువాఁడు. (ఉత్తమమయినవంశంబునం బుట్టినవాఁడును.) మనకు ఎప్పటికిని ఆప్తుఁడుగానుండువాఁడు. మఱియుఁ గొలఁదిలేని ప్రభావము గలవాఁడు. నీవును గుణంబులనసదృశుండవు. ౧౭

వానరనాథుఁడా! ఆరామునికార్యమును నీవిపుడు తప్పకచేయవలయును. అతఁడు ముందు నీకార్యమును చేసినాఁడు. కావున వానరవీరులను సీతనువెదుక నాజ్ఞాపింపుము. ౧౮

రాముఁడు ప్రేరించుటకు మున్నే మనము కార్యము సేయఁ బ్రారంభించితిమేని మనకుఁ గాలాతిక్రమదోషమురాదు. అతఁడు ప్రేరించినపిమ్మట నైనచోఁ గాలాతిక్రమణము చేసినవారల మగుదుము. ౧౯

వానరరాజా! నీవు ఎంతమాత్ర ముపకారము చేయనివానికార్యమును గూడ చేయువాఁడవు. ఇఁక నీకు రాజ్యంబును ధనంబుల నొసంగి మహోపకారము గావించిన రాముని కార్యమును చేయందువని చెప్పనేల? ౨౦

వానరసమూహంబులకును భల్లూకసమూహంబులకు నాథుఁడా! నీవు రాముని కార్యమును నెఱవేర్చి యతనికిఁ బ్రీతిసేయంటకు సమర్థుఁడవు పరాక్రమవంతుఁడవైనను వానరసైన్యముల నాజ్ఞాపింపక యాలస్యము సేయుచున్నావేమి? ౨౧

రాముఁడు దేవతలనేమి యసురులనేమి మహోరగులనేమి బాణంబులచే స్వాధీనులంజేయ సమర్థుఁడు గదా! అయితే నీవు చేసినప్రతిజ్ఞను నీవునెఱవేర్చుటను గుఱించి నిరీక్షించుచున్నాఁడు. ౨౨

ప్రాణత్యాగావిశఙ్కేన కృతం తేన తవ ప్రియమ్,
తస్య మార్గామ వైదేహీం పృథివ్యా మపి చామ్బరే. 27

న దేవా న చ గన్ధర్వా నాసురా న మరుద్గణాః,
నచ యక్షా భయం తస్య కుర్యుర్గ కిముత రాక్షసాః. 28

తదేవం శక్తియుక్తస్య పూర్వం ప్రియకృత స్తవ,
రామస్యార్థాసి విజ్ఞేయ! కర్తుం సర్వాత్మనా ప్రియమ్. 29

నాథస్తే దవనౌ నాపు గతి ర్నోపరి చామ్బరే,
కస్యచి త్సజ్జతేఽస్మాకం కపీశ్వర! తవాజ్ఞయా. 22

తదాజ్ఞాపయ కః కిం తే కృతే కుత్ర వ్యవస్యతు,
హరయోఽప్రతిప్రధృష్యాస్తే సన్తి కోట్యగ్రతోఽనఘాః.

తస్య తద్వచనం శ్రుత్వా కాలే సాధు నివేదితమ్,
సుగ్రీవ స్సత్త్వసంపన్న శ్చకార మతి ముత్తమామ్. 27

స సందిదేశాభిమతం నీలం నిత్యకృతోద్యమమ్,
దిక్షు సర్వాసు సర్వేషాం సైన్యానా ముపసంగ్రహే. 30

యథా సేనా సమగ్రా మే యూథపాలాశ్చ సర్వశః,
ఉపాగచ్ఛ న్త్వసఙ్గేన సేనాగ్రాణి తథా కురు. 31
యే త్వత్తపాలాః ప్లవగా శ్శీఘ్రగా వ్యవసాయినః,

రాముఁడు తన ప్రాణంబులపైఁగూడ నాశయుంచక వాలిని వధించి సీకుఁ బ్రియంబు గావించినాఁడు. అట్టి రామని ప్రియంరాలయిన సీతను భూమ్యాకాశంబులందంతయుం జూచి వెదకుదము. ౨౪

దేవకలుగాని గంధర్వులుగాని యసురులుగాని వాయుంవులుగాని యక్షులుగాని రామునకు భయముగల్గింపఁజాలరు. ఇఁక నీక్షుద్రరాక్షసు లతని కెంతమాత్రము? ౨౫

వానరరాజా! ఆకారణమువలన ఆట్టియప్రమేయమయిన శక్తిగలవాఁడును ముందునీకుఁ బ్రియముగావించినవాఁడునగు రామునకు నీవు సర్వ ప్రయత్నములచేతను సంతోషంబు గావింపవలయుంను. ౨౬

వానరేశ్వరుఁడవగు సుగ్రీవుఁడా! నీయాజ్ఞయయినచో మాలోనొక్కొక వానరుఁడును బాతాళమునఁగాని భూమియందుఁగాని జలంబులందుఁగాని ఊర్ధ్వముగా నాకాశంబునంగాని యెక్కడులేక సంచరింపఁగలఁడు. ౨౭

ఎట్టివారికిని ఎదిరింపనలవిగాని వానరులు నీయందు భక్తిగలవారలు కోటికన్న నధికముగా నీవశమున నున్నారు. నీకుఁగా ఎవ్వఁడు ఏమిపనిచేయవలయుంనో దేనియందుఁ బ్రవర్తింపవలయుంనో ఆజ్ఞాపింపుము. అని హనుమంతుఁడు సుగ్రీవునకుఁ జెప్పెను. ౨౮

అట్లు హనుమంతుఁడు కాలమునెఱిఁగి చక్కఁగాఁజెప్పిన హితవచనంబు విని బలవంతుండగుసుగ్రీవుఁడు ఉత్తమమయిన కార్యంబు సేయుంటయందు బుద్ధినుంచెను. ౨౯

ఆసుగ్రీవుఁడు సమస్తదిక్కులనుండు సైన్యములనన్నింటిని రావించుటకు దనకభిమతుండును ఎల్లప్పుడు సేనావిషయకమయిన ప్రయత్నము సేయుంచుండు వాఁడునగు నీలు నాజ్ఞాపించెను. ౩౦

సేనానాయకుఁడా! నాసైన్యమంతయుం యూథపాలురగు వానరవీరులందఱు ఇచటికి శీఘ్రంబున వచ్చిచేరునట్లు గావింపుము. ౩౧

శీఘ్రంబున నడచువారలును ఉత్సాహసంపన్నులునగు సేనాపర్యంత

సమానయన్తు తే సైన్యం త్వరితా శ్శాసనా న్మమ. 31

స్వయం చాన్తరం సైన్యం భవానే వానుపశ్యతు,
త్రిపఞ్చరాత్రా దూర్ధ్వం యః ప్రాప్నుయా న్నేహ వానరః
తస్య ప్రాణా న్తికో దణ్డో నాత్ర కార్యా విచారణా,
హరీం శ్చ వృద్ధా నుపయాతు సాఙ్గదో
భవా న్మమాజ్ఞా మధికృత్య నిశ్చితామ్,
ఇతి వ్యవస్థాం హరిపుఙ్గవేశ్వరో
విధాయ వేశ్మ ప్రవివేశ వీర్యవాన్. 32

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఏకోనత్రింశస్సర్గః.

త్రింశస్సర్గః

గుహాం ప్రవిష్టే సుగ్రీవే విముక్తే గగనే ఘనైః,
వర్షరాత్రోషితో రామః కామశోకాభిపీడితః. 1

పాణ్డురం గగనం దృష్ట్వా విమలం చన్ద్రమణ్డలమ్,
శారదీం రజనీం చైవ దృష్ట్వా జ్యోత్స్నానులేపనామ్. 2
కామవృత్తం చ సుగ్రీవం నష్టాం చ జనకాత్మజామ్,
బుద్ధ్వా కాల మతీతం చ ముమోహా పరమాతురః. 3
సతు సంజ్ఞా ముపాగమ్య ముహూర్తా న్మతిమా న్పునః,
మనస్థా మపి వై దేహీం చిన్తయామాస రాఘవః. 4
ఆసీనః పర్వతస్యాగ్రే హేమధాతువిభూషితే,
శారదం గగనం దృష్ట్వా జగామ మనసా ప్రియామ్. 5

పాలకులయిన వానరవీరులు అచ్చటచ్చటనుండు సేనలను నాయాజ్ఞావలనఁ గొం
బునం గొనివత్తురుగాక. 32

సమీపప్రదేశంబులనుండు సీతను నీవేచూచి రావింపుము.

ఏవానరుఁడు ఇరిమొసలు పదునైదురాత్రుల యనంతరము ఇచ్చటికి వచ్చి చేరకుండునో వానికి మరణదండనము విధింపఁబడును. ఈవిషయమయి సందేహములేదు. 33

నీవు నాతిరుగులేని యాజ్ఞ నవలంబించి యంగదునితోఁగూడ వానర వృద్ధులగు జాంబవంతుఁడు మొదలగు వారలయొద్దకుఁ బోయి నేను ఆజ్ఞాపించినవిధము వారలకుఁ దెలియఁజెప్పుము. అని ఇట్లుపీర్యవంతుఁడగు సుగ్రీవుఁడు వ్యవస్థగావించి మరల నంతఃపురంబుఁ జొచ్చెను. 34

ఇది యిరువదితొమ్మిదవసర్గము.

ముప్పదవ సర్గము

సుగ్రీవుఁడు కిష్కింధను బ్రవేశించినవెనుక రాముఁడు వర్షర్తువంతయుఁ గడపి శరదృతువు వచ్చి యాకాశంబు మేఘవిముక్తమయి నిర్మలంబగుటనుజూచి మన్మథబాధితుఁడై పరమసుఖము నొందెను. 1

రాముఁడు నిర్మలమయిన ఆకాశమును స్వచ్ఛమయిన చంద్రమండలంబును చంద్రికారమణీయంబయిన శరత్కాలరాత్రినిజూచి సీత నష్టయగుటయుఁ సుగ్రీవుఁడు మన్మథక్రీడాపరవశుఁడై యుండుటయుఁ సంకేతకాలము అతిక్రమించుటయుఁ దలపోసి పరమదుఃఖితుఁడై మూర్ఛనొందెను.

బుద్ధిమంతుఁడగు రాముఁడు అంతఁ గొంతసేపటికిఁ దెలివొంది సీత మనంబునఁ నె యున్నచైనను ఆబిడంగుఱింఁచి యిట్లని చింతించెను. 2

రాముఁడు బంగారముచేతను గైరికధాతువులచేతను అలంకృతంబగు పర్వతశిఖరమునం గూర్చుండి శరదృతువునందు స్వచ్ఛమయిన యాకాశమును జూచి మనంబునఁ బ్రియంరాలం దలంచెను. 3

దృష్ట్వాచ విమలం వ్యోమ గతవిద్యుద్వలాహకమ్,
సారసారవసంఘుష్టం విలలాపార్తయా గిరా. ౬

సారసారవసన్నాదై స్సారసారవనాదినీ,
యాఽఽశ్రమే రమతే బాలా సాఽద్య మే రమతే కథమ్. ౭

పుష్పితాం శ్చాసనాన్ దృష్ట్వా కాఞ్చనానివ నిష్కలాన్,
కథం సా రమతే బాలా పశ్యన్తీ మా మపశ్యతీ. ౮

యా పురా కలహంసానాం స్వరేణ కలభాషిణీ,
బుధ్యతే చారుసర్వాఙ్గీ సాఽద్య మే బుధ్యతే కథమ్. ౯

నిస్వనం చక్రవాకానాం నిశమ్య సహచారిణామ్,
పుణ్డరీకవిశాలాక్షీ కథ మేషా భవిష్యతి. ౧౦

సరాంసి సరితో వాపీః కాననాని వనాని చ,
తాం వినా మృగశాబాక్షీం చరన్నాద్య సుఖం లభే. ౧౧

అపి తాం మద్వియోగాచ్చ సౌకుమార్యాచ్చ భామినీమ్,
నదూరం పీడయే త్కామ శ్శరద్భణనిరన్తరః. ౧౨

ఏవమాది నరశ్రేష్ఠో విలలాప నృపాత్మజః,
విహఙ్గ ఇవ సారఙ్గ స్సలిలం త్రిదశేశ్వరాత్. ౧౩

రాముఁడు మేఘములును మెఱుపులును నళించి స్వచ్ఛమయి బెగ్గరు పక్షులధ్వనులచే రమణీయంబైయున్న యాకాశంబుఁజూచి యార్తస్వరంబున విలపించెను. ఓ

మున్ను శ్రమంబున మనోహరంబులగు సారసపక్షి ధ్వనులచే రమించు చుండిన సారసపక్షియంబోలె మనోహరములయిన పలుకులుగల ప్రియురాలు ఇప్పుడు ఎట్లు క్రీడించును? ఒ

ప్రియురాలు బంగారు పువ్వులవలెనున్న నిర్మలంబులగు పుష్పించిన వేగిసపువ్వంబులంజూచి నన్ను నాలుగుప్రక్కలం జూచియుఁ గానక యెట్లు సంతోషంబునొందును? ఠ

మనోహరముగా మాటలాడునదియుం రమణీయములయిన సమస్తావయవములును గలదియగు ప్రియురాలయినసీత మున్ను కలహంసలధ్వనికి నిద్ర మేలుకొనునే ఇప్పుడెట్లు మేలుకొనునో. ౯

తెల్లదామరపూలంబోని విశాలసుందరంబులగు నయనంబులుగల ప్రియురాలు సమీపంబుననున్న చక్రవాకంబుల మనోహరధ్వనులువిని నావిరహంబుసహించి యెట్లు జీవించియుండఁగలదు? ౧౦

ఇపుడు జింకపిల్లలకుంబోలె విశాలచంచలనయనంబులుగల యాసీత లేకుండుటంజేసి సరస్సులను నదులను నడబావులను గాననంబులను వనంబులను సంచరించుచున్నను నాకు సుఖంబు గలుగకున్నది. ౧౧

శరదృతువు వచ్చుటంజేసి పరిపూర్ణసాధనుండగు మన్మథుఁడు సీత నన్నుఁబాసియున్నదియుం సుకుమారాంగియనియుఁ దయఁ దలఁచి యాబిడను అధికముగా బాధింపకున్నయెడఁ జక్కఁగానుండును అని రాముఁడు విలపించెను. ౧౨

చాతకపక్షి, జలమునకై నేవేంద్రునిగుఱించి విలపించునట్లు పురుషోత్తముండగు రాముఁడు ఇది మొదలయినవిధంబున సీతానిమిత్తమై విలపించెను. ౧౩

తత శ్చఖ్యూచార్యర మేష్విషు ఫలార్థీ గిరిసానుషు,
దదర్శ పర్యాపావృత్తో లక్ష్మణో ఽగ్రజమ్. ౧౪
తం చిన్తయా దుస్సహయా పరీతం
విసంజ్ఞ మేకం విజనే మనస్వీ,
భ్రాతు ర్విషాదా త్పరితాపదీన
స్సమీక్ష్య సౌమిత్రి రువాచ రామమ్. ౧౫
కి మార్య కామస్య వశం గతేన
కి మాత్మపౌరుష్యపరాభవేన,
అయం సదా సంహ్రియతే సమాధిః
కి మత్ర యోగేన నివర్తితేన. ౧౬
క్రియాభియోగం మనసః ప్రసాదం
సమాధియోగానుగతం చ కాలమ్,
సహాయసామర్థ్య మదీనసత్త్వ!
స్వకర్మ హేతుంచ కురుష్వ హేతుమ్. ౧౭
న జానకీ మానవవంశనాథ!
త్వయా సనాథా సులభా పరేణ,
న చాగ్నిచూడాం జ్వలితా ముపేత్య
న దహ్యతే వీరవరార్హ! కశ్చిత్. ౧౮
సలక్షణం లక్ష్మణ మప్రధృష్యం
స్వభావజం వాక్య మువాచ రామః,
హితం చ పథ్యం చ నయప్రసక్తం
ససామ ధర్మార్థసమాహితం చ. ౧౯
నిస్సంశయం కార్య మవేక్షితవ్యం
క్రియావిశేషో హ్యనువర్తితవ్యః,

అంత శ్రీమంతుండగు లక్ష్మణుఁడు ఫలములకైఁబోయియుండి పర్వత శ్రేష్ఠముల సందుగొందులం దిరిగితిరిగి మరలివచ్చి నారాముం గాంచెను. ౧౪

పరిశుద్ధంబగు హృదయముగల లక్ష్మణుఁడు అట్లు విజనప్రదేశంబున నేకాకిగా దుస్సహంబగు దుఃఖమునొంది దేహముఁదెలియక విలపించుచున్న రాముని౦జూచి అన్న దుఃఖించుటచేఁ దానును బరమదుఃఖితుఁడై యిట్లని పలికెను. ౧౫

పూజ్యుఁడా ! ఇప్పుడు ఇట్లు మనస్సు కామములోఁ బడినను ధైర్యము వదలినను ఉత్సాహంబు విడిచినను మనోధైర్యము కలుగునా ? ఎంత మాత్రము కలుగదు. ౧౬

మహాధైర్యుఁడవగు రాముఁడా ! కార్యోద్యోగమును నిర్మలమయిన మనస్సును ధైర్యంబును ఉపాయంబును దేశకాలంబులును సహాయులగు సుగ్రీవాదుల సామర్థ్యమును దేవతాప్రార్థనాది కర్మమును సాధనములుగా వహించి కార్యమును సాధించుకొనుము. ౧౭

పరాక్రమవంతులలో నుత్తముఁడవు. మనుజనాథుఁడవగు రాముఁడా! నీవు నాథుఁడవై యుండునపుడు సీతను దక్కించుకొనుటకు మఱియొకని కెంతమాత్ర మలవిగాదు. ఎవ్వఁడేని యగ్నిజ్వాలను జేతఁబట్టి దహింపఁబడక పోవునా? అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౧౮

అట్లు బదులుయుక్తిచెప్పుటకు అలవిగానిదియు స్వభావసిద్ధంబును ఉత్తరకాలంబునను దత్కాలంబుననను సుఖకరంబును రాజనీతి యుక్తంబును సాంత్వసమేతంబు ధర్మార్థయుక్తంబునగు మాటంజెప్పిన లక్ష్మణుంజూచి రాముఁడిట్లని పలికెను. ౧౯

కుమారుఁడా! నీవు చెప్పినవిధంబున ఉద్దిష్టకార్యమును ముఖ్యముగాఁ జూడవలసినదే; అందుకు సాధనమయిన యుత్సాహాదుల నవలంబింపవలసినదే!

నను ప్రవృత్తస్య దురాసదస్య
కుమార! కార్యస్య ఫలం న చిన్త్యమ్. ౩౦

అథ పద్మపలాశాక్షీం మైథిలీ మనుచిన్తయన్,
ఉవాచ లక్ష్మణం రామో ముఖేన పరిశుష్యతా. ౩౧

తర్పయిత్వా సహస్రాక్షు స్సలిలేన వసున్ధరామ్,
నిర్వృత్తయిత్వా సస్యాని కృతకర్మా వ్యవస్థితః. ౩౨
స్నిగ్ధగమ్భీరనిర్ఘోషా శ్శైలద్రుమపురోగమాః,
విసృజ్య సలిలం మేఘూగ పరిశ్రాన్తా నృపాత్మజ!. ౩౩

నీలోత్పలదళశ్యామా శ్శ్యామీకృత్వా దిశో దశ,
విమదా ఇవ మాతఙ్గా శ్శాన్తవేగాగ పయోధరాః. ౩౪

జలగర్భ మహావేగాః కుటజార్జునగన్ధినః,
చరిత్వా విరతా శ్శాన్త్య! వృష్టివాతా స్సముద్యతాః. ౩౫

ఘనానాం వారణానాం చ మయూరాణాంచ లక్ష్మణ!,
నాదఃప్రస్రవణానాంచ ప్రశాన్త స్సహసాఽనఘ!. ౩౬

అభివృష్టా మహామేఘై ర్నిర్మలా శ్చిత్రసానవః,
అనులిప్తా ఇవాఽభాన్తి గిరయ శ్చిత్రదీప్తిభిః. ౩౭

దర్శయన్తి శరన్నద్యః పులినాని శనై శ్శనైః,
నవసఙ్గమసంవ్రీడా జఘనానీవ యోషితః. ౩౮

ఇప్పుడు ప్రవృత్తంబగు సీతాన్వేషణరూపకార్యముయొక్క ఫలమయిన సీతా ప్రాప్తిని గుఱించి యాలోచింప వలసినది యావశ్యకమే. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౦

అంత రాముఁడు మరలఁ దామరపూఁదేకులంబోలు విశాలసుందరనయనంబులుగల సీతం దలంచుకొని దుఃఖావేశంబునంజేసి యెండిన నోరుగలవాఁడై లక్ష్మణుంజూచి యిటని పలికెను. ౨౧

దేవేంద్రుఁడు భూమికిఁ గావలసినంత వర్షముగురిసి పైరుల నన్నిటిని పండించి తానుజేయవలసినకార్యము నెఱవేర్చి కృతకృత్యుఁడయ్యెను. ౨౨

రాచకొమరుఁడవగు లక్ష్మణుఁడా! మేఘుంబులు స్నిగ్ధంబును గంభీరంబునగు ధ్వనిగలిగి పర్వతవృక్షంబులమీఁద సంచరించుచు జలంబులువర్షించి శ్రమమునొందినట్లు డీరకున్నవి. ౨౩

నల్లగలువల తేకులుంబోలె శ్యామలవర్ణంబులయిన మేఘములు దశదిశలును శ్యామలవర్ణంబులగునట్లు అంతటను వ్యాపించి యిప్పుడు మదమువిడిచిన యేనుంగువలె శాంతములయినవి. ౨౪

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! వర్షవాయువులు మిక్కిలియుఁ జల్లనివై కొండమల్లెలయొక్కయుం అర్జున పుష్పంబులయొక్కయుం సౌరభంబులచే మనోహరంబులై మహావేగంబుతో వీచివీచి యిప్పుడు నిలిచినవి. ౨౫

పాపరహితుఁడవయిన లక్ష్మణుఁడా! మేఘుగర్జితంబులును గజబృంహితంబులును నెమిల్లకేకలును సెలయేర్లుపడు ధ్వనులును ఇప్పుడు తటాలున నిలిచినవి. ౨౬

పర్వతంబులు మహావర్షంబులచే జక్కఁగాఁ గడగఁబడి నిర్మలంబులయి నానావర్ణములయిన నెత్తములు గలిగి గైరికధాతువులయొక్క నానావిధ కాంతులవలనఁ గుంకుమాది సుగంధంబుఁ బూసికొన్నట్లున్నవి. ౨౭

నూతనసంగమమందు యువతులు సిగ్గుచే మిక్కిలివిలంబమున జఘన మూల వెలిపడుచునట్లు శరదృతువునందు నదులు మెల్లమెల్లగా నిసుకదిన్నెల బయలుపడుచున్నవి. ౨౮

శాఖాసు సప్తచ్ఛదపాదపానాం
ప్రభాసు తారార్కనిశాకరాణామ్,
లీలాసు చైవోత్తమమవారణానాం
శ్రియం విభజ్యాదర్శ శరత్ప్రవృత్తామ్. ౨౯

సంప్రత్యనేకాశ్రయచిత్రశోభా
లక్ష్మీశ్శరత్కాలగుణోపనీతా,
సూర్యాగ్రహస్తప్రతిబోధితేషు
పద్మాకరేష్వభ్యధికం విభాతి. ౩౦

సప్తచ్ఛదానాం కుసుమోపగన్ధీ
షట్పాదబృన్దైరనుగీయమానః,
మత్తద్విపానాం పవనోఽనుసారీ
దర్పం వనేష్వభ్యధికం కరోతి. ౩౧

అభ్యాగతైశ్చారువిశాలపక్షైః
స్వరప్రియైః పద్మరజోవకీర్ణైః,
మహానదీనాం పులినోపయాతైః
క్రీడన్తి హంసాస్సహ చక్రవాకైః. ౩౨

మదప్రగల్భేషు చ వారణేషు
గవాం సమూహేషు చ దర్పితేషు,
ప్రసన్నతోయాసు చ నిమ్నగాసు
విభాతి లక్ష్మీర్బహుధా విభక్తా. ౩౩

నభస్సమీక్ష్యామ్బుధరైర్విముక్తం
విముక్తబర్హాభరణా వనేషు,
ప్రియాస్వసక్తా వినివృత్తశోభా
గతోత్సవా ధ్యానపరా మయూరాః. ౩౪

శరదృతువు తనసమృద్ధిని ఏడాకులరఁటిచెట్ల శాఖలందును నక్షత్రముల యొక్కయు సూర్యునియొక్కయుఁ జంద్రునియొక్కయుం కాంతులందును మదపుటేనుంగుల విలాసములందును మూఁడుస్థలములందును విభజించుకొని వ్యాపించినది. 29

సూర్యోదయంబున వికసించిన తామరకొలంకులందు నల్లనివి యెఱ్ఱనివి తెల్లనివి మొదలయిన నానావిధ కమలంబులు గల్గియుండుటంజేసి శరత్కాల లక్ష్మి నానావిధకాంతులతో మిక్కిలియుఁ బ్రకాశించుచున్నది. 30

వనంబులందు వాయువులు ఏడాకులరఁటిపూల సుగంధంబుగలిగి తుమ్మెదల మనోహరనాదంబులతోఁ గూడినవై వీచుటచే మదపుటేనుఁగులకు మఱియుం మద మధికమగుచున్నది. 31

మిథునములగుటంచేసి యొండొంటి కెదురుమొగమయి సంగతములును సంతోషంబునంజేసి విదిర్చికొన్న సుందరంబులగు జెక్కలుగలవియు సరోనివాసప్రియంబులును తామరపూ పరాగంబులచేఁ గప్పఁబడినవియునగు చక్రవాకంబులును హంసలును గొప్పనదుల యిసుకదిన్నెలందు విహరించుచున్నవి. 32

మదించిన యేనుంగులయందును గర్వితంబులగు ఆఁబోతులసమూహంబులందును స్వచ్ఛమయిన జలముగల నదులయందును శరత్కాలలక్ష్మి యనేక విధములుగా విభజింపఁబడి భాసిల్లుచున్నది 33

దర్శనీయంబులగు మేఘుంబులు ఆకాశంబును వదలినవి ! అడవులందు నెమిళ్ల పించములు విదిర్చుటను వదలి ప్రియంరాంద్రతోఁ గూడక కాంతి హీనంబులయి సంతోషంబుపీడి మధురంబుగాఁ గూయంటను విడిచి ధ్యానంబు సేయునట్లున్నవి. 34

మనోజ్ఞగన్ధైః ప్రియకైరనల్పైః
పుష్పాతిభారావనతాగ్రశాఖైః,
సువర్ణగౌరై ర్నయనాభిరామై
రుద్యోతితాసీన వనా న్తరాణి. 34

ప్రియాన్వితానాం నళినీప్రియాణాం
వనే రతానాం కుసుమోద్ధతానామ్,
మదోత్కటానాం మదలాలసానాం
గజో త్తమానాం గతయోఒద్య మన్దాః. 35

వ్యభ్రం నభ శ్శస్త్రవిధాతవర్ణం
కృశప్రవాహాని నదీజలాని,
కన్లోలశీతాః పవనాః ప్రవా న్తి
తమోవిముక్తా శ్చ దిశః ప్రకాశాః. 36

సూర్యాతపక్రామణనష్టపఙ్కా
భూమి స్సముత్పాదితసాన్ద్రరేణుః,
అనోన్యవైరామర్షాయుతానా
ముద్యోగకాలోఒద్య నరాధిపానామ్. 37

శరద్గుణాప్యాయితరూపశోభాః
ప్రహర్షితాః పాంసుసముక్షితాఙ్గాః,
మదోత్కటా స్సంప్రతి యుద్ధలుబ్ధా
వృషా గవాం మధ్యగతా నదన్తి. 38

స మన్థం తీవ్రగతానుదాగాః
కులాన్వితా మన్దగతిం కరిణ్యాః,
ముదాన్వితం సంపరివార్య యాన్తం
వనేషు భర్తార మనుప్రయాన్తి. 39

వేఁగిసచెట్లు మంచివాసనగలపుష్పంబులు నిండుగా నుండుటచే వంగిన కొనకొమ్మలుగలవై బాగారువన్నెగల పూలుగలవియం గన్నులపండువుగా నుండుటవలన వనంబులందు దీపములుంచినట్లు ప్రకాశము గలిగియున్నది.

ఇపుడు గజశ్రేష్ఠములు ఏడాకులరఁటిగ్రూల వాసనకు మదముఁగేఁగి మద జలము గండస్థలముల భేదించి స్రవింప మదముచే మతీయం విషయాసక్తంబు లయి ప్రియంగాంగ్రంగూడి తామరకొలంకులందును వనంబునందును విహరింప నాసక్తంబులయి మెల్లగా నడచుచున్నవి. 34

ఆకాశము మేఘములులేక చక్కగాఁ దోమిన యాయంధమువలె స్వచ్ఛముగా నున్నది. నదీప్రవాహములు తగ్గినవి. వాయువులు ఎట్టగలువల మీఁదుగా వచ్చుటచేఁ జల్లగా వీచుచున్నవి. దిక్కులు మేఘావరణము పోవుటచేఁ బ్రకాశము గలిగియుఁన్నవి. 32

భూమి యొండగాయుటచే ఖరదయొండి దట్టముగా దుమ్ముచేఁగియున్నది. ఒకరిమీఁద నొకరికి విరోధమును అసూయయం నధికముగాఁ గలరాజులు ఒకరి మీఁద నొకరు ఎత్తిపోవుట కిది యంత్తమమయిన సమయము. 36

ఇపుడు ఆఁబోతులు శరదృతువువచ్చుటచే శరీరపుష్టియుఁ గాంతియం వృద్ధినొందుటంజేసి మదించినవై మేనంతయం దుమ్ముచేసికొని యొండొంటితోఁ బోరఁ గాలుద్రవ్వుచు ఆవుమందల మధ్యంబున సంతుష్టములయి గర్జించు చున్నవి. 37

వనములందు ఆఁడేనుఁగులు పెనిమిటియందు గాఢానురాగముగలవై తమసమూహాముతోఁగూడినవై మన్మథవేగంబుతోఁ గూడినదియం మదించి మందగమనంబున నడచుచున్నదియంనగు పెనిమిటియయిన మగయేనుఁగును బరివేష్టించి పోవుచున్నవి. 40

త్యక్త్వా వరాణ్యాత్మవిభూషణాని
బర్హాణి తీరోపగతా నదీనామ్,
నిర్భర్త్సయమానా ఇవ సారసౌఘైః
ప్రయాన్తి దీనా విమదా మయూరాః. ౨౧

విత్రాస్య కారణ్డవచక్రవాకా
న్మహారవైర్భిన్నకటా గజేన్ద్రాః,
సరస్సు బద్ధామ్బుజభూషణేషు
విక్షోభ్య విక్షోభ్య జలం పిబన్తి. ౨౨

వ్యపేతపఙ్కాసు సవాలుకాసు
ప్రసన్నతోయాసు సగోకులాసు,
ససారసారావనినాదితాసు
నదీషు హృష్టా నిపతన్తి హంసాః. ౨౩

నదీషునప్రస్రవణోదకానా
మతిప్రవృద్ధానిలబర్హిణానామ్,
ప్లవఙ్గమానాం చ గతోత్సవానాం
ద్రుతం రవా స్సంప్రతి సంప్రణష్టాః. ౨౪

అనేకవర్ణా స్సువినష్టకాయా
నవోదితే ష్వమ్బుధరేషు నష్టాః,
క్షుధార్దితా ఘోరవిషా బిలేభ్య
శ్చిరోషితా విప్రసరన్తి సర్పాః. ౨౫

చఞ్చచ్చన్ద్రికరస్పర్శహర్షోన్మీలితతారకా,
అహో రాగవతీ సంధ్యా జహాతి స్వయ మమ్బరమ్. ౨౬

(పూర్వము ధనికులుగానుండి వెనుకఁ గాలవిపర్యాసముచేత దరిద్రులయినవారలు నూతనధనికులు చేయు నవమానమునకు ఏమియుఁ జేయఁజాలకదీనులగునట్లు) వెమిళ్లు తమయుత్తమాభరణంబులగు పింఛంబులులేక నదీతీరంబులకుఁ బోఁగా శరత్కాలగర్వితంబులగు హంసలు వానిఁబెదరించినట్లు కూయుంటయుం ఆవెమిళ్లు గర్వంబుడిగి దీనములయిపోవుచున్నవి. ౪౧

మదించి గండస్థలంబులను భేదించి స్రవించుచున్న మదజలముగల యుత్తమగజంబులు, కన్నెలేళ్లను జక్రవాకంబులును భయమునొందునట్లు పెద్ద అంకెలువేసి వికసించిన కమలములచే నలంకృతంబులగు కొలంకులను గలియఁబెట్టి కలియఁబెట్టి జలము ద్రావుచున్నవి. ౪౨

బురదలు లేక స్వచ్ఛమయిన జలముగల్గి యిసుకదిన్నెలతో నొప్పుచున్నవియుఁ, తీరములందు ఆవులమందలతోఁ గూడినవియుం మధురంబుగాఁ గూయుంచున్న సారసపక్షులచే రమణీయంబులునగు నదులందు హంసలు చేరుచున్నవి. ౪౩

ఇప్పుడు నదీప్రవాహధ్వనులును సెలయేర్లజలంబులు పడు శబ్దములును వెనుగాడ్పుల ధ్వనియును మయూరంబుల కేకలును సంతోషహీనంబులయిన కప్పలస్వరంబులును శీఘ్రంబున నిలిచినవి. ౪౪

అనేకవిధవర్ణంబులును వర్షాకాలంబంతయుం బయళ్ం దిరుగక బిలంబులం డాఁగి యాహారంబు లేకుండుటంజేసి మిక్కిలియుఁ గృశించినవియుం భయంకరమయిన విషముగలవియునగు సర్పములు బిలంబులనుండి వెడలివచ్చుచున్నవి. ౪౫

చంద్రకిరణంబులప్రకాశముతో నక్షత్రములు నిర్మలముగా నుదయించుటయుం నాకాశమునందు సంధ్యారాగము క్రమముగా తగ్గుచున్నది. (కరశబ్దము కిరణమునకును హస్తమునకును, తారశబ్దము నక్షత్రమునకును కంటి గ్రుడ్డునకును, రాగశబ్దము ఎఱ్ఱదనమునకు ననురాగమునకును, అంబర

రాత్రి శ్శశాజ్లోదితసౌమ్యవక్త్రా
తారాగణోన్మీలితచారునేత్రా,
జ్యోత్స్నాంశుకప్రావరణావిభాతి,
నారీవ శుక్లాంశుకసంవృతాఙ్గీ. ౨౭

విపక్వశాలిప్రసవాని భుక్త్వా
ప్రహర్షితా సారసచారుపఙ్క్తిఃి,
నభస్సమాక్రామతి శీఘ్రివేగా
వాతావధూతా గ్రథితేవ మాలా. ౨౮

సుప్తైకహంసం కుముదైరుపేతం
మహాప్రదస్థం సలిలం విభాతి,
ఘనైర్విముక్తం నిశి పూర్ణచన్ద్రిం
తారాగణాకీర్ణమి వాన్తరిక్షమ్. ౨౯

ప్రక్షీణహంసాకులమేఖలానాం
ప్రబుద్ధపద్మోత్పలమాలినీనామ్,
వాపుత్తమానా మధికాఽదర్శలక్ష్మీ
ర్వరాఙ్గనానామివ భూషితానామ్. ౩౦

వేణుస్వనవ్యక్షితతూర్యమిశ్రఃి
ప్రత్యూషకాలానిలసమ్ప్రివృద్ధఃి,
సమ్మూర్ఛితో గర్దరగోవృషాణా
ఘనోన్యనూపూరయతీవ శబ్దఃి. ౩౧

శబ్దము ఆకాశమునకును వస్త్రమునకును వాచకమగుటవలన కాముకియగువనిత ప్రియుని హస్తస్పర్శంబుచే సంతోషంబునవికసించిన కంటి గ్రుడ్డుగలిగి అధి కానురాగంబుతోఁ గామాతురయయి సురతార్థము తానే వస్త్రమువదలుట ప్రతీతమగుచున్నది.) ౪౬

రాత్రి ఉదయించిన చంద్రబింబమె ముఖముగా నక్షత్రములె తెఱవఁ బడిన కన్నులుగా వెన్నెల యుత్తరీయముగాఁ గలిగియుండుటవలనఁ దెల్లని వస్త్రము గప్పుకొన్నకాంతవలె నొప్పుచున్నది. ౪౭

బెగ్గురుపక్షులు చక్కఁగాఁబండినశాలిధాన్యమును దిని సంతుష్టము లయి జాలుగట్టి పుష్పమాల గాలికెగిరి యాకాశంబునొందునట్లు ఆకాశమున కెగురుచున్నవి. ౪౮

నిర్మలమయి నిదురించిన యొకహంసగలిగి పెక్కు తెల్లగలువలతోఁ గూడినవైన విశాలతటాకము నందలిజలము రాత్రియందు మేఘములు లేకుం డుటవలన నిర్మలమయి పూర్ణచంద్రునితోఁ గూడినవైనక్షత్రముతో నొప్పు చున్న యాకాశమువలెఁ బ్రకాశించుచున్నది. ౪౯

ఇపుడు అచటచట వ్రాలియున్నహంసలు మొలనూలుగా వికసిత ములగు కమలంబులు గలువలును ఱువ్వమాలికలుగాఁగల శ్రేష్ఠంబులగు ఱోనేళ్ల భూషణముల చేతను ఱువ్వమాలికల చేతను అలంకరింపఁబడిన యుత్తమ వనితలుంబోలె నెంతయుఁ బ్రకాశించుచున్నవి. ౫౦

ప్రాతఃకాలమునందు గోపికలు పెరుఁగుచిలుకునట్టిధ్వనియు ఆవులు దూడలకై యఱచునట్టిధ్వనియు ఱంబోతులు కామాతురంబులయి యఱచునట్టి ధ్వనియుం గోపాలు రూఁదునట్టి పిల్లంగ్రోవుల మధురస్వనంబులతోఁ గూడి నవై ప్రాతఃకాలవాయువుచే నధికమయి యంతట వ్యాపించినదై యొకటితో నొకటి కలసి వృద్ధిఁబొందుచున్నవి. ౫౧

నవైర్నదీనాం కుసుమప్రభాసై
ర్వ్యాధూయమానైర్మృదుమారుతేన,
ధౌతామలక్షౌమపటప్రకాశై
కూలాని కాశై రుపశోభితాని. ౨౯

వనప్రచణ్డా మధుపానశౌణ్డా
ప్రియాన్వితా ష్షట్చరణాగ్ర ప్రహృష్టాఃా,
వనేషు మత్తాగ ఇవానుయాత్రాం
కుర్వన్తి పద్మాసనరేణుగౌరాః. ౩౩

బలం ప్రసన్నం కుముదం ప్రభాసం
క్రౌఞ్చస్వన శ్శాలివనం విపక్వమ్,
మృదు శ్చ వాయు ర్విమలశ్చ చన్ద్రి
శ్శంసన్తి వర్ష వ్యపనీతకాలమ్. ౩౨

మీనోపసందర్శితమేఖలానాం
నదీవధూనాం గత యోఽద్య మన్దాఃా,
కాన్తోపభుక్తాలసగామినీనాం
ప్రభాతకాలే ష్వివ కామినీనామ్. ౩౪

సచక్రవాకాని సశైవలాని
కాశైర్దుకూలై రివ సంవృతాని.
సపత్రలేఖాని సరోచనాని
వధూముఖానీవ నదీముఖాని. ౩౫

ప్రఫుల్ల బాణాసనచిత్రితేషు
ప్రహృష్టషట్పాదనికూజితేషు,
గృహీతచాపోద్యతచణ్డదణ్డాః
ప్రచణ్డచారోఽద్య వనేషు కామః. ౩౬

నదీతీరములు నూతనములును తెల్లనిపూలతో నొప్పుచున్నవియు మంద మారుతమునకుఁ గదలుచున్నవియు స్వచ్ఛమయిన తెల్లనిపట్టుచీరతో సమానములునగు తెల్లుచే సంవృతంబులై తెల్లపట్టుచీరగట్టిన వనితలజఘనంబుల వలెఁ బ్రకాశించుచున్నవి. ౪౨

వనంబుల నెదురులేకదిరుగుచుఁ దేనియ ద్రావిత్రావి మత్తిలి ప్రియా సహితంబులయి సంతుష్టంబులయి కమలములయొక్కయం వేఁగిస పూల యొక్కయుఁ బరాగంబులుతగులుటచేత గౌరవర్ణంబులయిన తుమ్మెదలు గ్గాలి యందలినుగంధమునకై గాలిని వెంబడించి పోవుచున్నవి. ౪౩

నిర్మలంబగు జలంబును వికసితంబులగు తెల్లకలువలును క్రొంచపక్షులు మధురముగాఁ గూయుఁటయు వరిపైరు పండియుండుటయు మంద మారుతంబును స్వచ్ఛమయిన చంద్రబింబమును వర్షాకాలము కడచినదనియుం నిది శరత్కాలమనియుఁ దెలుపుచున్నవి. ౪౪

ఇపుడు మానములు మేఘలగాఁగలనదులు రాత్రియంతయుఁ బ్రియం లతో నుపభోగించి యలసియుండిన కామినులు ప్రాతఃకాలంబుల మెల్లగా నడుచునట్లు మెల్లగాఁ బాఱుచున్నవి. ౪౫

చక్రవాకపక్షులతోను బాచితోనుం గూడినవియుం దెల్లుతోఁ గప్పఁబడినవియునగు నదులరేవులు గోరోచనముతోఁ గూడి మకరపత్రా లంకృతంబులయి దుకూలంబుచేఁ గప్పఁబడిన వనితాముఖంబులుం బోలెఁ బ్రకాశించుచున్నవి. ౪౬

ఇపుడు వికసితంబులగు నల్లగోరంటపూలచేతను వేఁగిసపూలచేతను రమణీయములయి మదించిన తుమ్మెదల మధురఝుంకారములతో నొప్పుచున్న వనంబులందు మన్మథుఁడు ధనుస్సును భయంకరంబులగు బాణంబులును బాల్చి విరహులకు భయంకరుండై విహరించుచున్నాఁడు. ౪౭

లోకం సువృష్ట్యా పరితోషయిత్వా
నదీ స్తటాకానిచ పూరయిత్వా,
నిష్పన్నసస్యాం వసుధాం చ కృత్వా
త్యక్త్వా నభస్తోయధరాగ ప్రణష్టాః. ౫౫

ప్రసన్నసలిలా సౌమ్య! కురరీభి ర్వినాదితాః,
చక్రవాకగణాకీర్ణా విభాన్తి సలిలాశయాః. ౫౬

అసనా స్సప్తపర్ణా శ్చ కోవిదారా శ్చ పుష్పితాః,
దృశ్యన్తే బన్ధుజీవాశ్చ శ్యామాశ్చ గిరిసానుషు. ౫౭
హంససారసచక్రాహ్వాగ కురరైశ్చ సమన్వితాః,
పులినాన్యవకీర్ణాని నదీనాం పశ్య లక్ష్మణ!. ౫౮
అన్యోన్యబద్ధవైరాణాం జిగీషూణాం నృపాత్మజ!,
ఉద్యోగసమయ స్సౌమ్య! పార్థివానా ముపస్థితః. ౫౯

ఇయం సా ప్రథమా యాత్రా పార్థివానాం నృపాత్మజ!,
నచ పశ్యామి సుగ్రీవ ముద్యోగం వా తథావిధమ్. ౬౩

చత్వారో వార్షికా మాసా గతా వర్షశతోపమాః,
మమ శోకాభిభూతస్య సౌమ్య సీతా మపశ్యతః. ౬౨
చక్రవాకీవ భర్తారం పృష్ఠతోఽనుగతా వనమ్,
విషమం దణ్డకారణ్య ముద్యాన మివ యాఽఽగతా. ౬౪

ప్రియావిహీనే దుఃఖార్తే హృతరాజ్యే వివాసితే,
కృపాం న కురుతే రాజా సుగ్రీవో మయి లక్ష్మణ. ౬౬

మేఘములు జనులు సంతోషించునట్లు చక్కఁగా వర్షముగురిసి నదు
లను దటాకములను నిండించి భూమియందుఁ బైరులను బండించి యాకాశ
మును వదలిపోయినవి. ౫౮

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! సరస్సులు నిర్మలంబగుజలముగలిగి మధుర
ముగా ధ్వనించు కొంచపక్షులతోను జక్రవాకసమూహంబులతోను గూడి
నవై ప్రకాశించుచున్నవి. ౫౯

పర్వతసానువులందు వేఁగిసచెట్లును వీడాకులరఁటులును కాంచనము
లును మంకెనలును బ్రేంకణములును జక్కఁగాఁ బుష్పించియున్నవి. ౬౦

లక్ష్మణుఁడా! నదుల యిసుకదిన్నెలందు హంసలును సారసంబులును
జక్రవాకంబులును గొంచంబులును విహరించుచున్నవి చూడుము. ౬౧

సౌమ్యుఁడవు రాజపుత్రుఁడవగులక్ష్మణుఁడా! ఒండొరులపై పైరంబు
వహించి యొకరినొకరి జయింపఁదలంచియుండు రాజులు యుద్ధప్రయత్నము
సేయు సమయమువచ్చినది. ౬౨

రాచకొమరుఁడా! రాజులు యుద్ధమునకై మొదటిప్రయాణము
సేయుసమయమిది. సుగ్రీవుఁడును అగపడలేదు. అట్టిప్రయత్నముగాని
చేసినట్లు కానరాదు. ౬౩

సౌమ్యుఁడా! సీతంజూడక పరితపించుచుఁ బరమదుఃఖితుండనగునాకు
నూఱేండ్లు గడచినట్లు వార్షికమాసములు నాలుగును ఎట్లోగడచినవి. ౬౪

ఆ సీత ఱెండుచక్రవాకము మగచక్రవాకమును విడువక వేఁబడించు
నట్లు పెనిమిటివెంట నడవికివచ్చినది. అందును ఉద్యానవనంబునకుఁ బోవు
విధంబున ఎంతమాత్రము దుఃఖములేక సంతోషముతో బహుకష్టమయిన
యీదండకారణ్యమునకు వచ్చినది. ౬౫

లక్ష్మణుఁడా! రాజ్యభ్రష్టుఁడనై యింటనుండి తఱుమఁగొట్టఁబడి
ప్రియంరాలంబాసి పరమదుఃఖితుఁడనై యున్న నాయందు రాజయినసుగ్రీ
వునకు దయరాకున్నది. ౬౬

అనాథో హ్యహతరాజ్యోఽయం రావణేన చ ధర్షితః,
దీనో దూరగృహగ కామీ మాం చైవ శరణంగతః. ౬౭
ఇత్యేతైగ కారణై స్సామ్య! సుగ్రీవస్య దురాత్మనః,
అహం వానరరాజస్య పరిభూతగ పర న్తప!. ౬౮

స కాలం పరిసంఖ్యాయ సీతాయాః పరిమార్గణే,
కృతార్థ స్సమయం కృత్వా దుర్మతి ర్నావబుధ్యతే. ౬౯

త్వం ప్రవిశ్య చ కిష్కింధాం బ్రూహి వానరపుఙ్గవమ్,
మూర్ఖం గ్రామ్యసుఖే సక్తం సుగ్రీవం వచనా న్మమ. ౭౦

అర్థినా ముపపన్నానాం పూర్వం చాప్యుపకారిణామ్,
ఆశాం సంశ్రిత్య యో హన్తి స లోకే పురుషాధమః. ౭౧

శుభం వా యది వా పాపం యో హి వాక్య ముదీరితమ్,
సత్యేన ప్రతిగృహ్ణాతి స వీరః పురుషో త్తమః. ౭౨
కృతార్థా హ్యకృతార్థానాం మిత్రాణాం న భవన్తి యే,
తా న్మృతా నపి క్రవ్యాదాః కృతఘ్నా నోపభుఞ్జతే. ౭౩

నూనం కాఞ్చనపృష్ఠస్య వికృష్టస్య మయా రణే,
ద్రష్టు మిచ్ఛతి చాపస్య రూపం విద్యుద్గణోపమమ్. ౭౪

సౌమ్యుఁడవు శత్రువులఁ దపింపఁ చేయంవాఁడవగు లక్ష్మణుఁడా! ఈ రాముఁడు దిక్కులేనివాఁడు రాజ్యభ్రష్టుఁడు, దూరంబుననుండి యిల్లువిడిచి వచ్చినవాఁడు, కాముకుఁడు, రావణుఁడు భార్యనపహరింపఁగా దీనుఁడై నన్ను శరణుచొచ్చియుంన్నాఁడు అను నభిప్రాయంబున నలక్ష్యబుద్ధిచేత దురాత్ముండగు వానరరాజు సుగ్రీవుఁడు నన్ను ఆదరింపక యవమానించు చున్నాఁడు.

సుగ్రీవుఁడు శరత్కాలము రాఁగానే సీతను వెదక నారంభింపవలెనని సంకేతించుకొని యట్లు ప్రతిజ్ఞ గావించి దురాత్ముండుగావున "నాకార్యమయ్యె నిఁక నేమి?" యని యంపేక్షించుచున్నాఁడు. 17

నీవు కిష్కింధకుఁబోయి మూర్ఖుఁడును గ్రామ్యంబగు మన్మథసుఖంబునం దగిలియంన్నవాఁడునగు వానరరాజును సుగ్రీవుంజూచి నేను జెప్పినట్లుగా నిట్లనిచెప్పుము. 20

ఎవ్వఁడు తనకు మున్ను ఉపకారముచేసినవారలును యోగ్యులునగు కార్యార్థులకు "కార్యంబు గావించెద" నని ప్రతిజ్ఞచేసి యాశగలిగించి వెనుక దప్పుచున్నాఁడో అతఁడు లోకంబునకంతయుఁ బురుషాధముఁడు. 21

ఎవ్వఁడు మంచిగాని చెడుగాని తానుచెప్పినమాటను దప్పక సత్యముగాఁ గావించునో, అట్టివీరుఁడు పురుషోత్తముఁ డనఁబడును. 22

ఎవరు తామున్నేహితులవలన నుపకారమునొంది తమకార్యమును గావించుకొని యాస్నేహితులు కృతార్థులుగాక దుఃఖితులయియుండునపుడు వారలకుఁ బ్రత్యుపకారము గావింపరో అట్టికృతఘ్నులగు వారలు బ్రతికి యుండునపుడు వారల నెవ్వరును సత్పురుషులు చూడనైనను జూడరుసరే గదా వారు మృతిఁబొందినపినుకఁగూడ వారికళేబరములను మాంసమునిను జంతువులును భక్షింపవు. అని సుగ్రీవునితోఁ జెప్పుము. 23

ఆసుగ్రీవుఁడు యుద్ధంబున నేను బంగారముతో నలంకరింపఁబడిన వెనుకటిభాగముగల మహాధనస్సు నాకర్షింప మెఱుపులసమూహమువలె మెఱి యుంచున్నదానియొక్క భయంకరమయినయాకారమునుజూడఁగోరుచున్నాఁడు కాఁబోలు. ఇది నిశ్చయము. 24

ఘోరం జ్యాతలనిర్ఘోషం క్రుద్ధస్య మమ సంయుగే,
నిర్ఘోష మివ వజ్రస్య పున స్సంశ్రోతు మిచ్ఛతి. ౨౫

కామ మేవం గతే పస్య పరిజ్ఞాతే పరాక్రమే,
త్వత్సహాయస్య మే వీర! న చిన్తా స్యా న్నృపాత్మజ!. ౨౬

యదర్థ మయ మారమ్భః కృతః పరపురఞ్జయ!,
సమయం నాభిజానాతి కృతార్థః ప్లవగేశ్వరః. ౨౭

వర్షాసమయకాలం తు ప్రతిజ్ఞాయ హరీశ్వరః,
వ్యతీతాం శ్చతురో మాసా న్విహర న్నావబుధ్యతే. ౨౮

సామాత్యపరిషత్క్రీడ న్నానమేవోపసేవతే,
శోకదీనేషు నాస్తాసు సుగ్రీవః కురుతే దయామ్. ౨౯

ఉచ్యతాం గచ్ఛ సుగ్రీవ స్త్వయా వత్స! మహాబల!,
మమ రోషస్య యద్రూపం బ్రూయా శ్చైన మిదంవచః. ౩౦
న చ సంకుచితః పన్థా యేన వాలీ హతో గతః,
సమయే తిష్ఠ సుగ్రీవ! మా వాలిపథ మన్వగాః. ౩౧

ఏక ఏవ రణే వాలీ శరేణ నిహతో మయా,
త్వాం తు సత్యా దతిక్రాన్తం హనిష్యామి సబాన్ధవమ్. ౩౨

తదేవం విహితే కార్యే య ద్ధితం పురుషర్షభ!,

ఆసుగ్రీవుఁడు యుద్ధంబున నేనుగోపింపఁగా వజ్రాయుధధ్వనివలె భయంకరమయిన నాజ్యాతలధ్వనిని మఱియొకమాఱు వినఁగోరుచున్నాఁడు కాఁబోలు. ౨౫

వీరుఁడవగు రాచగొమరుఁడా! సాలవృక్షముల భేదించుటవలనను వాలి వధమువలనను నాపరాక్రమము చక్కఁగాఁ దెలిసియుండియుం నీవు సహాయుఁడవుగా నుండుటనెఱింగియుం ఈసుగ్రీవునకు ఇట్లుకాలము మించినను మనస్సులోఁ జింతగలుగకున్నదే! ౨౬

శత్రుపట్టణంబుల జయించునట్టి లక్ష్మణుఁడా! సఖ్యంబును వాలివధంబును దేనికొఱకుఁ జేయఁబడినవో ఇప్పుడు సుగ్రీవుఁడు తనకార్యమయిన పిమ్మట దాని మఱచియున్నాఁడు. ౨౭

వానరరాజుసుగ్రీవుఁడు వర్షాకాలము కడచినంతనె వచ్చెదనని ప్రతిజ్ఞగావించి స్త్రీలోలుఁడై విహరించుచు నాలుగు మాసంబులు నతిక్రమించినను దెలియకున్నాఁడు. ౨౮

సుగ్రీవుఁడు మంత్రులచేతను బంధువులచేతను బరివృతుఁడై ఎల్లప్పుడును మద్యపాన లోలుఁడై యున్నాఁడుగాని దుఃఖితులమయి దీనులమయి యున్న మనయందు దయయుంచకున్నాఁడు. ౨౯

మహాబలుఁడా! నీవుపోయి సుగ్రీవునకు నాకోపముయొక్క విధమును దెలియఁజెప్పి యీమాటనుగూడ నతనికిఁ జెప్పుము. ౩౦

సుగ్రీవుఁడా! వాలి హతుఁడై యేమార్గమునం బోయినాఁడో అది యిప్పుడు నశించిపోలేదు.అది నీకును ఉన్నది. కాబట్టి ప్రతిజ్ఞను నెఱవేర్పుము. వాలియట్లు వధమునొందకుము. ౩౧

మున్ను యుద్ధంబున బాణముచే వాలి నొక్కనిమాత్రము వధించితినాను. చేసిన ప్రతిజ్ఞను దప్పిన నిన్నో బంధువులతోఁగూడ వధించిపుచ్చెదను. అని సుగ్రీవునితోఁ జెప్పుము. ౩౨

పురుషోత్తముఁడవగు లక్ష్మణుఁడా! కార్యముయొక్కస్థితి యిట్లు

తత్తదూహ్యతాం నగశ్రేష్ఠ! త్వర కాలవ్యతిక్రమః. ౮౩
కురుష్వ సత్యం మయి వానరేశ్వర!
ప్రతిశ్రుతం ధర్మ మవేక్ష్య శాశ్వతమ్,
మా వాలినం ప్రేత్య గతో యమక్షయం
త్వ మద్య పశ్యే ర్మమ చోదితై శ్శరైః. ౮౪

స పూర్వజం తీవ్రవివృద్ధకోపం
లాలప్యమానం ప్రసమీక్ష్య దీనమ్,
చకార తీవ్రాం మతి ముగ్రతేజా
హరీశ్వరే మానవవంశనాథః. ౮౫

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే త్రింశస్సర్గః.

ఏకత్రింశస్సర్గః

స కామినం దీన మదీనసత్త్వం
శోకాభిపన్నం సముదీర్ణకోపమ్,
నరేంద్రసూను ర్నరదేవపుత్త్రం
రామానుజః పూర్వజ మిత్యువాచ. ౧
న వానరాః స్థాస్యతి సాధువృత్తే
న మంస్యతే కర్మఫలానుషఙ్గాన్,
న భోజ్యతే వానరరాజ్యలక్ష్మీం
తథాహి నాభిక్రమతేఽస్య బుద్ధిః. ౨

మతిక్షయా ద్గ్రామ్యసుఖేషు సక్త

న్నది. కావున ఇప్పుడు ఏయేమాట చెప్పఁదగునో ఆయామాటలం జెప్పుము. కాల మతిక్రమించుచున్నది శీఘ్రముగాఁ బొమ్ము. ౮౩

వానరరాజవగు సుగ్రీవుఁడా! నీవు నాకుఁ గావించెదనని ప్రతిజ్ఞ చేసిన కార్యమును శాశ్వతంబగు ధర్మము నవలంబించి సత్యముగా నెఱవేర్పుము. అట్లు చేయవేని కుపితుండనగు నాబాణంబుల హతుండవై యమలోకంబునొంది యచట వాలిం జూడఁగలవు అని సుగ్రీవునితోఁ జెప్పుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౮౪

అట్లు అన్నయగు రాముండు పరమకుపితుండును పరమదుఃఖితుండునై విలపించుచుండుటనుజూచి భయంకరపరాక్రముఁడగు మనుష్యనాథుఁడైన లక్ష్మణుఁడు వానరరాజయిన సుగ్రీవుని విషయమయి మహాక్రోధంబు వహించెను. ౮౫

ఇది ముప్పదవసర్గము.

ముప్పదియొకటవసర్గము

దశరథమహారాజపుత్రుఁడును రామునితమ్ముఁడునగులక్ష్మణుండు, కామబాధితుం డగుటవలన దీనుఁడై దుఃఖితుఁడై సుగ్రీవుఁడు ప్రతినదప్పుటకుఁ బరమకుపితుండైయున్న మహాబలుండును మహారాజకుమారుండునగు అన్నను రాముంజూచి యిట్లనిపలికెను. ౧

సుగ్రీవుఁడు తనకుపకారముచేసినవారికిఁ బ్రత్యుపకారము గావించెద నని చేసిన ప్రతిజ్ఞను దప్పక నెరవేర్పవలెనను సదాచారమున నిలువఁడు. రామునితో సఖ్యము సేయుంటవలననెకదా దనకు వానరరాజ్యంబును భార్యా సమాగమంబును సమకూఁడెను తలం పతనికిఁ గలుగదు. మనకార్యము విషయమయి యతఁ డనుకూలించిరాఁడు. కావున వానరరాజ్యలక్ష్మి అతనికిఁ దక్కదు. ౨

పరాక్రమశాలివగు రాముఁడా! దుర్బుద్ధిచేత సుగ్రీవుఁడు గ్రామ్య

స్తవప్రసాదా ప్రతికారబుద్ధిః,
హతోఽగ్రజం పశ్యతు వీర! తస్య
న రాజ్య మేవం విగుణస్య దేయమ్. 3
న ధారయే కోప ముదీర్ణ వేగం
నిహన్మి సుగ్రీవ మసత్య మద్య,
హరిప్రవీరై స్సహ వాలిపుత్రో
నరేంద్ర పత్న్యా విచయం కరోతు. ౪
త మాత్తబాణాసన ముత్పతన్తం
నివేదితార్థం రణచణ్డకోపమ్,
ఉవాచ రామః పరవీరహన్తా
స్వవేక్షితం సానునయం చ వాక్యమ్. ౫

న హి వై త్వద్విధో లోకే పాప మేవం సమాచరేత్,
పాప మార్యేణ యో హన్తి స వీరః పురుషోత్తమః. ౬

నేద మద్య త్వయా గ్రాహ్యం సాధువృత్తేన లక్ష్మణ!,
తాం ప్రీతి మనువర్తస్వ పూర్వవృత్తం చ సజ్జనమ్. ౭

సామోపహితయా వాచా రూక్షాణి పరివర్జయన్,
వక్తు మర్హసి సుగ్రీవం వ్యతీతం కాలపర్యయే. ౮

సోఽగ్రజేనానుశిష్టార్థో యథావ త్పురుషర్షభః,
ప్రవివేశ పురీం వీరో లక్ష్మణః పరవీరహా. ౯

సుఖంబులందగిలి నీవుచేసిన యుపకారంబునకుఁ బ్రత్యుపకారంబు సేయఁ దలంపకున్నాఁడు. కావున ఇపుడు నాచేత హతుఁడై యున్నను వానిని జూచుఁ గాక. ఇట్టి దుర్గుణునకు రాజ్యం బివ్వరాదు. 3

ఇప్పుడుగలిగిన మహాక్రోధమును అణఁచఁజాలను. కావున సత్యంబు దప్పిన యాసుగ్రీవు నిపుడు వధించెదను. వాలికుమారుండగు నంగదుఁడు వానరవీరులతోఁగూడ సీతాదేవిని వెదకునుగాక. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. 4

శత్రువీరులవధించువాఁడేకాని యాశ్రితులను వధింపనట్టి రాముఁడు అట్లు యుద్ధంబున భయంకరంబగు కోపముగలవాఁడును ఇవ్విధంబునఁ దాను జేయఁబోవు సంగతిం జెప్పి ధనుర్ధరుఁడై పోవుచున్నవాఁడునగు లక్ష్మణుంజూచి మంచియాలోచనముతోఁ గూడినదియుం సావసమన్వితంబునగు నీమాటం జెప్పెను. 5

లోకంబున నీయట్టివాఁ డెవ్వఁడేని యిట్టిమిత్రవధరూపమయిన పాపమును జేయునా? ఎవ్వఁడు తనకుఁ గ్రోధవశంబునఁ బ్రాపముసేయఁ దలంపు కల్గినపుడు దాని వివేకంబుచేఁ బరిహరించుచున్నాఁడో అట్టివీరుఁడు పురుషులలోనెల్ల నుత్తముఁ డనఁబడును. 6

లక్ష్మణుఁడా! ఇప్పుడు సదాచారసంపన్నుఁడవగునీవు ఇట్టిపాపమును జేయరాదు. పూర్వము మనము సుగ్రీవునితోఁ జేసికొన్నసఖ్యము ననుసరించి మునుపు నీ వతనియందుంచియున్న ప్రీతినే యుంచుము. 7

సుగ్రీవుఁడు క్రమముగాఁ గాలమునకు రాలేదేగాని మఱేమియు నంతగా నపరాధము చేసినవాఁడు కాఁడు. కావున నతనియొద్దఁ బరుషవచనంబులాడక మంచితనముగా మాటలాడుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 8

వీరుండును శత్రువీరుల వధించువాఁడును బురుషశ్రేష్ఠుఁడునగు లక్ష్మణుండు అన్న ధర్మమునననుసరించి చెప్పిన యభిప్రాయమును విని కిష్కింధాపురంబునకుఁ బోయెను. 9

తత శ్శుభమతిః ప్రాజ్ఞో భ్రాతుః ప్రియహితే రతః,
లక్ష్మణః ప్రతిసంరబ్ధో జగామ భవనం కపేః. ౧౦

శక్రబాణాసనప్రఖ్యం ధనుః కాలాన్తకోపమమ్,
ప్రగృహ్య గిరిశృఙ్గాభం మన్దర స్యానుమా నివ. ౧౧

యథోక్తకారీ వచన ముత్తరం చైవ సోత్తరమ్,
బృహస్పతిసమో బుద్ధ్యా మత్వా రామానుజస్తథా. ౧౨

కామక్రోధసముత్థేన భ్రాతుః కోపాగ్నినా వృతః,
ప్రభఞ్జన ఇ వాప్రీతః ప్రయయౌ లక్ష్మణస్తదా. ౧౩

సాలతాలాశ్వకర్ణాం శ్చ తరసా పాతయ న్బహూన్,
పర్యస్య న్గిరికూటాని ద్రుమా నన్యాం శ్చ వేగతః. ౧౪

శిలా శ్చ శకలీకుర్వ న్పదాభ్యాం గజ ఇవాశుగః,
దూర మేకపదం త్యక్త్వా యయౌ కార్యవశాద్ధ్రితమ్. ౧౫

తా మపశ్య దబలాకీర్ణాం హరిరాజమహాపురీమ్.
దుర్గా మిక్ష్వాకుశార్దూలః కిష్కింధాం గిరిసంకటే. ౧౬

రోషా త్ప్రస్ఫురమాణోష్ఠ స్సుగ్రీవం ప్రతి లక్ష్మణః,
దదర్శ వానరా న్భీమా న్కిష్కింధాయా బహిశ్చరాన్. ౧౭

తం దృష్ట్వా వానరా స్సర్వే లక్ష్మణం పురుషర్షభమ్,
శైలశృఙ్గాణి శతశః ప్రవృద్ధాం శ్చ మహీరుహాన్. ౧౮

జగృహుః కుఞ్జర ప్రఖ్యా వానరాః పర్వతా న్తరే,

అంత ధర్మిష్ఠమయిన బుద్ధిగలవాఁడును బండితుఁడును అన్నకు సంతోషంబును మేలును గలిగించుకార్యంబులనే కాంచువాఁడునగు లక్ష్మణుఁడు కోపవేగంబు నడంచుకొని సుగ్రీవునింటికిఁ బోయెను. ౧౦

ప్రలయకాలమునందలి యమునితో సమానుండగు నాలక్ష్మణుఁడు ఇంద్రధనుస్సుతో సమానంబగు పర్వతశిఖరంబుతటి గొప్పధనుస్సుధరించి మందరపర్వతంబువలె నొప్పెను. ౧౧

అట్లు బుద్ధియందు బృహస్పతితో సమానుండును రామునిఁ డాజ్ఞాపించిన విధంబునఁ గొంచెమేని యతిక్రమింపక కాంచువాఁడునగు రామునితమ్ముఁడు లక్ష్మణుఁడు తాను సుగ్రీవునితోఁ జెప్పవలసినమాటను సుగ్రీవుఁ డందుకు బదులుచెప్పుమాటను తా నందుకుఁ జెప్పవలసిన ప్రత్యుత్తరమును ఆలోచించుకొని పోయెను. ౧౨

అప్పుడు లక్ష్మణుండు కామక్రోధవశంగతుఁడగు రాముని కోపంబును నగ్నితోఁ గూడినవాఁడై పరమవేగంబునం బోయెను. ౧౩

ఆలక్ష్మణుండు క్రోవకడ్డమువచ్చిన మద్దిచెట్లను, తాటిచెట్లను, ఇను మద్దిచెట్లను, పెక్కులను బాహుబలంబునం బడఁద్రోయుచు నూరువేగంబునకుఁ బర్వతశిఖరంబులును ఇతరవృక్షంబులును ఎగిరిదూరంబునంబడ అడుగులుంచు వేగంబున శిలలు చూర్ణంబులుగాఁ జేయుచు శీఘ్రంబుగాఁ బోయెను. ౧౪,౧౫

ఇక్ష్వాకువంశమునం బుట్టినవారలలో నుత్తముఁడగు లక్ష్మణుఁడు పర్వతంబులనడుమ వానరసైన్యములచే వ్యాప్తమయి ఎట్టివారికిని బ్రవేశింప నశక్యమయిన వానరరాజయిన సుగ్రీవునిరాజధానియగు కిష్కింధంజూచెను.

లక్ష్మణుఁడు సుగ్రీవులమీఁది కోపవేగంబునం బెదవి యదరఁ గిష్కింధకు వెలుపల సంచరించుచున్న భయంకరాకారులగు వానరులఁ జూచెను. ౧౭

ఏనుఁగు లంఘటి యాకారము గలయా వానరులు పర్వతంబులనడుమఁ బురుషశ్రేష్ఠుండగు లక్ష్మణుండు కిష్కింధకు వచ్చుటంజూచి ఎవ్వఁడోశత్రువు వచ్చినాఁడని పెక్కు పర్వతశిఖరంబులను బెద్దవృక్షంబులను గ్రహించిరి. ౧౮

తా న్గృహీతప్రహరణా న్హరీ న్దృష్ట్వా తు లక్ష్మణః. ౧౯
బభూవ ద్విగుణం క్రుద్ధో బహ్వ్యగ్ని ఇ వానలః,
తం తే భయపరీతాఙ్గా క్రుద్ధం దృష్ట్వా ప్లవఙ్గమాః. ౨౦
కాలమృత్యుయుగాన్తాభం శతశో విద్రుతా దిశః,

తత స్సుగ్రీవభవనం ప్రవిశ్య హరిపుఙ్గవాః. ౨౧
క్రోధ మాగమనం చైవ లక్ష్మణస్య న్యవేదయన్,
తారయా సహితగ కామి స క్తగ కపివృషో రవాః. ౨౨
న తేషాం కపివీరాణాం శుశ్రావ వచనం తదా,

తత స్సచివసందిష్టా హరయో రోమహర్షణాః. ౨౩
గిరికుఞ్జరమేఘాభా నగర్యా నిర్యయు స్తదా,

నఖదంష్ట్రాయుధా ఘోరా స్సర్వే వికృతదర్శనాః. ౨౪
సర్వే ఞార్దూలదర్పా శ్చ సర్వేచ వికృతాననాః,

దశనాగబలాగి కేచి త్తేచి ద్దశగుణో త్తరాః. ౨౫
కేచి న్నాగసహస్రస్య బభూవు స్తుల్యవిక్రమాః,

కృత్స్నం హి కపిభి ర్వ్యాప్తం ద్రుమహస్తై ర్మహాబలైః.
అపశ్య ల్లక్ష్మణ క్రుద్ధ కపిక్ఞ్జాం తాం దురాసదామ్,

తత స్తే హరయ స్సర్వే ప్రాకారపరిఘూ న్తరాత్. ౨౭
నిష్క్ర మ్యాదగ్రసత్త్వాస్తు తస్థు రావిష్కృతం తదా,

లక్ష్మణుఁడు ఆవానరులు ఆకుంధములు ధరించుటనుజూచి నిరుమడి కోపంబునొంది అధికముగాఁ గట్టెలుగల యగ్నివలె జ్వలించెను. ౯౯

ఆవానరులు, అట్లు కుపితుఁడై ప్రలయకాలమునంవలి మృత్యువువలె భయంకరంబుగా జ్వలించుచున్నలక్ష్మణుంజూచి భయంబున గడగడవడంకుచు గుంపులు గుంపులుగా దిక్కులకుఁ బోయిరి. ౧౦

అంత నవ్వానరోత్తములు సుగ్రీవ గృహాంబునకుఁబోయి లక్ష్మణుండు కుపితుండగుటయుఁ గిష్కింధకు వచ్చుటయుం సుగ్రీవునకుఁ జెప్పిరి. ౧౧

అపుడు సుగ్రీవుఁడు మన్మథమోహితుఁడై రహస్యంబునఁ దారాసహితుఁడై క్రీడించుచున్నవాఁ డగుటంజేసి యవ్వానరవీరులు చెప్పినమాటను వినఁడయ్యె. ౧౨

అంత నప్పుడు మాత్రులు యథార్థము: దెలిసికొనిరండని యాజ్ఞాపింప చూపరులకు భయముగలిగించువారలు, బర్వతాకారులును ఏనుఁగులంతటి వారలును మేఘసమూహములనగు వానరులు పట్టణమునుండి వెడలిరి. ౧౩

అవ్వానరులు అందఱును నఖములు దంతములు ఆయుధముగాఁగలవారలు. అందఱును భయంకరాకారులు. అందఱును భయంకరములయిన కన్నులుగలవారలు. అందఱును బెబ్బపులులువలె బలదర్పితులు. అందఱును భయంకరమయిన ముఖముగలవారలు. ౧౪

అవ్వానరులు కొందఱు పనియేరుఁగుల బలముగలవారలును, గొందఱు నూఱేరుఁగుల బలముగలవారలును, గొందఱు వేయేరుఁగుల బలముగలవారలునుగా నుండిరి. ౧౫

క్రుద్ధుండగు లక్ష్మణుఁడు అంతటను మహాబలశాలులును వృక్షహస్తులనగు వానరవీరులచే వ్యాప్తమయి యెట్టివారికిని సమీపింప నలవిగాని కిష్కింధానగరమున్ జూచెను. ౧౬

అంత మహాబలశాలులగు మంత్రిసందిష్టులయిన యావానరులందఱు ప్రాకారద్వారంబునకు వేసియుంన్న యిరుపగుడియక్రిందుగా వెడలివచ్చి లక్ష్మణునిదృష్టిపథంబున నిలిచిరి. ౧౭

సుగ్రీవస్య ప్రమాదంచ పూర్వజం చార్థ మాత్మవాన్. తిర
బుధ్వా కోపవశం వీరగ పున రేవ జగామ సః,

స దీర్ఘోష్ణమహోచ్ఛ్వాస గ కోపసంర క్తలోచనః. ఖిన్
బభూవ నరశార్దూల స్సధూమ ఇవ పావకః,

బాణశల్యస్ఫురజ్జిహ్వ స్సాయకాసనభోగవాన్. 30
స్వతేజోవిషసంఘాతః పఞ్చాస్య ఇవ పన్నగః,

తం దీప్త మివ కాలాగ్నిం నాగేన్ద్ర మివ కోపితమ్. 31
సమాసాద్యాఙ్గద స్త్రాసా ద్విషాద మగమ ద్భృశమ్,

సోఽఙ్గదం రోషతామ్రాక్ష స్సందిదేశ మహాయశాః. 3ఎ

సుగ్రీవ కథ్యతాం వత్స! మ మాగమన మిత్యుత,
ఏష రామానుజః ప్రాప్త స్వత్సకాశ మరిన్దమః. 33
భ్రాతృవ్యసనసంతప్తో ద్వారి తిష్ఠతి లక్ష్మణః,

తస్య వాక్యే యది రుచిః క్రియతాం సాధువానర. 3౪

ఇత్యుక్త్వా శీఘ్ర మాగచ్ఛ వత్స! వాక్య మరిన్దమ!,

లక్ష్మణస్య వచః శ్రుత్వా శోకావిష్టోఽఙ్గదోఽబ్రవీత్. 3౫
పితు స్సమీప మాగమ్య సౌమిత్రి రయ మాగతః,

బుద్ధివంతుఁడును బరాక్రమశాలియగు నాలక్ష్మణుండు సుగ్రీవుఁ డుపేక్షించుటయం అన్నయగురామునండు దుఃఖితుండగుటయంఁ దలఁచి మరలఁ గోపంబునొందెను.

పురుషశ్రేష్ఠుఁడగు నాలక్ష్మణుఁడు కోపంబున దీర్ఘంబులగు వేఁడి నిట్టూర్పులు నిగుడించుచుఁ గన్నుల మిక్కిలియం నెఱ్ఱిదనంబుగదురఁబొగతోఁ గూడిన నిప్పువలె నొప్పెను.

ఆలక్ష్మణుఁడు బాణంబులకు వేసియున్న యుక్కుమేకులె చలించు చున్న నాలుకలుగాను ధనుస్సె పడగగాను దనతేజస్సె విషముగాను గలవాఁడై యయిదుతలలుగల సర్పమువలె భయంకరుండయ్యెను.

అంగదుఁడు ప్రలయకాలాగ్నివలె జ్వలించుచున్నవాఁడును కుపితుం డగు సర్పరాజయిన యాదిశేషునివలె నున్నవాఁడునగు నాలక్ష్మణుని సమీప మునకుఁబోయి భయమునంజేసి మిక్కిలియం దుఃఖితుండయ్యె.

మహాకీర్తిశాలియగు నాలక్ష్మణుఁడు కోపంబునం గన్నుల నెఱ్ఱిదనంబు దోఁప అంగదునితో సుగ్రీవునికిఁగా నిట్లని సమాచారము చెప్పెను.

చిన్నవాఁడా! నారాకనుగుఱించి సుగ్రీవునకుఁ దెలియఁజేయుము.

శత్రువుల నడంగఁ ద్రొక్కినట్టి రామునికమ్ముఁడు లక్ష్మణుండు అన్న యొక్కదుఃఖముచే సంతప్తుఁడై నీసమీపమునకువచ్చి యిపుడు వాకిట నున్నాఁడు.

సుగ్రీవుఁడా! ఆలక్ష్మణునిమాట వినుటకు నీకిష్టముకలదేని యందు కను రూపముగాఁ బ్రవర్తింపుము. అని సుగ్రీవునితోఁ జెప్పుము.

శత్రువుల నడంగఁద్రొక్కినట్టి యంగదుఁడా! అని యిట్లు సుగ్రీవు నితోఁజెప్పి పిమ్మటనరమ్ము.

అంగదుఁడు లక్ష్మణునివాక్యంబు విని దుఃఖితుఁడై పినతండ్రియగు సుగ్రీవునియొద్దకుఁబోయి! "ఇదిగో లక్ష్మణుఁడు వచ్చియుంన్నాఁ" డని చెప్పెను.

అథాఙ్గదస్యా వచో నిశమ్యా
సంభ్రాన్తభావః పరిదీనవక్త్రః. 3౬
నిపత్యా తూర్ణం నృపతే స్తరస్వీ
తతః కుమార శ్చరణౌ ఏవన్దే,
సంగృహ్యా పాదౌ పితు రగ్ర్యతేజా
జగ్రాహా మాతుః పున రేవ పాదా. 3౭
పాదౌ రుమాయాశ్చ నిపీడయిత్వా
నివేదయామాస తత స్తమర్థమ్,
స నిద్రామదసంవీతో వానరో న విబుద్ధవాన్. 3౮
బభూవ మదమత్త శ్చ మదనేన చ మోహితః,
తతః కిలకిలాం చక్రు ర్లక్ష్మణం ప్రేక్ష్య వానరాః. 3౯
ప్రసాదయన్త స్తం క్రుద్ధం భయమోహితచేతసః,
తే మహౌఘనిభం దృష్ట్వా వజ్రాశనిసమస్వనమ్. ౪౦
సింహనాదం సమం చక్రు ర్లక్ష్మణస్య సమీపతః,

తేన శబ్దేన మహతా ప్రత్యబుధ్యత వానరః. ౪౧
మదవిహ్వలతామ్రాక్షో వ్యాకుల స్రగ్విభూషణః,

అథాఙ్గదవచః శ్రుత్వా తేనైవ చ సమాగతౌ. ౪౨
మన్త్రిణౌ వానరేన్ద్రస్య సమ్మతౌ దారదర్శినౌ,
సుషేణ శ్చైవ ప్రభావ శ్చ మన్త్రిణా వర్థధర్మ్మయోః. ౪౩
వక్తు ముచ్చావచం ప్రాప్తం లక్ష్మణం తౌ శశంసతుః,

ప్రసాదయిత్వా సుగ్రీవం వచనై స్సామనిశ్చితైః. ౪౪
ఆసీనం పర్యుపాసీనౌ యథా శక్రం మరుత్పతిమ్,

అంతఁ గుమారుండగు నంగదుండు లక్ష్మణుని మాట విని మనస్సు
తొట్రుపాటునొంద దుఃఖంబున ముఖంబు వెలవెలంబోవ శీఘ్రంబునంబోయి
రాజయిన సుగ్రీవుని చరణంబులకు నమస్కరించెను. 30

అధికమయిన పరాక్రమము గల యంగదుఁడు తండ్రిపాదంబులకు
మ్రొక్కి అంతఁ దల్లియగు తారపాదంబులకు నమస్కరించి పినతల్లియగు
రుమకుఁగూడ నభివందనంబు గావించియటుపిమ్మట లక్ష్మణుండు చెప్పి పంపిన
సమాచారమును జెప్పెను. 31

ఆసుగ్రీవుఁ డప్పుడు సిదురయం మద్యపానంబునం గల్గినకైపుచు మన్మథ
మోహంబును బొందియుండుటవలన మేలుకొనఁడయ్యె. 32

అంత వానరులు లక్ష్మణునిఁ జూచి మిక్కిలి భయమునొంది కుపితుం
డగు లక్ష్మణునిఁ బ్రసన్నుంజేయుటకై కిలకిలయని యఱచిరి. 33

మహాప్రవాహము వచ్చినట్లు వచ్చిన లక్ష్మణుంజూచి యావానరులు
అందఱు నొకటిగా వజ్రాయుధమువలెను బిడుగువలెను మహాధ్వనిగల్గినట్లు
సింహానాదము గావించిరి. 34

అమ్మహాధ్వనికి సుగ్రీవుఁడు కైపుచే సులభముగాఁ దెఱచుట కశక్య
ములయి యెట్టినివైన కన్నులతోను గ్రందుమూఁడైన పుష్పసరంబులతోను
ఆభరణంబులతోను గూడినవాఁడై నిసురమేలుకొనెను. 35

అంత చక్కనియాలోచనశక్తిగలవారలును సుగ్రీవునకు ఇష్టులును
అంతఃపురమందలోనికిఁ బ్రవేశింపఁదగినవారలునగు ప్లక్షుండు ప్రభావుండునను
మంత్రులిర్వురు అంగదునివచనంబు విని యతనితోఁగూడ నంతిపురంబునకుఁ
బోయి లక్ష్మణుఁడు అర్థధర్మంబుల విషయమయి చాల మాటలాడుటకై వచ్చి
యున్నాఁడని సుగ్రీవునికిఁ జెప్పిరి. 36,37

ఆప్లవప్రభావులు దేవనాథుండగునింద్రునివలె సింహాసనాసీనుఁడై
వెలుంగుచున్న సుగ్రీవుని సామవచనంబులచేఁ బ్రసన్నుంగావించి యతని

సత్యసన్ధౌ మహాభాగౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౪౫
వయస్యభావం సంప్రాప్తౌ రాజ్యార్హౌ రాజ్యదాయినౌ,

తయో రేకో ధనుష్పాణి ర్ద్వారి తిష్ఠతి లక్ష్మణః. ౪౬
యస్య భీతాః ప్రవేపన్తో నాదా న్ముఞ్చన్తి వానరాః,

స ఏష రాఘవభ్రాతా లక్ష్మణో వాక్యసారథిః. ౪౭
వ్యవసాయరథః ప్రాప్త స్తస్య రామస్య శాసనాత్,

అయం చ దయితో రాజం స్తారాయా స్తనయోఽఙ్గదః. ౪౮
లక్ష్మణేన సకాశం తే ప్రేషిత స్త్వరయాఽనఘ!,
సోఽయం రోషపరీతాఙ్గో ద్వారి తిష్ఠతి వీర్యవాన్. ౪౯
వానరా న్వానరపతే! చమూషా ప్రదహ న్నివ,

తస్య మూర్ధ్నా ప్రణమ్య త్వం సపుత్ర స్సహ బన్ధుభిః. ౫౦
గచ్ఛ శీఘ్రం మహారాజ! రోషో హ్యస్య నివర్త్యతామ్,

య దాహ రామో ధర్మాత్మా త త్కురుష్వ సమాహితః. ౫౧
రాజం! స్తిష్ఠస్వ సమయే భవ సత్యప్రతిశ్రవః,

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఏకత్రింశస్సర్గః.

సమీపంబునం గూర్చుండి యిట్లని పలికిరి.

ప్రతిజ్ఞ దప్పనివారలును మహోత్సా
సీతో సఖ్యంబుగావించి నీకు రాజ్యం
రాముండును లక్ష్మణుండు ననువార లునా

వారిలో నొకఁడు లక్ష్మణుండనువా
యున్నాఁడు. ఆతనింజూచి వానరులు భ
చున్నారు.

ఆరామునితమ్ముండు లక్ష్మణుండు
సారథిగాను రామనియోగంబును గావిం
యిచటికి వచ్చినాఁడు.

పాపరహితుఁడవగు సుగ్రీవుఁడా!
యంగదునిఁగూడ శీఘ్రంబునంబొమ్మని ల

వానరేంద్రుఁడవగు సుగ్రీవుఁడా!
ణుండు కన్నులు దీర్ఘకోపంబు దోఁప
వోలె వాకిటం గాచియున్నాఁడు.

సుగ్రీవుఁడా! నీవు పుత్రునితోను
లక్ష్మణునియొద్దకుఁబోయి యతని శిరస్సు
ఎట్టేని పోఁగొట్టుము.

వానరనాథుఁడా! ధర్మాత్ముఁడగు
ఆపనినిజాగ్రత్తతోఁ దప్పక నెఱవేర్చి నీ
ష్టప్రభావులు సుగ్రీవునితోఁ జెప్పిరి.

ఇది మొప్పదియొక

ద్వాత్రింశస్సర్గః.

అఙ్గదస్య వచః శ్రుత్వా సుగ్రీవస్సచివై స్సహా,
లక్ష్మణం కుపితం శ్రుత్వా ముమోచాసన మాత్మవాన్. ౧

సచివా నబ్రవీ ద్వాక్యం నిశ్చిత్య గురులాఘవమ్,
మన్త్రజ్ఞా న్మన్త్రకుశలో మన్త్రేషు పరినిష్ఠితాన్. ౨

న మే దుర్వ్యాహృతం కించి న్నాపి మే దురనుష్ఠితమ్,
లక్ష్మణో రాఘవభ్రాతా క్రుద్ధగ కిమితి చిన్తయే. ౩

అసుహృద్భిర్మమామిత్రై ర్మిత్య మన్తరదర్శిభిః,
మమ దోషా నసంభూతా శ్శ్రావితో రాఘవానుజః. ౪

అత్ర తావ దయ్యథాబుద్ధి స్సర్వై రేవ యథావిధి,
భావస్యనిశ్చయ స్తావ ద్విజ్ఞేయో నిపుణం శనైః. ౫

న ఖ ల్వస్తి మమ త్రాసో లక్ష్మణా న్నాపి రాఘవాత్,
మిత్రం త్వస్థానకుపితం జనయత్యేవ సంభ్రమమ్. ౬

సర్వథాసుకరం మిత్రం దుష్కరం పరిపాలనమ్,
అనిత్యత్వాచ్చ చిత్తానాం ప్రీతిరల్పేఽపి భిద్యతే. ౭

అతో నిమిత్తం త్రస్తోఽహం రామేణ తు మహాత్మనా,
యన్మమోపకృతం శక్యం ప్రతికర్తుం న తన్మయా. ౮

ముప్పదిరెండవ సర్గము

బుద్ధిమంతుఁడగు సుగ్రీవుఁడు అంగదపురస్సరులగు నాప్తుల ప్రభావులమాటనువిని లక్ష్మణుండు క్రుద్ధుండయ్యెనని దెలిసి సింహాసనమునుండి దిగెను. ౧

ఆలోచనలందు సమర్థుఁడయిన సుగ్రీవుఁడు గౌరవలాఘవంబులు నిశ్చయించి ఆలోచనలు చక్కఁగాఁ దెలిసినవారలును ఎప్పుడును ఆలోచనసేయుటయందె యున్నవారలునగు మంత్రులనుఁజూచి యిట్లనిపలికెను. ౨

నేను గొంచెమయినను తప్పుమాట చెప్పియుండలేదు. తప్పుపనియుఁ జేసియుండలేదు ఇట్లుండఁగా రామునితమ్ముఁడు లక్ష్మణునకు ఎందువలనఁ గోపము గలిగెనని యాలోచించుచున్నాను. ౩

ఎల్లప్పుడును నాచిద్రములనే కనిపెట్టియుండు దురాత్ములగు నాశత్రువులు నాయందు లేనిపోని దోషములను లక్ష్మణునితోఁ జెప్పియుందురు. ౪

ఈవిషయమందు ముందుగా మీరలందఱును మీబుద్ధికౌశలంబుకొలఁది నీతిశాస్త్రోక్తపద్ధతిని ఆలోచించి లక్ష్మణునకుఁ గోపముగలుగుటకుఁ దగినకారణంబునంతయుఁ జక్కఁగా నిశ్చయించి తెలిసికొనవలెను. ౫

లక్ష్మణునియొద్దఁగాని రామునియొద్దఁగాని నాకెంతమాత్రము భయము లేదు. అయితే స్నేహితుఁడు కారణంబులేక కోపంబునొందినయెడ నెట్టివానికిని సంభ్రమము గలుగకమానదు. ౬

మిత్రుని సంపాదించుట యన్నివిధములను సులభసాధ్యము. ఆమైత్రిని గాపాడుటమాత్రము కష్టము. చిత్తవృత్తి చపలమగుటవలన కొంచెము వైమనస్యము గలిగినను స్నేహము చెడును. ౭

మహాత్ముఁడగు రాముఁడు నా కేయుపకారము గావించినాఁడో అట్టియుపకారమునకు సరియయిన ప్రత్యుపకారము సేయుటకు నాచే నెంతమాత్రము శక్యముగాదు. ఈకారణమువలననె నేను భయపడెదను. అని సుగ్రీవుఁడు మంత్రులతోఁ జెప్పెను. ౮

సుగ్రీవేణైవ ముక్తస్తు హనూమాన్హరిపుఙ్గవః,
ఉవాచ శ్లేన తర్కేణ మధ్యే వానరమన్త్రిణామ్. ౯

సర్వథా నైతదాశ్చర్యం యత్త్వం హరిగణేశ్వర!,
న విస్మరసి సుస్నిగ్ధ ముపకారకృతం శుభమ్. ౧౦

రాఘవేణ తు వీరేణ భయ ముత్సృజ్య దూరతః,
త్వత్ప్రియార్థం హతో వాలీ శక్రతుల్యపరాక్రమః. ౧౧

సర్వథా ప్రణయా త్కృద్ధో రాఘవో నాత్ర సంశయః,
భ్రాతరం సుప్రహితవా న్లక్ష్మణం లక్ష్మివర్ధనమ్. ౧౨

త్వం ప్రమత్తో న జానీషే కాలం కాలవిదాం వర!,
ఫుల్లసప్తచ్ఛదశ్యామా ప్రవృత్తాతు శర చ్ఛివా. ౧౩

నిర్మలగ్రహనక్షత్రా ద్యౌర్గి ప్రణష్టవలాహకా,
ప్రసన్నా శ్చ దిశ స్సర్వా స్సరిత శ్చ సరాంసి చ. ౧౪

ప్రాప్తముద్యోగకాలం తు నావైషి హరిపుఙ్గవ!,
త్వం ప్రమత్త ఇతివ్యక్తం లక్ష్మణోఽయ మిహాగతః. ౧౫

ఆర్తస్య హృతదారస్య పరుషం పురుషాన్తరాత్,
వచనం మర్షణీయం తే రాఘవస్య మహాత్మనః. ౧౬

కృతాపరాధస్య హి తే నాన్యత్పశ్యామ్యహం క్షమమ్,
అన్తరే ణాఞ్జలిం బద్ధ్వా లక్ష్మణస్య ప్రసాదనాత్. ౧౭

వానరోత్తముఁడగు హనుమంతుఁడు సుగ్రీవుండుచెప్పినమాటనువిని వానరమంత్రులనడుమఁ దనబుద్ధిబలంబు దేటపడ నిట్లని పలికెను. ౯

వానరరాజా! మిక్కిలియుం స్నేహంబుగలవాఁడును సద్గుణ సంపన్నుండునగు నుపకారంబుకావించినవాని నీయట్టిభర్తృడు మఱిపకుండుట యెంత మాత్రము నాశ్చర్యకరముగాదు. నీకిది సహజమె. ౧౦

పరాక్రమశాలియగు రాముఁడు నీయొక్కసంతోషార్థమయి ఎంత మాత్రము భయంబునొందక దేవేంద్రునిపరాక్రమము గలవాలిని వధించి పుచ్చెను. ౧౧

అగ్నివిధంబులను రాముఁడు నీపైఁ బ్రణయకోపంబు పూని తమ్ముని సంపదను వృద్ధిఁబొందించుచుట్టి లక్ష్మణుని నీయొద్దకుఁ బంపియుండునేకాని వేఱుకాదు. ఈవిషయమునందు ఎంతమాత్రము సందియములేదు. ౧౨

కాలముఁ దెలిసినవారలలో నుత్తముఁడవగు సుగ్రీవుఁడా! నీవు ఏమఱి యుండుటవలన నీకుఁ గాలము దెలియకున్నది. చక్కఁగా వికసించిన యే డాకులరఁటిపూలచే నల్లనైన సుందరమయిన శరదృతువుగూడ వచ్చినది. ౧౩

ఆకాశమునందు మేఘములు నశించి గ్రహములును నక్షత్రములును నిర్మలముగా నున్నవి. దిశలును నదులును గొలంకులును ప్రసన్నము లయి యున్నవి ౧౪

వానరోత్తమఁడా! యుద్ధమునకుఁ బ్రయత్నముసేయుం సమయము వచ్చినను నీవు ప్రమత్తుఁడవై తెలియకున్నావు కావున లక్ష్మణుఁ డిచటికి వచ్చినాఁడు. స్పష్టము. ౧౫

భార్యం గోలుపోయి దుఃఖితుఁడై యున్నవాఁడును నీ కుపకారము గావించిన మహాత్ముండునగు రాముఁడు లక్ష్మణునిచేఁ జెప్పి పంపినమాట పరుషముగానున్నను నీవు గోపింపక సహించియుండవలెను. ౧౬

సంకేతకాలము దప్పుటవలన నపరాధము గావించినవాఁడవైన నీవు చేమోడ్పుగీలించి లక్ష్మణుని వేడుకొని ప్రసన్నుఁ గావింపవలసినదేకాని మఱియొకటి యుక్తమయినయుపాయము నాకు వేఱేతోఁచలేదు. ౧౭

నియుక్తై ర్మన్త్రిభి ర్వాచ్యో హ్యవశ్యం పార్థివో హితమ్,
అతవీవ భయం త్యక్త్వా బ్రవీమ్యవధృతం వచః. ౧౮

అభిక్రుద్ధ స్సమర్థో హి చాప ముద్యమ్య రాఘవః,
స దేవాసురగన్ధర్వం వశే స్థాపయితుం జగత్.
న స ఋమః కోపయితుం యది ప్రసాద్యః పున ర్భవేత్,
పూర్వోపకారం స్మరతా కృతజ్ఞేన విశేషతః. ౨౦

తస్య మూర్ధ్నా ప్రణమ్య త్వం సపుత్ర స్సుహృజ్జనః,
రాజం! స్తిష్ఠస్వ సమయే భర్తు ర్భార్యేవ తద్వశః. ౨౧

న రామకామానుజశాసనం త్వయా
కపీన్ద్ర! యు క్తం మనసాఽప్యపోహితుమ్,
మనోహి తే జ్ఞాస్యతి మానుషం బలం
సరాఘవస్యాస్య సురేన్ద్రివర్చసః. ౨౨

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ద్వాత్రింశస్సర్గః

త్రయస్త్రింశస్సర్గః

అథ ప్రతిసమాదిష్టో లక్ష్మణః పరవీరహా,
ప్రవివేశ గుహాం ఘోరాం కిష్కింధాం రామశాసనాత్. ౧

ద్వారస్థా హరయ స్తత్ర మహాకాయా మహాబలాః,
బభూవు ర్లక్ష్మణం దృష్ట్వా సర్వే ప్రాఞ్జలయ స్థితాః. ౨

రాజనీయుక్తులు మంత్రులు రాజునకు అవశ్యము హితంబు బోధింప వలెనుగావున నేనిపుడు రాజభయంబువదలి నాకుఁ దోఁచినహితమును నిశ్చితముగాఁ జెప్పుచున్నాను. ౧౮

రాముండు కోపించినచో భస్మార్థరుండై దేవాసుర గంధర్వ సహితం బుగాఁ బ్రపంచంబునంతయుఁ దనస్వాధీనము చేసికొనఁగలఁడుగదా! ౧౯

ఎవ్వఁడు కుపితుండయినపుడు ప్రసన్నుఁడుగాఁ జేయఁదగినవాఁడో అట్టి బలవంతునికి కోపము గలిగింపరాదు. అందువిశేషించి అతనివలన నుపకారమునుబొంది కృతజ్ఞుఁడైనవాఁడు ఎంతమాత్రము కలిగింపరాదు. ౨౦

వానరరాజా! నీ విపుడు నీపుత్త్రునితోను బంధుజనులతోనుంగూడ నతనికి నమస్కరించి పెనిమిటి యధీనయయి భార్యయుండునట్లు నీవు అతని యధీనుండవై నీప్రతిజ్ఞను నెఱవేర్పుము. ౨౧

వానరరాజా! నీవు రాముని మాటనుగాని లక్ష్మణుని మాటనుగాని మన స్సునైనను ఎంతమాత్రమతిక్రమించుట యుక్తముకాదు. దేవేంద్రసమా నుండగు రాముని యొక్కయుం లక్ష్మణుని యొక్కయుం దివ్యాస్త్రబలంబు మాత్రమెగాక స్వాభావికమయిన దేహబలంబుగూడ నీమనసునకుఁ దెలిసియే యున్నదిగదా! అని హనుమంతుఁడు సుగ్రీవునకుఁ జెప్పెను. ౨౨

ఇది ముప్పదిరెండవసర్గము.

ముప్పదిమూఁడవ సర్గము

అంత రాముని యాజ్ఞవలన శత్రువీరహంతయగు లక్ష్మణుఁడు, అంగదుఁడు సుగ్రీవునియొద్దకుఁబోయి మరలవచ్చి పిలువ భయంకరమయిన గుహాకారమగు కిష్కింధానగరముఁ బ్రవేశించెను. ౧

మహాకాయములును మహాబలశాలులునగు నచట వాకిటఁ గావలియున్న వానరులు లక్ష్మణుఁజూచి యుదటును చేతులు మోడ్చుకొని నిలుచుండిరి.

నిశ్శ్వస్తం తు తం దృష్ట్వా క్రుద్ధం దశరథాత్మజమ్,
బభూవు ర్వానరయ స్త్రస్తా న చైనం పర్యవారయన్. 3
సతాం రత్నమయీం శ్రీమా న్దివ్యాం పుష్పితకాననామ్,
రమ్యాం రత్నసమాకీర్ణాం దదర్శ మహతీం గుహామ్. ర
హర్మ్యప్రాసాదసంబాధాం నానాపణ్యోపశోభితామ్,
సర్వకామఫలై ర్వృక్షైః పుష్పితై రుపశోభితామ్. ౫
దేవగన్ధర్వపుత్త్రైశ్చ వానరైః కామరూపిభిః,
దివ్యమాల్యాంబరధరై శ్శోభితాం ప్రియదర్శనైః. ౬
చన్దనాగరుపద్మానాం గన్ధై స్సురభిగన్ధినామ్,
మైరేయాణాం మధూనాంచ సమ్మోదితమహాపథామ్. ౭

దదర్శ గిరినద్యశ్చ విమలా స్తత్ర రాఘవః,
అఙ్గదస్య గృహం రమ్యం మైన్దస్య ద్వివిదస్య చ. ౮
గవయస్య గవాక్షస్య గజస్య శరభస్య చ,
విద్యున్మాలే శ్చ సంపాతే స్సూర్యాక్షస్య హనూమతః. ౯
వీరబాహో స్సుబాహో శ్చ నళస్య చ మహాత్మనః,
కుముదస్య సుషేణస్య తారజామ్బవతో స్తథా. ౧౦
దధివక్త్రస్య నీలస్య సుపాటలసునేత్రయో శ్చ,

ఏతేషాం కపిముఖ్యానాం రాజమార్గే మహాత్మనామ్. ౧౧

అవ్వానరులు కుపితుఁడై నిట్టూర్పులు నిగుడించుచున్న దశరథపుత్ర్ర లక్ష్మణుంజూచి భయపడినవారలయి యతనిసమీపంబునకుఁ బోవఁజాలరైరి.

శ్రీమంతుఁడగులక్ష్మణుఁడు రత్నములతోఁ గట్టఁబడినదియుఁ బుష్పిం చిన వనంబులుగలదియుం రమణీయంబును ఆపణంబులందు నిండియున్న మణులు గలదియుం ధనికగృహంబులచేతను దేవాలయంబులచేతను నిండియున్నదియుం నానావిధములయిన యాపణంబులతో నొప్పుచున్నదియుం ఉత్తమములయిన ఫలంబులుగల ఫలవృక్షములచేతను బుష్పితంబులగు పుష్పవృక్షములచేతను శోభిల్లుచున్నదియుం దేవతలకు గంధర్వులకు జన్మించినవారలును గామరూపు లును దివ్యంబులగు పుష్పమాలికలు నుత్తమవస్త్రంబులుదాల్చి చూపఱలకు సంతోషంబు సేయుచున్నవారలఁనగు వానరులచేఁ బ్రకాశించుచున్నదియుం మంచివాసనగల చందనము అగరు పద్మము మొదలగు విలేపనద్రవ్యముల యొక్కయం ఆరెపువ్వు బెల్లముకడుగునీళ్లు వీనితోఁజేసినమద్యములయొక్కయం ఇప్పపువ్వుతోఁజేసిన మద్యములయొక్కయం సుగంధంబుచే గుబాళించు చున్న రాజమార్గంబులు గలదియుం నగు విశాలమయిన కిష్కింధా నగరముం జూచెను. ౪-౭

ఆకిష్కింధయందు లక్ష్మణుఁడు స్వచ్ఛజలముగలపర్వతనదులనుజూచెను.

లక్ష్మణుండు రమణీయమయిన అంగదుని గృహంబును మైందుని నికేత నంబును ద్వివిదుని వాసస్థానంబును గవయుని గేహంబును గవాక్షుని మందిరంబును గజునివేశ్మమును శరభునియాలయంబును విద్యున్మాలిసద్మంబును సంపాతియగారంబును సూర్యాక్షుని హర్మ్యంబును హనుమంతుని భవనంబును వీరబాహుని స్థానంబును సుబాహుని గృహంబును మహాప్రభావుండగు నలుని యాలయంబును కుముదుని సదనంబును సుషేషుని గేహంబును తారజాంబవం తులహర్మ్యంబులును దధివక్త్రుని గృహంబును నీలుని మేడయుం సుపాటల సునేత్రులలోఁగిష్కును జూచెను. ౧౦

మహాపరాక్రమశాలులగు ఈవానరోత్తములయొక్క అధికమయిన

దదర్శ గృహముఖ్యాని మహాసారాణి లక్ష్మణః,
పాణ్డురాభ్రప్రకాశాని దివ్యమాల్యయుతాని చ. ౧౨
ప్రభూతధనధాన్యాని స్త్రీరత్నైశ్చ శోభితాని చ,

పాణ్డురేణ తు సాలేన పరిక్షిప్తం దురాసదమ్. ౧౩
వానరేన్ద్రగృహం రమ్యం మహేన్ద్రసదనోపమమ్,

శుక్లైః ప్రాసాదశిఖరైః కైలాసశిఖరోపమైః. ౧౪
సర్వకామఫలైర్వృక్షైః పుష్పితైరుపశోభితమ్,
మహేన్ద్రదత్తైశ్శ్రీమద్భిర్నిలజీమూతసన్నిభైః. ౧౫
దివ్యపుష్పఫలైర్వృక్షైశ్శీతచ్ఛాయైర్మనోరమైః,
వారిభిస్సంవృతద్వారం బలిభిశ్శస్త్రపాణిభిః. ౧౬
దివ్యమాల్యావృతం శుభ్రం తప్తకాఞ్చనతోరణమ్,
సుగ్రీవస్య గృహం రమ్యం ప్రవివేశ మహాబలః. ౧౭
అవార్యమాణస్సౌమిత్రిర్మహాభ్ర మివ భాస్కరః,

స సప్తకక్ష్యా ధర్మాత్మా నానాజనసమాకులాః. ౧౮
ప్రవిశ్య సుమహద్గుప్తం దదర్శాన్తఃపురం మహత్,
హైమరాజతపర్యన్తైర్బహుభిశ్చ వరాసనైః. ౧౯
మహాస్తరణోపేతైస్తత్ర తత్రోపశోభితమ్,

ప్రవిశన్నేవ సతతం శుశ్రావ మధురస్వరమ్. ౨౦
తన్త్రీగీతసమాకీర్ణం సమగీతపదాక్షరమ్,

దార్ఢ్యముగలదియం తెల్లని మేఘంబులువలె: బ్రకాశించుచున్నదియం నుత్త
మంబులగు పూలమాలికలచే నలంకరింపఁబడినదియం అధికముగాఫనధాన్యములచే
నిండినదియం నుత్తనుస్త్రీలచే నొప్పుచున్నదియంనగు నీయంత్తమగృహంబులను
లక్ష్మణుండు రాజమార్గంబునం జూచెను. ౨౧,౨౨

అంత చుట్టును తెల్లని ప్రాకారంబు గలదియంఁ బ్రవేశింప నలవిగాని
దియం రమణీయంబును దేవేంద్రునిగృహాంబువలె నున్నదియంనగు వానరరాజు
సుగ్రీవుని గృహమును లక్ష్మణుండు గాంచెను. ౨౩

మహాబలశాలియగు లక్ష్మణుండు కైలాసశిఖరంబులంబోలిన తెల్లనిప్రా
సాదశిఖరంబులతో నొప్పుచున్నదియం ఉత్తమ ఫలప్రదంబులగు పుష్పవృక్ష
ములతోనుం గూడినదియం మఱియం దేవేంద్రుఁడొసంగిన శ్రీమంతంబునను
మేఘములువలె నల్లగా విశాలములైనదియం దివ్యంబులగుపుష్పంబులును ఫలం
బులును గలదియం చల్లని నీడతోఁ గూడినదియం మనోహరంబులునగు దేవ
వృక్షంబులచేఁ బ్రకాశించుచున్నదియం వాకిట ద్వారపాలురగు ఆయుంధపాణు
లయిన బలవంతులయిన వానరవీరులచే నధిష్ఠితంబును దివ్యంబులగు మాల్య
ములచే నలంకృతంబును ధవళవర్ణంబును ఉత్తమమయిన బంగారముతో:
జేయఁబడిన తలవాకిలితో నొప్పుచున్నదియం రమణీయంబుగను సుగ్రీవుని
గృహంబులోనికి ద్వారపాలురచే నివారింపఁబడనివాఁడై సూర్యుఁడు మహా
మేఘంబుఁ జొచ్చునట్లు ప్రవేశించెను. ౨౪-౨౬

ధర్మాత్ముఁడగు లక్ష్మణుఁడు నానావిధులయిన జనులతోనిండిన దేవేం
ద్రుని తొట్టికట్టను అతిక్రమించి యచటచట బంగారుమంచంబులతోను వెండిమం
చంబులతోను ఉత్తమాస్తరణములు పఱిచినపెక్కులయిన యుత్తమాసనంబు
లతోనుంగూడి రమణీయంబయిన సురక్షితంబును విశాలంబునగు నంతఃపురంబు:
గాంచెను. ౨౭,౨౯

ఆలక్ష్మణుండు అంతఃపురమును బ్రవేశించుచునె మనోహరుఁడైన శ్రుతి
తోఁగూడినదియం తంత్రీధ్వనిరూపమయిన నానావిధగీతముగలదియం వైష

బహ్వీశ్చ వివిధాకారా రూపయౌవనగర్వితాః. ౩౧
స్త్రియ స్సుగ్రీవభవనే దదర్శ సుమహాబలః,

దృష్ట్వాఽభిజనసంపన్నా శ్చిత్రమాల్యకృతస్రజః. ౩౨
ఫలమాల్యకృతవ్యగ్రా భూషణోత్తమభూషితాః,
నాతృప్తా న్నాపి చావ్యగ్రా న్నానుదాత్తపరిచ్ఛదాన్. ౩౩
సుగ్రీవానుచరాం శ్చాపి లక్ష్మయామాస లక్ష్మణః,

కూజితం నూపురాణాంచ కాఞ్చీనాం నినదం తథా. ౩౪
సన్నిశమ్య తతశ్శ్రీమాం స్తాసామిత్రి ర్లజ్జితోఽభవత్,

రోషవేగప్రకుపిత శ్శ్రుత్వా చాభరణస్వనమ్. ౩౫
చకార జ్యాస్వనం వీరో దిశ శ్శబ్దేన పూరయన్,

చారిత్రేణ మహాబాహు రపకృష్ట స్సలక్ష్మణః. ౩౬
తస్థా వేకాన్త మాశ్రిత్య రామకోపసమన్వితః,

తేన చాపస్వనే నాథ సుగ్రీవః ప్లవగాధిపః. ౩౭
విజ్ఞాయాఽగమనం త్రస్త స్సంచచాల వరాసనాత్,
అఙ్గదేన యథామహ్యాం పురస్తా త్ప్రీతివేదితమ్. ౩౮
సువ్యక్త మేష సంప్రాప్త స్తాసామిత్రి ర్భ్రాతృవత్సలః,
అఙ్గదేన సమాఖ్యాతం జ్యాస్వనేన చ వానరః. ౩౯

మ్యము లేక సహనములయిన గీతములపదములకు అక్షరములకు గలనికటంనగు వీణావాద్యమును వినెను. ౨౦

మహాబలుండగులక్ష్మణుండు సుగ్రీవుని యంతఃపురంబునందు నానా విధములైన వేషభూషణములచే నొప్పుచున్న వారలకు సౌందర్యముచేతను యౌవనముచేతను గర్వించినవారలునగు పెక్కండ్రను స్త్రీలం జూచెను. ౨౧

లక్ష్మణుండు సత్కులప్రసూతలును నానావిధమూల్యంబులచేతను ఉత్తమాభరణంబులచేతను అలంకృతలును ఫలంబులు గొనుటయందును బుష్పసరంబులు గట్టుటయందును ఏమఱక అసక్తలయియున్నవారలునగు నారీమణులంగాంచి ధనరత్నధాన్యాదులచేఁ దృప్తులయి తమకునియుక్తములయిన కార్యములందు జాగరూకులయి యుత్తమవస్త్రాభరణాలంకృతులయియున్న సుగ్రీవుని సేవకులం జూచెను. ౨౨,౨౩

అంత శ్రీమంతుండగు లక్ష్మణుండు నూపురంబుల ధ్వనియు, స్త్రీలమొలనూళ్లకు గట్టియున్న గజ్జెల స్వనంబును విని (యవి యుంపరతిని సూచించుట వలన) లజ్జనొందెను. ౨౪

పరాక్రమవంతుఁడగులక్ష్మణుండు స్త్రీల యాభరణధ్వనిని విని అప్పుడు గూడ సుగ్రీవుం డింకను స్త్రీలోలుండై యుండ్నాఁడని తెలియంటవలనఁ బరమకుపితుండై దిశలన్నియుఁ శబ్దముచేఁ బూరించుచు జాలధ్వని గావించెను. ౨౫

రామునకుఁగల్గిన సుగ్రీవునిమీఁదికోపముతోఁగూడిన మహాబాహుండగులక్ష్మణుండు సదాచారముననుసరించి స్త్రీలున్నప్రదేశమును వదలి యేకాంతంబున నుండెను. ౨౬

అంత వానరరాజయిన సుగ్రీవుఁడు ఆధనుష్టంకారధ్వనిచే లక్ష్మణుండు వచ్చెనని తెలిసికొని భయపడి ఉత్తమాసనముండి చలనము నొందెను. ౨౭

పూర్వము నాకు అంగదుఁడుచెప్పినలాగున అన్నయుఁను అధికప్రీతి గలలక్ష్మణుఁ డిపుడో వచ్చినాఁడు. అని సుగ్రీవుఁడు తెలిసికొనెను. ౨౮

సుగ్రీవుండు అంగదుఁడు చెప్పినవిధంబుననె లక్ష్మణుండు వచ్చెనని

బుబుధే లక్ష్మణం ప్రాప్తం ముఖం చాస్య వ్యశుష్యత,

తత స్తారాం హరిశ్రేష్ఠ స్సుగ్రీవ ప్రియదర్శనామ్. 30
ఉవాచ హిత మవ్యగ్ర స్త్రాససంభ్రాన్తమానసః,

కిన్ను తత్కారణం సుభ్రు! ప్రకృత్యా మృదుమానసః. 31
సరోష ఇవ సంప్రాప్తో యేనాయం రాఘవానుజః,

కిం పశ్యసి కుమారస్య రోషస్థాన మనిన్దితే!. 32
న ఖల్వకారణే కోప మాహారే న్నరసత్తమః,

య దస్య కృత మస్మాభి ర్బుధ్యసే కించి దప్రియమ్. 33
తదుబుద్ధ్యస్వ సంప్రధార్యాశు క్షిప్ర మర్హసి భాషితుమ్,
అథవా స్వయ మేవైనం ద్రష్టు మర్హసి భామిని!. 34
వచనై స్సాన్త్వయుక్తైశ్చ ప్రసాదయితు మర్హసి,
త్వద్దర్శనవిశుద్ధాత్మా న స కోపం కరిష్యతి. 35
నహి స్త్రీషు మహాత్మానః క్వచి త్కుర్వన్తి దారుణమ్,
త్వయా సౌమ్యే ఽపరాద్ధం ప్రసన్నేన్ద్రియమానసమ్. 36
తతః కమలపత్రాక్షం ద్రక్ష్యా మ్యహ మరిన్దమమ్,

సా ప్రస్ఖలన్తీ మదవిహ్వలాక్షీ
ప్రలమ్బకాఞ్చీగుణహేమసూత్రా. 37
సలక్షణా లక్ష్మణసన్నిధానం
జగామ తారా నమితాఙ్గయష్టిః,

వారియొక్కధ్వనిచే దెలిసికొనెను. అంత భయంబున నితని నోటిలోని ద్రవము
గూడ నెండెను.

అంత వానరశ్రేష్ఠుండగు సుగ్రీవుండు ఏమఱుపాటులేనివాఁడై
భయఁబున మనంబు దొట్రుపాటునొందఁజూపరులకుఁ బ్రియంబుగలిగించునట్టి
తారఁజూచి తనకు హితమగువిధంబున నిట్లనిపలికెను. ౩౦

సుందరములయిన కనుబొమలుగలతారా ! రామునితమ్ముఁడయిన యీ
లక్ష్మణుండు స్వభావఁబున మృదువైనహృదయము గలవాఁడు అట్టివాఁడిపుడు
కుపితుఁడై వచ్చినట్లున్నఁడే! ఇందుకుఁ గారణమేమి? ౩౧

సద్గుణసంపన్నురాలవగు తారా ! లక్ష్మణునికిఁ గోపముగలుగుటకుఁ
గారణమేమని నీకుఁ దోఁచుచున్నది ? కారణములేకయే పురుషోత్తముఁడు
లక్ష్మణుఁడు కోపంబునొందఁడు. ౩౨

నేనేమైనను ఈలక్ష్మణున కప్రియము గావించినట్లునీకుజ్ఞాపకమున్నదా?
నీవు నిశ్చయముగా బుద్ధిచే దానినాలోచించి నాకుఁ జెప్పుము. ౩౩

అంతకన్నను నీవే లక్ష్మణునియొద్దకుఁబోయి యతనిఁజూచి మాటలాడి
మంచిమాటలచే నతనిఁ బ్రసన్నుఁ గావింపుము. ౩౪

గొప్పవారలు ఎప్పుడును స్త్రీలయందుఁ గోపంబుఁ జూపరుకావున
లక్ష్మణుండు నిన్నుఁ జూచినంతనె ప్రసన్నుండగుఁగాని కోపంబునొందఁడు.

నీవు లక్ష్మణుని సాంత్వవచనంబులఁ బ్రసన్నుఁ గావించినపిదపఁ గమల
పత్రంబులంబోలు నయనంబులు గలవాఁడును శత్రువుల నడంగఁ ద్రొక్కు
వాఁడునగు లక్ష్మణుని నేను జూచెదను. అని సుగ్రీవుఁడు తారతోఁ
జెప్పెను. ౩౫

ఆతార సంభోగవివశ యగుటంజేసి తొట్రుపాటుతో నడచుచుఁ బాన
మదంబునం దేలిపోవుచున్న కన్నులుగలదై మన్మథక్రీడలందు వీడి వ్రేలుకాడు
చున్న కాంచీగుణంబును బంగారుమొలత్రాడును గలదై సంభోగచిహ్నాం
బులతో నొప్పుచు స్తనభారంబుచలనఁ గొంచెము వంగినశరీరముతో లక్ష్మణుని
సమీపంబునకుఁ బోయెను. ౩౬

సతాం సమీక్ష్యైవ హరీశపత్నీం
తస్థా వుదాసీనతయా మహాత్మా. 3౮
అవాఙ్ముఖోఽభూ న్మనుజేన్ద్రపుత్త్రః
స్త్రీసన్నికర్షా ద్వినివృత్తకోపః,

సా పానయోగా ద్వినివృత్తలజ్జా
దృష్టిప్రసాదాచ్చ నరేన్ద్రసూనోః. 3౯
ఉవాచ తారా ప్రణయప్రగల్భం
వాక్యం మహార్థం పరిసాన్త్వపూర్వమ్,
కిం కోపమూలం మనుజేన్ద్రపుత్త్ర!
కస్తే న సంతిష్ఠతి వాజ్ఞిదేశే. ౪౦
కశ్శుష్కవృక్షం వన మాపతన్తం
దవాగ్ని మాసీదతి నిర్విశఙ్కః,
సతస్యా వచనం శ్రుత్వా సాన్త్వపూర్వ మళజ్కితమ్. ౪౧
భూయస్స ప్రణయదృష్టార్థం లక్ష్మణో వాక్య మబ్రవీత్,
కిమయం శామవృత్త స్తే లుప్తధర్మార్థసంగ్రహః. ౪౨
భర్తా భర్తృహితే యుక్తో న చైన మవబుధ్యసే,

న చిన్తయతి రాజ్యార్థం నాస్మా శోకపరాయణాన్. ౪౩
సామాత్యపరిషత్తారే! పాన మే వోపసేవతే,

సమాసాం శ్చతురః కృత్వా ప్రమాణం ప్లవగేశ్వరః. ౪౪
వ్యతీతాం స్తా స్మదవ్యగ్రో విహార న్నావబుధ్యతే,

నహి ధర్మార్థసిద్ధ్యర్థం పాన మేవం ప్రశస్యతే. ౪౫

పరమధార్మికుండగు నాలక్ష్మణుండు అట్లు మదవివశయయి సంభోగ చిహ్నంబులతోవచ్చిన వానరరాజభార్యను దారఁ జూచినంతనె ఆమెయొక్క రూపసంపద పానమదము సంభోగరసపారవశ్యంబున వస్త్రము దొలంగియుండుట మొదలైనవానియుందెంతమాత్రము మనసుంచక యుండ్డాసీనుండై స్త్రీ సన్నిధియగుటంజేసి కోపంబు నిగ్రహించి తలవంచుకొని యుండెను 30

ఆతార మద్యమదంబునంజేసి తనయందుఁగల సంభోగచిహ్నదులవలన లజ్జలేనిదై తాను వచ్చినంతనె లక్ష్మణుఁడు కోపంబులేకయుండుటవలన మైత్రీబలంబున ధైర్యంబుగాముందు ఆతని మంచిమాటలచేఁ బ్రసన్నుంగావించి అధికమయిన యర్థముగల యీమాటంజెప్పెను. 31

దశరథమహారాజపుత్రుఁడవగు లక్ష్మణుఁడా! నీకుఁ గోపంబు గలుగుటకు ఏమికారణము? నీనోటిమాటను ఎవ్వఁ డతిక్రమించినాఁడు? ఎవ్వఁడు నిర్భయుఁడై ఎండినయడవిం బ్రజ్వలించుచున్న దావానలంబుజొంతకుఁ బోఁగలఁడు? అని తార లక్ష్మణునితోఁ జెప్పెను. 32

తార యట్లు సాంత్వపూర్వకముగాఁజెప్పిన నిష్కపటంబును స్నేహ యుక్తంబునగు మాటనువిని లక్ష్మణుఁ డిట్లని పలికెను. 33

పెనిమిటియొక్క హితమునం దాసక్తురాలవగుతారా! నీ పెనిమిటి యయిన యీసుగ్రీవుఁడు మన్నథవ్యాపారంబులఁ దగిలి ధర్మార్థంబులు జూడకున్నాఁడు. నీకిది తెలియదాయేమి? 34

తారా! సుగ్రీవుఁడు రాచకార్యమును జూడఁడు. దుఃఖితులమగు మమ్ముగూడఁ దలంపఁడు. మంత్రులుం దానును ఎల్లప్పుడును బానము నేసేవించు చున్నాఁడు. 43

వానరరాజయినసుగ్రీవుఁడు యుద్ధసన్నాహమునకు నాలుగు మాసము లవధియుంచుకొనివచ్చి యిప్పుడు మదలోలుఁడై విహరించుచు ఆనాలుగు మాసములు గడచినను దెలియకున్నాఁడు. 44

ధర్మార్థంబులు గోరువాఁడు ఇట్లు మద్యపానంబునఁ దగిలియుండుట

పానాదర్థ శ్చ ధర్మశ్చ కామ శ్చ పరిహీయతే,

ధర్మలోపో మహాం స్తావ త్కృతే హ్యస్మిన్ప్రతిసర్పతః. ౨౬
అర్థలోప శ్చ మిత్రస్య నాశే గుణవతో మహాన్,

మిత్రం హ్యర్థగుణశ్రేష్ఠం సత్యధర్మపరాయణమ్. ౨౭
త ద్ధ్యయంతు పరిత్యక్తం నతు ధర్మే వ్యవస్థితమ్,

త దేవం ప్రస్తుతే కార్యే కార్య మస్మాభి రుత్తరమ్. ౨౮
య త్కార్యం కార్యతత్త్వజ్ఞ! త దుదాహర్తు మర్హసి,

సా తస్య ధర్మార్థసమాధియుక్తం
నిశమ్య వాక్యం మధురస్వభావమ్. ౨౯
తారా గతార్థే మనుజేంద్రకార్యే
విశ్వాసయుక్తం త మువాచ భూయః,
న కోపకాలః క్షితిపాలపుత్ర!
న చాతికోప స్త్వయనే విధేయః. ౩౦
త్వాదర్థ కామస్య జనస్య తస్య
ప్రమాద మ ప్యర్హసి వీర! సోఢుమ్,

కోపం కథం నామ గుణప్రకృష్టః

యెంతమాత్రము యుక్తముగాదు. పానంబువలన ఆర్థంబును ధర్మంబును నశించుటయగాక పిమ్మటఁ గామంబును నాశంబునొందును. ౪౫

ఉపకారముజేసినవానికిఁ బ్రత్యుపకారము చేయనియెడ ధర్మలోపము అధికముగా సంభవించును. అట్లు ప్రత్యుపకారము సేయమిచేత గుణవంతుఁడగు మిత్రుఁడు నశించినప్పుడు అధికముగా నర్థలోపంబును గామలోపంబునుం గలుగును. ౪౬

సత్యంబునందును ధర్మమునందును స్థిరుఁడగుమిత్రుఁడు అర్థకామంబులకు మూలమగుటవలన హానికన్నను అధికుఁడు. అట్టిమిత్రుని విడుచుచున్నాఁడు కావునసే సుగ్రీవునకు అర్థకామంబులు నశించుటయగాక ధర్మంబుగూడ నశించును. ౪౭

కార్యముల తత్త్వము దెలిసినదానా! అందువలన సుగ్రీవుఁ డిట్లు తనకు ధర్మార్థకామంబులు చెడునట్లు ఉపకారంబునకుఁ బ్రత్యుపకారంబు సేయక మిత్రుల మమ్ము పేక్షించినపుడు ఆపైని మేము ఏమిచేయవలయునో నీవేవచింపుము. అని లక్ష్మణుఁడు తారతోఁ జెప్పెను. ౪౮

ఆతార ధర్మార్థంబులతోఁ గూడినదియుం మనోహరంబునగు లక్ష్మణుని మాటను విని రాముఁడు లక్ష్మణునిఁ బంపినంపకుఁ బ్రయోజనంబు దెలిసికొన్నవై లక్ష్మణునకు నమ్మకము గలుగునట్లు మఱల నిట్లని పలికెను. ౪౯

వీరుఁడవగు లక్ష్మణుఁడా! కామవశుఁడగు సుగ్రీవునిమీఁదఁ గోపగించుట యుక్తము కాదు. మఱియుం మీకు మిత్రుఁడగువానియందు ఇట్లధిక కోపము సేయవచ్చునా? ఈసుగ్రీవుఁడు మీకార్యమును సాధించుట యండె మిక్కిలియుం గాసక్తుఁడై యున్నవాఁడు. కావున నిపుడు ఇతఁడు కామవశతంజేసి మీకార్యము విషయమయి కొంచె మేమఱియున్నను నీవు సహింపవలెను. ౫౦

లక్ష్మణుఁడా! వీర్యాదిగుణములచే నధికుఁడగువాఁడు తనకన్న బలహీ

కుమార! కుర్వా దపకృష్టసత్త్వ: ౫౧
క స్త్వద్విధ: కోపవశం హి గచ్ఛేత్
తస్త్వావరుద్ధ స్తపస: ప్రసూతిం,
జానామి రోషం హరివీరబన్ధో
జానామి కార్యస్య చ కాలసఙ్గమ్. ౫౨
జానామి కార్యం త్వయి యత్కృతం న
స్తచ్చాపి జానామి యదత్ర కార్యమ్,

తచ్చాపి జానామి యథా విషహ్యం
బలం నరశ్రేష్ఠ! శరీరజస్య. ౫౩
జానామి యస్మింశ్చ జనేఽవబద్ధం
కామేన సుగ్రీవ మసక్త మద్య,
న కామతస్త్రే తవ బుద్ధి రస్తి
త్వం వై యథా మన్యువశం ప్రసన్న: ౫౪
న దేశకాలౌ హి న చార్థధర్మౌ
వపేక్షతే కామవతి ర్మనుష్య:,

తం కామవృత్తం మమ సన్నికృష్టం
కామాభియోగా చ్చ నివృత్తలజ్జమ్. ౫౫
క్షమస్వ తావ త్పరవీరహన్తః!
స్త్వద్భ్రాతరం వానరవంశనాథమ్,
మహర్ష యో ధర్మతపోభికామాః
కామానుకామాః ప్రతిబద్ధమోహాః. ౫౬
అయం ప్రకృత్యా చపలః కపి స్తు
కథం న సజ్జేత సుఖేషు రాజా,

నుండగు నల్వనిపైఁ గోపంబునొందవచ్చునా? సత్త్వగుణసమేతుఁడును తపో
నిధియగు నగ్ని నీయట్టి మహాపురుషుఁ డెక్కుడనైనను గోపావేశమునకు
లోఁబడుట యుక్తమా? 32

సుగ్రీవునకుఁ బరమమిత్రుఁడయినను రాముఁడు కోపంబునొందుట
నెఱుఁగుదును. అందుకుఁ గారణము సుగ్రీవుఁడు సీతాన్వేషణప్రయత్నము
విషయమయి జాగుసేయుటయుం నాకుఁ దెలియును. నీవు మాకు ఏమిగావించి
తివో అమహోపకారమునుగూడ ఎఱుఁగుదును. అందుకుబదులు మే మేమి
చేయవలెనో అదియుం నాకుఁ దెలియును. 33

లక్ష్మణుఁడా! మన్మథునకు లోఁబడినవాఁడవుకావు. కావున నీవు పురు
షోత్తముఁడవు. మన్మథునిశక్తిసహించుట కష్టమయినసంగతియుం నాకుఁ దెలి
యును. ఈసుగ్రీవుఁడు మన్మథాధీనుఁడై యే స్త్రీలయందుఁ దగిలియున్నాఁడో
ఆస్త్రీలశక్తియుం నాకుఁ దెలియును. 34

నీవిట్లు కోపమునొందుటను జూడఁగా మాకువలె నీకంతగా మన్మథవ్యా
పారమునందు జ్ఞానములేనట్లు తోఁచుచున్నది. ఏలయనఁగా మన్మథవ్యాపార
పరుండగు మనుష్యుఁడు దేశకాలంబులంగాని ధర్మార్థంబులంగాని చూడఁడు.
నీకును మన్మథతంత్రపరిజ్ఞాన మున్నయెడ సుగ్రీవునివిషయమయి నీకిట్లు
కోపము గలుగదు. 35

శత్రువీరుల వధించునట్టి లక్ష్మణుఁడా! నాసమీపంబున నున్నవాఁడగు
టంజేసి మన్మథవ్యాపారంబులం దగిలి మన్మథావిష్టుం డగుటవలన నిర్లజ్జుఁ
డైయున్న నీతోఁబుట్టువును వానరేశ్వరు సుగ్రీవుని ఇంతవఱకు క్షమింపుము.

ధర్మంబునే యవలంబించి తపశ్చరణపరులయిన వారలును మోహమును
జయించిన వారలునగు మహర్షులుగూడ మన్మథునకు లోఁబడుచున్నారు.
ఇక స్వభావంబునఁ జపలుండగు వానరుఁడైన యీసుగ్రీవుఁడు కామసుఖం
బులం దగులుట యేమియాశ్చర్యము? అని తార లక్ష్మణునితోఁ జెప్పెను.

ఇత్యేవ ముక్త్వా వచనం మహార్థం
సా వానరీ లక్ష్మణ మప్రమేయమ్. ౫౭
పున స్సఖేలం మదవిహ్వలం చ
భర్తు ర్హితం వాక్య మిదం బభాషే,
ఉద్యోగస్తు చిరాజ్ఞప్త స్సుగ్రీవేణ నకో త్తమ!. ౫౮
కామ స్యాపి విధేయేన తవార్థప్రతిసాధనే,

ఆగతా హి మహావీర్యా హరయః కామరూపిణః. ౫౯
కోటీశతసహస్రాణి నానానగనివాసినః,
త దాగచ్ఛ మహాబాహో! చారిత్రం రక్షితం త్వయా. ౬౦
అచ్ఛలం మిత్రభావేన సతాం దారావలోకనమ్,

తారయా చాభ్యనుజ్ఞాత స్త్వరయా చాపి చోదితః. ౬౧
ప్రవివేశ మహాబాహు రభ్యన్తర మరిన్దమః,

తత సుగ్రీవ మాసీనం కాఞ్చనే పరమాసనే. ౬౨
మహార్హాస్తరణోపేతే దదర్శాదిత్యసన్నిభమ్,
దివ్యాభరణచిత్రాఙ్గం దివ్యరూపం యశస్వినమ్. ౬౩
దివ్యమాల్యామ్బరధరం మహేన్ద్రమివ దుర్జయమ్,
దివ్యాభరణమాల్యాభిః ప్రమదాభి స్సమావృతమ్. ౬౪

ఆతార యిట్లు అప్రమేయుండగు లక్ష్మణునితో అధికమయిన యర్థము గలమాటలు పలికి మరల లక్ష్మణునింజూచి విలాసంబును బానమదంబుచేఁ దొట్రుపాటును గదురఁ దనపెనిమిటికి హితకరంబగు నీమాటం జెప్పెను. ౫౪

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! సుగ్రీవుఁడు మన్మథవ్యాపారపరుఁడైయున్నను మఱియు నూరకున్నవాఁడు కాఁడు. మీకార్యమును సాధించుటకై ప్రయత్నము సేయుటకు మాత్రము చాలకాలముక్రిందనే వానరుల కాజ్ఞాపించినాఁడు. ౫౫

మహోపరాక్రమశాలులును గామరూపులునగు వానరవీరులు నానా పర్వతంబులనుండి అనేకలక్షలకోట్లమంది వచ్చియున్నారుగదా! ౫౬

మహాబాహుఁడవగు లక్ష్మణుఁడా! అట్లుకావున లోపలికి రమ్ము. నీవు అంతఃపుర స్త్రీలున్నచోటికి రాఁగూడదని దూరమునసే నిలుచుటచేత సదాచారము ననుష్ఠించినవాఁడవైతివి. తమమిత్రులగు వారిభార్యలను జూచుట దోషములేదు. అని తార లక్ష్మణునితోఁ జెప్పెను. ౫౭

మహాబాహుఁడును శత్రువుల నణఁగఁద్రొక్కఁజాలినవాఁడునగులక్ష్మణుండు తారయు లోనికిరమ్మని పిలుచుటవలనను రామకార్యమునంచలి త్వరవలనను అంతఃపురంబులోనికిఁ బోయెను. ౫౮

అంత లక్ష్మణుఁడు ఉత్తమమయిన యాస్తరణముతోఁగూడిన కాంచనమయంబగు సింహాసనంబునంగూర్చున్నవాఁడును సూర్యసమానుఁడును ఉత్తమంబులగు నాభరణంబులు ధరించినవాఁడగుటంజేసి నానావర్ణములయిన తతాక్షంతులతో నొప్పుచున్నవాఁడును శ్రేష్ఠమయిన రూపముగలవాఁడును గీర్తిసంపన్నుండును శ్రేష్ఠములయిన పూలమాలికలను వస్త్రంబులను ధరించినవాఁడును దేవేంద్రుఁడుంబోలె దుర్జయుఁండును దివ్యంబులగు భూషణంబులును మాలికలును ధరించినస్త్రీలచేఁ బరివేష్టితుఁడైయున్నవాఁడునగు సుగ్రీవుం జూచెను. ౫౯-౬౪

సంరబ్ధతరరక్తాక్షో బభూవాన్తక సన్నిభః,

రుమాం తు వీరః పరిరభ్య గాఢం
వరాసనస్థో వరహేమవర్ణః.
దదర్శ సౌమిత్రి మదీనసత్త్వం
విశాలనేత్ర స్సువిశాలనేత్రమ్. ౫౫

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే త్రయస్త్రింశస్సర్గః.

చతుస్త్రింశస్సర్గః.

తమప్రతిహతం క్రుద్ధం ప్రవిష్టం పురుషర్షభమ్,
సుగ్రీవో లక్ష్మణం దృష్ట్వా బభూవ వ్యథితేన్ద్రియః. ౧

క్రుద్ధం నిశ్వసమానం తం ప్రదీప్త మివ తేజసా,
భ్రాతు ర్వ్యసనసంతప్తం దృష్ట్వా దశరథాత్మజమ్. ౨
ఉత్పపాత హరిశ్రేష్ఠో హిత్వా సౌవర్ణ మాసనమ్,
మహాన్మ హేన్ద్రస్య యథా స్వలంకృత ఇవ ధ్వజః. ౩

ఉత్పత న్త మనూత్పేతూ రుమా ప్రభృతయః స్త్రియః,
సుగ్రీవం గగనే పూర్ణచన్ద్రం తారాగణా ఇవ. ౪

సంరక్తనయనః శ్రీమా న్వీచచాలకృతాఞ్జలిః,
బభూవావస్థిత స్తత్ర కల్పవృక్షో మహానివ. ౫

లక్ష్మణుడు అట్లు స్త్రీలనడుమఁ జేరోలగంబునఁ గామతంత్రుఁడై యున్న సుగ్రీవుం జూచి పరమకుపితుఁడై యెట్టినికన్నులతోఁ యమునివలె భయంకరుఁ డయ్యెను.

అట్లు రుమను గాఢంబుగాఁ గౌఁగిటం జేర్చి సింహాసనంబునం గూర్చుండియున్న తప్తకాంచనవర్ణుండును విశాలంబులగు కన్నులుకలవాఁడు నగు సుగ్రీవుఁడు మఱియు విశాలములయిన నయనంబులుగలవాఁడును మహాబలుండు నగు లక్ష్మణుం జూచెను. ౬౫

ఇది ముప్పదిమూఁడవసర్గము

ముప్పదినాలుగవసర్గము

అట్లంతఃపురంబు ప్రవేశించి తనయొద్దకువచ్చిన ఎదురులేనివాఁడును గుపితుఁడును బురుషశ్రేష్ఠుఁడునగు లక్ష్మణుం జూచి సుగ్రీవుఁడు భయంబు నొందెను. ౧

ఆన్నయగురామునకు వ్యసనముగలుగుటకై పరితపించుచుఁ గుపితుఁడై యూర్పులు నిగుడించుచుఁ జేజోవిశేషంబున మండినట్లున్నదశరథకుమారు లక్ష్మణుంజూచి సుగ్రీవుఁడు ఉన్నతంబగుకాంచనసింహాసనంబునుండి నేలకు డిగ్గి యంత్సవార్థమయి యెత్తఁబడు నలంకృతమయిన దేవేంద్రధ్వజమువలె లేచి నిలుచుండెను. ౨,౩

ఆకాశమునం బూర్ణచంద్రుఁ డుదయింపఁగానే వెంబడి నక్షత్రము లుదయించునట్లు సుగ్రీవుఁడు లేవఁగానే యతనివెంబడి రుమ మొదలగు స్త్రీలందఱు లేచిరి. ౪

పానమదంబునను మన్మథావేశంబునను మిక్కిలియుం నెట్టినైన నయనంబులతోఁగూడిన శ్రీమంతుఁడగు సుగ్రీవుఁడు చేమోడ్పుగీలించి లక్ష్మణు నెదురొక్కని గొప్పకల్పవృక్షంబువలె నిలువఁబడియుండెను. ౫

రుమాద్వితీయం సుగ్రీవం నారీమధ్యగతం స్థితమ్,
అబ్రవీ ల్లక్ష్మణః క్రుద్ధ స్తారం శశినం యథా. ౬

సత్త్వాభిజనసంపన్న స్సానుక్రోశో జితేన్ద్రియః,
కృతజ్ఞ స్సత్యవాదీ చ రాజా లోకే మహీయతే. ౭

యస్తు రాజా స్థితో ఽధర్మే మిత్రాణా ముపకారిణామ్,
మిథ్యాప్రతిజ్ఞాం కురుతే కో నృశంసతర స్తతః. ౮

శత మశ్వానృతే హన్తి సహస్రంతు గవానృతే,
ఆత్మానం స్వజనం హన్తి పురుషః పురుషానృతే. ౯

పూర్వం కృతార్థో మిత్రాణాం న త త్ప్రతికరోతి యః,
కృతఘ్న స్సర్వభూతానాం స వధ్యో ఽయ ప్లవగేశ్వర!. ౧౦

గీతో ఽయం బ్రహ్మణా శ్లోక స్సర్వలోకనమస్కృతః,
దృష్ట్వా కృతఘ్నం క్రుద్ధేన త న్నిబోధ ప్లవఙ్గమ!. ౧౧

బ్రహ్మఘ్నే చ సురాపే చ చోరే భగ్నవ్రతే తథా,
నిష్కృతి ర్విహితా సద్భిః కృతఘ్నే నాస్తి నిష్కృతిః. ౧౨

నక్షత్రంబులనడుమఁ జంద్రుఁడుంబోలె స్త్రీలనడుమ నున్నవాఁడును రుమాసహితుఁడు నై నిలుచున్న సుగ్రీవుం జూచి లక్ష్మణుఁడు క్రుద్ధుఁడై యిట్లని పలికెను. ౬

బలవంతుండును సత్కులప్రసూతుండును ఆర్తులయెడఁ గనికరము గలవాఁడును జితేంద్రియుఁడును కృతజ్ఞుఁడును సత్యాఁబు పలుకువాఁడునగు రాజు లోకంబునం గొనియాడఁబడును. ౭

ఏరాజయితే అధర్మపరుఁడై తనకుమున్నుపకారము గావించిన మిత్రులకు అసత్యమయిన ప్రతిజ్ఞచేయంనో అతనికన్నను బాపిష్ఠుఁడు ప్రపంచమున నెవ్వఁడును లేఁడు. ౮

పురుషుఁడు ఒకగుట్టిము విషయమయి యసత్య మాడినయెడ నూఱు గుట్టిములను వధించినపాపమును బొందును. గోవువిషయమయి యసత్యమాడిన యెడ వేయిగోవులం జంపిన దోషమునొందును. అట్లు పురుషునివిషయమయి యసత్యమాడినపక్షమున ఆత్మహత్యయుం స్వజనహత్యయుఁ జేసిన పాపమునొందును. ఇఁక మహాపురుషుఁడగు రాముని విషయమయి యసత్యమాడినం జెప్పవలయునా? ౯

వానరరాజా! ముందు మిత్రులచేఁ దనకార్యము చేయించుకొని మాట ప్రకారము ఎవఁడు తనకార్యము గావించి యామిత్రులకార్యమును జేయఁడో అతఁడు కృతఘ్నుఁడనఁబడును. అతని నేప్రాణికాని వధింపవచ్చును. ౧౦

వానరుఁడా! పూర్వము స్వాయంభువమనువు కృతఘ్నునిఁజూచి కుపితుఁడై సమస్తలోకములచేతను బూజింపఁబడుచున్నయీశ్లోకమును జెప్పెను. దానిం బఠించెద వినుము. ౧౧

మహాపాతకములైన బ్రహ్మహత్య సురాపానము బ్రాహ్మణస్వర్ణస్తేయము గురుభార్యాగమనము గావించినవారలకుఁ బ్రాయశ్చిత్తము పెద్దలచే విధింపఁబడియున్నదిగాని కృతఘ్ననకుమాత్రము ప్రాయశ్చిత్తమే లేదు. అని స్వాయంభువమనువు చెప్పెను. ౧౨

అనార్య స్త్వం కృతఘ్న శ్చ మిథ్యావాదీ చ వానర!,
పూర్వం కృతార్థో రామస్య న.త త్ప్రతికరోషి యత్. ౧౩

నను నామ కృతార్థేన త్వయా రామస్య వానర,
సీతాయా మార్గణే యత్నః కర్తవ్యః కృత మిచ్ఛతా. ౧౪

స త్వం గ్రామ్యేషు భోగేషు సక్తో మిథ్యాప్రతిశ్రవః,
నత్వాం రామో విజానీతే సర్పం మణ్డూకరావిణమ్. ౧౫

మహాభాగేన రామేణ పాపః కరుణవేదినా,
హరీణాం ప్రాపితో రాజ్యం త్వం దురాత్మా మహాత్మనా. ౧౬
కృతం చే న్నాభిజానీషే రామ స్యాక్లిష్టకర్మణః,
సద్య స్త్వం నిశితై ర్బాణై ర్హతో ద్రక్ష్యసి వాలినమ్. ౧౭

న చ సంకుచితః పన్థా యేన వాలీ హతో గతః,
సమయే తిష్ఠ సుగ్రీవ! మా వాలిపథ మన్వగాః. ౧౮

న నూన మిక్ష్వాకువరస్య కార్ముక
చ్యుతా శరా స్త్వాశ్యసి వజ్రసన్నిభాన్,

సుగ్రీవుఁడా! నీవు ముందుగా రామునిచే నీకార్యము చేయించుకొని కృతార్థుఁడవయి పిమ్మట నీవు చెప్పినమాటప్రకారము రామునికార్యమును గావింపకమాట దప్పితివి కావున నీవు దుర్మార్గుఁడవు కృతఘ్నుఁడవు అసత్యము పలికినవాఁడవు నైతివి. ౧౩

ఓయి వానరుఁడా! నీవు కృతఘ్నుఁడవుగాక రాముఁడు నీకుఁ జేసిన యుపకారమును మఱవకయే యున్నవాఁడవగుదువేని రామునిచే నీవు కృతార్థుఁడవైతివి కావున నీవు తగిన ప్రయత్నముచేసి సీతను వెదకింపవలయును గదా! ౧౪

కప్పలను మ్రింగుటకై కప్పలు దనసమీపంబునకు వచ్చుటకు సర్పము కప్పవలె నఱచునట్లు నీవు మొదట కార్యార్థము సత్యవంతుఁడవుగా నభినయించి యిపుడు గ్రామ్యంబులగు విషయసుఖంబులం దగిలి ప్రతిజ్ఞదప్పినావు. నీవు కప్పవలె నఱచునట్టి సర్పమువంటివాఁడవని రామునకుఁ దెలియలేదు. ౧౫

మహానుభావుఁడును దయానిధియును మహోత్సాహుఁడునగు రాముఁడు నీవు దురాత్ముఁడవు పాపిష్ఠుఁడవని తెలియక నీకు వానరరాజ్యం బొసంగెను. ౧౬

నీవు ఎంతటి కార్యమునైనను శ్రమములేకయగావించునట్టి రాముఁడు గావించినయుపకారమును మఱతువేనియిప్పుడే తీక్ష్ణబాణంబుల నిన్ను వధించి వాలియొద్ద కనిపెదను. ౧౭

సుగ్రీవుఁడా! వాలి హతుఁడై యేమార్గమునం బోయినాఁడో ఆ దారి యివుడు మూయఁబడినదికాదు; కావున నీవు చేసినప్రతిజ్ఞను నెఱవేర్పుము; వాలి పోయినమార్గంబునం బోకుము. ౧౮

నీవు ఇక్ష్వాకువంశంబునం బుట్టినవారిలో నుత్తముఁడగు రామునిధను స్సునుండి వెడలినట్టి వజ్రసమానంబులగు బాణంబులను ఇంకను జక్కగాఁ జూచినవాఁడవుకావు కాఁబోలు; కావుననే యిట్లు మనసునసైసను రాము

తత స్సుఖం నామనిషేవసే సుఖీ
న రామకార్యం మనసాఽప్యవేక్షసే. ౧౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే చతుస్త్రింశస్సర్గః.

పఞ్చత్రింశస్సర్గః

తథా బ్రువాణం సౌమిత్రిం ప్రదీప్త మివ తేజసా,
అబ్రవీ ల్లక్ష్మణం తారా తారాధిపనిభాననా. ౧

నైవం లక్ష్మణ! వక్తవ్యో నాయం పరుష మర్హతి,
హరీణా మీశ్వర శ్శ్రోతుం తవ వక్త్రాద్విశేషతః. ౨

నై వాకృతజ్ఞ స్సుగ్రీవో న శఠోనాపి దారుణః,
నై వానృతకథో వీర! న జిహ్మశ్చ కపీశ్వరః. ౩

ఉపకారం కృతం వీరో నాప్యయం విస్మృతః కపిః,
రామేణ వీర! సుగ్రీవో య దనైశ్వ ర్యదుష్కరం రణే. ౪

రామప్రసాదా త్కీర్తిం చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
ప్రాప్తవా నిహ సుగ్రీవో రుమాం మాం చ పరన్తప!. ౫

సుదుఃఖం శయితః పూర్వం ప్రా ప్యేదం సుఖ ముత్తమమ్,
ప్రాప్తకాలం నజానీతే విశ్వామిత్రో యథా మునిః. ౬

కార్యంబు దలఁపక విషయసుఖంబుల ననుభవించుచు ఎంతమాత్రము భయము లేక సుఖముగా నున్నావు. అని లక్ష్మణుఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౯౯

ఇది ముప్పదినాలుగవసర్గము.

ముప్పదిరైదవ సర్గము

అట్లు పరుషంబుగాఁ బలుకుచుఁదేజోవిశేషంబున మండుచున్నట్లున్న సుమిత్రాపుత్రుఁడగు లక్ష్మణుం జూచి చంద్రబింబముఁబోలి మోఁగంబుగలతార యిట్లని చెప్పెను. ౧

లక్ష్మణుఁడా! నీ వట్లు చెప్పవలదు; వానరేశ్వరుఁడగు నీసుగ్రీవుఁడు పరుషవాక్య మాడఁదగినవాఁడుగాఁడు; అందుఁ బ్రియమిత్రుఁడవయిన నీవే యిట్లు పరుషమాడుట యుక్తమా? ౨

వీరుఁడవగు లక్ష్మణుఁడా! వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు కృతఘ్నుఁడు గాని వంచకుఁడుకాని క్రూరుఁడుకాని అనృతమాడువాఁడుకాని కుటిలుఁడు కాని యెంతమాత్రము కాఁడు. ౩

వీరుఁడవగు లక్ష్మణుఁడా! వీరుఁడవగు నీసుగ్రీవుఁడు రాముఁడు తనకు యుద్ధంబునఁ గావించిన యితరులకుఁ జేయనసాధ్యమగు మహోపకారము నెంతమాత్రము మఱచినవాఁడును కాఁడు. ౪

శత్రువులఁ దపింపఁజేయునట్టి లక్ష్మణుఁడా! రాము ననుగ్రహంబుననే సుగ్రీవుఁ డిపుడు యశస్సును శాశ్వతంబయిన వానరరాజ్యంబును భార్యయగు రుమను నన్నును బొందినాఁడు. ౫

ఈసుగ్రీవుఁడు మున్ను బహుకాలము చాలఁగష్టముతోఁ గొండలపై తాళ్లిఅప్పలలో నొంటిమెయిఁ బరుండియున్నవాఁడు కావున నిపుడు ఇన్నిహా సుఖమునుబొంది మున్ను విశ్వామిత్రమహాముని మేనకంగూడి కాలమును మఱచినట్లు రాముని తోఁజెప్పిన సంకేతకాలము వచ్చినసంగతి తెలియ కున్నాఁడు. ౬

ఘృతాచ్యాం కిల సంసక్తో దశవర్షాణి లక్ష్మణ!,
అహోఽమన్యత ధర్మాత్మా విశ్వామిత్రో మహామునిః. ౬

సహి ప్రాప్తం న జానీతే కాలం కాలవిదాం వరః,
విశ్వామిత్రో మహాతేజాః కింపున ర్దశరథం పృథగ్జనః. ౭

దేహధర్మం గత స్యాస్య పరిక్రాన్తస్య లక్ష్మణ!,
అవితృప్తస్య కామేషు కామం క్షన్తు మి హార్హసి. ౮

నచ రోషవశం తాత! గన్తు మర్హసి లక్ష్మణ!,
నిశ్చయార్థ మవిజ్ఞాయ సహసా ప్రాకృతో యథా. ౯
సత్త్వయుక్తా హి పురుషా స్త్వద్విధాః పురుషర్షభ!,
అవిమృశ్య న రోషస్య సహసా యాన్తి వశ్యతామ్. ౧౦

ప్రసాదయే త్వాం ధర్మజ్ఞ! సుగ్రీవార్థే సమాహితా,
మహా న్రోషసముత్పన్న స్సంరమ్భ స్త్యజ్యతా మయమ్. ౧౧

రుమాం మాం కపిరాజ్యం చ ధనధాన్యవసూనిచ,
రామప్రియార్థం సుగ్రీవ స్త్యజే దితి మతిర్మమ. ౧౨

సమానేష్యతి సుగ్రీవ స్సీతయా సహ రాఘవమ్,
శశాఙ్క మివ రోహిణ్యా నిహత్వా రావణం రణే. ౧౩
శతకోటిసహస్రాణి లఙ్కాయాం కిల రాక్షసాః,
అయుతాని చ షట్త్రింశ త్సహస్రాణి శతాని చ. ౧౪

లక్ష్మణుఁడా! పూర్వము మహాతపస్సంపన్నుఁడగు విశ్వామిత్రమహాముని మేనకతోఁ డి మన్మథసుఖంబులం దగిలి పదిసంవత్సరముల నొక పగలుగాఁ దలంచెనుగదా! ౭

మహాతపస్సంపన్నుఁడును సమస్త ధర్మములును దెలిసినవాఁడును కాలజ్ఞులలో నుత్తముఁడునగు మహర్షియయిన విశ్వామిత్రుఁడే మన్మథసుఖంబులం దగిలి కాలము నెఱుఁగడఁయ్యె. ఇఁక నితరునిసంగతి చెప్పనేల? ౮

లక్ష్మణుఁడా! బహుకాలము కష్టపడి యలసి యిపుడు శరీరస్వభావమయిన మన్మథవ్యాపారమునం జిక్కి మన్మథసుఖంబులం దృప్తిఁజెందక చపలుఁడైయున్నవాఁడు కావున సుగ్రీవుఁడు స్త్రీలోలుఁ డైయుండ్నాఁడన్న తప్పు నిపుడు క్షమింపుము. ౯

న్యాయనా లక్ష్మణుఁడా! నీవు సుగ్రీవుని వాస్తవాభిప్రాయము దెలియక యాలోచింపక ప్రాకృతునియట్లు కోపమునొందుట యుక్తముకాదు. ౧౦

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! నీయట్టి సత్త్వగుణవంతులగు మహాపురుషులు యుక్తాయుక్తంబులు విమర్శింపక తటాలునఁ గోపంబు వహింతురా? ౧౧

లక్ష్మణుఁడా! నీవు సమస్తధర్మములు దెలిసినవాఁడవు; సుగ్రీవుని నిమిత్తమయి నేను వేఁడుకొనుచున్నాను; ఈమహాక్రోధంబును సంభ్రమంబును వదలి ప్రసన్నుండవగుము. ౧౨

రామసంతోషార్థమయి సుగ్రీవుఁడు భార్యయగు రుమను నన్నును వానరరాజ్యమును ధనములను ధాన్యములను రత్నములను సర్వమును విడుచునని న్యాయభిప్రాయము. ౧౩

సుగ్రీవుఁడు యుద్ధంబున రావణుని వధించి రోహిణీచంద్రులకుంబోలె సీతకును రామునకును సమాగమంబు సేయఁగలఁడు. ౧౪

లంకాపురియందు రాక్షసులు లక్షకోటుల మూఁడులక్షల యఱువది వేలమంది యుండుటయగాక మఱియుండఁబెక్కులక్షల రాక్షసు లున్నారు. ౧౫

అహత్వా తాం శ్చ దుర్ధర్షా న్రాక్షసా న్కామరూపిణః,
న శక్యో రావణో హన్తుం యేన సా మైథిలీ హృతా. ౧౬
తేన శక్యా రణే హన్తు మసహాయేన లక్ష్మణ!,
రావణస్య క్రూరకర్మా చ సుగ్రీవేణ విశేషతః. ౧౭

ఏవ మాఖ్యాతవా న్వాలీ స హ్యభిజ్ఞో హరీశ్వరః,
ఆగమస్తు న మే వ్యక్త శ్శ్రీవా త్తస్మాద్బ్రవీ మ్యహమ్. ౧౮

త్వత్సహాయనిమి త్తం వై ప్రేషితా హరిపుఙ్గవాః,
ఆనేతుం వానరా న్కోట్యో సుబహూ న్హరియూథపాన్. ౧౯
తాంశ్చ ప్రతీక్షమాణోఽయంవిక్రాన్తా న్సుమహాబలాన్,
రాఘవస్యార్థసిద్ధ్యర్థం న నిర్యాతి హరీశ్వరః. ౨౦

కృతాతు సంస్థా సౌమిత్రే! సుగ్రీవేణ యథా పురా,
అద్య తై ర్వానరై స్సర్వై ర్గన్తవ్యం మహాబలైః. ౨౧

ఋక్షకోటిసహస్రాణి గోలాఙ్గూలశతాని చ,
అద్యతా న్వా ముపయాస్యన్తి జహి కోప మరిన్దమ!. ౨౨
కోట్యోఽనే కాస్తు కాకుత్స్థ! కపీనాం దీప్తతేజసామ్,
తవహి ముఖ మిదం నిరీక్ష్యకోపా
త్ప్రతజనిభే నయనే నిరీక్షమాణాః,

మహాబలశాలులును గామరూపులునగు నారాక్షసుల నందఱి వధించి కాని సీతం గొనిపోయిన రావణుని వధింప నలవిగాదు. ౬౬

లక్ష్మణుఁడా ! యద్ధంబున నారాక్షసులను వధించుట వానరసైన్య సాహాయ్యము లేనియెడ సుగ్రీవునకు శక్యముగాదు; భయంకరములయిన కార్యములుసేయఁనట్టి రావణుని వధించుట మఱియు శక్యముకాదు. ౬౭

వానరేశ్వరుఁడగు వాలి ఈరావణునిసంగతియంతయుఁ దెలిసినవాఁడు కావున ఈవిషయము చెప్పినాఁడు. నాకేమో సాక్షాత్తుగాఁ దెలియదు. అతని వలన వింటిని గావునఁ జెప్పుచున్నాను. ౬౮

మీకార్యార్థమయియే యద్ధమునిమిత్తము వానరవీరుల నందఱిను దీసి కొనివచ్చుటకై సుగ్రీవుఁడు వానరులం బంపియున్నాఁడు. ౬౯

ఈవానరరాజు సుగ్రీవుఁడు పరాక్రమవంతులును మహాబలశాలులునగు నావానరవీరుల రాక కెదురుచూచుచున్నాఁడు కావున రామకార్యార్థమయి యింకఁ బ్రయత్నింపలేదు. ౭౦

లక్ష్మణుఁడా! నీవు వచ్చుటకు మున్నె సుగ్రీవుఁడు రామకార్యార్థము వానరులసైన్యమునిన్నియుం నిచటికి వచ్చుటకై, "త్రిపంచరాత్రా దూర్ధ్వం యఃప్రాప్తు యాస్యేహవానరః, తస్య ప్రాణాంతికోదండో నాత్ర కార్యావిచారణా" (పదునైదుదినములకుమీఁద ఏవానరుఁడిచటికి రాకయుండునో అతనికి మరణదండనము విధింపఁబడును. ఇందు సందియములేదు.) అని యాజ్ఞ గావించియున్నాఁడు. కావున ఆప్రకారమున మహాబలశాలులగు వానరులందఱు నేటిదినమున నిచటికి రావలయును. ౭౧

శత్రువులవధించుటకై లక్ష్మణుఁడా! మహాతేజులగు పెక్కుకోట్లవానరులును పెక్కువేలకోట్ల భల్లూకవీరులును అనేకులు గోలాంగూలవీరులును ఇపుడు నిన్ను సేవింపఁగలరు. కోపమువదలి ప్రసన్నుఁడవగుము. ౭౨

సుగ్రీవుని భార్యలందఱు నీముఖంబుఁజూచి మున్ను వాలివధభయము ననుభవించినవారగుటంజేసి యట్లేమని యవునో యని సందేహించినవార

హరివరవనితా న యా న్తి శా న్తిం
ప్రథమభయస్య హి శఙ్కితా స్తు సర్వాః. 13

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చత్రింశస్సర్గః.

షట్త్రింశస్సర్గః

ఇత్యు క్త స్తారయా వాక్యం ప్రశ్రితం ధర్మసంహితమ్,
మృదుస్వభావ స్సౌమిత్రిః ప్రతిజగ్రాహ తద్వచః. 1

తస్మి న్ప్రతిగృహీతేతు వాక్యే హరిగణేశ్వరః,
లక్ష్మణా త్సుమహా త్రాసం వస్త్రం స్రగ్ని మి వాత్యజత్. 2

తతః కణ్ఠగతం మాల్యం చిత్రం బహుగుణం మహత్,
చిచ్ఛేద విమద శ్చాసీ త్సుగ్రీవో వానరేశ్వరః. 3

స లక్ష్మణం భీమబలం సర్వవానరసత్తమః,
అబ్రవీ త్ప్రశ్రితం వాక్యం సుగ్రీవస్సంప్రహర్షయన్. 4

ప్రణష్టా శ్రీ శ్చ కీర్తి శ్చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
రామప్రసాదా త్సౌమిత్రే! పునః ప్రాప్త మిదం మయా. 5

క శ్శక్త స్తస్య దేవస్య ఖ్యాతస్య స్వేన కర్మణా,
తాదృశం విక్రమం వీర! ప్రతికర్తు మరిన్దమ!. 6

సీతాం ప్రాప్స్యతి ధర్మాత్మా వధిష్యతి చ రావణమ్,
సహాయమాత్రేణ మయా రాఘవ స్యేన తేజసా. 7

లయి కోపంబున నెత్తురువలె నెఱ్ఱగానున్న నీనయనంబులం జూచి మహా భయంబునొంది యెంతమాత్రము నెమ్మదినొందకున్నారు. కాఁబట్టి శీఘ్రముగా నీవు కోపంబు విడిచి ప్రసన్నుఁడవగుము. అని తార లక్ష్మణునితోఁ జెప్పెను.

ఇది ముప్పదిరైదవసర్గము.

ముప్పదియాఱవ సర్గము

లక్ష్మణుఁడు ఇట్లు తారచెప్పిన వినయముతోను ధర్మముతోనుగూడిన మాటనువిని మెత్తనిస్వభావముగలవాఁ డగుటవలన నాబిడమాట నంగీకరించి కోపంబువదలి ప్రసన్నుఁడయ్యెను. ౧

లక్ష్మణుఁడు తారమాటనంగీకరించి ప్రసన్నుఁడుకాఁగానే సుగ్రీవుఁడు తడిసినవస్త్రమును వదలునట్లు లక్ష్మణునివలని మహాభయంబును వదలి నిర్భయుఁడయ్యెను. ౨

అంత వానరరాజయిన సుగ్రీవుఁడు చిత్రవర్ణంబును మిక్కిలియుఁ సుగంధంబుగలదియునగు కంఠంబున ధరించియున్న దివ్యమయిన పుష్పమాలికను దెంపివేసి మనస్థమదంబునం జొక్కియుండుటను వదలెను. ౩

సమస్తవానరులలోను శ్రేష్ఠుఁడగు నాసుగ్రీవుఁడు మహాబలుఁడగు లక్ష్మణుఁ జూచి యతనికి సంతోషంబు గలిగించుచు సవినయముగా నిట్లని చెప్పెను. ౪

లక్ష్మణుఁడా! నన్నువదలి పోయియుండిన సంపదయుఁగీర్తియుఁ శాశ్వతమయిన వానరరాజ్యంబును ఇవన్నియుం నాకు రాముని యనుగ్రహంబునఁ బ్రాప్తించినవికాని వేఱుగాదు. ౫

శత్రువధంబు నేయునట్టి వీరుఁడవగు లక్ష్మణుఁడా! తనకార్యముచేతఁ బ్రసిద్ధినొందిన యమ్మహాపురుషుఁడు రామునఁడు పరాక్రమంబుచేఁ గావించిన యమ్మహోపకారమునకుఁ బ్రత్యుపకారము నెవఁడు గావింపఁగలఁడు? ౬

నేను తోడుమాత్రముగా నుండవలసినదేకాని ధర్మాత్ముఁడగు రాముఁడు తనపరాక్రమముచేతనే రావణుని వధించి సీతను బొందఁగలఁడు. ౭

సహాయకృత్యం కిం తస్య యేన సప్త మహాద్రుమాః,
శైలశ్చ వసుధా చైవ బాణే నైకేన దారితాః. ౯

ధను ర్విష్ఫారయానస్య యస్య శబ్దేన లక్ష్మణ!,
సశైలా కమ్పితా భూమి స్సహాయై స్తస్య కిన్నువై. ౮

అనుయాత్రాం నరేన్ద్రస్య కరిష్యేఽహం నరర్షభ!,
గచ్ఛతో రావణం హన్తుం వైరిణం సపురస్సరమ్. ౧౦

యది కించి దతిక్రాన్తం విశ్వాసా త్ప్రణయేన వా,
ప్రేష్యస్య క్షమితవ్యం మే న కశ్చి న్నాపరాధ్యతి. ౧౧

ఇతి తస్య బ్రువాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
అభవ ల్లక్ష్మణః ప్రీతః ప్రేమ్ణా చైవ మువాచ హ. ౧౨

సనాథా హి మమభార్యా సనాథో వాన రేశ్వర!,
త్వయా నాథేన సుగ్రీవ! ప్రశిష్టేన విశేషతః. ౧౩

యత్తే ప్రభావ స్సుగ్రీవ! యచ్చ తే శౌచ మార్జవమ్,
అర్హా స్త్వాం కపిరాజ్యస్య శ్రియం భోక్తు మనుత్తమామ్. ౧౪
సహాయేన చ సుగ్రీవ! త్వయా రామః ప్రతాపవాన్,
వధిష్యతి రణే శత్రూ నచిరాన్నాత్ర సంశయః. ౧౫

ధర్మజ్ఞస్య కృతజ్ఞస్య సంగ్రామే ష్వనివర్తినః,
ఉపపన్నంచ యుక్తం చ సుగ్రీవ! తవ భాషితమ్. ౧౬

ఏడుమహావృక్షంబులను బర్వతంబును భూమిని ఒక్కబాణంబున భేదించినట్టి మహావీరునకు మఱియొకని సాహాయ్య మేమి కావలసియున్నది?

లక్ష్మణుఁడా! రాముఁడు ధనువు నారిలాగి ధ్వనింపఁజేయఁగా నా ధ్వనికి భూమియఁ బర్వతంబులును జలించినవి. అట్టి మహావీరునకు సహాయం లచే నేమిపనియున్నది? ౯

పురుషశ్రేష్ఠుఁడగు లక్ష్మణుఁడా! శత్రువైన రావణునిసైన్యసమేతం బుగా వధింపరాముఁడు నడువ నేనతనివెంట నడువవలసినవాఁడనేకాని యత నికి సాహాయ్యము సేసెద ననుటకు నే నెంతవాఁడను? ౧౦

మిాభృత్యుఁడను నేను ఒకవేళ రాముఁడు నన్నేమియఁ జెప్పఁడని నమ్మకమువలనను స్నేహాతిశయమువలనను ఏమేని కొంచెము కాలాతిక్రమ ణముగావించియుండినయెడ నాతప్పును క్షమింపవలెను. లోకంబున నెవ్వఁడును దప్పుచేయనివాఁడులేఁడు. అని సుగ్రీవుఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౧

మహాత్ముఁడగు సుగ్రీవుఁడివ్విధంబునఁబలుకఁగానే లక్ష్మణుఁడు సంతు ష్టుఁడై సంతోషంబున నాసుగ్రీవునిఁ జూచి యిట్లని పలికెను. ౧౨

వానరరాజవగు సుగ్రీవుఁడా! నీవు నాథుఁడవై యుండును విశేషించి రామునిపట్ల వినయసంపన్నుఁడవై యుండుటచేత నాయన్న రాముఁడు అన్నివిధములను సనాథుఁడు. ౧౩

సుగ్రీవుఁడా! నీప్రభావము నీకౌచము ఈరెంటినిఁజూడ ఈసర్వో త్తమమయిన వానరరాజ్యలక్ష్మి ననుభవించుటకు నీవే తగినవాఁడవు. ౧౪

సుగ్రీవుఁడా! నీవు సహాయుఁడవుగా నుండఁగా నిఁక బరాక్రమ వంతుఁడగు రాముఁడు క్షణమునఁనే యుద్ధంబున శత్రువుల నందఱి వధింపఁ గలఁడు; ఇఁక సందేహములేదు. ౧౫

సుగ్రీవుఁడా! నీవు చెప్పినమాట ధర్మజ్ఞుఁడును తనకుఁ గావించిన యుపకారిమును మఱువనివాఁడును యుద్ధంబులందు వెనుదీయనివాఁడును జెప్పఁ దగినమాటగాను యుక్తముగాను నున్నది. ౧౬

దోషజ్ఞస్సతి సామర్థ్యే కోఽన్యో భాషితు మర్హతి,
వర్జయిత్వా మమ జ్యేష్ఠం త్వాం చ వానరసత్తమ!. ౧౬

సదృశశ్చాసి రామస్య విక్రమేణ బలేన చ,
సహాయో దైవతై ర్దత్త శ్చిరాయ హరిపుఙ్గవ!. ౧౭

కింతు శీఘ్రి మితో వీర! నిష్క్రామ త్వం మయా సహ,
సాన్త్వయస్వ వయస్యం త్వం భార్యాహరణకర్శితమ్. ౧౮

య చ్చ శోకాభిభూతస్య శ్రుత్వా రామస్య భాషితమ్,
మయా త్వం పరుషా ణ్యుక్త స్తచ్చ త్వం క్షన్తు మర్హసి. ౧౯

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే పత్రింశస్సర్గః.

సప్తత్రింశస్సర్గః

ఏవ ముక్తస్తు సుగ్రీవో లక్ష్మణేన మహాత్మనా,
హనూమన్తం స్థితం పార్శ్వే సచివం త్వీద మబ్రవీత్. ౧

మహేన్ద్రే హిమవ ద్వింధ్యే కైలాసశిఖరేషు చ,
మన్దరే పాణ్డుశిఖరే పశ్చాత్పే లేషు యే స్థితాః. ౨

తరుణాదిత్యవర్ణేషు భ్రాజమానేషు సర్వతః,
పర్వతేషు సముద్రాన్తే పశ్చిమాయాం చ యే దిశి. ౩

ఆదిత్యభవనే చైవ గిరౌ సన్ధ్యాభ్రసన్నిభే,
పద్మతాళవనం భీమం సంశ్రితా హరిపుఙ్గవాః. ౪

వానరశ్రేష్ఠుఁడవగు సుగ్రీవుఁడా! నాయన్న రాముఁడును నీవును దక్క నిగ్రహానుగ్రహంబుల సమర్థులయియుండియు తమదోషంబు దెలిసి తాము తప్పుచేసినది వాస్తవమని చెప్పువార లితరు లెవ్వరున్నారు? ౧౬

వానరోత్తముఁడా! మఱియుం నీవు పరాక్రమంబునను బలంబునను రామునకు సరియయినవాఁడవు; ఇంతకాలమునకు నిన్ను సహాయునిఁగా మాకు దైవత లొసంగిరికాని వేఱువిధమున నీయట్టివానిఁ బొందుట శక్యము కాదు. ౧౭

పరాక్రమవంతుఁడవగు సుగ్రీవుఁడా! మఱి యిప్పుడు చేయవలసినది యేమన్నను నీ విచ్చటనుండి శీఘ్రంబున నావెంబడి వచ్చి భార్యం గోలు పోయి పరితపించుచున్న నీమిత్రుని రాము నాశ్వాసింపుము. ౧౮

రాముఁడు పరమదుఃఖితుఁడై విలపించుటను జూచుటచే నేను నిన్నుఁ బరుషవచనంబు లాడినాను; నీవు దాని మనసున నుంచక క్షమింపవలెను. అని లక్ష్మణుఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౧౯

ఇది ముప్పదియా అఱసర్గము.

ముప్పదియేడవసర్గము

సుగ్రీవుఁడు ఇట్లు మహాత్ముఁడగు లక్ష్మణుఁడు చెప్పుటను విని తన పార్శ్వభాగంబున నిలువఁబడియున్న మంత్రిని హనుమంతుంజూచి యిట్లని పలికెను. ౧

మహేంద్రపర్వతమునందును హిమవత్పర్వతమునందును వింధ్యపర్వతమునందును మైలాసపర్వతమునందును తెల్లటిశిఖరములఁగల మందరపర్వతమునందును ఈయయిదుపర్వతములందు నివసించుచున్నవారలను పశ్చిమదిశయందలి సముద్రతీరంబున బాలసూర్యవర్ణంబులగు పర్వతంబుల నుండువారలను సంధ్యాకాలమేఘంబువలె నెఱ్ఱనైన సూర్యుఁడుదయించునట్టి యుదయపర్వతంబునందు భయంకరమయిన పద్మతాళవనంబునం దున్నవారలను

అఞ్జనామ్బుదసంకాశాగ కుఞ్జరప్రతిమౌజసః,
అఞ్జనే పర్వతే చైవ యే వసన్తి ప్లవఙ్గమాః. ౫
మనశ్శిలాగుహావాసా వానరాగ కనకప్రభాః,
మేరుపార్శ్వగతా శ్చైవ యే ధూమ్రగిరిసంశ్రితాః. ౬
తరుణాదిత్యవర్ణా శ్చ పర్వతే చ మహారుణే,
పిబన్తో మధు మైరేయం భీమవేగాగ ప్లవఙ్గమాః. ౭
వనేషు చ సురమ్యేషు సుగన్ధిషు మహాత్సుచ,
తాపసానాంచ రమ్యేషు వనాన్తేషు సమన్తతః. ౮
తాం స్తాం స్త్వమానయ క్షిప్రం పృథివ్యాం సర్వవానరాన్,
సామదానాదిభి స్సైన్యై రాశు ప్రేషయ వానరాన్. ౯

ప్రేషితాగ ప్రథమం యే చ మయా దూతా మహాజవాః,
త్వరణార్థం తు భూయ స్త్వం హరీం స్తంప్రేష యాపరాన్.౧౦

యే ప్రసక్తాశ్చ కామేషు దీర్ఘసూత్రా శ్చ వానరాః,
ఇహానయస్వ తాం స్తర్వాగ శీఘ్రం తు మమ శాసనాత్.౧౧

అహోభి ర్దశభి ర్యే చ నాగచ్ఛన్తి మమాజ్ఞయా,
హన్తవ్యా స్తే దురాత్మానో రాజశాసనదూషకాః. ౧౨
శతా న్యథ సహస్రాణాం కోట్య శ్చ మమ శాసనాత్,
ప్రయాన్తు కపిసింహానాం దిశో మమ మతే స్థితాః. ౧౩

మేఘపర్వతసంకాశా శ్ఛాదయన్త ఇ వామ్బరమ్,
ఘోరరూపాః కపిశ్రేష్ఠా యాన్తు మచ్ఛాసనా దితః. ౧౪

అంజనపర్వతంబున నివసించుచున్న కాటుకవలెను మేఘుంబువలెను నల్లనిమేను
గలవారలును ఏనుఁగులంతటి బలముగలవారలునగు వానరులను మళ్ళిలా
గుహాలయంబు నివసించునట్టి బంగారువంటి మేనుగలవానరులను మేరుపా
ర్శ్వంబున నున్నవారలను ధూమ్రపర్వతంబున నున్నవారలను మహోరుణపర్వ
తంబుననున్న బాలసూర్యునివలె నెఱ్ఱనిదేహముగలవానరులను మంచివాస
నతోఁగూడిన రమణీయంబులగు గొప్పవనంబులందు మైథేయమద్యము
ద్రాగుచు నివసించుచున్న భయంకరవేగులగు వానరులను మఱియుం రమణీయం
బులగున బుష్యాశ్రమవనంబులందు నివసించువారలను భూమండలంబున
నయ్యెప్రదేశంబులనుండు వానరుల నందఱను నీ విపుడు శీఘ్రంబున రప్పిం
పుము. ౫-౮

సమస్తవానరులంబిలుచుకొనివచ్చుటకై సామదానభేదదండోపాయం
బుల శీఘ్రంబుగా వానరుల నయ్యిస్థలంబులకుఁ బంపుము. ౯

నేను మొదట మహావేగులగు దూతలం బంపినానే, వారలు శీఘ్రం
బున సమస్తవానరులం గొనివచ్చునట్లు వారలఁ ద్వరపఱచుటకై నీవు మరల
నితరవానరులను వారలయొద్దకుఁ బంపుము. ౧౦

విషయసుఖంబులం దగిలియున్నవారలును సోమరితనంబున శిక్షం
బుగాఁ బనిచేయకుండువారలు నెవ్వ రెవరుగల రావానరుల నందఱ శిక్షం
బున నాయొద్దకుఁ బిలుచుకొనిరమ్ము. ౧౧

నామాజ్ఞ చొప్పున ఎవ్వరు పదిదినములకిచటికి రారో రాజాజ్ఞ నతి
క్రమించినందుకు ఆమర్బ్ధులగు వానరులందఱ వధింపవలెను. ౧౨

ఇంక ఈకిష్కింధయందుండునట్టి వానరవీరులు నాయాజ్ఞ ను
వర్తించువారలు అనేకలక్షలకొలంది అనేకకోట్లకొలంది అందఱను వానరులం
బిలుచుకొనివచ్చుటకై దిక్కులకుఁ బోవుదురుగాక. ౧౩

మేఘుంబులవలెను బర్వతంబులవలెను భయంకరమయిన యాకారము
గల వానరవీరులు నామాజ్ఞచే నిచటనుండి యాకాశంబు నాచ్ఛాదించు
వారలుంబోలెఁ జూపట్టుచు దిక్కులకుం బోవుదురుగాక. ౧౪

తే గతిజ్ఞా గతిం జ్ఞాత్వా పృథివ్యాం సర్వవానరాః,
ఆనయన్తు హరీం తర్వాం త్వరితా శ్శాసనా న్మమ. ౧౫

తస్య వానరరాజస్య శ్రుత్వా వాయుసుతో వచః,
దిక్షు సర్వాసు విక్రాన్తా న్ప్రేషయామాస వానరాన్, ౧౬
తే పదం విష్ణువిక్రాన్తం పతత్రిజ్యోతిరధ్వగాః,
ప్రయాతాః ప్రహితా రాజ్ఞా హరయ స్తత్క్షణేన వై. ౧౭
తే సముద్రేషు గిరిషు వనేషు చ సరస్సు చ,
వానరా వానరాం స్తర్వా న్రామహేతో రచోదయన్. ౧౮

మృత్యుకాలోపమ స్యాఽజ్ఞాం రాజరాజస్య వానరాః,
సుగ్రీవస్యాఽయయు శ్శ్రుత్వా స్సుగ్రీవభయదర్శినః. ౧౯

తత స్తేఽజ్ఞానసంకాశా గిరే స్తస్యా న్మహాజవాః,
తిస్రః కోట్యః ప్లవఙ్గానాం నిర్యయు ర్యత్ర రాఘవః. ౨౦
అస్తం గచ్ఛతి యత్రార్క స్తస్మి న్గిరివరే స్థితాః,
తప్తహేమమహాభాస స్తస్మా త్కోటీర్య దశ చ్యుతాః. ౨౧
కైలాసశిఖరేభ్య శ్చ సింహకేసరవర్చసామ్,
తతః కోటిసహస్రాణి వానరాణా ముపాగమన్. ౨౨

ఫలమూలేన జీవన్తో హిమవ న్త ముపాశ్రితాః,
తేషాం కోటిసహస్రాణాం సహస్రం సమవ ర్తత. ౨౩
అఙ్గారకసమానానాం భీమానాం భీమకర్మణామ్,
విన్ధ్య ద్వారకోటీనాం సహస్రా ణ్యపత న్ద్రుతమ్. ౨౪

వానరు లుండుస్థలంబులు దెలిసిన యవ్వానరులందఱు నాయాజ్ఞ చే నిపుడు శీఘ్రంబుగా నయ్యిష్టలంబులకుఁ బోయి భూమియుందలి సమస్తవానరులను బిలుచుకొని వత్తురుగాక. అని సుగ్రీవుఁడు హనుమంతునితోఁ జెప్పెను.

వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు వానరరాజయిన సుగ్రీవునిమాటను విని సమస్తదిక్కులకును బరాక్రమవంతులగు వానరులఁ బంపెను. ౧౬

అవ్వానరులు సుగ్రీవు నాజ్ఞను శిరసావహించి యాక్షణంబున పక్షులు నక్షత్రంబులు దిరుగునట్టి యాకాశ మార్గంబునం బోయిరి. ౧౭

ఆవానరులు రామకార్యార్థమయి సముద్రద్వీపములందును బర్వతంబులందును వనంబులందును గొలఁకులయందుమండు సమస్తవానరులకును రాజాజ్ఞం దెలిపిరి. ౧౮

రాజయిన సుగ్రీవుఁడు ప్రలయకాలమృత్యువువంటివాఁడు కావున నతనియాజ్ఞ వినఁగానే వానరులు సుగ్రీవుఁడు కఠినముగా దండించు నను భయంబున నందఱును వచ్చిరి. ౧౯

అంత రాముని నిమిత్తమయి అంజనపర్వతముయుండి కాటుకవలె నల్లని మేనుగలవారలును మహావేగులునగు మూఁడుకోట్లవానరులును బయలుదేఱిరి.

సూర్యుఁడస్తమయమునొందునట్టి యస్తగిరినుండి యప్పర్వతమునందు నివసించునట్టి తప్తకాంచనవర్ణులగు వానరులు పదికోట్లు వెడలిరి. ౨౧

అంతఁ గైలాసపర్వతశిరములనుండి సింహకేసరంబులవలె తెల్లని మేనుగల వానరులు వేయికోట్లమంది వచ్చిరి. ౨౨

ఫలమూలంబులం దినిజీవించుచు హిమవత్పర్వతంబున నివసించియుండు వానరులు పదిలక్షలకోట్లు వచ్చిరి. ౨౩

వింధ్యపర్వతమునుండి అంగారకునివలె నెఱ్ఱని దేహములుగల భయంకరాకారులును భయంకరమయిన కార్యములుగలవారలునగు వానరులు పెక్కువేలకోట్లు శీఘ్రంబునం బఱతెంచిరి. ౨౪

ఉత్తరోదవేలానిలయా స్తమాలవనవాసినః,
నారికేళాశనాశ్చైవ తేషాం సంఖ్యా న విద్యతే. 24

వనేభ్యో గహ్వరేభ్య శ్చ సరిద్భ్య శ్చ మహాజవా,
ఆగచ్ఛ ద్వానరీ సేనా పిబ న్తీవ దివాకరమ్. 25

యే తు త్వరయితుం యాతా వానరా స్సర్వవానరాన్,
తే వీరా హిమవచ్ఛైలం దదృశు స్తం మహాద్రుమమ్. 26

తస్మి న్గిరివరే రమ్యే యజ్ఞో మాహేశ్వరః పురా,
సర్వదేవమనస్తోషో బభౌ దివ్యో మనోహరః. 27

అన్ననిష్పన్నజాతాని మూలాని చ ఫలాని చ,
అమృతాస్వాదకల్పాని దదృశు స్తత్ర వానరాః. 28

తదన్నసంభవం దివ్యం ఫలం మూలం మనోహరమ్,
యః కశ్చి త్తత్ర దశ్నాతి మాసం భవతి తర్పితః. 30

తాని మూలాని దివ్యాని ఫలాని చ ఫలాశనాః,
ఔషధాని చ దివ్యాని జగృహు ర్హరియూథపాః. 31

తస్మాచ్చ యజ్ఞాయతనా త్పుష్పాణి సురభీణి చ,
ఆనిన్యు ర్వానరా గత్వా సుగ్రీవప్రియకారణాత్. 32

తే తు సర్వే హరివరాః పృథివ్యాం సర్వవానరాన్,
సంచోదయిత్వా త్వరితా యూథానాం జగ్ము రగ్రతః. 33

తేతు తేన ముహూర్తేన యూథపా శ్శీఘ్రగామినః,

క్షీరసముద్రతీరంబుననుండు వానరులును తమాలవనంబున నివసించు వానరులును నారికేళవనంబులటెంకాయ లాహారముగానివసించువానరులును బెక్కండ్రు శీఘ్రంబున నేతెంచిరి; వారల లెక్కింప నలవిగాదు. ౨౫

అడవులనుండియు గుహలనుండియునదీతీరంబులనుండియు నవ్వానరసేన అతివిస్తీర్ణం బగుటవలన సూర్యుని మ్రింగునదివలె ఆకాశమార్గంబున వచ్చెను.

ఏవానరులు మొదట నీలునిచేఁ బంపఁబడి సమస్తవానరులం బిలువఁ బోయిరో ఆవానరవీరులు హిమవత్పర్వతంబుననున్న సుప్రసిద్ధంబగు సమ్మహా వృక్షంబుఁ జూచిరి. ౨౭

మున్న రమణీయంబగు నాహిమవత్పర్వతమునందు సమస్తదేవతలను సంతోషపెట్టునదియు నుత్తమంబును మనోహరంబునగు మాహేశ్వరయాగ మొకటి గావింపఁబడెను. ౨౮

ఆవానరులు ఆయజ్ఞము గావించిన స్థలమునందు హోమముసేయు నపుడు జాఱి నేలంబడిన హవిస్సులచేతఁ బుట్టినవియు నమృతంబువంటి రుచి గలవియునగు ఫలమూలంబులం జూచిరి. ౨౯

ఆహవిస్సువలనఁ బుట్టినమనోహరంబులగు దివ్యఫలమూలంబులను ఒక మాఱు దిన్నవాఁడు మఱియొక నెలవఱికుఱఁకలినొందకతృప్తుఁడై యుండును.

అవ్వానరవీరులు ఫలంబులే యాహారముగాఁ గలవారలు గావున దివ్యములగు నాఫలమూలంబులం గ్రహించుటయకాక యచటిదివ్యౌషధులను గూడ సంగ్రహించిరి. ౩౦

ఆవానరులు సుగ్రీవుని సంతోషార్థమయి ఆయజ్ఞస్థలంబునందలి ఫల మూలంబులను మాత్రమెగాక యచటిమంచివాసనగలపూలనుగూడఁ దెచ్చిరి.

అవ్వానరోత్తములందఱు భూమియందలి సమస్తవానరులను శీఘ్రం బునం బిలిచి యంత నవ్వానరసమూహంబులకు ముందుగాఁ గిష్కింధకు వచ్చిరి. ౩౩

కిష్కింబున నడచునట్టి యా పిలువఁబోయినవానరవీరులు లక్ష్మణుఁడు

కిష్కింధాం త్వరయా ప్రాప్తా స్సుగ్రీవో యత్ర వానరః. 35

తే గృహీత్వౌషధీ స్సర్వాః ఫలం మూలం చ వానరాః,
తం ప్రతిగ్రాహయామాసు ర్వచనం చేద మబ్రువన్. 36

సర్వే పరిగతా శ్శైలా స్సముద్రాశ్చ వనానిచ,
పృథివ్యాం వానరా స్సర్వే శాసనా దుపయాన్తి తే. 37

ఏవం శ్రుత్వా తతో హృష్ట స్సుగ్రీవః ప్లవగాధిపః,
ప్రతిజగ్రాహ త త్ప్రీత శ్చేషాం సర్వ ముపాయనమ్. 38

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే సప్తత్రింశస్సర్గః.

అష్టత్రింశస్సర్గః.

ప్రతిగృహ్య చ తత్సర్వ ముపాయన ముపాహృతమ్,
వానరాం స్తాన్వ్యయిత్వా చ సర్వా నేవ వ్యసర్జయత్. 1

విసర్జయిత్వా స హరీ శ్చూరాం స్తా న్కృతకర్మణః,
మేనే కృతార్థ మాత్మానం రాఘవం చ మహాబలమ్. 2

స లక్ష్మణో భీమబలం సర్వవానరసత్తమమ్,
అబ్రవీ త్ప్రిశ్రితం వాక్యం సుగ్రీవం సంప్రహర్షయన్. 3
కిష్కింధాయా వినిష్క్రామ యది తే సౌమ్య! రోచతే,

తస్య తద్వచనం శ్రుత్వా లక్ష్మణస్య సుభాషితమ్. 4
సుగ్రీవః పరమప్రీతో వాక్య మేత దువాచ హ,

కిష్కింధలోనుండు 'సమయంబున సుగ్రీవుఁడున్న కిష్కింధానగరంబునకు వేగంబున వచ్చిరి. ౩౪

ఆవానరులు సమస్తములయిన యోషధులను దివ్యములగు ఫలములను మూలములను దీసికొనివచ్చి సుగ్రీవునకుఁ గానుకగా సమర్పించి యీవచనమిం బలికిరి. ౩౫

సమస్తములయిన పర్వతంబులకును సముద్రంబులకును వనంబులకును బోయి యందఱను బిలిచినాము. నీయాజ్ఞవలన భూమియందలి సమస్తవానరులును వచ్చుచున్నారు. అని వానరులు సుగ్రీవునితోఁ జెప్పిరి. ౩౬

వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు ఈమాటనువిని సంతుష్టుఁడై ఆవానరులయందలి ప్రీతిచే వారలు సమర్పించు కానుక నంతయుఁ బరిగ్రహించెను.

ఇది ముప్పదియేడవసర్గము.

ముప్పదిఎనిమిదవసర్గము

సుగ్రీవుఁడు ఆవానరులు సమర్పించినకానుక లన్నియుఁ బరిగ్రహించి యావానరులను మంచిమాటలచే సంతోషపఱిచి యందఱికిను వారి వారియిండ్లకుఁ బోవ సెలవొసంగెను. ౧

సుగ్రీవుఁడు తాను నియోగించినకార్యమును జేసివచ్చిన శూరులగు నావానరులకు సెలవిచ్చిపంపి యంతఁ దనయొక్కయు మహాబలుఁడగు రామునియొక్కయుఁ గార్యము సిద్ధించెనని తలంచెను. ౨

లక్ష్మణుఁడు మహాబలుఁడును సమస్తవానరశ్రేష్ఠుఁడునగు సుగ్రీవునిం జూచి వినయముతో నతని సంతోషపఱచుచు నిట్లని పలికెను. ౩

సౌమ్యుఁడవగు సుగ్రీవుఁడా! నీ కిష్టమయినయెడ ఇపుడు కిష్కింధనుండి వెడలి రాముని యొద్దకు రమ్ము. అని లక్ష్మణుఁడు సుగ్రీవునితోఁ జెప్పెను.

సుగ్రీవుఁడు లక్ష్మణుఁడు చెప్పిన మధురమయిన వచనమునువిని పరమసంతుష్టుఁడయి యతనితో నీమాటం బలికెను. ౪

వీవం భవతు గచ్ఛావః స్థేయం త్వచ్ఛాసనే మయా. ౫

తమేవ ముక్త్వా సుగ్రీవో లక్ష్మణం శుభలక్షణమ్,
విసర్జయామాస తదా తారా మన్యాశ్చ యోషితః. ౬
ఏతేఽత్యర్థంచ్చ హ్లాగివరా స్సుగ్రీవ స్సముదాహరత్,
తస్య త ద్వచనం శ్రుత్వాహరయ శ్శిఘ్రి మాయయుః. ౭
బద్ధాఞ్జలిపుటా స్సర్వేయే స్యుః స్త్రీదర్శనక్షమాః,

తా నువాచ తతః ప్రాప్తా న్రాజాఽర్కసదృశ్ప్రభః. ౮

ఉపస్థాపయత క్షిప్రం శిబికాం మమ వానరాః,

శ్రుత్వా తు వచనం తస్య హరయ శ్శీఘ్రవిక్రమాః. ౯
సముపస్థాపయామాసు శ్శిబికాం ప్రియదర్శనామ్,
తా ముపస్థాపితాం దృష్ట్వా శిబికాం వానరాధిపః. ౧౦
లక్ష్మణాఽరుహ్య తాం శీఘ్రి మితి సౌమిత్రి మబ్రవీత్,
ఇత్యుక్త్వా కాఞ్చనం యానం సుగ్రీవ స్సూర్యసన్నిభమ్. ౧౧
బృహద్భి ర్హ్లారిభి ర్యుక్త మారురోహ సలక్ష్మణః,

పాణ్డురే ణాతపత్రేణ ధ్రియమాణేన మూర్ధని. ౧౨
శుక్లైశ్చ వాలవ్యజనై ర్ధూయమానై స్సమన్తతః,
శఙ్ఖభేరీనినాదైశ్చ హరిభి ర్భాభినన్దితః. ౧౩

అట్లై యవ్వఁగాక. రామునియొద్దకుఁ బోదము. నేను నీయాజ్ఞచొప్పున నడువవలసినవాఁడనే కాని కీఱుగాదు. అని సుగ్రీవుఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪

సుగ్రీవుఁడు మంగళకరంబులగు లక్షణంబులతో నివ్విధంబునఁ జెప్పి యంతఁ దారమొదలగు స్త్రీల నందఱిం బొండని యాజ్ఞాపించెను. ౫

అంత సుగ్రీవుఁడు "ఇటురండు" అని గట్టిగా వానరవరులం బిలిచెను. సుగ్రీవుఁ డట్లుపిలుచుటయు, ఆపిలుపు విన్నంతనె అంతఃపురస్త్రీలఁ జూడఁదగినవారలగు వానరులు శీఘ్రంబునవచ్చి యందఱును జేతులు మోడ్చి నిలువఁబడిరి. ౭

అంతఁ దనయొదుటికివచ్చియున్నయావానరులంజూచి సూర్యునివలెఁ బ్రకాశించుచున్న సుగ్రీవుఁడు ఇట్లని పలికెను. ౮

వానరులారా! శీఘ్రంబున నాపల్లకిని దీసికొనిరండు. అని సుగ్రీవుండు పలికెను.

శీఘ్రముగాఁ బనిచేయంనట్టి యవ్వానరులు సుగ్రీవు నాజ్ఞను విన్నం తనె చూడ్కులకు వేడ్కసేయునట్టి పల్లకిం గొనివచ్చిరి. ౯

వానరరాజయిన సుగ్రీవుఁడు పల్లకివచ్చుటంజూచి లక్ష్మణునితో "నీవు శీఘ్రంబునం బల్లకి నారోహింపుము" అనిచెప్పెను. ౧౦

సుగ్రీవుఁడు ఇట్లు లక్ష్మణునకుఁ జెప్పి మహాకాయులగు వానరులచే మోయఁబడినదియు సూర్యసమానంబునగు కాంచనమయమయిన పల్లకిని, లక్ష్మణసహితంబుగా నారోహించెను. ౧౧

కిన్నరయి శ్వేతచ్ఛత్రంబు శోభిల్ల నలుగెలంకులను వానరులు వెల్లని వింజామరలు వీవ శంఖధ్వనులును భేరీభాంకారంబులును జెలంగ వానరులు మంగళస్తుతిపాఠంబులం గైవారంబులుసేయ ని ట్లఖండరాజ్యలక్ష్మీరాజితుఁడై సుగ్రీవుఁడు వెడలెను. ౧౨,౧౩

నిర్వ్యయా ప్రాప్య సుగ్రీవో రాజ్యశ్రియ మనుత్తమామ్,
స వానరశతై స్తీక్ష్ణై ర్బహుభి శ్శస్త్రపాణిభిః. ౧౪
పరికీర్ణో యయా తత్ర యత్ర రామో వ్యవస్థితః,
స తం దేశ మనుప్రాప్య శ్రేష్ఠం రామనిషేవితమ్. ౧౫
అవాతర న్మహాతేజా శ్శిబికాయా స్సలక్ష్మణః,
ఆసాద్య చ తతో రామం కృతాఞ్జలిపుటోఽభవత్. ౧౬

కృతాఞ్జలౌ స్థితే తస్మి న్వానరా శ్చాభవం స్తథా,

(ఊర్ధ్వకృతాఞ్జలిపద్మా స్తే సుగ్రీవస్య సమన్తతః.)

తటాక మివ తం దృష్ట్వా రామః కుట్మలపఙ్కజమ్. ౧౭
వానరాణాం మహాతైన్యం సుగ్రీవే ప్రీతిమా నభూత్,

పాదయోః పతితం మూర్ధ్నా త ముత్థాప్య హరీశ్వరమ్. ౧౮
ప్రేమ్ణాచ బహుమానాచ్చ రాఘవః పరిషస్వజే,

పరిష్వజ్య చ ధర్మాత్మా నిషీదేతి తతోఽబ్రవీత్. ౧౯

తం నిషణ్ణం తతో దృష్ట్వా స్థితౌ రామోఽబ్రవీ ద్వచః,

ధర్మ మర్థం చ కామం చ యస్తు కాలే నిషేవతే. ౨౦
విభజ్య సతతం వీర స్స రాజా హరిసత్తమ!,

సుగ్రీవుఁడు మహాపరాక్రమశాలులును ఆయంధపాణులనగు పెక్కు నూఱుల వానరవీరులు తన్నుఁబరివేష్టించి కొలువ రాముఁడు నివసించియున్న స్థలమునకుఁ బోయెను. ౧౪

మహాతేజుఁడగు నాసుగ్రీవుఁడు రాముఁడు నివసించుటచే నుత్తమమయినయాప్రదేశమును (ప్రస్రవణపర్వతమును) సమీపించి యంత లక్ష్మణుసితోఁగూడ బల్లకినుండి డిగ్గెను. ౧౫

సుగ్రీవుఁడు రామునియొద్దకుఁ బోయినంతనె చేమోడ్పుగీలించి నిలువఁబడెను. ౧౬

అట్లు సుగ్రీవుఁడు చేతులు మోడ్చుకొని నిలుచుటయు వానరులును అట్లే చేతులును మోడ్చి నిలువఁబడినవారైరి.

ఆవానరులు కమలంబులవంటి చేమోడ్పులతోఁ జేతులుపైకెత్తి సుగ్రీవునిఁ బరివేష్టించి నిలుచుండిరి.

రాముఁడు వానరులందరు చేమోడ్పులు పైకెత్తి నిలుచుండుటవలనఁ దామరమొగ్గలతో నిండిన తటాకంబువలెనున్న గొప్పదైన యవ్వానరసేనం జూచి సుగ్రీవుని విషయమయి మిక్కిలియుఁ సంతోషంబు నొందెను. ౧౭

వానరరాజు సుగ్రీవుఁడు సాష్టాంగముగా రాముని పాదంబులం బడుటయుఁ రాముఁడు అతని లేవనెత్తి ప్రీతితో బహుమానించి యాలింగనముఁ చేసికొనెను. ౧౮

ధర్మాత్ముఁడగు రాముఁడు అట్లు సుగ్రీవుఁ గవుఁగిలించుకొని యంతఁ గూర్చుండుమని చెప్పెను. ౧౯

అంత సుగ్రీవుఁడు నేలపైఁగూర్చుండుటయుఁ రాముఁ డతనిఁజూచి యిట్లని పలికెను.

వానరోత్తముఁడా! ఏపీరుఁడు ధర్మార్థకామంబులను విభజించి యేకాలంబున దేని సేవింపవలెనో ఆకాలంబుననే దానిసే యిట్లు క్రమముగా నెల్లప్పుడును సేవించునో అతఁడే సరియయినరాజు. ౨౦

హిత్వా ధర్మం తథాఽర్థం చ కామం యస్తు నిషేవతే. ౨౧
స వృక్షాగ్రే యథా సుప్తః పతితః ప్రతిబుధ్యతే,

అమిత్రాణాం వధే యుక్తో మిత్రాణాం సంగ్రహే రతః. ౨౨
త్రివర్గఫలభోక్తా తు రాజా ధర్మేణ యుజ్యతే,

ఉద్యోగసమయ స్త్వేష ప్రాప్త శ్శత్రువినాశన!. ౨౩
సంచిన్త్యతాం హి పిఙ్గేశ! హరిభిస్సహ మన్త్రిభిః,

ఏవ ముక్తస్తు సుగ్రీవో రామం వచన మబ్రవీత్. ౨౪

ప్రణష్టా శ్రీ శ్చ కీర్తి శ్చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
త్వత్ప్రసాదా న్మహాబాహో! పునఃప్రాప్త మిదం మయా. ౨౫
తవ దేవ! ప్రసాదా చ్చ భ్రాతు శ్చ జయతాం వర!,

కృతం నప్రతికుర్యా ద్యః పురుషాణాం స దూషకః. ౨౬

ఏతే వానరముఖ్యా శ్చ శతశ శ్శత్రుసూదన!,
ప్రాప్తా శ్చాదాయ బలినః పృథివ్యాం సర్వవానరాన్. ౨౭
ఋక్షా శ్చావాహితా శ్శూరా గోలాఙ్గూలాశ్చ రాఘవ!,
కాన్తారవనదుర్గాణా మభిజ్ఞా ఘోరదర్శనాః. ౨౮

దేవగన్ధర్వపుత్రా శ్చ వానరాః కామరూపిణః,

ఎవ్వఁడయితే ధర్మార్థంబుల వదలి కామమును మాత్రమే యెల్లప్పుడును సేవించునో అతఁడు చెట్టుచివరను నిద్రించినవాఁడువలె అధఃపతనము నొందిన పిమ్మట మేలుకొనఁగలఁడు. ౩౧

శత్రువుల వధించుచు మిత్రుల ఉపకరింపుచు ధర్మార్థ కామంబుల యథాకాలముగా విభజించి యయ్యోకాలంబుల సేవించుచునుండు రాజు మాత్రమే రాజధర్మముఁ జక్కఁగా నెఱవేర్చిన వాఁడగును. ౩౨

శత్రువుల వధించునట్టి వానరరాజా ! ఇది యుద్ధప్రయత్నమునకుఁ దగినకాలము. శరదృతువు వచ్చినది ఇపుడు సేయవలసినకార్యమును గుఱించి నీమంత్రులగు వానరులతో నాలోచింపుము. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౩౩

సుగ్రీవుఁడు రాముఁడు చెప్పినమాటవిని రాముంజూచి యిట్లని పలికెను. ౩౪

సమస్తశూరులలో నుత్తముఁడవు మహాబాహుఁడవగు రాముఁడా! నేను బోఁగొట్టుకొన్నసంపదయు యశస్సునుశాశ్వతంబయిన వానరరాజ్యంబును ఇవన్నియుం నీయనుగ్రహంబునను నీతమ్ముఁడు లక్ష్మణుని యనుగ్రహంబుననను నాకు మరల లభించినవి. ౩౫

ఎవఁడు తనకితరులు గావించిన యుపకారమునకుఁ బ్రత్యుపకారము గావింపఁడో అతఁడు పురుషులలో నెల్ల అధముఁడు. ౩౬

శత్రువుల వధించునట్టి రాముఁడా! ఈవానరవీరులు పెక్కుండ్రుపోయి భూమియందలి బలవంతులగు సమస్తవానరులనుం బిలిచి వచ్చినారు.

రాముఁడా! పెద్దపెద్దవనంబులలో నెవ్వరికిని జొరరాని ప్రదేశంబుల లోని సందుగొందులుగూడఁ జక్కఁగాఁ దెలిసినవారలును భయంకరాకారులును శూరులునగు భల్లూకవీరులను గోలాంగూలవీరులనుం బిలిచి వచ్చినారు.

రాముఁడా! దేవతలకును గంధర్వులకును జన్మించినవారలును గామ

సైన్యైస్సైన్యైః పరివృతా సైన్యైర్వ్యూఢే పథి రాఘవ!. 29

శతై శ్శతసహస్రైశ్చ కోటిభిశ్చ ప్లవఙ్గమాః,
అయుతై ర్వాచవృతా వీరా శ్శఙ్కుభి శ్చ పరన్తప!. 30

అర్బుదైరర్బుదశతై ర్మధ్యై ర్వాన్తైశ్చ వానరాః,
సముద్రై శ్చ పరార్ధై శ్చ హరయో హరియూథపాః. 31

ఆగమిష్యన్తి తే రాజ! న్మహేన్ద్రసమవిక్రమాః,
మేరుమన్దరసంకాశా విన్ధ్యమేరుకృతాలయాః. 32

తే త్వా మభిగమిష్యన్తి రాఘవసంయేసబాన్ధవమ్,
నిహత్య రావణం సంఖ్యే హ్యానయిష్యన్తి మైథిలీమ్. 33

తత స్తస ముద్యోగ మవేక్ష్య బుద్ధిమా
న్హరిప్రవీరస్య నిదేశవర్తినః,
బభూవ హర్షా ద్వసుధాధిపాత్మజః
ప్రబుద్ధనీలోత్పలతుల్యదర్శనః. 34

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డేఽష్టత్రింశస్సర్గః.

ఏకోనచత్వారింశస్సర్గః

ఇతి బ్రువాణం సుగ్రీవం రామో ధర్మభృతాం వరః,
బాహుభ్యాం సంపరిష్వజ్య ప్రత్యువాచ కృతాఞ్జలిమ్. 1
యదిన్ద్రో వర్షతే వర్షం నత చ్చిత్రం భవేత్క్వచిత్,

రూపులునగు వానరవీరులు తమతమ సేనలతోఁ గూడినవారలయి వచ్చు
చున్నారు. 29

పరాక్రమవంతులగువానరులు కొందఱు నూఱులతోను కొందఱు
లక్షలతోను గొందఱు కోటులతోను గొందఱు పదివేలతోను, వానరులతోడం
గూడి వచ్చుచున్నారు. 30

కొందఱు వానరవీరులు అర్బుదంబులతోను కొందఱు ఖర్వంబులతోను
గొందఱు మధ్యంబులతోను గొందఱు అంతములతోను గొందఱు సముద్రంబుల
తోను గొందఱు పరార్థంబులతోను వచ్చుచున్నారు. 31

రాజా! మహేంద్రునివంటి పరాక్రమముగలవానరులును మేరుపర్వ
తమువలెను మందరపర్వతమువలెను శరీరముగలవారలును వింధ్యపర్వతమునం
దును మేరుపర్వతమునందును నివసించువారలునగు వానరులు నీకార్యమునిమి త్త
మయి వచ్చుచున్నారు. 32

భ్రాతృపుత్త్రాదిబంధుసహితంబుగా రావణుని యంద్ధంబునవధించి సీతా
దేవిందెచ్చి నీకు సమర్పింపఁగల మహావీరులగు వానరులు నీ సన్నిధానమునకు
వచ్చుచున్నారు. అని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. 33

అంత బుద్ధిమంతుఁడగు రాముఁడు అట్లు తనయాజ్ఞచొప్పునఁ దన
కార్యము నిమిత్తమయి సుగ్రీవుఁడు గావించిన ప్రయత్నముంజూచి సంతో
షంబువలన దేహకాంతి యధికమగుటయు వికసించిన నల్లగలువవలె మఱియు
శ్యామలవర్ణుఁడై యొప్పెను. 34

ఇది ముప్పదియొనిమిదవసర్గము.

ముప్పదితొమ్మిదవ సర్గము

ధార్మికులలో నుత్తముఁడగు రాముఁడు ఇట్లు చెప్పుచుఁ జేమోడ్పు
గీలించియున్న సుగ్రీవుని చేతులచేఁ గౌఁగిలించుకొని యిట్లని బదులుచెప్పెను.

ఇంద్రుఁడు వర్షములఁగురిసినను సూర్యుఁడు ప్రపంచమునకంతయుఁ

ఆదిత్యో వా సహస్రాంశుః కుర్యా ద్వితిమిరం నభః. ౭

చన్ద్రమా రశ్మిభిః కుర్యాత్పృథ్వీం సౌమ్య! నిర్మలామ్,
త్వద్విధోవాఽపి మిత్రాణాం ప్రతికుర్యా త్పరన్తప!. 3

ఏవం త్వయి న తచ్చిత్రం భవేద్ధర్మజ్ఞసమ్మత! శోభనమ్,
జానామ్యహం త్వాం సుగ్రీవ! సుతం ప్రియవాదినమ్. ౮

త్వత్సనాథ సఖే! సంఖ్యే జేతాఽస్మి సకలా నరీన్,
త్వమేవ మే సుహృన్మిత్రం సాహాయ్యం కర్తు మర్హసి. ౯

జహారాఽత్మవినాశాయ వైదేహీం రాక్షసాధమః,
వఞ్చయిత్వా తు పౌలోమీ మనుష్యోదో యథా శచీమ్. ౬

నచిరా త్తం హనిష్యామి రావణం నిశితై శ్శరైః,
పౌలోమ్యాః పితరం దృప్తం శతక్రతు రి వాఽహవే. ౭

ఏతస్మి న్నన్తరే చైవ రజ స్సమభివర్తత,
ఉష్ణాం తీవ్రాం సహస్రాంశో శ్ఛాదయ ద్దగనే ప్రభామ్. ౮
దిశః పర్యాకులా శ్చాస న్రజసా తేన మూర్ఛితా,
చచాల చ మహీ సర్వా సశైలవనకాననా. ౯

బ్రకాశముగలిగించినను అది వారలకు సహజధర్మమగుటవలన నెప్పుడును ఆశ్చర్యకరముగాదు. ౨

శత్రువులఁ దపింపఁజేయుటంబట్టి సౌమ్యుఁడవగు సుగ్రీవుఁడా! చంద్రుఁడు తనకిరణంబుల భూమినంతయు స్వచ్ఛముగావించినను అది యొక మాత్రము ఆశ్చర్యకరముగాదు. అట్లు నీయట్టివారలు మిత్రులకుఁ బ్రత్యుపకారముచేసినను అది మీకు సహజము కావున నెంతమాత్రము ఆశ్చర్యము గాదు. ౩

సౌమ్యుఁడవగు సుగ్రీవుఁడా! ఇవ్విధంబున నీవు మిత్రులకుఁ బ్రత్యుపకారముసేయుట యనునది యెంతమాత్ర మాశ్చర్యకరము గాదు. నీవు ఎల్లప్పుడును మిత్రులకు సంతోషకరమగు కార్యముగావించి యీసంగతిం జెప్పవచ్చువాఁడవని నే నెఱుంగుదును. ౪

మిత్రుఁడా! నీవు సహాయుండవై యుండఁగా నే నిఁక సమస్తశత్రువులను యుద్ధంబున జయింపఁగలను. మంచిమనస్సుగలవాఁడవు స్నేహితుఁడవగు నీవే నాకు సాహాయ్యము సేయవలెను. ౫

మున్ను ఇంద్రునివంచించి పులోమపుత్త్రియగు శచీదేవిని అనుహ్లాదుఁడపహరించినట్లు రాక్షసాధముఁడగు రావణుఁడు నన్ను మోసపుచ్చి కనబినాశమునకై సీతం గొనిపోయెను. ౬

పూర్వము శచీదేవిని అనుహ్లాదుఁడు హరించినందుకు సమ్మతించియుండిన శచీదేవితండ్రిని బులోముని ఇంద్రుఁడు వధించినట్లు శీఘ్రంబునఁ యుద్ధంబునఁ గఱకుటమ్ములనారావణుని వధించెదను. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౭

ఈమధ్యమున ఆకాశంబునఁ దీక్ష్ణమయిన సూర్యకాంతి నావరించుచుఁ బెద్దదుమ్ము లేచినది. ౮

ఆమహాపరాగము నిండుటచేత దిశలు దెలియవయ్యెఁ. పర్వతవనంబులతో భూమియుఁ జలనంబు నొందెను. ౯

తతో నగేన్ద్రసంకాశై స్తీక్ష్ణదంష్ట్రై ర్మహాబలైః,
కృతాన్న సంఛాదితా భూమి రసంఖ్యేయైః ప్లవఙ్గమైః. ౧౦
నిమేషా న్తరమాత్రేణ తత స్తైర్హరియూథపైః,
కోటీశతపరీవారైః కామరూపిభి రావృతా. ౧౧
నాదేయైః పార్వతీయై శ్చ సాముద్రై శ్చ మహాబలైః,
హరిభి స్తైఘనిర్హ్రాదై రన్యైశ్చ వనచారిభిః. ౧౨

తరుణాదిత్యవర్ణై శ్చ శశిగౌరై శ్చ వానరైః,
పద్మ కేసరవర్ణై శ్చ శ్వేతై స్తైరుకృతాలయైః. ౧౩
కోటీసహస్రై ర్దశభిః శ్రీమా న్పరివృత స్తదా,
వీర శ్శతబలి ర్నామ వానరః ప్రత్యదృశ్యత. ౧౪
తతః కాఞ్చనశైల ప్రస్థారాయా వీర్యవా న్పితా.
అనేకై ర్దశసాహస్రైః కోటిభిః ప్రత్యదృశ్యత. ౧౫

తథా పరేణ కోటీనాం సహస్రేణ సమన్వితః,
పితా రుమాయా స్సంప్రాప్త స్సుగ్రీవశ్శ్వశురో విభుః. ౧౬
పద్మ కేసరసంకాశ స్తరుణార్కనిభాననః,
బుద్ధిమా న్వానరశ్రేష్ఠ స్సర్వవానరసత్తమః. ౧౭
అనీకై ర్బహుసాహస్రై ర్హనూమా న్వానరాణాం సమన్వితః,
పితా హనుమత శ్శ్రీమా న్కేసరీ ప్రత్యదృశ్యత. ౧౮

గోలాఙ్గూలమహారాజో గవాక్షో భీమవిక్రమః,
వృతః కోటిసహస్రేణ వానరాణా మదృశ్యత. ౧౯

అంతఁ బర్వతాకారులుగఁ బికుకోఁటులుగలవారలును మహాబలశాలులు నగు లెక్కకు మీఱినవానరులు భూమినంతయుం వ్యాపించి నిలిచిరి. ౧౧

అంత నిమేషమాత్రంబున ఒక్కొకరు నూఱుకోటుల పరివారముగల వారలును గామరూపులును మహాబలులును మేఘమునకుంబోలె మహాధ్వనిగల వారలునగు వానరయూథపులు నదీతీరభవులును బర్వతమందలివారలును సముద్రతీరంబుల నుండువారలును మఱియుం నితరులగువానరులు పెక్కండ్రును వచ్చి భూమియంతయుం గావరించిరి. ౧౧,౧౨

అప్పుడు కొందఱు బాలసూర్యునివలె నెఱ్ఱని మేనుగలవారలును గొందఱు చంద్రునివలె గౌరవర్ణులును గొందఱు కమలకింజల్కములవంటి వర్ణము గలవారలును గొందఱు ధవళవర్ణులునునగు మేరుపర్వతనివాసులయిన పది వేలకోట్లవానరవీరులచేఁ బరివృతుఁడై పరాక్రమవంతుఁడైన శ్రీమంతుఁడగు శతబలియను వానరుఁడు చూపట్టెను. ౧౩,౧౪

అంత బంగారుకొండవంటిమేనుగలవాఁడును బరాక్రమవంతుఁడు నగు తారతండ్రి సుషేణుఁడు అనేకములయిన పదివేలకోట్లుగల వానరసేనతోఁ గూడినవాఁడై కనఁబడెను. ౧౫

అట్లు సుగ్రీవునిమామయుం వానరయూథపుఁడునగు రుమతండ్రి తారుఁడు వేయికోటుల వానరులతోఁ గూడినవాఁడై వచ్చిచేరెను. ౧౬

అంతఁ గమలకింజల్కములవంటిమేనును బాలసూర్యునివంటి మోమును గలవాఁడును బుద్ధిమంతుఁడును సమస్తవానరులలోను శ్రేష్ఠుఁడును శ్రీమంతుఁడునగు వానుమంతునితండ్రి కేసరియను వానరోత్తముఁడు ఇరువదియొక్కవేలయెనమన్నూటడెబ్బదిమందివానరులుగల అనీకములతోఁ బెక్కువేలతో వచ్చి యగపడెను. ౧౭,౧౮

భయంకరమయిన పరాక్రమముగలవాఁడగు గోలాంగూలరాజయిన గవాక్షుఁడు వేయికోట్లవానరులతోఁగూడ వచ్చిచేరెను. ౧౯

ఋక్షాణాం భీమవేగానాం ధూమ్ర శ్శత్రునిబర్హణః,
వృతః కోటిసహస్రాభ్యాం ద్వాభ్యాం సమభివర్తత. ౧౦

మహాచలనిభై ర్ఘోరైః పనసో నామ యూథపః,
ఆజగామ మహావీర్య స్తిసృభిః కోటిభి ర్వృతః. ౧౧

నీలాఞ్జనచయాకారో నీలో నామాఽథ యూథపః,
అదృశ్యత మహాకాయః కోటిభి ర్దశభి ర్వృతః. ౧౨
తతః కాఞ్చనశైలాభో గవయో నామ యూథపః,
ఆజగామ మహావీర్యః పఞ్చభిః కోటిభి ర్వృతః. ౧౩

దరీముఖశ్చ బలవా న్యూథపోఽభ్యాయయా తదా,
వృతః కోటిసహస్రేణ సుగ్రీవం సముపస్థితః. ౧౪
మైన్ద శ్చ ద్వివిద శ్చోభా వశ్వినోపుత్రౌ మహాబలౌ,
కోటికోటిసహస్రేణ వానరాణా మదృశ్యతామ్. ౧౫
గజ శ్చ బలవా న్వీరః కోటిభి స్తిసృభి ర్వృతః,
ఆజగామ మహాతేజా సుగ్రీవస్య సమీపతః. ౧౬
ఋక్షరాజో మహాతేజా జామ్బవాన్నామ నామతః,
కోటిభి ర్దశభిః ప్రాప్త సుగ్రీవస్య వశే స్థితః. ౧౭
రుమణ్వాన్నామ విక్రాన్తో వానరో వానరేశ్వరమ్,
ఆయయౌ బలవాం స్తూర్ణం కోటీశతసమావృతః. ౧౮

తతః కోటిసహస్రాణాం సహస్రేణ శతేన చ,
పృష్ఠతోఽనుగతః ప్రాప్తో హరిభి ర్దధిమాదనః. ౧౯
తతః పద్మసహస్రేణ వృత శ్శఙ్కుశతేన చ,
యువరాజోఽఙ్గదః ప్రాప్తః పితృతుల్యపరాక్రమః. ౨౦

అంత శత్రువుల రూపుమాపునట్టి ధూమ్రుఁడనువాఁడు భయంకర మయినవేగముగల రెండువేలకోట్ల భల్లూకవీరులతోఁ గూడినవాఁడై వచ్చి చేరెను. ౨౦

మహాపరాక్రమశాలియగు పననుఁడను వానరయూథపుఁడు పెద్ద కొండంతటివారలును భయంకరాకారులునగు మూఁడుకోట్లవానరవీరులతోఁ గూడినవాఁడై వచ్చెను. ౨౧

అంత కాటుకరాశివలె నల్లని గొప్పమేనుగల నీలుఁడను వానర యూథపుఁడు పదికోట్ల వానరవీరులతోఁ గూడినవాఁడై కానంబడెను. ౨౨

ఆటుపిమ్మట మహాపరాక్రమశాళియం మేరుపర్వతమువంటి మేనుగల వాఁడునగు గవయుఁడను వానరవీరుఁడు పదికోట్లవానరులంగూడి వచ్చి చేరెను. ౨౩

అంత మహాబలుఁడగు దరీముఖుండను వానరోత్తముఁడు వేయికోట్ల వానరవీరులతోఁ గూడ వచ్చి సుగ్రీవునియెదుట నిలిచెను. ౨౪

అంత అశ్వినీదేవతలకొడుకులు మహాబలశాలులు మైందద్వివిదు లిద్ద ఱును వేయికోటికోట్ల వానరసైనికులతోఁ గూడినవారలయి కనఁబడిరి. ౨౫

గొప్ప పరాక్రమంబులుగలిగి వీరుఁడయిన గజుండను వానరుఁడు మూఁడుకోట్ల వానరులతోఁ గూడ సుగ్రీవునిసమీపంబునకు వచ్చెను. ౨౬

మహాపరాక్రమశాలియగు భల్లూకరాజయిన జాంబవంతుఁడు పదికోట్ల బలంబులతోవచ్చి సుగ్రీవుగొలిచి నిలిచెను. ౨౭

బలపరాక్రమశాలియగు రుమణ్వంతుఁడను వానరవీరుఁడు నూఱు కోట్లబలంబులతోఁ గూడినవాఁడై శీఘ్రంబున సుగ్రీవునియొద్దకుఁ జేరెను. ౨౮

అంతఁ బడిలక్షలకోట్లవానరులతోను లక్షకోట్లవానరులతోనుంగూడి గంధమాదనుఁడను వానరవీరుఁడు వచ్చి చేరెను. ౨౯

అంత తండ్రితో సమానమయిన పరాక్రమంబుగల యువరాజయిన యంగదుఁడు వేయిపద్మంబులును నూఱుశంఖంబులునుగల బలంబులంగూడి సుగ్రీవునియొద్దకు వచ్చెను. ౩౦

తత స్తారాదుతి స్తారో హరి ర్భీమపరాక్రమః,
షష్టిభి ర్వారికోటీభి ర్దూరతః ప్రత్యదృశ్యత. 30

ఇన్ద్రీజానుః కపి ర్వీరో యూథపః ప్రత్యదృశ్యత,
ఏకాదశానాం కోటీనా మీశ్వర స్తై స్స సంవృతః. 31

తతో రమ్భ స్త్వనుప్రాప్త స్తరుణాదిత్యసన్నిభః,
అయుతే నావృత శ్చైవ సహస్రేణ శతేన చ. 33

తతో యూథపతి ర్వీరో దుర్ముఖో నామ వానరః,
ప్రత్యదృశ్యత కోటిభ్యాం ద్వాభ్యాం పరివృతో బలీ. 34
కైలాసశిఖరాకారై ర్వానరై ర్భీమవిక్రమైః,
వృతః కోటిసహస్రేణ హనూమా న్ప్రత్యదృశ్యత. 35
నళ శ్చాపి మహావీర్య స్సంవృతో ద్రుమవాసిభిః,
కోటీశతేన సంప్రాప్త స్సహస్రేణ శతేన చ. 3౬
తతో దధిముఖ శ్శ్రీమా నోకటిభి ర్దశభి ర్వృతః,
సంప్రాప్తోఽభిమత స్తస్య సుగ్రీవస్య మహాత్మనః. 32
శరభః కుముదో వహ్ని ర్వానరో రంహ ఏవచ,
ఏతే చాన్యే చ బహవో వానరాః కామరూపిణః. 3౮
ఆవృత్య పృథివీం సర్వాం పర్వతాంశ్చ వనాని చ,
యూథపా స్సమనుప్రాప్త స్తేషాం సంఖ్యా న విద్యతే. 3౯
ఆగతాశ్చ విశిష్టాశ్చ పృథివ్యాం సర్వవానరాః,
ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవఙ్గమాః. ౪0

అంత నక్షత్రమువలెఁ బ్రకాశించుచున్నవాఁడును భయంకరమయిన పరాక్రమంబుతోఁ నొప్పినవాఁడునగు తారుండను వానరవీరుఁడు (రుమ తండ్రి శన్న మఱియొకతారుఁడని యెఱుంగునది.) అయిదుకోట్ల వానరులతోవచ్చి దూరంబునఁ గనఁబడెను. 30

పరాక్రమవంతుఁడును వానరసమూహనాయకుఁడును పదునొకండు కోట్లవానరుల కొడయండునగు నింద్రజానువను వానరవీరుఁడు అసమస్తవానరులతోఁ గూడినవాఁడై యగపడెను. 31

అంత బాలసూర్యునివలె నెఱ్ఱనిమేనుగల రంభుఁడు దశసహస్రములుగాను సహస్రంబులుగాను శతంబులుగాను బన్నియున్న వానరబలంబులతోఁ నేతెంచెను. 33

అంత బలపరాక్రమంబులుగల దుర్ముఖుఁడనువానర యూథనాథుఁడు రెండుకోటుల వానరవీరులచేఁ బరివృతుఁడై సుగ్రీవు నెదుట బొలిచి నిలిచెను.

భయంకరపరాక్రములగు కైలాసశిఖరంబులవంటి వానరవీరులు వేయికోట్లమంది పరివేష్టింప హనుమంతుఁడు చూడనొప్పెను. 34

మహాపరాక్రమశాలియగు నలుఁడు తన్ను వానరులు నూఱుకోట్లవారు సహస్రంబులుగాను శతంబులుగాను బరివేష్టించికొలువ నేతెంచెను. 35

అంత మహాపరాక్రమశాలియగు సుగ్రీవునకుఁ బ్రియబంధువగు శ్రీమంతుఁడయిన దధిముఖుఁడు పదికోట్లవానరవీరులు కొలువ నరుగుదెంచెను. 32

శరభుఁడును గుముదుఁడును వహ్నియు రంభుఁడును వీరలునుమఱియుం నితరులు కామరూపులగు వానరయూథపతులు పెక్కండ్రువచ్చి భూమియంతయుఁ బర్వతంబులును వనంబులు నావరించిరి. వారల లెక్కపెట్ట నలవి గాదు. 37,38

భూలోకంబున నున్న దేవతావీర్యజాతులగు నప్రాకృతవానరులును సాధారణులగు ప్రాకృతవానరులును అందఱును వచ్చిరి.

అవ్వానరులు ఉత్సాహాతిశయమునంజేసి దాఁటుచు నెగురుచు గర్జిం

అభ్యవర్తన్త సుగ్రీవం సూర్య మభ్రగణా ఇవ,

కుర్వాణా బహుశబ్దాం శ్చ ప్రహృష్టా బాహుశాలినః. ౪౧
శిరోభి ర్వానరేన్ద్రాయ సుగ్రీవాయ న్యవేదయన్,

అపరే వానరశ్రేష్ఠా స్సంయమ్యచ యథోచితమ్. ౪౨
సుగ్రీవేణ సమాగమ్య స్థితాః ప్రాఞ్జలయ స్తదా,

సుగ్రీవ స్త్వరితో రామే సర్వాం స్తా న్వానరర్షభాన్. ౪౩
నివేదయిత్వా ధర్మజ్ఞః స్థితః ప్రాఞ్జలి రబ్రవీత్,

యథాసుఖం పర్వతనిర్ఝ రేషు
వనేషు సర్వేషు చ వానరేన్ద్రాః,
నివేశయిత్వా విధివ ద్బలాని
బలం బలజ్ఞఃప్రతిపత్తు మిష్టే. ౪౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఏకోనచత్వారింశస్సర్గః.

చత్వారింశస్సర్గః

అథ రాజా సమృద్ధార్థ స్సుగ్రీవః ప్లవగేశ్వరః,
ఉవాచ నరశార్దూలం రామం పరబలార్దనమ్. ౧

ఆగతా వినివిష్టా శ్చ బలినః కామరూపిణః,
వానరా వారణేన్ద్రాభా యే మద్విషయవాసినః. ౨
త ఇమే బహువిక్రాన్తై ర్హరిభి ర్భీమవిక్రమైః,

చుచు మేఘుంబులు సూర్యునిఁ బరివేష్టించునట్లు సుగ్రీవునిఁ బరివేష్టించి నిలిచిరి. ౪౦

గొప్పభుజములతో నొప్పుచున్నయా వానరవీరులు అనేకవిధముగా సింహనాదములు సేయుంచుఁ దమతల లెత్తి చూపి వానరరాజు సుగ్రీవునకుఁ దమరాక నెఱిఁగించుకొనిరి. ౪౧

అప్పుడు మఱికొందఱు సుగ్రీవుని సమీపంబునకుఁ బోఁదగిన యుత్తమ వానరులు సవినయముగా వస్త్రాదులు ముడుచుకొని సుగ్రీవుని సమీపంబుజేరి చేతులు మోడ్చి నిలుచుండిరి. ౪౨

సమస్తధర్మంబులం దెలిసిన సుగ్రీవుఁడు ఆవానరోత్తముల నందఱి శ్రీరామునకు సమర్పించి యంత లేచి నిలుచున్నవాఁడై యావానరవీరుఁ నందఱిఁ గలయంగనుంగొని యిట్లనియె. ౪౩

వానరోత్తములారా! యూథపతి యగువాఁడు తన సైన్యమంతయుం గొండల సెలయేళ్ళతీరంబులందును వనంబులందును సుఖముగా శాస్త్రోక్తవిధిని విడియించినచోఁ దనసేనయొక్క విశేషములం దెలియ సమర్థుఁడగుం గావున మీరలు అట్లు గావింపుఁడు. ౪౪

ఇది ముప్పదితొమ్మిదవసర్గము.

నలుబదవ సర్గము

అంత సమృద్ధమయిన సాధనసంపత్తిగల వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు శత్రుసైన్యంబుల మర్దించువానిఁ బురుషోత్తము రామునిఁజూచి యిట్లని పలికెను. ౧

నారాజ్యంబున నివసించునట్టి బలవంతులును గామరూపులును గొప్ప యేనుఁగులంతటివారలునగు వానరవీరులందఱును వచ్చి విడిసియున్నారు. ౨

భయంకరాకారులును దైత్యదానవులంబోలినవారు నగునట్టి యీవచ్చిన

ఆగతా వానరా ఘోరా దైత్యదానవసన్నిభాః. 3

ఖ్యాతకర్మాపదానా శ్చ బలవన్తో జితక్లమాః,
పరాక్రమేషు విఖ్యాతా వ్యవసాయేషు చోత్తమాః. ౪

పృథివ్యమ్బుచరా రామ! నానానగనివాసినః,
కోట్యగ్రశ ఇమే ప్రాప్తా వానరా స్త్వ కింకరాః. ౫

నిదేశవర్తిన స్సర్వే సర్వే గురుహితే రతాః,
అభిప్రేత మనుష్ఠాతుం తవ శక్ష్య న్త్యరిన్దమ!. ౬

త ఇమే బహుసాహస్రై రనీకై ర్భీమవిక్రమైః,

యస్యస్యసే నరవ్యాఘ్ర! ప్రాప్తకాలం త దుచ్యతామ్. ౭
త్వత్తో నన్యం త్వదన్యశే యుక్త మాజ్ఞాపయితు మర్హసి,

కామ మేషా మిదం కార్యం విదితం మమ తత్త్వతః. ౮
తథాపి తు యథాతత్త్వ మాజ్ఞాపయితు మర్హసి,

ఇతి బ్రువాణం సుగ్రీవం రామో దశరథాత్మజః. ౯
బాహుభ్యాం సంపరిష్వజ్య ఇదం వచన మబ్రవీత్,
జ్ఞాయతాం మమ వై దేహీ యది జీవతి వా నవా. ౧౦

వానరయూథపతు లందఱును మహాపరాక్రమశాలులును శీఘ్రగమనముగల వారలునగు వెక్కుండ్రవానరులంగూడి వచ్చినారు. 3

వీరలు మున్ను గావించినకార్యములు ఒకొకటియుఁ బ్రసిద్ధివహించి యున్నవి. వీరలందఱు బహుదూరము లంఘించుట మొదలయిన యితరులకు సాధ్యములుకాని కార్యములందు సమర్థులు బలవంతులు శ్రమములేనివారలు. వెక్కుమార్లు లోకప్రసిద్ధముగా శత్రువుల మార్కొన్నవారు. ప్రయత్నములు సేయఁటయందు ఉత్తములు. ర

రామఁడా! భూమియందును జలములయందును సంచరింపఁజాలిన వారలు నానావిధపర్వతంబుల నివసించునట్టి వానరవీరులు అనేకకోట్లమంది వచ్చియున్నారు. వీరలందఱు నీకింకరులు. ౫

శత్రువుల వధించునట్టి రామఁడా! వీరలు అందఱు నీయాజ్ఞను ఎంత మాత్రము జవదాఁటనివారలు. అందఱును స్వామిహితమునే గోరువారలు. నీయభిప్రాయమును వెఱవేర్ప సామర్థ్యముగలవారలు. ౬

ఈవానరయూథపతులు ఒకొకరును భయంకరమయిన పరాక్రమముగల వెక్కువేలసైన్యములతోఁ గూడియున్నారు.

మనుష్యశ్రేష్ఠుఁడవగు రాముఁడా! ఈకాలంబున నేది యుచితమని నీకుఁ దోఁచుచున్నదో అది వచింపుము. ఇదంతయు నీయాజ్ఞయందుండుట కాసక్తమయియున్నది. నీసైన్యము కావున నీయిష్టముచొప్పున నాజ్ఞాపింపుము. ౭

ఇవ్వానరవీరులు సేయవలసినకార్యము తత్త్వము నాకునుం దెలిసియే యున్నది. అయినను నీమనసునం దోఁచినవిధంబున నీవే వీరల కాజ్ఞయొసఁగుము. అని సుగ్రీవుఁడు రామునితోఁ బల్కెను. ర

ఇవ్విధంబున సుగ్రీవుఁడు నుడువుటయుం దశరథపుత్త్రుఁడగు రాముఁడు అతని బాహువులఁగ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి యిట్లని పలికెను. ౯

మహాపండితుఁడా! నాప్రియురాలయిన సీత బ్రతికియున్నదా లేదా

సచ దేశో మహాప్రాజ్ఞ! యస్మిన్వసతి రావణః,
అధిగమ్య తు వై దేహీం నిలయం రావణస్య చ. ౧౧
ప్రాప్తకాలం విధాస్యామి తస్మిన్కాలే సహా త్వయా,
నాహ మస్మిన్ప్రభుః కార్యే వానరేశ! న లక్ష్మణః. ౧౨
త్వ మస్య హేతుః కార్యస్య ప్రభు శ్చ ప్లవగేశ్వర!,
త్వమేవాఽజ్ఞాపయ విభో! మమ కార్యవినిశ్చయమ్. ౧౩
త్వం హి జానాసి య త్కార్యం మమ వీర! నసంశయః,

సుహృ ద్ద్వితీయో విక్రాన్తః ప్రాజ్ఞః కాలవిశేషవిత్. ౧౪
భవా నస్మద్ధితే యుక్త స్సుకృతార్థోఽర్థవిత్తమః,
ఏవ ముక్త స్తు సుగ్రీవో వినతం నామ యూథపమ్. ౧౫
అబ్రవీ ద్రామసాన్నిధ్యే లక్ష్మణస్య చ ధీమతః,
శైలాభం మేఘనిర్ఘోష మూర్జితం ప్లవగేశ్వరః. ౧౬

సోమసూర్యాత్మజౌ స్నిగ్ధౌ వానరౌ రాఘవోత్తమ!,
దేశకాలనయే యుక్తౌ కార్యాకార్యవినిశ్చయే. ౧౭
వృత శ్శతసహస్రేణ వానరాణాం తరస్వినామ్,
అధిగచ్ఛ దిశం పూర్వాం సశైలవనకాననామ్. ౧౮
తత్ర సీతాంచ వైదేహీం నిలయం రావణస్యచ,
మార్గధ్వం గిరిశృఙ్గేషు వనేషు చ నదీషు చ. ౧౯
నదీం భాగీరథీం రమ్యాం సరయూం కౌశికీం తథా,

యనుసంగతియం రావణుఁడు నివసించుప్రదేశమును దెలియవలెను. ౧౦

సీతఁ బ్రతికియున్న వృత్తాంతమును దెలిసినంతనే యీసమయంబున నేది చేయఁట యుంచితమో దాన మనమిద్దఱమును గాలింతము. ౧౧

వానరేశ్వరుఁడవగు సుగ్రీవుఁడా! ఈకార్యము విషయమయి నేనుగాని లక్ష్మణుఁడుగాని నియామకులముగాము. ఈకార్యమునకు సాధించువాఁడవును నియామకుఁడవును నీవే. ౧౨

నాథుఁడా! ఈకార్యము విషయమయిన నానిశ్చయమును వీరలకు నీవే యాజ్ఞాపింపుము; నాకార్య మెట్టిదో ఆవిషయమంతయుం నీకే తెలియుఁను; సందియము లేదు. ౧౩

నీవు నాకు లక్ష్మణునివంటిస్నేహితుఁడవు; (నీవు నాకుస్నేహితుఁడవు వినయసంపన్నుఁడవు) పరాక్రమవంతుఁడవు; పండితుఁడవు; దేశకాలవిశేషం బులఁ దెలిసినవాఁడవు; మాకు హితముఁగోరువాఁడవు; అర్థశాస్త్రముచక్కఁగా నేర్చినవాఁడవు; కార్యములు సాధించుటయందు సమర్థుఁడవు. అని రాముఁడు సుగ్రీవునితోఁ జెప్పెను. ౧౪

వానరనాథుఁడు సుగ్రీవుఁడు రామునివచనంబు విని రాముఁడును బుద్ధిమంతుఁడగు లక్ష్మణుఁడును వినుచుండఁగాఁ బర్వతాకారుఁడును మేఘ గర్జమువంటి గర్జనముగలవాఁడును దృఢశరీరుఁడునగు వినతుండను వానర యూథనాయకుం జూచి యిట్లని పలికెను. ౧౫,౧౬

వానరశ్రేష్ఠుఁడగు వినతుఁడా! నీవు దేశకాలముల ననుసరించి నీతి యుక్తంబుగా కార్యాకార్యంబుల నిశ్చయించుచు బలవంతులగు లక్షవానర వీరులచేఁబరివృతుఁడవై చంద్రసూర్యపుత్త్రులగు వానరులతోఁ గూడినవాఁడవై పర్వతారణ్యసహితంబయిన తూర్పుదిక్కునకుఁ బొమ్ము. ౧౭,౧౮

ఆతూర్పుదిక్కునఁ బర్వతశిఖరంబులందును వనంబులందును నదులం దును సీతాదేవిని రావణు నివాసంబును వెదకి చూడుఁడు. ౧౯

మీరలు రమణీయమగు గంగానదికిని సరయూనదికిని గౌశికికిని యము

కాళిన్దీం యమునాం రమ్యాం యామునంచ మహాగిరిమ్. ౨౦
సరస్వతీం చ సిన్ధుంచ శోణం మణినిభోదకమ్,
మహీం కాలమహీంచైవ వైలకాననశోభితామ్. ౨౧
బ్రహ్మమాలా న్విదేహాంశ్చ మాళవా న్కాశికోసలాన్,
మాగధాంశ్చ మహాగ్రామా న్పుణ్డ్రా న్వఙ్గాం స్తథైవ చ. ౨౨
పత్తనం కోశకారాణాం భూమిం చ రజతాకరామ్,
సర్వ మేత ద్విచేతవ్యం మృగయద్భి స్తత స్తతః. ౨౩
రామస్య దయితాం భార్యాం సీతాం దశరథస్నుషామ్,
సముద్ర మవగాఢాంశ్చ పర్వతా న్పత్తనానిచ. ౨౪
మన్దరస్యచ యే కోటిం సంశ్రితాః కేచి దాయతామ్,
కర్ణప్రావరణా శ్చైవ తథా చా పోష్యకర్ణకాః. ౨౫
ఘోరా లోహముఖా శ్చైవ జవనాశ్చైకపాదకాః,
అపయా బలవ న్తశ్చ పురుషాః పురుషాదకాః. ౨౬
కిరాతాః కర్ణచూడాశ్చ హేమాఙ్గాః ప్రియదర్శనాః,
ఆమమీనాశనా స్తత్ర కిరాతా ద్వీపవాసినః. ౨౭
అన్తర్జలచరాఘోరా నరవ్యాఘ్రా ఇతి శ్రుతాః,
ఏతేషా మాలయా స్సర్వే విచేయాః కాననౌకసః. ౨౮
గిరిభి ర్యేచ గమ్యన్తే ప్లవనేన ప్లవేన చ,
రత్నవన్తం యవద్వీపం సప్తరాజ్యోపశోభితమ్. ౨౯
సువర్ణరూప్యకం చైవ సువర్ణాకరమణ్డితమ్,
యవద్వీప మతిక్రమ్య శిశిరో నామ పర్వతః. ౩౦
దివం స్పృశతి శృఙ్గేణ దేవదానవసేవితః,

నానదికిని యమునాసంబంధి పర్వతంబునకును సరస్వతీనదికిని మణివలె స్వచ్ఛమయిన జలముగల శోణమను నదమునకును మహీదేశమునకును పర్వతారణ్యాంబులతో నొప్పుచున్న కాలమహీదేశమునకును బ్రహ్మమాల విదేహ మాళవ కాశి కోసలదేశములకును గొప్ప గ్రామములుగల మగధదేశమునకును పుండ్రవంగదేశములకును గోశకారులను రాజులరాజధానికిని వెండిగనులుగల భూమికిని బోయి యాస్థలాంబుల నంతయు రామునిప్రియభార్యయం దశరథుని కోడలునగు సీతాదేవిని వెదకుఁడు. ౩౦-౩౩

సముద్రమధ్యంబునన్నున్న పర్వతంబులను పట్టణంబులను విశాలమయిన మందర పర్వతశిఖరమును భయంకరాకారులగు మనుష్యులు ఆశ్రయించి యుంన్నారు; వారలు కొందఱు చెవులులేనివారలఁను కొందఱు పెదవులందుఁ జెవులుగలవారలును కొందఱు భయంకరమయిన యినుపమోమ్ములుగలవారలును కొందఱు ఒకటె పాదము గలిగి మహావేగులును కొందఱు మనుష్యుల భక్షించుచు మరణమే యెఱుఁగని వారలయి బలవంతులైనవారలునై యుందురు; మఱియుఁ గర్ణమునందు జుట్టుగల్గి బంగారుచాయ మేనుగల వారలై చూపరులకుఁ బ్రియంబుగల్గించు కిరాతులును, పక్వంబులుకాని మత్స్యము లాహారముగా ద్వీపంబుల వసించుచు జలంబులోపల సంచరింపఁ జాలి సగము మనుష్యశరీరమును సగము వ్యాఘ్రదేహమునుగల్గి భయంకరులయిన మఱియొకతెగ కిరాతులునుం గలరు; వారల నివాసములయం దంతటను సీతను వెదకవలయుంను. ౩౪-౩౮

మీరలు పర్వతంబులచేఁబోఁదగిన ద్వీపంబులకును ఎగిరిదాఁటి చేరఁదగిన ద్వీపంబులకును తెప్పచేఁ బొందఁదగిన ద్వీపంబులకునుబోయి రత్నంపుగనులుగలదియం ఏడుఖండములుగా విభజింపఁబడినదియంనగు యవద్వీపంబును బంగారుగనులచేఁ బ్రకాశించునట్టి సువర్ణరూప్యకమను ద్వీపంబునుంబొంది యంత యవద్వీపము నతిక్రమించి యత్యున్నతమయిన శిఖరముగలదియం

ఏతేషాం గిరిదుర్గేషు ప్రపాతేషు వనేషు చ. 30
మార్గధ్వం సహితా స్సర్వే రామపత్నీం యశస్వినీమ్,

తతో రక్తజలం శోణ మగాధం శీఘ్రగామినమ్. 31
గత్వా పారం సముద్రస్య సిద్ధచారణసేవితమ్,
తస్య తీర్థేషు రమ్యేషు విచిత్రేషు వనేషు చ. 33
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః,

పర్వతప్రభవా నద్య స్సురమ్యా బహునిష్కుటాః. 33
మార్గితవ్యా దరీమ స్తథా పర్వతాశ్చ వనానిచ,

తత స్సముద్రద్వీపాం శ్చ సుభీమా న్ద్రిష్టు మర్హథ. 34
ఊర్మిమ న్తం సముద్రం చ క్రోశ న్త మనిలోద్ధతమ్,

తత్రాసురా మహాకాయా శ్ఛాయాం గృహ్ణన్తి నిత్యశః. 35
బ్రహ్మణా సమనుజ్ఞాతా దీర్ఘ కాలం బుభుక్షితాః,

తం కాలమేఘప్రతిమం మహోరగనిషేవితమ్. 36
అభిగమ్య మహానాదం తీర్థే నైవ మహోదధిమ్,
తతో రక్తజలం భీమం లోహితం నామ సాగరమ్. 37
గతా ద్రక్ష్యథ తాం చైవ బృహతీం కూటశాల్మలీమ్,
గృహం చ వైనతేయస్య నానారత్నవిభూషితమ్. 38
తత్ర కైలాససంకాశం విహితం విశ్వకర్మణా,

దేవదానవసేవితంబునగు శిశిరపర్వతంబునొంది యాద్వీపంబులందును ఆపర్వతంబునందును పర్వతదుర్గమప్రదేశంబులందును నిర్ఝరంబులందును వనంబులందును అందఱుంగూడి కీర్తిసంపన్నయగుసీతాదేవి నన్వేషింపుఁడు. ౩౯-౩౧

అంత మీరలు లవణసముద్రము నవ్వలితీరంబుఁజేరి యచటనున్నసిద్ధచారణసేవితంబుకు ఎట్టినిజలముగలదియు నగాధంబును వేగంబుగాఁ బ్రవహించునదియునగు శోణనదము నొంది యందలి రమణీయములయిన రేవులందును నానావిధవనంబులందును అచ్చటచ్చట సీతాదేవిని రావణుని వెదకవలయును. ౩౨, ౩౩

అంతఁ బ్లక్షద్వీపమునందు మనోహరంబులును అనేకములయిన యుద్యానవనములచే నొప్పుచున్నదియుఁ బర్వతంబులం బుట్టినదియునగు నదుల తీరంబులందును బెక్కుచఱియలతోఁగూడిన పర్వతంబులయందును వనంబులయందును సీతాదేవిని రావణుని వెదకుఁడు. ౩౪

అంత మీరు భయంకరాకారంబులగు నిక్షుసముద్రద్వీపంబులను గాలిచేఁ గొట్టఁబడినదై గొప్పకెరళ్లతో గర్జించుచుండు నిక్షుసముద్రంబునుం జూడఁగలరు. ౩౫

అయ్యిక్షుసముద్రంబున మహాకాయంబును బహుకాలముగా నాఁకలిగొనియున్నవారలునగు నసురులు బ్రహ్మదేవునివరంబునంజేసి యెల్లప్పుడును మనుష్యులనీడలను బ్రిగుటచే వారలను బ్రింగుచుందురు. ౩౬

మీరలు ప్రళయకాలమేఘమువలె మహాభయంకరమయి గొప్పసర్పములచే నధిష్ఠితమయి మహాధ్వనితో గర్జించుచుండు నయ్యిక్షుసముద్రంబుకు ఆరాక్షసులకుఁ జిక్కక యపాయమునం దాఁటి యావల ఎట్టినిజలంబుగలిగి భయంకరమయిన మధుసముద్రంబుఁ జూడఁగలరు; అచ్చట విశాలమగు సుప్రసిద్ధమయిన గొండమీరుగువృక్షము కానంబడును; ఆశాల్మలిద్వీపమునందు విశ్వకర్మనిర్మితంబును గైలాసపర్వతంబువలె ధవళవర్ణమయి యొప్పుతంబైనదియుం నానావిధరత్నాలంకృతములగు గరుత్మంతునిగృహముంజూడఁగలము. ౩౭-౩౯

తత్ర శైలనిభా భీమా మన్దేహా నామ రాక్షసాః. ౪౦
శైలశృఙ్గేషు లమ్బన్తే నానారూపా భయావహాః,

తే పతన్తి జలే నిత్యం సూర్యస్యోదయనం ప్రతి. ౪౧
నిహతా బ్రహ్మతేజోభి రహ న్యహని రాక్షసాః,

అభితప్తా శ్చ సూర్యేణ లమ్బన్తే స్మ పునఃపునః. ౪౨

తతఃపాణ్డురమేఘాభం క్షీరోదం నామ సాగరమ్,
గతా ద్రక్ష్యథ దుర్ధర్షా ముక్తాహార మివోర్మిభిః. ౪౩

తస్య మధ్యే మహచ్ఛ్వేత ఋషభో నామ పర్వతః,
దివ్యగన్ధైఃకుసుమితై రాజతై శ్చ నగై ర్వృతః. ౪౪

సరశ్చ రాజతైఃపద్మై ర్జ్వలితై ర్హేమకేసరైః,
నామ్నా సుదర్శనం నామ రాజహంసై స్సమాకులమ్. ౪౫

విబుధా శ్చారణా యక్షాఃకిన్నరా స్సాప్సరోగణాః,
హృష్టా స్సమభిగచ్ఛన్తి నళినీం తాం రిరంసవః. ౪౬
క్షీరోదం సమతిక్రమ్య తతో ద్రక్ష్యథ వానరాః!,
జలోదం సాగరశ్రేష్ఠం సర్వభూతభయావహమ్. ౪౭

తత్రతతోఽపజం తేజఃకృతం హయముఖం మహత్,
అస్యావహ స్తన్మహావేగ మోదనం సచరాచరమ్. ౪౮

ఆశాల్మలిద్వీపమునందు నానావిధములయిన రూపములుగలవారలును బర్వతంబులంతటి భయంకరంబులైనయాకారములు గలవారలునగు మండేహులనురాక్షసులు పర్వతశిఖరంబుల నధిష్ఠించియుందురు. ౪౦

ఆ మండేహులు ఎల్లప్పుడును బ్రత్యహమందును సూర్యోదయకాలంబున బ్రాహ్మణులుజపించు గాయత్రీమంత్రముయొక్క ప్రభావంబుచే నిహతులయి సముద్రజలంబులం బడుదురు. ౪౧

వారలట్లు జలంబులం బడుటయగాక సూర్యునివేడిమిచేతను బీడితులయి మరల శైలశృంగంబులం జేరుదురు. ౪౨

శత్రువుల కెదిరింపనలవిగాని మహాపరాక్రమముగల మీరలు అంతమార్గంబున ఘృతసముద్రమును కుశద్వీపమును దధిసముద్రమును క్రౌంచద్వీపమును అతిక్రమించినవారలయి తెల్లనిమేఘమువలె నొప్పుచున్నదియం కరళ్ళచేముత్తెములహారము గలిగినట్లు శోభిల్లుచున్నదియం దగుక్షీరసముద్రమునుం జూడఁగలరు. ౪౩

క్షీరసముద్రమధ్యమున యుత్తమమైనతావితోఁగూడిన పుష్పములుంగల రజతవృక్షములచే శోభిల్లుచున్న శ్వేతవర్ణమయిన ఋషభంబను మహాపర్వతంబొండు గలదు. ౪౪

బంగారు కింజల్కంబులుగల్గి దేదీప్యమానంబులయిన వెండికమలంబులతోను రాజహంసములతోను ఒప్పుచున్న సుదర్శనంబను పేరుగల సరస్సును ఒకండుకలదు. ౪౫

దేవతలును జారణులును యక్షులును గిన్నరులును అప్సరసలంగూడి విహరించుటకై సంతోషంబున నాసుదర్శనసరస్సునకు వచ్చుచుందురు ౪౬

వానరులారా! మీరుక్షీరసముద్రము నతిక్రమించినపిమ్మట నక్షత్రభూతమములకును భయంకరమయినదియు సమస్తసముద్రములలో నుత్తమమునగు శుద్ధజలసముద్రమును జూతురు. ౪౭

ఔర్వకోపంబునంబుట్టిన అశ్వముఖమయిన బడబాగ్నియని ప్రసిద్ధమయిన యమ్మహాతేజస్సు ఆసముద్రజలంబుల నిక్షిప్తమయియున్నది; అయ్యది

తత్ర విక్రోశతాం నాదో భూతానాం సాగరౌకసామ్,
శ్రూయతే చ సమర్థానాం దృష్ట్వా తద్బడబాముఖమ్. ౪౯

స్వాదూదస్యోత్తరే దేశే యోజనాని త్రయోదశ,
జాతరూపశిలో నామ మహానకపర్వతః. ౫౦

తత్ర చన్ద్రప్రతీకాశం పన్నగం ధరణీధరమ్,
పద్మపత్రవిశాలాక్షం తతో ద్రక్ష్యథ వానరాః!. ౫౧

ఆసీనం పర్వతస్యాగ్రే సర్వభూతనమస్కృతమ్,
సహస్రశిరసం దేవ మనన్తం నీలవాససమ్. ౫౨

త్రిశిరాః కాఞ్చనః కేతు స్తాల స్తస్య మహోత్మనః,
స్థాపితః పర్వతస్యాగ్రే విరాజతి సవేదికః. ౫౩

పూర్వస్యాం దిశి నిర్మాణం కృతం తత్త్రిదశేశ్వరైః,

తతః పరం హేమమయ శ్శ్రీమా నుదయపర్వతః. ౫౪

తస్య కోటి ర్దివం స్పృష్ట్వా శతయోజన మాయతా,
జాతరూపమయీ దివ్యా విరాజతి సవేదికా. ౫౫

సాలై స్తాలై స్తమాలై శ్చ కర్ణికారై శ్చ పుష్పితైః,
జాతరూపమయై ర్దివ్యై శ్శోభతే సూర్యసన్నిభైః. ౫౬

ప్రళయకాలమున జంగమస్థావరసహితముగా మహావేగమగు నాజలమంతయుం
౪౮
దహించివేయును.

అచట ఆజలసముద్రమునందు నివసించునట్టి భూతములు బలపరాక్ర
మసహితంబులయినను ఆబడబానలంబు: జూచి సహింపఁజాలక భయంబున
౪౯
నఱచుచుండును; ఆధ్వని మీకు వినఁబడును.

ఆజలసముద్రమున కావలితీరంబునఁ బదుమూడుయోజనంబుల దూరం
బున జాతరూపశిలంబను పేరుగల గొప్పకాంచనపర్వతం బొకండు గలదు.

వానరులారా! అంత నచ్చట నాజాతరూపశిల పర్వతశిఖరంబున వా
సినుఁడై సమస్తభూతములచే నమస్కృతుఁడై చంద్రునివంటి ధవళదేహాము
తోను నీలవస్త్రముతోను ప్రకాశించుచున్నవానిఁ దామరపూఱేకులవంటి
విశాలములయిన నేత్రములుగల్గి వేయిశిరస్సులతో భాసిల్లుచు సమస్త
భూమిభారమును మోయఁచున్నవాని సర్పమూర్తియయినదేవు నాదిశేషుం
౫౦,౫౧
జూడఁగలరు.

మహాత్ముఁడగు నయ్యనంతదేవుని ధ్వజమయిన కాంచనతాలవృక్షము
మూఁడుశిఖరములుగలదై వేదికాసహితంబుగా నాజాతరూపశిలపర్వతశిఖరం
౫౩
బున స్థాపితమయి యెంతయు శోభిల్లుచుండును.

దేవతలకును ప్రభువులయిన బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఆతాలధ్వజమును
పూర్వదిక్కునకు ఎల్లగా నేర్పఱిచిరి.

అంతకుఁ బిమ్మట దేదీప్యమానంబయిన కాంచనమయంబగు నుదయ
౫౫
పర్వత మున్నది.

కాంచనమయంబును దివ్యంబు నగునయ్యుదయపర్వతము నగ్రభాగము
నూఱుయోజనము లున్నతంబై వేదికాసహితంబయి స్వర్గలోకంబు నొర
౫౭
యంచు భాసిల్లుచున్నది.

అయ్యది కాంచనమయంబులును దివ్యంబులఁను సూర్యబింబమువలె
వెలుఁగుచున్నవియఁనగు సాలవృక్షంబులును తాటిచెట్లును తమాలవృక్షంబు
లును పూచిన కొండగోఁగుచెట్లును గలిగి యెంతయుం శోభిలుచుండును. ౫౯

తత్ర యోజనవిస్తార ముచ్ఛ్రితం దశయోజనమ్,
శృఙ్గం సౌమనసం నామ జాతరూపమయం ధ్రువమ్. ౫౨

తత్ర పూర్వం పదం కృత్వా పురా విష్ణు స్త్రివిక్రమే,
ద్వితీయం శిఖరే మేరో శ్చకార పురుషోత్తమః. ౫౫

ఉత్తరేణ పరిక్రమ్య జమ్బూద్వీపం దివాకరః,
దృశ్యో భవతి భూయిష్ఠం శిఖరం తన్మహోచ్ఛ్రియమ్. ౫౪

తత్ర వైఖానసా నామ వాలఖిల్యా మహర్షయః,
ప్రకాశమానా దృశ్యన్తే సూర్యవర్ణా స్తపస్వినః. ౫౦

అయం సుదర్శనో ద్వీపః పురో యస్య ప్రకాశతే,
యస్మిం స్తేజ శ్చ చక్షుశ్చ సర్వప్రాణభృతా మపి. ౫౧

శైలస్య తస్య శృఙ్గేషు కన్దరేషు వనేషు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. ౫౭
కాఞ్చనస్య చ శైలస్య సూర్యస్య చ మహాత్మనః,
ఆవిష్టా తేజసా సంధ్యా పూర్వా రక్తా ప్రకాశతే. ౫౩

పూర్వ మేతత్కృతం ద్వారం పృథివ్యా భువనస్య చ,
సూర్యస్యోదయనం చైవ పూర్వా హ్యేషా దిగుచ్యతే. ౫౪

ఆయ్యుదయగిరి యగ్రభాగంబున, ఒకయోజనము వైశాల్యమును బది యోజనములు ఔన్నత్యమునుంగల్గి కాంచనమయమయి స్థిరమైన సోమన సంబను శిఖర మున్నది. ౫౭

పూర్వము పురుషోత్తమండగు విష్ణువు బలిచక్రవర్తివలన మూఁడడుగులనేల యడిగిపుచ్చుకొని కొలుచుకొనునప్పుడు మొదటియడుగును తూర్పు దిక్కునకు అవధియయిన ఈసోమనసశృంగంబునందును రెండవయడుగును పశ్చిమదిశ కవధియయిన సావర్ణి మేరుశిఖరంబునందు నుంచెను. ౫౮

సూర్యుఁడు అస్తమయానంతరము జంబూద్వీపము నుత్తరభాగంబునఁ బ్రదక్షిణంబుగాఁ జుట్టివచ్చి మిక్కిలియు నున్నతమయిన యీసోమనస శిఖరంబుఁ జేరినపిదప మేరుదక్షిణపార్శ్వంబున నున్నవారికి మనకందఱికిను జక్కఁగాఁ గానఁబడును. ౫౯

ఆసోమనసశిఖరంబున మహాత్రపస్సంపన్నులును సూర్యునకుంబోలెఁ దేజంబుగల వారలునగు వైఖానసులు వాలఖిల్యులను మహర్షులు దేదీప్యమానులయి కానంబడుదురు. ౬౦

సమస్తజీవుల నేత్రములకును ప్రకాశము నొసంగునట్టి మహాతేజస్సు సూర్యుఁడు ఎచటఁ ప్రకాశించుచుండునో అట్టి యుదయపర్వతసమీపమందలి ద్వీపము అన్వర్థమయిన సుదర్శనంబను నామధేయముతో నొప్పును. ౬౧

ఆయుదయపర్వతమందలి శిఖరములయందును గుహాలయందును వనంబులందును దిరిగి యందందు సీతాదేవిని రావణుని వెదకుఁడు. ౬౨

కాంచనమయమయిన యుదయగిరితేజంబును మహాతేజుఁడగు సూర్యుని తేజంబును ఒండొంటితోఁ గలిసి భాసిల్లుటఁజేసి ప్రాతఃకాలసంధ్య రక్తవర్ణమయి వెలుఁగుచున్నది. ౬౩

ఈ తూర్పుదిశనే భూమికిని సమస్తలోకంబులకును మొదటిద్వారంబుగాను సూర్యునకు నుదయస్థానముగాను బ్రహ్మదేవుఁడు నియమించెఁ గావున నిది పూర్వదిశయని చెప్పఁబడుచున్నది. ౬౪

తస్య శైలస్య పృష్ఠేషు నిర్ఝరేషు గుహాసు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. ౬౫
తతః పర మగమ్యాం స్యా ద్దిక్పూర్వా త్రిదశావృతా,
రహితా చన్ద్రసూర్యాభ్యా మదృశ్యా తిమిరావృతా. ౬౬

శైలేషు తేషు సర్వేషు కన్దరేషు వనేషుచ,
యేచ నోక్తా మయా దేశా విచేయా స్తేషు జానకీ. ౬౭

ఏతావ ద్వానరై శ్శక్యం గన్తుం వానరపుఙ్గవాః,
అభాస్కర మమర్యాదం న జానీమ స్తతః పరమ్. ౬౮

అధిగమ్య తు వై దేహీం నిలయం రావణస్య చ,
మాసే పూర్ణే నివర్తధ్వ ముదయం ప్రాప్య పర్వతమ్. ౬౯
ఊర్ధ్వం మాసా న్న వస్తవ్యం వసన్త వధ్యో భవే న్మమ,
సిద్ధార్థా స్సన్నివర్తధ్వ మధిగమ్య తు మైథిలిమ్. ౭౦

మహేన్ద్రకాన్తాం వనషణ్డమణ్డితాం
దిశం చరిత్వా నిపుణేన వానరాః!,
అవాప్య సీతాం రఘువంశజప్రియాం
తతో నివృత్తా స్సుఖినో భవిష్యథ. ౭౧

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే చత్వారింశస్సర్గః.

ఏకచత్వారింశస్సర్గః

తతః ప్రస్థాప్య సుగ్రీవ స్తస్మా ద్వానరం బలమ్,

ఆసుందయపర్వతంబునందలి నితంబప్రదేశములయందును సెలయేళ్ళ
యందును గహాలయందును అందందు సీతాదేవిని రావణుని వెదకవలెను. ౬౫

ఆయ్యుదయాచలమునకావల తూర్పుదిశ చంద్రసూర్యసంచారంబు
లేమింజేసి యంధకారావృతమయి యదృశ్యమయి యుండుటంజేసి దేవతలకు
మాత్రము సంచారయోగ్యముకాని యితరులకు సంచరింప నలవికాదు. ౬౬

మఱియుం నేను జెప్పిన స్థలములయందేగాక పూర్వదిశయందున్న యిత
రములయిన పర్వతములందును గుహాలందును వనంబులందును సమస్తప్రదేశంబు
లందును సీతాదేవిని వెదకిచూడుఁడు. ౬౭

వానరోత్తములారా! ఇంతదూరమువఱకే వానరులకుం బోవ శక్య
మగును. ఆవలిప్రదేశము సూర్యసంచారములేక గ్రామము నగరము పర్వతము
అరణ్యము మొదలయిన హద్దులు లేకుండుటవలన ఎట్టిదో మాకుఁదెలియదు.

మీరు ఉదయాచలమువఱకుఁ బోయి సీతాదేవిని రావణు నివాసస్థలం
బును గనిపెట్టి ఒకమాసము నిండుటకు మున్నే మరలిరండు. ౬౯

ఒకనెలకన్న నధికముగా జాగుసేయఁకూడదు. అట్లు నెలకుసరిగా
రానివానికి మరణదండన విధింపఁబడును. సీతాదేవినింజూచి యన్నివిధంబు
లను గార్యసిద్ధినొందినవారలయి మరలిరండు. ౭౦

వానరులారా! మీరలు నానావిధవనసమూహాములచే నొప్పుచున్న
దగు దేవేంద్రపాలితంబయిన తూర్పుదిక్కునందు నేర్పుతో సంచరించి వెదకి
రామునిప్రియంరాలగు సీతాదేవిం గనుఁగొనుదురేని యచటనుండివచ్చి యుత్త
మములయిన సుఖము లనుభవింపుచుండఁగలరు. అని సుగ్రీవుఁడు వినతాది
వానరులకుఁ జెప్పెను. ౭౧

ఇది నలువదవసర్గము.

నలువదియొకటవ సర్గము

అట్లు సుగ్రీవుఁడవ్వానరవీరులను దూర్పుదిశకుం బనిచి యంత ననేక

దక్షిణాం ప్రేషయామాస వానరా నభిలక్షితాన్. ౧

నీల మగ్నిసుతం చైవ హనూమన్తం చ వానరమ్,
పితామహసుతం చైవ జామ్బవన్తం మహాబలమ్. ౨
సుహోత్రం చ శరారించ శరగుల్మం తథైవచ,
గజం గవాక్షం గవయం సుషేణ మృషభం తథా. 3
మైన్దం చ ద్వివిదం చైవ విజయం గన్ధమాదనమ్,
ఉల్కాముఖ మసఙ్గం చ హుతాశనసుతావుభౌ. ౪
అఙ్గద ప్రముఖా న్వీరా న్వీరః కపిగణేశ్వరః,
వేగవిక్రమసంపన్నా న్సందిదేశ విశేషవిత్. ౫
తేషా మగ్రేసరం చైవ మహాబ్బల మసఙ్గగమ్,
విధాయ హరివీరాణా మాదిశ ద్దక్షిణాం దిశమ్. ౬
యే కేచన సముద్దేశా స్తస్యాం దిశి సుదుర్గమాః,
కపీశః కపిముఖ్యానాం స తేషాం తా నుదాహరత్. ౭
సహస్రశిరసం విన్ధ్యం నానాద్రుమలతాయుతమ్,
నర్మదాం చ నదీం దుర్గాం మహోరగనిషేవితామ్. ౮
తతో గోదావరీం రమ్యాం కృష్ణవేణీం మహానదీమ్,
వరదాం చ మహాభాగాం మహోరగనిషేవితామ్. ౯
మేఖలా ముత్కలాం చైవ దశార్ణ నగరా ణ్యపి,
అశ్వవన్తీ మవన్తీం చ సర్వమే వానుపశ్యత. ౧౦

విదర్భా నృషికాం శ్చైవ రమ్యా న్మాహిషకా నపి,
తథా వఙ్గా కలిఙ్గాం శ్చ కౌశికాం శ్చ సమన్తతః. ౧౧
అన్వీక్ష్య దణ్డకారణ్యం సపర్వతనదీగుహామ్,

యుద్ధంబులఁ బరాక్రమంబుఁ జూపి ప్రసిద్ధివహించినట్టి వానరులను దక్షిణ దిశకుఁ బంపెను. ౧

వానరుల తారతమ్యము చక్కఁగాఁ దెలిసినవాఁడును వీరుఁడునగు వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు అగ్నిదేవుని కొడుకైన నీలుని, హనుమంతుని, మహాబలుఁడగు బ్రహ్మపుత్త్రజాంబవంతుని, సుహోత్రుని, శరారిని, శరగుల్మని, గజుని, గవాక్షుని, గవయుని, సుషేణుని, బుషభుని, మైందుని, ద్వివిదుని, విజయుని, గంధమాదనుని, అగ్నిసుతులగు ఊర్ధ్వముఖుఁడు అసంగుడు ననునిద్దఱను, మఱియుం వేగంబునఁ బరాక్రమంబున నధికులగు నంగదుఁడు మున్నుగాఁగలవీరులను దక్షిణదిశకుఁ బో నాజ్ఞాపించెను. ౨-౫

సుగ్రీవుఁడు ఆవానరవీరులకు శీఘ్రగమనంబగు గొప్పవానరసైన్యమును సహాయముగా నియమించి వారలను దక్షిణదిశకుఁ బో నాజ్ఞాపించెను. ౬

వానరరాజు సుగ్రీవుఁడు ఆవ్వానరవీరులకు ఆదక్షిణదిక్కునం దెలి యనిప్రదేశంబులం గొన్నిటి నేర్పఱిచి తెలియఁజెప్పెను. ౭

మీరలు వేయిశిఖరములతోఁగూడి నానావిధవృక్షలతలతో నొప్పు చున్నవింధ్యపర్వతము గొప్పసర్పములతోఁగూడినదై దాఁటుట కశక్య మయిన నర్మదానది వింధ్యపర్వతసమీపముననుండు సుందరమయిన గోదావరీ నదీభాగము కృష్ణానది మహాసర్పములచే భయంకరమై పూజనీయమయిన వరదానది మేఖలానది యుత్పలానది దక్షార్ణదేశమునందలి నగరంబులు అశ్వ వంతీపట్టణము (అర్థాంతర పక్షమందు అశ్వములచే సమృద్ధమయిన) యవంతీ పట్టణము ఈస్థలములయం దంతటను సీతాదేవిని వెదకిచూడుఁడు. ౮-౧౦

విదర్భదేశము, బుషికదేశము, రమణీయమయిన మాహిషకదేశము, వంగ కళింగ కాశికదేశములు, పర్వతములతోను గుహలతోను నదులతో నొప్పుచున్న దండకారణ్యంబు ఆదండకారణ్యమందలి గోదావరీనది, మఱియు, ఆంధ్రదేశము పుండ్రదేశము చోళపాండ్యకేరళదేశములు ఈస్థలముల

నదీం గోదావరీం చైవ సర్వమే వానుపశ్యత. ౧౨
తతై వాన్ధ్రాం శ్చ పుణ్డ్రాం శ్చ చోళా న్పాణ్డ్యాంత్సకేరళాన్,
అయోముఖ శ్చ గన్తవ్యః పర్వతో ధాతుమణ్డితః. ౧౩

విచిత్రశిఖర శ్శ్రీమాం శ్చిత్రపుష్పితకాననః,
సచన్దనవనోద్దేశో మార్దితవ్యో మహాగిరిః. ౧౪

తత స్తా మాపగాం దివ్యాం ప్రసన్నసలిలాం శివామ్,
తత్ర ద్రక్ష్యథ కావేరీం విహితా మప్సరోగణైః. ౧౫

తస్యాసీనం నగస్యాగ్రే మలయస్య మహౌజనమ్,
ద్రక్ష్యథాఽదిత్యసంకాశ మగస్త్య మృషిసత్తమమ్. ౧౬
తత స్తే నాభ్యనుజ్ఞాతాః ప్రసన్నేన మహాత్మనా,
తామ్రపర్ణీం గ్రాహజుష్టాం తరిష్యథ మహానదీమ్. ౧౭
సా చన్దనవనై ర్దివ్యై.శ్శీతః ప్రచ్ఛన్నా ద్వీపశాలినీ.
కాన్తేవ యువతిః కాన్తం సముద్ర మవగాహతే. ౧౮

తతో హేమమయం దివ్యం ముక్తామణివిభూషితమ్,
యుక్తం కవాటం పాణ్డ్యానాం గతా ద్రక్ష్యథ వానరాః!.౧౯

తత స్సముద్ర మాసాద్య సమ్ప్రధార్యార్థనిశ్చయమ్,

అగస్త్యేనాన్తరే తత్ర సాగరే వినివేశితః. ౨౦

కంతయుంబోయి, అంతటఁ దిరిగి సీతాదేవి నన్వేషింపుఁడు. ౧౧,౧౨

అంతఁ గైరికధాతువులచేఁ బ్రకాశించుచుండునట్టి సహ్యాపర్వతము నకుఁ బొండు. ౧౩

నానావిధములయిన శిఖరములుగలదియుఁ బుష్పించియున్నందునఁ జిత్రవర్ణములయిన వనంబులుగలదియుం నయ్యాప్రదేశంబులఁ జందనవనంబులతో నొప్పుచున్నదియుం శ్రీమంతంబునగు నాసహ్యాపర్వతమునం దంతటను సీతాదేవిని వెదకవలయును. ౧౪

అంత నచట మీరలు నిర్మలమయిన జలంబుగలదియుం స్నానంబొండె దర్శనంబొండె గావించువారలకు మంగళంబు లొసంగునదియుం నప్సరసలచేఁ బూజింపఁబడునదియుం నగు నుత్తమమయిన కావేరీనదిం జూడఁగలరు. ౧౫

అంత మలయపర్వతము శిఖరంబున నాసీనుఁడై సూర్యునివగిది మహా తేజముచే వెలుఁగుచున్న ఋషిశ్రేష్ఠునగస్త్యమహాముని౦ జూడఁగలరు. ౧౬

అంత మహానుభావుఁడగు నయ్యగస్త్యు ననుగ్రహంబువడసి యతని యనుమతినొంది మొసళ్లతోఁ గూడినదగు తామ్రపర్ణినదిం దరింపుఁడు. ౧౭

చందనం బలంబినదియుఁ ఉన్నతంబులగు స్తనంబులు గలదియంనగు ప్రియంగాలు ప్రియుని యొద్దకుఁ బోవునట్లు చందనవనంబులచేఁ గప్పఁబడి నదియుం ద్వీపంబులతోఁ గూడినదియంనగు నాతామ్రపర్ణినది సముద్రంబు నొందుచున్నది. ౧౮

వానరులారా! అచటనుండి పోయినచో కాంచనమయంబును ముత్తె ములచే నలంకరింపఁబడినదిగుం సుందరంబునగు నుత్తమమయిన పాండ్య నగరద్వారమందలి కవాటముం జూడఁగలరు. ౧౯

అటనుండి సముద్రతీరంబుఁజేరి సీతాన్వేషణ కార్యమును గుఱించి సముద్రతరణము విషయమయి యాలోచించి నిశ్చయించుకొనుఁడు.

అగస్త్యమహర్షిచేత సముద్రంబున నుంచఁబడినదియు చిత్రవర్ణము

చిత్రనానానగ శ్శ్రీమా న్మహేన్ద్రః పర్వతో త్తమః,
జాతరూపమయ శ్శ్రీమా నవగాధో మహార్ణవమ్. ౧౧

నానావిధై ర్మనోగై స్సనైర్వ్యక్తాభి శ్చోపశోభితమ్,
దేవర్షియక్షప్రవరై రప్సరోభి శ్చ సేవితమ్. ౧౨

సిద్ధచారణసంఘై శ్చ ప్రకీర్ణం సుమనోహరమ్,
తమ్మైతి సహస్రాక్ష స్సదా పర్వసు పర్వసు. ౧౩

ద్వీపస్తస్యాపరే పారే శతయోజన మాయతః,
అగమ్యో మానుషైర్ద్విష్ట స్తం మార్గధ్వం సమన్తతః. ౧౪

తత్ర సర్వాత్మనా సీతా మార్గితవ్యా విశేషతః,

సహి దేశస్తు వధ్యస్య రావణస్య దురాత్మనః. ౧౫
రాక్షసాధిపతే ర్వాస స్సహస్రాక్షసమద్యుతేః,
దక్షిణస్య సముద్రస్య మధ్యే తస్యతు రాక్షసీ. ౧౬
అఙ్గారకేతి విఖ్యాతా ఛాయా మాకృష్య భోజినీ,

ఏవం నిస్సంశయా న్కృత్వా సంశయా న్నష్టసంశయాః. ౧౭
మృగయధ్వం నరేన్ద్రస్య పత్నీ మమిత తేజసః!,

తమతిక్రమ్య లఙ్కాయా న్తముద్రే శతయోజనే. ౧౮
గిరిః పుష్పితకో నామ సిద్ధచారణసేవితః,

లయిన నానావిధవృక్షములుగల్గి పుష్పఫలాదిసమృద్ధితో నొప్పుచున్నదియుఁ గాంచనమయంబును శ్రీమంతంబును పర్వతశ్రేష్ఠంబునగు మహేంద్రపర్వతంబు సముద్రజలంబు లానియంఁదును. ౨౦,౨౧

నానావిధములయిన సమస్తవృక్షములతో లతలతోనొప్పుచు దేవతల చేతను ఋషులచేతను యక్షులచేతను సిద్ధులచేతను చారణులచేతను సేవితంబయి మిక్కిలియుం మనోహరంబయిన యమ్మహేంద్రపర్వతంబునకు దేవేంద్రుఁడు ప్రతిపర్వదినమందును దప్పక సముద్రస్నానార్థమయి వచ్చుచుండును. ౨౩

ఆ సముద్రమధ్యమున నావలితీరంబున నూఱుయోజనములు వైశాల్యముగలదై మనుష్యులకుఁ బోవనలవిగాని దేదీప్యమానంబగు నొకద్వీపంబుగలదు; ఆద్వీపం బంబంతటను సీతాదేవిని జక్కఁగా వెదకుఁడు. ౨౪

ఆద్వీపమందు ఇతరస్థలములకన్న విశేషించి సీతాదేవిని సమస్తప్రయత్నంబులను వెదకవలెను.

ఏలయనఁగా వధ్యుఁడును దుష్టుఁడును దేవేంద్రసమానుఁడునగు రాక్షసరాజు రావణునకు ఆద్వీపమే నివాసస్థలము. ౨౫

ఆద్వీపమున కుత్తరముగా నాదక్షిణసముద్రమధ్యమున అంగారకయనురాక్షసియొకర్తు కలదు. ఆరక్కసి జంతువులచ్ఛాయను ఆకర్షించి వానిభక్షించును. ౨౬

మహాపరాక్రమశాలులారా! ఇవ్విధంబున ఏయేస్థలంబుల రావణుఁడు సీత నుంచియుండునని సందేహముగలుగునో ఆయాప్రదేశంబుల నంతటను వెదకిచూచి నిస్సంశయము గావించికొనుచు రామపత్నియగు సీతాదేవిని వెదకుఁడు. ౨౭

ఆలంకాద్వీపముదాఁటి నూఱుయోజనంబుల దూరంబున సముద్రంబునందు సిద్ధచారణులచే సేవింపఁబడుచుఁ గాంతిమంతంబయిన పుష్పితకంబను పర్వతం బున్నది. ౨౮

చన్ద్రసూర్యాంశుసంకాశ స్సాగరామ్బుసమావృతః. 29
భ్రాజతే విపులై శ్శృఙ్గై రమ్బరం విలిఖ న్నివ,

త స్యైకం కాఞ్చనం శృఙ్గం సేవతేఽయం దివాకరః. 30
శ్వేతం రాజతమేకం చ సేవతేఽయం నిశాకరః,

న తం కృతఘ్నా గచ్ఛన్తి న నృశంసా న నాస్తికాః. 31
ప్రణమ్య శిరసా శైలం తం విమార్గత వానరాః!,

త మతిక్రమ్య దుర్ధర్షా స్సూర్యవా న్నామ పర్వతః. 32
అధ్వనా దుర్విగాహేన యోజనాని చతుర్దశ,

తత స్తమ ప్యతిక్రమ్య వైద్యుతో నామ పర్వతః. 33
సర్వకామఫలై ర్వృక్షై స్సర్వకాలమనోహరైః,

తత్ర భుక్త్వా వరార్హాణి మూలాని చ ఫలాని చ. 34
మధూని పీత్వా ముఖ్యాని పరం గచ్ఛత వానరాః!,

తత్ర నేత్రమనఃకాన్తః కుఞ్జరో నామ పర్వతః. 35
అగస్త్యభవనం యత్ర నిర్మితం విశ్వకర్మణా,

తత్ర యోజనవిస్తార ముచ్ఛ్రితం దశ యోజనమ్. 36
శరణం కాఞ్చనం దివ్యం నానారత్ననిభూషితమ్,

తత్ర భోగవతీ నామ సర్పాణా మాలయః పురీ. 37

ఆపుష్పితకరిగి ఒకవైపునఁ జంద్రునివలె ధవళవర్ణంబై మఱియొకవైపున సూర్యునివలె నరుణవర్ణంబై సముద్రజలంబులం బరివేష్టితమయి యత్యున్నతంబులగు శిఖరములచే నాకాశంబు నొరయించు భాసిల్లుచుండును. 29

ఆపుష్పితకపర్వతమునందుఁ గాంచనమయంబైన యొకశిఖరమును ఈసూర్యుఁడు దక్షిణాయనంబునం బొందును. చంద్రుఁడును తెల్లనిరజతమయమైన శృంగంబు నొందును. 30

వానరులారా! కృతఘ్నులకును దయలేక పరులఁ బీడించువారలకును నాస్తికులకును ఆపుష్పితకశైలము కానంబడదు. మీరలు అభ్యర్వతంబునకు సాష్టాంగముగా మ్రొక్కి యచట సీతాదేవిని వెదకుఁడు. 31

ఎవరింపనలవిగాని వీరులారా! ఆపుష్పితకశైలం బతిక్రమించినపిదప సూర్యవంతంబను పర్వతంబున్నది; ఆరెండుపర్వతములకును దుర్గమంబయిన మార్గంబునఁ బదునాలుగుయోజనంబులదూరం బుండును. 32

అంత ఆసూర్యవంతమను పర్వతంబున కావల కోరినఫలంబులన్నియుం గొసఁగునవియు సమస్తకాలంబులయందును రమణీయంబులు నగువృక్షంబులతో నొప్పుచున్న వైద్యుతంబను పర్వతం బున్నది. 33

వానరులారా! అవైద్యుతగిరియందు సరోత్తమములయిన ఫలములను భక్షించి శ్రేష్ఠములయిన తేనియలం ద్రావి యాపలిప్రదేశమునకుఁ బొండు. 34

అచటఁ గన్నులకును మనంబునకును సంతోషంబు గలిగించునట్టి కుంజరమను పర్వతంబుగలదు. ఆపర్వతమునందే విశ్వకర్మ యగస్త్యమహర్షికి గృహంబు నిర్మించెను. 35

అక్కుంజరశైలంబున నగస్త్యమహర్షిభవనంబు ఒకయోజనము వెడల్పును పదియోజనములు నిడుపుఁగల్గి యున్నతంబై కాంచనమయంబై నానావిధరత్నంబులచే నలంకరింపఁబడి దివ్యంబైయుండును. 36

అంత నచట సర్వనివాసస్థలమయిన భోగవతీనగరియుండును. అది

విశాలకక్ష్యా దుర్ధర్షా సర్వతః పరిరక్షితా,
రక్షితా పన్నగై ర్ఘోరై స్తీక్ష్ణదంష్ట్రై ర్మహావిషైః. 3౮
సర్పరాజో మహాప్రాజ్ఞో యస్యాం వసతి వాసుకిః,
నిర్వ్యయ మార్గితవ్యాచ సా చ భోగవతీ పురీ. 3౯

తత్ర చాన్తరా దేశా యే కేచన సుసంవృతాః,

తంచ దేశమతిక్రమ్య మహా నృషభసంస్థితః. ౪౦
సర్వరత్నమయః శ్రీమాన్ ఋషభో నామ పర్వతః,

గోశీర్షకం పద్మకం చ హరిశ్యామం చ చన్దనమ్. ౪౧
దివ్య ముత్పద్యతే యత్ర త చ్చైవ వాగ్నిసమప్రభమ్,

న తు తచ్చన్దనం దృష్ట్వా స్పృష్టవ్యం చ కదాచన. ౪౨

రోహితా నామ గన్ధర్వా ఘోరా రక్షన్తి తద్వనమ్,

తత్ర గన్ధర్వపతయః పఞ్చ సూర్యసమప్రభాః. ౪౩
శైలూషో గ్రామణీ శ్శీఘ్ర శ్శుభో బభ్రు స్తథైవ చ,

రవిసోమాగ్నివపుషాం నివాసః పుణ్యకర్మణామ్. ౪౪
అన్తే పృథివ్యా దుర్ధర్షా స్తత్ర స్వర్గజితః స్థితాః,

విశాలములయిన తొట్టికట్లుకల్గి అంతటను భయంకరమయిన యాకారంబును తీక్ష్ణములయినకోఱలును ఘోరమయిన విషంబుగల మహాసర్పంబులు రక్షింప ఎట్టివారికిని బ్రవేశింప నలవిగానిదై యుండును. అందు మహాపండితుఁడగు సర్పరాజు వాసుకి నివసించును. 32,3ర

మీరలు అగస్త్యభవనమునుండి వెలువడి ఆభోగవతీనగరమునందును సీతాదేవిని వెదకవలయును. 3ర

మఱియుం అచటికి సమీపంబునయున్న రహస్యప్రదేశములయం దంతటను సీతాదేవిని వెదకుఁడు.

ఆభోగవతీనగరము నతిక్రమించిన పిదప సమస్తరత్నంబులతోను నిండియున్నదియుం శ్రీమంతంబునగు వృషభాకారమయిన బుషభంబను నొకమహాపర్వతంబు గానఁబడును. ర0

ఆబుషభపర్వతమునందు గోరోచనమువన్నెగలవి కమలదళవర్ణముగలవి హరితవర్ణముగలవి శ్యామలవర్ణముగలవి నిప్పువలె నెఱ్ఱనివన్నెగలవి యిట్టి దివ్యములయిన చందనవృక్షములు పుట్టును. ర1

మీరలు ఆచందనముంజూచి యొకప్పుడును ఎంతమాత్రము మఱ్ఱుకొనవలదు. ర2

ఏలయనఁగా భయంకరాకారులగు రోహితులను గంధర్వులు ఆచందనవనంబునకుఁ గావలియుండిరి.

ఆబుషభపర్వతమందు సూర్యునకుంబోలెఁ దేజంబుగలవారలు, శైలూషుఁడును గ్రామణియుం శిగ్రువును శుభ్రుఁడును బభ్రుఁడును అను గంధర్వరాజులైదుగురు వాసముసేయుంచుందురు. ర3

పుణ్యకర్మములు గావించినవారలు కొందఱు సూర్యునకుంబోలెఁ దేజస్సుగలవారలై కొందఱు చంద్రునివలె వెలుఁగుచు కొందఱు అగ్నిప్రభులై యప్పర్వతంబున నివాసముగా నుందురు. ప్రళయకాలమున స్వర్గాదిపుణ్యలోకంబుల సాధించిన మహాపురుషులు ఇతరులకుఁ దేఱిచూడరాని తేజంబున వెలుఁగుచు ఆబుషభపర్వతంబున నుందురు. ర4

తతః పరం న వ స్సేవ్యః పితృలోక స్సుదారుణః. ౪౫
రాజధానీ యమ సైషా కష్టేన తమసా వృతా,

ఏతావ దేవ యుష్మాభి ర్వీరా! వానరపుఙ్గవాః!. ౪౬
శక్యం విచేతుం గన్తుం వా నాతో గతిమతాం గతిః,

సర్వ మేత త్సమాలోక్య య చ్చాన్య దపి దృశ్యతే. ౪౭
గతిం విదిత్వా వై దేహ్యా స్సన్నివ ర్తితు మర్హథ,
య స్తు మాసా న్నివృత్తోఽగ్రే దృష్టా సీతేతి వక్ష్యతి. ౪౮
మత్తుల్యవిభవో భోగై స్సుఖం స విహరిష్యతి,

తతః ప్రియతరో నా స్తి మమ ప్రాణా ద్వైశేషతః. ౪౯
కృతాపరాధో బహుశో మమ బన్ధుర్భవిష్యతి,

అమితబలపరాక్రమా భవన్తో
విపులగుణేషు కులేషు చ ప్రసూతాః,
మనుజపతిసుతాం యథా లభధ్వం
తదధిగుణం పురుషార్థ మారభధ్వమ్. ౫౦

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఏకచత్వారింశస్సర్గః.

ద్విచత్వారింశస్సర్గః

అథ ప్రస్థాప్య సుగ్రీవ స్తా న్హరీ న్దక్షిణాం దిశమ్,
అబ్రవీ న్నేఘసంకాశం సుషేణం నామ యూథపమ్. ౧

తారాయాః పితరం రాజా శ్వశురం భీమవిక్రమమ్,

ఆపిమ్మట మహాభయంకరంబగు పితృలోకంబు; అది యముని రాజధాని. దుస్సహంబగు చీఁకటిచేఁ బరివేష్టింపఁబడియుండును గావున మీకుఁ బ్రవేశింప నలవిగాదు. ౪౫

పరాక్రమశాలులరగు వానరోత్తములారా ! ఇంతదూరముమాత్రమే మీకుఁ బోయి వెదక నలవియగును. ఆపిమ్మట ఎంతటి గమనశక్తిగలవారలకును బోవ నవకాశములేదు. ౪౬

ఇప్పుడు నేను జెప్పిన స్థలములయందును మఱియు నితరప్రదేశముల యందును చక్కగా వెదకితిమి సీతాదేవియన్న స్థానము నెఱిఁగిమరలిరండు.

ఎవ్వఁడు మాసములోపలనే యిటకువచ్చి "కనఁబడినది సీతాదేవి" అని చెప్పునో, ఆతఁడు నాతో సమానంబుగా నఖిలసంపదలు గల్గి దివ్యభోగంబు లనుభవించుచు సుఖంబుగా విహరింపఁగలఁడు. ౪౭

సీతం జూచివచ్చినవానికన్నను నాకుఁ బ్రియుఁడులేఁడు. నాజీవితంబు కన్నను నాకతఁడధికుఁ డగును. అతఁడు ఎన్నియపరాధములు గావించినవాఁడైనను నాకు విశేషించి ప్రియుఁడై యుండఁగలఁడు. ౪౮

మీరలు కొలఁదికిమీఱిన బలపరాక్రమంబులుగలవారలు శౌర్యవీర్యాది సమస్తసద్గుణసంపన్నంబులగు వంశంబులజనించినవారలు. సీతాదేవి లభించునట్లు సమస్తవిధంబులం బ్రయత్నంబులు గావింపుఁడు. అని సుగ్రీవుఁడు నీలాది వానరులతోఁ జెప్పెను. ౪౯

ఇది నలువదియొకటవసర్గము.

నలువది రెండవ సర్గము

అట్లు సుగ్రీవుఁడు నీలాదివానరులను దక్షిణదిశకుం బోఁ బనిచి యంత మేఘమునకుఁబోలె నల్లని యున్నతమయిన యాకారముగల సుషేణుఁడను వానరయూథపతింజూచి యిట్లనియె. ౧

వానరరాజు సుగ్రీవుఁడు తారకుఁ దండ్రికావునఁ దనకు మామయగు

అబ్రవీ త్తాఞ్జలి ర్వాక్య మభిగమ్య ప్రణమ్య చ. ౨

మరీచిపుత్త్రం మారీచ మర్చిష్మన్తం మహాకపిమ్,
వృతం కపివరై ర్శూరై ర్శ్మశ్రుహర్ద్రిసదృశద్యుతిమ్. 3
బుద్ధివిక్రమసమ్పన్నం వైనతేయసమద్యుతిమ్,
మరీచిపుత్త్రా న్మారీచా నర్చిష్మాలా న్మహాబలాన్. ౪
ఋషిపుత్త్రాం శ్చ తాం స్తర్వా న్ప్రతీచీ మాదిశ ద్దిశమ్,

ద్వాభ్యాం శతసహస్రాభ్యాం కపీనాం కపిసత్తమాః!. ౫
సుషేణప్రముఖా యూయం వై దేహీం పరిమార్గత,
సురాష్ట్రాం స్తహబాహ్లీకాఞ్ఛూరా న్భీమాం స్తథైవచ. ౬
స్ఫీతా ఞ్జనపదా న్రమ్యా న్పుపులాని పురాణిచ,
పున్నాగగహనం కుక్షిం వకుళోద్దాలకాకులమ్. ౭
తథా కేతకషణ్డాంశ్చ మార్గధ్వం హరియూథపాః!,

ప్రత్యగ్రోన్నితొగమా న్నైవ నదీ శ్శీతజలా శ్శివాః. ౮
తాపసానా మరణ్యాని కాన్తారా గిరయ శ్చ యే,

తత స్తమ్లేచ్ఛీం మరుప్రాయా మత్యుచ్చశిరస శ్శిలాః. ౯
గిరిజాలావృతాం దుర్గాం మార్గిత్వా పశ్చిమాం దిశమ్,
తతః పశ్చిమ మాసాదీ సముద్రం ద్రక్ష్యు మర్హథ. ౧౦
తిమినక్రాయుతజల మక్షోభ్య మథ వానరాః!,

తతః కేతకషణ్డేషు తమాలగహనేషు చ. ౧౧

భయంకరమయిన పరాక్రమముగల సుషేణునియొద్దకుఁబోయి యతనికి నమస్కరించి చేతులు మోడ్చి యిట్లని పలికెను. ౩

సుగ్రీవుఁడు కాంతిమంతుఁడును శూరులగు వానరవీరులచేఁ బరివృతుఁడును బుద్ధియుఁ బరాక్రమంబును గలవాఁడును దేవేంద్రునకుంబోలెఁ బరాక్రమంబును గరుత్మంతునకుంబోలె వేగంబునుగలవాఁడునగు మరీచిమహాముని పుత్రుఁడయిన జ్యేష్ఠుని మారీచుని మఱియుఁ గాంతిమంతులు మహాబలశాలులు నగువారల నతనితమ్ములను అట్లు మరీచికుమారుల నందఱను బడమటి దిశకుఁ బోఁ బాజ్ఞాపించెను. ౩,౪

వానరోత్తములారా! మీరలు సుషేణునీ ముందిడుకొని రెండులక్షల వానరవీరులంగూడి సీతాదేవిని వెదకుఁడు. ౫

వానరవీరులారా ! సురాష్ట్రదేశమునందును బాహ్లికదేశమునందును భయంకరములయిన శూరదేశమునందును మఱియుఁ సస్యాదిసమృద్ధంబులయిన రమణీయంబులగు గ్రామసమూహములయందును విశాలంబులగు నగరంబులయందును పున్నాగవనంబునందును బొగడచెట్లచేతను విరిగిచెట్లచేతను ఒప్పుచుండు కుక్షీదేశమునందును మొగిలిపొదలయందును సీతాదేవి నన్వేషింపుఁడు. ౬,౭

పడమటితట్టు ప్రవహించునట్టి చల్లనిజలంబులుగల పావనంబులయిన నదులను బుష్యాశ్రమంబులను అరణ్యంబులను పర్వతములయుం బొంది యయ్యే ప్రదేశంబుల నంతటను సీతాదేవిని వెదకుఁడు. ౮

వానరులారా ! అంత మీరు నిర్జలప్రాయములయిన భూములయందును మిక్కిలియుం నున్నతములయిన శిఖరములుగల కొండలయందును ఇట్లు పెక్కుపర్వతములతోఁగూడి సంచరింపనలవిగాని పశ్చిమదిశనంతటను వెదకి యంతఁదిమి మత్స్యాంబులతోను మొసళ్లతోనుంగూడి భయంకరమైనదియుం నతిగంభీరమునగు పశ్చిమసముద్రమును జూడఁగలరు. ౯,౧౦

ఆసముద్రతీరంబున మీపరిజనులయిన వానరులు మొగిలిపొదలయుం

కపయో విహరిష్యన్తి నారికేళవనేషు చ,

తత్ర సీతాంచ మార్గధ్వం నిలయం రావణస్య చ. ౧౦
వేలాతటనివిష్టేషు పర్వతేషు వనేషు చ,
మురచీపత్తనం చైవ రమ్యం చైవ జటీపురమ్. ౧౩
అవన్తీ మఙ్గలోపాం చ తథా చాలకీతం వనమ్,
రాష్ట్రాణి చ విశాలాని పత్తనాని తతస్తతః. ౧౨

సిన్ధుసాగరయోశ్చైవ సఙ్గమే తత్ర పర్వతః,
మహాన్మేఘగిరి ర్నామ శతశృఙ్గో మహాద్రుమః. ౧౩

తస్య ప్రస్థేషు రమ్యేషు సింహాః పక్షిగమాః స్థితాః,
తిమిమత్స్యగజాం శ్చైవ నీడా న్యారోపయన్తి తే. ౧౪

తాని నీడాని సింహానాం గిరిశృఙ్గగతాశ్చ యే,
దృప్తా స్తృపా శ్చ మాతఙ్గా స్తోయదస్వననిస్వనాః. ౧౫
విచరన్తి విశాలేఽస్మిం స్తోయపూర్ణే సమన్తతః,

తస్య శృఙ్గం దివస్పర్శం కాఞ్చనం చిత్రపాదపమ్. ౧౬
సర్వ మాశు విచేతవ్యం కపిభిః కామరూపిభిః,

కోటిం తత్ర సముద్రే తు కాఞ్చనీం శతయోజనామ్. ౧౯
దుర్దర్శాం పారియాత్రస్య గతాం ద్రక్ష్యథ వానరాః!,

దును తమాలవనంబులయందును నారికేళవనంబులయందును వేడుకమెయి విహరింపఁగలరు. ౧౧

అచట సముద్రతీరంబుననున్న పర్వతంబులయందును వనంబులయందును రావణుని నివాసమును సీతాదేవిని జక్కఁగా నన్వేషింపుఁడు. ౧౨

మురచీపట్టణమును రమణీయమయిన జటీనగరమును అవంతీపురమును అంగలోపానగరియం అలఘీతం బనఃసరణ్యంబును మతీయం నితరములయిన దేశములను రాజధానులును బొంది యాయాప్రదేశంబులం దంతటను సీతాదేవిని రావణుని వెదకుఁడు. ౧౩,౧౪

సింధునదము సముద్రములోఁ గలియంస్థలమునందు నూఱుశిఖరములు గల్గి యత్యున్నతములగు వృక్షములతో నొప్పుచున్న హేమగిరియను గొప్ప పర్వతం బొకండు గలదు. ౧౫

రమణీయములగు నాహేమగిరి నెత్తములయంమ ఱెక్కలుగల సింహంబులుగలవు. అవి సముద్రంబునందలి తిమిమత్స్యంబులను గజంబులను ఎత్తుకొని పోయి తమగూండ్లం బెట్టుచుండును. ౧౬

చుట్టును జలములచేఁ బరివేష్టితంబయిన యా హేమగిరి శిఖరంబునన్న మేఘధ్వనివంటి ధ్వనిగలవియం తృప్తినొంది మదించియంన్నవియునగు నేనుఁగులు నాసింహములగూండ్లున్న ప్రదేశంబులందు నిర్భయంబుగా సంచరించును. ౧౭

ఔన్నత్యంబుచే నింగిముట్టుచున్నవియుఁ గాంచనమయంబులును ఋష్యితంబులగుటను జిత్రవర్ణంబులయిన వృక్షంబులుగలవియంనగు నాహేమగిరిశిఖరంబులందంతటను గామరూపులగు మీరలు జాగుసేయక చక్కఁగా జానకి నన్వేషింపుఁడు. ౧౮

వానరులారా! సముద్రంబునఁ గొంతదవ్వగిరిన పిదప సముద్రమధ్యంబున నున్నదియుఁ గాంచనమయంబును నూఱుయోజనంబుల విస్తారముగలదియుఁ దేజోవిశయంబునంజేసి చూడనలవిగానిదియుఁనగు పారియాత్రశిఖరంబుఁ జూడఁగలరు. ౧౯

కోట్యస్తత్ర చతుర్వింశద్గంధర్వాణాం తరస్వినామ్. ౨౦
వసత్యగ్నినికాశానాం ఘోరాణాం కామరూపిణామ్,

పావకార్చిఃప్రతీకాశా స్సమవేతా స్సహస్రశః. ౨౧
నాత్యాసాదయితవ్యా స్తే వానరై ర్భీమవిక్రమైః,

నాదేయం చ ఫలం తస్తా ద్దేశా త్కించిత్ ప్లవఙ్గమైః. ౨౨

దురాసదా హి తే వీరా స్సత్త్వవన్తో మహాబలాః,
ఫలమూలాని తే తత్ర రక్షన్తే భీమవిక్రమాః. ౨౩

తత్ర యత్నశ్చ కర్తవ్యో మార్గితవ్యాచ జానకీ,
సహి తేభ్యో భయం కించి త్కపిత్వ మనువర్తతామ్. ౨౪

తత్ర వైడూర్యవర్ణాభో వజ్రసంస్థానసంస్థితః,
నానాద్రుమలతాకీర్ణో వజ్రో నామ మహాగిరిః. ౨౫

శ్రీమాం స్సముదిత స్తత్ర యోజనానాం శతం సమమ్,

గుహా స్తత్ర విచేతవ్యాః ప్రయత్నేన ప్లవఙ్గమాః!. ౨౬

చతుర్భాగే సముద్రస్య చక్రవా న్నామ పర్వతః,
తత్ర చక్రం సహస్రారం నిర్మితం విశ్వకర్మణా. ౨౭

ఆ పారియాత్రశిఖరంబున బలవంతులును అగ్నివలె మిక్కిలియుం తీక్ష్ణులును భయంకరాకారులును గామరూపులునగు గంధర్వులు ఇరువది నాలుగుకోట్లమంది నివసించుచున్నారు. ౯౦

ఆగంధర్వులు అగ్నిజ్వాలలంబోలినవారలు వేనవేలుగా గుంపులుగూడి యుందురు. కావున వానరులలో భయంకరపరాక్రము లగువారలుగూడ వారలసమీపంబునకుఁ బోరాదు. ౯౧

మఱియుం అచ్చోటనుండి ఫలములుగూడ కొంచెమైనను వానరులు కోయరాదు. ౯౨

ఏలయనఁగా సమీపింప నలవిగానివారలును శూరులును ధైర్యవంతులును మహాబలశాలులును భయంకరకాయిన విక్రమముగలవారలునగు ప్రసిద్ధులయిన యాగంధర్వులు ఆ పారియాత్రశిఖరమునందలి ఫలమూలంబులకుఁ గావలియుండున్నారు. ౯౩

అచట ఫలమూలంబులు ముట్టుకొనక జాగ్రత్తగా ప్రయత్నముచేసి సీతాదేవిని వెదకవలెను; వానరులకుం దగినరీతిని మీరు మెలంగుదురేని మీకు అంగధర్వులవలనఁ గొంచెమైనను భయములేదు. ౯౪

ఆసముద్రంబున మఱియుంఁ గొంతదూరంబు పోఁగా వైడూర్యమణివంటి కాంతిగలదియుం వజ్రరత్నములచే నలికతినంబును నానావిధములయిన వృక్షలతల నిండియుండునదియుం వజ్రమను మహాపర్వతంబు కనఁబడును. ౯౫

శ్రీమంతంబగు నావజ్రగిరి సమముగా నూఱుయోజనంబు లున్నతంబై యుండును.

వానరులారా! ఆవజ్రపర్వతము గుహాలయందుఁ బ్రయత్నపూర్వకంబుగా సీతాదేవిని వెదకవలెను. ౯౬

అంత సముద్రంబున మూఁడుభాగములు కడచినపిదపఁ జక్రవంతమను నొకపర్వతంబు గలదు. అందు మున్ను విశ్వకర్మ వేయియరములుగల చక్రాయుధంబును నిర్మించెను. ౯౭

తత్ర పఞ్చజనం హత్వా హయగ్రీవం చ దానవమ్.
ఆజహార తత శ్చక్రం శఙ్ఖం చ పురుషోత్తమః. 27

తస్య సానుషు చిత్రేషు విశాలాసు గుహాసు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. 28
యోజనానాం తత షష్టి ర్వరాహో నామ పర్వతః,
సువర్ణశృఙ్గ స్సుశ్రీమా నగాధే వరుణాలయే. 30

తత్ర ప్రాజ్యోతిషం నామ జాతరూపమయం పురమ్,
యస్మి న్వసతి దుష్టాత్మా నరకో నామ దానవః. 31
తత్ర సానుషు చిత్రేషు విశాలాసు గుహాసు చ,
రావణస్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. 32
త మతిక్రమ్య శైలేన్ద్రం కాఞ్చనా న్నవనిర్ఝరః,
పర్వత స్సర్వసౌవర్ణో ధారాప్రస్రవణాయుతః. 33

తం గజా శ్చ వరాహా శ్చ సింహావ్యాఘ్రా శ్చ సర్వతః,
అభిగర్జన్తి సతతం తేన శబ్దేన దర్పితాః. 34

యస్మి న్హరిహయ శ్శ్రీమా న్మహేన్ద్రః పాకశాసనః,
అభిషిక్త స్సురై రాజా మేఘవా న్నామ పర్వతః. 35

త మతిక్రమ్య శైలేన్ద్రం మహేన్ద్రపరిపాలితమ్,
షష్టి ర్గిరి సహస్రాణి కాఞ్చనాని గమిష్యథ. 36
తరుణాదిత్యవర్ణాని భ్రాజమానాని సర్వతః,
జాతరూపమయై ర్వృక్షై శ్శోభితాని సుపుష్పితైః. 38

ఆచక్రవత్పర్వతమునందే పూర్వము విష్ణువు ఒకానొక దేవాసుర యుద్ధంబునఁ బురుషోత్తమరూపంబున నవతరించి చక్రరక్షకుఁడైన హయగ్రీవుఁడను దానవునివధించి చక్రంబును, పంచజనుఁడను దానవు వధించి యతని యస్థియయిన పాంచజన్యంబను శంఖంబును గ్రహించెను. 29

ఆచక్రవత్పర్వతమునందుఁ జిత్రములయిన నెత్తములయందును విశాలములయిన గుహాలయందును రావణుని సీతను వెదకవలెను. 27

ఆపిమ్మట నఱువదియోజనంబుల దూరంబునందు అగాధంబగు సముద్రంబున బంగారుశిఖరంబులుగలిగి మహాతేజంబుతో వెలుఁగుచున్న వరాహపర్వతం బున్నది. 30

అవ్వరాహపర్వతంబునఁ గాంచనమయమయిన ప్రాగ్జ్యోతిషంబను నగరంబుగలదు. అప్పురంబునందు దురాత్ముఁడగు నరకాసురుఁడు నివసించును. 31

ఆవరాహగిరియందు అద్భుతములయిన సానువులయందును విశాలంబులగు గుహాలయందును రావణుని సీతాదేవిని వెదకవలెను. 32

అవ్వరాహగిరి నతిక్రమించిన పిదపఁ గాంచనమయములయిన యంతర ప్రదేశములఁగల గుహాలతో నొప్పుచున్నదియు సర్వమును గాంచనమయంబును సెలయేర్లతోఁ గూడినదియంనగు నొకమహాపర్వతం బున్నది. 33

అందు ఏనుఁగులును వరాహంబులును సింహంబులును శార్దూలంబులును దమధ్వనికిఁగల్గిన ప్రతిధ్వని విని గర్వించినవై యెల్లప్పుడును అందుకు బదులుగా గర్జించుచునే యుండును. 34

ఆపర్వతమునందే శ్రీకుంతుఁడును బింగళవర్ణములయిన గుఱ్ఱములఁగల వాఁడును బాకాసురు వధించినవాఁడు నగుదేవేంద్రునకు సురలు దేవరాజ్యము నకుఁ పట్టాభిషేకముచేసిరి; అది మేఘవంత మనఁబడును. 35

మీరు దేవేంద్రునిచే సురక్షితంబగు నామేఘవత్పర్వతంబు నతిక్రమించి యాపిమ్మట బాలసూర్యవర్ణంబులయి యంతటం దేజరిల్లుచున్నవియుఁ జక్కఁగాఁ బుష్పితంబులగు బంగారువృక్షంబులచే నొప్పుచున్నవియుఁ గాంచన మయములనగు నఱువదివేలపర్వతములం జూడఁగలరు. 36,37

తేషాం మధ్యే స్థితో రాజా మేరు రుత్తరపర్వతః,
ఆదిత్యేన ప్రసన్నేన నైలో దత్తవరః పురా. 3౮

తే నైవ ముక్తా నైర్ఋత్యా దేవ త్వాదాశ్రయాః,
మత్ప్రసాదా దభివ్యక్తి దివారాత్రం చ కాఞ్చనాః. 3౯
త్వాయి యే చాపి వత్స్యన్తి దేవగన్ధర్వదానవాః,
తే భవిష్యన్తి రక్తా శ్చ ప్రభయా కాఞ్చనప్రభాః. ౪౦

ఏష్వేదేవా శ్చ మరుతో వసవ శ్చ దివౌకసః,
ఆగమ్య పశ్చిమాం సన్ధ్యాం మేరు ముత్తమపర్వతమ్. ౪౧
ఆదిత్య ముపతిష్ఠన్తి నైఋ శ్చ సూర్యోఽభిపూజితః,
అదృశ్య స్సర్వభూతానా మస్తం గచ్ఛతి పర్వతమ్. ౪౨

యోజనానాం సహస్రాణి దశ తాని దివాకరః,
ముహూర్తార్ధేన తం శీఘ్ర మభియాతి శిలోచ్చయమ్. ౪౩
శృఙ్గే తస్య మహా ద్దివ్యం భవనం సూర్యసన్నిభమ్,
ప్రాసాదగణసంబాధం విహితం విశ్వకర్మణా. ౪౪
శోభితం తరుభి శ్చిత్రై ర్నానాపక్షిసమాకులైః,
నికేతం పాశహస్తస్య వరుణస్య మహాత్మనః. ౪౫

అన్తరా మేరు మస్తం చ తాలో దశశిరా మహాన్,
జాతరూపమయ శ్శ్రీమా న్భాజతే చిత్రవేదికః. ౪౬

తేషు సర్వేషు దుర్గేషు సరస్సుచ సరిత్సు చ,
రావణ స్సహా వైదేహ్యా మార్గితవ్యస్తత స్తతః. ౪౭

అయ్యది వేలపర్వతంబుఁ నడుమ రాజయిన సర్వోత్తమమగు సావర్ణి మేరుపర్వతం బున్నది. మున్ను సూర్యుఁడు ప్రసన్నుఁడై యీపర్వతంబునకు వరం బొసంగెను. 3ఆ

"సాయనుగ్రహంబునం జేసి నీయందున్నవృక్షశిలాదులన్నియుం రేయుఁబవలును గాంచనమయంబులై యుండఁగలవు; మఱియుం నీయందు నివసించువారలు దేవతలుగాని గంధర్వులుగాని దానవులుగాని యెవ్వరుగలరో వారలండఱు రక్తవర్ణులయి కాంచన ప్రభులయి యుండఁగలరు" అని సూర్యుఁడు అమ్మేరుపర్వతంబునకు వరంబొసంగెను. 3ఇ,ర0

విశ్వదేవులును వాయువులును అష్టవసువులును దేవతలును సాయంకాల సంధ్యయందు శ్రేష్ఠమయిన మేరుపర్వతంబుఁజేరి యచట సూర్యున కుపస్థానము గావింతురు; సూర్యుఁడు వారలు గావించుపూజలఁ గైకొని యస్తగిరి నొంది సమస్తభూతంబులకు నదృశ్యుఁడగును. ర0,ర౭

ఆ సావర్ణి మేరువునకును అస్తగిరికిని బదివేలయోజనంబుల దూరం బున్నది. సూర్యుఁడు ఆపదివేలయోజన ంబుల దూరంబును అర్ధముహూర్తం బున నతిక్రమించి యస్తగిరిశిఖరంబు జేరును. ర3

ఆపర్వతము శిఖరంబున విశ్వకర్మనిర్మితంబును బెక్కుమేడలతో నొప్పుచున్నదియుఁ జేజస్సుచే సూర్యుఁబోలినదియుం నానావిధంబులగు పక్షులతోఁగూడిన పుష్పితంబులగుటను జిత్రవర్ణములైనవృక్షములచే రమణీయంబై యున్నదియుం విశాలంబును దివ్యంబునగు గృహంబుగలదు; అది పాశధరుఁడును మహాప్రభావుఁడునగు వరుణుని నివాసస్థానము. ర౭,ర౫

సావర్ణి మేరుపర్వతమునకును అస్తగిరికిని నడుమ పదిశిఖరంబులును జిత్రవర్ణమయినవేదికయుఁ గలిగి కాంచనమయంబై యున్నతంబైన యొక తాలవృక్షం బొప్పుచుండును. ర౬

ధర్మవేత్తయు మహాతపస్సంపన్నుఁడును బ్రహ్మదేవునితో సమానుఁడు నగు మేరుసావర్ణి యెచట నివసించునో, అట్టి సావర్ణి మేరువునందు సమ

యత్ర తిష్ఠతి ధర్మజ్ఞ స్తపసా స్వేన భావితః,
మేరుసావర్ణి రిత్యేన ఖ్యాతో వై బ్రహ్మణా సమః. ౨౮
ప్రష్టవ్యో మేరుసావర్ణి ర్మహర్షి స్సూర్యసన్నిభః,
ప్రణమ్య శిరసా భూమా స్సంప్రతిం మైథిలీం ప్రతి. ౨౯
ఏతావ జ్జీవలోకస్య భాస్కరో రజనీక్షయే,
కృత్వా వితిమిరం సర్వ మస్తం గచ్ఛతి పర్వతమ్. ౩౦

ఏతావ ద్వానరై శ్శక్యం గన్తుం వానరపుఙ్గవాః,
అభాస్కర మమర్యాదం న జానీమ స్తతఃపరమ్. ౩౧

అధిగమ్య తు వైదేహీం నిలయం రావణస్య చ,
అస్తపర్వత మాసాద్య పూర్ణే మాసే నివర్తత. ౩౨
ఊర్ధ్వం మాసా న్న వస్తవ్యం వసఞ్ఞ వధ్యో భవే న్మమ,

సహైవ శూరో యుష్మాభి శ్శ్వశురో మే గమిష్యతి. ౩౩
శ్రోతవ్యం సర్వమేతస్య భవద్భి ర్దిష్టకారిభిః,

గురురేష మహాబాహు శ్శ్వశురో మే మహాబలః. ౩౪
భవన్త శ్చాపి విక్రాన్తాః ప్రమాణం సర్వకర్మసు,

ప్రమాణ మేనం సంస్థాప్య పశ్యధ్వం పశ్చిమాం దిశమ్. ౩౫

దృష్టాయాం తు నరేన్ద్రస్య పత్న్యాశ్చ మమితతేజసః,
కృతకృత్యా భవిష్యామః కృతస్య ప్రతికర్మణా. ౩౬

స్తములయిన రహస్యప్రదేశములయందును గొలంకులయందును నదుల
యందును రావణుని సీతాదేవిని జక్కఁగా వెదకవలెను. ౪౭, ౪౮

సూర్యుఁడుంబోలె వెలుఁగుచుండునాసావర్ణిమహర్షికి ఫాలంబు భూమి
సోఁకం బ్రణమిల్లి ఆయనను సీతాజీవివృత్తాంత మడుగవలెను. ౪౯

సూర్యుఁడు ఉదయమయి యస్తగిరిచేరువఱకు ఉదయపర్వతము
మొదలుకొని యిప్పుడు చెప్పిన యస్తగిరిపర్యంతముగల ప్రదేశములయందే
యంధకారమును బోఁగొట్టి ప్రకాశము నొసఁగును. ౫౦

వానరోత్తములారా! ఇంతదూరమువఱకే వానరులకుఁ బోవ నలవి
యగును అంతకు నావలిప్రదేశము సూర్యుఁడులేమిఁజేసి యంధకారావృ
తంబై నగరగ్రామాదిమర్యాదలు లేనిదగుటను ఎట్టికో మాకుఁదెలియదు. ౫౧

మీరలు అస్తపర్వతమువఱకుంబోయి సీతాదేవిని రావణుని నివాసం
బునువెదకి తెలిసికొని ఒకమాసము నిండుటకు మున్నే వచ్చి చేరవలెను. ౫౨

ఒక నెలకన్నను అధికముగా జారుసేయఁగూడదు; అట్లు నెలలోపల
రానివానికి మరణదండనము విధింతును.

మీతోఁగూడ శూరుఁడు నామామ సుషేణుఁడు రాఁగలఁడు; మీర
లితనియాజ్ఞ ననువర్తించువారలై నితఁడు పనిచిన పనులన్నియుఁ జేయుంచుండ
వలెను. ౫౩

చువాబాహుఁడును మహాబలశాలియంనగు నామామయం గురువునయిన
యీసుషేణుఁడు కార్యముల నడపువాఁడు; మీరలును బరాక్రమవంతులరు.
కావున సులభముగాఁ గార్యసిద్ధి కాఁగలదు ౫౪

మీర లీసుషేణుని నియామకునిఁగా నేర్పఱచుకొని యితనియాజ్ఞకు
విధేయులరయి పశ్చిమదిశయందు సీతాదేవిని రావణుని వెదకుఁడు. ౫౫

మహాపరాక్రమశాలియగు రాముని భార్య సీతాదేవిం జూచియే వచ్చి
తిరేని మనకు రాముఁడు గావించిన యుపకారమునకుఁ బ్రత్యుపకారము
చేసినవార మగుటంజేసి కృతార్థుల మయ్యెదము. ౫౬

అతోఽన్యదపి య త్కార్యం కార్య స్యాస్య హితం భవేత్,
సంప్రధార్య భవద్భిశ్చ దేశకాలార్థసంహితమ్. ౫౭

తత స్సుషేణప్రముఖాః ప్లవఙ్గా
స్సుగ్రీవవాక్యం నిపుణం నిశమ్య,
ఆమన్త్ర్య సర్వే ప్లవగాధిపం తే
జగ్ముర్దిశం తాం వరుణాభిగుప్తామ్. ౫౮

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ద్విచత్వారింశస్సర్గః.

త్రిచత్వారింశస్సర్గః

తత స్సందిశ్య సుగ్రీవ శ్శ్వశురం పశ్చిమాం దిశమ్,
వీరం శతబలిం నామ వానరం వానరర్షభః. ౧

ఉవాచ రాజా ధర్మజ్ఞ స్సర్వవానరసత్తమమ్,
వాక్య మాత్మహితం చైవ రామస్య చ హితం తథా. ౨

వృత శ్శతసహస్రేణ త్వద్విధానాం వనౌకసామ్,
వైవస్వతసుతై స్సార్ధం ప్రతిష్ఠస్వ స్వమన్త్రిభిః. ౩

దిశం హ్యుదీచీం విక్రాన్తాం హిమశైలావతంసకామ్,
సర్వతః పరిమార్గధ్వం రామపత్నీ మనిన్దితామ్. ౪

అస్మి న్కార్యే వినిర్వృత్తే కృతే చాశరథేః ప్రియే,
ఋణా న్ముక్తా భవిష్యామః కృతార్థార్థవిదాం వరాః!. ౫

కృతం హి ప్రియ మస్మాకం రాఘవేణ మహాత్మనా,

నేను జెప్పినదిగాక యింక నితరమేమైననను ఈకార్యమునకు సాధక మయినది మీకుఁ దోఁచినను దానినిగూడ మీరు దేశకాలములను గార్యా కార్యములను ఆలోచించి చేయవలెను. అని సుగ్రీవుఁడు సుషేణుఁడు మున్నగు వానరులతోఁ జెప్పెను. ౫౭

అంత సుషేణుఁడు మున్నగు నా వానరులందఱు యుక్తియుక్తం బగు సుగ్రీవు నాజ్ఞను గ్రహించి సుగ్రీవునియొద్ద సెలవుపుచ్చుకొని వరుణు నిచేఁ బరిపాలితం బగు పశ్చిమదిశకుఁ బోయిరి. ౫౮

ఇది నలువదిరెండవసర్గము.

నలువదిమూఁడవసర్గము

వానరోత్తముఁడును సమస్తధర్మంబులు దెలిసినవాఁడునగు వానర రాజు సుగ్రీవుఁడు అట్లు తనమామయగు సుషేణునిం బడమరకుఁ బోఁబనిచి యంత వీరుఁడు వానరశ్రేష్ఠుఁడునగు శతబలిం జూచి ప్రత్యుపకారమునకై చెప్పఁబడునది కావున ముఖ్యముగాఁదనకు హితంబును బ్రియాసమాగమ హేతువగుటచే రామునకును హితంబునగు వచనంబుఁ బలికెను. ౧,౭

నీవు నీవంటిపరాక్రమవంతులయిన లక్షమంది వానరవీరులం దీసికొని యమపుత్త్రులగు నీమంత్రులంగూడి పయనంబగుము. ౩

మీరలు విశాలంబును హిమవత్పర్వతముచే నధిష్ఠితంబునగు నుత్తర దిశకుఁబోయి యచట సమస్తకల్యాణ గుణపూర్ణయగు రామభార్యను సీతా దేవిని వెదకుఁడు. ౪

కార్యజ్ఞులలో నుత్తములగు వానరులారా! మీరు పోవునట్టికార్యము సఫలమయి సీతాదేవి లభించి రాముఁడు సంతోషంబు నొందినయెడ మేము ఋణవిముక్తులమయి కృతార్థుల మగుదుము. ౫

మహాత్ముఁడగు రాముఁడు, మొదట మనకు ఉపకారము గావించి

తస్య చే త్ప్రతికారోఽస్తి సఫలం జీవితం భవేత్. ౬

అర్థినః కార్యనిర్వృత్తి మకర్తు రపి యశ్చరేత్,
తస్య స్యా త్సఫలం జన్మ కింపునః పూర్వకారిణః. ౭

ఏతాం బుద్ధి మవస్థాయ దృశ్యతే జానకీ యథా,
తథా భవద్భిః కర్తవ్య మస్మత్ప్రియహితైషిభిః. ౮

అయం హి సర్వభూతానాం మాస్య స్తు నరసత్తమః,
అస్తాసు చాగతప్రీతీ రామః పరపురంజయః. ౯

ఇమాని వసదుర్గాణి నద్య శ్శైలా న్తరాణి చ,
భవ న్తః పరిమార్గన్తు బుద్ధివిక్రమసంపదా. ౧౦

తత్ర ప్లేచాన్పులిన్దాంశ్చ శూరసేనాం స్తథైవచ,
ప్రస్థలా న్భరతాంశ్చైవ కురూంశ్చ సహ మద్రకైః. ౧౧

కామ్బోజా న్యవనాం శ్చైవ శకా నారట్టకా నపి,
బాహ్లీకా నృషికాం శ్చైవ పౌరవా నథ టజ్కణాన్. ౧౨

చీనా న్పరమచీనాంశ్చ నీహారాంశ్చ పునఃపునః,
అన్విష్య దగదాం శ్చైవ హిమవ న్తం తథైవచ. ౧౩

లోధ్రపద్మకషణ్డేషు దేవదారువనేషు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తతస్తతః. ౧౪

తత స్సోమాశ్రమం గత్వా దేవగన్ధర్వసేవితమ్,
కాళం నామ మహాసానుం పర్వతం తు గమిష్యథ. ౧౫

నాఁడుగదా! అందుకు మనము ప్రత్యుపకారము గావింతుమేని మనబ్రతుకు సఫలమవును. ౬

తనకు ఎంతమాత్ర ముపకారము చేయనివానికార్యమునుగూడ జన్మము సఫలమగుటకై నెఱవేర్పవలెను; ఇఁక దనకు ముందు ఉపకారముచేసిన వానికార్యమునుగూడ నెఱవేర్చనియెడ నిరర్థకజన్మము లేదని చెప్పనేల? ౭

మీరలు మాసంతోషంబును మేలును గోరువారలు కావున ఈయభిప్రాయమును మనస్సున నుంచుకొని సీతాదేవిని జూచి వచ్చునట్లు తగినంత ప్రయత్నము చేయవలెను. ౮

శత్రుపురంబుల జయించునట్టి యీ రాముఁడు సమస్తభూతంబులకును పూజనీయుఁడు. మనయందును అధిక ప్రీతిగలవాఁడు. కావున నిట్టిని కార్యమును ముఖ్యముగాఁ జేయవలెను. ౯

మీరలు ఉత్తరదిశయందు మ్లేచ్ఛదేశమునందును బుళిందదేశము నందును శూరసేనదేశమునందును బ్రస్థలదేశమునందును భరతదేశమునందును దక్షిణకురుదేశమునందును మద్రదేశమునందును గాంభోజదేశమునందును యవనదేశమునందును శకదేశమునందును ఆరట్టకదేశమునందును బాహ్లికదేశము నందును ఋషికదేశమునందును పౌరవదేశమునందును టంకణదేశము నందును చీనదేశమునందును బరమచీనదేశమునందును విహారదేశమునందును దరదదేశమునందును హిమవత్పర్వతంబునందును సీతాదేవిని జక్కఁగా వెదకి యంత నీదుర్గమారణ్యంబులందును నదులందును బర్వతంబులందును బుద్ధి పరాక్రమంబులతో వెదకుఁడు. ౧౦-౧౩

లొద్దుగు చెట్లవనంబులయందును బద్మకవనంబులయందును దేవదారు వనంబులయందును దిరిగి సీతాదేవిని రావణునిఁ జక్కఁగా వెదకవలెను. ౧౪

అంత దేవతలచేను గంధర్వులచేతను సేవితంబగు సోమాశ్రమంబు నకుఁబోయి యచటనుండి గొప్పసానువులతో నొప్పుచున్న కాళపర్వతంబు నకుఁ బోఁగలరు. ౧౫

మహాత్మ తస్య శైలస్య నిర్దరేషు గుహాసుచ,
విచినుధ్వం మహాభాగాం రామపత్నీం తత స్తతః. ౧౬
త మతిక్రమ్య శైలేన్ద్రం హేమగర్భం మహాగిరిమ్,
తత స్సుదర్శనం నామ గస్తు మర్హథ పర్వతమ్. ౧౭
తతో దేవసఖోనామ పర్వతః పతగాలయః !,
నానాపక్షిగణాకీర్ణో వివిధద్రుమభూషితః. ౧౮

తస్య కాననషణ్డేషు నిర్ఝరేషు గుహాసు చ;
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. ౧౯

త మతిక్రమ్య చాకాశం సర్వత శ్శతయోజనమ్,
అపర్వతనదీవృక్షం సర్వసత్త్వవివర్జితమ్. ౨౦

తం తు శీఘ్ర మతిక్రమ్య కాన్తారం రోమహర్షణమ్,
కైలాసం పాణ్డురం శైలం ప్రాప్య హృష్టా భవిష్యథ. ౨౧

తత్ర పాణ్డురమేఘాభం జామ్బూనదపరిష్కృతమ్,
కుబేరభవనం దివ్యం నిర్మితం విశ్వకర్మణా. ౨౨
విశాలా నళినీ యత్ర ప్రభూతకమలోత్పలా,
హంసకారణ్డవాకీర్ణా హ్యప్సరోగణసేవితా. ౨౩

తత్ర వై శ్రవణో రాజా సర్వభూతనమస్కృతః,
ధనదో రమతే శ్రీమా న్గుహ్యకై స్సహ యక్షరాట్. ౨౪

ఆ కాళపర్వతమందలి విశాలములయిన కోనలయందును గుహాలయందును దిరిగి యందందు మహాభాగ్యురాలగు సీతాదేవిని వెదకుఁడు. ౧౬

మీరలు బంగారుగనులతోఁగూడిన పర్వతశ్రేష్ఠమయిన యాకాళ పర్వతము నతిక్రమించి యంత సుదర్శనపర్వతమునకుఁ బొండు. ౧౭

వానరులారా! సుదర్శనపర్వతము నతిక్రమించిన పిదప నానావిధములయినపక్షులతోను నానావిధములయిన వృక్షములతోను ఒప్పుచున్న దేవసభంబను పర్వతంబున్నది. ౧౮

ఆ దేవసభపర్వతమునందలి వనంబులయందును సెలయేళ్లయందును గుహాలయందును దిరిగి యయ్యోష్ఠలములయందు సీతాదేవిని రావణుని వెదకి చూడుఁడు. ౧౯

ఆదేవసభపర్వతము నతిక్రమించినపిదప అంతటను నూఱుయోజన ములవైశాల్యముగల శూన్యప్రదేశ మొకటికలదు. అందుఁ బర్వతములుగాని నదులుగాని వృక్షములుగాని యుండవు కావున నచట నేజంతువును నివసింపదు. ౨౦

మహాభయంకరమయిన యాశూన్యప్రదేశమునందు మీరు తడవుసేయవలదు. దాఁటశీఘ్రముగా నతిక్రమించి ధవళవర్ణమయిన కైలాసపర్వతమును జూచి సంతోషము నొందఁగలరు. ౨౧

ఆకైలాసపర్వతమందు తెల్లని మేనుముతో సమానమయినదియం బంగారుపనులచే నలంకృతంబును విశ్వకర్మనిర్మితంబునగు దివ్యమైన కుబేరుని గృహము కలదు. అందుఁ గమలంబులతోను గలువలతోను నిండి హంసకారండ వాదిపక్షులతో నొప్పుచున్నదియం విహారార్థమయి యప్సరసలచే సేవితంబు నగు విశాలమయిన తామరకొలను కలదు. ౨౨,౨౩

కైలాసంబున విశ్రవసునికుమారుఁడైన శ్రీమంతుఁడగు యక్షరాజు కుబేరుఁడు సమస్తభూతంబులును దన్ను భక్తిమెయి నమస్కరించి కొలువ సర్వయక్షసమేతంబుగా వినోదించుచుండును. ౨౪

తస్య చన్ద్రనికాశేషు పర్వతేషు గుహాసు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. 27

క్రౌఞ్చం తు గిరి మాసాద్య బిలం తస్య సుదుర్గమమ్,
అప్రమత్తైర్గ ప్రవేష్టవ్యం దుష్ప్రవేశం హి తత్ స్మృతమ్.

వసన్తి హి మహాత్మాన స్తత్ర సూర్యసమప్రభాః,
దేవై రప్యర్చితా స్సమ్య గ్దేవరూపా మహర్షయః. 29

క్రౌఞ్చస్య తు గుహాశ్చాన్యా స్సానూని శిఖరాణిచ,
నిర్ధరాశ్చ నితమ్బాశ్చ విచేతవ్యా స్తత స్తతః. 30

క్రౌఞ్చస్య శిఖరం చాపి నిరీక్ష్య చ తత స్తతః,
అవృక్షం కామశైలం చ మానసం విహగాలయమ్. 31

న గతి స్తత్ర భూతానాం దేవదానవరక్షసామ్,
సచ సర్వై ర్విచేతవ్య స్ససానుప్రస్థభూధరః. 30

క్రౌఞ్చం గిరి మతిక్రమ్య మైనాకో నామ పర్వతః,
మయస్య భవనం యత్ర దానవస్య స్వయం కృతమ్. 31
మైనాక స్తు విచేతవ్య స్ససానుప్రస్థకన్దరః,
స్త్రీణా మశ్వముఖీనాం తు నికేతా స్తత్ర తత్రతు. 32

తం దేశం సమతిక్రమ్య ఆశ్రమం సిద్ధసేవితమ్,

ఆకైలాసపర్వతమునఁ జంద్రవర్ణములగు పర్యంతపర్వతములయందును గువాలయందును దిరిగి యయ్యోష్ఠలములయందు సీతాదేవిని రావణునివెదకి చూడవలెను. 27

అంత మీరు క్రౌంచపర్వతంబుఁజేరి యందుఁ గుమారశక్తిచేఁ జేయఁబడిన దుర్గమయినబిలమును ఎంతమాత్ర మేమఱక జాగ్రత్తతోఁ బ్రవేశింపుఁడు. ఏలయనఁగా దానిఁ బ్రవేశించుట మిక్కిలియుఁ గష్టము. 28

ఆ క్రౌంచబిలమునందు మహానుభావులు సూర్యునకుంబోలెఁ గాంతిగల వారలు సమస్తదేవతలచేఁ బూజితులు దేవరూపులునగు మహర్షులు నివసింతురు. అందువలన దానిం బ్రవేశించుట కష్టము. 29

ఆక్రౌంచపర్వతమునందు ఇతరములయిన గుహాలయందును సానువుల యందును శిఖరములందును కోసలందును మధ్యప్రదేశములయందును దిరిగి యయ్యోష్ఠలంబులందు సీతాదేవిని వెదకవలెను. 30

క్రౌంచపర్వతమునకుఁ బిమ్మట మైనాకపర్వతం బున్నది. అందు మయుండనుదానవుఁడు తనగృహంబును నిర్మించికొనియుండున్నాఁడు. 31

ఆమైనాకపర్వతమునందలి సమభూములయందును విషమప్రదేశముల యందును గుహాలయందును మటియుఁ గిన్నరస్త్రీలయొక్క వాసస్థానముల యందును దిరిగి యయ్యోష్ఠలంబుల సీతాదేవిం జక్కఁగా వెదకుఁడు. 32

ఆమైనాకపర్వతమును దాఁటిన పిమ్మట సిద్ధులగు మహాత్ములచే సేవితం

సిద్ధా వైఖానసా స్తత్ర వాలఖిల్యాశ్చ తాపసాః. 33

వన్యా స్తే తు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యాశ్చాపి సీతాయాగ ప్రవృత్తి ర్వినయాన్వితైః. 34

హేమపుష్కరసంఛన్నం తస్మిన్ వైఖానసం సరః,
తరుణాదిత్యసంకాశై ర్హంసై ర్వీచరితం శుభైః. 35

ఔపవాహ్యాగ కుబేరస్య సార్వభౌమ ఇతి స్మృతః,
గజగ పర్యేతి తం దేశం సదా సహా కరేణుభిః. 36

తత్సర స్సమతిక్రమ్య నష్టచన్ద్రదివాకరమ్,
అనక్షత్రగణం వ్యోమ నిష్పతోద మనాదిమత్. 37

గభస్తిభి ర్వార్కస్య స తు దేశగ ప్రకాశతే,
విశ్రామ్యద్భి స్తపస్సిద్ధై ర్దేవకల్పై స్స్వయంప్రభైః. 38

తం తు దేశ మతిక్రమ్య శైలోదా నామ నిమ్నగా,
ఉభయో స్తీరయో స్తస్యాగ కీచకా నామ వేణవః. 39
తే నయన్తి పరం తీరం సిద్ధా న్పరిత్యానయన్తి చ,

ఉత్తరాః కురవ స్తత్ర కృతపుణ్యప్రతిశ్రయాః. ౪౦
తతః కాఞ్చనపద్మాభిః పద్మినీభిః కృతోదకాః,
నీలవైడూర్యపత్రాభి ర్నద్య స్తత్ర సహస్రశః. ౪౧

బగు నొకయాశ్రమం బుండును. అందు అణిమాద్యష్టైశ్వర్యములుగలవారలును దపస్సంపన్నులును నగు వైఖానసులును వాలఖిల్యులును నివసించి యుందురు. 33

మీరు తపోబలంబున నణిమాద్యష్టసిద్ధులును బొందినవారలును బరిశుద్ధులునగు నమ్మహానుభావులకు అవశ్యము నమస్కారముచేసి వారలను సీతాదేవి సమాచారము గుఱించి యడుగవలెను. 34

అయ్యాశ్రమమునందు కాంచనకమలములతో నిండి బాలసూర్యప్రకాశంబులగు సుందరములయిన హంసలతో నొప్పుచున్న వైఖానసమను తామరకొలను కలదు. 35

కుబేరునివాహనమయిన సార్వభౌమంబను దిగ్గజము ఆఁడేనుంగులతోఁ గూడ ఎల్లప్పుడు నచట విహరించుచుండును. 36

ఆవైఖానససరస్సునకావల ఆకాశమునందు చంద్రసూర్యులప్రచారము గాని నక్షత్రములసంచారముగాని యెంతమాత్రములేదు. మేఘములు సంచరింపవు. నిశ్శబ్దమై శూన్యముగా నుండును. 37

చంద్రసూర్యులసంచారము లేకపోయినను అచట విశ్రమించుచుండు దేవసమానులు స్వయంప్రకాశులునగు సిద్ధపురుషుల దేహప్రకాశముచే నాప్రదేశమంతయుం బెలుతురు గలిగియుండును. 38

ఆప్రదేశము నతిక్రమించిన పిదప, శైలోద యను నదియున్నది; ఆనది తీరంబుల రెంటియందును గాలికొట్టునపుడు ధ్వనించునట్టి వెదుళ్లుకలవు.

ఆరెండు తీరంబులందలి వెదుళ్లును అత్యున్నతంబులయి వంగి యొండొంటితోఁ బెనఁగియుండుటవలన సిద్ధులు వానిమీఁదుగా నావలిగట్టునకుఁ బోవుచు వచ్చుచుందురు. 39

అంతఁ బుణ్యవంతులకు నివాసస్థానమయిన యుత్తరకురుదేశమున్నది. ఉత్తరకురుదేశము పుణ్యముచేసినవారలు ఆఫలము ననుభవించుటకై జన్మించు భూమియవుటంజేసి యందు బంగారుకమలంబులతోఁగూడిన నీల

రక్తోత్పలవనై శ్చాత్ర మణ్డితా శ్చ హిరణ్మయైః,
తరుణాదిత్యసదృశై ర్భాన్తి తత్ర జలాశయాః. ౪౨

మహామణిపవిత్రైశ్చ కాఞ్చనప్రభకేసరైః,
నీలోత్పలవనై శ్చిత్రై స్స దేశ స్సర్వతో వృతః. ౪౩

నిస్తులాభి శ్చ ముక్తాభి ర్మణిభి శ్చ మహాధనైః,
ఉదూఢాతపులినా స్తత్ర జాతరూపైశ్చ నిమ్నగాః. ౪౪

సర్వరత్నమయై శ్చిత్రై రవగాఢా నగోత్తమైః,
జాతరూపమయై శ్చాపి హుతాశనసమప్రభైః. ౪౫

నిత్యపుష్పఫలా స్తత్ర నగాః పత్రరథాకులాః,
దివ్యగన్ధరసస్పర్శా స్సర్వా న్కామాం త్స్రవన్తి చ. ౪౬

నానాకారాణి వాసాంసి ఫల స్త్వన్యే నగోత్తమాః,
ముక్తావైడూర్యచిత్రాణి భూషణాని తథైవచ. ౪౭

స్త్రీణాం చాప్యనురూపాణి పురుషాణాం తథైవచ,
సర్వర్తుసుఖసేవ్యాని ఫల స్త్వన్యే నగోత్తమాః. ౪౮

మహార్హాణి విచిత్రాణి హైమా న్యన్యే నగోత్తమాః,
శయనాని ప్రసూయన్తే చిత్రాస్తరణవన్తి చ. ౪౯

మనఃకాన్తాని మాల్యాని ఫల స్త్వన్య స్త్రాపరే ద్రుమాః,
పానాని చ మహార్హాణి భక్ష్యాణి వివిధాని చ. ౫౦

స్త్రియశ్చ గుణసంపన్నా రూపయౌవనలక్షితాః,

గన్ధర్వాః కిన్నరా స్సిద్ధా నాగా విద్యాధరా స్తథా. ౫౧

వైడూర్యవర్ణంబులయిన తామర తీఁగలచే నలంకృతమయి రమణీయ మయిన జలముతో నొప్పుచున్ననదులు వేనవేలుగాఁ గలవు. ౪౧

అయ్యుత్తరకురుదేశంబునఁ గొలంకులు ఎఱ్ఱగలువలతోను బంగారు కలువలతోను బాలసూర్యవర్ణంబులగు కలువలతోను ఒప్పుచుండును. ౪౨

అయ్యుత్తరకురుదేశంబున నంతటను నీలరత్నములవంటి రేకులును బంగారువంటి కేసరములును గలిగి యత్యంత సుందరములయిన నల్లగలువలకొలంకులు మొండుగానుండును. ౪౩

అయ్యుత్తరకురుదేశంబునందు నదులందు సుందరములగు ముక్తాఫలంబులును గొప్పనిలువగల రత్నంబులును బంగారమును పులినములుగానుండును; సమస్త రత్నమయములయిన పర్వతంబులును అగ్నివలె వెలుంగుచుండు కాంచన మయపర్వతంబులును ఆనదులనడుమ సచటచట భాసిల్లుచుండును.

అచట వృక్షంబులు ఎల్లప్పుడును ఫలపుష్పంబులు గలిగి పక్షులచే నిండి నవై మంచి తావియు మాధుర్యంబును గలిగి సుఖస్పర్శంబులై కోరినకోర్కుల నన్నింటి నొసంగుచుండును. ౪౪

కొన్నియుత్తమవృక్షంబులు నానావిధములగు వస్త్రంబుల నొసంగును.

మఱికొన్ని వృక్షములు ముత్తెములును వైడూర్యములును బొడిగి యుండుటచే సుందరములును సమస్తర్తువులందును సుఖప్రదంబులుగను భూషణంబులను ఈడువారికిఁదగినట్లుగాను మగవారికిఁ దగినట్లుగాను ఒసంగును. ౪౫

మఱికొన్నితరువులు ఉత్తమములు నానావిధములు చిత్రవర్ణములయిన పఱుపులుగలవియఁనగు కాంచనశయనీయంబుల నొసంగును. ౪౬

అయ్యుత్తర కురుదేశంబున మఱికొన్నిభూరుహంబులు రమణీయములగు పుష్పమాలికలను ఉత్తమములగు పానద్రవ్యములను నానావిధములగు భక్ష్యములను గుణవతులును రూపయౌవనములుగల వారలునగు కాంతలను ఒసంగును. ౪౭

అచట గంధర్వులు కిన్నరులు కింపురుషులు సిద్ధులు నాగులు విద్యాధ

రమన్తే సహితా స్తత్ర నారీభి ర్భాస్కరప్రభాః,
సర్వే సుకృతకర్మాణ స్సర్వే రతిపరాయణాః. ౫౨
సర్వే కామార్థసహితా వసన్తి సహ యోషితః,

గీతవాదిత్రనిర్ఘోష స్సోత్కృష్టహసితస్వనః. ౫౩
శ్రూయతే సతతం తత్ర సర్వభూతమనోహరః,
తత్ర నాముదితః కశ్చి న్నాస్తి కశ్చి దసత్ప్రియః. ౫౪
అహన్యహని వర్తన్తే గుణా స్తత్ర మనోరమాః,

సమతిక్రమ్య తం దేశ ముత్తరః పయసాం నిధిః. ౫౫
తత్ర సోమగిరి ర్నామ మధ్యే హేమమయో మహాన్,
ఇన్ద్రలోకగతా యే చ బ్రహ్మలోకగతాశ్చయే. ౫౬
దేవా స్తం సమవేక్షన్తే గిరిరాజం దివం గతాః,
స తు దేశో విసూర్యోఽపి తస్య భాసా ప్రకాశతే. ౫౭
సూర్యలక్ష్మ్యోఽభివిజ్ఞేయ స్తపతేవ వివస్వతా,

భగవా నపి విశ్వాత్మా శమ్భు రేకాదశాత్మకః. ౫౮
బ్రహ్మా వసతి దేవేశో బ్రహ్మర్షి పరివారితః,

న కథం చన గన్తవ్యం కురూణా ముత్తరేణ వః. ౫౯
అన్యేషా మపి భూతానాం నాతిక్రామతి వై గతిః,
సహి సోమగిరి ర్నామ దేవానా మపి దుర్గమః. ౬౦
త మాలోక్య తతః క్షిప్ర ముపావర్తితు మర్హథ,
ఏతావ ద్వానరై శ్శక్యం గన్తుం వానరపుఙ్గవాః!. ౬౧

రులు సూర్యతేజంబున వెలుంగుచుఁ బ్రియాసమేతులయి విహరింపుచుందురు.

అచట నివసించు జనులందఱు పుణ్యవంతులు క్రీడాసక్తులు కామంబును అర్థంబును సమృద్ధంబుగాఁగలవారలై నిజకాంతలంగూడి యానందించుచుందురు. ౫౨

అచట అధికముగా హాసధ్వనులును గీతవాద్యధ్వనులును సమస్తభూతంబులకును వీనులకింపుగా నెల్లప్పుడును వినఁబడుచుండును. ౫౩

మఱియుం నాదేశంబున సంతోషంబు లేనివాఁడుకాని ప్రియంరాలు లేనివాఁడుగాని యొకానొకఁడును లేఁడు; అచట మనోహరంబులగు సుఖంబులు దినదినమునకును వృద్ధిఁబొందుచుండును. ౫౪

అయ్యుత్తరకురుదేశము నతిక్రమించినపిదప నుత్తరసముద్రమున్నది.

అయుత్తరసముద్రమునడుమ కాంచనమయంబగు సోమగిరి యనునొక మహాపర్వతమున్నది. ౫౫

విష్ణులోకంబున బ్రహ్మలోకంబున స్వర్గంబుననుండు దేవతలు ఆసోమగిరిని జూడఁగలరే గాని ఇతరులకు దానిఁజూచుటయె యసాధ్యము. ౫౬

ఆప్రదేశమున సూర్యసంచారము లేకున్నను సూర్యసంచారముగల ప్రదేశము సూర్యునిచేవెలుతురు గలిగియుండునట్లు అమ్మహాపర్వతముయొక్క ప్రకాశముచే వెలుతురు గలిగియుండును. ౫౭

ఆసోమగిరియందు సర్వాత్మకుండగువిష్ణువును ఏకాదశరుద్రస్వరూపుండగుశివుండును సమస్తదేవనాథుండగుబ్రహ్మదేవుండును బ్రహ్మర్షులచే సేవింపఁబడుచున్నవారలయి వాసముసేయంచుందురు. ౫౮

ఆయుత్తరకుర్దేశమున కుత్తరముగా మీరెంతమాత్రము పోవలదు; దైత్యులు మొదలగు విశేషశక్తిగలవారలకును ఆపిమ్మటఁబోవుటకుశక్తిలేదు.

ఆసోమగిరిం బ్రవేశించుటకు దేవతలకుఁగూడ సాధ్యముకాదు; కావున మీర లా పర్వతముంజూచి యంత నటనుండి శీఘ్రముగా మరలిరండు. ౫౯

వానరోత్తములారా! ఇంతవఱకుమాత్రమె వానరులకుఁ బోవ నలవి.

అభాస్కర మమర్యాదం న జానీమ స్తతగపరమ్,

సర్వ మేత ద్విచేతవ్యం య స్మయా పరికీర్తితమ్. ౬౭
య దన్య దపి నో క్తంచ తత్రా పి క్రియతాం మతిః,

తతః కృతం దాశరథే ర్మహ త్ప్రియం
మహా త్తరం చాపి తతో మమ ప్రియమ్,
కృతం భవిష్యత్యనిలానలోపమా
విదేహజాదర్శనజేన కర్మణా. ౬౩
తతః కృతార్థా స్సహితా స్సబాన్ధవా
మయాఽర్చితా స్సర్వగుణై ర్మనోరమైః,
చరిష్యథోర్వీం ప్రతి కాన్తశత్రవ
స్సహా ప్రియా భూతధరాః ప్లవఙ్గమాః!. ౬౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే త్రిచత్వారింశస్సర్గః.

చతుశ్చత్వారింశస్సర్గః

విశేషేణ తు సుగ్రీవో హనూమత్యర్థ ముక్తవాన్,
స హి తస్మి న్హరిశ్రేష్ఠే నిశ్చితార్థోఽర్థసాధనే. ౧

అబ్రవీ చ్చ హనూమన్తం విక్రాన్త మనిలాత్మజమ్,
సుగ్రీవః పరమప్రీతః ప్రభు స్సర్వవనౌకసామ్. ౨

న భూమౌ నాన్తరిక్షే వా నామ్బరే నామరాలయే,
నాపు వా గతిసఙ్గం తే పశ్యామి హరిపుఙ్గవ!. ౩

యగును; ఆపైదేశము సూర్యసంచారము లేమించేసి యంధకారావృతమయి నగరగ్రామాదిమర్యాదలు లేకుండుటవలన మాకునుం దెలియదు. ౬౧

నేను ఇపుడుచెప్పిన ప్రదేశములందంతటను జక్కఁగా వెదకుఁడు; మఱియం శావైపున నేను జెప్పనిప్రదేశము లేమైననుండినయెడ నచటనుగూడ వెదకవలెను. ౬౨

వానరసమానులరు నగ్నితుల్యులరు నగు వానరులారా! మీరలు చక్కఁగా వెదకి సీతాదేవింజూచి కార్యమునుసాధించుకొని వత్తురేని రామునకు మహాసంతోషముచేసినవారలగుదురు; నాకు అంతకన్ననుం గొప్ప సంతోషము చేసినవారలగుదురు. ౬౩

వానరులారా! అంత మీరలు బంధుసమేతంబుగా నావలన మనోహరంబులగు సమస్తకామంబులం బొందినవారలయి కృతార్థులరయి శత్రువులు లేనిహారలయి పెక్కండ్రను బోషించుచుఁ బ్రియంబొండ్రంగూడి సుఖంబున భూమియంతయుం విహరింపుచుండఁగలరు. అని సుగ్రీవుఁడు శతబలిమున్నగు వానరవీరులతోఁ జెప్పెను. ౬౪

ఇది నలువదిమూఁడవసర్గము.

నలువదినాలుగవ సర్గము

ఆసుగ్రీవుఁడు హనుమంతునివిషయమయి యధికగౌరవముగాఁ జెప్పెను; ఏలయనఁగా హనుమంతుఁడు తప్పక కార్యమును సాధింపఁగలఁడనిసుగ్రీవుండు నిశ్చయించియుండెను. ౧

సమస్త వానరులకును నాథుఁడగు సుగ్రీవుండు హనుమంతునివిషయమై పరమసంతోషంబునొంది పరాక్రమవంతుండగు వాయుపుత్త్రునాహనుమంతుం జూచి నిట్టని పలికెను. ౨

వానరశ్రేష్ఠుఁడా! భూమియందుఁగాని పక్షులు మేఘములు సంచరించు నాకాశమునందుఁగాని సిద్ధవిద్యాధరాదులు సంచరించునట్టి పైయాకాశము

సాసురా స్సహగన్ధర్వా స్సనాగనరదేవతాః,
విదితా స్సర్వలోకా స్తే ససాగరధరాధరాః. ౪

గతి ర్వేగ శ్చ తేజ శ్చ లాఘవం చ మహాకపే!,
పితు స్తే సదృశం వీర! మారుతస్య మహాజసః. ౫

తేజసా వాపి తే భూతం సమం భువి న విద్యతే,
త దత్యథా లభ్యతే సీతా తత్త్వ మే వోపపాదయ. ౬

త్వయ్యేవ హనుమ! న్నస్తి బలం బుద్ధిః పరాక్రమః,
దేశకాలానువృత్తి శ్చ నయ శ్చ నయపణ్డిత!. ౭

తతః కార్యసమాసజ్ఞ మవగమ్య హనూమతి,
విదిత్వా హనుమన్తం చ చిన్తయామాస రాఘవః. ౮

సర్వథా నిశ్చితార్థోఽయం హనూమతి హరీశ్వరః,
నిశ్చితార్థకర శ్చాపి హనూమా న్కార్యసాధనే. ౯

తదేవం ప్రస్థిత స్యాస్య పరిజ్ఞాతస్య కర్మభిః,
భర్త్రా పరిగృహీతస్య ధ్రువః కార్యఫలోదయః. ౧౦

తం సమీక్ష్య మహాతేజా వ్యవసాయో త్తరం హరిమ్,

నందుఁగాని స్వర్గమునందుఁగాని జలములయందుఁగాని నెదురులేక సంచరింపఁ గలవు. ౩

అసురులుండు లోకంబును గంధర్వలోకంబును నాగలోకంబును మనుష్యలోకంబును దేవలోకంబును సముద్రపర్వత సహితంబుగా సమస్త లోకంబులును నీ వెఱుంగుదువు. ౪

వీరుఁడా! ఎదురులేని గమనంబునందును వేగమునందును బరాక్రమము నందును లాఘవమునందును నీవు మహాప్రభావుండగు నీతండ్రి వాయుదేవునకు సమానుఁడవు. ౫

భూమియందుఁ బరాక్రమంబున నీకన్న నధికమయినభూతము లేనే లేదుగదా! నీకు సమానమయినదియం లేదు; కావున సీతాదేవి లభించునట్లు నీవే తగినప్రయత్నముచేసి కార్యము నెఱవేర్పవలెను. ౬

సమస్తనీతులును జక్కగాఁ దెలిసినట్టి హనుమంతుఁడా! బలము బుద్ధి పరాక్రమము దేశకాలంబుల ననువర్తించుట నీతి యివి నీయందుండునట్లు మఱియెవరియందును లేవు. అవి సుగ్రీవుఁడు హనుమంతునితోఁ బలికెను. ౭

రాముండు సుగ్రీవుఁడు హనుమంతునితో నాడు వచనములవలన సుగ్రీవుఁడు కార్యభారమంతయం హనుమంతునిపై నుంచుట నెఱింగి హనుమంతుఁడు కార్యసాధకుండని తెలిసి యిట్లని యాలోచించెను. ౮

వానరరాజయిన యీసుగ్రీవుండు హనుమంతుండు తప్పక కార్యమును సాధించునని నిశ్చయించియం న్నాఁడు; హనుమంతుఁడును దనవిషయమయి సుగ్రీవుని కంతటి నమ్మకము గలుగఁజేసినవాఁడుగా నున్నాఁడు. ౯

అందువలన నీహనుమంతుండు మున్ను పెక్కు కార్యములను సాధించుటవలన నితనిసామర్థ్యము సుగ్రీవునకుఁ దెలిసియుంన్నది; మఱియం సుగ్రీవుండితని నధికముగా గౌరవించుచున్నాఁడు కావున నితండుపోయిన కార్యము తప్పక సిద్ధించును. అని రామాఁ డాలోచించెను. ౧౦

మహాపరాక్రమశాలియగు రాముండు కార్యసాధనసమర్థుండగు నా

కృతార్థ ఇవ సంవృత్తః ప్రహృష్టేన్ద్రియమానసః. ౧౧
దదౌ తస్య తతగ్రీత స్స్వనామాజ్ఞోపశోభితమ్,
అఙ్గులీయ మభిజ్ఞానం రాజపుత్ర్యాః పరన్తపః. ౧౨

అనేన త్వాం హరిశ్రేష్ఠ! చిహ్నేన జనకాత్మజా,
మత్సకాశా దనుప్రాప్తమ నుద్విగ్నాఽనుపశ్యతి. ౧౩

వ్యవసాయ శ్చ తే వీర! సత్త్వయుక్త శ్చ విక్రమః,
సుగ్రీవస్య చ సందేశ స్సిద్ధిం కథయతీవ మే. ౧౪

స తం గృహ్య హరిశ్రేష్ఠః స్థాప్య మూర్ధ్ని కృతాఞ్జలిః,
వన్దిత్వా చరణౌ చైవ ప్రస్థితః ప్లవగోత్తమః. ౧౫

స తత్ప్రీకర్ష హరిణాం మహా ద్బలం
బభూవ వీరః పవనాత్మజః కపిః,
గతామ్బుదే వ్యోమ్ని విశుద్ధమణ్డల
శ్శశీవ నక్షత్ర గణోపశోభితః. ౧౬

అతిబల! బల మాశ్రిత స్తవాహం
హరివరవిక్రమ విక్రమై రనల్పైః,
పవనసుత! యథాఽభిగమ్యతే సా
జనకసుతా హనుమం! స్తథా కురుష్వ. ౧౭

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే చతుశ్చత్వారింశస్సర్గః.

హనుమంతుఁజూచి పరమసంతుష్టుఁడై తన్నుఁ గృతార్థునిఁగాఁ దలంచెను. ౧౧

అంత శత్రువులఁ దపింపఁజేయంనట్టిరామునందు సంతుష్టుండై సీతాదేవికి గుఱుతు తెలియంటకై తనపేరు చెక్కఁబడియున్న తన ముద్దుటుంగరమును హనుమంతున కొసంగెను. ౧౨

వానరోత్తముఁడా! ఈ యంగుళీయకమునుజూచి సీతాదేవి నిన్నుఁజూచి సంశయముగాని భయముగాని పొందక నీవు నాయొద్దనుండి వచ్చిన వాఁడవని దృఢముగా నమ్మును. ౧౩

పరాక్రమవంతుఁడవగు హనుమంతుఁడా! నీయంతోనాకంబును బలంబును పరాక్రమంబును సుగ్రీవుండు నీతోఁజెప్పిన సమాచారంబును జూడఁగాఁ గార్యసిద్ధి తప్పకయవునని నాకుఁదోఁచుచున్నది. అని రాముండు హనుమంతునితోఁ జెప్పెను. ౧౪

వానరోత్తముఁడగు నా హనుమంతుండు అయ్యంగుళీయకంబుఁదీసి శిరస్సుననుంచుకొని చేమోడ్పుగీలించి రామపాదములకుఁ బ్రణమిల్లి యంత బయలుదేఱెను. ౧౫

పరాక్రమవంతుఁడును వాయుఁదేవునికుమారుండు నగు నాహనుమంతుండు గొప్పదగు నవ్వావరసేనచేఁ బరివేష్టింపఁ బడినవాఁడై మేఘములు లేని యాకాశమునందు స్వచ్ఛమయిన మండలముగలిగి నక్షత్ర సమూహముచేఁ బరివృతుండగు చంద్రునిభంగిఁ బ్రకాశించెను. ౧౬

మహాబలుఁడవు సింహమునకుంబోలె మహాపరాక్రమంబు గలవాఁడవు. వాయుంకుమారుండవగు హనుమంతుఁడా! నేను నీబలముపై భారమువేసియంపన్నాను; నీదుపరాక్రమంబుకొలఁదిని ప్రయత్నముచేసి సీతాదేవి లభించునట్లు గావింపవలెను. అని రాముండు మనలఁ బయనమగుచున్న హనుమంతునితోఁ జెప్పెను. ౧౭

ఇది నలువదినాలుగవసర్గము.

పఞ్చచత్వారింశస్సర్గః.

సర్వాం శ్చాహూయ సుగ్రీవః ప్లవగాన్ ప్లవగర్షభః,
సమస్తా నబ్రవీ ద్భూయో రామకార్యార్థసిద్ధయే. ౧

వీవ మేత ద్విచేతవ్యం యన్మయా పరికీర్తితమ్,

తదుగ్రశాసనం భర్తు ర్విజ్ఞాయ హరిపుఙ్గవాః. ౨
శలభా ఇవ సంచాద్య మేదినీం సంప్రతస్థిరే,

రామః ప్రస్రవణే తస్మి న్నృష్యమూకస్య సానుషు. 3
ప్రతీక్షమాణ స్తం మాసం యస్మితాధిగమే కృతః,

ఉత్తరాం తు దిశం రమ్యాం గిరిరాజసమావృతామ్. ౪
ప్రతస్థే సహసా వీరో హరి శ్శతవలి స్తదా,
పూర్వాం దిశం ప్రతియయౌ వినతో హరియూథపః. ౫

తారాఙ్గదాదిసహితః ప్లవగో మారుతాత్మజః,
అగస్త్యచరితా మాశాం దక్షిణాం హరియూథపః. ౬

పశ్చిమాంతు భృశం ఘోరాం సుషేణః ప్లవగేశ్వరః,
ప్రతస్థే హరిశార్దూలో దిశం వరుణపాలితామ్. ౭
తత స్సర్వా దిశో రాజా చోదయిత్వా యథాతథమ్,
కపిసేనాపతీ స్తుష్టా స్తుమోద సుఖిత స్సుఖమ్. ౮

నలువదినాల్గవ సర్గము

వానరోత్తముఁడగు సుగ్రీవుండు అవ్వానరుల నందఱంబిలిచి రామ కార్యంబు సిద్ధించుపొంటె మరల వారలంజూచి నిష్పక్షపాతముగా నిట్లని పలికెను. ౧

నేను ఎవరెవరికి ఏయేదిక్కునందు ఏయేభూభాగములను వెదకవలసి నట్లుగాఁ జెప్పితినో వారువారు అయ్యేస్థలంబులం దప్పక చక్కగా నేను జెప్పినవిధంబున వెదకవలెను.

అవ్వానరవీరులు సుగ్రీవుని తీక్ష్ణమయిన యాజ్ఞనువిని యంత నంద ఱును మిడుతలువలె లెక్కకుమీఱి భూమియంతయుం గాచ్ఛాదించి నడవ సాగిరి. ౨

రాముండు వానరులు సీతంజూచివచ్చుటకై యవధిగా నేర్పఱుపఁ బడిన యామాసము ఎపుడెపుడు కడచునోయని నిరీక్షించుచు లక్ష్మణసమేతం బుగా ప్రస్రవణగిరియందె నివసించియుండెను. ౩

అప్పుడు పరాక్రమవంతుండగు శతబలి హిమవత్పర్వముచే నధిష్ఠిత మయి రమణీయమయిన యుత్తర దిశనుగూర్చి పోవ నుద్యుక్తుఁడయ్యె. ౪

వానరయూథపతియగు వినతుండు తూర్పుదిశకుఁబోవ సన్నద్ధుఁ డయ్యెను. ౫

వానరయూథనాథుండు వాయుసుతుండునగు హనుమంతుండు తారుం డంగదుండు మున్నగు వానరవీరులంగూడి యగస్త్యమహర్షి సేవితం బగు దక్షిణదిశకుఁబోవ నుద్యుక్తుఁడయ్యెను. ౬

వానరోత్తముఁడగు సుషేణుండు మహాభయంకరంబును వరుణునిచేఁ బాలితంబునగు పడమటిదిశకుఁబోవ నుద్యుక్తుఁడయ్యెను. ౭

పూర్వము రాజ్యలాభంబున సుఖితుండయిన సుగ్రీవుండు ఉత్తము లగు వానరసేనానాయకుల సమస్తదిశలకుంబంపి రామకార్యంబునుగూడ నెఱి వేర్చినవాఁడగుటంజేసి మునుపటికన్నను అధికసుఖమునొంది యానందించెను.

ఏవం సంబోధితా స్సర్వే రాజ్ఞా వానరయూథపాః,
స్వాం స్వాం దిశ మభిప్రేత్య త్వరితా స్సంప్రతస్థిరే. ౯
ఆనయిష్యామహే సీతాం హనిష్యామ శ్చ రావణమ్,
నదన్త శ్చోన్నదన్త శ్చ గర్జన్తశ్చ ప్లవఙ్గమాః. ౧౦
ప్లవన్తో ధావమానాశ్చ వినదన్తో మహాబలాః,

అహమేకో హనిష్యామి రావణం ప్రాప్త మాహవే. ౧౧

తత శ్చోన్మథ్య సహసా హరిష్యే జనకాత్మజామ్,
వేపమానాం శ్రమే ణాదత్య భవద్భిః స్థీయతా మిహ. ౧౨

ఏక ఏవాహరిష్యామి పాతాళాదపి జానకీమ్,

విమథిష్యామ్యహం వృక్షాన్ పాతయిష్యామ్యహం గిరీన్. ౧౩
ధరణీం దారయిష్యామి క్షోభయిష్యామి సాగరాన్,

అహం యోజనసంఖ్యాయా గప్లవితా నాత్ర సంశయః. ౧౪

శతం యోజనసంఖ్యాయా శ్శతం సమధికం హ్యహమ్,

భూతలే సాగరే వాపి శైలేషు చ వనేషు చ. ౧౫
పాతాళస్యాపి వా మధ్యే న మే మోఽచ్ఛిద్యతే గతిః,

ఇత్యేకైకం తదా తత్ర వానరా బలదర్పితాః. ౧౬

అవ్వానరవీరులందఱు సుగ్రీవునాజ్ఞను శిరసావహించి "రావణుని వధించి సీతాదేవిం దెత్తుము" అని యుత్సాహంబునం బలుకుచు తమతమ దిక్కులకుఁ ద్వరితంబుగాఁ బోయిరి.

మహాబలశాలులగు నవ్వానరవీరులు నాదంబులు సేయుచు మఱియు నుత్సాహంబుతో నుచ్చైశ్చనాదంబులు గావింపుచు బీరంబులు పలుకుచు సింహనాదంబులు సేయుచుఁ బరుగెత్తుచు వికృతంబుగా నఱచుచుఁ బోయిరి.

రావణుఁడు యుద్ధమునకు వచ్చినయెడ నేనొకఁడనె యతని వధించి పుచ్చెదను. అని యొకఁడు పలికెను.

నేను రావణునివధించి శ్రమంబున గడగడ వడంకుచున్న సీతాదేవిని ఇప్పుడె శీఘ్రంబున నిచటికిఁ దెచ్చెదను; మీరలిచటనె నిలువుండని మఱి యొకఁడు వచించెను. ౧౨

సీతాదేవి పాతాళంబున నున్నను నేనొకఁడె పోయి తెచ్చెదను. అని మఱియొకఁడు చెప్పెను.

నేను వృక్షంబులం బెఱికివైచెదను; నేను బర్వతంబులం బడవైతును; నేను భూమిం బగుల్తును; నే సముద్రంబులం గలంతును. అని యొక్కొకరు బీరంబు వలికిరి. ౧౩

నేను ఒకయోజనముదూరము ఎగిరి దాఁటఁగలను; అందు సంశయము లేదు. అని యొకఁడు పలికెను. ౧౪

"నేను నూఱుయోజనముల దూరను ఎగురుదును" అని యొకఁడును, "నేను నూఱుయోజనములకన్న నధికముగా దాఁటుదును" అని మఱియొకఁడును వచించిరి.

భూమియందుఁగాని సముద్రమునందుఁగాని పర్వతంబులంగాని వనంబులంగాని పాతాళమధ్యంబునంగాని నే నడ్డిలేక సంచరింపఁగలను. అని యొకఁడు చెప్పెను. ౧౫

అపుడచట బలగర్వితులగు వానరులు వానరేంద్రుండగు సుగ్రీవు

ఊచుశ్చ వచనం తత్ర హరిరాజస్య సన్నిధౌ.
ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చచత్వారింశస్సర్గః.

షట్చత్వారింశస్సర్గః

గతేషు వానరేన్ద్రేషు రామ స్సుగ్రీవ మబ్రవీత్,
కథం భవా న్విజానీతే సర్వం వై మణ్డలం భువః. ౧
సుగ్రీవ స్తు తతో రామ మువాచ ప్రణతాత్మవాన్,

శ్రూయతాం సర్వ మాఖ్యాస్యే విస్తరేణ నరర్షభ!. ౨

యదా తు దున్దుభిం నామ దానవం మహిషాకృతిమ్,
పరికాలయతే వాలీ మలయం ప్రతి పర్వతమ్. ౩
తదా వివేశ మహిషో మలయస్య గుహాం ప్రతి,
వివేశ వాలీ తత్రాపి మలయం తజ్జిఘాంసయా. ౪

తతోఽహం తత్ర నిష్క్రిప్తో గుహాద్వారి వినీతవత్,
నచ నిష్క్రమతే వాలీ తదా సంవత్సరే గతే. ౫
తతః కృతజవేగేన ఆపుపూరే తదా బిలమ్,
త దహం విస్మితో దృష్ట్వా భ్రాతృశోకవిషార్దితః. ౬

అథాహం కృతబుద్ధి స్తు సువ్యక్తం నిహతో గురుః,

శిలా పర్వతసంకాశా బిలద్వారి మయా వృతా. ౭
అశక్నువ న్నిష్క్రమితుం మహిషో వినశే దితి,

వెదుట నివ్విధంబున నొక్కొకరు నొక్కొకవచనముం బలికిరి. ౧౬

ఇది నలువదిరెండవసర్గము.

నలువదియాఱవ సర్గము

అవ్వానరవీరులు పోయినపిమ్మట రాముండు సుగ్రీవుంజూచి "నీకు సమస్తభూమండలంబును ఎట్లు తెలియవచ్చె" నని యడిగెను. ౧

అంత సుగ్రీవుండు నమస్కరించి రామునితో నిట్లని సవినయముగాఁ బలికెను.

పురుషోత్తముఁడా ! సమస్తవృత్తాంతమును విస్తరించి చెప్పెదను వినుము. ౨

పూర్వము మహిషరూపధరుండగు దుందుభియను రాక్షసుండు వాలితో యుద్ధమునీయవచ్చి భయంబునం బరుగెత్తఁగా వాలి మలయపర్వతమువఱకు వెంటనంటితఱుముటయుం నద్దానవుండు అమ్మలయపర్వతంబునందలి గుహాం జొరఁబడెను. ౩

వాలి ఆదుందుభిమాయావులవధించుటకై మలయపర్వతంబున నా గుహాలోనికిం బ్రవేశించెను. ౪

అప్పుడు వాలి వినయసంపన్నుఁడనగుననన్ను గుహావాకిట నునిచెను. అంత నొక సంవత్సరము కడచినను వాలి వెడలి రాఁడయ్యె. ౫

అంత నపుడు ఆబిలమునిండ నెత్తురుప్రవాహము వచ్చెను. నే నది చూచి యచ్చెరువొంది మాయన్న కేమి కల్గెనోయని,మిక్కిలియుం దుఃఖితుఁడ నైతిని. ౬

అంత అన్నయగువాలి స్పష్టముగా హతుఁడైయుండునని నాకు నమ్మకము గలిగినది.

దుందుభి గుహానుండి వెడలిరాఁజాలక యచటనె నాశమునొందవలెనని నేను ఆగుహావాకిట పర్వతమంతటి శిలను అడ్డముంచితిని. ౭

తతోఽహ మాగాం కిష్కిన్ధాం నిరాశ స్తస్య జీవితే. ౭
రాజ్యం చ సుమహ త్ఫాీతం తారయా రుమయా సహా,

మిత్రైశ్చ సహిత స్తత్ర వసామి విగతజ్వరః. ౮
ఆజగామ తతో వాలీ హత్వా తం దానవర్షభమ్,
తతోఽహ మదదాం రాజ్యం గౌరవా ద్భయయన్త్రితః. ౯

స మాం జిఘాంసు ర్దుష్టాత్మా వాలీ ప్రవ్యథితేన్ద్రియః,
పరికాలయతే స్మ్రోథా ద్ధావన్తం సచివై స్సహా. ౧౦

తతోఽహం వాలినా తేన సానుబన్ధగ ప్రధావితః,
నదీ శ్చ వివిధాః పశ్య న్వనాని నగరాణి చ. ౧౧
ఆదర్శతలసంకాశా తతో సై పృథివీ మయా,
అలాతచక్రప్రతిమా దృష్టా గోష్పదవ త్తదా. ౧౨
పూర్వాం దిశం తతోగత్వాపశ్యామి వివిధా ద్రుమాన్,
పర్వతాం శ్చ నదీ రమ్యా స్సరాంసి వివిధాని చ. ౧౩
ఉదయం తత్ర పశ్యామి పర్వతం ధాతుమణ్డితమ్,
క్షీరోదం సాగరంచైవ నిత్య మప్సరసాలయమ్. ౧౪
పరికాలయమానస్తు వాలినాఽభిద్రుత స్తదా,
పున రావృత్య సహసా ప్రస్థితోఽహం తదా విభో!. ౧౫

పున రావర్తమానస్తు హాలినాఽభిద్రుతో ద్రుతమ్,

దిశ స్తస్యా స్తతో భూయః ప్రస్థితో దక్షిణాందిశమ్. ౧౬
విన్ధ్యపాదపసంకీర్ణాం చన్దనద్రుమశోభితామ్,

అంత నేను వాలిజీవితంబువిషయమై యూహపదిలి కిష్కింధకువచ్చి తారను రుమను బొందుటయెుగాక యీవానరరాజ్యమునకంతయు నాథుండ నైతివి.

నేను గిష్కింధయందు మిత్రపరివృతుండనై దిగులులేక సుఖముగా నుంటిని. అంత దానవోత్తముఁడగు నామాయావిని వధించి వాలియు వచ్చెను.

అంత నేను అన్నయను గౌరవంబువలన భయంబున వాలికి మరల రాజ్యం బొసంగితిని.

దురాత్ముండగు నావాలి కోపంబునఁ బరవశములయిన యింద్రియములు గలవాఁడై నన్ను వధింపఁగోరుటయు నేను మంత్రిసహితంబుగాఁ బరుగెత్తితిని. అతండును నావెంటఁ దఱిమెను.

అంత నేను వాలిభయంబునంజేసి మంత్రులంగూడి నానావిధములగు నదులను వనంబులను నానావిధపట్టణంబులను జూచుచుఁ బరుగెత్తితిని.

అంత నపుడు నేను భూమియంతయుం గోష్పదమంతటిదిగా నెంచి అద్దమునుంబోలెఁ గొఱివిచక్రమునువలె స్పష్టముగాఁ జూచినాను.

అపుడు తూర్పుదిక్కునకుఁబోయి నానావిధ వృక్షంబులను పర్వతంబులను రమణీయములగు నదులను నానావిధంబులగు సరస్సులను జూచితిని.

అచట గైరికధాతువులచే నొప్పుచున్న యుదయపర్వతంబును ఎల్లప్పుడు నప్సరసలచే సేవితంబగు క్షీరసాగరంబును జూచితిని.

నాథుఁడవగు రాముఁడా ! నేనట్లు పరుగెత్తుచుండఁగానే యంతవాలి తఱుముకొని సమీపించుటయుం నేను శీఘ్రంబున మరలి మఱియొక వైపునఁ బరుగెత్తినాను.

నేను మరలి పరుగెత్తుటంజూచి వాలి మఱియుం వేగంబున నన్నుం దఱిమెను.

అంత నేను తూర్పుదిక్కువదలి వింధ్యపర్వతవృక్షములచే వ్యాప్తంబును చందనవృక్షములతో నొప్పుచున్నదియునగు దక్షిణదిశకుఁ బరుగెత్తితిని.

ద్రుమసైలాం స్తతః పశ్య న్పూర్వతో దక్షిణతోఽపరాన్. ౧౮
పశ్చిమాం చ దిశం ప్రాప్తా వాలినా సమభిద్రుతాః,

సంపశ్య న్వివిధా న్దేశా న్పర్వతం చ గిరిసత్తమమ్. ౧౯
ప్రాప్య చాస్తం గిరిశ్రేష్ఠ ముత్తరాం సంప్రధావితాః,

హిమవన్తం చ మేరుం చ సముద్రం చ తథోత్తరమ్. ౨౦

యదా న విన్దం శరణం వాలినా సమభిద్రుతాః,
తదా మాం బుద్ధిసంపన్నో హనూమా న్వాక్య మబ్రవీత్. ౨౧

ఇదానీం మే స్మృతం రాజ! న్యథా వాలీ హరీశ్వరః,
మతఙ్గేన తదా శప్తో హ్యస్మి న్నాశ్రమమణ్డలే. ౨౨

ప్రవిశే ద్యది వై వాలీ మూర్ధాఽస్య శతధా భవేత్,
తత్ర వాస స్సుఖోఽస్మాకం నిరుద్విగ్నో భవిష్యతి. ౨౩

తతః పర్వత మాసాద్య ఋశ్యమూకం నృపాత్మజ!,
న వివేశ తదా వాలీ మతఙ్గస్య భయా త్తదా. ౨౪

ఏవం మయా తదా రాజ! న్పృథివ్యా ముపలక్షితమ్,
పృథివీమణ్డలం కృత్స్నం గుహా మ స్మాగత స్తతః. ౨౫

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే షట్చత్వారింశస్సర్గః

అంత నేను దక్షిణదిక్కునందు మఱికొన్నివృక్షంబులను బర్వతంబులను
జూచుచుఁ బరుగెత్తుచుండఁగా వాలి తఱుముటయుం నంతఁ బడమరకుఁ
బోయినాను. ౧౪

నేను బడమరను నానావిధములగు దేశములను జూచి యస్తగిరివఱికుఁ
బోలెని; అంత వాలి తఱుముకొని వచ్చుటవలనఁ దిరిగి యుత్తరదిక్కునకుఁ
బరుగెత్తెలిని. ౧౫

ఉత్తరదిక్కున హిమవత్పర్వతమును మేరుపర్వతమును ఉత్తరసముద్రం
బును జూచిలిని. ౧౬

ఇట్లు ఎచటికిఁబోయినను వాలి తఱుముటవలన నాకు రక్షకుఁడుగాని
యుండుటకు స్థానముగాని లేకపోవుటయుం ఒకప్పుడు బుద్ధిమంతుండగు హను
మంతుండు నాతో నిట్లని పలికెను. ౧౭

వానరరాజా! మున్ను మతంగమహర్షి యీయాశ్రమపదము విషయ
మయి వానరేశ్వరుండగు వాలిని శపించియుండుగదా! అది యిప్పుడు
నాకు స్మృతికివచ్చినది. ౧౮

ఆశాపమువలన వాలి యయ్యాశ్రమంబు ప్రవేశించినయెడ నతనితల
నూఱుపఱియలయి పగులును; కావున మనము మతంగాశ్రమంబున సుఖము
గాను నిర్భయముగాను నివసింపవచ్చును. అని హనుమంతుండు నాతోఁ
జెప్పెను. ౧౯

రాజపుత్రుఁడవగు రాముఁడా! అంత నేను ఈబుశ్యమూకపర్వతంబుఁ
జేరితిని; వాలి మతంగమహాముని శాపభయమువలన నిచటికి రాఁడయ్యె. ౨౦

రాజా! నే నివ్విధంబున వాలిభయంబున నపుడు భూమండలము
నంతయుఁ బ్రత్యక్షముగాఁ జూచి అటుపిమ్మట నీబుశ్యమూకపర్వతముగుహాలో
వాసముచేయ నారంభించితిని. అని సుగ్రీవుండు రామునితోఁ జెప్పెను.

ఇది నలువదియాఱవసర్గము.

సప్తచత్వారింశస్సర్గః

దర్శనార్థం తు వై దేహ్యా స్సర్వతః కపియూథపాః,
వ్యాదిష్టాః కపిరాజేన యథోక్తం జగ్ము రఞ్జసా. ౧

సరాంసి సరితః కక్షా నాకాశం నగరాణి చ,
నదీదుర్గాం స్తథా శైలా న్విచిన్వన్తి సమన్తతః. ౨

సుగ్రీవేణ సమాఖ్యాతా స్సర్వే వానరయూథపాః,
ప్రదేశా న్పర్వతాన్విచిన్వన్తి సశైలవనకాననాన్. ౩

విచిత్య దివసం సర్వే సీతాధిగమనే ధృతాః,
సమాయాన్తిస్మ మేడిన్యాం నిశాకాలేషు వానరాః. ౪

సర్వర్తుకామాన్ దేశేషు వానరా స్సఫలాన్ద్రుమాన్,
ఆసాద్య రజనీం శయ్యాం చక్రు స్సర్వే ష్వహస్సుతే. ౫

తదహాః ప్రథమం కృత్వా మాసేప్రస్రవణం గతాః,
కపిరాజేన సంగమ్య నిరాశాః కపియూథపాః. ౬

విచిత్య తు దిశం పూర్వాం యథోక్తాం సచివై స్సహా,
అదృష్ట్వా వినత స్సీతా మాజగామ మహాబలః. ౭

ఉత్తరాం చ దిశం సర్వాం విచిత్య సమహాకపిః,
ఆగత స్సహ సైన్యేన వీర శ్శతబలి స్తదా. ౮

సుషేణః పశ్చిమా మాశాం విచిత్య సహ వానరైః,
సమేత్య మాసే సంపూర్ణే సుగ్రీవ ముపచక్రమే. ౯

నలువదియేడవసర్గము

సీతాదేవిని వెదకి చూచివచ్చుటకు సుగ్రీవుం డాజ్ఞాపించిన వానర సేనానాయకులు సుగ్రీవుఁడు చెప్పినచొప్పున శీఘ్రంబున నయ్యోదిశలకుఁ బోయిరి. ౧

ఆవానరులు సరస్సులయందును నదులయందును లతాగృహములయం దును బయళ్ళయందును బట్టణంబులయందును నదులచే దుర్గమంబులగు ప్రదే శములయందును బర్వతంబులయందును సీతాదేవిని వెదకిరి. ౨

సుగ్రీవుం డాజ్ఞాపించిన వానరసేనాపతులందఱును బర్వతంబులు వనంబులు మున్నగు ప్రదేశంబులం దంతటను సీతాదేవిని జక్కఁగా వెదకిరి.

అవ్వానరులందఱు సీతాన్వేషణతత్పరులయి యాకాశసంచారంబున వేఱువేఱుగాఁ బగలంతయుం వెదకి రాత్రికాలంబుల భూమియందు నొకరితో నొకరు చేరుచుండిరి. ౩

ఆవానరులు ఆమాసమునంగలి సమస్తనదీనదములయందును బగలంతయుం సీతాదేవిని వెదకి రాత్రికి సమస్తబుతువులయందును ఫలించునట్టి ఫలవంతము లయిన వృక్షములుచేరి యచ్చటం బరుండుచు వచ్చిరి. ౪

అంత వానరసేనాపతులు ప్రయాణము మొదలుకొని యొక మాసము పూర్ణ మగుటయుం సీతాదేవిం జూచుటయుం దాశవదలి వానరరాజు సుగ్రీవు నొద్దఱువచ్చి ప్రస్రవణపర్వతంబుఁ జేరిరి. ౫

మహాబలశాలియగు వినతుండు తనతోడి వానరులతోఁగూడ సుగ్రీ వుఁడుచెప్పినవిధంబునఁ బూర్వదిశనంతయుం వెదకి సీతంగానక యూరకవచ్చెను.

అంతఁ బరాక్రమశాలియగు శతబలి ఉత్తరదిశనంతటను వెదకి సీతం జూడకయె సైన్యములతోఁగూడ వచ్చిచేరెను. ౭

సుషేణుండును వానరసేనాపరివృతుండై పడమటిదిశనంతటను సీతా దేవిని వెదకి మాసమునిండుటయుం గానిడం గానకయె సుగ్రీవునొద్దకు వచ్చి చేరెను. ౮

తం ప్రస్రవణపృష్ఠస్థం సమాసాద్యాభివాద్య చ,
ఆసీనం సహ రామేణ సుగ్రీవ మిద మబ్రవీత్. ౧౦
విచితాః పర్వతా స్సర్వే వనాని గహనాని చ,
నిమ్నగా స్సాగరాంతా శ్చ సర్వే జనపదాశ్చ యే. ౧౧
గుహాశ్చ విచితా స్సర్వా స్త్వయా యాః పరికీర్తితాః,
విచితా శ్చ మహాగుల్మా లతావితతసంతతాః. ౧౨
గహనేషు చ దేశేషు దుర్గేషు విషమేషు చ,
సత్త్వా న్యతిప్రమాణాని విచితాని హతాని చ. ౧౩
ఉదారసత్త్వాభిజనో మహాత్మా
స మైథిలీం ద్రక్ష్యతి వానరేంద్రిః,
దిశం తు యా మేవ గతా తు సీతా
తా మాస్థితో వాయుసుతో హనూమాన్. ౧౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే సప్తచత్వారింశస్సర్గః.

అష్టచత్వారింశస్సర్గః

సహ తారాంగదాభ్యాం తు గత్వా స హనుమా న్కపిః,
సుగ్రీవేణ యథోద్దిష్టం తం దేశ ముపచక్రమే. ౧

స తు దూర ముపాగమ్య సర్వై స్తైః కపిసత్తమైః,
విచినోతి స్మ వింధ్యస్య గుహాశ్చ గహనాని చ. ౨
పర్వతాగ్రా న్నదీదుర్గా న్వరాంసి విపులా న్ద్రుమాన్,
వృక్షషండాం శ్చ వివిధా న్పర్వతా న్ధ్రువపాదపాన్. ౩

అవ్వానరవీరులందఱు ప్రస్రవణపర్వతంబున రామునితోడఁగూర్చుండి
యున్న సుగ్రీవునొద్దకువచ్చి నమస్కరించి సవినయముగా నిట్లని పలికిరి. ౧౦
సమస్తపర్వతంబులు వెదకినాము; దుర్గనుంబులగు నరణ్యంబులును
వెదకితిమి; నదులును సముద్రతీరంబులును సమస్తదేశములును వెదకినాము.
నీవుచెప్పిన గుహాలయందంతటను వెదకితిమి; లతాగృహములచే
నొప్పుచున్న గుల్మంబులం దంతటను సీతాదేవిని వెదకివచ్చినాము. ౧౨
ప్రవేశింపనలవిగాని ద్వీపములయందును దుర్గమంబులగు విషమప్రదే
శములయందును మహాప్రమాణశరీరులగు ప్రాణులను వెదకిచూచి వధించితిమి.
హనుమంతుఁడు మహాబలముగల వాయుదేవుని కుమారుఁడు తానును
మహాబలుఁడు మహాధైర్యశాలి; యింతియగాక, సీత రావణునిచే నేదిక్కు
నకుఁ గొనిపోఁబడియుండునో ఆదిక్కునే పోయియున్నవాఁడు; కావున
వాయుపుత్రుఁడగు నాహనుమంతుఁడే సీతఁజూచి రాఁగలఁడు. అని యా ౧౪
వానరవీరులు సుగ్రీవునితోఁ జెప్పిరి.

ఇది నలువదియేడవసర్గము.

నలువదియెనిమిదవసర్గము

ఆహనుమంతుఁడు తారుం డంగదుఁడు మొదలగు వానరులంగూడి
దక్షిణదిశకుఁబోయి సుగ్రీవుఁ డాజ్ఞాపించిన నయ్యిప్రదేశంబుల వెదక ౧
నారంభించెను.

ఆహనుమంతుఁడు ఆవ్వానరవీరుల నందఱంగూడి బహుదూరంబు
పోయివింధ్యపర్వతంబునందలి గుహలను వనంబులను శిఖరంబులను నదులచే
దుర్గమంబులగు ప్రదేశంబులను గొలంకులను పెద్దవృక్షంబులను నానావిధం
బుగాఁ బాలుదీరియున్న వృక్షసమూహంబులను వింధ్యంబు చేరువనుండు ౩,౩
గొప్పవృక్షంబులుగల కొండలను సీతాదేవిని వెదకెను.

అన్వేషమాణా స్తే సర్వే వానరాస్సర్వతోదిశమ్,
న సీతాం దదృశు ర్వీరా మైథిలీం జనకాత్మజామ్. ౪

తే భక్షయన్తో మూలాని ఫలాని వివిధాని చ,
అన్వేషమాణా దుర్ధర్షా న్యవసం స్తత్ర తత్ర హ. ౫

స తు దేశో దురన్వేషో గుహాగహనవా న్మహాన్,

నిర్జలం నిర్జనం శూన్యం గహనం రోమహర్షణమ్. ౬
త్యక్త్వాతు తం తదా దేశం సర్వే వై హరియూథపాః,
తాదృ శా న్య ప్యరణ్యాని విచిత్యభృశపీడితాః. ౭
దేశ మన్యం దురాధర్షం వివిశు శ్చాకుతోభయాః,
యత్ర వన్యఫలావృక్షా విపుష్పాః పర్ణవర్జి తాః. ౮
నిస్తోయా స్సరితో యత్ర మూలం యత్ర సుదుర్లభమ్,
న సన్తి మహిషా యత్ర న మృగా న చ హస్తినః. ౯
శార్దూలాః పక్షిణోవాపి యే చాన్యే వనగోచరాః,
న యత్ర వృక్షా నౌషధ్యో న లతా నాపివీరుధః. ౧౦
స్నిగ్ధపత్రా స్థలే యత్ర పద్మిన్యాః ఫుల్లపఙ్కజాః,
ప్రేక్షణీయా స్సుగన్ధా శ్చ భ్రమరై శ్చాపి వర్జి తాః. ౧౧
కణ్డు ర్నామ మహాభాగ స్సత్యవాదీ తపోధనః,
మహర్షిః పరమామర్షీ నియమై ర్దుష్ప్రధర్షణః. ౧౨

తస్య తస్మి న్వనే పుత్రో బాల ష్షోడశవార్షికః,
ప్రణష్టో జీవితాన్తాయ క్రుద్ధ స్తత్ర మహామునిః. ౧౩

పరాక్రమవంతులగు నవ్వానరులందఱు అట్లు దక్షిణదిశయందు సమస్తప్రదేశంబుల నెంత వెదకినను జనకమహారాజపుత్రియగు సీతాదేవిం గానరైరి.

ఎట్టిభూతంబులకును ఎదిరింప నలవిగాని యావానరవీరులు సీతాదేవిని వెదకుచు నానావిధములగు ఫలమూలంబుల నాహారంబు గొనుచు నయ్యోష్ఠ లంబుల విడియుంచుఁ బోయిరి.

ఆవింధ్యప్రదేశము పెక్కుగుహలును అరణ్యమును గలది. గొప్పది కావున నచట వెదకుట మిక్కిలియుఁ గష్టము.

ఎందును భయములేనట్టి యవ్వానరవీరులండఱు వెదకుటకుఁ గష్టము లయిన యయ్యరణ్యంబుల సంతట నన్వేషించి యంత నాప్రదేశంబు వదలి ఫలపుష్పంబులుగాని పత్రంబులుగాని లేనివృక్షములును జలంబులేని నదులును గలదియు మూలంబులులేనిదియుం మహిషంబులు జింకలు గజం బులు వ్యాఘ్రంబులు పక్షులు మొదలగు వన్యజంతువులు లేనిదియుం మంచి వృక్షంబులుగాని లతలుగాని పొదలుగాని లేనిదియుం మఱియుం మంచిపత్ర ంబులును వికసితంబులగుకమలములును మంచితావియుఁ గలిగి సుందరములయ్యు భ్రమరములచేతను బరిత్యక్తంబులగు మెట్టదామరతీఁగలు గలదియు జన సంచారములేనిదియుం జలహీనంబును దుర్గమంబును భయంకరంబును బ్రవేశింప నలవిగానిదియునగు శూన్యప్రదేశముఁ బ్రవేశించిరి. ౬-౧౧

మహాత్ముఁడును సత్యవాదియు మహాతపస్సంపన్నుఁడును దపోబలం బున సమీపించుటకేని యలవిగానివాఁడును అధికకోపముగలవాఁడునగు కండువనుమహర్షి యొకఁ డుండెను. ౧౨

ఆవనమునందు ఆకండుమహర్షి పుత్రుఁడొకఁడు పదునాఱేండ్లవాఁడు మృతిఁబొందెను; అమ్మహర్షి తనకొడుకు మృతిఁబొందుటకై అవ్యనంబు మీఁద మహాకోపంబు నొందెను. ౧౩

తేన ధర్మాత్మనా శప్తం కృత్స్నం తత్ర మహా ద్వనమ్,
అశరణ్యం దురాధర్షం మృగపక్షివివర్జితమ్. ౧౪

తస్య తే కాననాన్తాం శ్చ గిరీణాం కన్దరాణి చ,
ప్రభవాని నదీనాం చ విచిన్వన్తి సమాహితాః. ౧౫
తత్ర చాపి మహాత్మానో నాపశ్యఞ్జనకాత్మజామ్.
హర్తారం రావణం వాపి సుగ్రీవప్రియకారిణః. ౧౬
తే ప్రవిశ్యాథ తం భీమం లతాగుల్మసమావృతమ్,
దదృశుః క్రూరకర్మాణ మసురం సురనిర్భయమ్. ౧౭

తం దృష్ట్వా వానరా ఘోరం స్థితం శైల మి వాపరమ్,
గాఢం పరిహితా స్సర్వే దృష్ట్వా తా న్వర్వతోపమాన్. ౧౮
సోఽపి తా న్వానరా న్సర్వా నష్టా శ్చైనత్యబ్రవీ ద్బలీ,

అభ్యధావత సంక్రుద్ధో ముష్టి ముద్యమ్య సంహితమ్. ౧౯

త మాపత న్తం సహసా వాలిపుత్రోఽభ్యద స్తదా,
రావణోఽయ మితి జ్ఞాత్వా తలేనాభిజఘానహ. ౨౦

స వాలిపుత్రాభిహతో వక్త్రా చ్ఛోణిత ముద్వమన్,
అసురోఽభ్యపత ద్భూమౌ పర్వ స్త ఇవ పర్వతః. ౨౧
తేఽపి తస్మి న్నిరుచ్ఛ్వాసే వానరా జితకాశినః,
వ్యచిన్వ న్వాలియశ స్తత్ర సర్వం త ద్గిరిగహ్వరమ్. ౨౨

విచితం తు తతః కృత్వా సర్వే తే కాననం పునః,

ఆధర్మాత్ముఁడు అచట మహావనంబంతయు ఎవ్వరికిని వాసయోగ్యము గాక దుష్ప్రవేశమయి మృగంబులుగాని పక్షులుగాని లేనిదైయుండు నట్లు శపియించెను. ౧౪

అవ్వానరవీరులు ఆశూన్యప్రదేశమునందలి వనమధ్యములను పర్వత గుహాలను నదుల యుత్పత్తిస్థానములను బూనికతోఁ జక్కఁగా వెదకిరి. ౧౫

అచటఁగూడ సుగ్రీవాజ్ఞాకారులగు మహోత్సాహులయిన యవ్వానరులు సీతనుగాని ఆబిడ నపహరించిన రావణునిగాని కానరైరి. ౧౬

ఆవ్వానరులు లతలచేతను బొదలచేతను గప్పఁబడి భయంకరముగా నున్న యొక్కప్రదేశమును శీఘ్రముగాఁ బ్రవేశించినంతనే యచట దేవతలనైన సరకుసేయని భయంకరకర్ముఁడగు వొకయసుర యగపడెను. ౧౭

వానరులు పర్వతంబువలెనున్న భయంకరాకారుఁడైన యారాక్షసుంజూచి యందఱు దృఢముగా దట్టిబిగించి యుద్ధమునకు సన్నద్ధులయిరి; బలవంతుఁడగు నయ్యసురయుఁ బర్వతాకారులగు నవ్వానరుల నందఱఁ గలయఁజూచి "ఇదిగో మీరలందఱు మృతిఁబొందెదరు" అని పలికెను. ౧౮

అంత నారాక్షసుఁడు పరమకుపితుఁడై దృఢముగాఁ బిడికిలి యలవరించి వానరులమీఁది కడరెను. ౧౯

అంత వాలికుమారుఁడగు నంగదుఁడు ఆరాక్షసుఁడు వైకివచ్చుచుండుటం జూచి యితఁడే రావణుఁడని తలఁచి శీఘ్రంబున నతని నఱచేతం జఱచెను. ౨౦

ఆయ్యసుర వాలిపుత్త్రుఁడగు నంగదుని యఱచేతిదెబ్బకు నోట నెత్తురు గ్రక్కుచుఁ బర్వతంబుక్రాలునట్లు నేలంగూలెను. ౨౧

ఆరాక్షసుఁడు మృతిఁబొందినపిదప జయమునొందిన యవ్వానరులు అత్రఁడే రావణుఁడనియుం ఆగుహాయందు సీతయుండుననియుం తలఁచి యా పర్వతగుహాయంతయుం బలుమాఱు చక్కఁగా వెదకిచూచిరి. ౨౨

అంత నవ్వానరులు ఆయడవియంతయుం వెదకి యంత నిలువక మరల

అన్య దే వాపరం ఘోరం వివిశు ర్గిరిగహ్వరమ్. ౩౩
తే విచిత్య పునర్గ ఖిన్నా వినిష్పత్య సమాగతాఃౖ,
ఏకా న్తే వృక్షమూ లే తు నిషేదు ర్దినమానసాఃౖ. ౩౪

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఒట్టచత్వారింశస్సర్గః.

ఏ కో న ప ఞ్చా శ స్స ర్గః

అథాఙ్గద స్తదా సర్వా న్వానరా నిద మబ్రవీత్,
పరిశ్రాన్తో మహాప్రాజ్ఞ స్సమాశ్వాస్య శనై ర్వచఃౖ. ౧
వనాని గిరయో నద్యో దుర్గాణి గహనాని చ,
దర్యో గిరిగుహా శ్చైవ విచితాని సమ న్తతఃౖ. ౨

తత్రతత్ర సహస్రాభి ర్జానకీ న చ దృశ్యతే,
త ద్వా రక్షో హృతా యేన సీతా సురసుతోపమా. ౩
కాల శ్చ నో మహా న్వ్యత స్సుగ్రీవ శ్చోగ్రశాసనఃౖ,
తస్మా ద్భవ న్త స్సహితా విచిన్వన్తు సమ న్తతఃౖ. ౪

విహాయ తన్ద్రీం శోకం చ నిద్రాం చైవ సముత్థితాఃౖ,
విచినుధ్వం యథా సీతాం పశ్యామో జనకాత్మజామ్. ౫

అనిర్వేదం చ దాక్ష్యం చ మనస శ్చాపరాజయఃౖ,
కార్యసిద్ధికరాణ్యాహు స్తస్మా దేత ద్భవీ మ్యహమ్. ౬
అద్యాపి తదవ్యగం దుర్గం విచిన్వన్తు వనౌకసఃౖ!,
ఖేదం త్యక్త్వా పున స్సర్వై ర్వనమేత ద్విచీయతామ్. ౭
అవశ్యం క్రియమాణస్య దృశ్యతే కర్మణ ఃౖ ఫలమ్,

దానిసమీపంబుననుండు మఱియొక భయంకరమయిన పర్వతగుహాం జొచ్చిరి.

ఆవానరులు ఆగువాయంచును వెదకి యచటను సీతంగానక యలసి పరమదుఃఖితులయి యేకాంతంబున నొకచెట్టుక్రింద నందఱు నొకటిగా గూర్చుండిరి. 48

, ఇది నలువదియెనిమిదవసర్గము.

నలువదితొమ్మిదవ సర్గము

అంత మహాపండితుఁడగు నంగదుఁడు మిక్కిలియం నలసటనొంది సమస్త వానరులం జూచి వారల నూఱడింపుచు తిన్నగా నిట్టని పలికెను. 1

సాధారణంబులగు వనంబులును బర్వతంబులును నదులును బ్రవేశింప నలవిగాని కాఱడవులును బిలంబులును బర్వతగుహాలును చక్కఁగా వెదకి చూచినాము. 3

అస్థలంబుల నెచటనేనియం సీతాదేవినిగాని దేవకన్యకవంటిదైన యామెనుహరించిన రావణునిగాని యెంతమాత్రము గానమైతిమి. 3

మనకుఁ గాలమో చాలఁ గడచినది. సుగ్రీవుఁడో తీక్ష్ణంబుగాదండించు వాఁడు. కావున మీరలు ఉపేక్షనీయక యందఱుంగూడి చక్కఁగా నంతటను వెదకుఁడు. 4

మీరలు సోమరితనమొందక దుఃఖంబునకు లోఁబడక నిదురవోవక మనకు జనకమహారాజపుత్త్రియగు సీతాదేవి లభించునట్లు చక్కఁగా వెదకుఁడు. 5

విసుగులేమియం ఉత్సాహంబును ధైర్యంబును ఇవికార్యసిద్ధిని గలుగఁ జేయంనని పెద్దలు వక్కాణింతురు; కావుననే నిట్లు వచించితిని. 6

మఱియొకమాఱు దుర్గమంబగు నీవనమును వెదకుఁడు. అందఱును అలసటను వదలి మరల నావనమును వెదకిచూడుఁడు. 7

కార్యముచేసినయెడఁ దప్పక ఫలముగలుగును. కాఁబట్టి విసుగుపడుట

అలం నిర్వేద మాగమ్య న హి నో మీలనం క్షమమ్. ౬

సుగ్రీవః కోపనో రాజా తీక్ష్ణదణ్డ శ్చ వానరః,
భేతవ్యం తస్య సతతం రామస్య చ మహాత్మనః. ౮

హితార్థ మేత దుక్తం వః క్రియతాం యది రోచతే,
ఉచ్యతాం వాక్యమం యన్న స్సర్వేషా మేవ వానరాః!. ౧౦

అఙ్గదస్య వచ శ్శ్రుత్వా వచనం గన్ధమాదనః,
ఉవాచావ్యక్తయా వాచా పిపాసా శ్రమఖిన్నయా. ౧౧

"సదృశం ఖలు వో వాక్య మఙ్గదో య దువాచ హ,
హితం చైవానుకూలం చ క్రియతా మస్య భాషితమ్. ౧౨

పున ర్గ్రామహే శైలా న్కన్దరాం శ్చ దరీ స్తథా,
కాననాని చ శూన్యాని గిరిప్రస్రవణాని చ. ౧౩
యథోద్దిష్టాని సర్వాణి సుగ్రీవేణ మహాత్మనా,
విచిన్వన్తు వనం సర్వే గిరిదుర్గాణి సర్వశః. ౧౪

తత స్సముత్థాయ పున ర్వానరా స్తే మహాబలాః,
విన్ధ్యకాననసంకీర్ణాం విచేరు ర్దక్షిణాం దిశమ్. ౧౫
తే శారదాభ్రప్రతిమం శ్రీమద్రజతపర్వతమ్,
శృఙ్గవన్తం దరిమన్త మధిరుహ్య చ వానరాః. ౧౬
తత్ర కోద్రవకం రమ్యం సప్తపర్ణవనాని చ,
వ్యచిన్వం స్తే హరివరా స్సీతాదర్శనకాఙ్క్షిణః. ౧౭

చాలును. ఇఁక లెండు ఇట్లు నిదురపోవుట మనకెంతమాత్రము యుక్తము గాదు. ర

వానరరాజగు సుగ్రీవుఁడు మిక్కిలియుఁ గోపముగలవాఁడు. తీక్ష్ణముగా దండించును. కావున నతనియాజ్ఞను ఎప్పుడును భయముతోఁ గావింపవలెను. రాముఁడును మహాప్రభావుఁడు. గావున నతనికిని భయపడవలెను. ర

వానరులారా! మీ మేలుఁగొఱకైయే నే నింతచెప్పితిని; మీకిష్టమగునేని యవ్విధంబు గావింపుఁడు; లేక మనకందఱికు హితమైనది మఱియొక కార్య ముండినయెడ దానినైనను జెప్పుఁడు. అని యంగదుఁడు వానరులతోఁ జెప్పెను. ౧౦

అంగదుఁడు చెప్పిన వచనంబులని గందమాదనుఁడు దప్పిచేతను అలసట చేతను బాధితుఁడగుటచే నస్పష్టముగా దీనస్వరంబున నిట్లని పలికెను. ౧౧

అంగదుఁడు మీకుఁ జెప్పినమాట మిక్కిలియుం యుక్తము. అట్లు చేయుంటవలన మీకు హితంబును అనుకూలంబును గలుగును కావున నాప్రకారము గావింపుఁడు. ౧౨

పర్వతంబులయందును గుహాలయందును బిలములయందును నిర్జనములగు వనములయందును కొండసెలయేర్లయందును మరలఁజక్కఁగా వెదకుదము. ౧౩

మహానుభావుఁడగు సుగ్రీవుఁ డాజ్ఞాపించినప్రకారంబున మీరలంతయుం జేరి వనంబులందును బర్వతమునందలి దుర్గమప్రదేశంబులందును సీతాదేవిని వెదకుఁడు. అని గంధమాదనుఁడు వానరులతోఁ జెప్పెను. ౧౪

అట్లు గంధమాదనుఁడు చెప్పగా మహాబలశాలులగు నవ్వానరులు లేచి మరల దక్షిణదిక్కునందు వింధ్యపర్వతారణ్యంబుల వెదక నారంభించిరి. ౧౫

అవ్వానరోత్తములు సీతాదర్శనంబు గోరినవారలయి శిఖరములతోను గుహలతోనుం గూడినదియుం శరత్కాలమేఘంబుకైవడి ధవళవర్ణంబై భాసిల్లు నదియంనగు శ్రీమంతంబయిన వింధ్యపర్వతమునందలి రజతమయమయిన యొకభాగము నారోహించి యచట రమణీయములగు నారుగు పైరులందును

తస్యాగ్ర మధిరూఢాస్తే శ్రాన్తా విపులవిక్రమాః,
నపశ్యన్తి స్మ వై దేహీం రాఘవస్య మహిషీం ప్రియామ్. ౧౬
తే తు దృష్టిగతం కృత్వా తం శైలం బహుకన్దరమ్,
అవారోహన్త హరయో వీక్షమాణా స్సమన్తతః. ౧౭
అవరుహ్య తతో భూమిం శ్రాన్తా విగతచేతసః,
సిత్వా ముహూర్తం తత్రాథ వృక్షమూల ముపాశ్రితాః.౧౮
తే ముహూర్తం సమాశ్వస్తాః కించి ద్భగ్నపరిశ్రమాః,
పునరేవోద్యతాః కర్తాన్నం మార్గితుం దక్షిణాం దిశమ్.
హనూమత్ప్రముఖాస్తే తు ప్రస్థితాః ప్లవగర్షభాః,
విన్ధ్యమేవాదిత స్తావ ద్విచేరు స్తే సమన్తతః. ౨౦

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ఏకోనషఞ్చాశస్సర్గః.

షఞ్చాశ స్సర్గః

సహ తారాఙ్గదాభ్యాం తు సంగమ్య హనుమా న్కపిః,
విచినోతి స్మ విన్ధ్యస్య గుహా శ్చ గహనానిచ. ౧
సింహాశార్దూలజుష్టేషు శిలా శ్చ సరిత స్తథా,
విషమేషు నగేన్ద్రస్య మహాప్రస్రవణేషు చ. ౨

ఆసేదు స్తస్య శైలస్య కోటిం దక్షిణపశ్చిమామ్,
తేషాం తత్రైవ వసతాం స కాలో వ్యత్యవర్తత. ౩

స హి దేశో దురన్వేషో గుహాగహనవాన్మహాన్,

పీడాకులరఁటుల వనములయందును సీతాదేవిని వెదకిరి. ౧౬,౧౭

మహాపరాక్రమశాలురగు వానరులు అలసటనొందినవారలయ్యు అపర్వతశిఖరము నారోహించి యచటనుగూడ రామని ప్రియమహిషియగు సీతాదేవిని గానరైరి. ౧౮

అవ్వానరులు ఆపర్వతమునం దంతటను సమస్తగుహాలయందును జూచి వెదకి యచట సీత యగపడనందున దిగిరి. ౧౯

అవ్వానరులు అట్లు అలసి ప్రజ్ఞదప్పినవారలయి ఆపర్వతమునుండి నేలకు డిగ్గి కొంతసేపు నిలువఁబడియుండి యటుపిమ్మట క్రిందఁ జేరిరి. ౨౦

అవ్వానరులు కొంతయలసట దీర్చుకొని యూఁటనొంది మరలదక్షిణ దిశయం దంతను సీతాదేవిని వెదక నారంభించిరి. ౨౧

హనుమంతుఁడు మున్నగు నవ్వానరోత్తములు మరల వెదకుటకై బయలుదేఱి వింధ్యపర్వతమున మొదటనుండి సమస్తప్రదేశములయందుఁ దిరిగి వెదకిరి. ౨౨

ఇది నలువదితొమ్మిదవసర్గము.

వేఁబదియవ సర్గము

హనుమంతుఁడు తారాంగదులతోఁ గూడినవాఁడై వింధ్యపర్వతము నందలి గుహాలయందును వనంబులయందును సీతాదేవి నన్వేషించెను. ౧

అమ్మహాపర్వతమున సింహములతోను పెద్దపులులతోనుంగూడిన విషమ ప్రదేశములయందలి విశాలశిలలను గొప్పసెలయేళ్లయందలి నదులను హనుమ త్ప్రముఖవానరులు వెదకిరి. ౨

అంత నవ్వానరులు వింధ్యపర్వతమునొక్క నిర్ఋతి దిశకొనకుఁ జేరిరి; వార లచటనుండునప్పుడే సుగ్రీవుఁడు విధించిన యవధిమాస మతిక్రమించెను. ౩

ఆవింధ్యప్రదేశము అధికముగా గుహలును వనములును గలది గొప్పది

తత్ర వాయుసుత స్సర్వాం విచినోతి స్మ పర్వతమ్. ౪
పరస్పరేణ హనుమా నన్యోన్యస్యావిదూరతః,

గజో గవాక్షో గవయ శ్శరభో గన్ధమాదనః. ౫
మైన్దశ్చ ద్వివిదశ్చైవ సుషేణో జామ్బవా న్నళః,
అఙ్గదో యువరాజ శ్చ తార శ్చ వనగోచరః. ౬
గిరిజాలావృతా న్దేశా న్సార్గితా్వా దక్షిణాం దిశమ్,
విచిన్వన్త స్తత స్తత్ర దదృశు ర్వివృతం బిలమ్. ౭
దుర్గ మృక్షబిలం నామ దానవేనాభిరక్షితమ్,
క్షుత్పిపాసాపరీతాశ్చ శ్రాన్తా శ్చ సలిలార్థినః. ౮
అవకీర్ణం లతావృక్షై ర్దదృశు స్తే మహాబిలమ్,

తతః క్రౌఞ్చా శ్చ హంసా శ్చ సారసా శ్చ వినిష్క్రమన్. ౯
జలార్ద్రా శ్చక్రవాకా శ్చ రక్తాఙ్గాః పద్మ రేణుభిః,

తత స్తే బిల మాసాద్య సుగన్ధి దురతిక్రమమ్. ౧౦
విస్మయవ్యగ్రమనసో బభూవు ర్వానరర్షభాః,

సంజాతపరిశఙ్కా స్తే త ద్బిలం ప్లవగో త్తమాః. ౧౧
అభ్యపద్య న్నసంహృష్టా స్తేజోవన్తో మహాబలాః,
నానాసత్త్వసమాకీర్ణం దైత్యేన్ద్రనిల యోపమమ్. ౧౨
దుర్దర్శ మతిఘోరం చ దుర్విగాహం చ సర్వశః,

కావున నచట వెదకుట మిక్కిలియుఁ గష్టము; అందువలన నచట నుండు నప్పుడే వారలకు ఆయాసము నతిక్రమించెను.

అనిర్వృతిదిగ్భాగమునందు వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు మున్నగు వానరులు ఒకరికొకరు సమీపముగా నొండొరులతోఁ గలసి యాపర్వతమునం దంతట సీతాదేవిని వెదకిరి. ౪

గజుఁడును గవాక్షుఁడును గవయుఁడును శరభుఁడును గంధమాదనుఁడును మైందద్వివిదులును సుషేణుఁడును జాంబవంతుఁడును నీలుఁడును యువరాజయిన యంగదుఁడును తారుఁడును హనుమంతుఁడును మొక్కపర్వతములతోఁగూడిన యయ్యుత్తరప్రదేశంబులవెదకి యంత దక్షిణదిశయందు ఇతర ప్రదేశంబుల వెదకుచుఁబోయి యొకవిస్తీర్ణమగు బిలముం జూచిరి. ౫-౭

ఆవ్వానరులు ఆఁకలియుం దప్పియుఁ గొని మిక్కిలియు నలసటనొంది క్రూర జలంబులేక దిరుగుచు మయుండనిచే సురక్షితంబును ఎట్టివారికిని ప్రవేశింప నలవిగానిదియు లతాగుల్మములచేఁ గప్పఁబడినది యగు ఋక్షబిలంబను పేరు గల యొక గొప్పబిలముఁ గావించిరి. ౮

క్రౌంచంబులును హంసలును సారసంబులును జక్రవాకంబులును నీటిచేఁ దడిసి కమలపరాగంబులచే రక్తవర్ణంబులయిన ఱెక్కలతో నాబిలంబునుండి వెడలినవి. ౯

అంత హనుమంతుఁడు మున్నగు నవ్వానరోత్తములు సుగంధంబు గుబాళించుచుఁ బ్రవేశించుటకు మాత్ర మశక్యముగానున్న యమ్మహాబిలంబుఁ జూచి పరమాశ్చర్యంబు నొందిరి. ౧౦

మహాపరాక్రమశాలురును మహాబలశాలులు నగు నవ్వానరోత్తములు నానావిధజంతువులచే నాక్రాంతంబయి పాతాళసమానంబై చూచుటకేని యలవిగానిదై మహాభయంకరంబై యెంతమాత్రము ప్రవేశించుట కశక్యమయిన యమ్మహాబిలంబుఁ జూచి యిది పాతాళమో లేక రాక్షసమాయయో యని సందేహించి సంతోషంబు లేనివారలయి యబ్బిలంబు సమీపమునకుఁ బోయిరి. ౧౧,౧౨

తతస్తు పర్వతకూటాభో హనూమా న్పవనాత్మజః. ౧౩
అబ్రవీ ద్వానరాం స్తత్ర వా క్కాన్తారవనకోవిదః,

గిరిజాలావృతా ద్దేశా న్నిర్గతా్వ దక్షిణాం దిశమ్. ౧౪
వయం సర్వే పరిశ్రాన్తా న చ పశ్యామ మైథిలీమ్,
అస్తా చ్చాపి బిలా ద్ధంసాస్తథా క్రౌఞ్చా శ్చ సహ సారసైః. ౧౫
జలార్ద్రా శ్చక్రవాకాశ్చ నిష్పతన్తి స్మ సర్వతః,
నూనం సలిలవా నత్ర కూపో వా యదివా హ్రదః. ౧౬
తథా చేమే బిలద్వారి స్నిగ్ధా స్తిష్ఠన్తి పాదపాః,

ఇత్యుక్త్వా తద్బిలం సర్వే వివిశు స్తిమిరావృతమ్. ౧౭
అచన్ద్రసూర్యం హరయో దదృశూ రోమహర్షణమ్,

నిశామ్య తస్తా న్తిమిరం శ్చ తాంస్తాం శ్చ మృగపక్షిణః. ౧౮
ప్రవిష్టా హరిశార్దూలా బిలం తిమిరసంవృతమ్,

న తేషాం సజ్జతే చక్షు ర్న తేజో న పరాక్రమః. ౧౯
వాయోరివ గతి స్తేషాం దృష్టి స్తమసి వర్తతే,

తే ప్రవిష్టాస్తు వేగేన తద్బిలం కపికుఞ్జరాః. ౨౦
ప్రకాశ మభిరామం చ దదృశు ర్దేశ ముత్తమమ్,

తత స్తస్మి న్బిలే దుర్గే నానాపాదపసఙ్కులే. ౨౧
అన్యోన్యం సంపరిష్వజ్య జగ్ము ర్యోజన మన్తరమ్,

అంత వనదుర్గంబులయం దధికముగా ననుభవముగల వాయుపుత్రుఁడు పర్వతశిఖరాకారుఁడు హనుమంతుఁడు సమస్తవానరులంజూచి యిట్లని పలికెను. ౧౩

దక్షిణదిక్కునందుఁ బర్వతప్రాయములయిన ప్రదేశముల నధికముగా వెదకి మనమందఱము నలసటనొందియున్నాము, సీతయుం గానమైతిమి. ౧౪

మఱియం నీ గుహానుండి హంసలును గ్రౌంచంబులును సారసంబులును చక్రవాకంబులును నీటందడిసిన పక్షంబులతో వెడలివచ్చుచున్నవి. ౧౫

మఱియం నీగుహావాకిట వృక్షములు పచ్చగానున్నవి. కాఁబట్టి ఈ గుహయందు జలసమృద్ధమైన బావిగాని తటాకముగాని యున్నది. వాస్తవము. అని హనుమంతుఁడు చెప్పెను. ౧౬

ఇట్లు హనుమంతుఁడు చెప్పుటయం నవ్వానరులందఱు ఆబిలంబుఁ బ్రవేశించి, యచట చంద్రసూర్యులకిరణంబులు ప్రసరింపమిఁజేసి భయంకరంబుగా నంధకారంబు నిండియుండుటం గనిరి. ౧౭

అవ్వానరోత్తములు ఆబిలమునుండి వెడలివచ్చుసింహములను మఱియు నానావిధములగు మృగములను బక్షులను జూచుచు నంధకారావృతంబగు నాబిలముం బ్రవేశించిరి. ౧౮

అం దవ్వానరులనేత్రములుగాని తేజస్సుగాని పరాక్రమంబుగాని యంపయోగింపలేదు. వారలు వాయువుసంచరించునట్లు దారి డొంకలేక యయ్యంధకారంబునంబడి తిరిగిరి. ౧౯

అవ్వానరోత్తములు అట్లు బుుక్షబిలంబును వేగంబునం బ్రవేశించిన పిమ్మటఁ గొంతకాలమునకు వెలుతురుగలిగి మనోహరంబయిన యుత్తమంబగు ప్రదేశముం గాంచిరి. ౨౦

అంత వారలు నానావిధవృక్షంబులతోఁగూడినదియుం దుర్గమంబునగు నబ్బిలంబునందు అంధకారంబునఁ దప్పిపోవుదుమనుభయంబున నొకరినొకరు పట్టుకొనుచు నొకయోజనమాదూరము పోయిరి. ౨౧

తే నష్టసంజ్ఞా స్తృషితా స్సంభ్రాన్తా స్సలిలార్థినః. ౨౪
పరిపేతు ర్బిలే తస్మి న్మహా కాఞ్చన పాదపే,

తే కృశా దీనవదనా గ్లాన పరిశ్రాన్తా ప్లవఙ్గమాః. ౨౫
ఆలోకం దదృశు ర్వీరా నిరాశా జీవితే తదా,

తత స్తం దేశ మాగమ్య సౌమ్యం వితిమిరం వనమ్. ౨౬
దదృశుః కాఞ్చనా న్వృక్షా న్దీప్తవై శ్వానర ప్రభాన్,
సాలాం స్తాలాంశ్చ పున్నా గా న్మహా నమ్బు భృ న్వంజుళాన్ధవాన్. ౨౭
చమ్పకా న్నాగవృక్షాం శ్చ కర్ణికారాం శ్చ పుష్పితాన్,

స్రబకైః కాఞ్చనై శ్చిత్రై రక్తైః కిసలయై స్తథా. ౨౮
ఆపీడైశ్చ లతాభి శ్చ హేమాభరణభూషితాన్,
తరుణాదిత్యసంకాశా నైర్వూర్యకృతవేదికాన్. ౨౯
విభ్రాజమానా న్వపుషా పాదపాం శ్చ హిరణ్మయాన్,

నీలవైడూర్యవర్ణా శ్చ పద్మినీః పతగావృతాః. ౩౦
మహద్భిః కాఞ్చనైః పద్మై ర్వృతా బాలార్కసన్నిభైః,
జాతరూపమయై ర్మత్తై ర్నత్యూహద్భి శ్చ సకచ్ఛపైః. ౩౧
నలినీ స్తత్ర దదృశుః ప్రసన్నసలిలావృతాః,

కాఞ్చనాని విమానాని రాజతాని తథైవచ. ౩౨
తపనీయగవాక్షాణి ముక్తాజాలావృతాని చ,
హైమరాజతభౌమాని వైడూర్యమణిమన్తి చ. ౩౩
దదృశు స్తత్ర హరయో గృహముఖ్యాని సర్వశః,

అవ్వానరులు దప్పిగొని జలంబుగానక మిక్కిలియం నలసటనొంది సంజ్ఞదప్పి తొట్రుపడుచున్నను సోమరితనమునొందక నా బిలమునందుఁ గొంతకాలము తిరిగిరి. ౨౮

అవ్వానరులు అట్లాంధకారంబునం దిరుగుచు తుత్పిపాసలచేఁ బరిశ్రాంతులయి కృశించి ముఖంబున వైన్యంబుపోఁప బ్రతుకువిషయమయి యాశవదలి దుఃఖితులయి కొంతకాలమునకు వెలుతురు గాంచిరి. ౨౯

అంత నవ్వానరులు అంధకారవర్జితమయి ప్రకాశమయిన రమణీయంబగు నవ్వనప్రదేశము నొంది యచట మండుచున్నయగ్నివలె దేదీప్యమానములయిన కాంచనవృక్షములను మద్దిచెట్లను తాటిచెట్లను సురపొన్నచెట్లను వీఱుమద్దిచెట్లను అశోకవృక్షములను చంద్రచెట్లను సంపంగిచెట్లను నాగకేసరవృక్షములను పుష్పితంబులగు కొండగోఁగులనుం జూచిరి. ౩౦, ౩౧

మఱియు నచట వానరులు సుందరంబులయిన బంగారుపూగుత్తులును ఎట్టినిచివుళ్ళను మనోహరములగు శేఖరంబులును లతలును గల్గినవై బంగారు భూషణము లేఫలంబులుగాఁగల్గి బాలసూర్యునివలెవెలుంగుచు వైడూర్యమయములయిన తిన్నెలతోఁ గూడినవై నిజకాంతిం బ్రకాశించుచున్న బంగారువృక్షంబులనుం జూచిరి. ౩౨, ౩౩

మఱియం నచటనవ్వానరులునీలవైడూర్యవర్ణంబులును నానావిధపత్రులతోఁగూడినవియం బాలసూర్యసమానంబులైన గొప్పవగు కాంచనకమలములతో నిండినవియంనగు తామరతీఁగలను గొప్పబంగారు మత్స్యంబులును బంగారుతాఁబేళ్లును గలిగి నిర్మలంబులగు జలంబులతో నొప్పుచున్న తామరకొలంకులనుం గాంచిరి. ౩౪, ౩౫

అవానరులు ఆబిలమునందు బంగారుకిటికీలుగల్గి ముక్తాహారంబులచే నలంకృతములయిన బంగారువిమానములను వెండివిమానములను మఱియం బంగారుకట్టనపు నేలలును వెండికట్టనపునేలలును గలిగి వైడూర్యమణులచే నలంకృతములయిన యుత్తమగృహంబులనుం గాంచిరి. ౩౦, ౩౭

పుష్పితా న్ఫలినో వృక్షాన్ప్రియాళమణిసన్నిభాన్. 3౨
కాఞ్చనభ్రమరాం శ్చైవ మధూని చ సమన్తతః,
మణికాఞ్చనచిత్రాణి శయనా న్యాసనాని చ. 33
మహార్హాణి చ యానాని దదృశు స్తే సమన్తతః,
హైమరాజతకాంస్యానాం భాజనానాం చ సంచయాన్. 3౪
అగరూణాం చ దివ్యానాం చన్దనానాం చ సంచయాన్,
శుచీ న్యభ్యవహార్యాణి మూలానిచ ఫలాని చ. 3౫
మహార్హాణి చ పానాని మధూని రసవన్తిచ,
దివ్యానా మమ్బరాణాం చ మహార్హాణాం చ సంచయాన్. 3౬
కమ్బళానాంచ చిత్రాణా మజినానాం చ సంచయాన్,
తత్ర తత్ర చ విన్యస్తా న్దీప్తా నై ర్వ్యాళానరప్రభాన్. 3౭
దదృశు ర్వానరా శ్శుభ్రా జ్ఞాతరూపస్య సంచయాన్,
తత్ర తత్ర విచిన్వన్తో బిలే తస్మి న్మహాబలాః. 3౮
దదృశు ర్వానరా శ్శూరాః స్త్రియం కాంచి దదూరతః,
తాం దృష్ట్వా భృశసన్త్రస్తా శ్చీరకృష్ణాజినామ్బరామ్. 3౯
తాపసీం నియతాహారాం జ్వలన్తీ మివ తేజసా,
విస్మితా హరయ స్తత్ర వ్యవాతిష్ఠన్త సర్వశః. ౪౦
పప్రచ్ఛ హనుమాం స్తత్ర కాఽసి త్వం కస్యవా బిలమ్.

తతో హనూమా న్నిరిసన్నికాశః
కృతాఞ్జలి స్తా మభివాద్య వృద్ధామ్,
పప్రచ్ఛ కా త్వం భవనం బిలం చ
రత్నాని హేమాని వదస్వ కస్య. ౪౧

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చాశస్సర్గః.

ఆవానరు లచ్చట పుష్పితంబులును సమృద్ధముగా ఫలించినవియుఁనగు పగడపుకాంతిగల వృక్షములను కాంచనప్రభంబులగు భృంగంబులను నానావిధంబులగు మధువులను రత్నఖచితంబులగు బంగారుశయనీయంబులను ఆసనంబులను మఱియు నుత్తమంబులగు వాహనంబులనుం గనిరి. ౩౨,౩౩

వానరులు అచట బంగారుపాత్రలరాసులను వెండిపాత్రల సమూహంబులను కంచుపాత్రల సమూహంబులను, దివ్యంబులగు నగరువులయొక్కయుం చందనములయొక్కయుం రాసులను బరిశుద్ధంబులును రుచ్యములునగు ఫలమూలంబులును ఉత్తమములగు పానద్రవ్యములను రసవంతములగు లేనియలను దివ్యంబులు నుత్తమంబులునగు వస్త్రములరాసులను చిత్రకంబళములయొక్కయుం నానావిధంబులగు నజినంబులయొక్కయుం రాసులను మఱియుం జేదీప్యమానంబులు నగ్నితుల్యంబులు నిర్మలంబులునగు కాంచనరాసులను అచ్చటచ్చట విన్యస్తంబులయియుండఁ గాంచిరి. ౩౪-౩౭

మహాబలశాలులును శూరులు నగు నవ్వానరులు అట్లు అబిలంబున నయ్యౌస్థలంబుల వెదకుచు సమీపఁబున నొకవనితం గాంచిరి. ౩౮

నారచీరలును కృష్ణాజినంబును ధరించి యాహారంబు వర్జించి తపస్సు గావించుచుఁ జేజోబలంబున జ్వలించుచున్నట్లున్న యత్తాపసింజూచి భయంబును ఆశ్చర్యఁబునుంబొంది యందఱును నిలువఁబడియుండిరి. ౩౯,౪౦

అప్పుడు హనుమంతుఁ డాబిడను నీవెవ్వతవు? ఈబిలం బెవ్వనిది? అని యడిగెను.

అంతఁ బర్వతాకారుఁడగు హనుమంతుఁడు చేతులుమోడ్చి యావృద్ధతాపసికి నమస్కరించి యామెను "నీవెవతెవు? ఈ గృహంబును బిలంబును ఈయుత్తమద్రవ్యంబులును ఎవ్వనివి?" అని యడిగెను. ౪౧

ఇది యేఁబదియవసర్గము

ఏ క ప ఞ్చా శ స్స ర్గః

ఇత్యుక్త్వా హనుమాం స్తత్ర పునః కృష్ణాజినామ్బరామ్,
అబ్రవీత్తాం మహాభాగాం తాపసీం ధర్మచారిణీమ్. ౧

ఇదం ప్రవిష్టాస్సహసా బిలం తిమిరసంవృతమ్,
ఋత్పిపాసాపరిశ్రాన్తాః పరిఖిన్నాశ్చ సర్వశః. ౨

మహా ద్ధరణ్యా వివరం ప్రవిష్టాః స్మ పిపాసితాః,

ఇమాం స్త్వేవంవిధా న్భావా న్వివిధా నద్భుతోపమాన్. 3
దృష్ట్వా వయం ప్రవ్యథితా స్సంభ్రాన్తా నష్టచేతసః,

కైశ్చిత్తే కాఞ్చనావృక్షా స్తరుణాదిత్యసన్నిభాః. ౪
శుచీ న్యభ్యవహార్యాణి మూలానిచ ఫలానిచ,
కాఞ్చనాని విమానాని రాజతాని గృహాణి చ. ౫
తపనీయగవాక్షాణి మణిజాలావృతాని చ,
పుష్పితాః ఫలవ న్తశ్చ పుణ్యా స్సురభిగన్ధినః. ౬
ఇమే జామ్బూనదమయాః పాదపాః కస్య తేజసా,
కాఞ్చనాని చ పద్మాని జాతాని విమలే జలే. ౭

కథం మత్స్యాశ్చ సౌవర్ణా శ్చరన్తి సహ కచ్ఛపైః,
ఆత్తాన మనుభావం చ కస్య చైతత్తపోబలమ్. ౮

అజానతాం న స్సర్వేషాం సర్వ మాఖ్యాతు మర్హసి,

వీఁబదియొకటవసర్గము

అట్లు హనుమంతుఁడు పలికి మరల కృష్ణాజినంబునే వస్త్రముగాఁ దాల్చినదియుఁ మహానుభావురాలును బరమధార్మికురాలునగు నావృద్ధతాపసిం జూచి యిట్లని పలికెను. ౧

మేము మార్గశ్రమంబున నలసటనొంది ఆఁకలిదప్పులచేఁ బీడితుల మయి యిచట జలాదులుండునని తలఁచి ముందువెనుకఁజూడక యంధ కారావృతంబగు నీబిలంబులోనికి వచ్చితిమి. ౨

మేము ముఖ్యముగా దప్పిచేఁ బరిశ్రాంతులమయి గహనంబగు నీభూబిలంబుఁ బ్రవేశించినామఁ.

ఇచట నిట్టి యాశ్చర్యకరములయిన దివ్యపదార్థంబులఁ జూడఁగానే మేము ఇది యసురమాయయో యేమో యని దిగులుపడి యేమియుఁ దోఁచక చేయునది తెలియకయున్నాము. ౩

బాలసూర్యునివలె వెలుఁగునట్టి యీబంగారువృక్షములును రుచ్య ములును బరిశుద్ధములునగు నీమూలఫలంబులును బంగారువిమానంబులును బంగారు కిటికీలతోఁగూడినవై రత్నములతో నిండియుండు వెండిగృహాంబు లును ఎవ్వనివి? ౪,౫

చక్కఁగాఁ బుష్పించినవియుం మంచిఫలములుగలవియుం సుగంధము గుబాళించుచున్నవియుఁ బవిత్రంబులు నగు నీబంగారువృక్షంబులును నిర్మ లమగు జలమునందు ఈకాంచనకమలంబులును ఎవ్వనిప్రభావంబునఁ గలి గినవి? ౬,౭

బంగారు తాఁబేళ్లును బంగారు మత్స్యంబులును ఎట్లు కలిగినవి? నీప్రభావంబువలననా? లేక మఱియెవరి తపోమహిమవలన నీచిత్రములు కలిగినవి? ౮

మా కండఱికును ఈవిషయము తెలియదు కావున నీవు అంతయుఁ దెలియఁ జెప్పుము. అని హనుమంతుఁడు ఆతాపసితోఁ జెప్పెను.

ఏవ ముక్తా హనుమతా తాపసీ ధర్మ చారిణీ. ౯
ప్రత్యువాచ హనూమన్తం సర్వభూతహితే రతా,
మయో నామ మహాతేజా మాయావీ దానవర్షభః. ౧౦
తేనేదం నిర్మితం సర్వం మాయయా కాఞ్చనం వనమ్,

పురా దానవముఖ్యానాం విశ్వకర్మా బభూవ హ. ౧౧
యేనేదం కాఞ్చనం దివ్యం నిర్మితం భవనోత్తమమ్,
సతు వర్షసహస్రాణి తప స్తప్త్వా మహావనే. ౧౨
పితామహా ద్వరం లేభే సర్వ మాళనసం ధనమ్,

వనం విధాయ బలవాం స్సర్వకామేశ్వర స్తదా. ౧౩
ఉవాస సుఖితః కాలం కంచి దస్మి న్మహావనే,

త మప్సరసి హేమాయాం సక్తం దానవపుఙ్గవమ్. ౧౪
విక్ర మ్యై వాశనిం గృహ్య జఘానేశః పురన్దరః,

ఇదం చ బ్రహ్మణా దత్తం హేమాయై వన ముత్తమమ్. ౧౫
శాశ్వతాః కామభోగా శ్చ గృహం చేదం హిరణ్మయమ్,

దుహితా మేరుసావర్ణే రహం తస్యా స్స్వయంప్రభా. ౧౬
ఇదం రక్షామి భవనం హేమాయా వానరోత్తమ!,

మమ ప్రియసఖీ హేమా నృత్తగీతవిశారదా. ౧౭

సమస్తభూతంబులకును హితంబుసేయుంనట్టి పరమధార్మికుడాలగు నా తాపసి హనుమంతుని వచనంబు విని యతనింబూజి యిట్టని బదులుపలికెను.

మహాపరాక్రమశాలియుం మహామాయుండునగు దానవోత్తముండు మయుండనువాఁ డొకఁ డిచట నుండెఁడు; అతఁడు మాయాబలంబున నీకాంచన వనం బంతయుం నిర్మించెను. ౧౦

దివ్యంబగు నీకాంచనవనంబును ఉత్తమగృహంబును నిర్మించిన మయుఁడు మున్న దానవులకు విశ్వకర్మయయి యుండెను. ౧౧

ఆమయుఁడు గాఢారణ్యంబునఁ బెక్కువేల సంవత్సరములు మహా తపస్సుగావించి బ్రహ్మదేవునివలన జనులు గొంతెమకోర్కులు కోరు ధనమం తయుఁ దనకుఁ జేరునట్లు (శుక్రాచార్యప్రణీతమయిన శిల్పశాస్త్రమంతయుఁ దనకుఁ దెలియునట్లు) వరంబు నొందెను. ౧౨

అంత మాయాబలంబుగలవాఁడును సమస్తకామితభోగంబులును సమృద్ధంబుగాఁగలవాఁడును (లేక జనులు గొంతెమకోర్కులఁగోరు ధనమున కంతయు స్వామియుం) నగు నమ్మయుండు ఈకాంచనవనంబు నిర్మించి యిమ్మహా వనంబునఁ గొంతకాలముగా సుఖంబున నివసించియుండెను. ౧౩

దానవశ్రేష్ఠుఁడగు నమ్మయుండు హేమయను నచ్చరమిన్నయందుఁ దగిలియుండుటఁగని త్రైలోక్యనాథుఁడగు దేవేంద్రుఁడు కోపించి వజ్రాయుధంబున నమ్మయునిం బ్రహరించెను. ౧౪

మయుం డీస్థలంబు విడిచిపోయిన వెనుక ఉత్తమంబగు నీవనంబును శాశ్వతంబులగు కమనీయములయిన భోగ్యవస్తువులును ఈహిరణ్మయగృహం బును బ్రహ్మదేవుఁడు హేమ కొసంగెను. ౧౫

వానరవీరుఁడా ! నేను మేరుసావర్ణికొమార్తెను; స్వయంప్రభయను దానను; హేమయొక్కగృహము మొదలయినదాని నంతయుం రక్షించుచు నిచట నున్నాను. ౧౬

నృత్తగీతంబులయందు సమర్థురాలగు హేమ నాకూరిమిచెలికత్తియ;

తయా దత్తవరా చాస్మి రక్షామి భవనోత్తమమ్,

కిం కార్యం కస్య వా హేతోః కాన్తారాణి ప్రపద్యథ. ౧౭
కథం చేదం వనం దుర్గం యుష్మాభి రుపలక్షితమ్.
ఇమా న్యభ్యవహార్యాణి మూలాని చ ఫలాని చ. ౧౮
భుక్త్వా పీత్వాచ పానీయం సర్వం మే వక్తు మర్హథ,
ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఏకపఞ్చాశస్సర్గః.

ద్విపఞ్చాశస్సర్గః

అథ తా నబ్రవీ త్సర్వా న్విక్రాన్తా న్హరియూథపాన్,
ఇదం వచన మేకాగ్రా తాపసీ ధర్మచారిణీ. ౧

వానరా! యది వః ఖేదః ప్రణష్టః ఫలభక్షణాత్,
యది చైత న్మయా శ్రావ్యం శ్రోతు మిచ్ఛామి కథ్యతామ్. ౨

తస్యా స్తద్వచనం శ్రుత్వా హనూమా న్మారుతాత్మజః,
ఆర్జవేన యథా తత్త్వ మాఖ్యాతు ముపచక్రమే. 3

రాజా సర్వస్య లోకస్య మహేన్ద్రవరుణోపమః,
రామో దాశరథి శ్శ్రీమా న్ప్రవిష్టో దణ్డకావనమ్. ౪
లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యా చాపి భార్యయా,

తస్య భార్యా జనస్థానా ద్రావణేన హృతా బలాత్. ౫

మఱియుం నాబిడ ఇతరులకు నన్నుఁ దిరస్కరింప నలవిగానట్లు నాకు వరం బొసంగినది; కావున నే నిచట నీగృహంబు రక్షించుచున్నాను. ౬౭

మీరు ఏకార్యము నుద్దేశించి యేకారణమువలన వనంబుల వెదకు చున్నారు? దుర్గమంబగు నీవనంబుగూడ ఎట్లు గనుఁగొంటిరి? ౬౮

మీరు ఇచటనుండునట్టి దివ్యంబులగు ఫలంబులను భక్షించి జలంబు ద్రావి సమస్తసమాచారంబును నాకుఁ జెప్పుఁడు. అని యాతాపసి హనుమం తునితోఁ జెప్పెను. ౬౯

ఇది యేఁబదియొకటవసర్గము.

వేఁబది రెండవ సర్గము

అంత నచటఁ దపస్సునీయంచున్న యా స్వయంప్రభ పరాక్రమ శాలులగు నావానరోత్తముల నందఱిఁ జూచి మిక్కిలి యక్కఱితో నిట్లని పలికెను. ౧

వానరులారా ! ఫలముల భక్షించుటవలన మీ యలసట దీఱినయెడ మీరు వనంబునకు వచ్చుటకుఁ గారణము మొదలగువిషయము నేను వినఁదగి నదే యవునేని సమస్తమును జెప్పుఁడు; వినఁగోరుచున్నాను. అని స్వయంప్రభ వానరులతోఁ బలికెను. ౨

వాయుదేవుని కుమారుఁడగు హనుమంతుఁడు స్వయంప్రభ చెప్పిన మాటను విని కపటము లేక యథార్థముగా సమాచారమంతయుఁ జెప్ప నారం భించెను. ౩

సమస్తలోకనాథుఁడును దేవేంద్రునకును వరుణునకును సాటియైన వాఁడును శ్రీమంతుఁడును దశరథపుత్రుఁడు నగురాముఁడు తమ్ముఁడు లక్ష్మణుని భార్యను సీతాదేవినింగూడి దండకారణ్యంబునకు వచ్చెను. ౪

ఆర-మునిభార్యను సీతాదేవిని జనస్థానంబున రావణుఁడు బలాత్కా రంబున దీసికొనిపోయెను. ౫

వీర స్తస్య సఖా రాజ్ఞ స్సుగ్రీవో నామ వానరః,
రాజా వానరముఖ్యానాం యేన ప్రస్థాపితా వయమ్. ౬
అగస్త్యచరితా మాశాం దక్షిణాం యమరక్షితామ్,
సహైభి ర్వానరై ర్ఘోరై ర్గజదప్రముఖై ర్వ్రయమ్. ౭
రావణం సహితా స్సర్వే రాక్షసం కామరూపిణమ్,
సీతయా సహ వై దేహ్యా మార్గధ్వ మితి చోదితాః. ౮
విచిత్యతు వయం సర్వే సమగ్రాం దక్షిణాం దిశమ్,
బుభుక్షితాః పరిశ్రాన్తా వృక్షమూల ముపాశ్రితాః. ౯
వివర్ణవదనా స్సర్వే సర్వే ధ్యానపరాయణాః,
నాధిగచ్ఛామహే పారం మగ్నా శ్చిన్తామహార్ణవే. ౧౦
చారయన్త స్తత శ్చక్షు ర్ధృష్టవన్తో వయం బిలమ్,
లతాపాదపసంచ్ఛన్నం తిమిరేణ సమావృతమ్. ౧౧

అస్తో ద్ధంసా జలక్లిన్నాః పక్షై స్సలిలవిస్రవైః,
కురరా స్సారసా శ్చైవ నిష్పతన్తి పతత్రిణః. ౧౨
సా ధ్వత్ర ప్రవిశామేతి మయా తూక్తాః ప్లవఙ్గమాః,

తేషా మపి హి సర్వేషా మనుమాన ముపాగతమ్. ౧౩
గచ్ఛామ ప్రవిశామేతి భర్తృకార్యత్వరాన్వితాః,

తతో గాఢం నిపతితా గృహ్య హస్తౌ పరస్పరమ్. ౧౪
ఇదం ప్రవిష్టా స్సహసా బిలం తిమిరసంవృతమ్,
వీత న్నః కార్య మే తేన కృత్యేన వయ మాగతాః. ౧౫
త్వాం చైవోపగతా స్సర్వే పరిదూనా బుభుక్షితాః,

ఆ రామునిమిత్రుఁడు సమస్తవానరులకును రాజయిన సుగ్రీవుఁడను వానరుఁడు మమ్మందఱను అగస్త్యమహర్షిచే నాశ్రయింపఁబడినదియుఁ యమునిచేఁ బాలితంబునగు దక్షిణదిక్కునకుఁ బంపెను. ౬

అంగదుఁడు మొదలయిన భయంకరాకారులగు నీవానరుల నందఱను మమ్మునుం జూచి సుగ్రీవుఁడు "మీరలందఱుంజేరి, సీతాదేవిని కామరూపియుం రాక్షసుఁడునగు రావణుని వెదకుఁడు" అని యాజ్ఞాపించెను. ౭,౮

మేము అందఱము దక్షిణదిశనంతయుం వెదకి యలసి యొకచెట్టుక్రిందం జేరితిమి. ౯

మేమందఱమును ముఖంబు తెల్లఁబాఱఁ జింతించుచుఁ గడలేని చింతాసముద్రంబున మునిఁగి యేమియుంఁ దోఁచక దీనులమయితిమి. ౧౦

అంత మేము నలువైపులం జూపులఁ బరఁగించుటయుం, లతావృక్ష ములచేఁ గప్పఁబడినదియుం నంధకారసంవృతంబునగు బిలం బొకటి యగ పడినది. ౧౧

జలములం దడిసినపక్షులు హంసలును గోరువంకలును బెగ్గురుపక్షులును జొక్కులచే జలము విదిర్చు నీబిలమునుండి వెడలఁగంటిమి. ౧౨

"మంచిది ఈబిలంబుఁ బ్రవేశింతము" అని నేనే యీవానరులకుఁ జెప్పితిని.

వానరులకు అందఱికిని గూడ తడిసిన జలచరపక్షులం జూచుటవలన నిచట జలముండునని యూహ గలిగినది; అంత స్వామికార్యమునందలి త్వరచే 'పోయి ప్రవేశింత" మని యందఱు నేకకంఠముగాఁ బలికిరి. ౧౩

అంత మేము ఒకరిచే యొకరు గట్టిగాఁ బట్టుకొని బిలద్వారంబుఁ జొచ్చి శీఘ్రంబున నంధకారావృతంబగు నీబిలంబుఁ జొచ్చిలిమి. ౧౪

ఇది మాకార్యము; మేము వచ్చుటకు ఇది కారణము; ఆఁకలిచే గృశించి యందఱమును ని న్నాశ్రయించిరాము. ౧౫

ఆతిథ్యధర్మదత్తాని మూలానిచ ఫలానిచ. ౧౬
అస్మాభి రుపభుక్తాని బుభుక్షాపరిపీడితైః,
య త్త్వయా రక్షితా స్సర్వే మ్రియమాణా బుభుక్షయా.
బ్రూహి ప్రత్యుపకారార్థం కిం తే కుర్వన్తు వానరాః,
ఏవ ముక్తాతు ధర్మజ్ఞై ర్వానరై స్తైస్స్వయంప్రభా. ౧౭
ప్రత్యువాచ తత స్సర్వా నిదం వానరపుఙ్గవాన్,
సర్వేషాం పరితుష్టాఽస్మి వానరాణాం తరస్వినామ్. ౧౮
చరన్త్యా మమ ధర్మేణ న కార్య మిహ కేనచిత్.

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే ద్విపఞ్చాశస్సర్గః.

త్రిపఞ్చాశ స్సర్గః

ఏవ ముక్త శ్శుభం వాక్యం తాపస్యా ధర్మసంహితమ్,
ఉవాచ హనుమా న్వాక్యం తా మనిన్దితచేష్టితామ్. ౧

శరణం త్వాం ప్రపన్నాః స్మ సర్వే వై ధర్మచారిణి!,
యః కృత స్సమయోఽస్మాకం సుగ్రీవేణ మహాత్మనా. ౨
సచ కాలో హ్యతిక్రాన్తో బిలే చ పరివర్తతామ్,
సా త్వ మస్మా ద్బిలా ద్ఘోరా దుత్తారయితు మర్హసి. ౩

తస్మా త్సుగ్రీవవచనా దతిక్రాన్తా న్గతాయుషః,

నీవు అతిథ్యధర్మమవలంబించి యొసఁగినఫలంబులను మూలంబులను మేమందఱము ఆఁకలిదీఱ భక్షించితిమి. ౧౬

ఆఁకలిచేఁ జావఁబోయెడు మమ్మందఱను నీ విపుడు రక్షించితివేఁ; ఇందుకుఁ బ్రత్యుపకారము నీకేమి సేయఁబడెను? వచింపుము. అని హనుమం తుఁడు స్వయంప్రభతోఁ బలికెను. ౧౭

ధర్మజ్ఞురాలగు స్వయంప్రభ హనుమంతునిముఖంబున నవ్వానరులు చెప్పినమాటను విని వానరవీరుల నందఱిం జూచి యిట్లనిపలికెను. ౧౮

బలవంతులగు సమస్తవానరులవిషయమయ్యును నేను సంతోషించి నాను; నాకుఁ బ్రత్యుపకారము అనావశ్యకము; ధర్మమునే యవలంబించి యున్న నాకుఁ బ్రతిఫలముతోఁ నేమి పనియున్నది? అని స్వయంప్రభ వానరు లతోఁ జెప్పెను. ౧౯

ఇది యేఁబదిరెండవసర్గము.

ఏఁబదిమూఁడవ సర్గము

హనుమంతుఁడు ఇట్లు అస్వయంప్రభచెప్పిన ధర్మయుక్తంబును మంగళ కరంబునగువచనంబునువిని పరమధార్మికయగు నాబిడంజూచి యీమాటం బలికెను. ౧

పరమధార్మికురాలా ! మేమందఱము నిపుడు నిన్నే శరణుచొచ్చి నాము.

మహాత్ముఁడగు సుగ్రీవుఁడు మాకు నియమించిన యవధిగూడ మేము ఇమ్మహాబిలంబునఁ దిరుగుచుండునప్పుడే యతిక్రమించినది. ౨

నీవు పరమధార్మికవు కావున భయంకరంబగు నీబిలంబు ండి మమ్ము ఎట్లయినను బయలు చేర్పవలెను. ౩

సుగ్రీవుఁ డాజ్ఞాపించిన గడువు నతిక్రమించినవార మగుటంజేసి

త్రాతు మర్హసి న స్సర్వాం తుగ్రీవభయకర్శితాన్. ౪

మహచ్చ కార్య మస్మాభిః కర్తవ్యం ధర్మచారిణి!,
తచ్చాపి న కృతం కార్య మస్మాభి రిహ వాసిభిః. ౫

ఏవ ముక్తా హనుమతా తాపసీ వాక్యమబ్రవీత్,

జీవతా దుష్కరం మన్యే ప్రవిష్టేన నివర్తితుమ్. ౬

తపస స్తు ప్రభావేన నియమోపార్జితేన చ,
సర్వానేవ బిలాదస్తా దుద్ధరిష్యామి వానరాన్. ౭

నిమీలయత చక్షూంషి సర్వే వానరపుఙ్గవాః!,
నహి నిష్క్రమితుం శక్యమనిమీలితలోచనైః. ౮

తత స్సంమీలితా స్సర్వే సుకుమారాఙ్గులైః కరైః,
సహసా పిదధు ర్దృష్టిం హృష్టా గమనకాఙ్క్షయా. ౯

వానరా స్తు మహాత్మానో హస్తరుద్ధముఖా స్తదా,
నిమేషాన్తరమాత్రేణ బిలా దుత్తారితా స్తయా. ౧౦

తత స్తా న్వానరాం స్సర్వాం స్తాపసీ ధర్మచారిణీ,
నిస్సృతా న్విషమా త్తస్మా త్సమాశ్వాస్యేద మబ్రవీత్. ౧౧
ఏష వింధ్యో గిరి శ్శ్రీమా న్నానాద్రుమలతాకులః,
ఏష ప్రస్రవణ శ్శైల స్సాగరోఽయం మహోదధిః. ౧౨

సుగ్రీవుఁడువిధించు మరణదండనమునకుఁ బాత్రులమయి యకనిభయంబునం
గృశించుచున్న మమ్మందఱను నీవు రక్షింపవలెను. ౪

ధార్మికురాలా! మాకు సీతాన్వేషణరూపమయిన గొప్పకార్యము
చేయవలసియున్నది; మేమిచటఁ జిక్కియున్నందున ఆకార్యముకూడఁ జేయని
వారమయితిమి. అని హనుమంతుఁడు స్వయంప్రభతోఁ జెప్పెను. ౫

స్వయంప్రభ హనుమంతుఁడు చెప్పినమాటను విని యిట్లని వానరులతోఁ
బలికెను.

ఈబిలంబును బ్రవేశించినవానికి ప్రాణములతో దీనినుండి వెడలిపోవుట
యసాధ్యమని తలఁచుచున్నాను. ౬

అయినను నేను ఇంద్రియములనిగ్రహించిగావించిన తపస్సుయొక్క
ప్రభావంబునం జేసి వానరుల నందఱనుగూడ ఈబిలమునుండి వెలికిఁ
జేర్చెదను. ౭

వానరోత్తములారా! మీరిలందఱును గన్నులుమూసికొనుండు;
కన్నులు మూసికొననియెడ నీబిలంబునుండి వెడల నెంతమాత్ర మలవిగాదు.
అని స్వయంప్రభ చెప్పెను. ౮

అంత వానరులందఱును బిలంబు వెడలఁగలుగునని సంతోషంబునొంది
కనుఱెప్పలు మూయంటయేగాక శీఘ్రమున కోమలములయిన వ్రేళ్లగల
కరంబుల నేత్రములు మూసికొనిరి. ౯

అప్పుడు అట్లు మహాపరాక్రమశాలు లగువానరులు చేతులచేఁ గన్నులం
గప్పుకొనుటయుం నాక్షణంబుననే వారలనందఱను స్వయంప్రభ ఒక
ఱెప్పపాటులోపల ఆబిలంబునుండి వెలికిఁ దీసికొనిపోయెను. ౧౦

అంతఁ బరమధార్మికయగు నాస్వయంప్రభ యవ్వానరుల నందఱి
నాసంకటప్రదేశమునుండి వెడలించి వారల నాశ్వాసించి యిట్లని పలికెను.

ఇది నానావిధంబులగువృక్షములతోను లతలతోను ఒప్పుచుండు శ్రీమం
తంబగువింధ్యపర్వతము; ఇది ప్రస్రవణశైలము; ఇది మహాసముద్రము;
చూడుఁడు. ౧౧

స్వస్తి వోఽస్తు గమిష్యామి భవనం వానరర్షభాః!,
ఇత్యుక్త్వా తద్బలం శ్రీమ త్ప్రవివేశ స్వయంప్రభా. ౧౩

తత స్తే దదృశు ర్ఘోరం సాగరం వరుణాలయమ్,
అపార మభిగర్జన్తం ఘూర్మైరూర్మిభి రావృతమ్. ౧౪

మయస్య మాయావిహితం గిరిదుర్గం విచిన్వతామ్,
తేషాం మాసో వ్యతిక్రాన్తో యో రాజ్ఞా సమయః కృతః. ౧౫

విన్ధ్యస్య తు గిరేః పాదే సంప్రపుష్పితపాదపే,
ఉపవిశ్య మహాభాగా శ్చిన్తా మాపేదిరే తదా. ౧౬

తతః పుష్పాతిభారాగ్రాన్ లతాశతసమావృతాన్,
ద్రుమా న్వాసన్తికా న్దృష్ట్వా బభూవు ర్భయశఙ్కితాః. ౧౭

తే వసన్త మనుప్రాప్తం ప్రతిబుద్ధ్వా పరస్పరమ్,
నష్టసందేశకాలార్థా నిషేదు ర్ధరణీతలే. ౧౮

తత స్తే న్యపివృద్ధాంస్తు శిష్టాం శ్చైవ వనౌకసః,
వాచా మధురయోఽఽభాష్య యథావ దనుమాన్య చ. ౧౯
సతు సింహవృషస్కన్ధః పీనాయతభుజః కపిః,
యువరాజో మహాప్రాజ్ఞః అఙ్గదో వాక్య మబ్రవీత్. ౨౦

వానంోత్తములారా! మీకు మంగళమగుంగాక! నేను గృహంబునకుం బోయెదను. అని స్వయంప్రభ పలికెను.

ఇట్లు వానరులతోం బలికి స్వయంప్రభ సమస్తసంపదలచేతను సమృద్ధంబగు నాబిలంబు ప్రవేశించెను. ౮౩

అంత నవ్వానరులు తుదిలేక యంతటం గర్జిల్లుచుభయంకరములగు కరుళ్లతోం గూడియంన్నదియు భయంకరంబును వరుణుని స్థానంబునగు మహా సముద్రముం గనిరి. ౮౪

అవ్వానరులు మయంనిచే మాయానిర్మితంబగు నాబుఱబిలంబునం దిరుగుచుండునప్పుడు సుగ్రీవుం డేర్పఱిచిన గడువు మాసమంతయు నతిక్రమించెను. ౮౫

అంత మహాపరాక్రమశాలులగు నవ్వానరులు చక్కగాం బుష్పించిన వృక్షములతో నొప్పునట్టి వింధ్యగిరిదక్షిణపశ్చిమదిశయందలి లెప్పవైం గూర్చుండి చింతింపసాగిరి. ౮౬

అంత నవ్వానరులు వసంతర్తువునందు ఫలించునట్టి మామిడిమొదలగు వృక్షములు చక్కగాం బుష్పించి పెక్కులతలచేం బరివేష్టితములై యొప్పుచుండుటంజూచి (వసంతర్తువునందు ఫలించువృక్షములు శిశిరర్తువునందే పుష్పించును గావున) సుగ్రీవునివలని భయంబున మిక్కిలియాం దల్లడిల్లిరి. ౮౭

ఆవానరులు వసంతర్తువు సమాపించినదనియం దనప్పుడు శిశిరర్తువనియం దొకరితో నొకరు నిశ్చయించి తెలిసికొని సుగ్రీవుం డాజ్ఞాపించినట్లు సీతం గానకపోవుటయేగాక యతండు నియమించిన గడువునుగూడ నతిక్రమించుటంజేసి సర్వార్థంబులును నశియించుటకు భీతులై నేలంబడిరి. ౮౮

అంత సింహమునకును ఆంబోతునకునుంబోలె భుజశిఖరములుగలవాం డును బలిసినవియం దీర్ఘములునగు బాహువులుగలవాండును మహాపండితుండు నగు యంవరాజయిన యంగదుండు ఆవానరులలో వయోవృద్ధులును విద్యా సదాచారసంపన్నులు నగువారలను మధురవాక్యంబునం బిలిచి యథాయోగ్యముగ సమ్మానించి యిట్లని పలికెను. ౮౯-౯౦

శాసనా త్తవ పిరాజస్య వయం సర్వే వినిర్గతాః,
మాసః పూర్ణో బిలస్థానాం హరయః కిం న బుధ్యతే. ౨౧

వయ మాశ్వయుజే మాసి కాలసంఖ్యాం వ్యవస్థితాః,
ప్రస్థితా స్సోఽపి చాతీతః కి మతః కార్య ముత్తరమ్. ౨౨

భవన్తః ప్రత్యయం ప్రాప్తా నీతిమార్గవిశారదాః,
హితే ష్వభిరతా భర్తు ర్నిసృష్టా స్సర్వకర్మసు. ౨౩

కర్మస్వప్రతిమా స్సర్వే దిక్షు విశ్రుతపౌరుషాః,
మాం పురస్కృత్య నిర్యాతాః పిఙ్గాక్షప్రతిచోదితాః. ౨౪

ఇదానీ మకృతార్థానాం మర్తవ్యం నాత్ర సంశయః,
హరిరాజస్య సందేశ మకృత్వా కస్సుఖీ భవేత్. ౨౫

తస్మిన్నతీతే కాలే తు సుగ్రీవేణ కృతే స్వయమ్,

వానరులారా! వానరరాజు సుగ్రీవునియాజ్ఞమీఁద మనమందఱమును వచ్చినాము. మనము బిలంబుననుండినప్పుడే సుగ్రీవుఁడు నియమించిన యవధి సెలయంను బూర్ణంబయ్యె. మీఱుఁ దెలియలేదాయేమి? ౨౧

మనము మొదట నాశ్వయుజమాసమందే హనుమంతునిప్రేరణంబున సుగ్రీవునిచేఁ బదునైదుదినముల గడువు నియమించి పిలువఁబడినాము; ఆ పిమ్మట లక్ష్మణుఁడువచ్చి కోపించినందుమీఁద మరలఁ బదిదినములు గడువుఁ బెట్టి పిలువఁబడినాము; ఆపిమ్మట మార్గశీర్షమాసమంతయుం సీతను వెదకవలసినట్లుగా పుష్యమాసమునందు సుగ్రీవునియొద్దఁ జేరవలసినట్లుగాను సుగ్రీవునిచే నాజ్ఞాపితులమై వచ్చినాము; ఇట్లు ఆశ్వయుఁజమాసము మొదలుకొని కాలమును లెక్కపెట్టుచున్నాము కావున మన మివుడు కాల మతిక్రమించుటను మఱచినా మనుటకు వీలులేదు; (లేక ఆశ్వయుంజమాస మయినపిమ్మటఁ గార్తిక మాసము చివరను సుగ్రీవుఁడు మనలను మార్గశీర్షమాసంబంతయుం సీతాదేవిని వెదకవలెననియుఁ బుష్యమాసమునఁ దనయొద్దకుఁ జేరవలెననియుం నియమించి పంపినాఁడు) ఆమార్గశీర్షమాసమును దానివెంబడి పుష్యమాఖ మాసంబులును అతిక్రమించినవి; ఇంకఁ జేయవలసిన కార్యమెద్ది? విచారింపుఁడు. ౨౨

మీరలు సుగ్రీవుని నమ్మకమునకుఁ బాత్రులయినవారలు; నీతిమార్గము చక్కఁగాఁ దెలిసినవారలు; స్వామియయిన సుగ్రీవుహితంబు గోరువారలు; సమస్తకార్యంబులయందును సమర్థులు. ౨౩

కార్యములు సాధించుటయందు మీకు లోకంబున సాటిలేరు; మీపరాక్రమంబు సమస్తదిశలయందును సుప్రసిద్ధము; మీరు సుగ్రీవు నాజ్ఞం జేసి నావెంబడి వచ్చినారు. ౨౪

మనము సీతనుంజూడక గడువునుం దప్పుటవలన ఇంకఁ జూవవలసినవారమే; ఇందుకు సందియములేదు; వానరరాజు సుగ్రీవునాజ్ఞ నతిక్రమించి ఎవఁడు సుఖము నొందఁగలఁడు? ౨౫

సాక్షాత్సుగ్రీవుఁడే విధించినగడువు అతిక్రమించినపుడు సమస్త

ప్రాయోపవేశనం యుక్తం సర్వేషాం చ వనౌకసామ్. ౨౬

తీక్ష్ణః ప్రకృత్యా సుగ్రీవ స్స్వామిభావే వ్యవస్థితః,
న క్షమిష్యతి నస్సర్వా నపరాధకృతో గతాన్. ౨౭

అప్రవృత్తౌ చ సీతాయాః పాపమేవ కరిష్యతి,
తస్మాత్తమ మిహాద్యైవ ప్రాయోపవిశనం హి నః. ౨౮

త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ ధనానిచ గృహాణిచ,
ధ్రువం నో హింసితా రాజా సర్వా న్ప్రతిగతా నితః. ౨౯

వధేనాప్రతిరూపేణ క్రేయా న్మృత్యూ రిహైవ నః,
న చాహం యావరాజ్యేన సుగ్రీవే ణాభిషేచితః. ౩౦
నరేన్ద్రే ణాభిషిక్తోఽస్మి రామేణాక్లిష్టకర్మణా,

స పూర్వం బద్ధవైరో మాం రాజా దృష్ట్వా వ్యతిక్రమమ్. ౩౧
ఘాతయిష్యతి దణ్డేన తీక్ష్ణేన కృతనిశ్చయః,

కిం మే సుహృద్భి ర్వ్యసనం పశ్యద్భి ర్జీవితాన్తరే. ౩౨
ఇహైవ ప్రాయ మాసిష్యే పుణ్యే సాగరరోధసి,

వీతచ్ఛిత్వా కుమారేణ యువరాజేన భాషితమ్. ౩౩

వానరులును ఆహారాదులు వర్జించి పరుండియుండి మరణము నొందుటయే యుక్తము. 27

సుగ్రీవుఁడు స్వభావంబుననే మిక్కిలియుఁ గ్రూరుఁడు; అతఁడు రాజునైయున్నాఁడు; కావున నపరాధులమగు మనము అతనియొద్దకుఁ బోయిన యెడ తప్పక శిక్షించునుగాని యొకరినైనను ఎంతమాత్రము మన్నింపఁడు.

మనము గడువుదప్పి పోవుటయేగాక సీతవార్తయుం దెలియకపోవుట వలన సుగ్రీవుఁడు మనలం జంపించునేగాని యెంతమాత్రము మన్నింపఁడు; అందువలన మన మిచటనే ప్రాయోపవేశముగావించి మరణము నొందుట యుక్తము. 28

అచటికిఁ బోఁగానే సుగ్రీవు నాజ్ఞవలన మనమందఱమును గొడుకులను భార్యలను ధనములను గృహములను పదలి వాతులము గావలసినదేగాని వేఱుగతిలేదు; ఇది నిశ్చయము. 29

అచట సుగ్రీవునిచే నతిభయంకరముగా వధింపఁబడుటకన్నను మన మిచటనే ప్రాయోపవేశంబునఁ బ్రాణంబులు వదలుట మంచిది.

నాకు యువరాజ్యంబున సుగ్రీవుఁడు పట్టాభిషేకము సేయలేదు; ఎవ్వరికిని ఎంతమాత్రమును మనఃక్లేశముసేయనట్టి మహారాజు రామునఁడు నాకుఁ బట్టాభిషేకము గావించినాఁడు. 30

సుగ్రీవుఁడు మున్నే నామీఁద వైరముపూనినవాఁడు గావున నాయం దపరాధము గన్నంతనే పూనికతోఁ దీక్ష్ణమయిన శిక్షవిధించి నన్ను వధింపఁగలఁడు. 31

నేను గిష్కింధలో సుగ్రీవునిచే హతుఁడనై' నామిత్రుల నందఱి నా వధముఁజూచి దుఃఖించునట్లు చేయుంటవలన నాకేమిప్రయోజనము? ఇచటనే పుణ్యంబగు సముద్రతీరంబునందు అనశనవ్రతంబు నవలంబించి ప్రాణంబులు విడిచెదను. అని యంగదుఁడు పలికెను. 32

యువరాజగు కుమారుఁ డంగదుఁడు పలికిన యీవాక్యంబు విని య

సర్వే తే వానరశ్రేష్ఠాః కరుణం వాక్య మబ్రువన్,
తీక్ష్ణః ప్రకృత్యా సుగ్రీవః ప్రియాసక్తశ్చ రాఘవః. 3౨
అదృష్టాయాం తు వై దేవ్యాం;దృష్ట్వాఽస్మాంశ్చ సమాగతాన్.
రాఘవప్రియకామార్థం ఘాతయిష్యత్యసంశయమ్. 3౩

న క్షమం చాపరాద్ధానాం గమనం స్వామిపార్శ్వతః,

ఇహైవ సీతా మన్విష్య ప్రవృత్తి ముపలభ్య వా. 3౬
నోచేద్గచ్ఛామ తం వీరం గమిష్యామో యమక్షయమ్,

ప్లవఙ్గమానాం తు భయార్దితానాం
శ్రుత్వా వచ స్తారఇదం బభాషే. 3౭
అలం విషాదేన బిలం ప్రవిశ్య
వసామ సర్వే యది రోచతే వః,
ఇదం హి మాయావిహితం సుదుర్గమం
ప్రభూతవృక్షోదకభోజ్యపేయకమ్. 3౮
ఇహాస్తి నో నైవ భయం పురన్దరా
న్న రాఘవా ద్వానరరాజతోఽపి వా,

శ్రుత్వాఽఙ్గదస్యాపి వచోఽనుకూల
మూచుశ్చ సర్వే హరయః ప్రతీతాః. 3౯
యథా న హింస్యేమ తథావిధాన
మస్త్ర మద్యైవ విధీయతాం నః.

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే త్రిపఞ్చాశస్సర్గః.

వ్వానరోత్తము లందఱును దుఃఖంబున నిట్లని చెప్పిరి. 33

సుగ్రీవుఁడు స్వభావంబునఁ గ్రూరుఁడు; రాముఁడో ప్రియంరాలిపై మిక్కిలియుఁ గూర్చియుండువాఁడు; కావున మనము సీతఁజూడకయే సుగ్రీవునియొద్దకుఁ బోవుదుమేని యతఁడు రాముని సంతోషార్థమై తప్పక వధించును. ఇందుకు సందియము లేదు. 34

ఇదియునుగాక యపరాధము గావించినవారలు రాజసమీపంబునకుఁ బోవుటయే యుక్తముకాదు.

సీతాదేవిని వెదకి యాబిడవృత్తాంతము దెలిసికొంటిమేని వీరుఁడగు సుగ్రీవునొద్దకుఁబోవుదము; లేనియెడ నిచటనే ప్రాణంబులు విడువుదము. అని వానరులు పలికిరి. 35

అట్లు భయార్తులగు వానరోత్తములు పలికిన పలుకులువిని తారుఁడు ఇట్లని వక్కాణించెను. 36

దుఃఖింపవలదు; మీకును ఇష్టమగునేని అందఱము నీబిలంబుఁజొచ్చి యిందు వసించియుందము.

ఈబిలము మాయానిర్మితంబును ఎట్టివారికిని బ్రవేశింప నలవిగాని దియుం వృక్షములును జలమును భోజ్యవస్తువులును బానద్రవ్యములును సమృద్ధముగాఁగలదియుఁ గావున నిందు మనము సుఖముగా నుండవచ్చును. ఇచట మనము దేవేంద్రునివలనఁగాని రాముని వలనఁగాని సుగ్రీవునివలనఁగాని యెంతమాత్రము భయపడవలసినది లేదు. అని తారుఁడు చెప్పెను. 37

అంగదున కనుకూలముగాఁ దారుఁడుగూడఁ జెప్పుటనువిని వానరులు సమ్మతమునొందినవారలయి ఎట్లు గావించితే మనకు బాధకలుగదో ఆవిధంబున శీఘ్రముగా నేర్పాటు గావింపుఁడు. అని వచించిరి. 38

ఇది యేఁబదిమూఁడవసర్గము.

చతుఃపఞ్చాశస్సర్గః

తథా బ్రువతి తారే తు తారాధిపతివర్చసి,
అథ మేనే హృతం రాజ్యం హనూమా నఙ్గదేన తత్. ౧

బుద్ధ్యా హ్యష్టాఙ్గయా యుక్తం చతుర్బలసమన్వితమ్,
చతుర్దశగుణం మేనే హనుమా న్వాలిన స్సుతమ్. ౨

ఆపూర్యమాణం శశ్వచ్చ తేజోబలపరాక్రమైః,
శశినం శుక్లపక్షాదా వర్ధమాన మివ శ్రియా. 3

బృహస్పతిసమం బుద్ధ్యా విక్రమే సదృశం పితుః,
శుశ్రూషమాణం తారస్య శక్ర స్యేవ పురన్దరమ్. ౪

భర్తు రర్థే పరిశ్రాన్తం సర్వశాస్త్రవిదాం వరమ్,
అభిసంధాతు మారేభే హనూమా నఙ్గదం తతః. ౫

స చతుర్ణా ముపాయానాం తృతీయ ముపవర్ణయన్,
భేదయామాస తాం తస్వా న్వానరా న్వాక్యసంపదా. ౬

తేషు సర్వేషు భిన్నేషు తతోఽభీషయ దఙ్గదమ్,
భీషణైర్బహుభి ర్వాక్యైః కోపోపాయసమన్వితైః. ౭

త్వం సమర్థతరః పిత్రా యుద్ధే తారేయ వైధురమ్,
దృఢం ధారయితుం శక్తః కపిరాజ్యం యథా పితా. ౮

వేఁబదినాలుగవసర్గము

అంత నట్లు చంద్రునకుంబోలెఁ గాంతిగలతారుఁడు పలుకుటను విని హనుమంతుఁడు ఇఁక "సుగ్రీవుని వానరరాజ్యంబునంతయుం నంగదుఁడు తప్పక హరించు" నని తలంచెను. ౧

వాలిపుత్త్రుఁడగు నంగదుఁడు గ్రహణధారణాదులగు అష్టగుణములుగల బుద్ధితోఁగూడినవాఁడనియు బాహుబలమనోబలోపాయబలబంధుబలములను చతుర్బలములుగలవాఁడనియుం దేశకాలజ్ఞత మొదలగు చతుర్దశగుణములతో నొప్పుచున్నవాఁడనియుం హనుమంతుఁడు దెలిసికొనెను. ౨

చంద్రుఁడు శుక్లపక్షంబునఁ గాంతిచే వర్ధిల్లునట్లు క్రమముగాఁ దేజో బలపరాక్రమంబుల వృద్ధినొందుచున్నవాఁడును బుద్ధియందు బృహస్పతి తుల్యుఁడును బరాక్రమంబునఁ దనతండ్రికి సమానుఁడును ఒకానొకప్పుడు హితం బుపదేశించు శుక్రునివచనంబు వినుచున్న దేవేంద్రునియట్లు (హితము పదేశించు బృహస్పతివచనంబు వినుచున్న దేవేంద్రునియట్లు) తారునివచనంబు వినుచున్నవాఁడును సుగ్రీవునికార్యమునందే శ్రమపడియున్నవాఁడును సమస్తశాస్త్రములయందును బండితుఁడునగు నంగదుఁడు సుగ్రీవునితో భేదము నొందక యతని కనుకూలుఁడగునట్లు హనుమంతుఁడు నీతివాక్యంబులు పలుక నారంభించెను. ౩-౫

హనుమంతుఁడు సామదానభేదదండోపాయముల మూఁడవదగు భేదోపాయంబు నవలంబించి మాటలపెంపున నవ్వానరుల నందఱి నంగదు నాశ్రయించి బుష్కలిలంబున నివసించువిషయమయి విరోధించునట్లు గావించెను.

వానరులందఱు భేదమునొందిన తెరువాత నాహనుమంతుఁడు కోప రూపమయిన యంపాయమగు దండోపాయము నవలంబించి తదనుగుణంబు లగు మాటలంజెప్పి యంగదునకు భయము గలిగించెను. ౭

అంగదుఁడా! నీవు యంద్ధంబున నీతండ్రికన్నగట్టివాఁడవా? నీతండ్రి యట్లు వానరరాజ్యభారంబు నంతయుం దృఢముగా వహింపఁగలవు. అని తాత్ప

నిత్యమస్థిరచిత్తా హి కపయో హరిపుఙ్గవ!,
నాజ్ఞాపయం విషహిష్యన్తి పుత్త్రదారా న్వినా త్వయా. ౯

తా న్వం నై తే హ్యనుయుఞ్జ్యేయుః ప్రత్యక్షం ప్రవదామి తే,
యథాఽయం జామ్బవా న్నీల స్సుహోత్ర శ్చ మహాకపిః. ౧౦

న హ్యహం త ఇమే సర్వే సామదానాదిభి ర్గుణైః,
దణ్డేన వా త్వయా శక్యా స్సుగ్రీవా దపకర్షితుమ్. ౧౧

విగృహ్యాసన మప్యాహు ర్దుర్బలేన బలీయసః,
ఆత్మరక్షాకర స్తస్మా న్న విగృహ్ణీత దుర్బలః. ౧౨

యాం చేమాం మన్యసే ధాత్రీ మేత ద్బిల మితి శ్రుతమ్,
వేత ల్లక్ష్మణబాణానా మాహతా ఽఽర్యం విదారణే. ౧౩

స్వల్పం హి కృత మిన్ద్రేణ ఋషభా హ్యాశనిం పురా,
లక్ష్మణో నిశితై ర్బాణై ర్భిన్ద్యా త్పత్త్రిపుటం యథా. ౧౪

లక్ష్మణస్య తు నారాచా బహవ స్సన్తి తద్విధాః,
వజ్రాశనిసమస్పర్శా గిరీణా మపి దారణాః. ౧౫

అవస్థానే య దైవ త్వ మాసిష్యసి పరన్తప!,

ర్యము. నీతండ్రి యెట్లు హతుఁడయ్యెనో నీవు నట్లే హతుఁడవవుదువు. ఆని భావము. ౮

వానరోత్తముఁడా! ,ఇదిగాక వానరులు ఎప్పుడును చంచలచిత్తులు; వీరలు పెండ్లాము బిడ్డలను విడిచి నీయాజ్ఞకు లోఁబడి యెంతమాత్రము నుండరు. ౯

నీయెదుటఁ జెప్పెదను; ఈజాంబవంతుఁడును నీలుఁడును సుహోత్రుఁడును మున్నగువానరులు నిన్ననువర్తించియుండరు. ౧౦

నన్నును ఈజాంబవదాదులను సామదానభేదంబులంగాని దండోపాయంబునంగాని సుగ్రీవునియొద్దనుండి నీయొద్దకు ఆకర్షించుటకు నీచే శక్యము గాదు గదా! ౧౧

ప్రబలుండగువాఁడు బలహీనుని విరోధించియుండవలెనని నీతివిదులు చెప్పుదురుగాని దుర్బలుఁడు ప్రబలునితో విరోధించియుండవచ్చుననుట నీతివిదులకు సమ్మతముగాదు; బలహీనుఁడగువాఁడు ఆత్మసంరక్షణమునే చేసికొన వలసినవాఁడు; కావున అతనికిఁ బ్రబలునితో విరోధమెంతమాత్రము తగదు.

తారుఁడుచెప్పినట్లు స్వబలంబు లేకున్నను ఈబుక్షబిలము నిన్ను రక్షించునని తలంతువేమో; దీని భేదించుటయనఁగా లక్ష్మణబాణంబులకు స్వల్పకార్యము. ౧౩

మున్ను ఇంద్రుఁడు ఈబిలంబుపై వజ్రాయుధంబు ప్రయోగించి కొంచెమే గావించినాఁడు; ద్వారముమాత్రము కలుగఁజేసినాఁడుకాని మఱే మియుఁలేదు; లక్ష్మణుఁడో ఆకుదొప్పను చీల్చినట్లుగా నీబిలంబును గఱకుటమ్ములఁ భేదింపఁగలఁడు. ౧౪

అట్టి యసమానమగుశక్తిగలవియుం వజ్రాయుధముతోను బిడుగుతోను సమానములునగు బాణంబులు పెక్కులు లక్ష్మణునియొద్దఁగలవు; అవి పర్వతంబులనేని భేదింపఁగలవు; వానికి ఈబిలం బెంతమాత్రము? ౧౫

శత్రువులఁ దపింపఁజేయుంనట్టి యంగదుఁడా! నీవు సుగ్రీవునితో విరో

తదైవ హరయ స్సర్వే త్యక్ష్యన్తి కృతనిశ్చయాః. ౧౬

స్మరన్తః పుత్రదారాణాం నిర్వేదోద్విగ్న బుభుక్షితాః,
ఖేదితా దుఃఖశయ్యాభి స్త్వాం కరిష్యన్తి పృష్ఠతః. ౧౭

స త్వం హీన స్సుహృద్భి శ్చ హితకామై శ్చ బన్ధుభిః,
తృణాదపి భృశోద్విగ్న స్సన్దమానా దభవిష్యసి. ౧౮

న చ జాతు న హింస్యు స్త్వాం ఘోరా లక్ష్మణసాయకాః,
అపవృత్తం జిఘాంసన్తో మహావేగా దురాసదాః. ౧౯

అస్మాభి స్తు గతం సార్ధం విసీతవ దుపస్థితమ్,
ఆనుపూర్వ్యా త్తు సుగ్రీవో రాజ్యే త్వాం స్థాపయిష్యతి. ౨౦

ధర్మకామః పితృవ్యస్తే ప్రీతికామో దృఢవ్రతః,
శుచిస్సత్యప్రతిజ్ఞ శ్చ న త్వాం జాతు జిఘాంసతి. ౨౧

ప్రియకామ శ్చ తే మాతు స్తదర్థం చాస్య జీవితమ్,
త స్యాపత్యం చ నా స్యన్య స్తస్మా దజ్జద! గమ్యతామ్. ౨౨

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే చతుఃపఞ్చాశ స్సర్గః.

ధించి యీబిలంబున నుండుటకుఁ బూనినంతనే యీవానరులు అందఱు నిశ్చ
యించికొని నిన్నువిడిచి పోఁగలరుం ౧౬

వీరలు నీతోఁగూడ నుండుట కారంభించినవెంటనే కొడుకులను భార్య
లను దలఁచుకొని యెల్లప్పుడును దుఃఖించుచున్నవారలయి సరియయిన
యాహారము లేక యొఁకలిగొన్నవారలయి మృదుశయనంబులఁ బరుండువారలు
కావున నిచట కఠినంపు భూమిపయిఁ బరుండఁజాలక నానావిధంబులఁగాఁ గష్ట
పడినవారలయి నిన్ను వదలిపోఁగలరు. ౧౭

అట్లు ని న్నీవానరులు వదలినపిమ్మట నీవు మిత్రులను నీ హితముగోరు
బంధువులనుం బాసి మిక్కిలియం దిగులొందినవాఁడవై గాలికిందూలు గడ్డిపరక
కన్నను హీనుఁడవవుదువు. ౧౮

శత్రువుల వధించునవియు భయంకరములును మహావేగంబులును సమీ
పింప నలవిగానివియంనగు లక్ష్మణుబాణంబులు సీతాన్వేషణము సేయకుండుట
మాత్రమెగాక రాజాజ్ఞనుగూడ నతిక్రమించిన నిన్నుఁ దప్పక వధిం
చును. ౧౯

నీవు మాతోఁగూడ వచ్చి వినీతుఁడవై యెప్పటియట్ల యుండ్నయెడ
మాత్రము సుగ్రీవుఁడు నీకుఁ దనపిమ్మటఁ గ్రమముగా వానరరాజ్యంబునకుఁ
బట్టంబు కట్టఁగలఁడు; ౨౦

నీపినతండ్రి సుగ్రీవుఁడు ధార్మికుఁడు. పరులకు సంతోషంబు సేయు
వాఁడు. దృఢవ్రతుఁడు. పాపరహితుఁడు. ప్రతిజ్ఞదప్పనివాఁడు. ని న్నొకప్ప
డును ఎంతమాత్రము వధింపనొల్లఁడు. ౨౧

అంగదుఁడా! ఇంతియగాక సుగ్రీవుఁడు నీతల్లియందు మిక్కిలియుఁ
గూర్చినవాఁడు; కావున నాబిడ్డప్రియంబునే కోరుచుండును. అతని ప్రాణంబు
లును ఆబిడవశమే; నీవు ఆమెకుమారుఁడవు కావున నతనికిని గుమారుఁడవు
గాని వేఱుగాదు అని హనుమంతుఁడు అంగదునితోఁ బలికెను. ౨౨

ఇది యేఁబదినాలవసర్గము.

పఞ్చపఞ్చాశస్సర్గః

శ్రుత్వా హనుమతో వాక్యం ప్రశ్రితం ధర్మసంహితమ్,
స్వామిసత్కారసంయుక్తమబ్రవీద్వాక్యమబ్రవీత్. ౧
స్థైర్యమాత్మమనశ్చౌచ మానృశంస్యమథార్జవమ్,
విక్రమశ్చైవ ధైర్యంచ సుగ్రీవే నోపపద్యతే. ౨
భ్రాతుర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతోమహిషీం ప్రియామ్,
ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సితః. 3
కథం స ధర్మం జానీతే యేన భ్రాత్రా మహాత్మనా,
యుద్ధాయాభినియుక్తేన బిలస్య పిహితం ముఖమ్. ౪

సత్యా తాపాణిగృహీత శ్చ కృతకర్మామహాయశాః,
విస్మృతో రాఘవో యేన స కస్యాతు కృతం స్మరేత్. ౫

లక్ష్మణస్య భయా ద్యేన నాధర్మభయభీరుణా,
ఆదిష్టా మార్గితుం సీతాం ధర్మ మస్మి న్కథం భవేత్. ౬

తస్మి న్నాపే కృతఘ్నేతు స్మృతిహీనే చలాత్మని,
ఆర్యగ ణో విశ్వసే జ్జాతు తత్కులీనో జిజీవిషుః. ౭

రాజ్యే పుత్రగ ప్రతిష్ఠాప్య స్సగుణో నిర్గుణోఒపివా,

వేఁబదియైదవ సర్గము

అంగదుఁడు వినయసంపన్నంబును ధర్మ్యయుక్తంబును రాజభక్తితోఁ గూడినదియంనగు హనుమంతుని మాటనువిని యిట్టని బదులు చెప్పెను. ౧

స్థిరచిత్తతయం ఆత్మశుద్ధియంఁ జిత్తశుద్ధియం దయాళుత్వమును గపటంబులేమియంఁ బరాక్రమంబును గాంభీర్యంబును సుగ్రీవునియం దెంతమాత్రమును లేవు. ౨

తనజ్యేష్ఠభ్రాత బ్రతికియున్నపు డతనిప్రియభార్యయంఁ బట్టమహిషియం ధర్మ్యంబున: దనకుఁ దల్లివంటిదియంనగు తారను స్వీకరించిఁట్టి పాపిష్ఠుఁడును మహాత్ముఁడగు తనయన్న యంద్ధంబునకై బిలంబుఁ జొచ్చునపుడు "నీవు ఈబిలంబువాకిటనుండి శత్రువు దప్పించుకొని బిలంబు వెలువడునేని నిలువరింపు" మని తనకు నియోగించి బిలంబుఁజొచ్చినపిమ్మట ద్రోహబుద్ధిచే నాబిలద్వారంబు పెనుఁబాతిం గప్పినట్టి ద్రోహియంనగు సుగ్రీవునకు ధర్మ్యంబెట్లు తెలియును? ౩,౪

సత్యంబు నవలంబించి మిత్రభావము నొందినవాఁడుకు మున్ను దనకు వాలినివధించి వానరరాజ్యం బొసంగి యుపకారంబు గావించినవాఁడును యశస్సంపన్నుఁడునగు రామునిఁగూడ ఈ సుగ్రీవుఁడు మఱిచినాఁడే; ఇఁక సీతఁ డెవనికిఁ గృతజ్ఞుఁడగును? ౫

సుగ్రీవుఁడు లక్ష్మణుఁవలని భయంబున సీతనువెదుక మనల నియోగించినాఁడేగాని యధర్మ్యభయంబునం గాదుకదా! అట్టి వీనియందు ధర్మ్యమెక్కడిది? ౬

అట్టి పాపిష్ఠుఁడును దనకొరులు గావించిన యుపకారమును మఱిచువాఁడును వివేకహీనుఁడును జంచలచిత్తుఁడు నగుసుగ్రీవునందు అతనియింటఁ బుట్టినవానికి బ్రతుకుమోఁది యాశగలయోధ్యనకు ఎవ్వనికి నమ్మకము గలుగును? ౭

సుగ్రీవుఁడు గుణవంతుఁడైనను గుణహీనుఁడైనను దనకొడుకునకు

కథం శత్రుకులీనం మాం సుగ్రీవో జీవయిష్యతి. ౯

భిన్నమన్త్రోఽపరాద్ధశ్చ హీనశక్తిః కథం హ్యహమ్,
కిష్కింధాం ప్రాప్య జీవేయ మనాథ ఇవ దుర్బలః. ౮

ఉపాంశుదణ్డేన హి మాం బన్ధనేనోపపాదయేత్,
శఠః క్రూరో నృశంసశ్చ సుగ్రీవో రాజ్యకారణాత్. ౧౦
బన్ధనా ద్ధ్యవసాదా న్మే శ్రేయః ప్రాయోపవేశనమ్,
అనుజానీత మాం సర్వే గృహాం గచ్ఛన్తు వానరాః. ౧౧

అహం వఃప్రతిజానామి నాగమిష్యామ్యహం పురీమ్,
ఇహైవ ప్రాయ మాసిష్యే శ్రేయో మరణమేవ మే. ౧౨

అభివాదనపూర్వం హి రాఘవౌ బలశాలినౌ,

అభివాదనపూర్వం తు రాజా కుశల మేవ చ. ౧౩
వాచ్య స్తాతో యవీయా న్మే సుగ్రీవో వానరేశ్వరః.
ఆరోగ్యపూర్వం కుశలం వాచ్యా మాతా రుమా చ మే. ౧౪

మాతరం చైవ మే తారా మాశ్వాసయితు మర్హథ,
ప్రకృత్యా ప్రియపుత్రా సా సానుక్రోశా తపస్వినీ. ౧౫
వినష్ట మిహ మాం శ్రుత్వా వ్యక్తం హాస్యతి జీవితమ్,

రాజ్యంబునఁ బట్టాభిషేకము గావించునుగాని, శత్రుపుత్రుఁడనగు నన్నెంత మాత్రము బ్రతుకనీయఁడు? ౮

నేను మొదలే యపరాధముగావించినవాఁడును, అందును సుగ్రీవునితో విరోధించి భుక్యబిలంబున నుండవలెనని నేనుగావించిన మంత్రంబును వెల్లడి యయి యుండఁగాఁ బ్రభు మంత్రోత్సాహశక్తి వర్జితుఁడనై యనాథునియట్లు బలహీనుఁడనై కిష్కింధకుఁబోవుదునేని నేనేట్లు జీవింపఁగలను? ౯

వంచకుఁడును నిర్దయుఁడును ఘాతుకుఁడునగు సుగ్రీవుఁడు రాజ్యాబు కొఱకు, నన్ను రహస్యముగా నురివేయించి చంపించును. ౧౦

ఉరివేయఁబడి చచ్చుటకన్ను బ్రాయోపవేశంబున ప్రాణంబులు విడుచుట మేలుగాదే? కావున నా కనుజ్ఞయొసంగి, మీరలందఱు గృహాంబు నకుఁ బొండు. ౧౧

దృఢముగాఁ జెప్పెదవిమండు; నేను గిష్కింధాపురికిరాను; ఇచటనే ప్రాయోపవేశనం బుండెదను; నాకుఁ గిష్కింధకు వచ్చుటకన్న నిచ్చట మరణము నొందుటయే మేలు. ౧౨

బలవంతులగు రామలక్ష్మణులంజూచి నాకుమాఱుగా నమస్కరించి క్షేమంబు నడుగవలెను.

వానరేంద్రుఁడగు నాపినతండ్రి సుగ్రీవునిం జూచియుం మీరు నా మాఱుగా నమస్కరించి క్షేమమునే అడుగుఁడు. ౧౩

నాపినతల్లియగు రుమంజూచి ఆమె ఆరోగ్యమును క్షేమంబును అడుగవలెను. ౧౪

నాతల్లి తారకును యుక్తోచనంబుల నాశ్వాసనంబు గావింపుఁడు.

నాతల్లి తారం దలంచుకొన్న మిక్కిలియుం దుఃఖమగుచున్నది; ఆబిడ స్వభావంబుననే నామీఁద నధికప్రీతియుఁ గనికరమును గలది; నే నిచట మృతిఁబొందుటను విని ప్రాణంబులే విడువఁగలదు, సందియమూలేదు. అని యంగదుఁడు హనుమంతుఁడు మున్నగు వానరులతోఁ బలికెను. ౧౫

ఏతావ దుక్త్వా వచనం వృద్ధాం స్తా నభివాద్య చ. ౧౬
వివేశ చాద్రిదో భూమా రుద న్దర్భేషు దుర్మనాః,

తస్య సంవిశత స్తత్ర రుదన్తో వానరర్షభాః. ౧౭
నయనేభ్యః ప్రముముచు రుష్ణం వై వారి దుఃఖితాః,

సుగ్రీవం చైవ నిన్దన్తః ప్రశంసన్తశ్చ వాలినమ్. ౧౮
పరివార్యాఙ్గదం సర్వే వ్యవసన్నాశ్రియ మాసితుమ్,
మతం తదాఙ్గదపుత్రస్య విజ్ఞాయ ప్లవగర్షభాః. ౧౯
ఉపస్పృశ్యోదకం తత్ర ప్రాఙ్ముఖా స్సముపావిశన్,
దక్షిణాగ్రేషు దర్భేషు ఉదక్తీరం సమాస్థితాః. ౨౦
ముమూర్షవో హరిశ్రేష్ఠా ఏత త్క్షమ మితిస్మహ,

రామస్య వనవాసం చ తీయం దశరథస్యచ. ౨౧
జనస్థానవధం చైవ వధం చైవ జటాయుషః,
హరణం చైవ వైదేహ్యా వాలిన శ్చ వధం రణే. ౨౨
రామకోపం చ వదతాం హరీణాం భయ మాగతమ్.

స సంవిశద్భి ర్బహుభిర్మహీధరో
మహాద్రికూటప్రతిమైః ప్లవఙ్గమైః,
బభూవ సన్నాదితనిర్ఝరాన్తరో
భృశం నదద్భి ర్జలదైరి వోల్బణైః. ౨౩

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే పఞ్చపఞ్చాశస్సర్గః.

అంగదుఁడ ట్లింత్రవఱకుఁ బలికి యావృద్ధవానరులకు నమస్కారంబు గావించి, దుఃఖితుఁడై రోదనంబుసేయంచు భూమిపై దర్భలుపఱిచుకొని పరుండెను. ౧౬

ఆయంగదుఁడు ప్రాయోపవేశమునవలంబించి దర్భలపైఁ బరుండుటం జూచి చయటి వానరోత్తములందఱు పరమదుఃఖితులయి కన్నులనుండి యశ్రుధారలు స్రవింప రోదనంబుగావించిరి. ౧౭

అవ్వానరవీరులు సుగ్రీవుని దూషించుచు వాలిం బ్రశంసింపుచు నంగదుఁ బరివేష్టించి యందఱును ప్రాయోపవేశంబుసేయ నిశ్చయించిరి. ౧౮

వానరోత్తములు అంగదునిమతంబు నెఱింగి ఇట్లు మరణము నొందుటయే యుక్తమని యెంచి తామును ప్రాయోపవేశంబునం ప్రాణంబులు విడువ నుద్యుక్తులయి, యచట స్నానంబు గావించి సముద్రోత్తరతీరంబున (ఉత్తరీయంబు మొలకుఁజుట్టుకొని) దక్షిణాగ్రంబుగా దర్భలుపఱిచికొని తూర్పుమొగముగాఁ బరుండిరి. ౧౯,౨౦

రామఁడు వనంబునకు వచ్చుటయుం దశరథుఁడు మృతిఁబొందుటయుం జనస్థానంబున రాముఁడు ఖరదూషణాదులవధించుటయుం రావణుఁడు సీతాదేవి నపహరించుటయుం, జటాయువు రావణునిచేఁ జచ్చుటయుం, యుద్ధమున రామునిచే వాలి హతుఁడగుయు, సుగ్రీవుఁడు చెప్పిన చొప్పున శరత్కాలంబున సీతాన్వేషణంబు సేయం బ్రయత్నింపమికి రాముఁడు కోపించుటయుం, నంత సీతాన్వేషణార్థమయి సుగ్రీవుఁడు వానరులం బంపుటయుం నాదిగాఁ గడచిన దంతయుం నవ్వానరులు వాకొనుచుండఁగా సంపాతియను మహాగృధ్రము వారలభక్షింప వచ్చుటంజేసి వారలకు మహాభయంబుగలిగినది.

అట్లు గొప్పపర్వత శిఖరంబు లంతటి మేనులతో నమ్మేటివానరులు అటుచుచుఁ బరుండుటయుం మేఘగర్జనములచేతంబోలె నమ్మహాపర్వతము గుహాంతరంబులం దంతటను గొప్పప్రతిధ్వని గలిగెను. ౨౩

ఇది యేఁబదియైదవసర్గము.

షట్పఞ్చాశస్సర్గః

ఉపవిష్టాస్తు తే సర్వే యస్మి న్ప్రాయం గిరిస్థలే,
హరయో గృధ్రరాజశ్చ తందేశ ముపచక్రమే. ౧
సంపాతి ర్నామ నామ్నా తు చిరంజీవీ వివాజ్గమః,
భ్రాతా జటాయుషః శ్రీమా న్ప్రఖ్యాతబలపౌరుషః. ౨
కన్దరా దభినిష్క్రమ్య స విన్ధ్యస్య మహాగిరేః,
ఉపవిష్టా న్హరీ న్దృష్ట్వా హృష్టాత్మా గిర మబ్రవీత్. 3
విధిః కిల నరం లోకే విధానేనానువర్తతే,
యథాఽయం విహితో భక్ష్య శ్చిరా న్మహ్య ముపాగతః. ౪

పరం పరాణాం భక్ష్యేయ్ వానరాణాం మృతం మృతమ్,
ఉవాచేదం వచః పక్షీ తా న్నిరీక్ష్య ప్లవఙ్గమాన్. ౫
తస్య తద్వచనం శ్రుత్వా భక్ష్యలుబ్ధస్య పక్షిణః,
అఙ్గదః పరమాయస్తో హనూమ న్త మథాబ్రవీత్. ౬
పశ్యసీతాపదేశేన సాక్షా ద్వై వస్వతో యమః,
ఇమం దేశ మనుప్రాప్తో వానరాణాం విపత్తయే. ౭
రామస్య న కృతం కార్యం రాజ్ఞో న చ వచః కృతమ్,
హరీణా మియ మజ్ఞాతా విపత్తి స్సహసాగతా. ౮

వై దేహ్యాః ప్రియకామేన కృతం కర్మ జటాయుషా,
గృధ్రరాజేన యత్తత్ర శ్రుతం వస్తదశేషతః. ౯
తథా సర్వాని భూతాని తిర్యగ్యోనిగతా న్యపి,
ప్రియం కుర్వన్తి రామస్య త్యక్త్వా ప్రాణా న్యథా వయమ్.౧౦

వేఁబదియాఱవసర్గము

అవ్వానరవీరులు పర్వతభాగంబున నెచటఁ బ్రాయోపవేశంబున శయనించిరో అచటికి సమీపంబుగా గృధ్రరాజు సంపాతియు వచ్చెను. ౧

జటాయువునకు అగ్రజుఁడును మహాబలపరాక్రమశాలియుఁ శ్రీమంతుఁడును జిరంజీవియునగు సంపాతియను గృధ్రరాజు వింధ్యపర్వతము నుండి వెడలి యచటఁ బ్రాయోపవిష్టులయియున్న వానరవీరులం జూచి సంతుష్టుఁడై యిట్లని పలికెను. ౨,౩

దైవము మనుష్యున కీలోకంబున వానివాని కర్మానుసారంబునందప్పక యోగక్షేమములు గలిగించును; బహుకాలమున కిప్పుడు నాకుఁగా నీవానర రూపమయిన తినుబండమును ఏర్పఱచి నాయొద్దకుఁ బంపినదిగదా! ౪

ఉత్తములగు నీవానరులలో నొక్కొకనిఁగాఁబట్టి వధించి భక్షించెదను. అని సంపాతి యవ్వానరులంజూచి పలికెను. ౫

అట్లు సంపాతి యాహారార్థమయి యాళపడి పలికిన పలుకుల నాలకించి యంగదుఁడు మిక్కిలియందిగులొంది హనుమంతుంజూచి యిట్లనియెను.

వానరుల మనల నందఱను సంహరించుటకై సూర్యుని పుత్త్రుఁడగు సాక్షాద్యముఁడు ఈగృధ్రవేషమున నిచటికి వచ్చినాఁడు ౭

రాముని కార్యమునుం గావింపమైతిమి; సుగ్రీవు నాజ్ఞయుం నెఱవేర్పమైతిమి; ఇంతలో ఈవానరుల కందఱకు ఇదివఱకెప్పుడును దలంపని యీ వినాశము తటాలున సంభవించినది. ౮

గృధ్రరాజగు జటాయువు సీతాదేవి ప్రియార్థమయి జనస్థానంబునఁ గావించిన కార్యమంతయుఁ మీరలు వినియున్నారలుగదా! ౯

అవ్విధంబున సమస్తభూతంబులును తిర్యగ్జంతువులుసయితము మన యట్లు రాముని కి సంతోషంబు గలిగించుటకై ప్రాణంబులనేని పరిత్యజించుచున్నవి. ౧౦

అన్యోన్య ముపకుర్వన్తి స్నేహకారుణ్యయన్త్రితాః,

తేన తస్యోపకారార్థం త్యజతాఽఽత్మాన మాత్మనా. ౧౧
ప్రియం కృతం హి రామస్య ధర్మజ్ఞేన జటాయుషా,

రాఘవార్థే పరిశ్రాన్తా వయం సంత్యక్తజీవితాః. ౧౨
కాన్తారాణి ప్రపన్నాఃస్మ న చ పశ్యామ మైథిలీమ్,

స సుఖీ గృధ్రరాజ స్తు రావణేన హతో రణే. ౧౩
ముక్తశ్చ సుగ్రీవభయా ద్గతశ్చ పరమాం గతిమ్,

జటాయుషో వినాశేన రాజ్ఞో దశరథస్యచ. ౧౪
హరణేన చ వైదేహ్యా స్సంశయం హరయో గతాః,

రామలక్ష్మణయో ర్వ్యాసః అరణ్యే సహ సీతయా. ౧౫
రాఘవస్య చ బాణేన వాలిన శ్చ తథా వధః,
రావకోపా దశేషాణాం రాక్షసానాం తథా వధః. ౧౬
కైకేయ్యా వరదానేన ఇదం హి వికృతం కృతమ్.
త దసుఖ మనుకీర్తితం వచో
భువి పతితాం శ్చ సమీక్ష్య వానరాన్,
భృశచలితమతి ర్మహామతిః
కృపణ ముదాహృతవా న్స గృధ్రరాట్. ౧౭

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే షట్పఞ్చాశ స్సర్గః.

సమస్తప్రాణులు స్నేహంబును గారుణ్యంబు నవలంబించి యొక్కొక రును రామున కుపకారము సేయంచున్నారు.

ధర్మజ్ఞుఁడగు నాజటాయంవురామున కుపకారము సేయఁటకై ధైర్యంబున దేహంబువిడిచెను. గావున నతఁడు రామునకుఁ బ్రియంబుచేసినవాఁడయ్యెను. ౧౧

మనమును రామకార్యము నిమిత్తమయి యడవులకువచ్చి పరిశ్రాంతులమయి ప్రాణంబులు విడువఁబోవుచున్నాము; సీత నేమో చూచినవారము కాము. ౧౨

రామకార్యనిమిత్తంబయి రావణునితో యుద్ధంబుగావించి నిహతుఁడైనయాగృధ్రరాజు జటాయంవుమాత్రమునవలె సుగ్రీవభయంబునఁజిక్కువడక పరమగతిం బొందినవాఁడై సుఖంబు నొందెను. ౧౩

జటాయంవు హతుఁడగుటవలనను దశరథమహారాజు మరణంబు నొందుటవలనను రావణుఁడు సీతాదేవి నపహరించుటవలనను వానరుల కిప్పుడు ప్రాణసంశయంబు గలిగినది జటాయంవు బ్రతికియున్నచో నతనివలననే రావణుని వృత్తాంతము దెలియంను. దశరథమహారాజు బ్రతికియున్నచోఁ గొంతకాలమునకైనను దనయొద్దకుఁ దోడుకొనిపోవును గావున నింకటికష్టంబు రాదు. సీతాదేవిని రావణుఁడపహరింపకున్నచో వెదకవలసినదే లేదు. ౧౪

రామలక్ష్మణులు సీతాసమేతంబుగా వనవాసము సేయంటయం రాముని బాణంబున వాలి హతుఁడగుటయం రాముని చేజనస్థానంబున సమస్తరాక్షసులను హతులగుటయం ఈకష్టమంతయం దశరథుఁడు కైకేయికి వరము లొసఁగుటచే సంభవించినది. అని యంగదుఁడు చెప్పెను. ౧౫,౧౬

మహాధీరుఁడగు నాగృధ్రరాజు సంపాతి, యంగదుఁడు పలికిన దుఃఖకరంబులగు పలుకులువిని వానరులందఱు భూమిం బడియుండుటయంజూచి మనంబు గలంగ దుఃఖితుఁడై యిట్లనిపలికెను. ౧౭

ఇది యేఁబదియారవ అవసర్గము

సప్తపఞ్చాశస్సర్గః

తత్తు శ్రుత్వా తదా వాక్య మఙ్గదస్య ముఖోద్గతమ్,
అబ్రవీ ద్వచనం గృధ్ర స్తీక్ష్ణతుణ్డో మహాస్వనః. ౧
కోఽయం గిరా ఘోషయతి ప్రాణైః ప్రియతమస్య మే,
జటాయుషో వధం భ్రాతుః కమ్పయన్నివ మే మనః. ౨

కథ మాసీ జ్జనస్థానే యుద్ధం రాక్షసగృధ్రయోః,
నామధేయ మిదం భ్రాతు శ్చిరస్యాద్య మయా శ్రుతమ్. 3
ఇచ్ఛేయం గిరిదుర్గాచ్చ భవద్భి రవతారితుమ్,

యవీయసో గుణజ్ఞస్య శ్లాఘనీయస్య విక్రమైః. ౪
అతిదీర్ఘస్య కాలస్య తుష్టోఽస్మి పరికీర్తనాత్,
త దిచ్ఛేయ మహం శ్రోతుం వినాశం వానరర్షభాః!. ౫
భ్రాతు ర్జటాయుష స్తస్య జనస్థాననివాసినః,

తస్యైవ చ మమభ్రాతు స్సఖా దశరథః కథమ్. ౬
యస్య రామః ప్రియః పుత్రో జ్యేష్ఠో గురుజనప్రియః,

సూర్యాంశుదగ్ధపటలా న్న శకోన్మ్యుపసర్పితుమ్. ౭
ఇచ్ఛేయం పర్వతా దస్మా దవతర్తు మరిన్దమాః!.

శోకా దభిష్టస్వర మపి శ్రుత్వా తే హరియూథపాః. ౮

వేఁబదియేడవ సర్గము

అంతఁ దీక్షమయిన ముక్కుగల యాసంపాతి యప్పు డంగదుఁడు పలికిన పలుకులువిని పేరెలుంగున నిట్లని చెప్పెను. ౧

నాకుఁ బ్రాణంబులకన్నను బ్రియతముఁడగు నాతమ్ముఁడు జటాయువు హతుఁడయ్యెనని నామనస్సునకుఁ గంపనముగలుగునట్లుఘంటాఘోషముగా నెవ్వఁడో చెప్పుచున్నాఁడు; ఇతఁ డెవ్వఁడు ? ౨

జనస్థానంబున జటాయువునకును రావణునకును యుద్ధం బెట్లు గలిగెను ? బహుకాలమున కిపుడు నాతమ్ముని పేరు వినఁగంటిని. ౩

మీరు నన్నుఁ బర్వతశిఖరమునుండి మీ రున్నస్థలంబునకు దింపఁగోరెదను.

గుణజ్ఞుఁడును మహాపరాక్రమశాలియంనగు తమ్ముని పేరు దీర్ఘకాలమునకు మీవలన వినఁగలిగినందుకు మిక్కిలియుఁ సంతోషించితిని. ౪

వానరోత్తములారా ! అట్లగుటంజేసి జనస్థానంబున నివసించియుండిన నాతమ్ముఁడు జటాయువు ఎట్లు వధింపఁబడినాఁడో ఆవిపరమును వినఁగోరెదను. ౫

గురుజనులకు సంతోషముఁగలిగించునట్టి రాముఁడు ఎవ్వనికిఁ బ్రియుఁడగు జ్యేష్ఠకుమారుఁడో అట్టి దశరథమహారాజు నాతమ్మునకు ఎట్లు స్నేహితుఁడయ్యె ? అని తాత్పర్యము. ఇందువలన "జటాయువు దశరథుని స్నేహితుఁడు" అని యంగదుఁడు సంపాతితోఁ జెప్పిన మాటలలోఁ జెప్పినట్లు తెలియవచ్చుచున్నది. ౬

శత్రువుల వధించుసట్టి వానరోత్తములారా ! సూర్యునికిరణములచే నాఱెక్కలు దహింపఁబడినవి కావున నాకు వచ్చుటకు శక్తిలేదు. ఈకొండ పయినుండి మీ రున్నస్థలమునకు దిగుటకుఁ గోరుచున్నాను. అని సంపాతి వానరులతోఁ జెప్పెను. ౭

ఆవానరవీరులు దుఃఖాతిశయంబున హీనస్వరమయినను ఆసంపాతి

శ్రద్ధధు ర్వై నైవ తదా వాక్యం కర్మణా తస్య శఙ్కితాః,
తే ప్రాయ ముపవిష్టా స్తు దృష్ట్వా గృధ్రం ప్లవఙ్గమాః. ౯
చక్రు ర్బుద్ధిం తదా రౌద్రాం సర్వా న్నో భక్షయిష్యతి,
సర్వథా ప్రాయ మాసీనా న్యది నో భక్షయిష్యతి. ౧౦
కృతకృత్యా భవిష్యామః క్షిప్రం సిద్ధి మితో గతాః,

ఏతాం బుద్ధిం తత శ్చక్రు స్సర్వే తే వానరర్షభాః. ౧౧
అవతార్య గిరే శ్శృఙ్గా ద్ధరణ్యా మా హృద్ధ స్తదా,
బభూ వర్క్షరజా నామ వానరేన్ద్రః ప్రతాపవాన్. ౧౨
మ మార్యః పార్థివః పుత్ర! ధార్మిక స్తస్య చాత్మజౌ,
సుగ్రీవ శ్చైవ వాలీ చ పుత్రౌ వోఘుబలా వుభౌ. ౧౩
లోకే విశ్రుతకర్మాఽభూ ద్రాజా వాలీ పితా మమ,

రాజా కృత్స్నస్య జగత ఇక్ష్వాకూణాం మహారథః. ౧౪
రామో దాశరథి శ్శ్రీమా న్ప్రవిష్టో దణ్డకావనమ్,
లక్ష్మణేన సహభ్రాత్రా వైదేహ్యా చాపి భార్యయా. ౧౫
పితు ర్నిదేశనిరతో ధర్మ్యం పన్థాన మాశ్రితః,
తస్య భార్యా జనస్థానా ద్రావణేన హృతా బలాత్. ౧౬

రామస్య తు పితుర్మిత్రం జటాయు ర్నామ గృధ్రరాట్,
దదర్శ సీతాం వై దేహీం హ్రియమాణాం విహాయసా. ౧౭

వాక్యంబునువిని అతఁడు భక్షించివేయుమని తలఁచినవా రగుటవలన దాని నెంతమాత్రము సమ్మరైరి. ౯

అవ్వానరులు ప్రాయోపవేశమునం బరుండియున్న యవ్వానరులు "ఈతఁడు మనలనందఱను భక్షించివేయును." అని ఇవ్విధంబునం గ్రూర మయిన తలంపుచేసిరి. ౮

మనము మరణార్థమే ప్రాయోపవేశము నవలంబించియున్నాము. ఇతఁడిపుడు మనలను భక్షించియే వేయుఁనేని మనము శీఘ్రముగా నిష్టసిద్ధి నొందిన వారమయి కృతార్థులమగుదుము. అని యవ్వానరులు తలఁచిరి. ౧౦

అప్పుడు అవ్వానరోత్తములందఱును ఇవ్విధంబునఁ దలంచిరి. ౧౧

అంత నంగదుఁడు పర్వతశిఖరంబునుండి సంపాతిని దింపి యిట్లని పలికెను.

పక్షీ ! మహాపరాక్రమశాలియు ధార్మికుఁడునగు మాతాత ఋక్షరజుఁడను వానరరాజుండెను; అతనికి నూఱుకోట్లపురుషులబలముగల వాలియు సుగ్రీవుఁడు నను నిర్వురకొడుకులు గలరు. ౧౨,౧౩

నా తండ్రియగు వానరేశ్వరుఁడు వాలిపరాక్రమంబున లోకంబులం బ్రసిద్ధుఁడైయుండెను.

ఇక్ష్వాకువంశపు రాజులైన సమస్తభూమండలమునకును బ్రభుఁడును మహారథుఁడును శ్రీమంతుఁడును దశరథపుత్త్రుఁడునగు రాముఁడు తండ్రి యాజ్ఞను శిరసావహించి ధర్మమార్గంబు నవలంబించి తమ్ముఁడు లక్ష్మణుని భార్యను సీతను గూడి దండకారణ్యంబునకు వచ్చెను. ౧౪,౧౫

ఆరాముఁడు జనస్థానంబున నుండునపుడు అతనిభార్యను సీతను రావణుఁడు బలాత్కారంబున నపహరించెను. ౧౬

రావణుఁడు సీత నాకాశమార్గంబున నపహరించుకొనిపోవునపుడు రామునితండ్రికిస్నేహితుఁడగు గృధ్రరాజయినజటాయువుమాత్రము చూచెను. "రామునితండ్రికిస్నేహితుఁడు" అనుటవలన జటాయువు దశరథునకు స్నేహితుఁడయిన విధము అంగదుఁడు దనకుఁ దెలియదన్నట్లు సూచితమగుచున్నది.

రావణం విరథం కృత్వా స్థాపయిత్వా చ మైథిలీమ్,
పరిశ్రాన్తశ్చ వృద్ధశ్చ రావణేన హతో రణే. ౧౮

ఏవం గృధ్రో హతస్తేన రావణేన బలీయసా,
సంస్కృతశ్చాపి రామేణ గతశ్చ గతిముత్తమామ్. ౧౯
తతో మమ పితృవ్యేణ సుగ్రీవేణ మహాత్మనా,
చకార రాఘవస్సఖ్యం సోఽవధీత్పితరం మమ. ౨౦
మమ పిత్రా విరుద్ధో హి సుగ్రీవస్సచివైస్సహా,
నిహత్య వాలినం రామస్తతస్తమభిషేచయత్. ౨౧

స రాజ్యే స్థాపితస్తేన సుగ్రీవో వానరాధిపః,
రాజా వానరముఖ్యానాం యేన ప్రస్థాపితా వయమ్. ౨౨

ఏవం రామప్రయుక్తాస్తు మార్గమాణాస్తతస్తతః,
వైదేహీం నాధిగచ్ఛామో రాత్రౌ సూర్యప్రభా ఇవ. ౨౩
తే వయం దణ్డకారణ్యం విచిత్య సుసమాహితాః,
అజ్ఞానాత్తు ప్రవిష్టాస్స్మ ధర్మిణ్యా వివృతం బిలమ్. ౨౪

మయస్య మాయావిహితం తద్బిలం చ విచిన్వతామ్,
వ్యతీతస్తత్ర నో మాసో యో రాజ్ఞా సమయః కృతః. ౨౫

తే వయం కపిరాజస్య సర్వే వచనకారిణః,
కృతాం సంస్థా మతిక్రాన్తా భయాత్వాయ ముపాస్మహే. ౨౬

క్రుద్ధే తస్మింస్తు కాకుత్స్థే సుగ్రీవే చ సలక్ష్మణే,

జటాయుం వంత యుండ్ధంబున రావణుని విరథునిఁగావించి సీత నాపి యుంచి తుదకు అలసినవాఁడును వృద్ధుఁడును గావున రావణునిచేతం జచ్చెను. ౧౬

జటాయువు ఇవ్విధంబున బలవంతుఁడగు రావణునిచే హతుఁడయ్యెను. అంత రామునిచే సంస్కారమునొంది ఉత్తమమయినగతిం బొందెను. ౧౯

అంత రాముఁడు మహోత్సుఁడగు నాపినతండ్రి సుగ్రీవునితో సఖ్యంబు చేసి నాతండ్రి వాలిని వధించెను. ౨౦

సుగ్రీవుఁడు తనమంత్రులుం దానును నాతండ్రి వాలితో విరోధించి యుండెను గావున రాముఁడు వాలిని వధించిసుగ్రీవునకు వానరరాజ్యంబునఁ బట్టాభిషేకంబు గావించెను. ౨౧

ఆసుగ్రీవుఁడు రామునిచేవానరరాజ్యంబునఁ బట్టాభిషిక్తుఁడయి సమస్త వానరోత్తములకును రాజయియుండ్నాఁడు. అతనియాజ్ఞమీఁదనే మేము వచ్చినాము. ౨౨

మే మిట్లు రాముని నిమిత్తమయ్యే యయ్యోస్థలంబుల నెంత వెదకినను రాత్రియందు సూర్యకాంతి యగపడనట్లు సీతాదేవి యగపడనేలేదు. ౨౩

అట్లు మేము ఎంతసూత్ర మేమఱక దండకారణ్యం బంతయుం వెదకి తెలియకపోవుటవలన ధర్మచారిణియగు స్వయంప్రభయొక్క బుద్ధిబలంబను బిలమును ప్రవేశించినాము. ౨౪

మయుంనిచే మాయాబలనిర్మితంబగు నాబిలంబున మేము సీతను వెదకు చుండఁగా నచటనే మాకు వానరరాజు సుగ్రీవుఁడు నియమించిన యవధి యయినమాసము అతిక్రమించినది. ౨౫

మేమందఱము వానరరాజు సుగ్రీవునియాజ్ఞకు లోఁబడినవారము. అతఁడు విధించిన వ్యవస్థ నతిక్రమించినవార మగుటంజేసి యతనియొద్దకుఁ బోఁజాలక భయపడి ప్రాయోపవేశము నవలంబించితిమి. ౨౬

అట్టి మహావీరుఁడగు రాముఁడును లక్ష్మణుఁడును సుగ్రీవుఁడును మా

గతా నా మపి సర్వేషాం తత్ర నో నా స్తి జీవితమ్. ౨౭

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే సప్తపఞ్చాశస్సర్గః.

అష్టపఞ్చాశస్సర్గః

ఇత్యు క్తం్త కరుణం వాక్యం వానరై స్తై ర్హతజీవితైః,
సబాష్పో వానరా న్గృధ్రో ప్రత్యువాచ మహాస్వనః. ౧

యవీయా న్మమ స భ్రాతా జటాయు ర్నామ వానరాః,
య మాఖ్యాత హతం యుద్ధే రావణేన బలీయసా. ౨

వృద్ధభావా దపటు తా చ్ఛ్రవణ్యం స్తదపి మర్షయే,
నహి మే శక్తి ర స్తస్యద్య భ్రాతు ర్వైరవిమోక్షణే. ౩

పురా వృత్రవధే వృత్తే పరస్పరజయైషిణౌ.
ఆదిత్య ముపయాతౌ స్వో జ్వల న్తం రశ్మిమాలినమ్. ౪

ఆవృత్యాఽకాశమార్గే తు జవేన స్మగతౌ భృశమ్,
మధ్యం ప్రాప్తే దినకరే జటాయు రవసీదతి. ౫

త మహం భ్రాతరం దృష్ట్వా సూర్యరశ్మి భి ర్ధర్షితమ్,
పక్షాభ్యాం ఛాదయామాస స్నేహా త్వరమవిహ్వలః. ౬

నిగ్గపక్షః పతితో విన్ధ్యేఽహం వానరర్షభాః!,
అహ మస్మి న్వ్యస నా భ్రాతుః ప్రవృత్తిం నోపలక్షయే. ౭

విషయమయి కోపమువహించినపుడు మే మచటికిఁబోయినను ఒకరమైనను ఎంతమాత్రము బ్రతుకఁజాలము ! అని యంగదుఁడు సంపాతితోఁ జెప్పెను.

ఇది యేఁబదియేడవసర్గము.

ఏఁబదియెనిమిదవ సర్గము

అసంపాతి యట్లు వానరుల దుఃఖవచనంబు విని తానును దుఃఖితుఁడై కన్నీరు నించుచు మహోధ్వనితో నిట్లని చెప్పెను. ౧

వానరులారా! మీరలు యుద్ధమున బలవంతుఁడగు రావణునిచే హతుఁడయినట్లుగాఁ జెప్పిన జటాయువు నాతమ్ముఁడు. ౨

నాతమ్ముని రావణుఁడు వధించె నన్నసమాచారమును విన్నప్పటికిని నేను మునలివాఁడను బహుహీనుఁడ నగుటవలన సహించి యుండవలసియున్నది; రావణునివధించి నాతమ్ముని పగదీర్చుటకు నాకిప్పుడు శక్తిలేదే; ఏమి సేయుదును ?

మున్ను వృత్రాసురవధమయినప్పుడు మే మన్నదమ్ముల మిర్యారము ఒండొరుల వేగాతిశయముఁ బరీక్షింపఁగోరి సహస్రకిరణములచే జ్వలించు చున్న సూర్యునిసమీపంబునకుఁ బోతిమి. ౩

మేము మండలగతులం జరించుచు నాకాశమార్గంబులఁ జాలదూర మతిక్రమించిపోతిమి; అంత సూర్యుఁడు ఆకాశమధ్యగతుఁడగుటయు జటాయువు సూర్యునిచేఁడిమిని ఆయాసంబును సహింపఁజాలక విషశుఁడయ్యెను. ౪

అంత నాతమ్ముఁడు జటాయువు అట్లు సూర్యకిరణంబులచేఁ బీడితుఁడగుటయుఁ నే నదిచూచి భ్రాతృస్నేహంబునం బరవశుఁడనై నాఱెక్కలచే నతనికి సూర్యరశ్మి తగులకుండఁ గప్పితిని.

వానరోత్తములారా! నేను ఱెక్కలుకాలి యీవింధ్యపర్వతంబునం బడితిని; నే నిచటనే వాసమునేయుంచుంటినిగాని నాతమ్ముని సమాచారమే నాకుఁ దెలిసినదికాదు. అని సంపాతి వానరులతోఁ జెప్పెను. ౭

జటాయుష స్తేవ ముక్తో భ్రాత్రాసంపాతినా తదా,
యువరాజో మహాప్రాజ్ఞః ప్రత్యువా చాగ్రద స్తతః. ౬

జటాయుషో యది భ్రాతా శ్రుతం తే గదితం మయా,
ఆఖ్యాహి యది జానాసి నిలయం తస్య రక్షసః, ౮
అదీర్ఘదర్శినం తం వై రావణం రాక్షసాధిపమ్,
అన్తికే యది వా దూరే యది జానాసి శంస నః. ౧౦

తతోఽబ్రవీ న్మహాతేజా జ్యేష్ఠో భ్రాతా జటాయుషః,
ఆత్మానురూపం వచనం వానరాం త్సంప్రహర్షయన్. ౧౧
నిర్దగ్ధపక్షో గృధ్రోఽహం హీనవీర్యః ప్లవఙ్గమాః!,
వాక్ష్యాత్రేణ తు రామస్య కరిష్యే సాహ్య ముత్తమమ్. ౧౨

జానామి వారుణా న్లోకా న్విష్ణో స్త్రి విక్రమా నపి,
మహాసురవిమర్దాన్వా హ్యమృతస్య చ మన్థనమ్. ౧౩

రామస్య యదిదం కార్యం కర్తవ్యం ప్రథమం మయా,
జరయాచ హృతం తేజః ప్రాణాశ్చ శిథిలా మమ. ౧౪

తరుణీ రూపసంపన్నా సర్వాభరణభూషితా,
హ్రియమాణా మయా దృష్టా రావణేన దురాత్మనా. ౧౫
క్రోశన్తీ రామరామేతి లక్ష్మణేతిచ భామినీ,
భూషణా న్యపవిధ్యన్తీ గాత్రాణిచ విధూన్వతీ. ౧౬

మహోపండితుఁడగు యంవరాజయిన యంగదుఁడు జటాయంవుయొక్క అన్న సంపాతి చెప్పినమాటను విని అప్పు డతనిఁజూచి యిట్లని బదులు పలికెను. ర

నీవు చెప్పినదంతయుం నేనువింటిని; నీవు మాజటాయంవునకు అన్న వయితే నీకుఁ దెలిసినయెడ ఆ రావణుఁ డెచ్చట నుండువాఁడో చెప్పుము. ౯

తానుజేయుంకార్యముపలన రాఁబోవు ననర్థముఁదెలియని మూర్ఖుఁడు రాక్షసరా జారావణుఁడు నివసించుస్థలము సమీపమో దూరమో నీకుఁ దెలిసిన యెడ మాకుఁ జెప్పుము. అని యంగదుఁడు సంపాతితోఁ జెప్పెను. ౧౦

అంత మహాపరాక్రమశాలియగు జటాయంవుయొక్క అన్న సంపాతి వానరులు సంతోషంబు నొందునట్లు తన కనురూపంబుగా నిట్లని వచించెను.

వానరులారా! నేను గద్దను; అందును ఱెక్కలుగాలినవాఁడను; వీర్య హీనుఁడను; నేనేమి గావింపఁగలను? అయినను రామునకు మాటమాత్రమున నైనను సాధ్యమయినంతవఱకు సాహాయ్యము గావించెదను. ౧౨

నేను వరుణునివైన అతలాదిలోకములను త్రివిక్రమావతారమహుడు విష్ణువు అడుగులుంచిన యూర్ధ్వలోకంబులను దేవాసురయుంద్ధంబులను అమృత మథనంబును జూచియుంన్నాను. ౧౩

రాముని కార్యము ననఁగా నేను మీయందఱికన్న ముందు చేయ వలసినవాఁడను; అయితే ముసలివాఁడ నగుటంజేసి నాపరాక్రమంబు క్షీణించుటయకాక దేహసంధిబంధములును శిథిలములయినవి; కావున మాటచే మాత్రము సాహాయ్యము గావించెదను. ౧౪

రూపసంపన్నయుం సమస్తాభరణభూషితయంనగు నొకానొకయుంవతిని దురాత్ముఁడగు రావణుఁడు దీసికొని పోవుచుండఁగాఁజూచితిని. ౧౫

ఆస్త్రీ రామరామా యనియుం లక్ష్మణాయనియుం నార్తిరోశించుచు సాభర ణంబులందీసి పాఱవేయుంచు రావణుని చంకనుండి విడివడుటకై యవయవం బుల విదిర్చుచు నుండఁగంటిని. ౧౬

సూర్యప్రభేవ శైలాగ్రే తస్యాఃకాశేయ ముత్తమమ్,
అసితే రాక్షసే భాతి యథా వా తటి దమ్బుదే. ౧౬

తాం తు సీతా మహం మన్యే రామస్య పరికీర్తనాత్,
శ్రూయతాం మే కథయతో నిలయం తస్య రక్షసః. ౧౭
పుత్రో విశ్రవస స్సాక్షా ద్భరితా వైశ్రవణస్య చ,
అధ్యాస్తే సగరీం లఙ్కాం రావణో నామ రాక్షసః. ౧౮
ఇతో ద్వీప స్సముద్రస్య సంపూర్ణే శతయోజనే,
తస్మిన్ లఙ్కాపురీ రమ్యా నిర్మితా విశ్వకర్మణా. ౧౯

జామ్బూనదమయై ర్ద్వారై శ్చిత్తై ఃకాఞ్చనవేదికైఃి,
ప్రాకారే ణార్కవర్ణేన మహతా సుసమావృతా. ౨౦

తస్యాం వసతి వై దేహీ దీనా కాశేయవాసినీ,
రావణా న్తఃపురే రుద్ధా రాక్షసీభి స్సురక్షితా. ౨౧

జనకస్యాత్మజాం రాజ్ఞ స్తత్ర ద్రక్ష్యథ మైథిలీమ్,

లఙ్కాయా మథ గుప్తాయాం సాగరేణ సమన్తతః. ౨౩

సంప్రాప్య సాగర స్యాన్తం సంపూర్ణం శతయోజనమ్,
ఆసాద్య దక్షిణం తీరం తతో ద్రక్ష్యథ రావణమ్. ౨౪
త త్రైవ త్వరితాః క్షిప్రం విక్రమధ్వం ప్లవఙ్గమాఃి!,
జ్ఞానేన ఖలు పశ్యామి దృష్ట్వా ప్రత్యాగమిష్యథ. ౨౫

ఆద్యఃి పన్థాఃి కులిఙ్గానాం యే చాన్యే థాన్యజీవినఃి,

పర్వతశిఖరంబుపై సూర్యకాంతి ప్రసరించినట్లును మేఘమునందు మెఱుపు వెలుఁగునట్లును నల్లనిరాక్షసునందు ఆబిడయొక్క యుత్తమమయిన పట్టువస్త్రము ప్రకాశించెను. ౧౬

రామునిపేరు గీర్తించుటవలన ఆస్త్రీయే సీతయని తలంచెదను. ఇఁక నా రావణుఁ డుండుస్థలమును జెప్పెద వినుఁడు. ౧౭

ఆ రావణుఁడను రాక్షసుఁడు సాక్షాత్ విశ్రవసునికొడుకు. కుబేరుని తమ్ముఁడు. అతఁడు లంకయను నగరియందు నివసించియుండును. ౧౮

లంకాపురి ఇచటనుండి నూఱుయోజనంబులదూరంబున సముద్రంబున నొకానొకద్వీపంబునం దున్నది సుందరమయిన ఆలంకాపట్టణమును రమణీయముగా విశ్వకర్మ నిర్మించెను. ౧౯

ఆ లంకాపురి బంగారుతిన్నెలుగలిగి సుందరములయిన బంగారుద్వారంబులతోను సూర్యప్రకాశంబగు గొప్పప్రాకారముతోను ఎంతయు నొప్పి చుండును. ౨౦

ఆ లంకాపురంబున రావణునియంతఃపురంబున సీతాదేవి మున్నగట్టిన పట్టుపుట్టంబుతోఁ గావలియున్న రాక్షస్త్రీలచే రక్షితయయి పరమదుఃఖిత యయి యున్నది. ౨౧

జనకమహారాజు కూఁతురయిన యాసీతాదేవిని మీర లాలంకాపురంబున జూడఁగలరు. ౨౨

మీరలు ఇఁక సరిగా నూఱుయోజనంబులదూరముగల యాసముద్రంబు దాఁటి దక్షిణతీరంబుఁజేరి యంత జుట్టును సముద్రముచే సురక్షితమయిన యాలంకాపురంబుఁ బ్రవేశింతురేని యచట రావణునిఁ జూడఁగలరు. ౨౩

వానరులారా! మీరలు శీఘ్రముగా నాలంకాపురమునకే పొండుఁ; మీరలు లంకాపురంజేరి సుఖముగా సీతం జూచి మరలి రాఁగలరని నేను దివ్యజ్ఞానంబునం గంటిని. ౨౪

పిచ్చుకలును మఱియుం ధాన్యములచే జీవించునట్టి యితరపక్షులును

ద్వితీయో బలిభోజానాం యే చ వృక్షఫలాశినః. 28

భాసా స్తృతీయం గచ్ఛన్తి క్రౌఞ్చాశ్చ కురరై స్సహ,
శ్యేనా శ్చతుర్థం గచ్ఛన్తి గృధ్రా గచ్ఛన్తి పఞ్చమమ్. 29

బలవీర్యోపపన్నానాం రూపయౌవనశాలినామ్,
షష్ఠస్తు పన్థా హంసానాం వైనతేయగతిః పరా. 30

వైనతేయాచ్చ నో జన్మసర్వేషాం వానరర్షభాః!,

ఇహస్థోఽహం ప్రపశ్యామి రావణం జానకీం తథా. 31
అస్మాక మపి సౌవర్ణం దివ్యం చక్షు ర్బలం తథా,
తస్మా దాహారవీర్యేణ నిసర్గేణ చ వానరాః. 32
ఆయోజనశతా త్సాగ్రా ద్వ్యయం పశ్యామ నిత్యశః,

అస్మాకం విహితా వృత్తి ర్నిసర్గేణ చ దూరతః. 33
విహితా పాదమూలేతు వృత్తి శ్చరణయోధినామ్,

గర్హితంతు కృతం కర్మ యేన స్మ పిశితాశినా. 34
ప్రతికార్యం చ మే తస్య వైరం భ్రాతుః కృతం భవేత్,

ఉపాయో దృశ్యతాం కశ్చి ల్లఘు నే లవణామ్భసః. 35
అభిగమ్య తు వైదేహీం సమృద్ధార్థా గమిష్యథ,

భూమికిసమీపంబుగా ఆకాశంబున మొదటిమార్గంబున సంచరించును; కాకులును ఫలములందిని జీవించునవియం ఆపైదైన రెండవమార్గంబునం జరించును.

నీరుకాకులను గ్రొంచంబులును లకుముకులును (గోరువంకలును) అంతకుఁబయిగా మూఁడవమార్గమునసంచరించును; డేగలు దానికిఁబై నాలుగవ మార్గంబునం దిరుగును; గద్దలు అయిదవమార్గంబునం జరించును. 29

బలపరాక్రమంబులతోఁ గూడినవియు రూపయౌవనసంపన్నంబులునగు హంసలు అంతకుఁబైగా నాఱవమార్గంబునం దిరుగును; వినతాపుత్త్రులకు అరుణగరుడులవంశమున బుట్టినవి అంతకన్నను ఊర్ధ్వమైన సప్తమమార్గంబునం జరించును. 30

వానరోత్తములారా! నేనును సాకులంబునం బుట్టినవారును వినతాపుత్త్రుఁడగు నరుణునివలనం బుట్టినవారము; కావున మాకందఱికిను సప్తమమార్గము.

నే నిచటనుండియే రావణుని సీతనుఁ జక్కఁగాఁ జూచుచున్నాను. ఎట్లనఁగా మాకు గరుడునకుంబోలె దివ్యదృష్టియం మహాబలంబును గలవు. 31

వానరులారా! అట్లగటంజేసి ఆహారబలంబునను స్వభావ నిబంధనమయిన శక్తివిశేషమువలనను మాకు ఎప్పుడును సమగ్రముగా నూఱుయోజనముల దూరమువఱికు దృష్టిగలదు. 32

దైవముచే కోళ్లకు పాదమూలమునందే భక్ష్యగ్రహణము విహితమయినట్లు మాకు బహుదూరప్రదేశమునందు ఆహారము గ్రహించునట్లు విహితమయినది. 33

సీత నపహరించి నిందితకర్మముగావించిన దురాత్ముఁడగు రావణుని మీరు గనుంగొని యతని రాముచే వధింపించుటవలన నేను సాతమ్మునినిమిత్తమయి యారావణునకుఁ జేయవలసిన ప్రతిక్రియయంఁ జేసినట్లగును. 34

సముద్రముదాఁటుటకు ఉపాయ మేమైనను జూడుఁడు; మీరు సీతం జూచి యిష్టార్థసిద్ధి నొందినవారలై సుఖముగాఁ గిష్కింధఁ జేరఁగలరు. 35

సముద్రం నేతు మిచ్ఛామి భవద్భి ర్వరుణాలయమ్. 3౮
ప్రదాస్యామ్యుదకం భ్రాతు స్సుగ్రీవస్య మహాత్మనః,

తతో సీత్వా తు తం దేశం తీరం నదనదీపతేః. 3౯
నిర్దగపటుం సంపాతిం వానరా స్సుమహౌజసః,
పునర్ది ప్రత్యానయిత్వా చ తం దేశం పతగేశ్వరమ్. 3౬
బభూవు ర్వానరా హృష్టాగ ప్రవృత్తి ముపలభ్యతే.

ఇతి శ్రీమత్కిష్కింధాకాండేఽష్టపఞ్చాశస్సర్గః.

ఏకోనషష్టితమస్సర్గః

తత స్తే దమృతాస్వాదం గృధ్రరాజేన భాషితమ్,
నిశమ్య ముదితా హృష్టా స్తే పచః ప్లవగర్షభాః!. ౧
జామ్బవా న్వానరశ్రేష్ఠ స్సహ సర్వై ర్వగప్లవఙ్గమైః,
భూతలా త్సహ సోత్థాయ గృధ్రరాజ మథాబ్రవీత్ . ౨
క్వ సీతాకేన వా దృష్టా కో వా హరతి మైథిలీమ్,
త దాఖ్యాతు భవాం స్సర్వం గతి ర్భవ వనౌకసామ్. ౩

కో దాశరథిబాణానాం వజ్ర వేగనిపాతినామ్,
స్వయం లక్ష్మణముక్తానాం నచి స్థయతి విక్రమమ్. ౪

స హరి స్నేహసంయుక్తాం స్నేహా శ్రుతిసమాహితాన్,
పున రాశ్వాసయ స్నేహ ఇదం వచన మబ్రవీత్ . ౫

శ్రూయతా మిహ వై దేహ్యా యథా మే హరణం శ్రుతమ్,

స్వర్గమందేరిన మహాత్ముఁడగు తమ్ముఁడు జటాయువునకు జలతర్పణము గావించెదను. అందుకు మీరు నన్ను సముద్రము నొద్దకుఁ దీసికొని పోఁగోరెదను. అని సంపాతి వానరులతోఁ బలికెను. 34

అంత మహాపరాక్రమశాలులగు నవ్వానరులు తొక్కలు కాలినవగుట వలన నశక్తుఁడగు పక్షిరాజును సంపాతిని సముద్రతీరంబుఁజేర్చి యచట నతఁడు తమ్మున కుదకదానంబు గావించినపిదప మరల నెప్పటిస్థలంబునకుఁ దీసికొనిపోయి సీతయొక్కయుం రావణునియొక్కయు సమాచారమును విన్న వారలగుటంజేసి సంతోషంబునం బొందలిరి. 35,36

ఇది యేఁబదియెనిమిదవసర్గము.

ఏఁబదితొమ్మిదవ సర్గము

అంత నవ్వానరులు ఆసంపాతిచెప్పిన యమృతంబువంటిమాటనువిని మేనం బులకలఁ దొడమఁ బరమసంతుష్టులయిరి. 1

అంత వానరోత్తముఁడగు జాంబవంతుఁడు సమస్తవానరులతోఁగూడ భూమిపయినుండిలేచి సంపాతింజూచి యిట్లని యడిగెను. 2

సీత యెక్కడ నున్నది? సీత నెవ్వఁ డపహరించుకొనిపోఁగా నెవ్వఁడు జూచెను? నీవు ఈవివరమంతయుఁ దెలియఁజెప్పుము. వానరులకు నీవె గతివి. 3

వజ్రసమానంబులగు రాముని బాణముల వాడిమిని సౌష్ఠవ్యలక్ష్మణుఁడు ప్రయోగించుబాణంబుల తీక్ష్ణతయుం నెవ్వఁడు మనంబునం దలఁపకున్నాఁడు? అని జాంబవంతుఁడు సంపాతి నడిగెను. 4

వానరులు సీతావృత్తాంతము వినుటయందు ఏకాగ్రులై సంతుష్టులై యడుగుటనుజూచి సంపాతి సంతుష్టుఁడై మరల వారల నాశ్వాసించుటకై యిట్లని పలికెను. 5

సీతను రావణుఁడు హరించుటను నేను విన్నవిధంబును ఎవ్వఁడు

యేన చాపి మమాఽఖ్యాతం యత్ర వాఽఽయతలోచనా. ౬

అహ మస్మి న్గిరౌ దుర్గే బహుయోజన మాయతే,
చిరా న్నిపతితో వృద్ధః క్షీణప్రాణపరాక్రమః. ౭

తం మా మేవంగతం పుత్ర స్సుపార్శ్వో నామ నామతః,
ఆహారేణ యథాకాలం బిభర్తి పతతాం వరః. ౮

తీక్ష్ణకామాస్తు గన్ధర్వా స్తీక్ష్ణకోపా భుజఙ్గమాః,
మృగాణాం తు భయం తీక్ష్ణం తత స్తీక్ష్ణక్షుధా వయమ్. ౯
స కదాచి త్క్షుధార్తస్య మ మాహారాభికాఙ్క్షిణః,
గతసూర్యేఽహని ప్రాప్తో మమ పుత్రో హ్యనామిషః. ౧౦

స మయా వృద్ధభావాచ్చ కోపాచ్చ పరిభర్త్సితః,
క్షుత్పిపాసాపరీతేన కుమారగి పతతాం వరః. ౧౧
స మా మాహారసంరోధా త్పీడితం ప్రీతివర్ధనః,
అనుమాన్య యథాతత్త్వ మిదం వచన మబ్రవీత్. ౧౨

అహం తాత! యథా కాల మామిషార్థీ ఖ మాప్లుతః,
మహేన్ద్రస్య గిరే ర్ద్వార మావృత్య చ సమాస్థితః. ౧౩

తత స్సత్త్వసహస్రాణాం సాగరా న్తరచారిణామ్,
పన్థాన మేకోఽధ్యవసం సన్నిరోద్ధు మవాఙ్ముఖః ౧౪
తత్ర కశ్చిన్మయా దృష్ట స్సూర్యోదయసమప్రభామ్,
స్త్రియ మాదాయ గచ్ఛ న్వై భిన్నాఞ్జనచయప్రభః. ౧౫

నాకుఁ జిప్పినదియం సీతాదేవి యిపు డెచటనున్నదియం అంతయం నిపుడు చెప్పెద వినుండు. ౬

నేను బహుయోజనములవై శాల్యముగల దుర్గమంబగు నీపర్వతంబునం బడి యిచటనే బహుకాలముగా బలపరాక్రమహీనుఁడనైయుండి వృద్ధుండ నైతిని. ౭

నే నిట్టియవస్థనొందుటవలన పక్షిశ్రేష్ఠుఁడగు నాకొడుకు సుపార్శ్వుఁ డనువాఁడు నాకుఁ గాలంబుదప్పక ఆహారంబుఁ దెచ్చియిచ్చి పోషణము సేయంచుండును. ౮

గంధర్వులకుఁ గామ మధికము. సర్పములకుఁ గోప మధికము. మృగ ములకు భయ మధికము. మాకో ఆఁకలి యధికము. ౯

నాకొడుకు సుపార్శ్వుఁడు ఒకప్పుడు నేను మిక్కిలి యాఁకలిచేఁ బరితపించుచు నాహారమునకై కాచియుండఁగా సూర్యుఁడస్తమించినవెనుక మాంసముదేకయె పట్టిచేతులతో నాయొద్దకువచ్చెను. ౧౦

నేను ఆఁకలిచేతను దప్పిచేతను బీడితుఁడను ముసలివాఁడ నగుటవలనఁ గుపితుఁడనై పక్షిశ్రేష్ఠుఁడునగు నాకుమారునిఁ గసరితిని. ౧౧

నాకు ఎప్పుడును సంతోషము గలిగించునట్టి యా సుపార్శ్వుఁడును ఆహారంబులేమిచేఁ గుపితుఁడనగు నన్ను ఆశ్వాసించి యథార్థముగా జరిగిన సంగతిం జెప్పెను. ౧౨

నాయనా! నేను ఎప్పుడును బోవునట్లు యుక్తకాలంబున మాంసము నకై యాకాశంబున నెగసిపోయి మహేంద్రపర్వతద్వారము నాక్రమించి యుంటిని. ౧౩

అచట సముద్రంబుననుండు జంతుసహస్రంబులం బట్టుటకై నేనుదల వంచి వానిమార్గమున కడ్డముగా నిలిచితిని. ౧౪

అచట కాటుకరాశివలె నల్లనిమేనుగల యొకానొకఁడు సూర్యోదయ మువలె భాసమానయగు నొకానొకవనితం దీసికొనిపోవుటను జూచినాను.

సోఽహ మభ్యవహారార్థి తా దృష్ట్వా కృతనిశ్చయః,
తేన సామ్నా వినీతేన పన్థాన మభియాచితః. ౧౬

నహి సామోపపన్నానాం ప్రహర్తా విద్యతే క్వచిత్,
నీచే ష్వపి జనగ కశ్చి త్కి మఙ్గ! బత మద్విధః. ౧౭
స యాత స్తేజసా వ్యోమ సంక్షిప న్నివ వేగతః,
అథాహం ఖేచరైర్భీతై రభిగమ్య సభాజితః. ౧౮

దిష్ట్యా జీవసి తా తేతి హ్యబ్రువ న్మాం మహర్షయః,
కథంచి త్సకళత్రోఽసౌ గత స్తే స్వ స్త్యసంశయమ్. ౧౯

ఏవముక్త స్తతోఽహం తై స్సిద్ధైర్గి పరమశోభనైః,
సచ మే రావణో రాజా రక్షసాం ప్రతివేదితః. ౨౦
హర న్దాశరథే ర్భార్యాం రామస్య జనకాత్మజామ్,
భ్రష్టాభరణకౌశేయాం శోకవేగపరాజితామ్. ౨౧
రామలక్ష్మణయో ర్నామ గ్రోశ న్తీం ముక్తమూర్ధజామ్,

ఏష కాలాత్యయ స్తావ దితి కాలవిదాం వరః. ౨౨
ఏత మర్థం సమగ్రం మే సుపార్శ్వగ ప్రత్యవేదయత్,
తచ్ఛ్రుత్వాఽపి హి మే బుద్ధి ర్నాసీత్కా చి త్ప్రరాక్రమే. ౨౩
అపక్షో హి కథం పక్షీ కర్మ కించి దుపక్రమే,

యత్తు శక్యం మయా కర్తుం వాగ్బుద్ధిగుణవర్తినా. ౨౪
శ్రూయతాం త త్ప్రవక్ష్యామి భవతాం పౌరుషాశ్రయమ్,

నేను మాటచేతను బుద్ధిచేతను మీకందఱికు సాహాయ్యము గావించెదను. రామునికార్యము నాకార్యమేగాని వేఱుగాదు. ఇందు సంశయము లేదు. ౫౫

వానరరాజు సుగ్రీవుఁడు బుద్ధిమంతులరు బలవంతులరు గొప్పమనస్సు గలవారలగు మిమ్ముఁ బంపినాఁడే వ్యర్థులఁ బంపినవాఁడుకాఁడు. ౫౬

తీక్ష్ణంబులును గంకపక్షంబులు గట్టినవియునగు రామలక్ష్మణుల బాణంబులే మిల్లోకంబుల రక్షింపను శిక్షింపను జాలియున్నవి. ౫౭

రావణుఁ డే మోబలపరాక్రమముల నధికుఁడనుటవాస్తవమే; అయినను మీరు సమర్థులరు గావున మీ కసాధ్యము కొంచెమయిననులేదు. ౫౮

అందువలన ఆలస్యము సేయవలదు; బుద్ధిమంతులరగు మీయట్టివారలు కార్యములువచ్చినపుడు ఎంతమాత్రము జాగుసేయుదురా? అని సంపాతి వానరులతోఁ జెప్పెను. ౫౯

ఇది యేఁబదితొమ్మిదవసర్గము.

అఱువదియవసర్గము

అంత సంపాతి తమ్మునకు జటాయువునకు నుదకదానంబుగావించి స్నానంబుచేసిన పిమ్మట వానరవీరులు అప్పర్వతంబునందు అతనిం బరివేష్టించి కూర్చుండిరి. ౧

సమస్తవానరులును బరివేష్టింపఁ దనసమీపంబునఁ గూర్చుండిన యంగదుంజూచి సంపాతి వానరులు మఱిమఱి తనమాటను శ్రద్ధతో వినుటకు సంతుష్టుఁడై మరల నిట్లని పలికెను. ౨

వానరులందఱు సద్దుసేయక విందురుగాక; నాకు సీతాదేవి వృత్తాంతమును దెలిసికొన్నవిధమును యథార్థముగాఁ జెప్పెదను. ౩

నేను మున్ను సూర్యునియెండచేఁ బరితప్తుఁడనై సూర్యకిరణంబుల దహింపఁబడినవాఁడనై ఈ వింధ్యశిఖరంబున నరణ్యమునఁ బడితిని. ౪

లబ్ధసంజ్ఞస్తు షడ్రాత్రా ద్వివశో విహ్వాల న్నివ,
వీక్షమాణో దిశ స్సర్వా నాభిజానామి కించన. ౫

తత స్తు సాగరాఽ శైలా న్నదీ స్సర్వా స్సధాంసిచ,
వనా న్యుదధివేలాంచ సమీక్ష్య మతి రాగమత్ ౬
హృష్టపక్షిగణాకీర్ణః కన్దరా న్తరకూటవాఽ,
దక్షిణ స్యోదధే స్తీరే విన్ధ్యోఽయ మితి నిశ్చితః. ౭

ఆసీ చ్చాత్రాఽశ్రమం పుణ్యం సురైరపి సుపూజితమ్,
ఋషి ర్నిశాకరో నామ యస్మి న్నుగ్రతపా భవత్ . ౮

అష్టా వబ్ద సహస్రాణి తే నాస్మి న్నృషిణా వినా,
వసతో మమ ధర్మజ్ఞ! స్స్వర్గతే తు నిశాకరే. ౯

అవతీర్య తు విన్ధ్యాగ్రా త్కృచ్ఛ్రేణ విషమా చ్ఛనైః,
తీక్ష్ణదర్భం వసుమతీం దుఃఖేన పున రాగతః. ౧౦

త మృషిం ద్రష్టుకామోఽస్మి దుఃఖే నాభ్యాగతో భృశమ్,
జటాయుషా మయా చైవ బహుశోఽభిగతో హి సః. ౧౧

తస్యాఽశ్రమపదాభ్యాశే వవు ర్వ్యాతా స్సుగన్ధినః,
వృక్షో నాపుష్పితః కశ్చి దఫలో వా న విద్యతే. ౧౨

ఉపేత్య చాశ్రమం పుణ్యం వృక్షమూల ముపాశ్రితః,
ద్రష్టుకామః ప్రతీక్షేఽహం భగవన్తం నిశాకరమ్. ౧౩

నే నాహారముఁ గోరినవాఁడను గావున నాస్త్రీపురుషులంజూచి వారినే యాహారముఁగా గ్రహింప నిశ్చయించితిని. ఇంతలో నాపురుషుఁడు వినయంబున సామవచనంబులతో నన్ను "మార్గంబువిడువు" మని యాచించెను వినయసంపన్నులను ఎవ్వరుప్రహరింతురు? నీచులుగూడఁ బ్రహరింపరే; ఇఁక నాయట్టివాఁడు ప్రహరింపఁడని చెప్పనేల? ౧౬

అమ్మహాపురుషుఁడు తేజోవిశేషంబున నాకాశంబు భేదించువాఁడువలె వేగంబునంబోయెను. అంత నాకాశచరంబులగు భూతంబులు నాయొద్దకు వచ్చి నన్ను గౌరవించినవి. ౧౭

నాయనా! నీవు ప్రైవచకంబునఁ దప్పించుకొని బ్రతికితివి. ఎట్లో యాతఁడు స్త్రీసహితుఁడై నిన్ను వదలిపోయినాఁడు. నీకు మంచిగలిగినది. సందేహములేదు. అని మహర్షులు నాతోఁ బల్కిరి. ౧౮

అంత మహానుభావులగు సాసిద్ధులు నాతో నివ్విధంబునం బలికిరి.

ఆపురుషుఁడు రాక్షసరాజైన రావణుఁడనియం నేలంబడుచున్న యాభరణంబులతోను జాఱినపట్టుపుట్టంబుతోను విరిసినవెండ్రుకలతోను బరమదుఃఖితురాలయి రామలక్ష్మణులం బేరొక్కనుచున్నయాస్త్రీ రామభార్యయగు సీతాదేవియనియం నతఁ డాబిడను హరించుకొనిపోవుచున్నాఁడనియం నాకుఁ బిమ్మటఁ దెలిసినది. ౯౦,౯౧

రావణునివలన నింతప్రొద్దయినది. అని యీసమాచారమంతయుం కాలముఁ దెలిసినవారిలో నుత్తముఁడగు సుపార్శ్వుఁడు నాకుఁ జెప్పెను. ౯౨

ఆసమాచారము విన్నప్పటికిని నేను గొంచెమైనను రామునినిమిత్తమయి పరాక్రమునేయఁగంటకు లేకపోయెను; నేను పొక్కలుపోయినపక్షినే; ఏకార్యమునేని నేనెట్లు సేయఁగలను? ౯౩

నాకు వాక్కును బుద్ధియుఁ జక్కగా నున్నవి కావున నేను వానిచే నెంతమాత్రము సాహాయ్యముచేయఁగలనో అదిచెప్పెద. విని మీపరాక్రమబలంబున సాధింపుఁడు. ౯౪

వాజ్ఞాతిభ్యాం తు సర్వేషాం కరిష్యామి ప్రియంహి వః. ౩౫
యద్ధి దాశరథేర్గ కార్యం మమ తన్నాత్ర సంశయః,

తే భవన్తో మతిశ్రేష్ఠా బలవన్తో మనస్వినః. ౩౬
ప్రేషితాః కపిరాజేన దేవై రపి దురాసదాః,
రామలక్ష్మణబాణాశ్చ నిశితాః కఙ్కపత్త్రిణః. ౩౭
త్రయాణా మపి లోకానాం పర్యాప్తా స్త్రాణనిగ్రహే,
కామం ఖలు దశగ్రీవ స్తేజోబలసమన్వితః. ౩౮
భవతాం తు సమర్థానాం న కించి దపి దుష్కరమ్,
తదలం కాలసఙ్గేన క్రియతాం బుద్ధినిశ్చయః. ౩౯
న హి కర్మసు సజ్జన్తే బుద్ధిమన్తో భవద్విధాః.

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఏకోనషష్టితమస్సర్గః.

షష్టితమస్సర్గః

తతః కృతోదకం స్నాతం తం గృధ్రం హరియూథపాః,
ఉపవిష్టా గిరౌ దుర్గే పరివార్య సమన్తతః. ౧

తమభిద్రవ ముపాసీనం తై స్సహైవర్ష్భరిభి ర్వృతమ్,
జనితప్రత్యయో హర్షాత్సంపాతిః పున రబ్రవీత్. ౨

కృత్వా నిశ్శబ్ద మేకాగ్రాశ్శృణ్వన్తు హరయో! మమ,
తత్త్వం సంకీర్తయిష్యామి యథా జానామి మైథిలీమ్. ౩
అస్య వింధ్యస్య శిఖరే పతితోఽస్మి పురా వనే,
సూర్యాతపపరీతాఙ్గో నిర్దగ్ధ స్సూర్యరశ్మిభిః. ౪

అంత నేను ఆఱుదినములకుఁ గొంతదెలివొంది యప్పుడును దప్పినట్ట మూర్ఛనొందునట్లు పరవశుఁడనై సమస్తదిశలం గలయఁ జూచినానుగాని యిది యే ప్రదేశమో కొంచెమయినను గుర్తుతెలియలేదు. ౫

అంత సముద్రతీరంబునందలి పర్వతంబులను సమస్తనదులను సరస్సులను వనంబులను సముద్రతీరంబునుం జూచి యిది యాప్రదేశమని తెలిసికొంటిని. ౬

ఇది దక్షిణసముద్రతీరంబున నున్నదియం సంతుష్టంబులగు పక్షులతో నొప్పుచున్నదియం గుహాలతోను శిఖరంబులతోనుఁ గూడినదియంనగు వింధ్య పర్వతభాగమని నిశ్చయముగాఁ దెలిసికొంటిని. ౭

ఈప్రదేశమునందు దేవతలచేతనుఁ బూజితంబగు పవిత్రమయిన యొక ఆశ్రమం బుండెను; అందు భయంకరంబగు తపస్సుగల నిశాకరుఁడను మహర్షి నివసింపుచుండెను. ౮

ధర్మముదెలిసినట్టివానరులారా! ఆ నిశాకరమహర్షి మరణమునొందిన పిమ్మట నే నమ్మహర్షి నివిడిచి నేనుమాత్రమే యాప్రదేశమున వాసముసేయ నారంభించి యిప్పటికి ఎనిమిదివేలసంవత్సరము లయినవి. ౯

అంత నేను బహుకష్టముతో మిట్టపల్లమయిన వింధ్యశిఖరమునుండి మెల్లగా డిగ్గి బుషులుకోయంటచే మొక్కలవుటంజేసి కఱుకులయిన దర్భల తోఁగూడిన ఆశ్రమభూమికిఁ బరమదుఃఖితుఁడనై వచ్చితిని. ౧౦

నేను అట్లు పరమదుఃఖితుఁడనై అట్టికాలమునందు ఆ నిశాకరమహర్షిని సందర్శింపఁగోరితిని. ఎందుకనఁగా మున్ను నేనును జటాలయంవును అధికముగా నతని దర్శనముచేసి సేవించుచుండు వారము. ౧౧

ఆ నిశాకరమహర్షి యాశ్రమంబునఁ బుష్పంబులుగాని ఫలములుగాని లేనివృక్షమే లేదుకావున నతనియాశ్రమంబు సమీపించినంతనే మంచివాసన గల గాడ్పులు వీచినవి. ౧౨

అట్లు పవిత్రంబగు నయ్యాశ్రమంబుఁ జేరి యొక్కచెట్టుక్రింద భగవంతుఁడగు నిశాకరుఁ జూడఁగోరి కాచియుంటిని. ౧౩

అథాపశ్య మదూరస్థ మృషిం జ్వలిత తేజసమ్,
కృతాభిషేకం దుర్ధర్ష ముపావృత్త ముదఙ్ముఖమ్. ౧౪

త మృష్యా స్సృమరా వ్యాఘ్రా స్సింహా నాగా స్సరీసృపాః,
పరివారోప్యగచ్ఛన్తి థాతారం ప్రాణినో యథా. ౧౫

తతః ప్రాప్త మృషిం జ్ఞాత్వా తాని సత్త్వాని వై యయుః,
ప్రవిష్టే రాజని యథా సర్వం సామాత్యకం బలమ్. ౧౬

ఋషి స్తు దృష్ట్వా మాం ప్రీతః ప్రవిష్ట శ్చాశ్రమం పునః,
ముహూర్తమాత్రా న్నిష్క్రమ్య తతః కార్య మపృచ్ఛత.౧౭
సౌమ్య! వైకల్యతాం దృష్ట్వా రోష్ణాం తే నావగమ్యతే,
అగ్నిదగ్ధా విమా పక్షౌ త్వాకై్చవ వ్రణితా తవ. ౧౮

గృధ్రా వ్వా దృష్టపూర్వా మే మాతరిశ్వసమా జవే,
గృధ్రాణాం చైవ రాజానౌ భ్రాతరా కామరూపిణౌ. ౧౯

జ్యేష్ఠో హి త్వం తుసంపాతే! జటాయు రనుజ స్తవ,
మానుషం రూప మాస్థాయ గృహ్ణీతాం చరణౌ మమ. ౨౦

కిం తే వ్యాధిసముత్థానం పక్షయోః పతనం కథమ్,
దణ్డో వాయం కృతః కేన సర్వ మాఖ్యాహి పృచ్ఛతః. ౨౧

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే షష్టితమస్సర్గః.

అంత స్నానముగావించి నిజతేజస్సుచే వెలుఁగుచు ఉత్తరదిశ కభి ముఖుఁడై వచ్చుచున్నవాని దుర్ధర్షుఁడగు నమ్మహర్షి నిశాకరుని సమీపంబునం జూచినాను. ౧౪

అంత సమస్తభూతంబులును బ్రహ్మదేవునిఁ బరివేష్టించి కొలుచునట్లు ఆనిశాకరమహర్షిని భల్లూకంబులును జమరంబులును బులులును సింహంబు లును ఏనుఁగులును సర్పంబులును బరివేష్టించి కొలచియుండినవి. ౧౫

అంత నమ్మహర్షి యాశ్రమంబులోనికిఁ బోవుట నెఱిఁగి రాజు అంతఃపురంబుఁ బ్రవేశించినవెనుక మాత్రులు మొదలగు బలఁగము పోవునట్లు ఆ జంతువులన్నియుఁ దమతమనెలవులకుం బోయినవి. ౧౬

ఆ నిశాకరమహర్షియు సుప్రీతుఁడై నన్నుఁజూచి యాశ్రమంబులో నికిఁ బోయి మరలఁ గొంతసేపులో వెలువడి నేను వచ్చినకార్యము నడిగెను.

సౌమ్యుఁడా! నీదేహమందలి వెండ్రుకలు వికలము లగుటవలన నీ రూపమే తెలియకున్నది. మఱియు నీజెక్కలు అగ్నిదగ్ధములుగాను నీచర్మ మంతయుం బ్రణము గలదిగాను గానఁబడుచున్నవి. ౧౭

నేను మున్ను వేగంబున వాయుసమానంబులును సమస్తగృధ్రంబుల కును రాజులును గామరూపంబులును సహోదరంబులునగు రెండుగృధ్రంబులం జూచియుంన్నాను. ౧౮

సంపాతీ! నీవందు జ్యేష్ఠుఁడవుగావా? నీతమ్ముఁడు జటాయువు; మీరిద్దఱును మనుష్యరూపముఁధరించినవారలయి నాపాదంబులకు నమస్కరించు చుందురు. ౧౯

నీకు వ్యాధియేమైన వచ్చినదాయేమి? ఆట్లయిన నీజెక్కలు ఎట్లుపడి పోయినవి? లేక ఎవరైనను ఇట్లు శిక్షించిరా? ఎవ్వరు? అడిగెదను; నాకు యథార్థముఁ జెప్పుము. అని నిశాకరమహర్షి నన్నడిగెను. ౨౦

ఇది యఱువదియవసర్గము.

ఏ క ష ష్టి త మ స్స ర్గ ః

తత స్తద్దారుణం కర్మ దుష్కరం సాహసా త్కృతమ్,
ఆచచక్షే మునే స్సర్వం సూర్యానుగమనం తదా. ౧

భగవ! న్వ్రణయ క్తా ల్లజ్జయా వ్యాకులేన్ద్రియః,
పరిశ్రాన్తో నశక్నోమి వచనం ప్రతిభాషితుమ్. ౨

అహం చైవ జటాయుశ్చ సంఘుష్టా ద్దర్పమోహితౌ,
ఆకాశం పతితౌ వీరౌ జిజ్ఞాసన్తౌ పరాక్రమమ్. 3

కైలాసశిఖరే బద్ధ్వా మునీనా మగ్రతః పణమ్,
రవి స్సాక్ష్య దనుయాతవ్యో యావ దస్తం మహాగిరిమ్. ౪

అథాఽవాం యుగప త్పాప్తౌ వపశ్యావ మహీతలే,
రథచక్రప్రమాణాని నగరాణి పృథక్పృథక్. ౫

క్వచి ద్వాదిత్రఘోషాంశ్చ బ్రహ్మఘోషాంశ్చ శుశ్రువుః,
గాయన్తీ శ్చాజ్ఞనా బహ్వీ్యః పశ్యావో రక్తవాససః. ౬

తూర్ణ ముత్పత్య చాకాశ మాదిత్యపథ మాశ్రితౌ,
ఆవా మాలోకయావ స్తు వనం శాద్వలసన్నిభమ్. ౭

ఉపలై రివ సంఛన్నా దృశ్యతే భూ శ్శిలోచ్చయైుః,
ఆపగాభిశ్చ సంపీతా సూత్రైరివ వసున్ధరా. ౮

హిమవాంశ్చైవ విన్ధ్యశ్చ మేరుశ్చ సుమహా న్నగుః,
భూతలే సంప్రకాశన్తే నాగా ఇవ జలాశయే. ౯

అఱువదియొకటవసర్గము.

అంత నపుడు నేను ఆలోచింపకగావించిన భయంకరంబును ఎవ్వరి నిజేయ నలవిగానిదియయినగు సూర్యుని వెంబడించుట మొదలగుకార్యమునం తయం నమ్మహామునికిఁ జెప్పితిని. ౧

భగవంతుఁడా! ఱెక్కలుకాలి నాదేహమాతయం వ్రణమయియుండుటవలన బాధితుఁడను లజ్జచేతఁ గలఁతపడిన యింద్రియంబులుగలవాఁడనగుటంజేసి నీకుఁ బ్రత్యుత్తరము చెప్పుటకు అసమర్థుఁడనై యుంన్నాను. ౨

పరాక్రమవంతులమగు నేనును జటాయంవును స్పర్ధవలన గర్వంబున నొడలుదెలియక యొండొరుల పరాక్రమంబుఁ దెలియఁగోరినవారమై యాకాశంబున కెగసితిమి. ౩

మే మిర్వురము కైలాసపర్వతశిఖరంబున బుషులముందట "సూర్యుఁడస్తగిరి చేరునందాఁక నతని వెంబడి యెగసిపోవలె" నని పందెముకట్టి యిర్వురము నేకకాలంబుననాకాశం బెగసితిమి; అంతభూమియందుండు నగరంబులన్నియం వేఱువేఱుగా మాకు బండిచక్రంబు లంతటివిగా నగపడెను.

మేము మార్గంబునఁ గొన్నిస్థలంబులను వాద్యధ్వనులను వేదఘోషంబులను వింటిమి; మఱియుం రక్తవస్త్రముఁ దాల్చి గానముసేయంచున్నస్త్రీలఁ బెక్కండ్రం జూచితిమి. ౪

మేము శీఘ్రముగా నాకాశమున కెగసి సూర్యునిమార్గముఁజేరి క్రిందఁజూచుటయం మే మండినయడవి యప్పుడు పచ్చికవలె నతిసూక్ష్ముగాఁ గానఁబడినది. ౫

భూమియందలి పర్వతంబులు చిన్నతొళ్లవలెఁ గానఁబడినవి. భూమియందలినదులు సన్నదారములవలె నగపడెను. ౬

అప్పుడు హిమవత్పర్వతంబును వింధ్యగిరియుం మేరుశైలంబును సరస్సునందు విహరించు నేనుఁగులంతవిగా భూమియందుఁ గానఁబడినవి. ౭

తీవ్ర స్సేన్వాదశ్చ ఖేదశ్చ భయం చాసీ త్తదాఽవయోఃి,
సమావిశతి మోహశ్చ తమో మూర్ఛా చ దారుణా. ౧౦

న ది గ్వోజ్ఞాయతే యామ్యా నాగ్నేయీ న చ వారుణీ,
యుగా న్తేవ నియతో లోకో హతో దగ్ధ ఇవాగ్నినా. ౧౧

మన శ్చ మే హతం భూయ స్సన్నివ ర్త్యతు సంశ్రయమ్,
యత్నేన మహతా హ్యస్మి న్పున స్సంధాయ చక్షుషీ. ౧౨
యత్నేన మహతా భూయో రవి స్సమవలోకితఃి,

తుల్యఃి పృథ్వీప్రమాణేన భాస్కరఃి ప్రతిభాతి నౌ. ౧౩

జటాయు ర్మా మనాపృచ్ఛ్య నిపపాత మహీం తతఃి,
తం దృష్ట్వా తూర్ణ మాకాశా దాత్మానం ముక్తవా నహమ్.

పక్షాభ్యాంచ మయా గుప్తో జటాయు ర్న ప్రదహ్యతే,
ప్రమాదా త్తత్ర నిర్దగ్ధఃి పత న్వాయుపథా దహమ్. ౧౪

ఆశజ్కే తం నిపతితం జనస్థానే జటాయుషమ్,
అహంతు పతితో విన్ధ్యే దగ్ధపక్షో జడీకృతఃి. ౧౫
రాజ్యేన హీనోభ్రాత్రాచ పక్షాభ్యాం విక్రమేణచ,
సర్వథా మర్తు మే వేచ్ఛ న్పతిష్యే శిఖరా ద్గిరేఃి. ౧౬

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ఏకషష్టితమస్సర్గఃి.

సూర్యమార్గంబున సంచరించునప్పుడు మాకు అధికముగాఁ జేమటయం నలసటయుఁ గలుగుటయగాక భయంబును జిత్తవిభ్రాంతియం దృష్టి దెలియకపోవుటయం భయంకరంబగుమూర్ఛయుఁ గలుఁగసారంభించినవి. ౯౦

ఇది దక్షిణదిశయనియం ఇది యాగ్నేయదిక్కనియం నిది పడమరయ నియం నిది తూర్పనియం నిది యుత్తరమనియం నెంతమాత్రము దెలిసినదికాదు. లోకమంతయం నియమముదప్పి ప్రలయకాలాగ్నిచే దగ్ధమయి హతమయి నట్లు కానఁబడినది. ౯౧

నామనస్సు కలఁతచే నేమియుఁ దెలియఁజాలక విలీనమగుటఁ జేసి చక్షురింద్రియముసకు దృష్టిశక్తి తప్పిపోయినది. బహుప్రయత్నంబుననే నామనస్సును చక్షురింద్రియంబునందుఁ గూర్చి బహుకష్టముచేత మరల సూర్యుఁ గనుఁగొంటిని. ౯౨

అప్పుడు మాకు సూర్యుఁడు భూమియంత ప్రమాణముగలవాఁడుగా నగపడెను. ౯౩

అంత జటాయువు నాతోఁ జెప్పకయే వివశుఁడై యాకాశంబు నుండి నేలఁబడసాగెను. అట్లు జటాయువుపడుటంజూచి శీఘ్రంబున నేనును ఆకాశంబుననుండి క్రిందికి దిగితిని. ౯౪

నేను జటాయువును నాపక్షంబులఁ గప్పుటవలన జటాయువు దహింపఁ బడలేదు. నేనుమాత్రము ఆకాశంబునుండి పడునపుడు ప్రమాదంబున దగ్ధుఁడనైతిని. ౯౫

జటాయువు జనస్థానంబునఁబడియుండునని తోఁచుచున్నది. నేను మాత్రము ఱెక్కలుకాలి మూర్ఛితుఁడనై ఈవింధ్యపర్వతంబునం బడినాను. నాపక్షంబులను దమ్మునిరాజ్యంబును బరాక్రమంబునుఁబాసి యిఁక నే జీవింపఁజాలను. ఈపర్వతశిఖరమునుండి క్రిందఁబడి మరణంబు నొందెదను. అని నేను నిశాకరమహర్షితోఁ జెప్పితిని. ౯౬

ఇది యఱువదియొకటవసర్గము.

ద్విషష్టితమస్సర్గః

ఏవ ముక్త్వా మునిశ్రేష్ఠ మరుదం దుగ్ధతో భృశమ్,
అథ థ్యాత్వా ముహూర్తం తు భగవా నిద మబ్రవీత్. ౧

పశ్చాత్తు తే ప్రపశ్చాచ పున రన్యా భవిష్యతః,
ప్రాణాశ్చ చక్షుషీ చైవ విక్రమశ్చ బలంచ తే. ౨
పురాణే సుమహా థ్కార్యం భవిష్యతి మయా శ్రుతమ్,
దృష్టం మే తపసా చైవ శ్రు త్వాచ విదితం మమ. ౩

రాజా దశరథో నామ కశ్చి దిక్ష్వాకునన్దనః,
తస్య పుత్రో మహాతేజా రామోనామ భవిష్యతి. ౪
అరణ్యంచ సహా భ్రాత్రా లక్ష్మణేన గమిష్యతి,
అస్మి న్నర్థే నియు క్తస్య స్పి త్రా సత్యపరా క్రమః. ౫

నైరృతో రావణో నామ తస్య భార్యాం హరిష్యతి,
రాక్షసేన్ద్రో జనస్థానా దవధ్య స్సురదానవైః. ౬

సా చ కామైగ ప్రలోభ్యన్తీ భక్ష్యై ర్భోజ్యైశ్చ మైథిలీ,
నభోక్ష్యతి మహాభాగా దుఃఖే మగ్నా యశస్వినీ. ౭

పరమాన్నంతు వై దేహ్యా జ్ఞాత్వా దాస్యతి వా సః,

యదన్న మమృతప్రఖ్యం సురాణా మపి దుర్లభమ్. ౮
తదన్నం మైథిలీ ప్రాప్య విజ్ఞాయేన్ద్రా దిదం త్వితి,

అయిదవ రెండవసర్గము

నే నిట్లు విధంబున మునిశ్రేష్ఠుడగు నా నికాకరమహర్షితో విన్నవించు
కొని పరమదుఃఖితుఁడనై రోదనంబు గావించితిని; అంత నమ్మహానుభావుఁడు
కొంతసేపు ధ్యానించి నన్నుఁజూచి యిట్లని యానతిచ్చెను. ౧

నీకు జెక్కలును బిల్లజెక్కలును బ్రాణంబులును నేత్రంబులును
బలపరాక్రమంబులును మరలఁ గ్రొత్తవి గలుగఁగలవు. ౨

భవిష్యత్కాలమునందు ఒకగొప్పకార్యము కాఁగలదని మున్ను నేను
వింటిని. తపోమహిమచేఁ దెలిసికొనుటమాత్రమేగాక పెద్దలవలన వినియుఁ
దెలిసికొంటిని. ౩

ఇక్ష్వాకువంశంబున దశరథుఁడను మహారాజు ఒకఁడున్నాఁడు. అత
నికి రాముఁడనుపేరుగల మహాప్రభావసంపన్నుఁడగు కొడుకు పుట్టఁగలఁడు. ౪

వనవాసము సేయుమని తండ్రి యాజ్ఞాపించుటవలన సత్యపరాక్రముఁ
డగు నారాముఁడు తమ్ముఁడులక్ష్మణునితోఁ గూడినవాఁడై యరణ్యంబునకు
వచ్చును. ౫

దేవాసురులకును వధింపనలవిగానివాఁడు రాక్షసరాజు రావణుఁడను
వాఁడు రాముఁడు జనస్థానంబున నుండునప్పుడు అతనిభార్య నపహరింపఁ
గలఁడు. ౬

మహానుభావురాలగు నాసీత భోగద్రవ్యంబులను భక్ష్యంబులను భోజ్య
పదార్థంబులను రావణుఁడు ఎంత యియ్యవచ్చినను మహాపతివ్రత గావున
పెనిమిటింబాసి పరమదుఃఖితురా లగుటవలన నెంతమాత్రము భుజిం
పదు. ౭

ఇంద్రుఁడు సీతాదేవి భుజింపకుండుట నెఱిఁగి తా నాబిడకు ఉత్తమ
మయిన దివ్యాన్నం బొసంగఁగలఁడు.

అమృతంబుతో సమానమయినదియు దేవతలకేని నయం దుర్లభంబునగు
నద్దివ్యాన్నంబునొంది సీతాదేవి యిది యింద్రుఁడొసఁగినది యని యెఱిఁగి

అగ్ర ముద్ధృత్య రామాయ భూతలే నిర్వపిష్యతి. ౯
యది జీవతి మే భర్తా లక్ష్మణేన సహా ప్రభుః,
దేవత్వం గచ్ఛతో ర్వాపి తయో రన్నమిదం త్వితి. ౧౦

ఏష్య స్తస్యన్వేషకా స్తస్యా రామదూతాః ప్లవఙ్గమాః,
ఆఖ్యేయా రామమహిషీ త్వయా తేభ్యో విహఙ్గమ!. ౧౧
సర్వథా హి నగ స్తవ్య మీదృశః క్వ గమిష్యసి,
దేశకాలా ప్రతీక్షస్వ పతీ త్వం ప్రతిపత్స్యసే. ౧౨

నోత్సహేయ మహం కర్తు మద్యైవ త్వాం సపత్నికమ్,
ఇహస్థ స్త్వం తు లోకానాం హితం కార్యం కరిష్యసి. ౧౩

త్వయాపి ఖలు తత్కార్యం తయో శ్చ నృపపుత్ర్యో:,
బ్రాహ్మణానాం సురాణాంచ ముసీనాం వాసవస్యచ. ౧౪
ఇచ్ఛా మ్యహ మపి ద్రష్టుం భ్రాతరౌ రామలక్ష్మణౌ,
నేచ్ఛే చిరం ధారయితుం ప్రాణాం స్త్యక్ష్యే కళేబరమ్. ౧౫

మహర్షి స్త్వబ్రవీ దేవం దృష్టతత్త్వార్థదర్శనః.

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే ద్విషష్టితమ స్సర్గః.

త్రిషష్టితమస్సర్గః

ఏతై ర్నైశ్చ బహుభి ర్వాక్యై ర్వాక్యవిశారదః,
మాం ప్రశస్యాభ్యనుజ్ఞాప్య ప్రవిష్ట స్స స్వ మాశ్రమమ్. ౧

అందగ్రభాగముదీసి "నాభర్త మహాప్రభువు రాముడును నామఱది లక్ష్మణుడును జీవించియుందురేనియు, వారలు మృతులై దేవత్వంబునొందియుందురేనియు నారామలక్ష్మణుల కీయన్నం బుపభోగార్థంబగుఁగాక" యని భూమిపై నొసంగఁగలదు. ౯-౧౦

సంపాతీ! రామునిచేఁ బంపఁబడి సీతాదేవిని వెదకుటకై వానరులు రాఁగలరు; నీవు ఆవానరులకు సీతాదేవివృత్తాంతమును జెప్పవలయును. ౧౧

నీ పన్నివిధములను ఇచట నుండుటయే మంచిది; ఇట్లు జెక్కలు లేనివాఁడవు ఎందుఁబోఁగలవు? నీ విచటనే దేశకాలంబుల నిరీక్షించుచు వసించియుండుము; నీకు జెక్కలు మరలఁ బుట్టఁగలవు. ౧౨

నీ కిప్పుడే జెక్కలువచ్చునట్లు గావింప నా కుత్సాహము గలుగ లేదు. ఏలయనఁగా నీ విచటనేయుందువేని లోకములకన్నిటికి హితంబు సేయఁగలవు. ౧౩

రాజపుత్త్రులగు నారామలక్ష్మణుల కార్యము నీకుమాత్రమే కాదు సమస్త బ్రాహ్మణులకును దేవతలకును మహర్షులకును దేవేంద్రునకును అవశ్యకర్తవ్యము.

నాకును ఆరామలక్ష్మణుల సందర్శింపవలెనని కోరిక యధికముగా నున్నది. అయిలే ఇంక బహుకాలమువఱకుఁ బ్రాణంబులు దాల్చియుండుట నాకిష్టము లేదు. కావున ఆలోనే శరీరంబు విడిచెదను. ౧౪

సమస్తతత్త్వంబులుం దెలిసినట్టి యా నిశాకరమహర్షి యివ్విధం బునఁ బలికెను. అని సంపాతి అంగదునితోఁ జెప్పెను.

ఇది యఱువదిరెండవసర్గము.

అఱువదిమూఁడవసర్గము

మాటలుదెలిసినవారిలో నుత్తముఁడగు నమ్మహర్షి యిట్లు నానావిధం బులగుమాటల నన్ను శ్లాఘించి నా కనుజ్ఞయొసఁగి తా నాశ్రయంబుఁ బ్రవే శించెను. ౧

కన్దరాత్తు విసర్పిణ్యా పర్వతస్య శనైశ్శనైః,
అహం విన్ధ్యం సమారుహ్య భవతః ప్రతిపాలయే. ౨
అద్య త్వేతస్య కాలస్య సాగ్రం వర్షశతం గతమ్,
దేశకాలప్రతీక్షోఽస్మి హృది కృత్వా మునే ర్వచః. 3
మహాప్రస్థాన మాసాద్య స్వర్గతే తు నిశాకరే,
మాం నిర్దహతి సంతాపో వితరై ర్బహుభి ర్వృతమ్. ౪

ఉత్థితాం స్మరణే బుద్ధిం మునివాక్యై ర్నివర్తయే,

బుద్ధి ర్మా తేన మే దత్తా ప్రాణానాం గహ్యణాయ తు. ౫
సా మేఽపనయతే దుఃఖం దీప్తే వాగ్నిశిఖా తమః,

బుధ్యతాం చ మయా వీర్యం రావణస్య దురాత్మనః. ౬
పుత్ర స్సంతర్జితో వాగ్భి ర్మత్రాతా మైథిలీ కథమ్,

తస్యా విలపితం శ్రుత్వా తౌ చ సీతావినాకృతౌ. ౭
న మే దశరథస్స్నేహా త్పుత్ర్తే ణోత్పాదితం ప్రియమ్,

తస్య త్వేవం బ్రువాణస్య సంపాతే ర్వానరై స్సహ. ౮
ఉత్పేతతు స్తదా పక్షా సమక్షం వనచారిణామ్,
స దృష్ట్వా స్వాం తనుం పక్షై రుద్గతై రరుణచ్ఛవైః. ౯
ప్రహ్వ మతులం లేభే వానరాం శ్చేద మబ్రవీత్,
ఋషే ర్నిశాకర స్యైవ ప్రభావా దమితాత్మనః. ౧౦

అంత నేను మెల్లమెల్లగాఁ బర్వతగుహానుండి బ్రాఁకి వింధ్యపర్వతం బారోహించి మీరాక యెదురు చూచుచుంటిని. 1

అమ్మహర్షి వచనంబుఁ దలఁచుకొని దేశకాలంబుల నిరీక్షించుచు సమ గ్రంబుగా నూఱుసంవత్సరంబులు గడపితిని. 3

అనూఱుసంవత్సరము లైనపిదప నిశాకరమహర్షి మహాప్రస్థానంబునకుఁ బోయి స్వర్గంబునొందుటయుం నేను నాలో నానావిధముగా సంశయించుకొని దుఃఖంబు సహింపఁజాలకున్నాను. 2

మరణము నొందవలెనని తోఁచినపుడెల్ల నిశాకరమహర్షి చెప్పిన మాటలం దలఁచుకొని యూఱడిల్లుచుందును.

"నీకు మరల ఱెక్కలు బలము రాఁగలవు. నీవు గాచియుండుము" అని ప్రాణసంరక్షణార్థమయి నాకు నిశాకరమహర్షి చెప్పినమాట దేదీప్యమా నంబగు నగ్నిజ్వాల చీఁకటిని బోఁగొట్టునట్లు నాదుఃఖమును బోఁగొట్టు చుండును. 4

నేను దురాత్ముఁడగు రావణుని పరాక్రమంబు నెఱింగియుం "నీవు రావణుం బొరిగొని సీతను రక్షింపక యేలవచ్చితివి" అని పరుషవచనంబుల నాకొడుకుం గసరితిని. 5

ఆసీతావిలాపమును విని యుం రామలక్ష్మణులు సీతావిరహితు లయిరని యెఱింగియుం నాకొడుకు దశరథునియందు స్నేహాముంచి సీతను విడిపించి నాకు సంతోషము సేయఁజాలఁడయ్యె. అని సంపాతి యంగదునితోఁ జెప్పెను. 2

అప్పుడు అట్లు సంపాతి వానరులతోఁ జెప్పుచుండగానే సమస్త వానరసమూహంబునకే యతనికి ఱెక్కలు మొలిచినవి. 6

అంత సంపాతి తనశరీరమునందు ఎట్టిని యీఁకలుగల ఱెక్కలు మొలుచుటఁగని పరమసంతుష్టుఁడై వానరులంజూచి యిట్లని పలికెను. 7

మహాప్రభావుఁడగు నా నిశాకరమహర్షి ప్రభావమువలననే సూర్యకిర

ఆదిత్యరశ్మినిర్ధగ్ధౌ పక్షౌ మే పున రుత్థితౌ,
యావనే వర్తమానస్య మమాఽసీ ద్యాః పరాక్రమః. ౧౧
త మే వా ద్యానుగచ్ఛామి బలం పౌరుష మేవచ,
సర్వథా క్రియతాం యత్న స్సీతా మధిగమిష్యథ. ౧౨
పక్షిలాభో మమాయం వ స్సిద్ధిప్రత్యయకారకః,

ఇత్యుక్త్వా స హరీం స్తర్వాం స్తంపాతిః పతగో త్తమః. ౧౩
ఉత్పపాత గిరే శ్శృఙ్గా జ్జిఘ్రుక్షుః ఖగమాం గతిమ్,

తస్య తద్వచనం శ్రుత్వా ప్రీతిసంహృష్టమానసాః. ౧౪
బభూవు ర్వా రిశార్దూలా విక్రమాభ్యుదయోన్ముఖాః,

అథ పవనసమానవిక్రమాః ప్లవగశరాః ప్రతిలబ్ధపౌరుషాః,
అభిజిదభిముఖా దిశం యయు ర్జనకసుతాపరిమార్గణోన్ముఖాః.

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే త్రిషష్టితమస్సర్గః.

చతుష్షష్టితమస్సర్గః

ఆఖ్యాతా గృధ్రరాజేన సముత్పత్య ప్లవఙ్గమాః,
సంగతాః ప్రీతిసంయుక్తా వినేదు ర్భీమవిక్రమాః. ౧

సంపాతే ర్వచనం శ్రుత్వా హరయో రావణక్షయమ్,
హృష్టా స్సాగర మాజగ్ము స్సీతాదర్శనకాఙ్క్షిణః. ౨

ణంబులచే దగ్ధంబులగు నాజెక్కలు ఇప్పుడు మరల మొలిచినవి. ౧౦

నేను యౌవనమున నుండునప్పుడు నాకెట్టి బలవిక్రమపౌరుషంబులు గలిగెనో యిపుడు మరల నట్టిబలపరాక్రమపౌరుషంబులం బొందితిని. ౧౧

మీరు ప్రయత్నముగావింపుఁడు; అన్నివిధంబులను దప్పక సీతాదేవిం జూడఁగలరు; నాకిప్పుడు జెక్కలు మొలుచుటయే మీకునుఁ గార్యసిద్ధి యవుననుటకు నిదర్శనము. అని సంపాతి వానరులతోఁ బలికెను. ౧౨

పక్షిశ్రేష్ఠుఁడగు నాసంపాతి యివ్విధంబున సమస్తవానరులతోడను ఆకాశంబున సంచరించుటయందుఁ దన నూతనపక్షంబులకుఁగల బలంబు దెలియఁగోరి యాకాశమున కెగసెను. ౧౩

వానరోత్తములు, సంపాతి 'మీరు సీతఁజూడఁగలరు' అని వచించుట విని అందుకు నిదర్శనంబుగా నతనికి మరల జెక్కలు మొలుచుటయుం జూచి పరమసంతుష్టులయి పరాక్రమంబు నవలంబించి సీతాదేవిం జూచుట యను శుభమునొందఁ బ్రయత్నించిరి. ౧౪

అంత వాయువునకుందోలె మహావేగంబుగలవారలగు నవ్వానరోత్తములు పరాక్రమం బవలంబించి సీతాదేవిని వెదకఁబూనినవారలయి యభిజిన్ముహూర్తము వచ్చువఱకు నిరీక్షించియుండి యామముహూర్తంబునందు దక్షిణ దిశాభిముఖులయిపోయిరి. ౧౫

ఇది యఱువదిమూఁడవసర్గము.

అఱువదినాలుగవసర్గము

సింహమునకుంబోలెఁ బరాక్రమంబుగల యవ్వానరవీరులు సంపాతి వచనంబున సీతయున్నస్థలం బెఱింగి సంతోషమున గంతులువైచి మరల నందఱు నొకటిగాఁజేరి సింహనాదములు గావించిరి. ౧

వానరులు సంపాతివాక్యంబు విని పరమసంతుష్టులయి సీతాదేవిం జూచుటకై రావణుని వాసస్థానమయిన లంకాద్వీపమునకుఁ బోఁదలఁచి తన్నార్గమయిన సముద్రముఁ జేరిరి ౨

అభిక్రమ్య తు తం దేశం దదృశు ర్భీమవిక్రమాః,
కృత్స్నం లోకస్య మహతః ప్రతిబిమ్బ మివ స్థితమ్. 3

దక్షిణస్య సముద్రస్య సమాసాదో త్తరాం దిశమ్,
సన్నివేశం తత శ్చక్రు ర్హరివీరా మహాబలాః. ౪

సహ్యైర్మహద్భి ర్వికృతైర్గిరిభి ర్వివిధై ర్వృతే,
వ్యాత్తాస్యైర్భీ స్మరూపాభి ర్రూర్మిభిశ్చ సమాకులమ్. ౫

ప్రసుప్త మివ చాన్యత్ర క్రీడన్త మివ చాన్యతః,
క్వచి త్పర్వతమా త్రైశ్చ జలరాశిభి రావృతమ్. ౬

సంకులం దానవైర్ఘోరైశ్చ పాతాళతలవాసిభిః,

రోమహర్షకరం దృష్ట్వా విషేదుర్గ కపికుఞ్జరాః, ౭

ఆకాశమివ దుష్పారం సాగరం ప్రేక్ష్య వానరాః,
విషేదు స్సహసా సర్వే 'కథం కార్య' మితి బ్రువన్. ౮

విషణ్ణాం వాహినీం దృష్ట్వా సాగరస్య నిరీక్షణాత్,
ఆశ్వాసయామాస హరీ న్భయార్తా న్హరిసత్తమః. ౯

తా న్విషాదేన మహతా విషణ్ణా న్వానరర్షభాన్,
ఉవాచ మతిమాన్కాలే వాలిసూనుర్మహాబలః. ౧౦

న విషాదే మనః కార్యం విషాదో దోషవత్తమః,
విషాదో హన్తి పురుషం బాలం క్రుద్ధ ఇవోరగః. ౧౧

విషాదో యం ప్రసహతే విక్రమే పర్యుపస్థితే,
తేజసా తస్య హీనస్య పురుషార్థో న సిద్ధ్యతి. ౧౨

భయంకరపరాక్రములగు నవ్వానరులు ఆప్రదేశంబునొంది సమస్త ప్రపంచంబునుం దనలోఁ బ్రతిబింబముగా ధరింపఁజాలిన అద్దమువలెనున్న యమ్మహాసముద్రముఁ జూచిరి. 3

మహాబలశాలులగు నవ్వానరవీరులు దక్షిణసముద్రంబు నుత్తరతీరంబుఁ జేరి యచట విడిసిరి. 4

నోరుదెఱుచుకొని జలంబులఁ గ్రీడించుచున్న భయంకరంబులయిన మహాకాయంబులగు నానావిధజంతువులచేత నిండియొన్నదియు, తరంగములతో నొప్పుచున్నదియుఁ, జంతువులచేతను గరళ్ళచేతను ఒకచోఁ గ్రీడించునట్లున్నదియు, మఱియొకచోనవి లేకుండఁజేసి నిర్మలించునట్లున్నదియుం, నొకచోఁ గొండలంతటిజలంబులచేఁ గప్పఁబడినదియుఁ, బాతాళలోకంబున నుండునట్టి దానవేంద్రులచే నధిష్ఠితంబును జూపరులకు భయంబునఁ గగుర్పాటుగలిగించు నదియగు నగు మహాసముద్రముంజూచి యవ్వానరోత్తములు దిగులొందిరి. 4-1

ఆకాశమువలెనంతము గానరాకున్న యమ్మహాసముద్రంబుఁ జూచి యవ్వానరులందఱు దిగులుపడి, ఇఁక "నేమిచేయవచ్చును?" అని పలికిరి. 6

వానరోత్తముఁడగు నంగదుఁడు వానరసేనయంతయుం సముద్రముంగని భయపడియుండుటఁజూచి భయార్తులగు వానరులనెల్ల నాశ్వాసించెను. 8

సమయోచితమయిన బుద్ధిగల మహాబలశాలియగు నయ్యంగదుఁడు మహాభయంబునొంది పరమదుఃఖితులగు నవ్వానరోత్తములంజూచి యిట్లని పలికెను. 10

ఎంతమాత్రము మనస్సున దుఃఖముంచరాదు. దుఃఖముకన్న గొప్ప దోష మేదియుంలేదు. క్రుద్ధసర్పము బొలుసిఁ జంపునట్లు దుఃఖము పురుషుఁ జంపివేయును. 11

పరాక్రమము సేయవలసినప్పుడు ఎవ్వఁడు దుఃఖమునకు లోఁబడునో అతఁడు పరాక్రమహీనుఁడగుంగావున నతని కేపురుషార్థంబును సిద్ధింపదు. అని యంగదుఁడు వానరులంజూచి పలికెను. 13

తస్యాం రాత్ర్యాం వ్యతీతాయామజ్ఞదో వానరై స్సహ,
హరివృద్ధై స్సమాగమ్య పున ర్హనూ మమంత్రయత్. ౧౩

సా వానరాణాం ధ్వజినీ పరివార్యాజ్ఞదం బభౌ,
వాసవం పరివార్యేవ మరుతాం వాహినీ స్థితా. ౧౪

కోఽన్యస్తాం వానరీం సేనాం శక్తః స్తమ్భయితుం భవేత్,
అన్యత్ర వాలితనయా దన్యత్రచ హనూమతః. ౧౫

తత స్తాన్ హరివృద్ధాంశ్చ తచ్చ సైన్య మరిన్దమః,
అనుమాన్యాజ్ఞద శ్శ్రీమా న్వాక్య మర్థవ దబ్రవీత్. ౧౬

క ఇదానీం మహాతేజా లఙ్ఘయిష్యతి సాగరమ్,
కః కరిష్యతి సుగ్రీవం సత్యసన్ధ మరిన్దమమ్. ౧౭

కో వీరో యోజనశతం లఙ్ఘయేత ప్లవఙ్గమాః,
ఇమాంశ్చయూథపాం స్తర్వాన్తోషయే త్కోమహాభయాత్.

కస్య ప్రభావా ద్దారాం శ్చ పుత్రాం శ్చైవ గృహాణిచ,
ఇతో నివృత్తాః పశ్యేమ సిద్ధార్థా స్సుఖినో వయమ్. ౧౯

కస్య ప్రసాదా ద్రామం చ లక్ష్మణంచ మహాబలమ్,
అభిగచ్ఛేమ సంహృష్టా స్సుగ్రీవంచ మహాబలమ్. ౨౦

యది కశ్చి త్సమర్థో వ స్సాగరప్లవనే హరిః,
స దదా త్వాహ న శ్శీఘ్రం పుణ్యా మభయదక్షిణామ్. ౨౧

ఆరాత్రి గడచినపిదప నంగదుఁడు వానరులలోఁ బెద్దలయినవారిం గూడి సముద్రతరణముం గుఱించి యాలోచించెను. ౧౩

అంగదుఁ బరివేష్టించి కొలిచియున్న యవ్వానరసేన దేవేంద్రుం బరివేష్టించియుండు దేవసేనవలెఁ బ్రకాశించెను. ౧౪

వాలికుమారుఁడగు నంగదుఁడును హనుమంతుఁడునుంగాక మఱి యెవ్వఁడు అసంఖ్యాకంబగు నవ్వానరసేనను బిలుప సమర్థుఁడు? ౧౫

అంత శత్రుసంహార్తయుం శ్రీమంతుఁడునగు నయ్యంగదుఁడు ఆ వృద్ధవానరులయొక్కయుం నస్మహాసేనయొక్కయుం ననుజ్ఞంగొని అధికముగా నర్థముగల యీమాటం జెప్పెను. ౧౬

ఈసేనలో ఏమహావీరుఁడు సముద్రంబుదాఁటి లంకాపురిలో సీతాదేవిం జూచివచ్చి శత్రువుల నడంగఁద్రొక్కనట్టిసుగ్రీవునిఁ బ్రతిజ్ఞ దక్కించుకొన్నవానిఁగాఁ జేయఁగలఁడు? ౧౭

వానరులారా ! ఏవీరుఁడు నూఱుయోజనంబుల సముద్రంబును లంఘించి కార్యంబు సాధించికొనివచ్చి యీవానరవీరుల కందఱికుఁ గలిగిన సుగ్రీవునివలనిభయంబుఁ బోఁగొట్టఁగలఁడు? ౧౮

మనము కార్యసిద్ధినొంది యిచటనుండి సుఖముగాఁ గిష్కింధకుఁ బోయి మనభార్యలను గొడుకులను గృహంబులను జూచునట్లు గావించు మహాప్రభావుఁ డెవ్వఁడు?. ౧౯

ఎవ్వని యనుగ్రహమువలన మనము సంతోషంబున మహాబలులగు రామలక్ష్మణులయొక్కయుం మహాబలశాలియగు సుగ్రీవునియొక్కయుం సన్నిధానంబునకుఁ బోఁగలము? ౨౦

మీలో నెవ్వరైనను నూఱుయోజనంబులసముద్రము దాఁటఁజాలుదురేని అతఁడిపుడే శీఘ్రముగా మాకుఁ బవిత్రమయిన యభయదక్షిణ నొసంగుఁగాక ! అని యంగదుఁడు వానరులతోఁ జెప్పెను. ౨౧

అఙ్గదస్య వచ శ్శ్రుత్వా న కశ్చి త్కిఞ్చి దబ్రవీత్,
స్తిమితే వాభవ త్తత్ర సర్వా సా హరివాహినీ. ౨౨
పునరేవాఙ్గదః ప్రాహ తా న్హరీన్హరిసత్తమః,

సర్వే బలవతాం శ్రేష్ఠా భవన్తో దృఢవిక్రమాః. ౨౩
వ్యపదేశ్యకులే జాతాః పూజితాశ్చాప్యభీక్ష్ణశః,

న హి వో గమనే సఙ్గః కదాచి త్కస్య చి త్క్వచిత్. ౨౪
బ్రువధ్వం యస్య యా శ్శక్తి ర్గమనే ప్లవగర్షభాః!.

ఇతి శ్రీమత్కిష్కింధాకాణ్డే చతుష్షష్టితమస్సర్గః.

పఞ్చషష్టితమస్సర్గః

తతోఽఙ్గదవచ శ్శ్రుత్వా సర్వే తే వానరోత్తమాః,
స్వం స్వం గతౌ సముత్సాహా మాహూ స్తత్ర యథాక్రమమ్.
గజో గవాక్షో గవయ శ్శరభో గన్ధమాదనః,
మైన్దశ్చ ద్వివిదశ్చైవ సుషేణో జామ్బవాం స్తథా. ౩
ఆబభాషే గజ స్తత్ర ప్లవేయం దశయోజనమ్,
గవాక్షో యోజనాన్యాహ గమిష్యామీతి వింశతిమ్. ౩

గవయో వానర స్తత్ర వానరాం స్తా నువాచ హ,
త్రింశతం తు గమిష్యామి యోజనానాం ప్లవఙ్గమాః!. ౪
శరభ స్తా నువాచాథ వానరా వానరర్షభః,
చత్వారింశ ద్గమిష్యామి యోజనానాం ప్లవఙ్గమాః!. ౫
వానర స్తు మహాతేజా అబ్రవీ ద్గన్ధమాదనః,

అంగదునివచనంబు విని ఎవ్వఁడును ఏమియుఁ బలుకఁడయ్యెఁ; అప్పుడు ఆవానరసేనయంతయుఁ గదలక మెదలక చిత్తరువువలె నుండెను. ౭౭

వానరోత్తముఁడగు నంగదుఁడు అవ్వానరులంజూచి మరల నిట్లని పలికెను.

మీరలందఱు బలవంతులతో మేటియయినవారలు; మహాపరాక్రమశాలురు; ఉత్తమకులంబులం బుట్టినవారలు; మిక్కిలియుం మన్ననపడసినవారలు. ౭౩

వానరోత్తములారా! మీలో నొక్కొకరును ఎప్పుడును ఎందును అడ్డిలేని గమనము గలవారలుగదా! ఎవ్వరెవ్వరు ఎంతెంతదూరము దాఁట గలరో చెప్పుఁడు. అని యంగదుఁడు వానరులతోఁ బలికెను. ౭౪

ఇది యఱువదినాలుగవసర్గము.

అఱువదియైదవసర్గము

అంత నంగదువచనంబు విని వానరశ్రేష్ఠులయిన గజుఁడు గవాక్షుఁడు గవయుఁడు శరభుఁడు గంధమాదనుఁడు మైందుఁడు ద్వివిదుఁడును సుషేణుఁడు జాంబవంతుఁడును దమతమపరాక్రమంబు లారసి వరుసగా నంగదునితో దాఁటుటయందుఁ దమకుంగల బలముం జెప్పిరి. ౧౭

అప్పుడు "నేను బదియోజనంబులదూరంబు దాఁటఁగలను" అని గజుఁడు పలికెను. గవాక్షుఁడు "నేను ఇర్వదియోజనంబులకు లంఘింపగల"నని వచించెను. ౩

అంత గవయుఁడు అవ్వానరులంజూచి "వానరులారా! నేను ముప్పది యోజనంబుల దూరమునకు దాఁటఁగలను" అని వక్కాణించెను. ౪

అంత "వానరులారా! నేను నలుబదియామడలదూరము దాఁటగలను" అని వానరోత్తముఁడగు శరభుఁడు ఆవానరులతోఁ జెప్పెను. ౫

అటుపిమ్మట మహాపరాక్రమశాలియగు గంధమాదనుఁడును వానరోత్త

యోజనానాం గమిష్యామి పఞ్చాశత్తు న సంశయః. ౬
మైన్ద స్తు వానర స్తత్ర వానరాం స్తా నువాచ హ,
యోజనానాం పరం షష్టి మహం ప్లవితు ముత్సహే. ౭
తత స్తత్ర మహాతేజా ద్వివిదః ప్రత్యభాషత,
గమిష్యామి న సందేహ స్సప్తతిం యోజనాన్యహమ్. ౮
సుషేణస్తు మహాతేజాః ప్రోక్తవా న్హరిసత్తమాన్,
అశీతిం యోజనానాం తు ప్లవేయం ప్లవగేశ్వరాః!. ౯

తేషాం కథయతాం తత్ర సర్వాం స్తా ననుమాన్య చ,
తతో వృద్ధతమ స్తేషాం జామ్బవా న్ప్రత్యభాషత. ౧౦

పూర్వ మస్మాక మ ప్యాసీ త్కశ్చి ద్గతిపరాక్రమః,
తే వయం వయసః పార మనుప్రాప్తాః స్మ సాంప్రతమ్. ౧౧
కింతు నైవం గతే శక్య మిదం కార్య ముపేక్షితుమ్,
యదర్థం కపిరాజశ్చ రామశ్చ కృతనిశ్చయా. ౧౨

సాంప్రతం కాలభేదేన యా గతి స్తాం నిబోధత,
నవతిం యోజనానాం తు గమిష్యామి న సంశయః. ౧౩

తాంశ్చ సర్వా న్హరిశ్రేష్ఠా ఞ్జామ్బవా న్పున రబ్రవీత్,

న ఖల్వేతావదేవాసీ ద్గమనే మే పరాక్రమః. ౧౪
మయా మహాబలే శ్చైవ యజ్ఞే విష్ణు స్సనాతనః,
ప్రదక్షిణీకృతః పూర్వం క్రమమాణ స్త్రివిక్రమమ్. ౧౫

ముఁడు తా నేఁబదియామడల దూరమునకు లంఘింపఁగలఁడని నుడివెను. ఓ

అప్పుడు "నేను అఱువదియోజనంబులదూరము దాఁటఁగలను" అని మైందుఁడను వానరవీరుఁడు అవ్వానరులతో వక్కాణించెను. ౭

అంత నప్పుడు మహాపరాక్రమశాలి ద్వివిదుఁడు "నేను డెబ్బదియోజనంబుల దూరమువఱకు లంఘింపఁగలను సంశయము లేదు" అని పలికెను. ౮

వానరోత్తముఁడగు సుషేణుఁడు అవ్వానరవీరుల నందఱంజూచి "వానరవర్యులారా! నేను ఎనుబదియోజనంబుల దూరమునకు లంఘింపఁగలను" అని వచించెను. ౯

అప్పుడు అట్లు ఆవానరవీరులు చెప్పుచుండఁగా సమస్తవానరులలోను అందఱికన్నను వృద్ధుఁడగు జాంబవంతుఁడు వారి యనుజ్ఞఁగొని యిట్లని పలికెను. ౧౦

పూర్వము నేనును గొంతవఱకు లంఘించుటయందు సామర్థ్యముగలిగి యుంటిని. అయితే ఇప్పుడు చాలవయస్సుచెల్లి ముసలివాఁడనైతిని. ౧౧

ఇప్పు డేమన్నను అట్లు నేను ముసలివాఁడనైనను రామునికార్యమును వానరరాజుసుగ్రీవునిచే నవలంబింపఁబడినదియంనను నీకార్యము నెంతమాత్ర మశ్రద్ధసేయరాదు. ౧౨

ఇప్పుడు వయసుచెల్లి ముసలివాఁడనై యుండునప్పుడు ఎంతదూరము లంఘింపఁగలనో దానిఁజెప్పెదను వినుఁడు; ఇప్పుడు తొంబదియామడల వఱకు లంఘింపఁగలను; సందేహము లేదు. అని జాంబవంతుఁడు పలికెను. ౧౩

అంత మరల జాంబవంతుఁడవ్వానరులంజూచి యిట్లని వక్కాణించెను.

నాకు మున్ను యౌవనకాలంబున నాకాశగమనంబునందుండిన శక్తి యింతమాత్రమేగాదు; పూర్వము బలిచక్రవర్తియాగంబున సనాతనుఁడగు విష్ణుదేవుఁడు త్రివిక్రమావతారంబున మూఁడడుగులు కొలుచుకొనునప్పుడు అంతలోఁ ద్రైలోక్యము నతిక్రమించియున్న యతని యాకారమును నేను ప్రదక్షిణముగాఁ జుట్టివచ్చినాను. ౧౪,౧౫

స ఇదానీ మహాం వృద్ధః ప్లవనే మన్దవిక్రమః,
యౌవనే చ తదాఽఽసీ న్మే బల మప్రతిమం పరైః. ౧౬

సంప్రత్యేతావతీం శక్తిం గమనే తర్కయామ్యహమ్,
నైతావతా హి సంసిద్ధిః కార్య స్యాస్య భవిష్యతి. ౧౭

అథోత్తర ముదారార్థ మబ్రవీ దఙ్గద స్తదా,
అనుమాన్య మహాప్రాజ్ఞం జామ్బవ న్తం మహాకపిః. ౧౮

అహ మేత ద్గమిష్యామి యోజనానాం శతం మహత్,
నివర్తనేతు మే శక్తి స్సా న్న వేతి న నిశ్చితా. ౧౯

త మువాచ హరిశ్రేష్ఠం జామ్బవా న్వాక్యకోవిదః,

జ్ఞాయతే గమనే శక్తి స్తవ హర్యృక్షసత్తమ!. ౨౦

కామం శతం సహస్రం వా న హ్యేష విధి రుచ్యతే,
యోజనానాం భవాన్ శక్తో గన్తుం ప్రతినివర్తితుమ్. ౨౧

నహి ప్రేషయితా తాత! స్వామీ ప్రేష్యః కథంచన,
భవతాఽయం జన స్సర్వః ప్రేష్యః ప్లవగసత్తమ!. ౨౨

భవా న్కళత్ర మస్మాకం స్వామిభావే వ్యవస్థితః,

నాకు యౌవనకాలమునందు ఆకాశగమనంబున నట్టి యసదృశమయిన బలంబు గలిగియుండెను; అట్టి నే నిప్పుడు వృద్ధుడనైతిని. గావున దాటుటయందు అంతగా బలములేనివాడనైతిని. ౧౬

ఈయవస్థయందు తొంబదియామడలదూరము లంఘింపఁగలనని తలఁచుచున్నాను. అయితే లంకకు నూఱుయోజనంబులసముద్రమును దాటిపోవలెను గావున నింతమాత్రమునఁగూడ ఈకార్యము సిద్ధింపదు. అని జాంబవంతుఁడు చెప్పెను. ౧౭

అంత నప్పుడు యువరాజయిన యంగదుఁడు మహాపండితుఁడగు జాంబవంతుని యనుజ్ఞనొంది యధికమయిన యర్థము గల్గునట్లు ఆపై జెప్పవలసిన తనబలంబు కొలఁదిం జెప్పెను. ౧౮

నేను ఈనూఱుయోజనంబుల దూరంబును లంఘించిపోఁగలను. అయితే మరలివచ్చుటకు నాకు శక్తియుండునో లేదో నేను నిశ్చయముగాఁ జెప్పఁజాలను. అని యంగదుఁడు చెప్పెను. ౧౯

వానరోత్తముఁడును మాటలుచెప్పుటయందుఁ బండితుఁడునగు జాంబవంతుఁడు అంగదుంజూచి యిట్లని వచించెను

వానరవీరులలో భల్లూకవీరులలోను వరిష్ఠుఁడవగు నంగదుఁడా! లంఘనమునందు నీసామర్థ్యము కొలఁదికి మాఱనిదని మాకుఁ దెలిసియేయున్నది. ౨౦

నీవు నూఱు యోజనంబులుమాత్రమేగాదు వేయియోజనంబులేని దాటిపోవుటకును ఆట్లే మరలివచ్చుటకును సమర్థుఁడవు. ఇందు సంశయము లేదు. అయితే నీవు రాజవు. కార్యమనకై నిన్నుఁబంపుట యెంతమాత్రము సరిగాదు. ౨౧

నాయనా! వానరోత్తమఁడా! స్వామివి నీవు. ఈ సమస్తవానరులను కార్యము నిమిత్తమయి పంపవచ్చునేగాని నీవు రాజవు ఒకానొకప్పుడును ఎంతమాత్రము పంపఁదగినవాఁడవు కావు. ౨౨

శత్రువులఁ దపింపఁ జేయునట్టి యంగదుఁడా! నీవు మాకు స్వామివి

స్వామీ కళత్రం సైన్యస్య గతి రేషా పరన్తప!. ౩౩

తస్మా త్కళత్రవత్తాత! ప్రతిపాల్య స్సదా భవాన్,
అపి చైతస్య కార్యస్య భవా న్మూల మరిన్దమ!. ౩౪

మూల మర్థస్య సంరక్ష్య మేష కార్యవిదాం నయః,
మూలే సతి హి సిధ్యన్తి గుణాః పుష్పఫలాదయః. ౩౫

త ద్భవా నస్య కార్యస్య సాధనే సత్యవిక్రమ!,
బుద్ధివిక్రమసంపన్నో హేతు రత్ర పరన్తప!. ౩౬

గురు శ్చ గురుపుత్ర శ్చ త్వం హి నః కపిసత్తమ!,
భవన్త మాశ్రిత్య వయం సమర్థా హ్యర్థసాధనే, ౩౭

ఉక్తవాక్యం మహాప్రాజ్ఞం జామ్బవన్తం మహాకపిః,
ప్రత్యుచాచోత్తరం వాక్యం వాలిసూను రథాఙ్గదః. ౩౮
యది నాహం గమిష్యామి నాన్యో వానరపుఙ్గవః,
పునః ఖల్వీద మస్మాభిః కార్యం ప్రాయోపవేశనమ్. ౩౯

న హ్యాకృత్వా హరిపతే స్సందేశం తస్య ధీమతః,
తత్రాపి గత్వా ప్రాణానాం పశ్యామి పరిరక్షణమ్. ౪౦
సహి ప్రసాదే చాత్యర్థం కోపే చ హరి రీశ్వరః,

కావున మేమందఱము నిన్ను రక్షింపవలెను. సైనికులందఱును భార్యనువలె స్వామిని జాగ్రత్తతో రక్షింపవలెననుట సిద్ధాంతము. ౨౩

అట్లగుటంజేసి నిన్ను మేమందఱము నెల్లప్పుడును భార్యనువలె బహు జాగ్రత్తతో రక్షింపవలెను.

శత్రువుల సంహరించునట్టి యంగదుఁడా! ఇంతియగాక ఈకార్యమున కంతయుం వృక్షమునకు వేఱువలె నీవు ముఖ్యభూతుఁడవు. ౨౪

కార్యమునకంతయుం మూలమువంటిదైన వస్తువును ముఖ్యముగా రక్షింపవలెను. ఏలయనఁగా వృక్షమునందు వేఱు చక్కగా నున్నంగదా పూలు ఫలములు మొదలగు గుణములు సిద్ధించును!

సత్యపరాక్రముఁడా! శత్రువుల సంహరించువాఁడా! అట్లు ఇచట నీ కార్యసాధనమునందు నీవే బుద్ధియుఁ బరాక్రమంబునుగల్గి మాకండఱికును ముఖ్యకారకుఁ డయినవాఁడవు; నీవు లంకకుఁబోయినచో మే మందఱమును నిచట నెవ్వరి నాశ్రయించియుందుము? ౨౫

వానరోత్తముఁడ వగునంగదుఁడా! ఇంతియగాక మాకందఱికును నీవు రాజవు, రాజపుత్త్రుఁడవునుగదా! నిన్నాశ్రయించియేగదా మేము కార్యసాధనంబున సమర్థులమగుదుము! నీవు లేనిచో మే మేమిసేయఁగలము? అని జాంబవంతుఁ డంగదునితోఁ బలికెను. ౨౬

మహాపండితుఁ డగు జాంబవంతుఁ డట్లు పలుకుటయుం వాలికుమారుఁ డయిన యంగదుఁడు అతనింజూచి యిట్లని బదులుచెప్పెను. ౨౭

సముద్రంబుదాఁటుటకు నేనును బోక మఱియొక వానరోత్తముఁడునుం బోవఁడేని, ఇఁక మనమందఱమును మరలఁ బ్రాయోపదేశము సేయ వలసినదేకదా! ౨౮

బుద్ధిమంతుఁడగు వానరరాజు సుగ్రీవునియాజ్ఞను నెఱవేర్చక గడువు నుందప్పి యాకిష్కింధకుఁబోయినను మనకు జీవితాశయే మోలేదుగదా! ౩౦

ఆసుగ్రీవుఁడు మెప్పువడసిన మిక్కిలియు ననుగ్రహించువాఁడును

అతీత్య తస్య సందేశం వినాశో గమనే భవేత్. 30

త దర్థా హ్యస్య కార్యస్య నభవ త్యన్నథా గతిః,
త దభవా నేవ దృష్టార్థ స్సంచి న్తయితు మర్హ్సతి. 3౧

సోఽఙ్గదేన తథావీరః ప్రత్యు క్తః ప్లవగర్ష భః,
జామ్బవా నుత్తరం వాక్యం ప్రోవాచేదం తతోఽఙ్గదమ్. 33

అస్య తే వీర! కార్యస్య నకించి త్పరిహీయతే,
ఏష సంచోదయామ్యేనం యః కార్యం సాధయిష్యతి. 3౪

తతః ప్రతీతం ప్లవతాం వరిష్ఠ
మేకా న్తమా శ్రిత్య సుఖోపవిష్టమ్,
సంచోదయామాస హరిప్రవీరో
హరిప్రవీరం హనుమ న్త మేవ. 3౫

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే పఞ్చషష్టితమస్సర్గః

షట్షష్టితమస్సర్గః

అనేకశతసాహస్రీం విషణ్ణాం హరివాహినీమ్,
జామ్బవాం త్సముదీక్ష్యైవ హనూమ న్త మథాబ్రవీత్. ౧

వీర! వానరలోకస్య సర్వశాస్త్రవిదాం వర!,
తూష్ణీ మేకా న్త మాశ్రిత్య హనూమ! న్కిం న జల్పసి. ౨

తప్పుచూచిన మిక్కిలియం నిగ్రహించువాఁడునుగదా! అతఁడు విధించిన గడువునుందప్పి సీతనుంజూడక యచటికిఁ బోవుదుమేని యతఁడు మనల నందఱి వధించుట సిద్ధము. 30

అట్లగుటంజేసి నీవు సర్వముం దెలిసినవాఁడవు. ఈకార్యము చెడకుండు నట్టి పెరవు నీవు చక్కఁగా నాలోచింపవలయును. అని యంగదుఁడు జాంబవంతునితోఁ బలికెను. 31

పరాక్రమవంతుఁడు వానరోత్తముఁడునగు నజ్జాంబవంతుఁడు అప్పుడు అంగదుఁడుపలికిన తెఱంగువిని యంత నంగదుంజూచి యిట్టని ప్రత్యుత్తరంబుఁ జెప్పెను. 32

పరాక్రమశాలివగు నంగదుఁడా! నీకార్యమునకుఁ గొంచెకుయినను గొఱంత గలుగదు. ఈకార్యంబు సాధింపఁగల మువీరు నిదిగో పంపు చున్నాను. అని జాంబవంతుఁడు అంగదునితోఁ జెప్పెను. 33

అంత వానరవీరులలో మేటియగు జాంబవంతుఁడు అచ్చటి వానరుల నందఱి నుపేక్షించి బలపరాక్రమంబులం బ్రఖ్యాతుఁడును ఆకాశంబున కెగసి తిరుగువారిలో నుత్తముఁడునగువాని నేకాంతప్రదేశంబున సుఖ ముగాఁ గూర్చుండియున్నవాని వానరవీరులకెల్ల మేటివీరుఁ డనఁబరఁగినవాని హనుమంతుంజేరి యతని సముద్రతరణార్థమయి ప్రేరించెను. 34

ఇది యఱువదియైదవసర్గము.

అఱువదియాఱవసర్గము

అంత జాంబవంతుఁడు పెక్కులక్షలసంఖ్యగల యవ్వానరసేనయం తయుం దుఃఖితమయి యుండుటంగని ఈహనుమంతుంజేరి నరిగి యిట్టని పలికెను. 1

వానరులకెల్ల మేటివీరుఁడవు సమస్తశాస్త్రములయందును బండితుఁడ వునగు హనుమంతుఁడా! నీవు ఏకాంతస్థలంబున నూరక కూర్చుండి యున్నావే కాని ఏలపలుకవు? 2

హనూమ! న్హారిరాజస్య సుగ్రీవస్య సమో హ్యసి,
రామలక్ష్మణయో శ్చాపి తేజసా చ బలేనచ. ౩
అరిష్టనేమినః పుత్రో వైనతేయో మహాబలః,
గరుత్తా నితి విఖ్యాత ఉత్తమ స్సర్వపక్షిణామ్. ౪
బహ్వాశో హి మయా దృష్ట స్సాగరే స మహాబలః,
భుజగా నుద్ధర న్పక్షీ మహావేగో మహాయశాః. ౫

పక్షియో ర్మ ద్బలం తస్మా తావ దుభజబలం తవ,
విక్రమ శ్చాపి వేగశ్చ నతే తేనావహీయతే. ౬

బలం బుద్ధిశ్చ తేజశ్చ సత్త్వంచ హరిసత్తమ!,
విశిష్టం సర్వభూతేషు కి మాత్మానం నబుధ్యసే. ౭

అప్సరాప్సరసాం శ్రేష్ఠా విఖ్యాతా పుంజికస్థలా,
అంజనేతి పరిఖ్యాతా పత్నీ కేసరిణో హరేః. ౮
విఖ్యాతా త్రిషు లోకేషు రూపే ణా ప్రతిమా భువి,
అభిశాపా దభూ త్తా త వానరీ కామరూపిణీ. ౯
దుహితా వానరేన్ద్రస్య కుంజరస్య మహాత్మనః,
కపిత్వే చారుసర్వాంగీ కదాచి త్కామరూపిణీ. ౧౦
మానుషం విగ్రహం కృత్వా రూపయౌవనశాలినీ,
విచిత్రమాల్యాభరణా మహార్హ క్షౌమవాసినీ. ౧౧
అచర త్పర్వత స్యాగ్రే ప్రావృడమ్బుదసన్నిభే,
తస్యా వస్త్రం విశాలాక్ష్యాః పీతం రక్తదశం శుభమ్. ౧౨
స్థితాయాః పర్వత స్యాగ్రే మారుతో ఽపాహర చ్ఛనైః,

హనుమంతుఁడా! నీవు పరాక్రమంబునను బలంబునను వానరరాజు సుగ్రీవునితోను రామలక్ష్మణులతోను సరివచ్చువాఁడవుగదా! ౩

కశ్యపప్రజాపతికి వినతయందుఁ బుట్టినవాఁడు మహాబలశాలి సమస్త పక్షులలోను శ్రేష్ఠుఁడు గరుత్మంతుఁడని పేరుగలవాఁ డొకఁడు కలఁడు. ౪

మహాబలశాలియు నధికమయిన వేగముగలవాఁడును మహాకీర్తిశాలియుఁ నగు నాగరుత్మంతుఁడు సముద్రంబున సర్పంబులఁ బట్టుకొనిపోవునపుడు అతని నేను బెక్కుమార్లు చూచియుంన్నాను. ౫

ఆగరుత్మంతుని ఱెక్కల కెంత బలముగలదో నీబాహువుల కంత బలముగలదు; నీపరాక్రమంబును వేగంబును అతనిపరాక్రమవేగంబులకు ఎంత మాత్రము తక్కువైనవికాదు. ౬

వానరశ్రేష్ఠుఁడవగు హనుమంతుఁడా! నీబలంబును బుద్ధియుఁ బరాక్రమంబును ధైర్యంబును మఱి యేభూతంబునందుం గానను; అట్టి నిన్ను నీ వెఱుంగవా యేమి? ౭

నాయనా! ముల్లోకంబులనుం బ్రసిద్ధివహించినదియుఁ రూపసౌందర్యంబుల నసదృశమయినగు పుంజికస్థలయను నచ్చరమిన్న శాపమువలన మహాపరాక్రమశాలియగు వానరోత్తముఁడయిన కుంజరునకుఁ గూమార్తెయయి వానరయోనియందుఁబుట్టి కామరూపిణయయి యంజనయను పేరఁబరఁగుచుఁ గేసరిని వివాహమాడెను. ౮,౯

వానరిగానున్నను సర్వాంగసుందరి యిచ్చకువచ్చినరూపము ధరింపఁ జాలినదియఁనగు నయ్యంజన యొకానొకప్పుడు మనుష్యస్త్రీరూపముదాల్చి రూపయౌవనంబులం దేజరిల్లుచు నానావిధములయిన పుష్పమాలికలును భూషణంబులును ధరించి మంచి పట్టుపుట్టంబుగట్టి వర్షాకాలమేఘంబువలె నీలవర్ణమయిన పర్వతశిఖరంబున సంచరించెను. ౧౦,౧౧

అట్లు పర్వతాగ్రంబున సంచరించునపుడు వెడఁదకన్నులుగల యయ్యంజనయొక్క సుందరమయిన యొఱ్ఱనియంచులుగల వసపుపట్టు పుట్టంబు వాయువేగంబునకుఁ గొంతదొలంగెను. ౧౨

స దదర్శ తత స్తస్యా వృత్తా పూరూ సుసంహితౌ. ౧౩
స్తనౌ చ పీనౌ సహితౌ సుజాతం చారు చాననమ్,

తాం విశాలాయతశ్రోణీం తనుమధ్యాం యశస్వినీమ్. ౧౪
దృష్ట్వైవ శుభసర్వాఙ్గీం పవనగ కామమోహితః,

సతాం భుజాభ్యాం దీర్ఘాభ్యాం పర్యష్వజత మారుతః. ౧౫
మన్మథావిష్టసర్వాఙ్గో గతాత్తా తా మనిన్దితామ్,

సాతు తత్రైవ సంభ్రాన్తా సువృత్తా వాక్య మబ్రవీత్. ౧౬
ఏకపత్నీవ్రత మిదం కో నాశయితు మిచ్ఛతి,
అజ్ఞానాయా వచ శ్రుత్వా మారుతః ప్రత్యభాషత. ౧౭
న త్వాం హింసామి సుశ్రోణి! మాభూత్తే సుభగే! భయమ్,
మనసాస్మి గతో యత్త్వాం పరిష్వజ్య యశస్వినీమ్. ౧౮

వీర్యవా న్బుద్ధిసంపన్నః పుత్ర స్తవ భవిష్యతి,

మహాసత్త్వో మహాతేజా మహాబలపరాక్రమః. ౧౯
లఙ్ఘనే ప్లవనే చైవ భవిష్యతి హి మత్సమః,

ఏవ ముక్తా తత స్తుష్టా జననీ తే మహాకపే. ౨౦
గుహాయాం త్వాం మహాబాహో ప్రజజ్ఞే ప్లవగర్షభమ్,

అభ్యుత్థితం తత సూర్యం బాలో దృష్ట్వా మహావనే. ౨౧
ఫలం చేతి జిఘృక్షుస్త్వ ముత్ప్లతాభ్యుద్గతో దివమ్,

అట్లు వస్త్రంబు దొలంగుటయుం వాయుదేవుఁడు గుండ్రంబులయి యొండొంటిం గదిసినయున్న యాయంజనతొడలనుబలిసి యొకటితోనొకటి యొరయుచుండు స్తనంబులను సుందరంబగు మొగంబునుం గాంచెను. ౦౩

ఆ యంజన విశాలంబులగు పిఱుఁదులును సన్నికౌనును మంగళ విగ్రహంబును సుందరములగు సమస్తావయవంబులనుం జూచినంతనే వాయుదేవుఁడు మన్మథమోహితుఁడయ్యెను. ౦౪

అంత వాయువు సర్వాంగసుందరియగు నాయంజనయందుఁ దగిలిన మనస్సుగలవాఁడై సమస్తావయవంబులను మన్మథావేశంబునొంది యాయంజనన దీర్ఘంబులగు బాహువులం గవుఁగిలించెను. ౦౫

పతివ్రతయగు నాయంజన యప్పుడు తొట్రుపాటుతో "ఎవ్వఁడు నాపాతివ్రత్యముఁ జెఱుపవచ్చినాఁడు" అను నీవచనంబుఁ బలికెను. ౦౬

అంజన చెప్పినమాటను విని వాయుదేవుఁ డిట్లని బదులుపలికెను. ౦౭

సుందరములయిన పిఱుఁదులుగలదానా! సర్వాంగసుందరీ! నేను బతివ్రతనగు నిన్నుఁ గౌఁగిలించి మనస్సుచే నీయందుఁ బ్రవేశించితినిగాని వేఱుగాదు కావున నీపాతివ్రత్యమునకు భంగము లేదు; నీవు భయపడవలదు.

నీకు మహాపరాక్రమశాలియు మహాబుద్ధిశాలియంనగు కొడుకు పుట్టఁగలఁడు.

మఱియుం నాతఁడు మహాధైర్యుఁడును మహాప్రభావుఁడును గొలఁది లేని బలపరాక్రమంబులుగలవాఁడును దాఁటుటయందును ఆకాశగమనంబునందును నాకు సదృశుఁడునై యుండఁగలఁడు. ౦౯

మహాబాహుఁడవగు హనుమంతుఁడా! ఇవ్విధంబున వాయుదేవుఁడు పలుకుటయుం నీతల్లి యంజనాదేవి సంతోషించినదై గుహయందు సర్వవానరోత్తముని నిన్ను ప్రసవించెను. ౧౦

అంత నీవు జన్మమునొందినంతనే బాలుఁడవైయే యమ్మహారణ్యంబున సూర్యుఁడుదయించుటనుజూచి యది యొకఫలం బని తలఁచి దానిం దినుటకై యెగిరి యాకాశమార్గంబునఁ బోతివి. ౧౧

శతాని త్రీణి గత్వాఽథ యోజనానాం మహాకపే!. 11
తేజసా తస్య నిర్ధూతో నవిషాదం తతో గతః,

తావ దాపతత స్తూర్ణ మన్తరిక్షం మహాకపే!. 13
క్షిప్త మిన్ద్రేణ తే వజ్రం క్రోధావిష్టేన ధీమతా,

తదా శైలాగ్రశిఖరే వామో హను రభజ్యత. 14
తతో హి నామధేయం తే హనూమా నితి కీర్త్యతే,
తత స్తం నిహతం దృష్ట్వా వాయు ర్గన్ధవహ స్స్వయమ్. 15
త్రైలోక్య భృశసంక్రుద్ధో న వవౌ వై ప్రభఞ్జనః,

సంభ్రాన్తాశ్చ సురా స్సర్వే త్రైలోక్యే క్షుభితే సతి. 16
ప్రసాదయన్తి సంక్రుద్ధం మారుతం భువనేశ్వరాః,
ప్రసాదితే చ పవనే బ్రహ్మా తుభ్యం వరం దదౌ. 17
అశస్త్రవధ్యతాం తాత! సమరే సత్యవిక్రమ!,

వజ్రస్యచ నిపాతేన విరుజం త్వాం సమీక్ష్య చ. 18
సహస్రనేత్రః ప్రీతాత్మా దదౌ తే వరముత్తమమ్,
స్వచ్ఛన్దతశ్చ మరణం తే భూయా దితి వై ప్రభో. 19
స త్వం కేసరిణః పుత్రః క్షేత్రజ్ఞో భీమవిక్రమః,
మారుతస్యౌరసః పుత్ర స్తేజసా చాపి తత్సమః. 20

త్వం హి వాయుసుతో వత్స! ప్లవనే చాపి తత్సమః.

వానరోత్తముఁడా! అంత నీవు పెక్కునూర్లయోజనంబులదూరము ఆకాశంబునంబోయి సూర్యునివేఁడిమికి ఎంతమాత్రము శ్రమము నొంద వైతివి. 12

వానరోత్తముఁడా! నీవు బహువేగంబున నట్లు అంతరిక్షంబున నంత దూరమువఱకు వచ్చుటంజూచి బుద్ధిమంతుఁడగునింద్రుఁడు నీవలన లోకమున కేమి చేటుగలుగునో యని శంకించి కుపితుఁడై నీపై వజ్రాయుధంబుఁ బ్రయోగించెను. 13

అంత ఆవ్రేటునకు నీవు పర్వతశిఖరంబునంబడుటయుం నీ యెడమ వానువు విఱిగినది. అందువలననే నీకు హనుమంతుఁడని పేరు పరఁగినది. 14

సమస్తమును విఱిచివేయువాఁడును గంధమువహించి లోకములకు సుఖము గలిగించువాఁడునగు వాయుదేవుఁడు ఇంద్రుఁడు నిన్నట్లుకొట్టి పడఁద్రోయుటం జూచి పరమకుపితుఁడగుటయుం ముల్లోకంబులను ఎంత మాత్రము గాలివీవకుండెను. 15

అంత ముల్లోకంబులును క్షుభితంబులగుటయు లోకనాథులగు సురలు సంభ్రమంబునొంది కుపితుఁడగు వాయుదేవు నాశ్వాసించిరి. 16

సత్యపరాక్రముఁడవగునాయనా! అంత వాయువు ప్రసన్నుఁడయిన పిదప బ్రహ్మదేవుఁడు యుద్ధంబున నాయుధంబులచే వధ్యుఁడవు గాకుండునట్లు నీకు వరం బొసంగెను. 17

సమర్థుఁడవగు హనుమంతుఁడా! దేవేంద్రుఁడు వజ్రాయుధాబు వ్రేటు నొందియుం నీవు నొవ్వకుండుటం జూచి సంతుష్టుఁడై నీకు ఇచ్చకువచ్చి నపుడే మరణము గల్గునట్లుగా నుత్తమంబగువరంబు నొసంగెను. 18,19

అట్లు భయంకరమయిన పరాక్రమముగల నీవు కేసరికి క్షేత్రజపుత్రుఁడవు; వాయువునకు ఔరసపుత్రుఁడవు; పరాక్రమంబున ఆవాయువునకు సరియయిన వాఁడవు. 20

నాయనా! నీవు సాక్షాద్వానుమాకుఁడవు; ఎరుఁబయుంను ఆ

వయ మద్య గతప్రాణా భవా న్న స్త్రాతు సామ్ప్రతమ్. 30
దాక్ష్యవిక్రమసమ్పన్నః పక్షిరాజ ఇవాపరః,

త్రివిక్రమే మయా తాత సశైలవనకాననా. 31
త్రిస్సప్తకృత్వః పృథివీ పరిక్రాన్తా ప్రదక్షిణమ్,
తథా చౌషధయోఽస్తాభి స్సంచితా దేవశాసనాత్. 33
నిష్పన్న మమృతం యాభి స్తదాఽఽసీ న్మే మహా ద్బలమ్,

స ఇదానీ మహం వృద్ధః పరిహీనపరాక్రమః. 35
సామ్ప్రతం కాల మస్తోకం భవాఞ్ఛ సర్వగుణాన్వితః,
తద్విజృమ్భస్వ విక్రాన్తః ప్లవతా ముత్తమో హ్యసి. 34
త్వద్వీర్యం ద్రష్టుకామేయం సర్వా వానరవాహినీ,
ఉత్తిష్ఠ హరిశార్దూల! లఙ్ఘయస్వ మహార్ణవమ్. 3౬
పరా హి సర్వభూతానాం హనూమ! యా గతి స్తవ,
విషణ్ణా హరయ స్సర్వే హనూమ! న్ని మురేక్షతే. 32
విక్రమస్వ మహావేగో విష్ణు స్త్రీ న్విక్రమా నివ.

తతస్తు వై జామ్బవతా ప్రచోదితః
ప్రతీతవేగః పవనాత్మజః కపిః,
ప్రహర్షయం స్తాం హరివీరవాహినీం
చకార రూపం మహదాత్మన స్తదా. 3౮

ఇతి శ్రీమత్కిష్కింధాకాండే షట్షష్టితమస్సర్గః.

వాయువ్వనకు సరియయినవాఁడవు రెండవగరుత్మంతుఁడో యనఁదగినవాఁడవు సామర్థ్యంబును బరాక్రమంబును గలవాఁడవు. ఇపుడు మాకుఁ బ్రాణంబులు దక్కుట కష్టముగానున్నది కావున నీవిపుడు మమ్మందఱను రక్షింపవలయుఁను.

కాయనా! విష్ణుదేవుఁడు త్రివిక్రమావతారంబు నొందినపుడు నేను బర్వతములతో నరణ్యములతోనుం గూడిన యీభూమండలమున కంతయుం నిరువదియొకమాఱు ప్రదక్షిణము గావించితిని. 30

ఇంతియగాక మున్ను అమృతమథనంబున సముద్రమునవేసి చిలుకుటకై దేవతలపంపున నానావిధమూలికలను బ్రోవ్వచేసితిని. ఆ యోషధులు వేసి చిలుకుటవలననే సముద్రంబుననుండి యమృతంబు పుట్టినది. అప్పుడు మాకు అధికబలం బుండినది. 33

ఆట్టివాఁడను నే నిప్పుడు ముసలివాఁడనైనందున నాపరాక్రమంబు తగ్గినది. ఈకాలమునందు మాలో నెల్ల నీవ యస్నిశక్తులుంగలవాఁడవు.3౨

అందువలనఁ బరాక్రమం బవలంబించి విజృంభింపుము; నీవు దాఁటువారలలో నుత్తముఁడవుగదా! 3౫

వానరోత్తముఁడా! ఈవానరవీరులందఱు నీపరాక్రమముఁ జూచుటకై నిరీక్షించియున్నారు. లేచి సముద్రంబు లంఘింపుము. 3౬

హనుమంతుఁడా! నీకుంగల గమనశక్తి యే భూతంబునకును లేదుగదా!

హనుమంతుఁడా! వానరులందఱు దిగులుపడియుండఁగా నీ విట్లుపేక్షింపవచ్చునా? మున్ను విష్ణుదేవుఁడు బలిచక్రవర్తి యొసఁగినమూఁడడుగుల నాక్రమించినట్లు నీవు మహావేగంబుపూని సముద్రంబు లంఘింపుము. అని జాంబవంతుఁడు హనుమంతునితోఁ జెప్పెను. 3౭

అంత నపు డట్లు జాంబవంతుఁడు బోధించి ప్రేరింప మేల్కొని దనబలపరాక్రమవేగాతిశయంబుఁ దెలిసి ఆవానరవీరులందఱుఁ బరమసంతోషంబు నొందునట్లు అద్భుతంబుగా మేనుఁ బెంచెను. 3౮

ఇది యఱువదియాఱవసర్గము.

సప్తషష్టితమస్సర్గః

తం దృష్ట్వా జృంభమాణం తే క్రమితుం శతయోజనమ్,
వీర్యేణాపూర్యమాణం చ సహసా వానరోత్తమమ్. ౧

సహసా శోక ముత్సృజ్య ప్రహర్షేణ సమన్వితాః,
వినేదు స్తుష్టువు శ్చాపి హనుమన్తం మహాబలమ్. ౨

ప్రహృష్టా విస్మితా శ్చైవ వీక్షన్తే స్మ సమన్తతః,
త్రివిక్రమకృతోత్సాహం నారాయణమివ ప్రజాః. ౩

సంస్తూయమానో హనుమా న్వ్యవర్ధత మహాబలః,
సమావిధ్య చ లాఙ్గూలం హర్షాచ్చ బల మేయివాన్. ౪

తస్య సంస్తూయమానస్య స్వైర్వ్యా క్సానరపుఙ్గవైః,
తేజసా పూర్యమాణస్య రూప మాసీ దనుత్తమమ్. ౫

యథా విజృమ్భతే సింహో వివృద్ధో గిరిగహ్వరే,
మారుతస్యౌరసః పుత్ర స్తథా సమ్పరితి జృమ్భతే. ౬

అశోభత ముఖం తస్య జృమ్భమాణస్య ధీమతః,
అమ్బరీషమి వాఒదీప్తం విధూమ ఇవ పావకః. ౭

హరీణా ముత్థితో మధ్యా త్సమ్పరిహ ర్షతనూరుహాః,
అభివాద్య హరీ న్వృద్ధా న్హనూమా నిద మబ్రవీత్. ౮

అరుజ త్సర్వతా గ్రాణి హుతాశనసఖోఒనిలః,
బలవా నప్రమేయశ్చ వాయు రాకాశగోచరః. ౯

అఱువదియేడవ సర్గము

అంత నూఱుయోజనంబుల సముద్రంబు లంఘింపఁబూని వృద్ధినొందు చున్నవాని నంతకంతకుఁ బరాక్రమంబున నతిశయించుచున్నవాని, వానరోత్తము నా హనుమంతుంజూచి యవ్వానరవీరులు శీఘ్రమున దుఃఖమువిడిచి పరమానందంబునొంది సింహనాదంబులుసేయుచు మహాబలుండగు నా హనుమంతుఁ బ్రస్తుతించిరి. ౧-౨

త్రివిక్రమావతారంబున నారాయణునిభూతంబులు చూచినట్లు అవ్వానరులందఱు సముద్రంబు దాఁటుటయం దుత్సాహంబునొంది వృద్ధిఁబొందుచున్న యా హనుమంతుని సంతోషము నాశ్చర్యంబునుం బొంది చూచిరి. ౩

మహాబలశాలియగు నాహనుమంతుఁడు తన్ను అట్లు వానరు లనేకవిధంబులఁ బొగడుటయం సంతోషోత్సాహంబు లతిశయిల్లఁ దోఁకయూడించుచు అంతకంతకు బలపరాక్రమంబుల వృద్ధినొందెను. ౪

అట్లు వృద్ధులగు వానరవీరులు చేయుస్తోత్రములవలన నంతకంతకు వృద్ధిఁబొందుచున్న పరాక్రమముతో నొప్పుచున్న యాహనుమంతుని యాకారం బద్భుతమయి చూపట్టెను. ౫

పర్వతగుహాయందు సింహంబు విజృంభించువిధంబున నప్పుడు వాయు కుమారుఁడగు హనుమంతుఁడు విజృంభించెను. ౬

అట్లు బలపరాక్రమంబుల మేనుఁ బెంచుచున్న బుద్ధిమంతుఁడగు నా హనుమంతునిముఖంబు జ్వలించుచున్న వేఁపుడుచట్టివలెను ధూమరహితంబగు నగ్నివలెను దేదీప్యమానంబై యొప్పెను. ౭

అంత హనుమంతుఁడు వానరమధ్యంబునుండిలేచి మేనం బ్రకాశం బునఁ బులకలువొడమఁ బెద్దలగు వానరులకెల్ల నమస్కరించి యిట్లని పలికెను. ౮

నిప్పుచెలియగు వాయుదేవుఁడు గమనశీలుఁడు బలవంతుఁడు కొలఁదిలేని శక్తిగలవాఁడు ఆకాశంబుననే సంచరించువాఁడు, ఆతఁడు పర్వతశిఖరంబులనేనియం విఱిచివేసియున్నాఁడు. ౯

తస్యాహం శీఘ్రవేగస్య శీఘ్రగస్య మహాత్మనః,
మారుతస్యౌరసః పుత్రః ప్లవనే నాస్తి మత్సమః. ౧౦

ఉత్సహేయం హి విస్తీర్ణ మాలిఖన్త మివామ్బరమ్,
మేరుం గిరి మసఙ్గేన పరిగన్తుం సహస్రశః. ౧౧

బాహువేగప్రణున్నేన సాగరేణాహ ముత్సహే,
సమాప్లావయితుం లోకం సపర్వతనదీహ్రదమ్. ౧౨

మమోరుజఙ్ఘువేగేన భవిష్యతి సముత్థితః,
సమ్మూర్ఛితమహాగ్రాహ స్సముద్రో వరుణాలయః. ౧౩
పన్నగాశన మాకాశే పతన్తం పక్షిసేవితే,
వైనతేయ మహం శక్తః పరిగన్తుం సహస్రశః. ౧౪

ఉదయా త్పశ్చిస్థితం వాపి జ్వలన్తం రశ్మిమాలినమ్,
అనస్తమిత మాదిత్య మభిగన్తుం సముత్సహే. ౧౫

తతో భూమి మసంస్పృశ్య పున రాగన్తు ముత్సహే,
ప్రవేగేనైవ మహతా భీమేన ప్లవగర్షభాః. ౧౬

ఉత్సహేయ మతిక్రాన్తుం సర్వా నాకాశగోచరాన్,

సాగరం క్షోభయిష్యామి దారయిష్యామి మేదినీమ్. ౧౭
పర్వతాం శ్చూర్ణయిష్యామి ప్లవమానః ప్లవఙ్గమాః,

నేను అట్టి శీఘ్రగమనంబుగలవాఁడును మహావేగుఁడును మహాబలుఁడు నగు వాయువునకుఁ బుట్టినవాఁడను. కావున దాఁటుటయందు నాకు సమానుఁ డెందును లేఁడు. ౯౦

నేను నడుమఁ గొంచెమయినను విశ్రమింపక యతిశీఘ్రంబున అతి విశాలంబగు ఆకాశంబు నొరయంగ ట్లున్నదియంగను మేరుపర్వతమునకు వేయిమార్లు ప్రదక్షిణంబు గావింతును. ౯౧

నేను బాహువుల సముద్రజలంబులు ద్రోచిపుచ్చి పర్వతంబులతోను నదులతోను మడువులతోనుఁ గూడిన యీభూమండలంబంతయుం జలముల మునుఁగునట్లు గావింపఁజాలుదును. ౯౨

నాతొడలయొక్కయుఁ బిక్కలయొక్కయు వేగమునకు సముద్రంబు పైకిలేచుటయుం అందలి పెద్దపెద్దమొసళ్లు ఆకాశంబున నగపడఁగలవు. ౯౩

పక్షిసేవితమగుటంజేసి తన యించితస్థలమయిన యాకాశంబున గరుత్మంతుఁడు ఆహారార్థమయి సర్పములంబట్టుటకు మహావేగంబునఁ దిరుగు చుండునప్పుడు నే నతని నొకటేసారి వేయిమార్లు చుట్టిరాఁగలను. ౯౪

నేను సూర్యుఁడుదయగిరినుండి బయలుదేఱునప్పుడు అతనితోఁగూడ బయలుదేఱి యతనికిమున్న యస్తగిరిఁజేరి మరల నతఁడు ఆకాశమధ్యంబున జ్వలించుచున్నపుడే యతని కెదురు రాఁగలను. ౯౫

వానరోత్తములారా! అట్లు సూర్యునెదురొక్కొన్నతరువాత నేను భూమికివచ్చి భూమిం దాఁకకయే కొంచెమైనను విశ్రమింపక భయంకరంబయిన యావేగముతో మరల మఱియొకమాఱు సూర్యునెదురొక్కనఁ జాలుదును. ౯౬

ఇంతియకాదు; ఆకాశంబున సంచరించు భూతంబులనెల్లను వేగంబున నతిశయింతును.

వానరులారా! నేను ఆకాశంబున కెగిరినచో సముద్రంబు క్షోభిల్లఁ జేయుదును. భూమిని భేదింతును. పర్వతంబులు చూర్ణంబు గావింతును. ౯౭

హరిష్యామ్యారువేగేన ప్లవమానో మహార్ణవమ్. ౧౮

లతానాం వివిధం పుష్పం పాదపానాం చ సర్వశః,
అనుయాస్యన్తి మా మద్య ప్లవమానం విహాయసా. ౧౯

భవిష్యతి హి మే పన్థా స్స్వాతేః పన్థా ఇవామ్బరే,

చరన్తం ఘోర మాకాశ ముత్పతిష్యన్త మేవ వా. ౨౦
ద్రక్ష్యన్తి నిపతిష్యన్తం సర్వభూతాని వానరాః!,

మహామేఘప్రతీకాశం మాంచ ద్రక్ష్యథ వానరాః. ౨౧
దివ మావృత్య గచ్ఛన్తం గ్రసమాన మి వామ్బరమ్,

విధమిష్యామి జీమూతా న్కమ్పయిష్యామి పర్వతాన్. ౨౨
సాగరం క్షోభయిష్యామి ప్లవమాన స్సమాహితః,
వైనతేయస్య వా శక్తి ర్మమ వా మారుతస్యవా. ౨౩

ఋతే సుపర్ణరాజానం మారుతం వా మహాజవమ్,
న తదూభతం ప్రపశ్యామి యన్మాం ప్లుత మనువ్రజేత్. ౨౪

నిమేషాన్తరమాత్రేణ నిరాలమ్బన మమ్బరమ్,
సహసా నిపతిష్యామి ఘనా ద్విద్యుదివోత్థితా. ౨౫
భవిష్యతి హి మే రూపం ప్లవమానస్య సాగరే,
విషో ర్విక్రమమాణస్య పురా త్రీ న్విక్రమా నివ. ౨౬

నేను దాటునప్పుడు నాయూరువేగంబున సముద్రంబుత్తయుం నావెంట రాఁగలదు. ౧౮

ఇపుడు నేను సముద్రతరణార్థమయి యాకాశంబునకు దాఁటఁగానే నావేగంబుచే లతావృక్షముల నానావిధములయిన పూలన్నియు నావెంటఁ గొట్టుకొని రాఁగలవు. ౧౯

అట్లు పుష్పములచే నిండియుండుటంజేసి ఆకాశంబున నామార్గము నక్షత్రములచే నిండిన స్వాతీనక్షత్రమార్గమువలె నొప్పును.

వానరులారా! నేను ఆకాశంబున కుద్గమించునపుడుగాని గగనం బున బోవునపుడుగాని సముద్రదక్షిణతీరంబున వ్రాలునపుడుగాని సమస్త భూతంబులు నన్ను వేడుకమెయిం జూడఁగలవు. ౨౦

వానరులారా! నేను మహామేఘమంతటిశరీరముతో నాకాశంబును మ్రింగువానిభంగి నాకాశంబంతయు నావరించిపోవునపుడు నన్ను మీరలు గూడఁ జూడఁగలరు. ౨౧

నేను బూనికతో సముద్రంబు దాఁటునపుడు మేఘంబులు చెల్లా చెదరయిపోవును; పర్వతంబులు చలించును; సముద్రంబు క్షోభిల్లును. ౨౨

నాకుంగల బలవేగములు గరుత్మంతునందును వాయువునందును మాత్రము గలవేగాని యితరుల కెవ్వరికిని లేవు. ౨౩

మహావేగుఁడగు గరుత్మంతుఁడును వాయువునుదక్క ఆకాశంబున సంచరించుచున్న నన్ను వెంబడింపఁజాలినభూతము మఱియొకటి యెచటనుం గానను. ౨౪

ఒక తెప్పపాటులోపల మహావేగంబున మేఘమునుండి మెఱుపు వెడ లునట్లు నిరాలంబనమయిన యాకాశమున కెగసెదను. ౨౫

నేను సముద్రంబు దాఁటుచుండునపుడు నారూపము పూర్వము త్రివిక్రమావతారంబున మహాబలియొసంగిన మూఁడడుగులనేల నాక్రమించు మహావిష్ణువు నాకారమువలె భయంకరంబై యొప్పును. ౨౬

బుద్ధ్యా చాహం ప్రపశ్యామి మన శ్చేష్టా చ మే తథా,
అహం ద్రక్ష్యామి వైదేహీం ప్లవధ్వం ప్లవఙ్గమాః!. 29

మారుతస్య సమో వేగే గరుడస్య సమో జవే,
అయుతం యోజనానాంతు గమిష్యామీతి మే మతిః. 2౮

వాసవస్య సవజ్రస్య బ్రహ్మణో వా స్వయమ్భువః,
విక్రమ్య సహసా హస్తా దమృతం తదిహానయే. 2౯

లఙ్కాంవాపి సముత్క్షిప్య గచ్ఛేయ మితి మే మతిః,

తమేవం వానరశ్రేష్ఠం గర్జన మమితౌజసమ్. 30
ప్రహృష్టా హరయ స్తత్ర సముదైక్ష న్త విస్మితాః,

తస్య తద్వచనం శ్రుత్వా జ్ఞాతీనాం శోకనాశనమ్. 3౧
ఉవాచ పరిసంహృష్టో జామ్బవా న్హరిసత్తమమ్,

వీర! కేసరిణః పుత్ర! హనూమ! న్మారుతాత్మజ!. 3౨
జ్ఞాతీనాం విపుల శ్శోక స్త్వయా తాత! ప్రణాశితః,

తవ కల్యాణరుచయః కపిముఖ్యా స్సమాగతాః. 33
మఙ్గళం కార్యసిద్ధ్యర్థం కరిష్యన్తి సమాహితాః,

ఋషీణాంచ ప్రసాదేన కపివృద్ధమతేన చ. 3౪
గురూణాంచ ప్రసాదేన ప్లవస్వ త్వం మహార్ణవమ్,

వానరులారా! నాబుద్ధికిని దోఁచుచున్నది; నా మనస్సంతోషము దక్షిణబాహుస్పందము మొదలయిన చేష్టలును అట్టే తెలుపుచున్నవి; నేను దప్పక చూచివత్తును సీతాదేవిని; మీరలు సంతోషముతో నుండుఁడు. ౨౯

నేను వేగంబున వాయువునకు సరివచ్చువాఁడను; గరుత్మంతునితో సమానుఁడను; బదివేలయోజనంబుల దూరమువఱకు దాఁటఁగలనని నాకుఁ దోఁచుచున్నది. ౩౦

నేను వజ్రాయుధంబు చేతఁదాల్చిన యింద్రుఁడైనను స్వయంభువగు బ్రహ్మదేవుఁడైనను బరాక్రమంబున జయించి వారిచేతులనుండు నమృతంబును శిక్షింబునం దేఁగలను. ౩౧

లంకనైనను బెల్లగించుకొని రాఁగలనని నాయభిప్రాయము. అని హనుమంతుఁడు పలికెను.

అట్లు కొలఁదికిమీఱిన పరాక్రమంబుగల వానరోత్తముఁడగు నా హనుమంతుఁడు గర్జించుచుండఁగా నవ్వానరవీరులందఱు పరమసంతుష్టులయి యాశ్చర్యపడి చూచుచుండిరి. ౩౨

ఆహనుమంతుఁడు సమస్తవానరులదుఃఖంబు నశించునట్లు పలికినపలుకులు విని జాంబవంతుఁడు పరమసంతుష్టుఁడై వానరోత్తముఁడగు నాహనుమంతుంజూచి యిట్లనియెను. ౩౩

పరాక్రమవంతుఁడా! కేసరియొక్క క్షేత్రజపుత్రుఁడా! వాయుదేవుని యూరసపుత్రుఁడా! నాయనా! హనుమంతుఁడా! నీ విపుడు నీబంధువులయిన సమస్తవానరుల మహాదుఃఖమునంతయుఁ బోఁగొట్టితివి. ౩౪

వానరవీరులందఱుంజేసి నీమంగళంబు గోరినవారలయి నీవు పోవు కార్యంబు నెఱవేఱుటకై భూనికతో మంగళప్రదములయిన యీశ్వరధ్యానాదులం జేయించుండఁగలరు. ౩౫

మహర్షుల యనుగ్రహంబునను వానరవృద్ధుల యాశీర్వాదంబునను పెద్దలగువారి యనుగ్రహంబునను నీవు క్షుభితసముద్రంబు దాటుము. ౩౬

స్థాస్యామ శ్చైకపాదేన యావ దాగమనం తవ. 34
త్వద్గతాని చ సర్వేషాం జీవితాని వనౌకసామ్,

తత స్తు హరిశార్దూల స్తా నువాచ వనౌకసః. 35
నేయం మమ మహీ వేగం లజ్జనే ధారయిష్యతి,

ఏతా నీహ నగస్యాస్య శిలాసంకటశాలినః. 36
శిఖరాణి మహేన్ద్రస్య స్థిరాణి సుమహాన్తి చ,

ఏషు వేగం కరిష్యామి మహేన్ద్రశిఖరే ష్వహమ్. 37
నానాద్రుమవికీర్ణేషు ధాతునిష్యన్దశోభిషు,

ఏతాని మమ నిష్పేషం పాదయోః ప్లవతాం వరాః!. 38
ప్లవతో ధారయిష్యన్తి యోజనానా మిత శ్శతమ్,

తత స్తం మారుతప్రఖ్య స్సహరి ర్వారుతాత్మజః. 39
ఆరురోహ నగశ్రేష్ఠం మహేన్ద్ర మరిమర్దనః,

వృతం నానావిధై ర్వృక్షై ర్మృగసేవితశాద్వలమ్. 40
లతాకుసుమసమ్బాధం నిత్యపుష్పఫలద్రుమమ్,
సింహశార్దూలచరితం మత్తమాతఙ్గసేవితమ్. 41
మత్తద్విజగణోద్ఘుష్టం సలిలోత్పీడసంకులమ్,
మహాద్రి రుచ్ఛ్రితం శృఙ్గై ర్మహేన్ద్రం స మహాబలః. 42

నీవు వచ్చుదనుక మేమందఱము ఒకకాలితో నిలుచుండియుందుము; ఈసమస్తవానరుల జీవితంబులును నీచేతిలోనున్నవి. అని జాంబవంతుడు హనుమంతునితోఁ జెప్పెను. 34

అంత వానరోత్తముఁడగు హనుమంతుఁ డవ్వానరవీరులంజూచి యిట్లని పలికెను. 35

నేను సముద్రంబు దాఁటునపుడు ఈభూమి నావేగమును సహింపఁ జాలదు.

ఈమహేంద్రపర్వతము ఉన్నతములయిన తాలిప్రదేశములుగలది; దీనిశిఖరములు స్థిరములును గొప్పవియయినుగా నున్నవి; కావున ఇవి నా వేగంబు సహించును 36

నానావిధవృక్షంబులతోఁ గూడినవియుం గైరికధాతువులతో నొప్పుచున్నవియయినగు నీ మహేంద్రపర్వత శిఖరంబులందు నేను వేగంబు గావించెదను. 37

వానరవర్యులారా! ఇచటనుండి నూఱుయోజనంబులదూరము దాఁటఁ బోవునట్టి నాపాదంబుల స్ఫోటకుడునకు ఈపర్వతశిఖరంబులు ఆఁగఁగలవు. అని హనుమంతుఁడు వానరులతోఁ బలికెను. 38

అంత శత్రువుల సంహరించువాఁడును వాయుదేవునికుమారుఁడును వాయువుతో సమానుఁడునగు నాహనుమంతుఁడు మహేంద్రపర్వతంబుపై నారోహించెను. 39

అంత మహాబలశాలియుఁ బరాక్రమంబున దేవేంద్రుం బోలినవాఁడు నగు నావానరోత్తముఁడు హనుమంతుఁడు నానావిధవృక్షములుగలదియుం పచ్చికభూములమేయంచున్న మృగంబులతోఁ గూడినదియుం లతలను ఋష్యం బులను నిండినదియుం నిత్యంబుఁ ఋషిపుంచుచు ఫలించుచున్న వృక్షంబులతో నొప్పుచున్నదియుం సింహంబులు వ్యాఘ్రంబులు మత్తగజంబులు మున్నగు

విచచార హరిశ్రేష్ఠో మహేంద్రసమవిక్రమః,

పాదాభ్యాం పీడితస్తేన మహాశైలో మహాత్మనా. ౨౨
రరాజ సింహాభిహతో మహా న్మత్త ఇవ ద్విపః,

ముమోచ సలిలోత్పీడా న్విప్రకీర్ణశిలోచ్చయః. ౨౩

విత్రస్తమృగమాతఙ్గః ప్రకమ్పితమహాద్రుమః,
నాగగన్ధ్యామిథునైః పానసంసర్గకర్కశైః. ౨౪
ఉత్పతద్భిశ్చ విహగై ర్విద్యాథరగణైరపి,
త్యజ్యమానమహాసాను స్సన్నిలీనమహోరగః. ౨౫
చలశ్చలచ్ఛిలోద్ఘాత స్తదాఽభూ త్సమహాగిరిః,
నిశ్వాసద్భి స్తదాఽఽవిష్టై ర్భుజఙ్గై ర్ధరణిస్సలిలైః. ౨౬
సుతాక ఇవాభాతి స తదా ధరణిధరః,

ఋషిభి స్త్రాససమ్భ్రాన్తై స్త్యజ్యమానశిలోచ్చయః. ౨౭
సీద న్మహతి కాన్తారే సార్థహీన ఇవాధ్వగః,
స వేగవాన్వేగసమాహితాత్మా
హరిప్రవీరః పరవీరహన్తా,
మనస్సమాధాయ మహానుభావో
జగామ లఙ్కాం మనసా మనస్వీ. ౨౮

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
సప్తషష్టితమస్సర్గః.

మృగంబులచే జీవితంబును నానావిధఫలరసాస్వాదంబున మదించి మధురంబు గాఁగూయం పక్షిసమూహంబులచే మనోహరంబైనదియం అధికమయిన సెల యేర్లతోఁగూడినదియు నత్యున్నతంబులయిన శిఖరంబులుగలదియంనగు మహేంద్రపర్వతంబున విహరించెను. ౪౯-౪౩

అట్లు విహరించునపుడు అమ్మహేంద్రగిరి మహాబలుఁడగు హనుమంతుని పాదంబుల త్రొక్కిడుచేఁ నలఁగి సింహముచేఁ గొట్టఁబడిన గొప్పమదపు టేనుగువలె నొప్పెను. ౪౪

అమ్మహేంద్రగిరి ఆపాదఘట్టనమునకు ఛిన్నాచ్ఛేదరైన శిఖరమునుగలదై జలప్రవాహంబుల స్రవించెను. ౪౫

అప్పుడు హనుమంతుని పాదఘట్టనంబునంజేసి అమ్మహేంద్రగిరి భయంబునం బొఱుమృగంబులు వేనుంగులును వేగంబునంగదలు మహోవృక్షం బులును దమ రమణీయవిహారస్థలంబులగు సానువులను భయంబునం బరిత్య జించునట్టి పానమత్తులయిన నాగదంపతులును గంధర్వదంపతులును విద్యాధ రులును ఆకాశంబున కుద్గమించుపక్షులును రంధ్రంబులం డాఁగునట్టి మహా సర్పంబులును జలనంబునొందు గొప్పశిఖరంబులు నైయుండెను. ౪౬-౪౯

అప్పుడు ఆట్లు సర్పంబులు రంధ్రములనుండి నగము వెడలినవై పడ గలుపఱిచి నిట్టూర్పులు పుచ్చుచుండుటచే నమ్మహేంద్రగిరిపెక్కు టెక్కుం ఖులు గట్టినట్లు చెలంగెను. ౫౦

అమ్మహేంద్రగిరిని మహర్షులు భయంబున వేగిరపాటుగదుర వదలి పోవుటయం నమ్మహాపర్వతము తోడుజనులందఱు వదలిపోవుటచే మహారణ్యం బున నొంటిమెయి భయంబునం బొక్కుచున్నబాటసారియట్లుండెను. ౫౧

మహావేగుఁడును వేగంబు వహించుటయందుఁ బ్రీతిగలవాఁడును శత్రువీరుల వధించువాఁడును వానరులలో నెల్ల మేటివీరుఁడునగు నాహానుమం తుఁడు మనంబున సముద్రంబు దరింపఁబూని యప్పుడె మనస్సుచే లంకా పురిం జొచ్చెను. ౫౨

ఇది యఱువదియేడవసర్గము.

కిష్కింధాకాండము సమాప్తము.

చెన్నపురి : 'వాణీ' ప్రెస్సున ముద్రితము.—13-1-1955

సంస్కృతగ్రంథములు

ఇతిహాస పురాణములు

		ప్రతి	l-కి	రూ.	ఆ.
బాలరామాయణము, పెద్దచ్చు	...			0	2
,, సటీక	...			0	4
శ్రీమద్వాల్మీకిరామాయణము, మూలము	...			8	0
,, సుందరకాండము, మూలము	...			2	0
,, సుందరకాండము, ఆంధ్రతాత్పర్యసహితము				5	0
,, ఉత్తరకాండము, మూలము రఫ్‌ప్రతి	...			2	0
అధ్యాత్మరామాయణము, మూలము	...			2	8
,, టీకాతాత్పర్యసహితము	...			12	8
కార్తికమాహాత్మ్యము (స్కాందము)	...			1	8
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము	...			1	0
గయామాహాత్మ్యము, తెనుఁగువచనము	...			0	10
గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్రతాత్పర్యము	...			2	8
భవిష్యపురాణము - బ్రాహ్మపర్వము, ఆంధ్రతాత్పర్యసహితము				6	0
సింహాచలక్షేత్రమాహాత్మ్యము, తెనుగువచనము	...			0	8
జగన్నాథమాహాత్మ్యము, తెనుగువచనము	...			0	4
ధనుర్వాసమాహాత్మ్యము, సాంధ్రతాత్పర్యము	...			0	4
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, సాంధ్రతాత్పర్యము				5	0
శ్రీమహాభారతము, గచ్ఛద్వ్యాఖ్యాన సహితము, 3 సంపుటములు				40	0
శ్రీమద్భాగవతము, శ్రీధరీయవ్యాఖ్యాన సహితము, 2 సంపుటములు				20	0
ద్వాదశోపనిషత్తులు, తెనుగువచనము	...			5	0
షడుపనిషద్భాష్యమ్, ఆనందగిరిటీకాసహిత శ్రీశంకరభాష్యేణ విశిష్టాద్వైతభాష్యేణ చ సంయోజితమ్, సంస్కృతమ్				8	0
తైత్తిరీయోపనిషద్భాష్యమ్, (సంస్కృతము)	...			5	0
బృహదారణ్యకోపనిషత్ భాష్యమ్ (సంస్కృతము)	...			8	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 3372 292, ఎస్ప్లనేడ్. మెన్నపురి.

612

మనము ఫౌండేషన్ పుస్తకాల పంపిణీనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B137
పుస్తకం పేరు	శ్రీరామాయణ విమర్శామృతము
తారీఖు	31 December 2025
ముందు లట్టి	no
వెనుక లట్టి	no
మొత్తం పేటలు	613
పెద్ద సైజు పేటలు	NO
భాగ పేటలు	C.J. 4.6.10
లేని పేటలు	NO
తయారు చేసెవరి	P. Jayamma
పేటలు విడదీసెవరి	P. Jayamma
స్కాన్ చేసెవరి	
పరీక్ష చేసెవరి	
పేటలు సరిచూసెవరి	
బైండింగు చేసెవరి	
ప్యాకింగు చేసెవరి	
పంపేది	good

12 X1 XVII BCI